Mulugu.com
Official website of Sri Mulugu Ramalingeshwara Vara Prasad

శ్రీ శుభకృత్ నామ సంవత్సర

శుభతిథి పంచాంగము

2022

2023

Mulugu.com
Official website of Sri Mulugu Ramalingeshwara Vara Prasad







శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారు



WORLD TOP ASTROLOGER

మహోపాధ్యాయ, శైవ శాక్తేయ హోమక్రతు బ్రహ్మ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి



సహకారం

శ్రీమతి ములుగు శివజ్యోతి (గొడవర్తి)
(ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి)

YouTube

For Weekly and Daily Rasiphalalu Please
SUBSCRIBE to CHANNEL
https://www.youtube.com/muluguastro

DOWNLOAD NOW

Mulugu Astro App
Available now ios and google play store

Available on iTunes

ANDROID APP ON Google play

మహామహోపాధ్యాయ, శైవశాక్తేయ హోమక్రతు బ్రహ్మ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి



WORLD TOP ASTROLOGER

పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి



శ్రీ శుభకృత్ నామ సంవత్సర

శుభతిథి పంచాంగము



2022

2023



సహకారం

శ్రీమతి ములుగు శివజ్యోతి

(ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి)

పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

ఇ.నెం. 8-2-608/27, మస్తాన్ మాన్షన్, గఫర్‌ఖాన్ కాలనీ

రోడ్డ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34, తెలంగాణ, ఇండియా

ఫోన్ నెం : 84669 32223/ 2224/ 2225, 77318 81113, 90141 26121

USA : +1 503 419 6489

E-mail : info@mulugu.com, support@mulugu.com

Visit us : www.mulugu.com



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ముందుమాట

శంభోమహాదేవ

ప్రియమైన పాఠకులకు,

ములుగు రామలింగేశ్వర వరప్రసాదు నమస్కారములు

మీ అందరి నిజమైన ప్రేమాభిమానాలతో జ్యోతిషశాస్త్రంలో నేను చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. ఈ శాస్త్రం మీద నమ్మకం లేని వాళ్ళు కూడా నమ్మలేని విషయాలు నిజం అయ్యాయి. ఫలించిన జోస్యాల ఘనత ఈ శాస్త్రాన్ని మనకు అందించిన మహర్షులది. ఫలించని జోస్యాలకు నా పరిజ్ఞాన లోపమే కారణము. అమెరికా అధ్యక్షులు జోబైడెన్ నిర్ణయాల వల్ల విమర్శలు వస్తాయని, కొన్ని అల్లకల్లోలాలు జరుగుతాయని అన్ని పంచాంగాలలోనూ వ్రాయడం జరిగింది. తమిళనాడులో డి.యం.కె, పాండిచ్చేరిలో ఎన్.డి.ఏ, అస్సాంలో బి.జే.పి, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, కేరళలో ఎల్.డి.ఎఫ్ అధికారంలోకి వస్తాయన్న విషయం ఒక సంవత్సరం ముందుగానే తెలియజేయడమైనది. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ ఎడ్యురప్ప జాతకంలో గ్రహగతులు బాగాలేవని, ఆయుర్వేదానికి మహర్దశ పడుతుందని చెప్పడం, దేశం దృష్టి అంతా ఆయుర్వేదం వైపు మళ్లడం మీకు తెలిసిందే. తాలిబాన్లు విజృంభిస్తారని, కాందహార్‌లో తాలిబాన్లు విధ్వంసం సృష్టిస్తారని పంచాంగంలో స్పష్టంగా వ్రాయడం జరిగింది. ఈ ఘనత శ్రీ పార్వతీపరమేశ్వరుల సంపూర్ణ కటాక్షం మాత్రమే. నేను నిమిత్తమాత్రుడను. తప్పిన జోస్యాలు కూడా ఉన్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్.డి.ఎ. కూటమి గురించి నేను చెప్పిన జోస్యాలు విఫలమయ్యాయి. వీలైనంత వరకు ప్రతి సంవత్సరం మీకు ఉపయోగపడే అంశాలు, వ్యాసాలు, నివారణోపాయాలు నా పరిజ్ఞానం సహకరించిన మేరకు తెలియజేస్తున్నాను. అందరి సమస్యలు పరిష్కరించగల సామర్థ్యం, అందరికీ సలహాలు చెప్పగల పరిజ్ఞానము, మహిమ గల వస్తువులు నా దగ్గర లేవు. అనువంశిక పరిజ్ఞానముతో నాకు తోచిన పరిధిలో, భగవంతుడు అనుగ్రహించిన మేరకు నా పరిజ్ఞానము సహకరించిన మేరకు నిజాయితీగా శాస్త్రకారునిగా నా సేవలు అందించగలను. యజ్ఞయాగాది క్రతువులు వాటిఫలితాలు పరమేశ్వరుని ఆధీనం ఈ విషయంలో నేను నిమిత్తమాత్రుడను. నేను చెప్పిన జ్యోతిష్యఫలితాలు మీ ముందున్నాయి. కొన్ని సంవత్సరాలుగా నేను వ్రాసినవి, చెప్పినవి ఏ మేరకు ఫలించాయో మీకు తెలుసు. ముఖస్తుతి జ్యోతిష ఫలితాలు చెప్పడం మొదటి నుండీ నా విధానానికి వ్యతిరేకం. ఇతరులకు నచ్చినా నచ్చకపోయినా స్పష్టంగా చెప్పడం నా విధానం. అదే విధానంలో ఈ సంవత్సరం పంచాంగంలో కొన్ని విషయాలు వివరించాను. ఈ శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం మీకు అన్ని విధాలా బాగుండాలని ఆ పార్వతీపరమేశ్వరులను ప్రార్థించుచున్నాను. మీ అందరి ఉపయోగార్థం రాహు-కేతువులు సమస్త ప్రభావాలు, అంగారకుడు, శుక్రుడు పుస్తకాలు విడుదల చేశాను. త్వరలో జాతకాలు-జీవితాలు పుస్తకం విడుదల చేస్తాను. శని భగవానుడి గురించి రాసిన పుస్తకం కూడా విడుదల చేస్తాను. నా రచనలను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

అస్మత్ గురు పితామహులు, పితామహి కీ.శే. తాతగారు శివశ్రీ ములుగు నాగ లింగయ్య గారు, వారి ధర్మపత్ని మా బామ్మగారు భ్రమరాంబ గార్ల మరియు కీర్తిశేషులు మా తల్లిదండ్రులైన ములుగు అన్నపూర్ణమ్మ-విశ్వనాథం గారి దయావిశేషములతో సంప్రాప్తించిన పరిజ్ఞానంతో జ్యోతిష్య శాస్త్ర సేవ చేసుకుంటున్నానని ఈ సందర్భంగా మీ అందరి సమక్షంలో నా పూర్వీకుల పేర్లు పునశ్చరణ చేయుచున్నాను.

ముఖ్య గమనిక: - సిజేరియన్ ముహూర్తాలు, కోడిపందాలకు, గుర్రపు పందాలకు, లాటరీలకు, బెట్టింగులకు, పేకాట, పులిజూదం వంటి విషయాలకు జ్యోతిషశాస్త్ర సలహాలు చెప్పలేను దయచేసి అడగవద్దు.

ఈ శ్రీ శుభకృత్‌నామ సంవత్సర పంచాంగాన్ని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి
దివ్య పాదారవిందములకు సమర్పిస్తున్నాను.

జన విధేయుడు

ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి.

జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి దివ్య పాదారవిందములకు సమర్పణ



శంభోమహాదేవ

నాన్నగారికి నమస్కరిస్తూ...



మా నాన్నగారు శ్రీ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి కీ।।శే।। శ్రీ ములుగు రామలింగేశ్వర వర ప్రసాదు సిద్ధాంతి గారు జ్యోతిష్య శాస్త్రంలో కొన్ని కొత్త అధ్యాయాలు వ్రాశారు. అందరికీ అర్థంకాదు అనుకునే శాస్త్రాన్ని ఆయన సామాన్య మానవుడికి అందుబాటులోకి తీసుకువచ్చారు. అందరూ దీనివలన బాగుండాలని, బాగుపడాలని ఆయన అనుకున్నారు. ఆయన అంతా ఇంతా అని శ్రమించలేదు, ఒకరోజు, రెండు రోజులు కాదు, కొన్ని సంవత్సరాల పాటు అహర్నిశలు శ్రమించారు. దానిగురించి కష్టపడ్డారు. మహర్షులు గొప్ప యాగాలు చేశారని మనం గ్రంథాలలో చదువుకున్నాము. ఒక మనిషి ఒక మహాయజ్ఞాన్ని ప్రారంభించి దానికి తన జీవితాన్ని, సమయాన్ని, శక్తిని హవిస్సుగా ధారపోశారు. జీవితపర్యంతం ఆ కార్యం కోసం కష్టపడి చివరి రోజున కూడా తన కర్తవ్యాన్ని నిర్వర్తించుకొని, తన జీవితాన్ని లింగైక్యం చేసుకున్నారు. ఆ కృషి, ఆ పట్టుదల, వృత్తిపట్ల భక్తి, శద్ధలు, అంకితభావం, శాస్త్రం పట్ల అచంచలమైన విశ్వాసం అనన్యసామాన్యం చూసి ఆశ్చర్యపోయిన వాళ్ళు కొన్ని వేల మంది ఉన్నారు.

నాన్న ఎందుకు ఇంతరాత్రిపూట కష్టపడుతున్నావు? విశ్రాంతి తీసుకోవచ్చు కదాని అడిగినప్పుడు నువ్వుండమ్మా ! పెద్దాయన(శివయ్య) ఎప్పుడు పిలుస్తారో, ఈలోపల నా పరిజ్ఞానం, దైవానుగ్రహం కలిగినంత మేరకు నన్ను రాయనివ్వు. నేను ఇక్కడ రాసిపెడతాను. ఆ తర్వాత నువ్వు చూసుకో అని ఆయన కొన్ని వందలసార్లు అన్నారు. నాన్న అలాంటి మాటలు అనకండి, నాకు బాధగా ఉంటుంది అని అనే దానిని. తప్పదమ్మా ! కొన్ని మనకు నచ్చవచ్చు, కొన్ని మనకు నచ్చకపోవచ్చు. ప్రకృతి ధర్మం అందరికీ సమానమే కదా. ఉండటానికి అవకాశం వచ్చినప్పుడు, వెళ్ళడానికి కూడా అవకాశం వస్తుంది. కానీ ఇక్కడ మనిషి చేసే పనులు ఏమిటి ? మంచి చెడులు, బాధ్యతగా ఉన్నాడా? లేడా? అనేది ప్రధానంగా ఆ పరమేశ్వరుడు చూస్తాడు కదా. శివయ్య దగ్గరకు వెళ్ళినప్పుడు నువ్వు ఏం చేశావు అని నీ నోటితో నువ్వు చెప్పు అని అడిగినప్పుడు ఏం చెప్పాలి ? అయ్యా మీరు ఇంత గొప్ప జీవితం ఇచ్చారు కానీ నేను మూర్ఖుడను, మొత్తం నాశనం చేశాను అని ఎలా చెప్పగలను ? అందుకే మనం మంచి పనులు చేయాలి, మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, సహోదరసహోదరీ వర్గం, స్నేహితులు, సన్నిహితులు, భార్య, భర్త, పిల్లలు తనతో ఉన్నవారందరికీ తనవంతుగా తనబాధ్యత నిర్వర్తించాలి. వృత్తిపరంగా మనం, మనకి అవకాశం ఉన్నంత వరకు కాదు, అవకాశం లేకపోయినా అవకాశం ఏర్పర్చుకొని మరీ మనం ఆ పని చేయాలి. బహుశ ఆయన మాటలు, ఆయన చేసిన పనులు పెద్దాయన చూశారేమో, ఈ మధ్య కాలంలో ఎంతో మంది చాలా బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. కానీ నాన్నగారు చాలా సునాయాసంగా శివైక్యం చెందారు. మా నాన్నగారి దగ్గరి నుండి ఎన్నో నేర్చుకోవచ్చు. కేవలం ఆయన జ్యోతిష్యశాస్త్రంలో చేసిన పనులు కొన్నిసంవత్సరాల పాటు నాకు, నాబోటి ఎంతోమంది శిష్యులకు మార్గదర్శకంగా ఉంటాయి. ఇది కాక ఒకమనిషి ఎలా బ్రతకాలి ? ఎలా ఉండాలి? తన ఆలోచనలు ఎలా ఉండాలి? అన్నదాని గురించి మా నాన్నగారి జీవితం ప్రత్యక్షంగా చూసినవారు, పరోక్షంగా విన్నవారు ఎంతో నేర్చుకోవచ్చు.

ఆయన కైలాసంలో ఆ పరమశివుడిని ప్రత్యక్షంగా సేవిస్తున్నారని భావిస్తున్నాను. ఆ పరమేశ్వరుడి అనుగ్రహంతో ఆ భ్రమరాంబాదేవి మా నాన్న గారిని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. ఆయన నాకు కేవలం తండ్రి మాత్రమే కాదు. ఒక గురువు, ఒక స్నేహితుడు, యజమాని, కోపిష్టిరుద్రుడు నాన్నగారితో కలిసి పదేళ్ళకు పైగా జ్యోతిష్యశాస్త్రంలోఆయనతో కలిసి ఒక కూతురిగా, శిష్యురాలిగా, సహాయకురాలిగా నేను పనిచేయడమనేది నా పూర్వజన్మ సుకృతం. మా నాన్నగారు, మా అన్నయ్యగారి ఆశీస్సుతో వారు ప్రారంభించిన ఈ సత్కర్యాన్ని వాళ్ళ సంకల్పాన్ని మీ ఆశీర్వచనంతోఆశీస్సులతో, ఆధరాభిమానాలతో నేను ముందుకు తీసుకువెళ్ళదలిచాను. మా నాన్నగారితో కలిసి గడిచిన ఈ సంవత్సరాలు అన్ని రాబోయే నా జీవితంలో వచ్చే సంవత్సరాలకు పునాదులుగా, మార్గదర్శకంగా మారుతాయి. నాకు తెలియని ఎన్నో విషయాలను నాకునేర్పించి, తెలియజేసి, కొన్నివిషయాలలో మరీక్షుణ్ణంగా ఎలా పట్టునిసాధించాలో ఆయన నాకు నేర్పారు. నాకు మా నాన్నగారి అంత స్థాయి, పరిజ్ఞానం, దైవానుగ్రహం కలగాలని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని, శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారిని, మా ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ అలివేలుమంగ, శ్రీపద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని కోరుకుంటూ, మా నాన్నగారు, మా అన్నయ్యగారు నా వెనుక ఉండి నడిపిస్తారని నమ్ముతూ, వారు మొదలుపెట్టిన కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించ పూనుకుంటున్నాను. మీ ఆశిస్సులు, సహాయసహకారాలు, ఆదరాభిమానుల పొందగలను అని ఆశిస్తూ....

ఇట్లు

మీ ఇంటి ఆడపడుచు

శ్రీమతి ములుగు శివజ్యోతి

ఇందులో.....

- దైవ ప్రార్థనలు 5
- శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్ 5
- శ్రీ సరస్వతీదేవి ప్రార్థన 7
- శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి 9
- ప్రతిరోజు రాశిచక్రాలు 27
- జాతకాలు - జీవితాలు 47
- రాశి ఫలితాలు - స్త్రీలకు ప్రత్యేక రాశి ఫలితాలు 54
- శుభప్రదమైన కంకణాలు 107
- పంచాంగము (2022-2023) 114
- శ్రీ ఆంజనేయము 146
- శ్రీ శుభకృత్‌నామ సంవత్సర శుభ ముహూర్తాలు 155
- శ్రీ శుభకృత్‌నామ సంవత్సరమునందు ముఖ్యమైన పండుగలు 158
- గౌరీ పంచాంగము 168
- జనన, మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు 168
- నక్షత్ర జనన ఫలితాలు 168
- నామనక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము 170
- శ్రీ శుభకృత్‌నామ సంవత్సర కర్తరీ నిర్ణయం 170
- వధూవరుల నక్షత్ర పొంతన 171
- తారాబలము చూచుకొనే క్రమము 172
- నవనాయక ఫలితములు 175
- నవగ్రహ సంచార భాష్యాలు (2022-2023) 177
- న్యూయార్క్ క్యాలెండర్ (2022-2023) 189

ఇవే కాకుండా యింకా ఎన్నో అంశాలు....

స్వాతి హెర్బల్స్ షాంపూ పౌడర్

100% హెర్బల్. ప్రకృతి సిద్ధమైన షాంపు. 1% కూడా సింథటిక్ కలవనిది. అపూర్వమైన సహసిద్ధమైన షాంపు. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి.

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్‌ని ఉపయోగించండి. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

స్వాతి హెర్బల్స్ రుద్రజడ

జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

లక్ష్మీ ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక్క నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

జీవితంలో ఒక్కసారైనా మీ జాతకాన్ని ములుగు సిద్ధాంతి గారికి చూపించాలని అనుకుంటారు. ములుగు సిద్ధాంతి గారు నిజాయితీ పరులు, జ్యోతిష్య బ్రహ్మ, జ్యోతిష్య విజ్ఞానవి శారద, శైవశాక్తేయ హోమ క్రతుబ్రహ్మ సిద్ధాంతిగారు. ఇప్పుడు అది సాధ్యపడదు. అయినప్పటికీ వారి వారసురాలు శ్రీమతి ములుగు శివజ్యోతిగారు వారి పరంపరను కొనసాగిస్తున్నారు. ఆధ్యాత్మిక రంగంలో జ్యోతిష్యం పేరుతో మోసాలు, అకృత్యాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రజలు కొద్దిమంది దొంగ జ్యోతిష్కుల వల్ల, దొంగ స్వామీజీల వల్ల నష్టపోతున్నారు. అందువల్లనే ములుగు సిద్ధాంతి గారి ఆశీస్సులతో వారి కుమార్తెకు మీ జాతకం చూపించడం మంచిదని మీకు ఈ విన్నపము చేస్తున్నాము.

ఇట్లు :- యం.ఎన్.యమ్ ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ రిసెర్చ్ & డెవలప్‌మెంట్ సొసైటీ, శ్రీశైలం



సర్వదేవతా ప్రార్థన

శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం ।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభుజం ॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ॥

శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్

1) కమలాకుచచూచుక కుంకుమతో
నియతారుణితాతుల నీలతనో ।
కమలాయతలోచన లోకపతే
విజయాభవ వేంకటశైలపతే ॥

2) సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిలదైవత మౌళిమణే ।
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృషశైలపతే ॥

3) అతివేలతయా తవ దుర్విషహై
రనువేలకృతై రపరాధశతైః।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే ॥

4) అధివేంకటశైల ముదారమతే
జనతాభిమతాధికదాన రతాత్ ।
పరదేవతయా గదితా న్నిగమైః
కమలాదయితాన్నపరం కలయే ॥

5) కలవేణురవావశగోపవధూ
శతకోటి వృతాత్స్మర కోటి సమాత్ ।
ప్రతివల్లవికాభిమతాత్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే ॥

6) అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే ।
రఘునాయక రామరమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే ॥

7) అవనీతనయా కమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహమ్ ।
రజనీచర రాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ॥

8) సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుఖాయమ మోఘశరమ్।
అపహాయ రఘూద్వహమన్యమహం
న కథంచన కంచన జాతు భజే ॥

9) వినా వేంకటేశం న నాథో న నాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి ।
హరే ! వేంకటేశ ! ప్రసీద ప్రసీద !
ప్రియం వేంకటేశ ! ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥

10) అహం దూరతస్తే పదాంభోజయుగ్మ
ప్రణామేచ్ఛయాంఒఒగత్య సేవాం కరోమి।
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో ! వేంకటేశ ।

11) అజ్ఞానినా మయా దోషా
నశేషాన్విహితాన్ హరే !
క్షమస్వ త్వం క్షమస్వ త్వం –
శేషశైల శిఖామణే ॥

తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ సుబ్రహ్మణ్య కరావలంబాష్టకం



హే స్వామినాథ కరుణాకర దీనబంధో ।
శ్రీ పార్వతీశ ముఖపంకజ పద్మబంధో ।
శ్రీశాది దేవగణ పూజిత పాదపద్మ ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

దేవాది దేవసుత దేవగణాధినాథ ।
దేవేంద్ర వంద్య మృదుపంకజ మంజుపాద ।
దేవర్షి నారద మునీంద్ర సుగీత కీర్తే ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

నిత్యాన్నదాన నిరతాఖిల రోగ హారిన్ ।
భాగ్యత్ప్రదాన పరిపూరిత భక్తకామ ।
శ్రుత్యాగమ ప్రణవ వాచ్య నిజస్వరూప ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్॥

క్రౌంచాసురేంద్ర పరిఖండన శక్తి శూల ।
పాశాది శస్త్ర వరమండిత దివ్య పాణే ।
శ్రీ కుండలీశ ధరతుండ శిఖీంద్రవాహ ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

దేవాధిదేవ రథమండల మధ్య వేద్య ।
దేవేంద్ర పీఠనగరం ధృఢ చాపహస్తం ।
శూరం నిహత్య సురకోటిభి రీడ్యమానం ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

హారాదిరత్న మణియుక్త కిరీట హార ।
కేయూర కుండల లసత్కవచాభిరామ ।
హేవీర తారక జయామరబృంద వంద్య ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

పంచాక్షరాది మమ మంత్రిత గాంగతోయైః
పంచామృతైః ప్రముదితేంద్ర ముఖై-ర్మునీంద్రైః ।
పట్టాభిషిక్త హరియుక్త వరాసనాథ
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్॥

శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా ।
కామాదిరోగ కలుషికృత దుష్ట చిత్తం ।
సిక్త్వాతు మా మమ కళాధర కాంతికాంత్యా ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠంతి ద్విజోత్తమాః ।
తే సర్వే ముక్తి మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః ॥
సుబ్రహ్మణ్యాష్టక మిదం ప్రాత రుత్థాయ యః పఠేత్ ।
కోటిజన్మకృతం పాపం తత్ క్షణా దేవ నశ్యతి ॥

ఋణ విమోచక అంగారక స్తోత్రమ్

సర్ప ఉంగరాన్ని ధరించి-నాగసింధూరంతో పూజిస్తే మంచిది.

ధ్యానం : రక్తమాల్యాంబర ధరం-శూల శక్తి గదాధరః-చతుర్భుజో మేషగతో-వరదశ్చ ధరాసుతః-మంగళో భూమిపుత్రశ్చ-ఋణహర్తా ధనప్రదః-స్థిరాసనో మహాకాయః-సర్వకామ ఫలప్రద-లోహితో లోహితాక్షశ్చ-సామగానం కృపాకరః-ధరాత్మజః కుజో భౌమో-భూమిదో భూమి నందనః-అంగారకోయమశ్చైవ-సర్వరోగాపహారకః-హృషేః కర్తాచ హర్తాచ-సర్వ దేవైశ్చ పూజిత-ఏతాని కుజనామాని-నిత్యం యః ప్రయతః పఠేత్-ఋణం న జాయతే తస్య ధనం ప్రాప్నోత్యసంశయః - అంగారక ! మహీపుత్ర ! భగవన్ ! భక్తవత్సల ! నమోస్తు తే మమాశేష ఋణమాశు వినాశయ-రక్తగంధైశ్చ పుష్పైశ్చ-ధూపదీపైర్గుడోదనైః-మంగళం పూజయి త్వాతు- మంగళాఽ హని సర్వదా-ఏకవింశతి నామాని-పఠిత్వాతు తదంతికే-ఋణరేఖాః ప్రకర్తవ్యా- అంగారేణ తదగ్రతః-తాశ్చ ప్రమార్జయే త్పశ్చాత్-వామపాదేన సంస్పృశన్- మూల మన్త్ర - అంగారక! మహీపుత్ర ! భగవన్ ! భక్తవత్సల - నమోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ - ఏవం కృతే న సందేహం-ఋణం హిత్వా ధనంలభవేత్ - మహతీం శ్రియ మాప్నోతి ! హ్యపరో ధనదో యువా-అర్ఘ్యం - అంగారక ! మహీపుత్ర ! భగవన్ ! భక్తివత్సల! మనోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ-భూమిపుత్ర ! మహాతేజ ! సహదోద్భవ పినాకిన- ఋణార్త స్త్వాం ప్రసన్నోస్మి - గృహాణార్ఘ్యం నమోస్తు తే - ఇతి అంగారక స్తోత్రమ్.

సంపూర్ణమ్

కృత్తిక నక్షత్రం ఉన్న రోజున ప్రారంభించుట మంచిది. కృత్తిక మంగళవారం, కృత్తిక సోమవారం ప్రారంభించుట మరింత మంచిది.
ఈ రోజులలో రుద్రాభిషేకం విశేష ఫలితం.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ సరస్వతీ స్తోత్రం

యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితా ।
యా వీణా వరదండ మండితకరా యాశ్వేతపద్మాసనా ।
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైస్సదా పూజితా ।
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణినిభై రక్షమాలాన్దధానా ।
హస్తైకేన పద్మం సితమపి చ శుకం పుస్తకం చాపరేణ ।
భాసా కుందేందు శంఖస్ఫటిక మణి నిభా భాసమానా సమానా ।
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా ॥

సురాసురైస్సేవిత పాదపంకజా కరే విరాజత్కమనీయ పుస్తకా ।
విరించి పత్నీ కమలాసన స్థితా సరస్వతీ నృత్యతు వాచిమేసదా ॥
సరస్వతీ సరసిజ కేసర ప్రభా తపస్వినీ సితకమలాసన ప్రియా ।
ఘనస్తనీ కమల విలోల లోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ ॥

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥
సరస్వతీ నమస్తుభ్యం సర్వదేవి నమో నమః ।
శాంతిరూపే శశిధరే సర్వయోగే నమో నమః ॥

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః ।
విద్యాధరే విశాలాక్షి శుద్ధజ్ఞానే నమో నమః ॥
శుద్ధస్ఫటిక రూపాయై సూక్ష్మరూపే నమో నమః ।
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వ సిద్ధ్యై నమో నమః ॥

ముక్తాలంకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః ।
మూలమంత్ర స్వరూపాయై మూలశక్త్యై నమో నమః ॥
మనోన్మని మహాభోగే వాగీశ్వరీ నమో నమః ।
వాగ్మ్యై వరద హస్తాయై వరదాయై నమో నమః ॥
వేదాయై వేదరూపాయై వేదాంతాయై నమో నమః ।
గుణదోష వివర్జిన్యై గుణదీప్యై నమో నమః ॥

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః ।
సంపన్నాయై కుమార్యైచ సర్వజ్ఞేతే నమో నమః ॥

యోగానార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః ।
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః ॥
అర్ధచంద్ర జటాధారి చంద్రబింబే నమో నమః ।
చంద్రాదిత్య జటాధారి చంద్రబింబే నమో నమః ॥
అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః ।
అణిమాద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః ॥
జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః ।
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః ॥
పద్మదా పద్మవంశా చ పద్మరూపే నమో నమః ।
పరమేష్ట్యై పరమూర్త్యై నమస్తే పాప నాశినీ ॥
మహాదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః ।
బ్రహ్మ విష్ణు శివాయై చ బ్రహ్మ నార్యై నమో నమః ॥
కమలాకర పుష్పా చ కామరూపే నమో నమః ।
కపాలి కర్మదీప్తాయై కర్మదాయై నమో నమః ॥
సాయంప్రాతః పఠేన్నిత్యం షాణ్మాసాత్సిద్ధిరుచ్యతే ।
చోరవ్యాఘ్ర భయం నాస్తి పఠతాం శృణ్వతామపి ॥
ఇత్థం సరస్వతీ స్తోత్ర మగస్త్యముని వాచకమ్ ।
సర్వసిద్ధి కరం నృణాం సర్వపాప ప్రణాశనమ్ ॥

శ్రీ సరస్వతీదేవి ప్రార్థన

శ్లో॥ **సరస్వత నమస్తుభ్యం వరదే కామరూపిణీ**
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా।
పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ
నిత్యం పద్మాలయాం దేవీ సామాంపాతు
సరస్వతీ భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహా॥

నవగ్రహ స్తోత్రములు

అందరూ పఠించదగినది - మంచి జరుగుతుంది.
ప్రయత్నించండి. సంఖ్యను శక్తి మేరకు నిర్ణయించుకోండి.

నవగ్రహములు	శ్లో॥	ఆదిత్యాయ చ సోమాయ, మంగళాయ, బుధాయ చ । గురు, శుక్ర, శనిభ్యశ్చ, రాహవే కేతవే నమః ॥
శ్రీ సూర్యగ్రహము	శ్లో॥	జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిం। తమోఽరిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥
శ్రీ చంద్రగ్రహము	శ్లో॥	దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవం । నమామి శశినం సోమం । శంభో ర్మకుట భూషణమ్ ॥
శ్రీ అంగారకగ్రహము	శ్లో॥	ధరణీ గర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం । కుమారం శక్తి హస్తం । తం మంగళం ప్రణమామ్యహమ్ ॥
శ్రీ బుధగ్రహము	శ్లో॥	ప్రియంగు కలికాశ్యామం । రూపేణా ప్రతిమం బుధం । సౌమ్యం సౌమ్య గుణోపేతం । తం బుధం ప్రణమామ్యహమ్ ॥
శ్రీ గురుగ్రహము	శ్లో॥	దేవానాంచ ఋషీణాంచ । గురుం కాంచన సన్నిభం । బుద్ధిమంతం త్రిలోకేశం । తం నమామి బృహస్పతిమ్ ॥
శ్రీ శుక్రగ్రహము	శ్లో॥	హిమకుంద మృణాలాభం । దైత్యానాం పరమం గురుం । సర్వశాస్త్ర ప్రవక్తారం । భార్గవం ప్రణమామ్యహమ్ ॥
శ్రీ శనిగ్రహము	శ్లో॥	నీలాంజన సమాభాసం । రవి పుత్రం యమాగ్రజం। ఛాయామార్తాండ సంభూతం । తం నమామి శనైశ్చరమ్॥
శ్రీ రాహుగ్రహము	శ్లో॥	అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్దనం। సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహమ్॥
శ్రీ కేతుగ్రహము	శ్లో॥	ఫలాశ పుష్ప సంకాశం । తారకా గ్రహమస్తకం। రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహమ్॥

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ శంకర భగవత్ పాదులు రచించిన

కనకధారా స్తోత్రమ్

సిద్ధగంధము ధరించి ఈ స్తోత్రము పఠించండి.



వందే వందారు మందారం ఇందిరానంద కందలం ।
అమందానంద సందోహం బంధురం సింధురాననమ్ ॥

అంగం హరేః పులక భూషణ మాశ్రయంతీం ।
భృంగాంగనేవా ముకుళాభరణం తమాలం ।
అంగీకృతాఖిల విభూతి రపాంగలీలా ।
మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః ॥

ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః ।
ప్రేమత్రపా ప్రణిహితాని గతా గతాని ।
మాలాదృశోరు మధుకరీవ మహోత్పలేయా ।
సామే శ్రియం దిశతు సాగర సంభవాయాః ॥

విశ్వామరేంద్ర పద విభ్రమ దాన దక్షా ।
మానంద హేతురధికం మురవిద్విషోపి ।
ఈషన్నిషీదతు మయి క్షణ వీక్షణార్ధం ।
ఇందీవరోదర సహోదర మిందిరాయాః ॥

ఆమీలితాక్షా మధిగమ్య ముదా ముకుందం ।
ఆనంద కంద మనిమేష మనంగ తంత్రం ।
ఆకేకర స్థిత కనీనికపక్ష్మ నేత్రం ।
భూత్యై భవేన్మమ భుజంగ శయాంగనాయాః ॥

కాలాంబుదాలీ లలితోరసి కైటభారేః ।
ధారాధరే స్ఫురతి యా దటి దంగనేవా ।
మాతు స్సమస్త జగతాం మహనీయ మూర్తీం ।
భద్రాణి మే దిశతు భార్గవ నందనాయాః ॥

బాహ్వంతరే మధుజితః శ్రిత కౌస్తుభే యా ।
హారావళీవ హరినీల మయీభాతి ।
కామప్రదా భగవతోపి కటాక్ష మాలా ।
కల్యాణమావహతు మే కమలాలయాయాయాః ॥

ప్రాప్తం పదః ప్రథమతఃఖలు యత్ప్రభావాత్।
మాంగళ్య భాజి మధు మాథిని మన్మథేన ।
మయ్యాపదేత్త ఇహమందర మీక్షణార్ధం ।
మందాలసంచ మకరాలయ కన్యకాయాః ॥

దద్యాద్దయాను పవనో ద్రవిణాంబుధారా ।
మస్మిన్న కించ నవిహంగ శిశౌ విషణ్ణే ।
దుష్కర్మ ఘర్మ మపనీయ చిరాయదూరం ।
నారాయణప్రణయిని నయనాంబు వాహః ॥

ఇష్టా విశిష్ట మతయోపి యయాదయార్ద్ర।
దృష్ట్యా త్రివిష్టప పదం సులభం లభంతే ।
దృష్టిః ప్రవృష్ట కమలోదర దీప్తి రిష్టాం ।
పుష్టిం కృషీష్ట మమ పుష్కర విష్టరాయాః ॥

గీర్దేవతేతి గరుడధ్వజ సుందరేతి ।
శాకంభ రీతి శశిశేఖర వల్ల భేతి ।
సృష్టిస్థితి ప్రళయకేలిషు సంస్థితాయై ।
తస్యై నమస్త్రిభువనైక గురో స్తరుణ్యైః ॥

శ్రుత్యై నమోస్తు శుభకర్మ ఫలప్రసూత్యై ।
రత్యై నమోస్తు రమణీయ గుణార్ణవాయై ।
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై ।
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై ॥

నమోస్తు నాళీక నిభాననాయై ।
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై ।
నమోస్తు సోమామృత సోదరాయై ।
నమోస్తు నారాయణ వల్లభాయై ॥

నమోస్తు హేమాంబుజ పీఠికాయై ।
నమోస్తు భూమండల నాయికాయై ।

నమోస్తు దేవాది దయాపరాయై ।
నమోస్తు శార్ఙ్గ యుధ వల్లభాయై ॥

నమోస్తు దేవ్యై భృగునందనాయై ।
నమోస్తు విష్ణోరురసి స్థితాయై ।
నమోస్తు లక్ష్మ్యై కమలాలయాయై ।
నమోస్తు దామోదర వల్లభాయై ॥

నమోస్తు కాంత్యై కమలేక్షణాయై ।
నమోస్తు భూత్యై భువన ప్రసూత్యై ।
నమోస్తు దేవాదిభిరర్చితాయై ।
నమోస్తు నందాత్మజ వల్లభాయై ॥

సంపత్కరాణి సకలేంద్రియ నందనాని ।
సామ్రాజ్య దాన విభవాని సరోరుహాక్షీ ।
తద్వందనాని దురితా హరణోద్యతాని ।
మామేవ మాతరనిశం కలయంతు మాత్రే ॥

యత్కటాక్ష సముపాసనా విధిః ।
సేవకస్య సకలార్థ సంపదః ।
సంతనోతి వచనాంగ మానసై ।
త్వాం మురారి హృదయేశ్వరీం భజే ॥

సరసిజ నయనే సరోజహస్తే ।
ధవళతరాంశుక గంధమాల్య శోభే ।
భగవతి హరివల్లభే మనోజ్ఞే ।
త్రిభువన భూతికరి ప్రసీద మహ్యం ॥

దిగ్ఘస్తిభిః కనకకుంభ ముఖావసృష్ట ।
స్వర్వాహినీ విమల చారు జలప్లుతాంగీం ।
ప్రాతర్నమామి జగతాం జననీ మశేష ।
లోకాధినాథ గృహిణీ మమృతాబ్ధి పుత్రీం ॥

కమలే కమలాక్ష వల్లభేత్యం ।
కరుణాపూర తరంగి-తై రపాంగైః ।
అవలోకయ మామకించనానాం ।
ప్రథమం పాత్రామకృతిమం దయాయాః ॥

స్తువంతియే స్తుతిభిరభూభిరన్వహం ।
త్రయీ మయీం త్రిభువన మాతరం రమాం।
గుణాధికా గురుతరభాగ్యభాగినో ।
భవంతి తే భువి బుధభావితాశయాః ॥

సువర్ణధారాస్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మితం।
త్రిసంధ్యం యఃపఠేన్నిత్యం స కుబేర సమోభవేత్ ॥

శ్రీ శంకర భగవత్పాదవిరచితం కనకధారాస్తోత్రం సంపూర్ణమ్.

ఈ కనకధారా స్తోత్రము ఇంట్లో ఉంటే మంచిది. చదివితే మరింత మేలు

ఇది ఆదిశంకరులు పఠించి లోకానికి తెలియజేసిన కనకధారాస్తోత్రము. ఆదిశంకరులంతటి మహానుభావుడు లక్ష్మీదేవిని స్తోత్రం చేస్తే, అంతటి మహానుభావుడు ఏమి కోరుకోనున్నాడో? ఆ కోరికలు నెరవేర్చడం తనవల్లకాదేమోనన్న శంకతో మహాలక్ష్మి ముక్కోటి దేవతలతో సహా తరలివచ్చిందట ఎందుకైనా మంచిదని.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సంకటహర గణపతి స్తోత్రం

ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకం ।
భక్తావాసం స్మరేన్నిత్యం ఆయుష్కా కామార్థ సిద్ధయే ॥
ప్రథమం వక్రతుండం చ ఏక దంతం ద్వితీయకం ।
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకం ॥
లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టకం ॥
నవమం బాలచంద్రం చ దశమంతు వినాయకం ।
ఏకాదశం గణపతిం ద్వాదశంతు గజాననమ్ ॥
ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః ।
నచవిఘ్నభయం తస్య సర్వసిద్ధికరం ప్రభో ॥
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనం ।
పుత్రార్థీ లభతే పుత్రాన్ మోక్షార్థీ లభతే గతిమ్ ॥
జపేత్ గణపతిస్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్ ।
సంవత్సరేణ సిద్ధించ లభతే నాత్ర సంశయః ॥
అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వాయః సమర్పయేత్ ।
తస్యవిద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః ॥

అమృత యోగ సంకల్పంతో వినాయక పూజ చేయండి. పోటీ పరీక్షలలో విజయం తథ్యమని గ్రహించండి.

సన్యాసయోగాలు 4 విధాలు. దొంగ సన్యాసయోగములు 64 రకాలు.

మేషంలో రాహుగ్రహ సంచారం మూలికలపై ప్రభుత్వ అజమాయిషికి సంకేతం.

శ్రీ వీరభద్రస్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతారం – హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిరభస జ్వాలమాలావృతాంగమ్ ॥
భద్రకాళీ ప్రియాయ శ్రీ వీరభద్రం నమామి ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర

వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి



ఓం సత్యాత్మనేన్నమః
ఓం శివభక్తరంజితాయ నమః
ఓం సర్వాభీష్టఫలప్రదాయనమః
ఓం శీఘ్ర ప్రతిస్పందన గణయుక్తాయ నమః
ఓం భవబంధ హరాయ నమః
ఓం సద్భక్త శరణాయ నమః
ఓం శాంభవ విభవాయ నమః
ఓం యోగనాయకాయ నమః
ఓం భోగదాయకాయ నమః
ఓం కరాళ హస్తాయ నమః
ఓం కార్తికేయానుజాయ నమః
ఓం శంభు పుత్రాయ నమః
ఓం రుద్రాంశ సంభూతాయ నమః
ఓం పరమేశ్వర జటాధరోద్భవాయ నమః
ఓం మహేశ్వర ప్రియాయ నమః
ఓం మహాకాళీవృతాయ నమః
ఓం మహామణిగణాలంకృతాయ నమః
ఓం దుష్ట సంహారిణే నమః
ఓం మహాధీరాయ నమః
ఓం దైత్యాంతకాయ నమః
ఓం పట్టిసాయుధాయ నమః
ఓం శూలకరాలంకృతాయ నమః
ఓం మహావీర ఖడ్గధారిణే నమః
ఓం శివద్వేష భంజనాయ నమః
ఓం సర్వలోకైక వీరాయ నమః
ఓం సంపూర్ణ కామాయ నమః
ఓం నిష్కామాయ నమః
ఓం సుదర్శనాయ నమః
ఓం అచలాయ నమః
ఓం చరాచరాయ నమః
ఓం జటినే నమః
ఓం ధంధంధం ధమరుధ్వని ఘోషితాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం దక్షయజ్ఞ ధ్వంసకాయ నమః
ఓం నిరీశ్వర యాగ భంగాయ నమః
ఓం భద్రకాళీశ్వరాయ నమః
ఓం వరదాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం ఘోరాయ నమః
ఓం అఘోరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం భవోద్భవాయ నమః
ఓం జ్యేష్ఠాయ నమః
ఓం శ్రేష్ఠాయ నమః
ఓం భూతప్రేతాధినాథాయ నమః
ఓం వీర రసాయ నమః
ఓం భీమబలాయ నమః
ఓం ధక్షాధ్వరహరాయ నమః
ఓం వీర శిఖామణినే నమః

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఓం మహాబలాయ నమః
ఓం విజయాయ నమః
ఓం కాలజ్ఞాన పురుషాయ నమః
ఓం పిశాచగ్రహపీడా పరిహారాయ నమః
ఓం క్షుద్రపీడా పరిహారాయ నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం తక్షణ ఫలిత ప్రసాదితాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
ఓం భూతనాథాయ నమః
ఓం రక్తవర్ణనేత్రాయ నమః
ఓం భక్తసులభాయ నమః
ఓం ఫాలాక్షప్రియాయ నమః
ఓం మహా భీషణాయ నమః
ఓం ఆగ్రహానుగ్రహ సంపన్నాయ నమః
ఓం దధీచి వర ప్రదాయ నమః
ఓం వ్యోమగాయ నమః
ఓం భద్రకాళీప్రియాయ నమః
ఓం పరమ కృపాజలనిధే నమః
ఓం శిష్టరక్షకాయ నమః
ఓం దుష్టశిక్షణాయ నమః
ఓం భద్రకృతే నమః
ఓం భారహృతే నమః
ఓం పశుపతయే నమః
ఓం శత్రుకృత అపచార నిర్మూలనే నమః
ఓం భద్రకాళేశ్వరాయ నమః
ఓం భుక్తి ముక్తి ప్రదాయినే నమః
ఓం కామఫల ప్రదాత్రే నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం అభయ ప్రదాయ నమః
ఓం శరభాయ నమః
ఓం దశ్శరభాయ నమః
ఓం అద్భుతతాండవాయ నమః
ఓం సర్పదోష నివృత్తయే నమః
ఓం మహాతేజాయ నమః
ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
ఓం భాను వరప్రదాయ నమః
ఓం ఊర్ధ్వకేశాయ నమః
ఓం రుద్రావతారాయ నమః
ఓం విశ్వనాథయే నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం అకాల మృత్యు సంహర్త్రే నమః
ఓం కాల మృత్యు భయంకరాయ నమః
ఓం సకలాగమ శోభితాయ నమః
ఓం యజ్ఞ పురుషాయ నమః
ఓం దీర్ఘ ఆయురారోగ్యప్రదాయకాయ నమః
ఓం సౌభాగ్యదాయకాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం భద్రకాళీ మనోహరాయ నమః
ఓం సభాశిఖామణియే నమః
ఓం కుమారాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః
ఓం పరమాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం రవ్యాది గ్రహాపీడానివృత్తాయ నమః
ఓం సకల సౌఖ్యకరాయ నమః
ఓం సాధ్యాసాధ్యసమర్థాయ నమః
ఓం సకలాభీష్ట ప్రదాయ నమః

శరభ శరభ దశ్శరభశ్శరభ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామినే నమః
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష వీరభద్రా రక్ష రక్ష భద్రకాళీ
శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి
సంపూర్ణం అని చెప్పి ఎర్రని అక్షింతలు స్వామికి సమర్పించి
వాటిని శిరస్సున ధరించవలెను.
అనేన మయాకృతేన వీరభద్ర స్వామి పూజాఫలం పరమేశ్వరార్పణం-అని అక్షింతలు చేతిలోకి తీసుకొని చిన్న ఉద్ధరిణతో
నీళ్ళను చేతిలో పోసి - స్వామివారి పటం వద్ద సమర్పించవలెను.
ఇది నిష్ఠతో, దీక్షతో నిర్వహించాలి. పొరపాట్లు దొర్లరాదు.

శ్రీ వీరభద్రస్వామి చరిత్ర

శ్రీ వీరభద్రస్వామి సతీమణి భద్రకాళి మహోగ్ర స్వరూపానికి సంపూర్ణ రూపమే వీరభద్రుడు. ఈయన ఆయుధం పేరు పట్టెశం. వేయి చేతులు కలిగి అనేక ఆయుధములు శస్త్రాస్త్రములు ధరించిన సంపూర్ణ రుద్ర స్వరూపుడు. సమస్తములైన భూత, ప్రేత, పిశాచ గణాలు, శాకినీ, ఢాకినీ, కామినీ వంటి ప్రమథగణ పిశాచాలు - ఈయన అధీనము - రుద్రగణాలు ఈయనను సేవిస్తాయి. విపత్కర సమయంలో - దిక్కు తోచని పరిస్థితిలో భక్తులను ఆదుకొనే పరమభోళామూర్తి. సమస్త క్షుద్ర గణాలకు-వీరభద్రుడంటే పరమ భయం-స్వామిని తలంచిన వారికి, సేవించిన వారికి పిశాచ బాధలు-సర్పదోషాలు, క్షుద్ర శక్తులు దరిజేరవు. పిశాచ గణాలకు అధిపతి అంటే వాటిని ప్రోత్సహించే వాడని అర్థం కాదు. అమంగళమైన శక్తులన్నింటికి వీరభద్రుడంటే మిక్కిలి భీతి అని గ్రహించండి.

అందరి కోరికలు తీర్చేవాడు పరమేశ్వరుడైతే ఆయన ఆదేశాన్ని అనుసరించి-దక్షుని యజ్ఞాన్ని సర్వనాశనం చేసి-శివునికే మానసిక ఉపశమనాన్ని కలుగజేసిన మహత్తర-పరాక్రమవంతుడు శివ మానస పుత్రుడు శ్రీ వీరభద్రుడు.

శివద్రోహి అయిన దక్షుడు పరమేశ్వరుని అవమానించడానికి భృగుమహర్షి సారథ్యంలో చేసిన నిష్ఫల కార్యమే దక్షయజ్ఞము. తన తండ్రి దక్షుడు తలపెట్టిన యాగాన్ని గురించి తెలుసుకున్న సతీదేవి-తండ్రితో చెప్పి ఇట్టి యాగాన్ని నిర్వహించకుండా నచ్చ జెప్పాలని దక్షుని యాగశాలకు వేంచేసింది శంకరపత్ని సతీదేవి. సతీదేవి ప్రయత్నాలు ఫలించలేదు. దక్షుని బుద్ధి మారలేదు. కైలాసం వీడి-నన్ను విడిచి-దక్షుని యజ్ఞ వాటికకు వెళ్ళవద్దని-పరమేశ్వరుడు ముందుగానే తన అర్ధాంగి అయిన సతీదేవికి చెప్పడం జరిగింది. తన తండ్రి శివద్వేష బుద్ధిని మార్చి నిరీశ్వర యాగాన్ని మాన్పించే

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

అవకాశం కల్పించమని అందులకు దక్షుని ఇంటికి (తన పుట్టింటికి) వెళ్ళేందుకు అనుమతి ప్రసాదించమని పరమేశ్వరుని వేడుకున్నది జగన్మాత సతీదేవి. త్రికాలవేత్త పరమేశ్వరుడు జరిగినది, జరుగుతున్నది, జరగబోతున్నది సర్వం ఆయనకు తెలుసు. ఎంతగా జెప్పినా-మంకుపట్టు వీడని సతీదేవికి "వెళ్ల"డానికి అనుమతించాడు.

సతీదేవి వెంట "వెళ్ళి రావల్సిందిగా" నందికి, భృంగికి అనుమతినిచ్చాడు. పరమేశ్వరుడు-ఏకాగ్ర ధ్యానంలో నిమగ్నమయ్యాడు. కైలాస పర్వత ప్రాంతం అంతటా ప్రళయం ముందరి ప్రశాంతత ఆవరించింది.

దక్షయజ్ఞవాటికలో ప్రవేశించిన సతీదేవికి అవమాన పరంపర ఎదురైనది. దధీచి మహర్షి మాట పెడచెవిన బెట్టినట్లుగానే-సతీదేవి మాట కూడా వినలేదు దక్షుడు. పిలవని చోటుకు వెళ్ళిన ఇంద్రునికైనా అవమానం తప్పదు గదా ! సతీదేవి విషయంలోను అదే జరిగింది. దక్షుని శివద్వేషాన్ని-శివదూషణను విని, చూసి మిక్కిలి రోదించి మనస్సు బాధాతప్త హృదయంలో జ్వలితం కాగా తీవ్ర వేదనతో, ఎడమ కాలి బొటన వేలును భూమిపై రాసి యోగాగ్నిని సృష్టించుకొని ఆత్మార్పణ గావించింది సతీదేవి. ఆ దృశ్యం చూసిన దేవతా గణాలు, ఋషులు, మహర్షులు, పౌరాణికులు స్థాణువులైనారు. చేతన భూతనములు స్తంభించెను. భూమ్యాకాశములు ఏకమగునట్లు శివ గణములు రోదించినవి. అగ్నిపర్వతములు బ్రద్దలయ్యెను. సముద్రమందు బడబాగ్ని పుట్టినది, పంచభూతములు అదుపు తప్పినవి. రక్తధారలతో మబ్బులు వర్షించెను. సమస్త పశుపక్షి జాలమంతయు హాహాకారములు చేయుచున్నవి. రోదన వేదనలు కైలాసపతి కర్ణములకు సోకె. సతీ వియోగము గ్రహించి, భరించలేని ఆగ్రహంతో పరమేశ్వరుడు జటాజూటం నుండి ఓ జడను లాగి కైలాస పర్వతంపై మోదినాడు. ఆ జడ రెండు పాయలుగా చీలినది. అందు నుండి మొదటగా శ్రీ వీరభద్రస్వామి తదుపరి భూతకోటితో భద్రకాళి ఉద్భవించెను. వెయ్యి మంది సూర్యుల కాంతితో వెలిగిపోతున్నాడు "వీరభద్రుడు". ప్రళయాగ్ని స్వరూపుడై వెయ్యి చేతులతో లెక్కలేనన్ని ఆయుధాలతో, మహోగ్ర రూపంతో, అరుణ వర్ణమైన నేత్రములతో, విశాలమైన చేతులతో మహాపరాక్రమానికి మూలవిరాట్టుగా వెలిగిపోతున్నారు వీరభద్రస్వామి. భద్రకాళీ సమేతుడైన వీరభద్రుడు పరమేశ్వరుని ఎన్నో విధములుగా స్తుతించి-తండ్రీ! మీ ఆజ్ఞ ఏమి? నిర్వర్తించెదను అని పలికిన వీరభద్రుని చూసి పరమేశ్వరుడు - దక్షుని యజ్ఞం వినాశనం చేయమని ఆజ్ఞాపించాడు. ముల్లోకములలో ఎవ్వరూ ఎదురొడ్డి పోరాడలేని అపూర్వశక్తిని ప్రసాదించాడు వీరభద్రస్వామికి. "పట్టెశం" చేతబూనినాడు వీరభద్రుడు. వేయి సింహాలు రథాన్ని లాగుచుండగా ఆ రథాన్ని అధిరోహించారు. భద్రకాళీ సమేతుడైన వీరభద్రస్వామివారు రుద్ర గణాలు, భూత, ప్రేత, పిశాచ గణాలు స్తుతిస్తూ అనుసరించాయి. జయ జయ ధ్వానాలు మిన్ను ముట్టాయి. దక్షయజ్ఞవాటిక స్మశానవాటిక అయింది. దేవతా గణాలకు వీరభద్రుని చేతిలో పరాజయం, పరాభవం ఎదురైనది. రక్తం ఏరులై, నదులై ప్రవహించినది. యజ్ఞాన్ని ప్రోత్సహించిన భృగుమహర్షికి ఘోర పరాజయం, పరాభవం మిగిలినది. దక్షుని తలను మండుతున్న యజ్ఞ గుండంలోకి నరికి పడేశాడు వీరభద్రుడు. సూర్య భగవానుడికీ పరాభవం తప్పలేదు. మహోజ్వల భీకర రూపంతో, పరాక్రమంతో విరాజిల్లుతూ తన ఆయుధ ఘాతంతో కనిపించినవారిని కనిపించినట్లుగా యమపురికి పంపుతున్నాడు వీరభద్రుడు.

శ్రీ భద్రకాళిమాత కూడా పరాక్రమంలో స్వామికి తీసిపోలేదు. భూత, ప్రేత, పిశాచ గణాలు, రుద్రగణాలు యజ్ఞాన్ని సంపూర్ణ విధ్వంసం చేసాయి. దక్షుడు తలపెట్టిన నిరీశ్వర యాగం విషాదాంతమైనది. తదుపరి ఈశ్వరేచ్ఛను అనుసరించి మిగిలిన చరిత్ర ముగిసింది. దక్షుని మన్నించి పునర్జీవితుని చేశాడు ఈశ్వరుడు. మరణించిన వారిని తిరిగి బ్రతికించాడు.

నిరీశ్వర దక్షయజ్ఞ కారణంగా పరమేశ్వరుని సంకల్పంతో జన్మించిన వీరభద్రుడు-మహోగ్ర స్వరూపుడైన అఖండ మహిమాన్వితుడు. కొలిచే భక్తులకు స్వామి ప్రసాదించే వరాలు, లీలలు, అనేకం సర్వసాధారణం. భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయాలు ఎన్నో వున్నాయి. (స్వయంభువములు, ప్రతిష్ఠితములు)

ప్రసిద్ధి చెంది ప్రఖ్యాతి వహించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయాల్లో ప్రముఖమైనది **కురవి.** పడమట ముఖ మంటపం గలిగిన ఈ వీరభద్రస్వామి దేవాలయం చాలా పురాతనమైనది. స్వామి మహిమలు అనంతములై వెలిసిన దేవాలయం ఇది. కురవి దేవాలయంలో నిద్ర చేయడం, తడి బట్టలతో స్వామి దేవాలయ ప్రదక్షిణ చేయడం భక్తులకు ఆనవాయితీ, ఆచారం. వరంగల్ జిల్లా కురవి మండలంలోని కురవి గ్రామంలో ఈ దేవాలయం గలదు. స్వామివారి గుడి ప్రక్కన భద్రకాళీ దేవాలయం ఉంది. జీవితంలో ఓ సారైనా కురవి వీరభద్రుడిని దర్శించాలని ఉబలాటపడేవారు. శాశ్వత భక్తులుగా మారిపోవడం చాలా సాధారణమైన విషయం. మహిమలు, భగవత్ సంబంధమైన అనుభూతులు ఎవరి మనసుకి వారికే పరిమితం కావాలి. స్వామిని దర్శించి కటాక్షాన్ని పొందండి.

మహిమలు గురించి ఎంత ఎక్కువగా వ్రాసినా వాస్తవంలో అంతకంటే ఎక్కువ మంచి జరుగుతున్నది. క్రమపద్ధతి ప్రకారం-స్వామిని సేవించి-ధన్యులగుదురు గాక.

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

అనుగ్రహ ప్రాప్తిరస్తు

క్షేత్ర సందర్శన ఫలా ప్రాప్తిరస్తు-శివ సంకల్పమస్తు.

పూర్వజన్మ సుకృతం కలవారికే లలితకళలు అబ్బుతాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మహామృత్యుంజయ మంత్రము

ఓం త్ర్యంబకం యజామహే సుగన్ధిం పుష్టివర్ధనం
ఉర్వారుకమివబన్ధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్ ॥
(ఉపదేశం తీసుకుని పఠించండి.)

మహా మృత్యుంజయ స్తోత్రమ్

ఓం అస్య శ్రీ మహామృత్యుంజయ స్తోత్రమహామంత్రస్య
శ్రీ మార్కండేయ ఋషిః, అనుష్టుప్ ఛందః
శ్రీ మృత్యుంజయో దేవతా, గౌరీ శక్తిః
మమ సర్వారిష్ట సమస్త మృత్యుశాంత్యర్థే జపే వినియోగః ॥

ధ్యానమ్

చంద్రార్యాగ్ని విలోచనం స్మితముఖం – పద్మద్వయాంతఃస్థితం।
ముద్రాపాశమృగాక్షసక్రవిలస – ద్బాణిం హిమాంశుప్రభమ్।
కోటీందుప్రభల వత్సుధాప్లుతతనుం – హారాదిభూషోజ్జ్వలమ్।
కాంతం విశ్వవిమోహనం పశుపతిం–మృత్యుంజయం భావయే. 1

ఓం రుద్రం పశుపతిం స్థాణుం – నీలకంఠ ముమాపతిమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 2

కాలకంఠం కలామూర్తిం – కాలాగ్నిం కాలనాశనమ్,
నీలకంఠం విరూపాక్షం – నిర్మలం నిలయప్రభుమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 3

వామదేవం మహాదేవం – లోకనాథం జగద్గురుం,
దేవదేవం జగన్నాథం – దేవేశం వృషభధ్వజమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 4

గంగాధరం మహాదేవం – సర్వాభరణ భూషితమ్,
అనాథపరమానందం – కైవల్యపదగామినం,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 5

స్వర్గాపవర్గ దాతారం – సృష్టిస్థితి వినాశనమ్,
ఉత్పత్తిస్థితిసంహార – కర్తారం గురు మీశ్వరమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 6

మార్కండేయకృతం స్తోత్రం – యః పఠే చ్ఛివసంనిధౌ,
తస్య మృత్యుభయం నాస్తి – నాగ్నిచోరభయం క్వచిత్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 7

శతావర్తం ప్రవర్తవ్యం – సంకటే కష్టనాశనమ్
శుచిర్భూత్వా పఠేత్ స్తోత్రం – సర్వసిద్ధి ప్రదాయకమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 8

మృత్యుంజయ మహాదేవ – త్రాహి మాం శరణాగతం
జన్మమృత్యుజరారోగైః – పీడితం కర్మబంధనైః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 9

తావత స్త్వద్గత ప్రాణః – త్వచ్చిత్తోఽహం సదామృడ,
ఇతి విజ్ఞాప్య దేవేశం – త్ర్యంబకాఖ్యం మనుం జపేత్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 10

నమశ్శివాయ సాంబాయ – హరయే పరమాత్మనే
ప్రణతక్లేశనాశాయ – యోగినాం పతయే నమః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 11

ఇతి మృత్యుంజయ స్తోత్రమ్.

శ్రీ శివ తాండవ స్తుతి

1. జటాటవీగలజ్జలప్రవాహపావితస్థలే ।
గలేవలంబ్యలంబితాంభుజంగతుంగమాలికామ్।
ధమడ్డమడ్డమడ్డమన్నినాదవడ్డమర్వయం
చకారచండతాండవంతనోతునశ్శివశ్శివమ్

2. జటాకటాహసంభ్రమభ్రమన్నిలింపనిర్ఝరీ
విలోలవీచివల్లరీవిరాజమానమూర్ధని ।
ధగద్ధగద్ధగజ్జ్వలల్లలాటపట్టపావకే
కిశోరచంద్రశేఖరేరతిఃప్రతిక్షణంమమ ॥

3. ధరాధరేంద్రనందనీవిలాసబంధబంధుర
స్ఫురద్దిగంతసంతతిప్రమోదమానమానసే ।
కృపాకటాక్షధోరణీనిరుద్ధదుర్ధరాపది
క్వచిద్దిగంబరేమనోవినోదమేతువస్తుని ॥

4. జటాభుజంగపింగళస్ఫురత్ఫణామణిప్రభా
కదంబకుంకుమద్రవప్రలిప్తదిగ్వధూముఖే ।
మదాంధసింధురస్ఫురత్త్వగుత్తరీయమేదురే
మనోవినోదమద్భుతంబిభర్తుభూతభర్తరి ॥

5. సహస్రలోచనప్రభృత్యశేషలేఖశేఖర
ప్రసూనధూళిధోరణివిధూసరాంఘ్రిపీఠభూః ।
భుజంగరాజమాలయానిబద్ధజాటజూటకః
శ్రియైచిరాయజాయతాంచకోరబంధుశేఖరః ॥

6. లలాటచత్వరజ్వలద్ధనంజయస్ఫులింగ భా
నిపీత పంచసాయకంనమన్నిలింపనాయకం ।
సుధామయూఖలేఖయావిరాజమానశేఖరం
మహాకపాలిసంపదేశిరోజటాలమస్తునః ॥

పాపపుణ్యములే సుఖదుఃఖములకు మూలము.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

7. కరాలఫాలపట్టికాధగద్ధగద్ధగజ్జ్వల
ద్ధనుంజయాధరీకృతప్రచండపంచసాయకే ।
ధరాధరేంద్రనందినీకుచాగ్రచిత్రపత్రక
ప్రకల్పనైకశిల్పని త్రిలోచనేమతిర్మమ ॥

8. నవీనమేఘమండలీ నిరుద్ధదుర్ధరస్ఫురత
కుహూనిశీథినీతమః ప్రబంధబంధుకంధరః।
నిలింప నిర్ఝరీ ధరస్త నోతు కృతి సింధురః
కళానిధాన బంధుర శ్రియం జగద్ధురంధరః ॥

9. ప్రఫుల్ల నీలపంకజ ప్రపంచకాలిమప్రభా
విలంబికంఠకంధలీరుచిప్రబంధకంధరం।
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదం
గజచ్ఛిదాంధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే।

10. అగర్వసర్వమంగళాకళాకదంబమంజరీ
రసప్రవాహమాధురీవిజృంభణామధువ్రతమ్।
స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధ కాంతకం తమంత కాంతకం భజే॥

11. జయత్వదభ్రవిభ్రమభ్రమద్భుజంగమశ్వస
ద్వినిర్గమక్రమస్ఫురత్కరాళఫాలహవ్యవాట్
ధిమిద్ధిమిద్ధిమిధ్వనన్మృదంగతుంగమంగళ
ధ్వనిక్రమప్రవర్తిత ప్రచండతాండవ శ్శివః ॥

12. దృషద్విచిత్రతల్పయోర్భుజంగమౌక్తికస్రజోర్
గరిష్ఠరత్నలోష్ఠయోః సుహృద్విపక్షపక్షయోః ।
తృష్ణారవిందచక్షుషోః ప్రజామహీమహేంద్రయోః
స్సమం ప్రవర్తయన్మనః కదా సదాశివం భజే॥

13. కదా నిలింపనిర్ఝరీనికుంజకోటరే వసన్
విముక్త దుర్మతిఃసదా శిరఃస్థమంజలిం వహన్ ।
విముక్తలోలలోచనో లలాటఫాలలగ్నకః
శివేతి మంత్రముచ్చర స్సదా సుఖీ భవామ్యహమ్॥

14. ఇమం హి నిత్యమేవముక్తముత్తమోత్తమం స్తవం
పఠన్స్మరన్ బ్రువన్నరో విశుద్ధిమేతిసంతతమ్।
హరే గురౌ సుభక్తిమాశు యాతినాన్యథాగతిం
విమోహనం హి దేహినాం సుశంకరస్య చింతనమ్॥

15. పూజావసాన సమయే దశవక్త్ర గీతం
శంభు పూజనమరం పఠతి ప్రదోషే।
తస్య స్థిరాం రథగజేంద్రతురంగయుక్తాం
లక్ష్మీం సదైవ సుముఖీం ప్రదదాతి శంభుః॥

ఇతి రావణాకృత శివతాండవ స్తోత్రం సంపూర్ణం.

ప్రామాణిక - విషయాలు

అశ్విని, అనూరాధ, శ్రవణం, పుష్యమి, రేవతి, స్వాతి నక్షత్రములు ప్రయాణానికి, విద్యారంభానికి, ఉద్యోగంలో చేరుటకు ఏకాదశి మినహా పైన చెప్పిన తిథులలో, వివాహ యత్నాలు, పెళ్ళి చూపులు – వివాహాలు చేయవచ్చు. ఏకాదశి మినహా మిగిలిన పై తిథులు గృహారంభానికి, గృహ ప్రవేశానికి, భూమి పూజకు, కొనుగోలుకు మంచివి. నక్షత్రాలు కూడా అనుకూలమైనవి.

ఇవి సాధారణ ప్రామాణిక అంశాలు మాత్రమేనని గ్రహించగలరు.

***

అందమైన పక్షులు ఎన్నో ఉన్నాయి. ఆహారం పెడితే తింటాయి. కాకి మాత్రం ఆకలితో నున్న తోటి కాకులను పిలిచి వాటితో పాటే తింటుంది. అందుకే కాకిని పిలిచి అన్నం (ఆహారం) పెడతారు.

శ్రీ రుద్ర కవచమ్

దూర్వాస ఉవాచ:

ప్రణమ్యశిరసాదేవం స్వయంభుం పరమేశ్వరమ్ ।
ఏకం సర్వగతం దేవం సర్వదేవమయం విభుమ్ ॥ 1

రుద్రవర్మ ప్రవక్ష్యామి అంగ ప్రాణస్య రక్షయే ।
అహోరాత్రమయం దేవం రక్షార్థం నిర్మితం పురా ॥ 2

రుద్రో మే చాగ్రతః పాతు పార్శ్వ హరస్తథా ।
శిరో మే ఈశ్వరః పాతు లలాటం నీలలోహితః ॥ 3

నేత్రయోస్త్ర్యంబకః పాతు ముఖం పాతు మహేశ్వరః ।
కర్ణయోః పాతుమే శంభుర్నాసికాయాం సదాశివః ॥ 4

వాగీశః పాతుమే జిహ్వో మోష్ఠాపాతంబికాపతిః ।
శ్రీ కంఠః పాతుమే గ్రీవాం బాహూంశ్చైవ పినాకధృత్॥ 5

హృదయంమే మహాదేవ ఈశ్వరోవ్యాత్ స్తనాంతరమ్।
నాభిం కటిం చ వక్షశ్చ పాతు సర్వం ఉమాపతిః ॥ 6

బాహుమధ్యాంతరం చైవ సూక్ష్మరూపస్సదాశివః ।
సర్వం రక్షతు సర్వేశో గాత్రాణిచ యథాక్రమమ్ ॥ 7

వజ్రశక్తిధరం చైవ పాశాంకుశధరం తథా ।
గండశూల ధరం నిత్యం రక్షతు త్రిదశేశ్వరః ॥ 8

ప్రస్థానేషు పదే చైవ వృక్షమూలే నదీతటే!
సంధ్యాయాం రాజభవనే విరూపాక్షస్తు పాతుమామ్ ॥ 9

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శీతోష్ణాదథ కాలేషు తుహిన ద్రుమకంటకే ।
నిర్మాణుష్యే సమేమార్గే త్రాహిమాం వృషభధ్వజ ॥ 10

ఇత్యేత రుద్రకవచం పవిత్రం పాపనాశనమ్ ।
మహాదేవ ప్రసాదేన దూర్వాసోముని కల్పితమ్ ॥ 11

మమాఖ్యాతం సమాసేన నభయం విందతిక్వచిత్ ।
ప్రాప్నోతి పరమారోగ్యం పుణ్యమాయుష్యవర్ధనమ్॥ 12

విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్ ।
కన్యార్థీ లభతే కన్యాం నభయం విందతేక్వచిత్ ॥ 13

అపుత్రో లభతే పుత్రం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్।
త్రాహిత్రాహి మహాదేవ త్రాహిత్రాహి త్రయీమయ॥ 14

త్రాహిమాం పార్వతీనాథ త్రాహిమాం త్రిపురాంతక।
పాశం ఖట్వాంగదివ్యాస్త్రం త్రిశూలం రుద్రమేవచ॥ 15

నమస్కరోమి దేవేశ త్రాహిమాం జగదీశ్వర ।
శతృమధ్యే సభామధ్యే గ్రామమధ్యే గృహాంతరే ॥ 16

శ్రీ సుదర్శన కవచము

సౌదర్శనుజ్జిహనా దిశి విదిశి తిరస్కృత్య సావిత్రీమర్చిః
బాహ్య బాహ్యోద్ధకారక్షత జగదగదజ్కార భూమ్నా స్వధామ్నా।
ధోఃఖర్జూదూర గర్జ దివబుధ రిపు వధూ కంఠ వైకల్య కల్యా
జ్వాలా జాజ్వల్యమానా వితరతు భవతాతం వీప్సయాభీప్సితాని॥

యస్యస్మరణ మాత్రేణ విత్రవన్తి సురారయఃl
సహస్రార! నమస్తుభ్యం విష్ణు పాణితలాశ్రయ॥ 1

శృణు ష్వేహ ద్విజశ్రేష్ఠ! పవిత్రం పరమాద్భుతం।
సౌదర్శనం తు కవచం దృష్ట దృష్టార్థ సాధకమ్॥ 2

శిర స్సుదర్శనః పాతు లలాటం చక్రనాయకఃl
ఘ్రాణం పాతు మహాదైత్యరిపు రవ్యాత్ దృశౌ మమ॥ 3

సహస్రార శ్రుతింపాతు కపోలం దేవవల్లభఃl
విశ్వాత్మా పాతు మే వక్త్రం జిహ్వం విద్యామయో హరిఃll 4

కంఠం పాతు మహాజ్వాలఃl స్కంధే దివ్యాయుధేశ్వరఃl
భుజై మే పాతు విజయీ కరౌ కైటభనాశనఃll 5

షట్కోణ సంస్థితఃl పాతు హృదయం ధామ మామకం।
మధ్యంపాతు మహావీర్య త్రినేత్రోఃl నాభిమండలమ్॥ 6

సర్వాయుధమయం పాతు కటిం శ్రోణీం మహాద్యుతిఃl
సోమసూర్యాగ్నినయనఃl ఊరూ పాతు చ మామకౌll 7

గుహ్యంపాతు మహామాయాఃl జానునీ తు జగత్పతిఃl
జంఘే పాతు మమాజస్రం అహిర్బుధ్న్యుఃl సుపూజితఃll 8

గుల్ఫౌ పాతు విశుద్ధాత్మా పాదౌ పరపురంజయఃl
సకలాయుధ సంపూర్ణఃl నిఖిలాంగం సుదర్శనఃll 9

య ఇదం కవచం దివ్యం పరమానంద దాయినం।
సౌదర్శన మిదం యో వై సదా శుద్ధఃl పఠేన్నరఃll 10

తుస్యార్థ సిద్ధి ర్విపులా కరస్థా భవతి ధ్రువం।
కూష్మాండచండ భూతాద్యాఃl యేచ దుష్టాఃl గ్రహాత్కృతాఃll 11

పలాయన్తే నిశం భీతాఃl వర్మణోస్య ప్రభావతఃl
కుష్టాపస్మార గుల్మాద్యాఃl వ్యాధయఃl కర్మ హేతుకాఃll 12

నశ్యన్తే తన్మంత్రితాంబుపానాత్ సప్తదినావధి।
అనేన మంత్రితాం మృత్స్నాం తులసీమూల సంస్థితామ్॥ 13

లలాటే తిలకం కృత్వా మోహయేత్ త్రిజగన్నరఃl
వర్మణోస్య ప్రభావేన సర్వాన్కామా నవాప్నుయాత్॥ 14

సుదర్శన కవచం సంపూర్ణమ్ ॥

గమనాగమనే చైవ త్రాహిమాం భక్తవత్సల। త్వంచిత్తం త్వంమానసంచ త్వం బుద్ధిస్త్వం పరాయణమ్॥
కర్మణా మనసాచైవ త్వం బుద్ధిశ్చ యథాసదా। జ్వరభయం ఛింది సర్వజ్వరభయం ఛింది గ్రహభయం
ఛింది సర్వశత్రున్నివత్యాపి సర్వవ్యాధి నివారణమ్॥ అస్య రుద్రలోకం సగచ్ఛతి శ్రీ రుద్రలోకం సగచ్ఛత్యోన్నమ ఇతి॥

సర్వమనోభీష్టములు సిద్ధింపచేయగల ఈ రుద్రకవచం నిత్యము పారాయణ చేసి వర్ధిల్లెదరుగాక. ఇది లోకకళ్యాణార్థం దూర్వాస మహాముని రచించినది. దూర్వాస మహాముని పేరు తలచి వస్త్రదానం చేయండి – మంచిది. కోపాన్ని అదుపులో వుంచుకోండి. శక్తి పెరుగుతుంది.

– ములుగు సిద్ధాంతి

లక్ష్మీకటాక్షం

ఇది ఒక విశిష్టమైన దేవతావృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీఆవాహన చేసి పవిత్రమైన సమిధలతో స్వాతినక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమభస్మంలో కొన్ని విశిష్టమైన, ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికలభస్మాన్ని కలుపుతారు. దీనిని ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనివల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుందని మహర్షుల ఉవాచ.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ వేంకటేశ్వర వజ్ర కవచం

మార్కండేయోవాచః

నారాయణం పరంబ్రహ్మ సర్వకారణ కారణం ।
ప్రపద్యే వేంకటేశాఖ్యం తదేవ కవచంమమ ॥
సహస్రశీర్షా పురుషో వేంకటేశ శ్శిరోవతు ।
ప్రాణేశః ప్రాణనిలయః ప్రాణం రక్షతు మే హరిః ॥
ఆకాశరాట్ సుతానాథ ఆత్మానం మే సదావతు ।
దేవదేవోత్తమః పాయాద్దేహం మే వేంకటేశ్వరః ॥
సర్వత్ర సర్వకాలేషు మంగాంబాజానిజేశ్వరః ।
పాలయే న్మామకం కర్మసాఫల్యం నః ప్రయచ్ఛతు ॥
య ఏ ద్వ్రజకవచ మభేద్యం వేంకటేశ్వరః ।
సాయం ప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః ॥



ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఆదిశంకరులు మార్గం చూపిన అద్వైత సిద్ధాంతము అందరికీ ఆమోదయోగ్యమై, ఆచరణీయ ముులై హిందూ ధర్మశాస్త్ర వైభవాన్ని ఉద్దీప్తం చేసింది. అయ్యప్ప దీక్ష పూనడం ఆదిశంకరుల సిద్ధాంతాన్ని పాటించడమే. శివకేశవుల అభేదభావాన్ని తెలియజేసే పరమాత్మ స్వరూపమే శ్రీ అయ్యప్ప. అయ్యప్ప దీక్ష చేసినవారికి దీర్ఘకాలిక రోగాలు, ఆస్థ్మా వంటి మొండి రోగాలు మటుమాయం కావడం ఆశ్చర్యం కాదు. పెళ్ళికాని ఆడపిల్లల సోదరులు దీక్ష చేయడం వల్ల సహోదరి వివాహం నిస్సంశయం. మతసామరస్యానికి అయ్యప్ప దీక్ష ఓ నిదర్శనం. హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నంగా వావర్ స్వామిని ముందుగా దర్శించి విభూది ప్రసాదంగా తీసుకొనడం భక్తుల ఆనవాయితీ. అయ్యప్ప – భక్తులను ఉద్ధరించడమే గాక దక్షిణ భారతంలోని అనేక దేవాలయాలకు మహర్దశ కల్పించాడు. అయ్యప్ప భక్తులు మారుమూల దేవాలయాలను కూడా సందర్శించడంతో దక్షిణ భారతంలో అనేక దేవాలయాలకు నూతన శోభ వచ్చింది. ఏలినాటి శని కాలంలో అత్యంత శుభ ఫలితాలు పొందడానికి శ్రీ అయ్యప్పస్వామి కరుణే కారణం.

సూర్యాష్టకమ్

ఆది దేవ ! నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర !।
దివాకర ! నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే ॥

సప్తాశ్వరథమారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్।
శ్వేత పద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

లోహితం రథ మారూఢం సర్వలోకపితామహమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మ విష్ణు మహేశ్వరమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

బృంహితం తేజసాం పుంజం వాయుమాకాశమేవ చ ।
ప్రభుం చ సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

బంధూకపుష్పసంకాశం హారకుండల భూషితమ్।
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

తం సూర్యం లోకకర్తారం మహాతేజః ప్రదీపనమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

తం సూర్యం జగతాం నాథం జ్ఞానవిజ్ఞానమోక్షదమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనమ్ ।
అపుత్రో లభతే పుత్రం దరిద్రో ధనవాన్ భవేత్॥



రాజతాంబూలము

నిత్య పూజలలో, వివాహానికి వచ్చిన అతిథులకు మరియు శుభకార్యాలలో, నోములు, వ్రతాలలో అతిథులకు, ముత్తైదువులకు ఇవ్వడానికి, దైవకార్యక్రమాలలో ఉపయోగించదగినది, ఇవ్వదగినది. ఇది రాజతాంబూలం. సాంప్రదాయబద్ధమైన తాంబూలం. ఇది ప్రతినిత్యం పూజలలో ఉపయోగించదగినది. శంఖుస్థాపన, గృహప్రవేశం, ఓణీల పండగ వీటన్నింటిల్లోనూ ఉపయోగించదగిన పవిత్రమైన తాంబూలం. లలితాసహస్ర నామాలలో అంతర్గతంగా చెప్పబడ్డ విశేషమైన తాంబూలం. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రం ఈ ప్రథమతాంబూలం. అందరికి సమస్త శుభాలను చేకూరుస్తుంది ఈ తాంబూలం. దీనిని పూజలలో నివేదనగా సమర్పించి తదుపరి ప్రసాదంగా స్వీకరించాలి. ఇది ద్వాపరయుగం నాటిది. రాజసూయయాగం చేసిన ధర్మరాజు శ్రీకృష్ణునకు ఇచ్చిన తాంబూలం ఇదే.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ తులసీ ధ్యానము

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతా
యదగ్రే సర్వవేదాశ్చ తలుసీంత్వాం నమామ్యహం

అష్టలక్ష్మీ స్తోత్రములు

1. ఆదిలక్ష్మీ

సుమనస వందిత సుందరి మాధవి చంద్ర సహోదరి హేమమయే
మునిగణ వందిత మోక్షప్రదాయిని మంజులభాషిణి వేదనుతే
పంకజవాసిని దేవసుపూజిత సద్గుణవర్షిణి పాదయతే
జయజయ హే మధుసూదన కామిని ఆదిలక్ష్మీ జయ పాలయమామ్ ॥

2.ధాన్యలక్ష్మీ

అయికల్మశనాశిని కామిని వైదికరూపిణి వేదమయే ।
క్షీరసముద్భవ మంగళరూపిణి మంద్రనివాసిని మంద్రనుతే ।
మంగళదయిని అంబుజవాసిని దేవగణాశ్రిత పాదయుతే ।
జయజయహే మధుసూదనకామిని ధాన్యలక్ష్మీ జయ పాలయమామ్ ॥

3. ధైర్యలక్ష్మీ

జయవరవర్షిణి వైష్ణవి భార్గవి మంద్రస్వరూపిణి మంత్రమయే ।
సుగణపూజిత శీఘ్రఫలప్రద జ్ఞానవికాసిని శాస్త్రనుతే ।
భవభయహారిణి పాపవిమోచని సాధుజనాశ్రిత పాదయుతే ।
జయజయహే మధుసూదనకామిని ధాన్యలక్ష్మీ జయ పాలయమామ్ ॥

4. గజలక్ష్మీ

జయజయ దుర్గతినాశిని కామిని సర్వఫలప్రద శాస్త్రమయే ।
రధగజతురగ పదాతిసమావృత పరిజనమండితలోకనుతే ।
హరిహర బ్రహ్మసుపూజిత సేవిక తాపవినారిణి పాదయుతే ।
జయజయహే మధుసూదనకామిని శ్రీగజలక్ష్మీ జయ పాలయమామ్ ॥

5. సంతానలక్ష్మీ

అయి గజ వాహిని మోహిని చక్రిణి రాగవివర్ధిని జ్ఞానమయే ।
గుణగణ వారిధిలోకహితైషిణి సప్తస్వరపర గానసుతే ।
సకల సురాసుర దేవమునీశ్వర మానవ వందిత పాదయుగే ।
జయజయ హేమధుసూదనకామిని సంతానలక్ష్మీ జయపాలయమామ్ ॥

6. విజయలక్ష్మీ

జయకమలాసని సద్గతిదాయిని జ్ఞానవికాసిని గానమయే ।
అనుదినమర్చిత కుంకుమ ధూసర భూషిత వాసిత వాద్యనుతే ।
కనకధారాస్తుతి వైభవ వందిత సంకరదేశిక మాన్యపదే ।
జయజయ హేమధుసూదనకామిని విజయలక్ష్మీ జయపాలయమామ్ ॥

7. విద్యాలక్ష్మీ

ప్రణతసురేశ్వరి భారతి భార్గవి శోకవినాశిని రత్నమయే ।
మణిమయభూషిత కర్ణవిభూషణ శాంతిసమావృత హాస్యముఖే ।
నవనిధిదాయిని కలిమలహారిణి కామ్యఫలప్రద హాస్యయుతే ।
జయజయ హేమధుసూదనకామిని విద్యాలక్ష్మీ జయపాలయమామ్ ॥

8. ధనలక్ష్మీ

ధిమిధిమిదిందిమి దింధిమి దింధిమి దుందుభినాద సంపూర్ణమయే ।
గుమగుమగుంగుమగుంగుమగుంగుమశంఖ నినాద సువాద్యనుతే ।
వేద పురాణేతిహాస సుపూజిత వైదికమార్గ ప్రదర్శయుతే ।
జయజయ హేమధుసూదనకామిని శ్రీధనలక్ష్మీ జయపాలయమామ్ ॥

శ్రీవేంకటేశ్వర ప్రార్థన

శ్లో॥ శ్రీయః కాంతాయ కల్యాణ నిధయే నిధయే ర్థినామ్
శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్
కల్యాణాద్భుత గాత్రాయ కామితార్థ ప్రదాయినే
శ్రీమద్వేంకట నాథాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీరామ మంగళ శ్లోకములు

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాత్మనే ।
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్ ॥

శ్లో॥ వేదాంత వేద్యాయ మేఘశ్యామల మూర్తయే ।
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్ ॥

శ్లో॥ విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతే ।
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్ ॥

శ్లో॥ పితృభక్తాయ సతతం భ్రాతృభిస్సహసీతయా ।
వందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్ ॥

శ్లో॥ త్యక్త సాకేత వాసాయ చిత్రకూట విహారిణే ।
సేవ్యాయ సర్వయమినాం ధీరోదాత్తాయ మంగళమ్ ॥

శ్లో॥ సౌమిత్రణాచ జానక్యాచాపబాణాసిధారిణే ।
సంసేవ్యాయ సర్వయమినాం ధీరోదాత్తాయ మంగళమ్ ॥

శ్లో॥ దండకారణ్య వాసాయ ఖండితామరశత్రవే ।
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్ ॥

శ్లో॥ సాదరం శబరీ దత్త ఫల మూలాభిలాషిణే ।
సౌలభ్య పరిపూర్ణాయ సత్పోద్రిక్తాయ మంగళమ్ ॥

శ్లో॥ హనుమత్సహవేశాయ హలీశాభీష్టదాయినే ।
వాలి ప్రమధనాయాస్తు మహాధీరాయ మంగళమ్ ॥

శ్లో॥ శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘిత సింధవే ।
జిత రాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్ ॥

శ్లో॥ అసాధ్యసగరీం దివ్యామభిషిక్తాయ సీతాయా ।
రాజాధిరాజ రాజయ రామభద్రాయ మంగళమ్ ॥

శ్లో॥ మంగళాశాసనపరై ర్మదాచార్య పురోగమైః ।
సర్వైశ్చపూర్వైరాచార్యైస్సత్కృతాయాస్తు మంగళమ్ ॥

శ్లో॥ కావేరి వర్ధతాం కాలే కాలే వర్షతు వాసవః ।
శ్రీరంగనాథో జయతు శ్రీరంగ శ్రీశ్చ వర్ధతామ్ ॥

దీపారాధన

హిందువుల దేవతార్చనా విధానంలో దీపము అతి ముఖ్యమైనది. భగవంతునికి సమర్పించే షోడశోపచారములలో మిక్కిలి ప్రాధాన్యత కలిగినటువంటి దీపము పరంజ్యోతి. పరబ్రహ్మ రూపము, లక్ష్మీస్వరూపము అయివున్నది. సమస్త కర్మల యందు దీపారాధన యొక్క అవసరము ఎంతైనా వున్నది. దీపము శక్తి స్వరూపము. అందువలననే హిందువుల అన్ని శుభా శుభకార్యములలో అగ్నికి, అగ్నిసాక్షికి అంతటి ప్రాముఖ్యత కలిగినది. దీపారాధన జ్యోతిస్వరూపాసన అనుటలో ఎట్టి అతిశయోక్తి లేదు. శ్రీలక్ష్మీ, శ్రీగౌరి, మహాసరస్వతి ముగ్గురమ్మలు అరుంధతికి ఉపదేశించినది జ్యోతిర్యుపాసనే (దీపారాధన) అందుకే దీపారాధన మిక్కిలి మహిమాన్వితమైనది. అనేక మంది సమకాలీన స్త్రీలకు దీపారాధన విధి విశిష్ఠతను జ్యోతిర్యుపాసనను అరుంధతి ఉపదేశించినది. అయిదు వత్తులతో దీపారాధన యందు ఒక్కొక్క వత్తికి ఒక్కొక్క విశిష్టత కలిగియున్నది. అవి వరుసగా

మొదటి వత్తి	జీవితాశయము, భర్త
రెండవ వత్తి	సంతాన యోగక్షేమములు
మూడవ వత్తి	పుట్టింటి, మెట్టినింటివారి క్షేమమునకు
నాల్గవ వత్తి	కీర్తిప్రతిష్ఠలు, గౌరవ ప్రాప్తి
ఐదవ వత్తి	సర్వారిష్ఠములు, దుఃఖములు, ఉపశమనానికి



వేరుశనగ నూనె దీపారాధనకు పనికిరాదు. ఒకే వత్తితో దీపారాధన అమంగళము. అష్టమూలికాతైలం దీపారాధనకు విశిష్ఠమైనది, ఉత్తమమైనది. లక్ష వత్తులనోము కార్తీకమాసంలో దీపారాధన, దీపావళి రోజున ప్రమిదలతో దీపాలను వెలిగించుట, వంశ అభివృద్ధికి, దుఃఖోపశమనానికి, ఆయురారోగ్య ప్రాప్తికి, ధన, అధికార లబ్ధికి, ఇహ పరములకు దీపారాధన ముఖ్యమైనది. తైలము, వత్తులు, వివిధ రకముల నారలు వేరువేరు ఫలితాలు కలిగియున్నవి. లక్ష్మీప్రమిదలు అగ్రస్థానం.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వీరభద్ర స్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతరాం – హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిభస జ్వాలమాలావృతాంగమ్
భద్రకాళీ ప్రియాయ శ్రీ వరీభద్రం నమామి ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర ॥

శ్రీ కృష్ణనామ మహత్యం

శ్రీకృష్ణున్ని స్మరించిన వారికి పది అశ్వమేధయాగాలు చేసిన ఫలం కలుగుతుందని భారతం చెబుతోంది. యాగాలు, యజ్ఞాలు చేసిన వారికి మరలజన్మ ఉంటుంది గాని కృష్ణనామస్మరణం చేసే వారికి మాత్రం మరల జన్మ ఉండదు. కృష్ణకృష్ణ అంటూ అనుక్షణం జపించే వారు సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ స్వరూపమే అవుతారు.

తులసి

ప్రాత్ణకాలం నిద్రలేవగానే తులసిని చూసి నమస్క రించిన వారికి సకల తీర్థములు దర్శించిన పుణ్యఫలం లభిస్తుంది. తులసికోట ఉన్నచోట శ్రీలక్ష్మీనారాయణు లు కొలువై ఉ ంటారు. కనుక ఎవరి ఇంట తులసి కోట ఉంటుందో ఆ ఇల్లు పుణ్యక్షేత్రమై వర్ధిల్లుతుంది. నిత్యం భక్తితో తులసి చెట్టు దగ్గర సంధ్యాసమయంలో దీపం వెలిగించిన వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుంది.

నక్షత్రాలకు మాంగల్య ప్రదాత పరమేశ్వరుడు

దక్షుని శాపం వలన చంద్రుడు మృత్యువుకు చేరువ అయ్యాడు. అట్టి విపత్కర సమయంలో చంద్రునికి అభయం ఇచ్చి ప్రాణప్రదానం చేశాడు. పరమేశ్వరుడు. 27 నక్షత్రాలకు భర్త చంద్రుడు. చంద్రుని కాపాడి తన సౌభాగ్యాన్ని నిలబెట్టిన పరమేశ్వరుని పట్ల నక్షత్రాలకు అచంచలమైన భక్తి విశ్వాసాలు నెలకొన్నాయి. నక్షత్రాలకు మాంగల్య ప్రదాత మహాదేవుడే. జన్మలగ్నవశాత్తు, చంద్రలగ్నవశాత్తు నక్షత్రాలకు శాంతి చేయవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు నక్షత్ర శాంతితో పాటు రుద్రాభిషేకం చేయించడం చాలా మంచిది. మాంగల్య ప్రదాత అయిన పరమేశ్వరునికి అభిషేకం జరగటం వలన నక్షత్ర శాంతి క్రతువు మంచి ఫలితాలను ఇస్తుంది. ఇది గమనించవలసిన విషయం.

మహిమాన్వితమైన వివిధ ద్వాదశులు

పరమ పవిత్రమైన ఏకాదశి తిథి విష్ణు ప్రీతికరమైనది. ఈ రోజు ఉపవాసం అర్చన దానం జపం గో పూజ విశేషమైనవి. ఏకాదశి ఉపవాసం వలన శ్రీమహావిష్ణు కటాక్షం లభిస్తుంది. ఏకాదశి యొక్క ఉపవాసాన్ని ద్వాదశి తిథినాడు విడువాలి. దీనిని పారణ అంటారు. ద్వాదశి రోజు విష్ణువును పూజించి స్వామి వారికి వివిధ భోగాలు నివేదన చేసి అతిథికి అన్నం పెట్టిన తరువాత ద్వాదశి ఘడియలు దాటకుండా తాను భుజించాలి. శక్తిలేని వారు ఈ క్రింద సూచించిన విధంగా ఆయా మాసాలలో వచ్చే ద్వాదశలలో శ్రీమహావిష్ణువును పూజించినా మంచి ఫలితం ఉంటుంది.

1.	చైత్ర శుద్ధ ద్వాదశి	వామనావతారుడైన విష్ణువును పూజించాలి
2.	వైశాఖ శుద్ధ ద్వాదశి	పరశురామావతారుడైన విష్ణువును పూజించాలి.
3.	జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి	శ్రీరామావతారుడైన విష్ణువును పూజించాలి.
4.	ఆషాఢ శుద్ధ ద్వాదశి	శ్రీకృష్ణావతారుడైన విష్ణువును పూజించాలి.
5.	శ్రావణ శుద్ధ ద్వాదశి	బుద్ధావతారుడైన విష్ణువును పూజించాలి.
6.	భాద్రపద శుద్ధ ద్వాదశి	కల్క్యావతారుడైన విష్ణువును పూజించాలి.
7.	ఆశ్వీయుజ శుద్ధ ద్వాదశి	పద్మనాభుడైన విష్ణువును పూజించాలి.
8.	కార్తీక శుద్ధ ద్వాదశి	వరాహరూపుడైన విష్ణువును పూజించాలి.
9.	మార్గశిర శుద్ధ ద్వాదశి	మత్స్యావతారుడైన విష్ణువును పూజించాలి.
10.	పుష్యశుద్ధద్వాదశి	కూర్మావతారుడైన విష్ణువును పూజించాలి.
11.	మాఘశుద్ధ ద్వాదశి	వరాహావతారుడైన విష్ణువును పూజించాలి.
12.	ఫాల్గుణ శుద్ధ ద్వాదశి	నృసింహావతారుడైన విష్ణువును పూజించాలి.

విశేషమైన ద్వాదశులు మరికొన్ని -

పుష్యమి నక్షత్రంతో కూడిన ద్వాదశి జయ అనబడుతుంది.
శ్రవణా నక్షత్రంతో కూడిన ద్వాదశి విజయ అనబడుతుంది.
పునర్వసు నక్షత్రంతో కూడిన ద్వాదశి జయంతి అనబడుతుంది.
రోహిణి నక్షత్రంతో కూడిన ద్వాదశి పాపనాశిని అనబడుతుంది.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఫలించిన జోస్యాలు కొన్ని

2021-22 శుభతిథి, సాక్షి పంచాంగంలో ప్రచురితం

- ఆయుర్వేదం జనాదరణకు నోచుకుంటుంది. ఆరు సంవత్సరాల క్రితం చెప్పిన జోస్యంలో మార్పులేదు. మరింత ప్రాధాన్యత పెరుగుతుంది. (శ్రీ ఆనందయ్య)
- చైనాకు ప్రతికూల కాలం. (వెయ్యి సంవత్సరాలుగా పడని వర్షం పడింది)
- చైనాలో ప్రకృతి బీభత్సాలు – భూకంపం.
- అమెరికా అధ్యక్షుడు జో–బైడెన్ నిర్ణయాల వల్ల అనేక రకాల విమర్శలు, అల్లకల్లోలాలకు బైడెన్ కారకుడవుతాడు.
- తాలిబాన్లు విజృంభిస్తారు, విధ్వంసం సృష్టిస్తారు.
- అన్నానికి, నోటికి మధ్య తుఫాన్‌లు, ఉపద్రవాలు – ప్రకృతి ధర్మం తప్పిందా – లేక పాపం పెరిగిందా ?
- పసుపు మంచి ధర కలిగి ఉంటుంది.
- కాందహార్‌లో కదం తొక్కనున్న తాలిబాన్లు.
- కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ యడ్యూరప్ప గారి జాతకంలో గ్రహగతులు బాగాలేవు. (గంటల పంచాంగం 284వ పేజీ)
- పాలడైరీలలో అవినీతి విషం.
- హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటుంది. తెలంగాణాలోని అన్ని జిల్లాలలో భూముల రేట్లు విపరీతంగా పెరుగుతాయి.
- నూతన వైరస్ ప్రపంచాన్ని కలవర పెట్టే అవకాశముందని పది సం॥రాల క్రితం 16 మార్చి 2010 (ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది) ఉగాది పంచాంగ పఠనం రవీంద్ర భారతిలో చెప్పడం జరిగింది.
- బంగారం ధర పెరగుతుంది.
- పొల్టీరంగానికి అనుకూలంగా ఉన్న గ్రహగతులు.
- పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు గంటగంటకూ పెరుగుతాయి.
- గంజాయి పెంపకం, వాడకం ఎక్కువవుతుంది.
- తెలంగాణాలో భారీ పెట్టుబడులు.
- క్రికెటర్ విరాట్ కోహ్లీకి గడ్డుకాలం.
- సినిమారంగానికి కర్ణుణికి వలె కష్టాలు – శాపాలు.

2021-22 - సాక్షి పంచాంగం

- 2021–22 – సాక్షి పంచాంగం
- కేంద్రప్రభుత్వ నిర్ణయాలు ప్రజలలో వ్యతిరేక ఫలితాలకు దారితీస్తాయి, కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు సంభవిస్తాయి.
- నూతనమైన యాప్‌లు మంచి ఫలితాలను ఇస్తాయి.
- స్త్రీ–పురుష తారతామ్యం లేకుండా డ్రగ్స్, మత్తుపదార్థాలు పానీయాల వినియోగం తారాస్థాయికి.
- పురాతన సంస్కృతిసాంప్రదాయాలకు మట్టిపాతర.
- ఆత్మహత్యలు – విడాకులు మనోవేదన కలిగిస్తాయి.
- వన్యప్రాణులకు వేటగాళ్ళ వల్ల ముప్పు.
- కందులు, మిరపకాయలు, పత్తి, మినుములు, ఎండుమిరప ధరలు పెరుగుతాయి.
- కిడ్నాప్‌లు ఎక్కువవుతాయి.
- కరోనాకు వ్యాక్సిన్ వస్తుంది.
- టమాటాల – ధర ఆకాశంలో
- దేశంలో విషాద దినాలు, సంతాప దినాలు.
- దిక్కులు దద్దరిల్లే విధంగా పిడుగుపాట్లు సంభవిస్తాయి. ప్రకృతి ముందు మానవుడు బలహీనుడని మరోసారి రుజువవుతుంది.
- పేదవాడికి రోగం వస్తే చావడం తప్ప మరోమార్గం లేదు. హాస్పిటల్స్‌లో వేసే బిల్లులు కాటికి పంపుతాయి (రసాధిపతి – రవి)
- విద్య అంగట్లో సరుకు, దేశ ఆర్థికపరిస్థితి దివాళా తీస్తుంది.(నీరసాధిపతి – శుక్రుడు)
- వైద్యరంగంలోనే ఎక్కువ దోపిడి జరుగుతుంది.
- అమృతనానికి అమృతనం లభిస్తుంది. తల్లిప్రేమ, దైవానుగ్రహం అంగట్లో దొరుకుతాయి.
- ఎక్కువమంది మద్యానికి, డ్రగ్స్‌కి బానిసలవుతారు (నీరసాధిపతి–శుక్రుడు)
- సముద్రతీర ప్రాంత పట్టణాలకు సంకటస్థితి.
- కల్తీ పెట్రోలు, కల్తీ డీజిల్ అధికస్థాయిలో ఉంటాయి. తూనికలు, కొలతలలో అన్యాయాలు అక్రమాలు జరుగుతాయి. (సాక్షి పేజీ నెం. 4)
- న్యాయస్థానాలదే ప్రముఖపాత్ర అవుతుంది. పరిపాలనా పరమైన అంశాలలో కోర్టుల ఆదేశాలు.
- వ్యవసాయ భూములు అధికధర కలిగి ఉంటాయి.
- నకిలీ విత్తనాలు, సింథటిక్ పాలు, నకిలీ మందులు దాదాపుగా అన్నిరంగాలలో నకిలీ వస్తువులు, నాణ్యతలేని వస్తువులు అధికమవుతాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- v విడాకులు తీసుకునే వారి సంఖ్య ఎక్కువవుతుంది.
- v నీటి ప్రమాదాల వల్ల మరణించడం ఎక్కువవుతుంది.
- v డ్రగ్స్ వల్ల యువత ముప్పది ఏళ్ళకే మంచానపడతారు, దేశంలో ఉన్న పెద్ద సమస్య ఇదే అవుతుంది.
- v ప్రజలలో దేశభక్తి పెరుగుతుంది.
- v ప్రకృతిబీభత్సాల వల్ల అతివృష్టి, అనావృష్టి వల్ల వాగులు వంకలు ఇబ్బంది పెడతాయి.
- v ప్రభుత్వపరంగా పేదలకు ఇళ్లు లేక స్థలాలు పంపిణి చేయడం జరుగుతుంది.
- v చెత్త ఇన్నింగ్స్ ఆడటంలో కూడా టీమ్ ఇండియాదే రికార్డ్.
- v బ్రిటన్, డెన్మార్క్, బెల్జియం దేశాలకు బ్యాడ్ డేస్.
- v అమెరికా ఆర్థికవ్యవస్థ బాగా దెబ్బతింటుంది.
- v మధ్యతరగతి ప్రజల జీవనం కష్టసాధ్యం – కాస్ట్ ఆఫ్ లివింగ్ తట్టుకోవడం ఇబ్బందికరంగా మారుతుంది.
- v అన్నిరకాల నూనెల ధరలు ఆకాశం దాటి నక్షత్రాలలోకి పోతాయి.
- v అన్నిరకాల పప్పుల ధరలు నిప్పులు అవుతాయి. వాటి ధరలు ఆకాశంలో అగ్నిజ్వాలలు అవుతాయి.

సాక్షి శుభతిథి పెద్దపంచాంగం - 2021-22

- v ఫార్మా, ఐ.టి.రంగాలు పురోగమనంలో ఉంటాయి.
- v కరోనాలో కూడా కక్కుర్తి, అవినీతి.
- v ములక్కాయలు, దొండకాయలు కొండెక్కి కూర్చుంటాయి. (ములక్కాయ ఒకటి రూ।। 30 పలుకుతోంది)
- v తమిళనాడులో డి.యం.కె అధికారంలోకి వస్తుంది.
- v పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ గెలుస్తుంది.
- v అస్సాంలో బి.జె.పి జెండా ఎగురుతుంది.
- v తిరుపతి ఉపఎన్నికలలో, యం.పి.టి.సి, జెడ్పీ.టి.సి ఎన్నికలలోనూ వై.సి.పి ఘనవిజయం.
- v కేరళలో ఎల్.డి.ఎఫ్‌దే అధికారం.
- v బీహార్ ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమి విజయం సాధిస్తుంది.
- v పుదుచ్చేరిలో ఎన్.డి.ఏ విజయం సాధిస్తుంది.
- v జ్యోతిరాధిత్య సింధియా జాతకంలో రాజయోగం నడుస్తోంది. జ్యోతిరాధిత్య సింధియాను ముఖ్యమంత్రిని చేయకుండా కాంగ్రెస్ అధిష్ఠానం సరిదిద్దుకోలేని తప్పు చేసింది. (జ్యోతిరాధిత్య సింధియా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ అధికారాన్ని మట్టికరిపించాడు. కేంద్రమంత్రి అయ్యాడు)
- v క్రికెట్‌లో బలం పుంజుకోనున్న ఆస్ట్రేలియా టీమ్.
- v కోడిగుడ్డు బరువెక్కుతుంది. నిధుల పిచ్చి ఎక్కువవుతుంది.
- v మందుల షాపుల నిలువుదోపిడి.
- v కాంగ్రెస్‌కు క్షయ రోగం.
- v కనబడి కనబడకుండా బ్యాంకులు బాదుడేబాదుడు.
- v ఇనుము ధర పెరుగుతుంది, బంగారంతో పోటీపడుతుంది.
- v దయలేని సముద్రం – దు:ఖానికి కారణమవుతుంది.
- v విద్యా వ్యాపారం ఆరు పూలు – పన్నెండు కాయలు.
- v పి.వి.సింధు విజయయాత్రలో చిన్న అపశృతి (ఒలంపిక్స్‌లో గోల్డ్‌మెడల్ కోల్పోవడం జరిగింది) (వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో దక్షిణ కొరియా క్రీడాకారిణి యాన్ సేయింగ్ చేతిలో ఓడిపోయింది)
- v క్రికెటర్ విరాట్ కోహ్లీకి గడ్డుకాలం.
- v సెల్ఫీ పిచ్చి ప్రాణాలు తీయవచ్చు.
- v విశాఖపట్టణం, తిరుపతి, రాజమండ్రి పట్టణాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మంచికాలం.
- v క్రైమ్ రేటు భారీగా పెరుగుతుంది.
- v 90% హోటల్స్‌లో కుళ్ళిన మాంసమే స్పెషల్ ఐటమ్.

కౌముది

ఇది మహావిష్ణువు చేతిలో ఉన్న గద మాదిరి ఉంటుంది. వైష్ణవాగమన పద్ధతిలో సుదర్శన హోమం చేసి, సంప్రాతాజ్యం చేసి, ఈ కౌముదిని తయారు చేస్తారు. దీనిని మెడలో ధరించడం వల్ల వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వైవాహిక సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో "కౌముది"ని ధరించడం వల్ల అలాంటి దోషాలు పోయి, వివాహం జరుగుతుంది. వైవాహిక జీవితంలో ఉన్నటువంటి ఇబ్బందులు నశించిపోతాయి. అన్యోన్య దాంపత్యం ఏర్పడుతుంది. మొత్తం మీద దీనిని ధరించడం వల్ల వైవాహిక విద్యాసంబంధిత, ఉద్యోగ సంబంధిత విషయాలు అద్భుతంగా సానుకూలపడతాయి. వంశం అభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్య, ఆర్థికస్థితిగతులు మొదలైనవన్నీ లాభిస్తాయి.

హనుమాన్ సింధూర్

హనుమాన్ సింధూర్ ధరించుట శుభప్రదం. దీనినే గంగసింధూరం అంటారు. ఈ సింధూరంతో శ్రీ ఆంజనేయస్వామి వారికి పూజ చేయించి ధరించటం మంచిది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే హనుమాన్ సింధూర్ ధరించడం వల్ల గాలి, ధూళి, దోషాలు పోతాయి. భూత, ప్రేత, పిశాచాల బాధ ఉండదు. శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్న వాళ్ళు ఈ సింధూరం ఉపయోగించడం వలన మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. శుభప్రదంగా ఉంటుంది.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు - జీవితాలు

గురుగ్రహ అనుకూలత

క్రిష్ణాపురం అనే గ్రామం ఒక మహాపట్టణానికి చాలా దగ్గరగా ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. క్రిష్ణాపురం గ్రామంలో నరసింహులు, సీతారావమ్మ అనే వృద్ధదంపతులు ఉన్నారు. తరతరాలుగా వస్తున్నటువంటి భూమిని సాగుచేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. పొలాలు మంచి పొలాలు కావడంతో ఆర్థికంగా అంతోఇంతో వెనుకోసకోవడమే కానీ ఆర్థికంగా నష్టపోయింది లేదు. ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళి చేశాడు. కొడుకు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు, అతనికి ఇంకా పెళ్ళికాలేదు. ఇదిలా ఉండగా ఒకరోజు పిడుగులాంటి వార్త రాష్ట్రమంతా గుప్పుమంది. కేంద్రప్రభుత్వానికి చెందినటువంటి ఒక పెద్దసంస్థ ఆ మహాపట్టణానికి రాబోతుందని, టైర్ల ఫ్యాక్టరీ కూడా అక్కడికి రాబోతుందని తెలిసింది. ఇక మంత్రులు, ముఖ్యమంత్రులు రావడం శంఖుస్థాపన కార్యక్రమాలు చేయడం, పేపర్లలో, మీడియాలో ఆ పట్టణం గురించి గొప్పగా చెప్పడం, ప్రచారం చేయడం, అసలు ప్రపంచపటంలోనే ఇదికూడా ఒక గొప్ప పట్టణమని, ఇలాంటి ఉద్యోగాలనిచ్చేటువంటి ఫ్యాక్టరీలు రావడం, స్వాగతించవలసిన విషయమని కనీసం ఎంత తక్కువగా అనుకున్నా రెండు లక్షల ఉద్యోగాల వాటికి వస్తాయని, పరోక్షంగా మరొక లక్షమంది బ్రతుకుతారని, ఆసియా ఖండంలోనే ఇది మొదటిస్థానంలోనే నిలిచే పట్టణమని వార్తలు పుంఖాలుపుంఖాలుగా రావడం, చుట్టుప్రక్కల గ్రామాలకు విపరీతంగా గిరాకీ ఏర్పడడం, రియల్ ఎస్టేట్ అన్ని హద్దులని దాటి పైకి వెళ్ళిపోవడం, అంతకుముందు పదిలక్షలు ఉన్న ఎకరం, ఐదుకోట్ల వరకు పోవడం. ఐదుకోట్లు పెట్టి కొందామనుకున్నా అక్కడ కూడా పోటీ ఏర్పడడం, జరుగుతుంది. అందరూ రియల్ ఎస్టేట్ ఫేవర్‌లో ఉన్నారు. అదే గ్రామంలో రామక్రిష్ణయ్య, ఆయన భార్య కృష్ణకుమారి దైవాన్ని నమ్ముకుని కాలాన్ని వెళ్ళదీస్తున్నారు. పిల్లలకు పెళ్ళిళ్ళు చేశారు, బాధ్యతలు తీరిపోయాయి. క్రిష్ణా, రామ అనుకుంటూ ఉన్న రెండెకరాల పొలాన్ని సాగు చేసుకుంటూ, సంతృప్తిగా ఉన్నారు. రామక్రిష్ణయ్య, ఆయన భార్య పేరుమీద పిల్లలు విదేశాలు వెళ్ళి సంపాదించిన ధనాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేశారు. ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ సొమ్ము సుమారుగా నాలుగు కోట్లు ఉంటుంది. రామక్రిష్ణయ్య, ఆయన భార్య కృష్ణకుమారి పేరుమీద డిపాజిట్లు ఉన్నాయి. రామక్రిష్ణయ్య కెనడాలో ఉన్న పిల్లలతో మాట్లాడాడు. ఇక్కడ రియల్ ఎస్టేట్ గురించి, పొలాల ధర గురించి, ఇక్కడి పరిస్థితుల గురించి వివరంగా చెప్పాడు. ఈ నాలుగు కోట్లు ఎఫ్.డి.లో నుండి తీసేసి, ఒక ఎకరం పొలం కొందామని రామక్రిష్ణయ్య అనకున్నాడు, అదే విషయం పిల్లలకు చెప్పాడు. వాళ్ళు మేము మరో నాలుగు కోట్లు పంపిస్తాము ఇంకో ఎకరం పొలం కూడా కొనమని తండ్రికి సలహా ఇచ్చాడు. ఉత్సాహంగా రామక్రిష్ణయ్య పొలాలను పరిశీలించాడు, రెండు ఎకరాల పొలాన్ని ఎనిమిది కోట్లకు కొందామని నిశ్చయించుకున్నాడు. దానికి తగినట్లుగానే ఎక్కడ కొనాలో నిర్ణయించుకున్నాడు. ఈ రామక్రిష్ణయ్య ఏ చిన్న పని చేయాలన్నా, పెద్ద పని చేయాలన్నా సిద్ధాంతి గారికి చెప్పనిదే చేయడు. ఇదిలా ఉండగా నరసింహ్మయ్య పద్నాలుగు ఎకరాల భూమిని అమ్మడానికి సిద్ధపడ్డాడు. ఇంట్లో భార్య అమ్మడానికి వీలులేదని అడ్డుపడింది. అలా మూడు రోజులు దివారాత్రులు ఘర్షణపడ్డారు. అమ్మితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి, సినిమా హాలు కట్టుకోవచ్చు, రైస్‌మిల్ కట్టుకోవచ్చని తన మనసులో ఉన్న భావాలను చెప్పాడు. భార్య సీతారావమ్మ బాగా నోరుగల మనిషి. విదేశాలలో ఉన్న కొడుకుతో మాట్లాడి, పొలం అమ్మవద్దని నరసింహ్మయ్యకు పిల్లలతో చెప్పించింది. నువ్వు పొలం అమ్మావంటే నేను బావిలో దూకి చస్తానని గట్టి వార్నింగ్ ఇచ్చింది. నరసింహ్మయ్య ఒకవారం పాటు భార్యను బ్రతిమిలాడుకుని, కాళ్ళుగడ్డాలు పట్టుకుని ఒక్క ఎకరం అమ్మడానికి ఒప్పుకునేలా చేశాడు. పద్నాలుగు ఎకరాల భూమిలో ఒక ఎకరాన్ని నరసింహ్మయ్య అమ్మేశాడు. నాలుగు కోట్లు వచ్చాయి. ఖరీదైన కారు కొన్నాడు, భార్యకు బంగారు ఆభరణాలు చేయించాడు. కోటి రూపాయలు పెట్టి ఇల్లు కట్టలని నిశ్చయించుకున్నాడు. రామక్రిష్ణయ్య సిద్ధాంతిగారిని కలిసి విషయాలన్నీ వివరంగా చెప్పాడు. ఇలా ఉన్న ఎఫ్.డి.లో ఉన్న నాలుగు కోట్లతో, పిల్లలు పంపించే నాలుగుకోట్లతో రెండు ఎకరాలు కొనుగోలు చేయాలన్న తన నిర్ణయాన్ని సిద్ధాంతిగారికి చెప్పాడు. సిద్ధాంతి గారు అంతా విని, ఈ ఎనిమిది కోట్లతో బంగారం కొనుగోలు చేయి, జీవితంలో బాగుపడ్తావు, మంచిస్థితికి వెళ్తావు, గురుగ్రహం బంగారానికి కారణం. నీకు నడుస్తున్నది గురుమహర్ధశ అందుకని బంగారం కొనుగోలు చేయమని సిద్ధాంతి గారు సలహా ఇచ్చారు. పొలం కొనుగోలు చేయడం వల్ల ఉపయోగం లేదని బంగారానికి భవిష్యత్తు బాగుంది. ఉన్న రెండెకరాలు కూడా అమ్మేసి, బంగారం కొనుగోలు చేయమని గట్టిగానే చెప్పారు. రామక్రిష్ణయ్య భార్యతో సిద్ధాంతిగారు చెప్పిన విషయాన్ని చెప్పాడు. భార్య క్రిష్ణకుమారి సిద్ధాంతిగారు చెప్పినట్లే చేద్దాము, ఆయన మాట కాదని మనం ఇంతవరకు ఏ పనిచేయలేదు, ఆయన దయవల్ల మనం బాగానే ఉన్నాము అని ధైర్యాన్ని, సలహాను ఇచ్చింది భార్య. రామక్రిష్ణయ్య గుండెను దిట్టం చేసుకుని రెండెకరాల పొలాన్ని ఎనిమిది కోట్లకు అమ్మేశాడు. పిల్లలు పంపిన నాలుగు కోట్లతో పొలం అమ్మిని డబ్బు ఎనిమిది కోట్లతో బంగారం కొనుగోలు చేశాడు. వాటిని బ్యాంక్ లాకర్లలో ఉంచాడు. ఇక రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా ఉండడం, రాష్ట్రం మొత్తంలో ఉన్నటువంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, క్రిష్ణాపురం పరిసర పల్లెటూరి ప్రాంతాలలో చక్కర్లు కొడుతున్నారు. ఇదిలా ఉండగా ఒకరోజు పొద్దునపూట ఒక పిడుగులాంటి వార్త వచ్చిపడింది. కేంద్రప్రభుత్వ సంస్థ టైర్ల ఫ్యాక్టరీ రెండింటిని ఉత్తరప్రదేశ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా అధికారపార్టీ ఓట్లకోసం, నిరుద్యోగులను ఆకర్షించడం కోసం, అక్కడ అధికారం నిలుపుకోవడానికి ఈ రెండు ఫ్యాక్టరీలను మార్చాలని ప్రధానమంత్రి నిర్ణయించారు. దానికి తగినట్లుగా కేంద్రమంత్రి ప్రకటన చేశారు. రాష్ట్రం మొత్తం గగ్గోలు, ప్రతిపక్షాల విమర్శలు, రాస్తారోకోలు, రైలురోకోలు ఇవన్నీ జరిగాయి. అక్కడ ఉన్న భూముల ధర ఎకరం ఐదులక్షలకు పడిపోయింది, ఆ ఒక్క ఎకరం అమ్ముకున్నటువంటి నరసింహ్మయ్య లబోదిబోమని మొత్తుకున్నాడు. భార్య సీతారావమ్మ నోట్ల పచ్చివెలక్కాయ పడింది. నీ వల్ల సర్వనాశనమయ్యామని భార్యను ఇష్టం వచ్చినట్లుగా తిట్టాడు. సీతారావమ్మ కూడా ఏమీ మాట్లాడలేదు. అమెరికాలో ఉన్న పిల్లలు షాకయ్యారు, బుద్ధితక్కువ సలహా ఇచ్చినందుకు. రామక్రిష్ణయ్య కొనుగోలు చేసినటువంటి బంగారం పదిగ్రాములు యాభైవేలకు పెరిగింది. రామక్రిష్ణయ్య పదిగ్రాములు పదిహేను వేలు ఉన్నప్పుడు కొన్నాడు. ఇప్పుడు అది యాభైవేలు అయ్యింది. ఇది తిరుగులేనటువంటి గురుగ్రహ ప్రభావం. అబివృద్ధికి, సువర్ణానికి, జీవితంలో రాణించడానికి, గౌరవానికి, ఆర్థికస్థితి, పరువుప్రతిష్టలకు, ఆచారవ్యవహారాలకు, సాంప్రదాయసనాతన కర్మలకు, గౌరవస్థానానికి ఆర్థికస్థితికి అద్భుతమైనటువంటి ఆలోచనలకు, మేధస్సుకి ఈ మహానుభావుడు దేవతలకు గురువైన బృహస్పతే కారణం. ఏది ఏమైనా సిద్ధాంతి గారి సలహా మరోసారి రామక్రిష్ణయ్యకి, అతని కుటుంబానికి మేలు చేసింది.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వాస్తుశాస్త్రం

మానవ జీవితంలో వాస్తుశాస్త్రం ఆచరణీయమైన పరిజ్ఞానంగా కలిసిపోయింది. కృతయుగం నుండి కలియుగం వరకు అన్ని యుగాలలోనూ ఈ శాస్త్రం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కొంతమంది మాత్రమే ఈ వాస్తుశాస్త్రం ప్రయోజనాలను పొందారు. ఇప్పుడు అందరికీ అందుబాటులో వాస్తుశాస్త్రం ఉపయోగపడుతుంది. వాస్తుశాస్త్రం యొక్క ప్రధానమైన ఉద్దేశ్యం సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన జీవనం కొరకు గృహం నిర్మించుకోవడానికి ఈ శాస్త్రం ఉద్దేశింపబడినది. తూర్పుదిక్కున వాస్తు శాస్త్రం ప్రకారం అన్నిరకాలుగా బాగున్నది. వాస్తుదోషం లేని ఇల్లు కట్టుకుంటే అది కొందరికి మాత్రమే కలిసివస్తుంది. ఉత్తర ముఖంగా ఇల్లు కట్టుకుంటే వాస్తుప్రకారం ఏ రకమైనటువంటి లోపం లేకున్నా కొంతమందికి కలిసివస్తుంది, కొంతమందికి కలిసిరాదు. దక్షిణముఖంగా ఇల్లు కట్టుకుంటే కొంతమంది ఇబ్బందిపడతారు, మరికొంతమంది విశేషమైన అష్టైశ్వర్యాలను, అధికారాన్ని, అత్యున్నతమైన విద్యను పేరుప్రతిష్ఠలను సంపాదించుకోగలుగుతారు. అదేవిధంగా పడమటదిక్కున వాస్తుదోషం లేకుండా ఇల్లు కట్టుకుంటే కొంతమందికి బాగా కలిసివస్తుంది. కొంతమంది సర్వం కోల్పోతారు. వాస్తు బాగా ఉన్నటువంటి పరిస్థితిలో కొంతమందికి కలిసిరావడం, కొంతమందికి కలిసిరాకపోవడానికి కారణం ఏమిటి ? వాస్తుప్రకారం కట్టినటువంటి ఇల్లు ఏ దిక్కున ఉన్నా యజమాని జాతకానికి అది సరిపోవాలి. అప్పుడు వాస్తుశాస్త్రం యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం కార్యరూపం దాలుస్తుంది. ప్రధానంగా ఏ దిక్కున ఇల్లు కట్టుకున్నా, ఏ రకమైనటువంటి వీధిపోట్లు ఉన్నా, ఏ దిక్కులోనైనా హెచ్చుతగ్గులు ఉంటే వాస్తుశాస్త్ర సంబంధమైనటువంటి దుష్ఫలితాలు వర్తించవు. ప్రధానంగా జాతకం బాగుండాలి. ఆ జాతకానికి ఆ ఇంటి వాస్తుకి, దిక్కుకి సరిపోతే అదృష్టవంతమైన రోజులు, అనుకూలమైన రోజులు సంప్రాప్తిస్తాయి. అన్నివిధాలుగా అభివృద్ధి సాధించగలుగుతారు. ఏది ఏమైనా ప్రధానమైన విషయం ఏమిటంటే జాతకానికి, వాస్తుకి పొంతన సరిపోవాలి. గ్రహగతులు, వాస్తు స్థితిగతులు ఒకే నాణానికి ఇరువైపుల వంటివి. వీటిని పరిగణలోకి తీసుకోకుండా చేసే పనులు అంతగా కలిసిరావు. పడమర నైఋతి వీధిపోటు తప్ప మిగిలిన అన్నిరకాల వీధిపోట్లు కలిసివస్తాయి. ఈశాన్యంలో ఈశ్వరుడు ఉంటాడని, ఈశాన్య దిక్కుకి ఈశ్వరుడు అధిపతి అని కొంతమంది చెబుతుంటారు. దిక్పాలకుల్లో ఒక్కడైనటువంటి ఈశాన్యుడు వేరు, పరమేశ్వరుడు వేరు. పరమేశ్వరుడు సమస్త లోకాలు అధిపతి. ఆయన సంకల్పంతోనే సమస్త లోకాలకు సంచరిస్తుంటాయి. మహాదేవుణ్ణి ఈశాన్య దిక్కుకి పరిమితం చేయడం ధర్మశాస్త్రరీత్యా ఆక్షేపణీయమైనది. ఏదిఏమైనా మీ జాతకం ప్రకారం, లగ్నం ప్రకారం, మీకు నడుస్తున్న దశ ప్రకారం వాస్తుశాస్త్రం మీకు ఉపయోగపడుతుంది.

జాతకాలు – జీవితాలు

రవి నీచస్థితిలో ఉంటే ఇచ్చే ఫలితాలు

జమీందారు గారి అబ్బాయి దిలీప్‌రాజు వ్యసనపరుడు. స్త్రీ వ్యామోహం బాగా ఎక్కువ. రాజేంద్ర అతని కుడిభుజం. ఇద్దరు కలిసి చెయ్యనటువంటి పాపిష్టి పనులు లేవు. వాళ్ళకు లేని అలవాట్లు లేవు. ఎన్ని తప్పులు చేసినా రక్షించుకోవడానికి డబ్బులు అనే కవచం వాళ్ళకు ఉంది. వాళ్ళ ఆస్తి ఎంత ఉందో వాళ్ళకే తెలియదు. ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో, ఊళ్ళలో ఈ దిలీప్‌రాజు జమీందారు కుటుంబాన్ని దేవుళ్ళుగా భావిస్తారు. పట్టణాలలో సినిమాహాల్స్, షాపింగ్ కాంప్లెక్స్, బంగారం అమ్మే షాపులు రకరకాల మిల్స్, పెట్రోలు దగ్గరి నుండి గ్యాస్ సిలిండర్ వరకు అనేక రకాల వ్యాపారాలు, డిస్ట్రిబ్యూషన్స్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి. ఆ జమిందారి మొత్తానికి ఏకైక వారసుడు దిలీప్‌రాజు. వాళ్ళ కాలేజీలో చదువుతున్న మాధురి అనే అమ్మాయి ఎంతో అందంగా ఉంటుంది. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. వాళ్ళ నాన్న సుందర్‌రావు గారు పత్రికా విలేకరి. మంచి సర్కులేషన్ పేపర్‌కి పత్రికా విలేకరి. మాధురిని లొంగదీసుకోవడానికి దిలీప్‌రాజు అనేకరకాల ప్రయత్నాలు చేశాడు. ఏవీ ఫలించలేవు. ఒకరోజు ముఖాముఖి కలిసి నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నువ్వు నాకు కావాలి అని అడిగాడు. నామీద నీకు అంత ప్రేమే ఉంటే నన్ను పెళ్ళి చేసుకో, నేను నీదానిని అవుతాను, అంతేకానీ ఇతరత్ర మార్గాలలో నాకు దగ్గరయ్యే ప్రయత్నాలు, అలాంటి పనులు చేయవద్దు. నీవల్ల నాకేదైనా హాని కలిగితే నేను నీ పేరు రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుంటానని స్పష్టంగా చెప్పింది మాధురి. దిలీప్‌రాజు కంగారుపడి నేను ఆలోచించుకుని వారం రోజులలో చెప్తానని వెళ్ళిపోయాడు. ఇదంతా స్నేహితుడు రాజేంద్రకు చెప్పాడు. రాజేంద్ర ఒక్కటే చెప్పాడు అమ్మాయిని నువ్వు పెళ్ళి చేసుకోలేవు. ఆమె నీకు దక్కదు. ఆమె ఎవరికీ దక్కకుండా పోవాలంటే ఏం చేయాలో అదే చేయాలి అని చెప్పాడు. ఓ రోజు సాయంత్రం పూట ఇద్దరూ తప్పతాగి చీకటి పడ్తున్న వేళ వడివడిగా నడుచుకుంటూ వెళ్తున్న మాధురిమీద యాసిడ్ పోసి, వెంటనే కారులో పారిపోయారు. చుట్టుప్రక్కల వాళ్ళు చూసి పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. హాస్పటల్‌లో చేర్పించారు. ఈ రకమైన దుర్మార్గం ఎక్కడ జరగలేదని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి, మహిళాసంఘాల వాళ్ళు నిందితులను పట్టుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. పదిహేను రోజులపాటు మృత్యువుతో పోరాడి మరణించింది మాధురి. మాధురి తాను ఇక బ్రతకలేనని డాక్టరుతో చెప్పింది, నేను మరణవాంగ్మూలం ఇవ్వాలనుకుంటున్నాను, వెంటనే మరణవాంగ్మూలం తీసుకోవడానికి మెజిస్ట్రేట్‌కు వచ్చారు. మెజిస్ట్రేట్‌కి జరిగిందంతా చెప్పింది మాధురి. తనమీద యాసిడ్ పోసింది జమీందారు, అతని స్నేహితుడు రౌడీషీటర్ రాజంద్రబాబు అని చెప్పింది. ఈ రాజేంద్ర ఎవరు ? ఏం చేస్తుంటారని మెజిస్ట్రేట్‌గారు అడిగారు. రాజేంద్ర డిగ్రీ ఫైనల్ ఇయర్ అని చెప్పింది. అతని పూర్తిపేరు తెలియదని చెప్పింది. మెజిస్ట్రేట్‌గారు అడిగారు క్లాస్‌లో అతని రూల్ నెంబర్ ఎంత అని. అతని రూల్ నెంబర్ 42 అని చెప్పింది. ఇక జమిందారు గురించి వివరాలు అడిగారు మెజిస్ట్రేట్‌గారు. జమిందారుకి తనకు మధ్య జరిగినటువంటి సంభాషణ చెప్పింది, అన్నివిధాలుగా తనని ఏడిపించిన విధానం చెప్పింది. జమిందారుకి సంబంధించిన ఇంకా కొన్ని వివరాలు మెజిస్ట్రేట్ అడిగారు అప్పటికే ఆమెకు ప్రాణం పోయింది. రాష్ట్రమంత బీభత్సకాండ జరిగింది. అసెంబ్లీ, పార్లమెంట్

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

రెండూ స్తంభించిపోయాయి. అన్నివర్గాల వారు, అన్ని కులాల వారు, అన్ని సంఘాల వారు, ప్రతిపక్షాలు, అధికారపక్ష సభ్యులు కూడా, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను దుమ్మెత్తిపోసారు. హోమ్ మంత్రి రాజీనామా చేయాలని ఊపందుకుంది. విధిలేని పరిస్థితిలో హోమ్ మంత్రి సదాశివరావు రాజీనామా చేశారు. ప్రత్యేకమైన దర్యాప్తు బృందాన్ని సీనియర్ పోలీస్ ఆఫీసర్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. మాధురి తండ్రి సర్వేశ్వరరావు దు:ఖం అంతాఇంతా కాదు. తన దు:ఖాన్ని, బాధని ఇంకుగా మార్చి, పెన్నుతో అనేకరకాలుగా వ్యాసాలు వ్రాశాడు. అది ప్రజలలో మరింత నాటుకుపోయింది, చాలామంది మనోవేదనకు గురయ్యారు. మాధురి జాతకంలో నీచబడనటువంటి రవి మహర్ధశ నడుస్తోంది. రవి ఉపకేతు అనే ఉపగ్రహంతో కలిసి ఉన్నాడు. బిందుప్రస్తార అష్టకవర్గులో కేవలం ఒక్క బిందువు మాత్రమే కలిగి ఉన్నాడు. ఒక గ్రహానికి ఒకే బిందువు వస్తే ఆ గ్రహం అత్యంత బలహీనంగా ఉందని, ఆ గ్రహదశ పూర్తికాదని జ్యోతిష్యశాస్త్ర ప్రామాణిక. కొత్తగా వచ్చిన హోమ్‌మంత్రి ప్రతాప్‌ని దిలీప్‌రాజు ఎంతో ఖరీదుతో కొనేశాడు. ఒకటేమాట చెప్పాడు హోమ్‌మంత్రితో మీకు ఎంత కావాలో చెప్పండి, మీరు అడిగినదానికి రెట్టింపు ఇస్తాను అన్నాడు. రెట్టింపు ఇచ్చాడు. కేసు విచారణ జరుగుతుంది. అమ్మాయి మాధురి మరణవాంగ్మూలంలో చెప్పిన వివరాలనుబట్టి రాజేంద్రని కోర్టులో హాజరుపరిచారు. రాజేంద్ర రిమాండ్‌లో ఉన్నాడు. బెయిల్ కూడా రాలేదు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమిందారు దిలీప్‌రాజుకి సంబంధించిన విషయాలన్నీ ఏకరువుపెట్టాడు. డిఫెన్స్ లాయర్ దిలీప్‌రాజు అడ్వకేటు శ్రీనివాసరావు చాలా తెలివిగలవాడు. ఏ కేసునైనా తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేయడంలో సిద్ధహస్తుడు. కేసు గెలిస్తే దిలీప్‌రాజు అంతులేని ధనం ఇస్తాడు అని తెలుసు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ (అనగా ప్రభుత్వతరుపున న్యాయవాది). మూడు రోజులపాటు జిల్లా కోర్టులో కేసు మొదటినుండి చివరిదాకా అనేకరకాల విషయాలను సోదాహరణంగా వివరించాడు. కోర్టుహాలు మొత్తం జనంతో కిక్కిరిసి పోయింది. ఇక నాలుగవరోజున దిలీప్‌రాజు తరుపున న్యాయవాది శ్రీనివాసరావు తన వాదనలను వినిపించాడు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ చెప్పినదంతా కూడా ఒక డిటెక్టివ్ స్టోరీ అని, పాత డిటెక్టివ్ పుస్తకానికి అట్టవేసి దానిమీద కేసు నెంబర్ వ్రాసి ఇచ్చారని ఇందులో ఏ ఒక్కటి కూడా నా క్లయింట్‌కు వర్తించవని స్పష్టంగా చెప్పాడు. మాధవి చనిపోయిన మాట వాస్తవమే, అరాచకానికి గురైన మాట వాస్తవమే, ప్రజలలో సున్నితభావాలు ఉన్నమాట వాస్తవమే, ఆమెకు న్యాయం జరగాలని, అందరూ కోరుకుంటున్నారు, నేనూ కోరుకుంటున్నాను. ఒకరికి శిక్షవేసేటువంటి పరిస్థితిలో ఒక అమాయకుడిని బలి చేయకూడదు. నా క్లయింట్ దిలీప్‌రాజు అమాయకుడు, గౌరవనీయ కుటుంబంలో పుట్టాడు, ఎంతోమందికి దానధర్మాలు చేసే మనసు కలిగినటువంటి మంచి మనిషి. అతనికి ఈ కేసుకి ఎలాంటి సంబంధం లేదు. మాధురి మరణవాంగ్మూలంలో జమిందారు అని చెప్పినమాట వాస్తవమే, జమిందారు దిలీప్‌రాజు అని చెప్పలేదు. జమిందారు అనే పదం ఉపయోగించి దిలీప్‌రాజుని ఎలా శిక్షిస్తారు. ఈ రాష్ట్రంలో వందలాదిమంది జమిందార్లు ఉన్నారు. నా క్లయింట్ పేరు చెప్పలేదు కాబట్టి ఇది ఉద్దేశపూర్వకంగా నా క్లయింట్ మీద బురద చల్లడమే అని చెప్పాడు. దిలీప్‌రాజు జాకంలో ఉచ్ఛస్థితిలో ఉన్న చంద్రమహర్ధశ నడుస్తోంది. రాజేంద్ర జాతకంలో కేతు మహర్ధశ నడుస్తోంది. నా క్లయింట్‌ని అరెస్ట్ చేయడానికి కూడా సరైన ఆధారాలు లేవని శ్రీనివాసరావు గట్టిగా తన వాదనలు వినిపించాడు. జిల్లాకోర్టు రాజేంద్రకు శిక్షవేసింది, దిలీప్‌రాజు పేరు మరణవాంగ్మూల సమయంలో, మాధురి ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో లేదు కనుక అతడిని నిర్దోషిగా భావించి, విడుదల చేస్తున్నామని కోర్టు చెప్పింది. పైకోర్టుకు వెళ్ళడానికి వీలులేకుండా హోమ్‌మంత్రి ప్రతాప్ తన పరపతిని ఉపయోగించాడు. ఆ రోజు ఆదివారం అమావాస్య, దిలీప్‌రాజు మేడమీద తప్పతాగి ఏదేదో మాట్లాడుతున్నాడు. అర్ధరాత్రి సమయం పన్నెండుగంటలు దాటింది. మాధురి ఆత్మ దిలీప్‌రాజుని ఆవహించింది, దాంతో దిలీప్‌రాజు మేడమీద నుండి కిందకు దూకాడు. కిందపడకుండానే ప్రాణంపోయింది, తుణాతుణకలు అయిపోయాడు. జైల్లోబావి దగ్గర నీళ్ళుపోసుకుంటున్న రాజేంద్రని మాధురి ఆత్మ ఆవహించింది. రాజేంద్ర బావిలో దూకి చనిపోయాడు. స్త్రీలపై అత్యాచారాలు మహాపాపమే కాదు, మహా ప్రమాదం కూడా. ఈ దిలీప్‌రాజు చనిపోయిన నెలలోపే హోమ్‌మంత్రి కార్ యాక్సిడెంట్‌లో చనిపోయాడు.

జాతకాలు – జీవితాలు

ఏలిననాటి శని ప్రభావం

రామారావు గారు మహాలక్ష్మీదేవి దంపతులు. వీళ్ళిద్దరూ డాక్టర్లే. వాళ్ళు ఉంటున్నటువంటి ఊరే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్‌గా రామారావుగారు ఖ్యాతి గడించారు. మొండికిపడిన ఏ రోగమైనా సరే ఆయన ట్రీట్‌మెంట్ ప్రారంభిస్తే చాలు నయమైపోతుంది. వాళ్ళకు ఇద్దరు సంతానం. పెద్దవాడు మురళీక్రిష్ణ, రెండవ సంతానం అమ్మాయి పేరు పల్లవి. వీళ్ళ ఇంట్లోనే రాంబాబు ఔట్ హౌస్‌లో ఉంటున్నాడు. అమ్మాయి పల్లవి మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతుంది. రాంబాబు కూడా మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రాంబాబుకి చిన్నప్పుడే కాలుకి పెద్ద దెబ్బ తగిలింది. విధిలేని పరిస్థితిలో ఆ కాలు తొలగించాల్సి వచ్చింది. కర్రపట్టుకుని నడుస్తుంటాడు. టూవీలర్, ఫోర్ వీలర్ బాగా నడిపిస్తాడు. డ్రైవింగ్ చేసేటప్పుడు జైపూర్ కాలుని ఉపయోగిస్తాడు. రోజులు ఇలా గడుస్తూ ఉన్నాయి. మురళీక్రిష్ణకు పెళ్ళి సంబంధం కుదిరింది. ఆ అమ్మాయి పేరు రాధిక. ఆమెకు అమెరికాలో మంచి ఉద్యోగం ఉంది. స్థిరచరాస్తులు ఉన్నాయి. వాళ్ళ అమ్మానాన్న తెలుగువారే అయినప్పటికీ చాలాకాలంగా అక్కడే సెటిల్ట్ అయ్యారు. రాధికకు అమెరికా పౌరసత్వం ఉంది. మురళీక్రిష్ణ పెళ్ళి చేయడానికి ఇండియా రావడానికి పరిస్థితులు వీలుపడలేదు. అమెరికాలోనే పెళ్ళి చేయాలని నిర్ణయించారు. రాధిక, మురళీక్రిష్ణ ఇద్దరూ అమెరికాలో డాక్టర్లే. విధిలేని పరిస్థితిలో పెళ్ళికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది రామారావుకి, మహాలక్ష్మికి. అమెరికాలో పెళ్ళి చూసుకుని అటునుంచి ఆస్ట్రేలియా వెళ్ళి పదిహేను రోజులపాటు మెడికల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి ఉంది. ఆ కాన్ఫరెన్స్‌లో ఇచ్చే సర్టిఫికెట్ చాలా ముఖ్యమైనది. ఆ సర్టిఫికెట్ ఉంటే వీళ్ళు ఎక్కడైనా ప్రాక్టీస్ చేసుకోవచ్చు, ఏ దేశమైనా వెళ్ళవచ్చు. అందరం కలిసి అమెరికాలో స్థిరపడాలి అన్నభావనతో ఉన్నవాళ్ళు కనుక మెడికల్ కాన్ఫరెన్స్‌కి వెళ్ళాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. అమెరికాలో పెళ్ళి చూసుకుని, అక్కడి నుండి ఆస్ట్రేలియా వెళ్ళాలని ప్లాన్ చేసుకున్నారు. ఇది ఎంతలో ఎంత తక్కువగా వేసుకున్నా ఈ ప్రయాణం ఒక నెలరోజులు పడుతుంది. అమ్మాయి పల్లవిని తీసుకువెళ్ళే అవకాశం లేదు. ఆ అమ్మాయికి పరీక్షలు, ప్రాక్టికల్స్ ఉన్నాయి. అమ్మాయిని వదిలేసి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమ్మాయి పల్లవికి కూడా పాస్‌పోర్ట్, వీసా ఉన్నాయి. అమ్మాయిని జాగ్రత్తగా చూసుకోమని రాంబాబుకి చెప్పి, పదేపదే జాగ్రత్తలు చెప్పి అమెరికా వెళ్ళిపోయారు రామారావుగారు, మహాలక్ష్మిగారు. వీళ్ళు ఎప్పుడైతే

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ప్లైట్ ఎక్కి అమెరికా వెళ్ళారో, రాంబాబు మనసులో క్రిమినల్ ఆలోచనలు మొదలయ్యాయి. పల్లవితో మర్యాదగా మాట్లాడుతూనే ఊహాజనితమైన విషయాలు చెప్పి పెద్ద మేధావిగా ముద్రపడ్డాడు. ఆ అమ్మాయి చిన్నపిల్ల, ఇరవై సంవత్సరాలు ఉంటాయి. మామయ్య చెప్పిన విషయాలు కరక్టే అని భావించింది. అలా ఒక పదిరోజులు రకరకాల నాటకాలు ఆడి పల్లవిని పెళ్ళికి ఒప్పించాడు. పల్లవి జాతకంలో నీచస్థితిలో ఉన్న గురుమహర్దశ నడుస్తోంది. రాంబాబు జాతకంలో ఉచ్ఛస్థితిలో శుక్రమహర్దశ నడుస్తోంది. రామారావు, మహాలక్ష్మీగారి జాతకంలో ఏలినాటి శని నడుస్తోంది. ఇద్దరూ ఒకరోజు రిజిష్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమం చాలా గోప్యంగా జరిగింది. సాక్షి సంతకాలు రాంబాబు స్నేహితులే పెట్టారు. మనం ఇక్కడే ఉంటే ప్రమాదం మనం కూడా వెంటనే అమెరికా వెళ్ళి ఉద్యోగం చేసుకుంటూ చదువుకుందాము. ఒకవేళ అక్కడ మెడిసిన్ చదవడానికి అవకాశం లేకపోతే ఒక సంవత్సరం కష్టపడి కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో ఎంటరైతే ఇద్దరం హాయిగా బ్రతకగలుగుతామని ఆ అమ్మాయిని నమ్మించాడు. తన దగ్గర ఉన్న డబ్బులు, విలువైన వస్తువులను రెండు సూట్‌కేసులలో సర్దేశాడు. పల్లవి కూడా మారు తాళాలతో బీరువాలు తెరిచి, అందులో ఉన్న డబ్బులు, నగలు, వజ్రాలు ఇవన్నీ మూడు సూట్‌కేసులో సర్దుకుని ఇద్దరూ కలిసి అమెరికా వెళ్ళారు. రాంబాబుకి కూడా అమెరికా వీసా ఉంది. ఇక వీళ్ళు ఎక్కడ ఉన్నారో, ఎక్కడ ఉద్యోగాలు చేస్తున్నారో అనే విషయాలు ఎవరికీ తెలియవు. తల్లిదండ్రి ఆస్ట్రేలియా నుండి ఇండియా చేరుకున్నారు. జరిగిన విషయాలన్నీ తెలుసుకుని కుప్పకూలిపోయారు. పల్లవి రాసిన ఉత్తరం చదివారు. నేను రాంబాబుతో వెళ్ళిపోతున్నాను, మేమిద్దరం పెళ్ళిచేసుకున్నాము, మా గురించి వెతికే ప్రయత్నాలు చేయవద్దు అని క్లుప్తంగా రాసిన లేఖ చదువుకున్నారు. చుట్టుప్రక్కల వాళ్ళు చెప్పినదాని ప్రకారం రాంబాబు అమ్మాయిని ట్రాప్ చేసాడని నిశ్చయమైంది. ఆ మరుసటి రోజు రాంబాబు బంధువులు వచ్చారు, జరిగిన దానికి విచారం వ్యక్తం చేశారు. వాళ్ళను మందలించి తీసుకురావడం, అమెరికాలో వీళ్ళ అడ్రస్ వెతకడం పెద్ద సమస్య కాదు. వీళ్ళిద్దరి జుట్టు పట్టుకుని ఇండియా లాక్కురావచ్చు అని చెబుతూనే ఇలా చేయడం కూడా పెద్దగా ఉపయోగం కూడా ఉండదు. వాళ్ళు పెళ్ళికి ముందే చాలా దూరం వెళ్ళిపోయారని చావు కబురు చల్లగా చెప్పారు రాంబాబు బంధువులు. చేతలు కాలాక ఆకులు పట్టుకోవడం అనవసరమని రామారావు దంపతులు నిశ్చయించుకున్నారు. గ్రహగతులు బాగాలేనప్పుడు ఇలాంటివే సంభవిస్తాయని గతంలో సిద్ధాంతి గారు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి రామారావు దంపతులకు.

జాతకాలు – జీవితాలు

ఏలిననాటి శని ప్రభావం

రామ్మూర్తిగారు తాయారమ్మ దంపతులు. రామ్మూర్తి గారు ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తారు. ఆయన భార్య తాయారమ్మ మున్సిపల్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తుంది. పెళ్ళై ఆరు సంవత్సరాలైంది, పిల్లలు లేరు. ఒకరోజు వాళ్ళ ఇంటి ముందు టెలిఫోన్ తీగలను కనెక్షన్ ఇవ్వడానికి ఆ రోడ్డు మొత్తం తవ్వుతున్నారు. తవ్వకాలు చేస్తున్నటువంటి కూలి దంపతులిద్దరూ రామ్మూర్తిగారి ఇంట్లో మంచినీళ్ళు అడిగేవాళ్ళు. వాళ్ళ అనుమతితో పంపునీళ్ళు కూడా వాడుకునేవాళ్ళు. ఆ కూలిదంపతులకు ఒకపిల్లవాడు కూడా ఉన్నాడు, పేరు అరవింద్. ఈ కూలిదంపతులకు అనగా వెంకట్‌రెడ్డి, సుజాతమ్మలకు అన్నము, పచ్చళ్ళు ఇచ్చేవారు. నాలుగు రోజులుగు గడిచాక వాళ్ళు బాగా సన్నిహితులయ్యారు. రామ్మూర్తిగారి ఇంట్లో కాలువలు బాగుచేశారు. ఇంకుడుగుంతలు తవ్వారు. మట్టిదిబ్బలు తీసేసారు. ఇలా ఒకవారం కొనసాగింది. ఒకరోజు అర్ధరాత్రిపూట రామ్మూర్తిగారు దంపతులు ఉలిక్కిపడి లేచారు. వెంకట్‌రెడ్డి, అతని భార్య పోట్లాడుకోవడం, వాళ్ళ గుడిసెలో నుండి స్పష్టంగా వినబడింది. వాళ్ళకు ఏమి గొడవలో ఏమో అని పడుకున్నారు. ఇలా వారం పాటు భార్యాభర్తలు ఘర్షణపడ్తున్నారు. ఒకరోజు సాయంత్రంపూట వాళ్ళ అబ్బాయి అరవింద్‌ని పిలిచి, చాక్లెట్ ఇచ్చి, ఏమిట్రా మీ అమ్మానాన్న గొడవపడ్తున్నారని ఆరాతీశారు. అసలు విషయం ఆ అబ్బాయి చెప్పాడు. పదిహేను రోజుల క్రితం తవ్వకాలు చేస్తున్నప్పుడు సాయంత్రంపూట నాలుగు బంగారు కడ్డీలు దొరికాయని, వాటిని అమ్మి వ్యాపారం చేద్దామని మా నాన్న, నగలు చేయించుకుంటానని మా అమ్మా కొట్లాడుకుంటున్నారని చెప్పాడు. రామ్మూర్తి గారి దంపతులకు మొత్తం విషయం అర్థమైంది. మరుసటి రోజు వెంకట్‌రెడ్డి, సుజాతమ్మలను పిలిచి ఆ బంగారు కడ్డీలు నీ దగ్గర ఉంటే, నీకు చాలా ప్రమాదం. నువ్వు ఏదో ఒక రేటుకి మాకే ఇచ్చేసెయ్ అని గట్టిగా అడిగారు. సరే రకరకాలుగా బేరసారాలు సాగాయి. చివరికి ఇంట్లో ఉన్నటువంటి రెండు గొలుసులు, యాభైవేల రూపాయల రొక్కం (డబ్బులు) తీసుకుని, వెంకట్‌రెడ్డి దంపతులు ఆ నాలుగు బంగారు కడ్డీలను వీళ్ళకు ఇచ్చేశారు. రెండు రోజులలో తవ్వకాలు పూర్తయ్యాయి. రామ్మూర్తి దంపతుల ఆనందానికి అవధులు లేవు. ఈ తవ్వకాలు పూర్తి కాగానే కూలీలు అందరూ వెళ్ళిపోయారు. వాళ్ళతో పాటు వీళ్ళు కూడా వెళ్ళిపోయారు. ఒకవారం రోజులు గడిచాక వాళ్ళకు బాగా తెలిసినటువంటి బంగారు నగల కొట్లో ఈ కడ్డీలను చూపించారు. ఇవి మార్కెట్ విలువ ఎంత అవుతాయి. నగల రూపంలోకి మార్చుకుంటే ఏడు వారాల నగలు వస్తాయా ? అని అడిగారు. వీళ్ళు సాయంత్రానికి మీరు వస్తే ఈ విషయాలన్నీ మీకు చెప్పగలుగుతాము అన్నారు. రామ్మూర్తి గారు దంపతులు ఇంటికి వెళ్లి, సాయంత్రం మళ్ళీ వచ్చారు. ఆ షాప్ ఓనర్ నటరాజ్ రామ్మూర్తి గారికి మంచి మిత్రుడు. రామ్మూర్తిగారిని చూస్తునే పెద్దగా నవ్వుతూనే ఉన్నాడు. పీచుమిఠాయి కావాలంటే నేను పంపించి ఉండేవాడిని కదా ఇంటికి, మీరు ఇంత శ్రమ తీసుకోవడం దేనికి అని నవ్వాడు. ఏమిటయ్యా ? నీ నవ్వులు ఏమిటి ? పీచు మిఠాయి ఏమిటి ? అని అయోమయంగా మాట్లాడాడు రామ్మూర్తి. రామ్మూర్తి మొహం చూసిన తర్వాత నటరాజ్‌కి అర్థమైంది. ఇతనికి అసలు విషయం తెలియదని. రామ్మూర్తి గారు మీరు తెచ్చినవి బంగారపు కడ్డీలు కావు, ఇత్తడి కడ్డీలు. వాటి మొత్తం విలువ ఐదువందల రూపాయలకంటే ఎక్కువ కాదు. అవి తీసుకునే పీచుమిఠాయి ఇవ్వగలుగుతాము కానీ డబ్బులు ఎవరూ ఇవ్వలేరు. అయిన పీచమిఠాయి కోసం మీరు ఇంతదూరం రావాలా ? నేనే పంపించేవాడిని కదా అని మరోసారి అన్నాడు. అని వాళ్ళిచ్చిన కడ్డీలు చూపించాడు. లోపలకు తీసుకువెళ్ళి వివరంగా చెప్పి కరగదీసినవి కూడా చూపించాడు. దాంతో రామ్మూర్తికి జరిగిన మోసం అర్థమైంది. అక్కడే కూలబడ్డాడు. నటరాజ్ మొహం మీద నీళ్ళుకొట్టి రామ్మూర్తిని లేపి, కూర్చోబెట్టి ఒక కూల్‌డ్రింగ్ తాగించి, ఆటోపిలిచి, వాళ్ళ ఇంటి దగ్గర దింపమని అడ్రస్ ఇచ్చాడు. రామ్మూర్తిగారు, వాళ్ళ భార్య ఆటోలో కూర్చున్నారు. నటరాజ్ గారు రెండు కేజీల పీచుమిఠాయిని పొట్లం కట్టిన ప్యాకెట్‌ని రామ్మూర్తిగారి చేతిలో ఉంచాడు. ఆటో ఇంటి దిశగా వేగంగా వెళ్తుంది. ఈ రామ్మూర్తిగారి జాతకంలో నీచస్థితిలో ఉ

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

న్నటువంటి శని మహర్ధశ నడుస్తోంది. ఆయన భార్య జాతకంలో ఏలినాటి శని నడుస్తోంది. ఇద్దరి జాతకాలలోనూ కాలసర్పదోషం ఉంది. ఈ కారణంగా ఎంతో విలువ చేసే రెండు గొలుసులను, యాభైవేల రూపాయల రుక్మాన్ని పోగొట్టుకుని చివరికి రెండు కేజీల పీచుమిఠాయి దక్కింది అని ఎంతగానో బాధపడ్డాడు. ఇది ఎంతోకాలం క్రితం జరిగిన సంఘటన. అప్పట్లో యాభైవేలంటే ఇప్పుడు ఐదులక్షలతో సమానం.

జాతకాలు – జీవితాలు

నీచస్థితిలో ఉన్న చంద్రుడి యొక్క ఫలితాలు

సౌజన్య డిగ్రీ వరకు చదువుకుంది. చాలా అందంగా ఉంటుంది. ఇంగ్లీష్, తెలుగు, హిందీ మూడు భాషలు చక్కగా మాట్లాడుతుంది. వీళ్ళది సామాన్య మధ్యతరగతి కుటుంబం. వాళ్ళ నాన్నగారు కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. తల్లి మున్సిపల్ టీచర్. వాళ్ళకు ఏకైక సంతానం సౌజన్య. కొద్దోగొప్పో ఆస్తులు కూడా ఉన్నాయి. అమ్మాయిని గారాబంగా చూసుకున్నారు. ఉన్నంతలో అన్ని సౌకర్యాలు ఏర్పరిచారు. సౌజన్యకు తల్లిదండ్రుల మాట వేదవాక్యం. కాలం ఒక్కరీతిగా ఉంటే అది కాలమే కాదు. కాలగతిన అనేక విషయాలు ఉత్తానపథనాలు. సంభవిస్తూ ఉంటాయి. రాజే కింకరుడు అవుతాడు. కింకరుడే రాజు అవుతాడు. ఈ రకమైన మార్పుకి కాలమే కారణం. కాలచక్రాన్ని అనుసరించే శుభాశుభ సంబంధమైన విషయాలు, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు, రోగిష్టిమారి జీవితం, చేతిలో పైసా లేకపోవడం, అనారోగ్యం, బంధువిద్వేషం, జనవిద్వేషం, పెళ్ళికాక పోవడం, ఉద్యోగంలో పురోగతి లేకపోవడం, ఇలా అనేకరకాలైన సన్మానాలకు,శిక్షలకు, ఉరిశిక్షలకు, ఒకటేమిటి అంతా కాలగమనాన్ని అనుసరించి నడవవలసిందే. అన్ని సమస్యలకు పరిష్కారం కాలమే నిర్ణయిస్తుంది, ఇది తిరుగులేని సత్యం. సౌజన్య డిగ్రీ పూర్తయిన తర్వాత డిటిపి నేర్చుకుందామని ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది. సౌజన్య జాతకంలో రవి ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. లగ్నం సింహలగ్నం. తనతోపాటు డిటిపి నేర్చుకుంటున్న దుర్గాప్రసాద్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయమే పెరిగి పెద్దదై వివాహం వరకు వచ్చింది. దుర్గాప్రసాద్ మంచి తెలివైనటువంటి యువకుడు. ఇద్దరు అనుకున్న మాట ప్రకారం పెళ్ళి విషయం సౌజన్య ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పింది. తర్వాత దుర్గాప్రసాద్ కులగోత్రాలు చెప్పింది. తల్లిదండ్రి ససేమిరా అన్నారు. వాడిని పెళ్ళిచేసుకునే దానికన్నా నవ్వు చావు, స్నానంచేసి ఒక ఏడ్పు ఏడ్చి ఊరుకుంటాము, ఇటువంటి దిక్కుమాలిన పెళ్ళి చేసి, కుటుంబపరువు పోగొట్టుకోలేము అని, ఎవరి జీవితమైనా సరే కుటుంబప్రతిష్ఠ తర్వాతనే అని గట్టిగా మందలించారు. డిటిపికి వెళ్ళడానికి మాన్పించారు. సెల్‌ఫోన్ లాక్కున్నారు. దీనికి పరిష్కారం పెళ్ళి ఒక్కటేనని తల్లిదండ్రి నిర్ణయించుకున్నారు. విస్తృతంగా సంబంధాలు చూశారు. వాళ్ళ కులంలో అంతమాత్రం చదువుకుని, అందంగా ఉండే స్త్రీలు చాలా అరుదు. ఈ అమ్మాయిని చేసుకోవడానికి నేషనల్ ఎగ్జామ్స్‌లో నెగ్గి, ఒక జిల్లా అధికారిగా పనిచేస్తున్న వ్యక్తితో తల్లిదండ్రులు సంబంధం నిశ్చయించారు. వాళ్ళు కోటీశ్వరులు. పైగా చేతిలో అధికారముంది. జిల్లా మొత్తానికి రాజులాంటి వాడు. అందరూ బ్రహ్మాండంగా ఉంది సంబంధం, పెళ్ళి చేసేయమని చెప్పారు. వీళ్ళకు సంబంధించిన కొంతమంది శ్రేయోభిలాషులు, అమ్మాయి, అబ్బాయి ఇద్దరి జాతకాలు సిద్ధాంతిగారికి చూపించమని సలహా ఇచ్చారు. అన్నీ కుదిరిన తర్వాత, నచ్చిన తర్వాత ఇంకా సిద్ధాంతి గారు దేనికి ? ఇటువంటి సలహాలు ఇవ్వకండి అని కాస్త మొరటుగానే సమాధానం చెప్పారు సౌజన్య తల్లిదండ్రులు. పెళ్ళి అట్టహాసంగా జరిగింది. ఎంతోమంది జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ఆ రాష్ట్రముఖ్యమంత్రి గారు కూడా పెళ్ళికి హాజరయ్యారు, వధూవరులను ఆశీర్వదించారు. సౌజన్యకు పెళ్ళి ప్రజేంటేషన్‌లే కోటికి పైగా వచ్చాయి. మంచిరోజు చూసి, సౌజన్యను కాపురానికి పంపించారు. ఆ ఇల్లు ఒక బ్రహ్మాండమైన భవంతి. అడుగడుగునా సెక్యూరిటి, సౌజన్య భర్త రాజ్‌కుమార్ ఆ జిల్లాలో కీలకమైనటువంటి పదవిలో ఉన్నాడు. చాలా తెలివిగలవాడు. నేషనల్‌వైడ్ కాంపిటేషన్‌లో రెండవస్థానాన్ని దక్కించుకున్నాడు. కాపురానికి వచ్చినప్పటి నుండి సౌజన్యకు మనశాంతి లేదు. ఉన్నది మహాభవంతి అయినా ఏమీ తోచుబడి కావడం లేదు. రాజ్‌కుమార్ ఉదయం ఎనిమిద గంటలకు ఆఫీస్‌కి వెళ్తాడు, మధ్యాహ్నం లంచ్ క్యారియర్, పనివాళ్ళే వంటి చేస్తారు, పనివాళ్ళే క్యారేజ్ తీసుకువెళ్తారు. రాజ్‌కుమార్ ఏ అర్ధరాత్రికో వచ్చి పడుకునేవాడు. ఆ సమయంలో సౌజన్య మంచి నిద్రలో ఉండేది. ఏదో సినిమాలో పెళ్ళిలాగా తప్ప, భార్యాభర్తలు మధ్య అన్యోన్యం, అనురాగం ఎక్కడా కనబడట్లేదు. ఇద్దరు కలిసి ఒక సినిమాకు వెళ్ళింది లేదు, షికారుకి వెళ్ళింది లేదు, పుణ్యక్షేత్రానికి వెళ్ళింది లేదు, పోనీ ఊళ్ళో ఉన్నటువంటి గుడికైనా వెళ్ళివస్తే మనశాంతి లభిస్తుంది, అది కూడా సెక్యూరిటి ప్రాబ్లమ్స్ వల్ల మీరు ఒంటరిగా వెళ్ళడానికి వీలులేదని సిబ్బంది చెప్పారు. సౌజన్య నాకు ఇంట్లో ఏమీ తోచడం లేదు, బయటకు వెళ్ళాలని గట్టిగా చెప్పింది. ఇంట్లోనే మినీ సినిమా థియేటర్ ఏర్పాటు చేశారు, రెండు రోజులలో. రాజ్‌కుమార్ సౌజన్యకు చెప్పాడు నీకు తోచకపోతే టీవీ చూడు, లేకపోతే సినిమాచూడు. నీ ఫ్రెండ్స్‌తో ఫోన్‌లో మాట్లాడుకో, నీకు ఏది కావాలంటే అది తెప్పించుకుని తిను, ఎన్ని చీరలు కావాలో, ఎన్ని ఆభరణాలు కావాలో అవన్నీ బీరువా నిండుగా ఉన్నాయి. నీ ఇష్టం వచ్చిన అలంకరణ చేసుకో, జీవితాన్ని ఎంజాయ్ చెయ్యి అన్నాడు. సౌజన్య పుట్టినరోజున యాభై లక్షలు ఖరీదు చేసి వజ్రాల హారం బహుమతిగా ఇచ్చాడు. భార్యాభర్తల మధ్య సంసారం లేదు, ఈ నేపథ్యంలో తల్లిదండ్రులకు కబురుపెట్టి, వాళ్ళకు ఉన్న విషయం చెప్పింది. వాళ్ళు అల్లుడిని అడిగారు, ఏమిటి బాబు ఈ పరిస్థితి అని. అదేమి పెద్ద ప్రాబ్లమ్ కాదు, చిన్న ఆపరేషన్ చేస్తే సరిపోతుంది, ఈ వారం ఆపరేషన్ చేయిస్తాను, మీరేమి దిగులుపడకండి అమ్మాయిని బాగా చూసుకుంటాను, త్వరలో మీకు మనవడిని కూడా ఇస్తాను అని చెప్పి వాళ్ళను పంపించేసాడు. రాజ్‌కుమార్ జాతకంలో కుజ మహర్ధశ నడుస్తోంది. కుజుడితో కేతువు కూడా కలిసి ఉన్నాడు. తర్వాత సౌజన్యతో చాలా ఘర్షణపడ్డాడు. బెడ్‌రూమ్ విషయాలు బయటకు చెప్పొచ్చ ? నువ్వు నా పరువు తీయాలని అనుకుంటున్నావు, అందుకే ఇంతపనికి సాహసించావు, మా అమ్మానాన్నకు కూడా తెలియనటువంటి విషయాన్ని మీ అమ్మానాన్న ముందు పెట్టావు, ఇక వాళ్ళ దగ్గర నాకేమి విలువ ఉంటుంది అని కోపంలో నాలుగు బాదాడు. ఆ నాలుగు దెబ్బలకే సౌజన్య ప్రైప్రాణం పైనే పోయింది. రాజ్‌కుమార్ అధికారబుద్ధి, క్రిమినల్ మైండ్ బయటపడ్డాయి. సౌజన్యను లేడిస్ రిక్రియేషన్ క్లబ్బులో చేర్పించాలని భావించాడు. అది కూడా మామూలు రీక్రియేషన్ క్లబ్బు, ప్రజలకు సేవ చేసేది కాకుండా దిక్కుమాలిన పనులు చేసేటువంటి ఒక దొంగ ముసుగు వేసుకున్న క్లబ్బు అది. నీకు ఇంట్లో ఏమీ తోచడం లేదు కదా సౌజన్య, క్లబ్బులో నీకు మెంబర్‌షిప్

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తీసుకున్నాను, నువ్వు రోజూ భోజనం చేసి, పడుకుని, నాలుగు గంటలకు లేచి, స్నానంచేసి, నీకిష్టమైన చీరలు, నగలు అలంకరించుకుని క్లబ్బుకు వెళ్ళి చక్కగా ఎంజాయ్ చెయ్యి అని చెప్పాడు. సౌజన్య జాతకంలో రవిమహర్ధశ పూర్తయ్యి చంద్రమహర్ధశ ప్రారంభమైంది. చంద్రుడు సింహలగ్నానికి వ్యయాధిపతి. ఇంద్రచాపు అనే ఉపగ్రహంతో కలిసి ఉన్నాడు. ఇన్నాళ్ళకు నా మనసు గ్రహించాడు, నా భర్త అనే ఉద్దేశ్యంతో క్లబ్బులో చేరింది. క్లబ్బులో క్రీడా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్లు, దివ్యాంగులైన స్త్రీలకు సహాయం చేయడం, వితంతువులకు ఆర్థిక సహాయం మొదలైన కార్యక్రమాలు చక్కగా జరగటం, వాటిలో ఉత్సాహంగా సౌజన్య పాల్గొనడం, సౌజన్యకు మనశాంతి, మనోధైర్యం కలగడం సంభవించాయి. ఈ నేపథ్యంలో క్లబ్బు వార్షికోత్సవమని దానికోసం ఒక, సామనీర్ వేద్దామని, ఆ వచ్చిన డబ్బులతో కొంతమంది పేద మహిళలకు ఆర్థిక సహాయం చేసి, వాళ్ళ జీవితాలను నిలబెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇక క్లబ్బు అసలు రంగు బయటపడింది. ఈ సావనీర్ ద్వారా మనకు పదికోట్లు రావాలి, అందులో సౌజన్య వంతుగా నాలుగు కోట్లు కలెక్ట్ చేయాలి అని షరతు పెట్టారు. ముందుగా టార్గెట్ ఫినిష్ చేసినవారికి గోల్డ్‌మెడల్‌తో సత్కారం చేయాలని కూడా నిర్ణయించారు. అందరికి తలా రెండు రషీదు పుస్తకాలు, సావనీర్ టారీఫ్ ఇచ్చారు. సౌజన్యకు ఏమీ పాలుపోలేదు. నాలుగు కోట్లరూపాయల డబ్బులు సినిమాలో తప్ప బయట చూడలేదు. వాళ్ళు మాట్లాడుతున్నప్పుడు ఇది నా వల్ల కాదని చెప్పలేకపోయాను, ఈగో అడ్డం వచ్చింది. ఇప్పుడు ఏం చేయాలని దీర్ఘంగా ఆలోచిస్తుంది. ఆ రోజు రాజ్‌కుమార్ తొందరగానే ఇంటికి వచ్చాడు సుమారు రాత్రి పదిగంటలకు. సౌజన్య అన్యమనస్కంగా ఉంది. భోజనం చేయలేదు. భర్తకు అన్నం వడ్డిస్తుంది. విషయమంతా ఒక్క క్షణంలో గ్రహించాడు రాజ్‌కుమార్. నువ్వు భోజనం చేసావా ? అని అడిగాడు. లేదు అని చెప్పింది సౌజన్య. కూర్చో ఇద్దరం కలిసి భోజనం చేద్దామని అన్నాడు. ఇద్దరూ కలిసి భోజనం చేసారు చాలా కాలం తర్వాత. రాజ్‌కుమార్ సౌజన్యని ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నావు, సమస్య ఏమిటని అడిగాడు. చాలాసేపు ఏమీ మాట్లాడలేదు సౌజన్య. దగ్గరగా వచ్చి భుజం తట్టి చెప్పు సౌజన్య ఏమిటి నీ సమస్య ? నాతో కాకపోతే ఎవరితో చెప్పుకుంటావు అన్నాడు రాజ్‌కుమార్. క్లబ్బులో జరిగిన విషయమంతా చెప్పింది. అంతా విని రవికుమార్ పగలబడి నవ్వాడు. ఇంత చిన్న విషయానికి ఇంతసేపు ఆలోచిస్తావా ? ఈ నాలుగు కోట్లు కలెక్ట్ చేయడానికి నెలరోజులు పడుతుందా ? అనవసరమైన ఆలోచను చేయడం మానేయ్యి, హ్యాపిగా పడుకో అని ఆ రషీదులు, సావనీర్ తీసుకున్నాడు. ఆ మరుసటి రోజు సాయంకాలానికి నాలుగు కోట్ల రూపాయలకు చెక్కులు వచ్చాయి. చెక్కులు, రషీదు బుక్కులు, మిగిలినవి ఇచ్చేశాడు. ఆ నాలుగుకోట్లు నలుగురే ఇచ్చారు. ఆ నలుగురు రాష్ట్రంలోనే అత్యధిక ధనవంతులు. గతంలో వాళ్ళకు ఎంతో మేలుచేసాడు రాజ్‌కుమార్. సౌజన్య సంతోషంగా ఆ చెక్కులు, రషీదు బుక్కులు క్లబ్బులో ఇచ్చేసింది, అందరూ ఆశ్చర్యపోయారు, చప్పట్లు కొట్టారు, గోల్డ్‌మెడల్ ఇచ్చి సన్మానం చేశారు. క్లబ్బు జనరల్ సెక్రెటరీగా అందరూ కలిసి నియమించారు. క్లబ్బుతో అనుబంధం ఎక్కువైంది సౌజన్యకి. ఆ నేపథ్యంలో రొటీన్ జీవితానికి విసుగుచెంది క్లబ్ మెంబర్స్‌తో కలిసి బీర్ తాగడం ప్రారంభించింది. అలా రెండు నెలలు గడిచాక హాట్ డ్రింక్స్ తీసుకోవడం ప్రారంభించింది. రాత్రి బాగా లేట్ అయితే క్లబ్బులోనే పడుకునేది. రాజ్‌కుమార్‌కి అన్నివిషయాలు తెలుసు. అతనికి కావలసింది సమాజం దృష్టిలో ఒక భార్య. అంతవరకే ఆలోచనా పరిధి. సౌజన్య అలవాట్ల గురించి ఇంటలిజెన్స్ రిపోర్ట్ వచ్చింది,సంతోషపడ్డాడు, ఇక నాజోలికి రాకుండా ఉంటుంది కదా అని. కొన్నాళ్ళకు ఆ హాట్‌డ్రింక్స్ కూడా సౌజన్యకు సరిపోవడం లేదు. డ్రగ్స్‌కి అలవాటు పడింది. పొద్దటి నుండి రాత్రి వరకు క్లబ్బులోనే కాలక్షేపం. ఇంట్లో ఉన్న డబ్బులు, నగలు అమ్మేసింది, అందరికీపెద్ద పెద్ద పార్టీలు ఇచ్చింది. సౌజన్య పేరు చెప్తే ఆ జిల్లాలో కాని పని లేదు. అంత పలుకుబడి సంపాదించింది. డ్రగ్స్ తీసుకోవడం ఎక్కువైంది. అనారోగ్యం పూర్తిగా వచ్చేసింది, రాజ్‌కుమార్ సౌజన్య విషయంలో చాలా బాధపడినట్లు నటించాడు. నా జీవితం బాగుండాలి కాబట్టి ఇద్దరం విడాకులు తీసుకుందాము, నీకు ఏదైనా అయితే నా జీవితం మోడుబారిపోతుంది. మ్యూచువల్ డైవర్స్ తీసుకున్నా, నువ్వు ఆరోగ్యంగా ఉన్నంతకాలం నేను వేరే పెళ్ళి గురించి ఆలోచించను, నీ ఆరోగ్యం గురించే శ్రద్ధ వహిస్తాను అని విడాకులు తీసుకున్నాడు. రోజురోజుకు డ్రగ్స్ ఎక్కువ కావడం సౌజన్య చావుకి దగ్గర కావడం గమనించాడు రాజ్‌కుమార్. డాక్టర్లు కూడా రహస్యంగా సౌజన్య ఎక్కువకాలం బ్రతకదని చెప్పేశారు. సౌజన్య వాళ్ళ అమ్మానాన్నకు ఫోన్ చేసి విషయమంతా చెప్పాడు రాజ్‌కుమార్. వాళ్ళు వచ్చి సౌజన్యను తీసుకుని వెళ్ళిపోయారు. సౌజన్యను తీసుకువెళ్ళడానికి కనీసం కారు కూడా ఏర్పాటు చేయలేదు, వందల కార్లు తన అధీనంలో ఉన్నప్పటికీ. రైల్లోనే అమ్మాయిని తీసుకుని వాళ్ళ ఊరికి బయలుదేరి వెళ్ళారు.

కౌముది

ఇది మహావిష్ణువు చేతిలో ఉన్న గద మాదిరి ఉంటుంది. వైష్ణవాగమన పద్ధతిలో సుదర్శన హోమం చేసి, సంప్రాతాజ్యం చేసి, ఈ కౌముదిని తయారు చేస్తారు. దీనిని మెడలో ధరించడం వల్ల వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వైవాహిక సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో "కౌముది"ని ధరించడం వల్ల అలాంటి దోషాలు పోయి, వివాహం జరుగుతుంది. వైవాహిక జీవితంలో ఉన్నటువంటి ఇబ్బందులు నశించిపోతాయి. అన్యోన్య దాంపత్యం ఏర్పడుతుంది. మొత్తం మీద దీనిని ధరించడం వల్ల వైవాహిక విద్యాసంబంధిత, ఉద్యోగ సంబంధిత విషయాలు అద్భుతంగా సానుకూలపడతాయి. వంశం అభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్య, ఆర్థికస్థితిగతులు మొదలైనవన్నీ లాభిస్తాయి.

ఫోన్ ద్వారా జాతకం

మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పాంతనలు శ్రీమతి ములుగు శివజ్యోతి గారు (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం ఉంటే సరిపోతుంది.

వివరాలకు ఫోన్ నెం : 84669 32223/ 2224/ 2225, 77318 81113, 90141 26121

ఫోన్ ద్వారా జాతకం

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



ప్రతిరోజు రాశి చక్రములు
2-4-2022 నుండి 22-3-2023 వరకు
గ్రహస్థితి - లగ్నాంత కాలములు, కరణం, యోగం, సూర్యోదయం మరియు సూర్యాస్తమయ సమయాలతో







సూ.ఉ.6.03 సూ.అ.6.20 సూ.ఉ.6.02 సూ.అ.6.21 సూ.ఉ.6.01 సూ.అ.6.19

చం ర బు ల శు గు కు శ కే	మా రా 2-4-2022 శనివారం	
ర బు ల శు గు కు శ కే	చం రా 3-4-2022 ఆదివారం	మా
ర బు ల శు గు కు శ కే	చం రా 4-4-2022 సోమవారం	మా

కరణం:బవ,ఉ.11.58, బాలవ రా.12.13 యోగం: ఇంద్ర ఉ.8.31
కరణం: కౌలవ మ.12.38 తైతుల: రా.1.12, యోగం : వైధృతి ఉ.7.53
కరణం:గరిజ మ.1.55,వనిజ: రా.2.46,యోగం:విష్కుంభఉ.7.42

సూ.ఉ.6.00 సూ.అ.6.20 సూ.ఉ.5.59 సూ.అ.6.20 సూ.ఉ.5.59 సూ.అ.6.20

ర బు ల శు గు కు శ కే	చం రా 5-4-2022 మంగళవారం	మా
ర బు ల శు గు కు శ కే	చం రా మా 6-4-2022 బుధవారం	
ర బు ల శు గు కు శ కే	చం రా మా 7-4-2022 గురువారం	

కరణం:విష్ణ/భాద్ర మ.3.45 బవ.తె.4.50,యోగం:ప్రీతిఉ.7.59
కరణం:బాలవ సా.6.01, కౌలవకరణం:కౌలవ ఉ.7.16,తైతుల పూర్తి, యోగం:ఆయుష్మాన్ ఉ.8.37
రా.8.33, యోగం:సౌభాగ్యఉ.9.31

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభం
02	6.44	8.29	10.30	12.42	2.54	5.00	7.04	9.13	11.27	1.33	3.24	5.03
03	6.40	8.25	10.26	12.38	2.50	4.56	7.00	9.09	11.23	1.29	3.20	4.59
04	6.36	8.21	10.22	12.34	2.46	4.52	6.56	9.06	11.19	1.25	3.16	4.55
05	6.32	8.17	10.18	12.30	2.42	4.48	6.52	9.02	11.15	1.21	3.13	4.51
06	6.28	8.13	10.14	12.27	2.38	4.44	6.48	8.58	11.11	1.17	3.09	4.47
07	6.24	8.10	10.10	12.23	2.34	4.40	6.45	8.54	11.07	1.14	3.05	4.43

సూ.ఉ:5.58 సూ.అ.6.20 సూ.ఉ.5.57 సూ.అ.6.20 సూ.ఉ.5.57 సూ.అ.6.21

ర బు ల శు కు గు శ కే	రా మా చం 8-4-2022 శుక్రవారం	
ర ల బు మా శు కు గు శ కే	రా చం 9-4-2022 శనివారం	
ర ల బు రా శు కు గు శ కే	చం 10-4-2022 ఆదివారం	మా

కరణం:గరిజ ఉ.9.50 వనిజ. రా.11.05,యోగం:శోభన ఉ.10.30
కరణం:విష్టి/భాద్ర మ.12.17,బవ. రా.1.24యోగంఅతిగండ.ఉ.11.24
కరణం:బాలవ మ.2.24,కౌలవ రా.3.15,యోగం:సుకర్మమ.12.03

సూ.ఉ:5.56 సూ.అ.6.21 సూ.ఉ.5.55 సూ.అ.6.21 సూ.ఉ.5.54 సూ.అ.6.21

ర ల బు రా శు కు గు శ కే	చం 11-4-2022 సోమవారం	మా
ర ల బు రా శు కు గు శ కే	చం మా 12-4-2022 మంగళవారం	
ర ల బు రా శు కు గు శ కే	మా 13-4-2022 బుధవారం	చం

కరణం:తైతుల మ.3.58,గరిజ:తె.4.30 యోగం:ధృతి మ.12.18
కరణం: వనిజ సా.4.52, విష్టి/భాద్ర కరణం:బవ సా.5.01, బాలవ తె.5.02,యోగం:శూల మ.12.03 తె.4.50,యోగం:గండ:ఉ.11.14

సూ.ఉ:5.54 సూ.అ.6.21 సూ.ఉ.5.53 సూ.అ.6.21 సూ.ఉ.5.52 సూ.అ.6.22

ర గు ల బు రా శు కు శ కే	మా 14-4-2022 గురువారం	చం
గు ల ర బు రా శు కు శ కే	మా 15-4-2022 శుక్రవారం	చం
గు ర బు రా ల మా శు కు శ కే	 16-4-2022 శనివారం	చం

కరణం:కౌలవ సా.4.28, తైతుల రా.3.56,యోగం:వృద్ధి ఉ.9.51
కరణం:గరిజ.మ.3.14, వనిజరా.2.25, యోగం:ధృవ ఉ.7.55 వ్యతీపాత:తె.5.32
కరణం:విష్ణ/భాద్ర మ.1.28 బవ.రా.12.24,యోగం:హర్షణరా.2.44

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభం
08	6.20	8.06	10.07	12.19	2.30	4.36	6.41	8.50	11.03	1.10	3.01	4.39
09	6.16	8.02	10.03	12.15	2.26	4.32	6.37	8.46	10.59	1.06	2.57	4.35
10	6.12	7.58	9.59	12.11	2.22	4.28	6.33	8.42	10.55	1.02	2.53	4.31
11	6.08	7.54	9.55	12.07	2.18	4.24	6.29	8.38	10.51	12.58	2.49	4.27
12	6.05	7.50	9.51	12.03	2.14	4.20	6.25	8.34	10.47	12.54	2.45	4.23
13	6.01	7.46	9.47	11.59	2.11	4.16	6.21	8.30	10.43	12.50	2.41	4.19
14	5.57	7.42	9.43	11.55	2.07	4.13	6.17	8.26	10.40	12.46	2.37	4.15
15	5.53	7.38	9.39	11.51	2.03	4.09	6.13	8.22	10.36	12.42	2.33	4.11
తేది	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభం	మీనం
16	7.34	9.35	11.47	1.59	4.05	6.09	8.18	10.32	12.38	2.29	4.08	5.45

ర-రవి, రా-రాహువు, కు-కుజుడు, బు-బుధుడు, చం-చంద్రుడు, శు-శుక్రుడు, గు-గురువు, కే-కేతువు, శ-శని

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:5.52 సూ.అ.6.22	సూ.ఉ.5.51 సూ.అ.6.22	సూ.ఉ.5.50 సూ.అ.6.22
గు, ర బు రా ల / శు కు / శ / 17-4-2022 ఆదివారం / చం కే / మా	గు, ర బు రా ల / శు కు / శ / 18-4-2022 సోమవారం / చం కే / మా	గు, ర బు రా ల / శు కు / శ / 19-4-2022 మంగళవారం / చం / కే / మా
కరణం:బాలవ ఉ.11.15 కౌలవ రా.10.01,యోగం:వజ్ర రా.11.40	కరణం:తైతుల ఉ.8.44,గరిజ రా.7.24, యోగం:సిద్ధిరా.8.23	కరణం:వనిజ:ఉ.6.01, విష్టి/భాద్ర సా.4.38, యోగం:వ్యతిపాత సా.5.01
సూ.ఉ:5.50 సూ.అ.6.23	సూ.ఉ.5.49 సూ.అ.6.23	సూ.ఉ.5.48 సూ.అ.6.23
గు, ర బు రా ల / శు కు / శ / 20-4-2022 బుధవారం / చం / కే / మా	గు, ర బు రా ల మా / శు కు / శ / 21-4-2022 గురువారం / చం / కే	గు, ర బు రా ల మా / శు కు / శ / 22-4-2022 శుక్రవారం / చం / కే
కరణం:బాలవ మ.1.53, కౌలవ రా.12.31,యోగం:వరీయన్.మ.1.39	కరణం: తైతుల ఉ.11.12 గరిజ రా.9.56, యోగం:పరిఘఉ.10.21	కరణం:వనిజ ఉ.8.42,విష్టి/భాద్ర,రా.7.32, శివఉ.7.11, యోగం:సిద్ధ తె.4.14
సూ.ఉ:5.48 సూ.అ.6.23	సూ.ఉ.5.47 సూ.అ.6.23	సూ.ఉ.5.47 సూ.అ.6.24
గు, ర బు రా ల మా / శు కు / చం శ / 23-4-2022 శనివారం / కే	గు, ర బు రా ల / శు కు / చం శ / 24-4-2022 ఆదివారం / కే / మా	గు, ర రా ల బు / చం శు కు / శ / 25-4-2022 సోమవారం / కే / మా
కరణం: బవ ఉ.6.27,బాలవ సా.5.26 కౌలవ తె.4.29,యోగం:సాధ్య రా.1.30	కరణం:తైతుల మ.3.38, గరిజ రా.2.52,యోగం:శుభ రా.11.03	కరణం:వనిజ.మ.2.12, విష్టి/భాద్ర రా.1.38, యోగం:శుక్ల రా.8.55

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభం	మీనం
17	7.30	9.31	11.43	1.55	4.01	6.05	8.15	10.28	12.34	2.25	4.04	5.41
18	7.26	9.27	11.39	1.51	3.57	6.01	8.11	10.24	12.30	2.21	4.00	5.37
19	7.22	9.23	11.35	1.47	3.53	5.57	8.07	10.20	12.26	2.17	3.56	5.33
20	7.18	9.19	11.32	1.43	3.49	5.53	8.03	10.16	12.22	2.14	3.52	5.29
21	7.15	9.15	11.28	1.39	3.45	5.50	7.59	10.12	12.19	2.10	3.49	5.25
22	7.11	9.12	11.24	1.35	3.41	5.46	7.55	10.08	12.15	2.06	3.45	5.21
23	7.07	9.08	11.20	1.31	3.37	5.42	7.51	10.04	12.11	2.02	3.41	5.17
24	7.03	9.04	11.16	1.27	3.33	5.38	7.47	10.00	12.07	1.58	3.37	5.13
25	6.59	9.00	11.12	1.23	3.29	5.34	7.43	9.56	12.03	1.54	3.33	5.09



సూ.ఉ:5.46 సూ.అ.6.24	సూ.ఉ.5.45 సూ.అ.6.24	సూ.ఉ.5.45 సూ.అ.6.24
గు, ర రా ల బు / శు చం కు / శ / 26-4-2022 మంగళవారం / కే / మా	గు, ర రా ల బు / శు చం కు / శ / 27-4-2022 బుధవారం / కే / మా	చం శు గు, ర రా ల బు మా / కు / శ / 28-4-2022 గురువారం / కే
కరణం: బవ.మ.1.10, బాలవ రా.12.48,యోగం:బ్రహ్మ రా.7.05	కరణం:కౌలవ మ.12.32,తైతుల రా.12.24,యోగం:ఇంద్రసా.5.36	కరణం:గరిజ మ.12.22, వనిజ రా.12.27,యోగం:వైధృతిసా.4.28
సూ.ఉ:5.44 సూ.అ.6.25	సూ.ఉ.5.44 సూ.అ.6.25	సూ.ఉ.5.43 సూ.అ.6.25
చం శు గు, ర రా ల బు మా / కు / శ / 29-4-2022 శుక్రవారం / కే	శు గు, చం ర రా ల మా బు / కు / శ / 30-4-2022 శనివారం / కే	శు గు, చం ర రా ల బు / కు / శ / 1-5-2022 ఆదివారం / కే / మా
కరణం:విష్టి/భాద్ర మ.12.38, శకుని రా.12.58, యోగం:విష్కాంభమ.3.42	కరణం:చతుష్పాద మ.1.24,నాగవ రా.1.57,యోగం:ప్రీతి మ.3.19	కరణం: కింతుఘ్న మ.2.38, బవ మ.3.25,యోగం:ఆయుష్మాన్ మ.3.18
సూ.ఉ:5.43 సూ.అ.6.26	సూ.ఉ.5.42 సూ.అ.6.26	సూ.ఉ.5.42 సూ.అ.6.26
శు గు, ర రా ల చం బు / కు / శ / 2-5-2022 సోమవారం / కే / మా	శు గు, ర రా ల చం బు / కు / శ / 3-5-2022 మంగళవారం / కే / మా	శు గు, ర రా ల చం బు / కు / శ / 4-5-2022 బుధవారం / కే / మా
కరణం:బాలవ సా.4.19 కౌలవ తె.5.18,యోగం:సౌభాగ్య,మ.3.37	కరణం:తైతుల సా.6.23 గరిజపూర్తి,యోగం:శోభన సా.4.15	కరణం:గరిజ ఉ.7.33, వనిజరా.8.46 యోగం: ప్రతిగండ సా.5.06

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభం	మీనం
26	6.55	8.56	11.08	1.19	3.25	5.30	7.39	9.52	11.59	1.50	3.29	5.05
27	6.51	8.52	11.04	1.16	3.21	5.26	7.35	9.48	11.55	1.46	3.25	5.01
28	6.47	8.48	11.00	1.12	3.17	5.22	7.31	9.45	11.51	1.42	3.21	4.57
29	6.43	8.44	10.56	1.08	3.13	5.18	7.27	9.41	11.47	1.38	3.17	4.53
30	6.39	8.40	10.52	1.04	3.10	5.14	7.23	9.37	11.43	1.34	3.13	4.49
01	6.35	8.36	10.48	1.00	3.06	5.10	7.20	9.33	11.39	1.30	3.09	4.45
02	6.31	8.32	10.44	12.56	3.02	5.06	7.16	9.29	11.35	1.26	3.05	4.41
03	6.27	8.28	10.40	12.52	2.58	5.02	7.12	9.25	11.31	1.22	3.01	4.37
04	6.23	8.24	10.36	12.48	2.54	4.58	7.08	9.21	11.27	1.19	2.57	4.33

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:5.41	సూ.అ.6.26	సూ.ఉ.5.41	సూ.అ.6.27	సూ.ఉ.5.40	సూ.అ.6.27
శు గు / ర రా ల / బు / చం మా / కు శ / 5-5-2022 గురువారం / కే		శు గు / ర రా ల / బు మా / చం / కు శ / 6-5-2022 శుక్రవారం / కే		శు గు / ర రా ల / బు మా / కు శ / 7-5-2022 శనివారం / చం / కే	
కరణం:విష్టి/భాద్ర ఉ.10.01, బవ రా.11.17,యోగం:సుకర్మ సా.6.06		కరణం:బాలవ.మ.12.32,కౌలవ రా.1.46, యోగం:ధృతి రా.7.06		కరణం:తైతుల మ.2.56, గరిజ తె.4.01,యోగం:శూల రా.7.58	

సూ.ఉ:5.40	సూ.అ.6.27	సూ.ఉ.5.40	సూ.అ.6.28	సూ.ఉ.5.39	సూ.అ.6.28
శు గు / ర రా ల / బు / కు శ / 8-5-2022 ఆదివారం / చం / కే మా		శు గు / ర రా ల / బు / కు శ / 9-5-2022 సోమవారం / చం / కే మా		శు గు / ర రా ల / బు / కు శ / 10-5-2022 మంగళవారం / చం మా / కే	
కరణం:వనిజ సా.5.00 విష్టి/భాద్రపూర్తి యోగం: గండ రా.8.33		కరణం:విష్టి/భాద్ర ఉ.5.57, బవ సా.6.32,యోగం:వృద్ధి రా.8.43		కరణం:బాలవ ఉ.7.04, కౌలవ రా.7.24, యోగం:ధ్రువ రా.8.21	

సూ.ఉ:5.39	సూ.అ.6.28	సూ.ఉ.5.39	సూ.అ.6.29	సూ.ఉ.5.38	సూ.అ.6.29
సూ.ఉ:6.32	సూ.అ.5,39	సూ.ఉ.6.33	సూ.అ.5.39	సూ.ఉ.6.33	సూ.అ.5.40
గు రా కు		గు రా కు		గు రా కు	
మా	22-12-2022		23-12-2022		24-12-2022
శ	గురువారం	శ మా	శుక్రవారం	శ	శనివారం
ర బు శు ల	చం కే	చం ర బు శు ల	కే	చం ర బు శు ల మా	కే
కరణం: విష్ణ/భాద్ర ఉ.8.48, శకుని రా.7.13,చతుష్పాద తె.5.32,యోగం శూల సా.5.43		కరణం:నాగవ మ.3.46,కింతుఘ్న రా.1.57,యోగం:గండ మ.1.41		కరణం: బవ మ.12.06, బాలవ రా.10.15,యోగం:వృద్ధి, ఉ.9.26 ధ్రువ తె.5.09	

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	వృశ్చి	ధను	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల
16	6.32	8.39	10.30	12.09	1.46	3.31	5.32	7.44	9.56	12.01	2.06	4.15
తేది	ధను	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి
17	8.35	10.26	12.05	1.42	3.27	5.28	7.40	9.52	11.57	2.02	4.11	6.25
18	8.31	10.22	12.01	1.38	3.23	5.24	7.36	9.48	11.53	1.58	4.07	6.21
19	8.27	10.18	11.57	1.34	3.19	5.23	7.32	9.44	11.50	1.54	4.03	6.17
20	8.23	10.14	11.53	1.30	3.15	5.16	7.28	9.40	11.46	1.50	4.00	6.13
21	8.19	10.10	11.49	1.26	3.11	5.12	7.24	9.36	11.42	1.46	3.56	6.09
22	8.15	10.06	11.45	1.22	3.07	5.08	7.20	9.32	11.38	1.38	3.52	6.05
23	8.11	10.02	11.41	1.18	3.03	5.04	7.16	9.28	11.34	1.34	3.48	6.01
24	8.07	9.58	11.37	1.14	2.59	5.00	7.12	9.24	11.32	1.30	3.44	5.57

ర-రవి, రా-రాహువు, కు-కుజుడు, బు-బుధుడు, చం-చంద్రుడు, శు-శుక్రుడు, గు-గురువు, కే-కేతువు, శ-శని

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:6.34 సూ.అ.5.40 | సూ.ఉ.5.34 సూ.అ.5.41 | సూ.ఉ.6.34 సూ.అ.5.41

గు	రా	కు మా	
	25-12-2022 ఆదివారం		
చం శ			
ర బు శు ల		కే	

కరణం: కౌలవ ఉ.8.24, తైతులసా.6.36 గరిజ తె.4.51,యోగం:వ్యఘాత రా.12.58

గు	రా మా	కు	
	26-12-2022 సోమవారం		
చం శ			
ర బు శు ల		కే	

కరణం:వనిజ మ.3.11 విష్ఠ/ భాద్రరా.1.37,యోగం: హర్షణ రా.9.02

గు	రా మా	కు	
చం	27-12-2022 మంగళవారం		
శ			
ర బు శు ల		కే	

కరణం:బవ మ.12.11, బాలవ రా.10.53, యోగం:వజ్ర సా.5.27

సూ.ఉ:6.35 సూ.అ.5.42 | సూ.ఉ.6.35 సూ.అ.5.43 | సూ.ఉ.6.36 సూ.అ.5.43

గు మా	రా	కు	
చం	28-12-2022 బుధవారం		
బు శ			
ర శు ల		కే	

కరణం:కౌలవ ఉ.9.43, తైతుల రా.8.44,యోగం:సిద్ధి మ.2.20

చం గు	రా	కు	
మా	29-12-2022 గురువారం		
బు శ			
ర శు ల		కే	

కరణం:గరిజ ఉ.7.55,వనిజ రా.7.17,యోగం:వ్యతిపాత ఉ.11.45

చం గు	రా	కు	
	30-12-2022 శుక్రవారం		
బు శు శ మా			
ర ల		కే	

కరణం:విష్ఠ/భాద్ర ఉ.6.50, బవ సా.6.34,బాలవ తె.6.28 యోగం: పరీయన్ ఉ.9.45

సూ.ఉ:6.36 సూ.అ.5.44 | సూ.ఉ.6.36 సూ.అ.5.46 | సూ.ఉ.5.36 సూ.అ.5.46

చం గు	రా	కు	
	31-12-2022 శనివారం		
శు శ			
ర బు ల మా		కే	

కరణం: కౌలవ సా.6.33, తైతులపూర్తి యోగం : పరిఘ ఉ.8.19

గు	చం రా	కు మా	
	1-1-2023 ఆదివారం		
శు శ			
ర బు ల		కే	

కరణం:తైతుల ఉ.6.47, గరిజ రా.7.11, యోగం:శివ ఉ.7.25

గు	చం రా	కు మా	
	2-1-2023 సోమవారం		
శు శ			
ర బు ల		కే	

కరణం:వనిజ ఉ.7.43, విష్ఠి/భాద్ర రా.8.23,యోగం:సిద్ధి ఉ.6.58







పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	ధను	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి
25	8.03	9.55	11.33	1.10	2.56	4.56	7.09	9.20	11.26	1.31	3.40	5.53
26	8.00	9.51	11.30	1.06	2.52	4.53	7.05	9.16	11.22	1.27	3.36	5.49
27	7.56	9.47	11.26	1.02	2.48	4.49	7.01	9.12	11.18	1.23	3.32	5.45
28	7.52	9.43	11.22	12.58	2.44	4.45	6.57	9.08	11.14	1.19	3.28	5.41
29	7.48	9.39	11.18	12.54	2.40	4.41	6.53	9.04	11.10	1.15	3.24	5.37
30	7.44	9.35	11.14	12.55	2.36	4.37	6.49	9.00	11.06	1.11	3.20	5.33
31	7.40	9.31	11.10	12.47	2.32	4.33	6.45	8.57	11.02	1.07	3.16	5.29
01	7.36	9.27	11.06	12.43	2.28	4.29	6.41	8.53	10.58	1.03	3.12	5.25
02	7.32	9.23	11.02	12.39	2.24	4.25	6.37	8.49	10.55	12.59	3.08	5.22

సూ.ఉ:6.37 సూ.అ.5.47 | సూ.ఉ.6.37 సూ.అ.5.48 | సూ.ఉ.6.37 సూ.అ.5.48

గు	రా మా	చం కు	
	3-1-2023 మంగళవారం		
శు శ			
ర బు ల		కే	

కరణం:బవ.ఉ.9.09, బాలవ రా.10.01 యోగం: సాధ్య ఉ.6.53

గు మా	రా	చం కు	
	4-1-2023 బుధవారం		
శు శ			
ర బు ల		కే	

కరణం : కౌలవ ఉ.10.59, తైతుల రా.12.00 యోగం:శుభ ఉ.7.07

గు	రా	చం కు	
మా	5-1-2023 గురువారం		
శు శ			
ర బు ల		కే	

కరణం : గరిజ. మ.1.05, వనిజ రా.2.14,యోగం: శుక్ల ఉ.7.34

సూ.ఉ:6.38 సూ.అ.5.49 | సూ.ఉ.6.38 సూ.అ.5.49 | సూ.ఉ.6.38 సూ.అ.5.50

గు	రా	కు	చం
	6-1-2023 శుక్రవారం		
శు శ మా			
ర బు ల		కే	

కరణం: విష్ఠి మ.3.24, బవ తె.4.37 యోగం : ఇంద్ర ఉ.8.11

గు	రా	కు	చం
	7-1-2023 శనివారం		
శు శ మా			
ర బు ల		కే	

కరణం:బాలవ సా.5.51, కౌలవ పూర్తి, యోగం: ఇంద్ర ఉ.8.55

గు	రా	కు	మా
	8-1-2023 ఆదివారం		చం
శు శ			
ర బు ల		కే	

కరణం:కౌలవ ఉ.7.07, తైతుల రా.8.23,యోగం:వైధృతి ఉ.9.43

సూ.ఉ:6.38 సూ.అ.5.50 | సూ.ఉ.6.38 సూ.అ.5.51 | సూ.ఉ.6.39 సూ.అ.5.52

గు	రా	కు మా	
	9-1-2023 సోమవారం		చం
శు శ			
ర బు ల		కే	

కరణం: గరిజ ఉ.9.39, వనిజ రా.10.54,యోగం:విష్కంబఉ.10.32

గు	రా మా	కు	
	10-1-2023 మంగళవారం		చం
శు శ			
ర బు ల		కే	

కరణం:గరిజ ఉ.9.39, వనిజ రా.10.54,యోగం:విష్కంబఉ.10.32

గు మా	రా	కు	
	11-1-2023 బుధవారం		చం
శు శ			
ర బు ల		కే	

కరణం:బాలవ మ.2.31, కౌలవ రా.3.36,యోగం:ఆయుష్మాన్ మ.12.02

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	ధను	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి
03	7.28	9.19	10.58	12.35	2.20	4.21	6.33	8.45	10.51	12.55	3.04	5.18
04	7.24	9.15	10.54	12.31	2.16	4.17	6.29	8.41	10.47	12.51	3.00	5.14
05	7.20	9.11	10.50	12.27	2.12	4.13	6.25	8.37	10.43	12.47	2.56	5.10
06	7.16	9.07	10.46	12.23	2.08	4.09	6.21	8.33	10.39	12.43	2.53	5.06
07	7.12	9.03	10.42	12.19	2.04	4.05	6.17	8.29	10.35	12.39	2.49	5.02
08	7.08	8.59	10.38	12.15	2.00	4.01	6.13	8.25	10.31	12.35	2.45	4.58
09	7.04	8.55	10.34	12.11	1.56	3.57	6.09	8.21	10.27	12.31	2.41	4.54
10	7.01	8.52	10.31	12.07	1.53	3.54	6.06	8.17	10.23	12.28	2.37	4.50
11	6.57	8.48	10.27	12.03	1.49	3.50	6.02	8.13	10.19	12.24	2.33	4.46

ర-రవి, రా-రాహువు, కు-కుజుడు, బు-బుధుడు, చం-చంద్రుడు, శు-శుక్రుడు, గు-గురువు, కే-కేతువు, శ-శని

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:6.39	సూ.అ.5.52	సూ.ఉ.6.39	సూ.అ.5.53	సూ.ఉ.6.39	సూ.అ.5.54
గు మా	రా	గు	రా కు	గు	రా కు
	12-1-2023 గురువారం	మా	13-1-2023 శుక్రవారం		14-1-2023 శనివారం
శు	చం	శు		శు మా	
ర బు ల	కే	ర బు ల	కే చం	ర బు ల	కే చం

కరణం: తైతుల సా.4.37, గరిజ రె.5.30 యోగం : సౌభాగ్య మ.12.33

కరణం:వనిజ సా.6.17, విష్టి/భాద్ర పూర్తియోగం:శోభనం12.46 రా.7.22, యోగం:అతిగండ మ.12.34

కరణం:విష్టి/భాద్ర ఉ.6.54, బవ

సూ.ఉ:6.39	సూ.అ.5.54	సూ.ఉ.6.39	సూ.అ.5.55	సూ.ఉ.6.39	సూ.అ.5.55
గు రా కు మా		గు రా కు మా		గు రా మా కు	
	15-1-2023 ఆదివారం		16-1-2023 సోమవారం		17-1-2023 మంగళవారం
ర శు శ		ర శు శ ల		ర శు శ ల	
బు ల	కే చం	బు	చం కే	బు	కే చం

కరణం:బాలవ ఉ.7.39, కౌలవ రా.7.45 యోగం: సుకర్మ ఉ.11.51

కరణం:తైతుల ఉ.7.39, గిరిజ రా.7.20,యోగం:ధృతి ఉ.10.32

కరణం:వనిజ ఉ.6.49, విష్టి/భాద్ర సా.6.05,యోగం:శూల,ఉ.8.35,

సూ.ఉ:6.40	సూ.అ.5.56	సూ.ఉ.6.40	సూ.అ.5.57	సూ.ఉ.6.40	సూ.అ.5.57
గు రా మా కు		గు మా రా కు		గు రా కు	
శ	18-1-2023 బుధవారం	శ	19-1-2023 గురువారం	శ మా	20-1-2023 శుక్రవారం
ర శు ల		ర శు ల		ర శు ల	
బు	చం కే	బు	చం కే	చం బు	కే

కరణం:బాలవ సా.4.03, కౌలవ రా.2.45,యోగం: వృద్ధి రా.2.47

కరణం:తైతుల మ.1.18,గరిజ రా.11.42,యోగం:ధృవ రా.11.04

కరణం: వనిజ ఉ.9.59, విష్టి/భాద్ర రా.8.10,శకునిఉ.6.17,యోగం: వ్యతీపాత సా.6.58

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	ధను	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి
12	6.53	8.44	10.23	12.00	1.45	3.46	5.58	8.09	10.15	12.12	2.29	4.42
13	6.49	8.40	10.19	11.56	1.41	3.42	5.54	8.05	10.11	12.16	2.25	4.38
14	6.45	8.36	10.15	11.52	1.37	3.38	5.50	8.02	10.07	12.12	2.21	4.34
15	6.41	8.32	10.11	11.48	1.33	3.34	5.46	7.58	10.03	12.08	2.17	4.30
తేది	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను
16	8.28	10.07	11.44	1.29	3.30	5.42	7.54	10.00	12.04	2.13	4.27	6.37
17	8.24	10.03	11.40	1.25	3.26	5.38	7.50	9.56	12.00	2.09	4.23	6.33
18	8.20	9.59	11.36	1.21	3.22	5.34	7.46	9.52	11.56	2.05	4.19	6.29
19	8.16	9.55	11.32	1.17	3.18	5.30	7.42	9.48	11.52	2.01	4.15	6.25
20	8.12	9.51	11.28	1.13	3.14	5.26	7.38	9.44	11.48	1.58	4.11	6.17







సూ.ఉ:6.40	సూ.అ.5.58	సూ.ఉ.6.40	సూ.అ.5.58	సూ.ఉ.6.40	సూ.అ.5.59
గు రా కు		గు రా కు మా		గు రా కు మా	
శ	21-1-2023 శనివారం	శ	22-1-2023 ఆదివారం	శు శ	23-1-2023 సోమవారం
ర శు ల మా		చం ర శు ల		చం ర ల	
చం బు	కే	బు	కే	బు	కే

కరణం:చతుష్పాద సా.4.20, నాగవ రా.2.22,యోగం:హర్షణ మ.2.35

కరణం:కింతుఘ్నమ.12.24, రా.10.27,యోగం:వజ్రఉ.10.06 సిద్ధి తె.5.41

కరణం:బాలవ ఉ.8.33-,కౌలవ సా.6.43,తైతుల తె.4.59,యోగం వ్యతిపాత రా.1.28

సూ.ఉ:6.40	సూ.అ.6.00	సూ.ఉ.6.39	సూ.అ.6.00	సూ.ఉ.6.39	సూ.అ.6.01
గు రా కు మా		గు రా మా కు		చం గు రా కు	
చం శు	24-1-2023 మంగళవారం	చం శు	25-1-2023 బుధవారం	శు శ మా	26-1-2023 గురువారం
ర ల		ర ల		ర ల	
బు	కే	బు	కే	బు	కే

కరణం:గరిజ మ.3.22,వనిజ రా.1.53 యోగం: వరీయస్ రా.9.37

కరణం:విష్టి/భాద్ర మ.12.34,బవ: రా.11.25,యోగం:పరిఘ సా.6.16

కరణం:బాలవ ఉ.10.28,కౌలవ రా.9.42,యోగం:శివ మ.3.29

సూ.ఉ:6.39	సూ.అ.6.01	సూ.ఉ.6.39	సూ.అ.6.02	సూ.ఉ.6.39	సూ.అ.6.02
చం గు రా కు		గు చం రా కు		గు చం రా కు మా	
శు శ మా	27-1-2023 శుక్రవారం	శు	28-1-2023 శనివారం	శు శ	29-1-2023 ఆదివారం
ర ల		ర ల మా		ర ల	
బు	కే	బు	కే	బు	కే

కరణం: తైతుల ఉ.9.10, గరిజ రా.8.50, యోగం:సిద్ధ మ.1.22

కరణం:వనిజ ఉ.8.43,విష్టి/భాద్ర రా.8.48,యోగం:సాధ్య ఉ.11.55

కరణం:బవ ఉ.9.05,బాలవ రా.9.33, యోగం:శుభ ఉ.11.05

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను
21	8.08	9.47	11.24	1.09	3.10	5.22	7.34	9.40	11.44	1.54	4.07	6.13
22	8.04	9.43	11.2	1.05	3.06	5.18	7.30	9.36	11.40	1.50	4.03	6.09
23	8.00	9.39	11.16	1.01	3.02	5.14	7.26	9.32	11.36	1.46	3.59	6.05
24	7.57	9.35	11.12	12.58	2.59	5.11	7.22	9.28	11.33	1.42	3.55	6.02
25	7.53	9.31	11.08	12.54	2.55	5.07	7.18	9.24	11.29	1.38	3.51	5.58
26	7.49	9.27	11.04	12.55	2.51	5.03	7.14	9.20	11.25	1.34	3.47	5.54
27	7.45	9.23	11.05	12.46	2.47	4.59	7.10	9.16	11.21	1.30	3.43	5.50
28	7.41	9.20	10.56	12.42	2.43	4.55	7.06	9.12	11.17	1.26	3.39	5.46
29	7.37	9.16	10.52	12.38	2.39	4.51	7.02	9.08	11.13	1.22	3.35	5.42

ర-రవి, రా-రాహువు, కు-కుజుడు, బు-బుధుడు, చం-చంద్రుడు, శు-శుక్రుడు, గు-గురువు, కే-కేతువు, శ-శని

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:6.39	సూ.అ.6.03	సూ.ఉ.6.39	సూ.అ.6.03	సూ.ఉ.6.38	సూ.అ.6.04
గు రా చం కు మా		గు రా మా చం కు		గు రా మా చం కు	
శు శ ర ల	30-1-2023 సోమవారం	శు శ ర ల	31-1-2023 మంగళవారం	శు శ ర ల	1-2-2023 బుధవారం
బు	కే	బు	కే	బు	కే
కరణం:కౌలవ ఉ.10.11,తైతుల రా.10.58,యోగం:శుక్లఉ.10.49		కరణం:గరిజ ఉ.11.53, వనిజ రా.12.55,యోగం:బ్రహ్మఉ.10.59		కరణం:విష్టి/భాద్ర మ.2.01 బవ రా.3.12,యోగం:ఇంద్రఉ.11.30	

సూ.ఉ:6.38	సూ.అ.6.04	సూ.ఉ.6.38	సూ.అ.6.05	సూ.ఉ.6.38	సూ.అ.6.05
గు మా రా కు చం		గు రా కు చం		గు రా కు	
శు శ ర ల	2-2-2023 గురువారం	శు శ మా ర ల	3-2-2023 శుక్రవారం	శు శ మా ర ల	4-2-2023 శనివారం చం
బు	కే	బు	కే	బు	కే
కరణం:బాలవ సా.4.26, కౌలవ తె.5.41,యోగం:వైధృతి మ.12.13		కరణం: తైతుల సా.6.57, గరిజ పూర్తి, యోగం:విష్కుంభ మ.1.02		కరణం: గరిజ ఉ.8.14, వనిజ రా.9.29, యోగం: ప్రీతి మ.1.53	

సూ.ఉ:6.37	సూ.అ.6.06	సూ.ఉ.6.37	సూ.అ.6.06	సూ.ఉ.6.37	సూ.అ.6.07
గు రా కు		గు రా కు మా		గు రా కు మా	
శు శ ర ల	5-2-2023 ఆదివారం చం మా	శు శ ర ల	6-2-2023 సోమవారం చం	శు శ ర ల	7-2-2023 మంగళవారం చం
బు	కే	బు	కే	బు	కే
కరణం: విష్టి ఉ.10.44, బవ. రా.11.58,యోగం:ఆయుష్మాన్ మ.2.42		కరణం:బాలవ మ.1.09 కౌలవ రా.2.18,యోగం:సౌభాగ్యమ.3.26		కరణం: తైతుల మ.3.24, గరిజ తె.4.28,యోగం:శోభన సా.4.03	



సూ.ఉ:6.36	సూ.అ.6.07	సూ.ఉ.6.36	సూ.అ.6.07	సూ.ఉ.6.36	సూ.అ.6.08
గు రా మా కు		గు రా మా కు		గు మా రా కు	
శు శ ర బు ల	8-2-2023 బుధవారం చం	శు శ ర బు ల	9-2-2023 గురువారం	శు శ ర బు ల	10-2-2023 శుక్రవారం
కే		కే	చం	కే	చం
కరణం:వనిజ సా.5.27, విష్టి/భాద్ర తె.6.23,యోగం:అతిగండ, సా.4.31		కరణం:బవ రా.6.13, బాలవ పూర్తి,యోగం:సుకర్మ సా.4.46		కరణం:బాలవ ఉ.7.58, కౌలవ రా.8.36,యోగం:ధృతి సా.4.45	

సూ.ఉ:6.35	సూ.అ.6.08	సూ.ఉ.6.35	సూ.అ.6.09	సూ.ఉ.6.34	సూ.అ.6.09
గు రా కు		గు రా కు		గు రా కు	
శు మా ర బు ల	11-2-2023 శనివారం	శు శ ర బు ల	12-2-2023 ఆదివారం మా	శు శ ర బు ల	13-2-2023 సోమవారం
కే	చం	చం కే		చం కే	మా
కరణం:తైతుల ఉ.9.08,గరిజ రా.9.31,యోగం: శూల.సా.4.23		కరణం: వనిజ ఉ.9.45,విష్టి/భాద్ర రా.9.50,యోగం:గండ మ.3.35		కరణం: బవ ఉ.9.45, బాలవ రా9.30, యోగం: వృద్ధి మ.2.17	

సూ.ఉ:6.34	సూ.అ.6.09	సూ.ఉ.6.33	సూ.అ.6.10	సూ.ఉ.6.33	సూ.అ.6.10
గు రా కు మా		గు రా కు		శు గు రా మా కు	
ర శు శ బు ల	14-2-2023 మంగళవారం	ర శు శ ల	15-2-2023 బుధవారం మా	ర శ ల	16-2-2023 గురువారం
చం కే		బు చం కే		బు చం	కే
కరణం: కౌలవ ఉ.9.04, తైతుల రా.8.27,యోగం : ధృవ మ.12.26		కరణం:గరిజ ఉ.7.39, వనిజ సా.6.41,విష్టి/భాద్ర తె.5.32 యోగం:వ్యతీపాత ఉ.10.01		కరణం:బవ సా.4.15, బాలవరా.2.49 యోగం:హర్షణ : ఉ.7.03, వజ్ర రా.3.36	

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను
30	7.33	9.12	10.48	12.34	2.35	4.47	6.58	9.04	11.09	1.18	3.31	5.38
31	7.29	9.08	10.44	12.30	2.31	4.43	6.54	9.00	11.05	1.14	3.27	5.34
01	7.25	9.04	10.41	12.26	2.27	4.39	6.51	8.57	11.01	1.10	3.24	5.30
02	7.21	9.00	10.37	12.22	2.23	4.30	6.47	8.53	10.57	1.06	3.20	5.26
03	7.17	8.56	10.33	12.18	2.19	4.26	6.43	8.49	10.53	1.02	3.16	5.22
04	7.13	8.52	10.29	12.14	2.15	4.22	6.39	8.45	10.49	12.58	3.12	5.18
05	7.09	8.48	10.25	12.10	2.11	4.24	6.35	8.41	10.45	12.55	3.08	5.14
06	7.05	8.44	10.21	12.06	2.07	4.20	6.31	8.37	10.41	12.51	3.04	5.10
07	7.01	8.40	10.17	12.02	2.03	4.16	6.27	8.33	10.37	12.47	3.00	5.06

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	మక	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను
8	6.57	8.36	10.13	11.58	1.59	4.12	6.23	8.29	10.33	12.43	2.56	5.02
9	6.54	8.33	10.09	11.55	1.56	4.08	6.19	8.25	10.30	12.39	2.52	4.59
10	6.50	8.29	10.05	11.51	1.52	4.04	6.15	8.21	10.26	12.35	2.48	4.55
11	6.46	8.25	10.01	11.47	1.48	4.00	6.11	8.17	10.22	12.31	2.44	4.51
12	6.42	8.21	9.57	11.43	1.44	3.56	6.07	8.13	10.18	12.27	2.40	4.47
13	6.38	8.17	9.54	11.39	1.40	3.52	6.04	8.09	10.14	12.23	2.37	4.43
14	6.34	8.13	9.50	11.35	1.36	3.48	6.00	8.05	10.10	12.19	2.33	4.39
తేది	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక
15	8.09	9.46	11.31	1.32	3.44	5.56	8.02	10.06	12.15	2.29	4.35	6.26
16	8.05	9.42	11.27	1.28	3.40	5.52	7.58	10.02	12.11	2.25	4.31	6.22

ర-రవి, రా-రాహువు, కు-కుజుడు, బు-బుధుడు, చం-చంద్రుడు, శు-శుక్రుడు, గు-గురువు, కే-కేతువు, శ-శని

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:6.32 సూ.అ.6.11 | సూ.ఉ.6.32 సూ.అ.6.11 | సూ.ఉ.6.31 సూ.అ.6.11

శు గు, రా, కు; ర శ ల, బు, చం మా	17-2-2023 శుక్రవారం	కే
శు గు, రా, కు; ర శ ల మా, చం బు	18-2-2023 శనివారం	కే
శు గు, రా, కు; ర శ ల, చం బు	19-2-2023 ఆదివారం	కే మా

కరణం:కౌలవ మ.1.15,తైతుల రా.11.36,యోగం:సిద్ధి రా.11.45
కరణం:గరిజ ఉ.9.51, వనిజ రా.8.02,విష్టి/భాద్ర తె.6.10 యోగం:వ్యతిపాత రా.7.36
కరణం:శకుని సా.4.18 చతుష్పాత రా.2.25, యోగం:పరీయన్ మ.3.20

సూ.ఉ:6.31 సూ.అ.6.12 | సూ.ఉ.6.30 సూ.అ.6.12 | సూ.ఉ.6.30 సూ.అ.6.12

శు గు, రా, కు, మా; చం ర శ ల, బు	20-2-2023 సోమవారం	కే
శు గు, రా, కు; చం ర శ ల, బు	21-2-2023 మంగళవారం	కే మా
చం శు, రా, కు మా; ర శ గు ల, బు	22-2-2023 బుధవారం	కే

కరణం: నాగవ మ.12.35, కింతుఘ్న రా.10.47,యోగం:పరిఘ ఉ.11.03
కరణం:బవ ఉ.9.04,బాలవ రా.7.27,కౌలవ తె.5.57 యోగం:సిద్ధిరా.3.08,శివఉ.6.57
కరణం:తైతుల సా.4.36,గరిజ రా.3.24 యోగం: సాధ్య రా.11.47

సూ.ఉ:6.29 సూ.అ.6.13 | సూ.ఉ.6.29 సూ.అ.6.13 | సూ.ఉ.6.28 సూ.అ.6.13

చం శు, రా, కు; ర శ గు ల, బు మా	23-2-2023 గురువారం	కే
శు గు, చం రా, కు; ర శ ల మా, బు	24-2-2023 శుక్రవారం	కే
శు గు, చం రా, కు; ర శ ల మా, బు	25-2-2023 శనివారం	కే

కరణం: వనిజ మ.2.23, విష్టి/భాద్ర రా.1.33,యోగం: శుభ రా.8.58
కరణం:బవ మ.12.56, బాలవ రా.12.31,యోగం:శుక్లసా.6.48
కరణం:కౌలవ మ.12.19, తైతుల రా.12.20,యోగం:బ్రహ్మ సా.5.18

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక
17	8.01	9.38	11.23	1.24	3.36	5.48	7.54	9.58	12.07	2.21	4.27	6.18
18	7.57	9.34	11.19	1.20	3.32	5.44	7.50	9.54	12.03	2.17	4.23	6.14
19	7.53	9.30	11.15	1.16	3.28	5.40	7.46	9.50	12.02	2.13	4.19	6.10
20	7.49	9.26	11.11	1.12	3.24	5.36	7.42	9.46	11.56	2.09	4.15	6.06
21	7.45	9.22	11.07	1.08	3.20	5.32	7.38	9.42	11.52	2.05	4.11	6.02
22	7.41	9.18	11.03	1.04	3.16	5.28	7.34	9.38	11.48	2.01	4.07	5.58
23	7.38	9.14	11.00	1.01	3.13	5.24	7.30	9.35	11.44	1.57	4.04	5.55
24	7.34	9.10	10.56	12.57	3.09	5.20	7.26	9.31	11.40	1.53	4.00	5.51
25	7.30	9.06	10.52	12.53	3.05	5.16	7.22	9.27	11.36	1.49	3.56	5.47







సూ.ఉ:6.27 సూ.అ.6.13 | సూ.ఉ.6.27 సూ.అ.6.14 | సూ.ఉ.6.26 సూ.అ.6.14

శు గు, చం రా, కు; ర శ ల, బు	26-2-2023 ఆదివారం	మా కే
శు గు, రా, చం కు, మా; ర శ ల, బు	27-2-2023 సోమవారం	కే
శు గు, రా, చం కు; ర బు శ ల	28-2-2023 మంగళవారం	కే మా

కరణం:గరిజ మ.12.33, వనిజ రా.12.58,యోగం:ఇంద్ర సా.4.27
కరణం:విష్టి/భాద్ర మ.1.35 బవరా.2.21,యోగం:వైధృతిసా.4.12
కరణం:బాలవ మ.3.16, కౌలవ తె.4.18,యోగం:విష్కుంభ సా.4.26

సూ.ఉ:6.25 సూ.అ.6.14 | సూ.ఉ.6.25 సూ.అ.6.14 | సూ.ఉ.6.24 సూ.అ.6.15

శు గు, రా, కు, చం; ర బు శ ల, మా	1-3-2023 బుధవారం	కే
శు గు, రా మా, కు, చం; ర బు శ ల	2-3-2023 గురువారం	కే
శు గు, రా, కు, చం; ర బు శ ల	3-3-2023 శుక్రవారం	మా కే

కరణం:తైతుల సా.5.26,గరిజపూర్తి యోగం: ప్రీతి సా.5.02
కరణం:గరిజ ఉ.6.39,వనిజ రా.7.54,యోగం:ఆయుష్మాన్ సా.5.51
కరణం:విష్టి/భాద్ర ఉ.9.11, బవ రా.10.27,యోగం:సౌభాగ్యస.6.45

సూ.ఉ:6.24 సూ.అ.6.15 | సూ.ఉ.6.23 సూ.అ.6.15 | సూ.ఉ.6.22 సూ.అ.6.15

శు గు, రా, కు; ర బు శ ల, చం మా	4-3-2023 శనివారం	కే
శు గు, రా, కు, చం మా; ర బు శ ల	5-3-2023 ఆదివారం	కే
శు గు, రా, కు; ర బు శ ల, చం	6-3-2023 సోమవారం	కే మా

కరణం:బాలవ: ఉ.11.43, కౌలవ రా.12.56,యోగం:శోభన రా.7.37
కరణం:తైతుల మ.2.07, గరిజ రా.3.14,యోగం:అతిగండ రా.8.21
కరణం:వనిజ సా.4.17,విష్టి/భాద్ర తె.5.15,యోగం: సుకర్మ రా.8.55

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక
26	7.26	9.02	10.48	12.49	3.01	5.12	7.18	9.23	11.32	1.45	3.52	5.43
27	7.22	8.59	10.44	12.45	2.57	5.09	7.14	9.19	11.28	1.42	3.48	5.39
28	7.18	8.55	10.40	12.41	2.53	5.05	7.10	9.15	11.24	1.38	3.44	5.35
01	7.14	8.51	10.36	12.37	2.49	5.01	7.06	9.11	11.20	1.34	3.40	5.31
02	7.10	8.47	10.32	12.33	2.45	4.57	7.02	9.07	11.16	1.30	3.36	5.27
03	7.06	8.43	10.28	12.29	2.41	4.53	6.59	9.03	11.13	1.26	3.32	5.23
04	7.02	8.39	10.24	12.25	2.37	4.49	6.55	9.00	11.09	1.22	3.28	5.19
05	6.58	8.35	10.20	12.21	2.33	4.45	6.51	8.56	11.05	1.18	3.24	5.15
06	6.54	8.31	10.16	12.17	2.29	4.41	6.47	8.52	11.01	1.14	3.20	5.11

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సూ.ఉ:6.22 సూ.అ.6.16 | సూ.ఉ.6.21 సూ.అ.6.16 | సూ.ఉ.6.20 సూ.అ.6.16

శు గు	రా	కు	మా
ర బు శ ల	7-3-2023 మంగళవారం		చం
		కే	

శు గు	రా	కు మా	
ర బు శ ల	8-3-2023 బుధవారం		చం
		కే	

శు గు	రా	కు మా	
ర బు శ ల	9-3-2023 గురువారం		
		కే	చం

కరణం:బవ సా.6.09, బాలవపూర్తి యోగం : ధృతి రా.9.15

కరణం:బాలవ ఉ.6.58, కౌలవ రా.7.42,యోగం:శూల రా.9.20

కరణం:తైతుల ఉ.8.21,గరిజ రా.8.54,యోగం:గండ రా.9.08

సూ.ఉ:6.19 సూ.అ.6.16 | సూ.ఉ.6.19 సూ.అ.6.16 | సూ.ఉ.6.18 సూ.అ.6.17

శు గు	రా	కు	
ర బు శ ల	10-3-2023 శుక్రవారం		
మా		కే	చం

గు శు ప్లూ	రా	కు	
ర బు శ ల	11-3-2023 శనివారం		
		చం కే	

శు గు	రా	కు	
ర బు శ ల	12-3-2023 ఆదివారం		మా
		చం కే	

కరణం:వనిజ ఉ.9.21,విష్టి/భాద్ర రా.9.42,యోగం:వృద్ధి రా.8.40

కరణం:బవ ఉ.9.57,బాలవ రా.10.05,యోగం:ధృవరా.7.52

కరణం:కౌలవ ఉ.10.07,తైతుల రా.10.01,యోగం:వ్యఘాత సా.6.43

సూ.ఉ:6.17 సూ.అ.6.17 | సూ.ఉ.6.16 సూ.అ.6.17 | సూ.ఉ.6.16 సూ.అ.6.17

గు	శు రా		కు
ర బు శ ల	13-3-2023 సోమవారం		మా
	చం	కే	

గు	శు రా		కు
ర బు శ ల	14-3-2023 మంగళవారం		
	చం	కే మా	

గు	శు రా		కు మా
ర బు శ ల	15-3-2023 బుధవారం		
	చం	కే	

కరణం: గరిజ ఉ.9.48, వనిజ రా.9.27 యోగం :హర్షణ సా.5.11

కరణం:విష్టి/భాద్ర ఉ.8.58, బవ రా.8.22,యోగం:వజ్రమ.3.14

కరణం:బాలవ ఉ.7.37, కౌలవ సా.6.45,యోగం:సిద్ధి మ.12.53

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక
07	6.50	8.27	10.12	12.13	2.26	4.37	6.43	8.48	10.57	1.10	3.16	5.08
08	6.46	8.23	10.08	12.09	2.22	4.33	6.39	8.44	10.53	1.06	3.12	5.04
09	6.42	8.19	10.04	12.05	2.18	4.29	6.35	8.40	10.49	1.02	3.08	5.00
10	6.38	8.15	10.03	12.01	2.14	4.25	6.31	8.36	10.45	12.58	3.04	4.56
11	6.35	8.11	9.57	11.58	2.10	4.21	6.27	8.32	10.41	12.54	3.01	4.52
12	6.31	8.07	9.53	11.54	2.06	4.17	6.23	8.28	10.37	12.55	2.57	4.48
13	6.27	8.03	9.49	11.50	2.02	4.13	6.19	8.24	10.33	12.46	2.53	4.44
14	6.23	8.00	9.45	11.46	1.58	4.09	6.15	8.20	10.29	12.42	2.49	4.40
15	6.19	7.56	9.41	11.42	1.54	4.06	6.12	8.16	10.25	12.39	2.45	4.36







సూ.ఉ:6.15 సూ.అ.6.17 | సూ.ఉ.6.14 సూ.అ.6.18 | సూ.ఉ.6.13 సూ.అ.6.18

ర గు	శు రా	మా	కు
బు శ ల	16-3-2023 గురువారం		
		కే	చం

శు ర బు గు ల	రా మా		కు
శ	17-3-2023 శుక్రవారం		
		కే	చం

ర బు గు ల	శు రా		కు
శ	18-3-2023 శనివారం		
చం		కే	మా

కరణం: గరిజ సా.4.39, వనిజ రా3.26, యోగం:వృతిపాతఉ.10.07

కరణం: పరిఘ రా.3.33,విష్ట/భాద్ర రా.2.06,యోగం:పరీయన్ ఉ.6.59

కరణం: బాలవ ఉ.11.13, కౌలవ రా.9.41,యోగం:శివ రా.11.54

సూ.ఉ:6.13 సూ.అ.6.18 | సూ.ఉ.6.12 సూ.అ.6.18 | సూ.ఉ.6.11 సూ.అ.6.18

ర బు గు ల	శు రా		కు
శ	19-3-2023 ఆదివారం		
చం		కే	మా

ర బు గు ల	శు రా		కు
చం శ	20-3-2023 సోమవారం		మా
		కే	

ర బు గు ల	శు రా		కు మా
చం శ	21-3-2023 మంగళవారం		
		కే	

కరణం: తైతుల ఉ.8.07,గరిజసా.6.31 వనిజ తె.4.55,యోగం:సిద్ధ రా.8.07

కరణం:విష్టి/భాద్ర మ.3.20 శకుని రా.1.47,యోగం:సాధ్యసా.4.21నాగవ రా.10.52,యోగం:శుభ మ.12.42

కరణం: చతుష్పాద మ.12.17

సూ.ఉ:6.10 సూ.అ.6.19

చం ర బు గు ల	శు రా		కు
శ	22-3-2023 బుధవారం		
		కే	మా





కరణం: కింతుఘ్న ఉ.9.33, బవ రా.8.20, యోగం:శుక్ల ఉ.9.18

పగటి లగ్నాంత కాలములు							రాత్రి లగ్నాంత కాలములు					
తేది	కుంభం	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక
16	6.19	7.52	9.37	11.38	1.50	4.02	6.08	8.12	10.21	12.35	2.41	4.32
తేది	మీనం	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభం
17	7.48	9.33	11.34	1.46	3.58	6.04	8.08	10.17	12.31	2.37	4.28	6.07
18	7.44	9.29	11.30	1.42	3.54	6.00	8.04	10.13	12.27	2.33	4.24	6.03
19	7.40	9.25	11.26	1.38	3.50	5.56	8.00	10.09	12.23	2.19	4.20	5.59
20	7.36	9.21	11.22	1.34	3.46	5.52	7.56	10.05	12.19	2.15	4.16	5.55
21	7.32	9.17	11.18	1.30	3.42	5.48	7.52	10.02	12.15	2.21	4.13	5.51
22	7.28	9.13	11.14	1.26	3.38	5.44	7.48	9.58	12.11	2.17	4.09	5.47

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు – జీవితాలు

శుక్రుడితో కలిసిన ధూమ్రకేతు ప్రభావం

మల్లేష్ విద్యావంతుడు. అభ్యుదయ భావాలు కలిగినవాడు, నిగర్వి. ఒక జాతీయ పార్టీలో జిల్లా కన్వీనర్‌గా పనిచేస్తున్నాడు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్ళడం, సందర్భం వచ్చినప్పుడల్లా ప్రభుత్వాన్ని ఇరకాట పెట్టడం, ఉద్యమాలు రాస్తారోకోలు, రైల్‌రోకోలు, నిరాహార దీక్షలు, ఇలాంటివన్నీ చాలా పట్టుదలగా చేసేవాడు. అతనికి ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషలజలో కూడా మంచి ప్రావీణ్యం ఉంది. ఈసారి లోక్‌సభ ఎన్నికలు వచ్చినప్పుడు ఇతనే ఆ జాతీయ పార్టీ తరుపున అభ్యర్థి అవుతాడు. ఎలక్షన్‌లకు ఆరు నెలలు ముందుగానే జిల్లా నాయకులు అందరూ కలిసి లోక్‌సభ అభ్యర్థిగా ఇతడినే ఖరారు చేయని అధిష్టానానికి చెప్పారు. అధిష్టానం కూడా ఒప్పుకోవడంతో మంచి వ్యూహరచనతో పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఒక పద్ధతి ప్రకారం ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నాడు. జిల్లా నాయకులంతా ఇతని వెంటనే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. అతను చాలా బలవంతుడు. కానీ మల్లేష్ దూకుడు ముందు ఇతనికున్నా మంచి పేరు ఇవన్నీ కలిసొచ్చే అంశాలుగా మారాయి. ఎక్కడ మీటింగ్ పెట్టినా తండోపతండాలుగా జనం వచ్చేవాళ్ళు. చివరికి వైరిపార్టీకి అనుకూలంగా ఉన్న నియోజకవర్గాలలో కూడా ఇతని మీటింగ్‌కి భారీ ఎత్తున ప్రజలు వచ్చారు. ఎన్నికల షెడ్యూలు వచ్చేసింది. అన్ని పార్టీల ప్రచారం పతాకస్థాయికి చేరుకుంది. మల్లేష్ గెలుపు దాదాపుగా కాయమని అందరూ నిశ్చయించుకున్నారు. ఎంత మెజార్టీ వస్తుందన్నది చర్చ కానీ, అతని గెలుపు గురించి ఎవ్వరికీ ఎలాంటి సందేహం లేదు. ఇక నామినేషన్ దాఖలు చేయాల్సిన సమయం దగ్గరపడింది. అన్ని కాగితాలు, సర్టిఫికెట్‌లు అఫిడెవిట్‌లు నామినేషన్‌కు కావల్సినటువంటి అన్నికూడా మూడు సెట్లు సిద్ధంగా ఉంచుకున్నాడు. ఇక నామినేషన్ వేయాలి. ఏ రోజు నామినేషన్ వేస్తే బాగుంటుందో సిద్ధాంతి గారిని అడిగి తెలుసుకుందామని ముఖ్యులైన అనుచరులతో కలిసి సిద్ధాంతి గారి దగ్గరకు వెళ్ళాడు. సిద్ధాంతి గారు ముహూర్తం పెట్టడానికి జాతకం అడిగారు. జాతకం లేదంటే అతని పుట్టిన వివరాల ప్రకారం అప్పటికప్పుడే జాతకం వేయించారు. జాతకం పరిశీలించి సిద్ధాంతి గారు నాయనా నేను ముహూర్తం పెట్టలేను ఏమీ అనుకోవద్దు, ఇంకా ఎవరినైనా సంప్రదించండి అని స్పష్టంగా చెప్పారు. మీరు ఇలా మాట్లాడడానికి గల కారణమేమిటో చెప్పాలని గట్టిగా పట్టుబట్టాడు మల్లేష్. మేము ఎంతో ఆశపెట్టుకుని మీ దగ్గరకు వస్తే మీరు మాట్లాడే మాట ఇదేనా అని కూడా అన్నాడు. దాంతో సిద్ధాంతి గారు చెప్పారు. నీ జాతకంలో శుక్రమహర్దశ నడుస్తోంది. శుక్రుడు అన్నివిధాలుగా యోగకారకుడే. కానీ ఇప్పుడు నడుస్తోంది శుక్ర మహర్దశలో రవి అంతర్దశ నడుస్తోంది. రవి నీచలో ఉన్నాడు. అయినప్పటికీ దానికి శాంతిక్రతువులు చేస్తే సరిపోతుంది. కానీ నీ జాతకంలో శుక్రుడితో ధూమ్రకేతువు అనే ఉపగ్రహం కలిసి ఉంది. ఈ కారణం చేత ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదు. అందుకే ముహూర్తం పెట్టనని సిద్ధాంతి గారు చెప్పారు. ఆయనతో వాదించి ఉపయోగం లేదని మరొక సిద్ధాంతిని కలిసి ముహూర్తం పెట్టించి, నామినేషన్ వేశాడు. ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇక ప్రచారానికి మూడు రోజులే గడువుంది. ఆ రోజు బ్రహ్మాండమైనటువంటి బహిరంగ సభ. జాతీయ పార్టీ అధ్యక్షుల ఎన్నికల ప్రచారం. జాతీయ పార్టీ అధ్యక్షుడికి ఎంతో మంచి పేరు ఉంది. ఈ ఎన్నికల్లో ఆయన ప్రధానమంత్రి అవుతారని అన్ని ప్రచారసాధనాలు విసుగు, విరామం లేకుండా చెప్తున్నాయి. వేదిక మీద జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లేష్‌ని పరిచయం చేశారు. ఇలాంటి యువకులు రాజకీయాలలోకి రావాలని అప్పుడే రాజకీయాలలో నూతనమైన చైతన్యం వస్తుందని చెప్పారు. మీరు మల్లేష్‌ని గెలిపించండి, నేను మల్లేష్‌ని కేంద్రమంత్రిని చేస్తాను, నా కేబినేట్‌లో అతనుంటాడు అని ప్రకటించాడు. జాతీయ పార్టీ అధ్యక్షులు మరొకచోట ఎన్నికల ప్రచారానికి వెళ్ళారు. ముఖ్యమైనటువంటి జిల్లా నాయకులందరూ, జిల్లా ఉపాధ్యక్షుడు సీతయ్య ఇంట్లో సమావేశమయ్యారు. అందరూ పాలిపోయిన మొహాలతో కూర్చున్నారు. ఎవ్వరిలో ఉత్సాహం లేదు. పూర్తిస్థాయిలో మద్యం సేవిస్తున్నారు. సీతయ్య చెప్పాడు, ఏడుకొండలు మల్లేష్ కేంద్రమంత్రి అయితే మన బ్రతుకు బస్టాండే, ఎలాగైనా సరే వీడు గెలవకుండా చూడాలి, అదేమాట అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎలా ఓడించాలో ప్రణాళిక రచిస్తున్నారు. మల్లేష్ సామాజికవర్గం ఓట్లు అక్కడ తక్కువ. మల్లేష్ ప్రత్యర్థికి చెందిన సామాజిక వర్గం ఓట్లు ఎక్కువ. సీతయ్య ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి దుష్టచతుష్టయం ఎన్నికలలో సాధారణంగా చేసే ఫార్మాల్టీస్ చేయలేదు. అందరినీ విసుక్కోవడం, డబ్బులు ఇవ్వకపోవడం, తాగుడికి, భోజనాలకు డబ్బులు ఇవ్వకపోవడం ఇలా ఎన్నెన్నోరకాలైన విషయాలున్నాయి ఓటర్లను ప్రభావితం చేసేవి. అవేమీ లేకుండా చేశారు దుష్టచతుష్టయం. ఇక చివరికి అధిష్టానం పంపించినటువంటి డబ్బులతో ఓటర్లకి ఒక్కొక్క ఓటుకి కనీసం వెయ్యి రూపాయలు ఇవ్వాలి. డబ్బులు మొత్తం బీరువాలో సర్దేశారు. ఎవ్వరికీ ఒక్క నయా పైసా కూడా ఇవ్వలేదు. అధిష్టానం పంపించిన డబ్బులలో కొంతభాగం మల్లేష్ ప్రత్యర్థి శ్రీహరికి ఇచ్చారు. మేము డబ్బులు పంచట్లేదు, నువ్వు డబ్బులు పంచు, అందరూ నీకే ఓటేస్తారు అని ఓ సలహా కూడా ఇచ్చారు. అందరూ కులప్రాతిపదికన కుమ్మక్కయ్యారు. మన సామాజికవర్గానికి చెందిన శ్రీహరిని గెలిపించుకోవాలి, మల్లేష్ గెలిస్తే మనకేమీ వస్తుంది, వీడు ఒకసారి కేంద్రమంత్రి అయ్యాడంటే మన సామాజిక వర్గానికి రాజకీయంగా ఒక్క పదవి రాదు అని ఎక్కడికక్కడ ఫోన్‌లు చేసి, తిరిగి ప్రచారం చేసేశారు. మూడు నాలుగు చోట్ల కులసమావేశాలు పెట్టి మన కులానికి మల్లేష్ గెలిస్తే చాలా దెబ్బ, కాబట్టి మన సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికి ఓట్లు వేద్దామని నిర్ణయించుకున్నారు. మొత్తంమీద పోలింగ్ రెండు రోజులు ఉందనగా అందరికీ వీళ్ళ మెసేజ్ వెళ్ళిపోయింది. మల్లేష్ పక్కన తిరిగేవాళ్ళు కూడా శ్రీహరికే ఓట్లు వేశారు. శ్రీహరికి సామాజిక వర్గం ఓట్లన్ని శ్రీహరికే పడ్డాయి. కొనుగోలు చేసిన ఓట్లు కూడాను, తొంభైశాతం శ్రీహరికే పడ్డాయి. మల్లేష్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు, మందు ఇవ్వలేదని, డబ్బులు ఇవ్వలేదని. వాళ్ళు కూడా వ్యతిరేకం చేశారు. పోలింగ్ అయిపోయింది, అందరూ టైట్ ఫైట్ అని భావిస్తున్నారు. పోల్ సర్వేలు కూడా నెక్ టు నెక్ ఫైట్ అని చెప్పాయి. ఇక కౌంటింగ్ రోజు రానే వచ్చింది. కౌంటింగ్‌లో మొదటి రెండు రౌండ్లు మల్లేష్ ఆధిక్యంతో ఉన్నాడు. చివరి దాకా లెక్కించేసరికి శ్రీహరి ఎనభై ఐదు వేల ఓట్ల మెజార్టీతో గెలిచాడు. కేంద్రమంత్రిని చేస్తానన్న అధ్యక్షుడి మాట, శుక్రుడితో కలిసిన ధూమ్రకేతు ఈ రకమైనటువంటి పరాజయానికి కారణమయ్యాయి.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు – జీవితాలు

కుజ మహర్ధశ ప్రభావం

మాధవరావు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. రిటైర్డ్ అయిన తర్వాత స్వంత ఊళ్ళో ఉండి వ్యవసాయం చేసుకుంటున్నాడు. వాళ్ళ పూర్వికుల వల్ల వచ్చినటువంటి ఇరవై ఐదు ఎకరాల మాగాని, ఐదెకరాల మామిడి తోటను సాగు చేసుకుంటూ ఒక ప్రశాంతమైన వాతావరణంలో క్రమశిక్షణగా జీవిస్తున్నాడు. భార్యాబిడ్డలు పట్టణంలోనే ఉన్నారు. పిల్లల చదువు ఇంకా పూర్తికాలేదు. సజావుగా దొర్లిపోతున్న కాలం ఎప్పుడ సజావుగా ఉండదు. మధ్యమధ్యలో ఒడిదుడుకులు సాధారణంగా వస్తుంటాయి. **మాధవరావు జాతకంలో చంద్రుడు నీచభంగరాజయోగంలో ఉన్నాడు. అదే దశ నడుస్తోంది.** మాధవరావుకి ఒక చెప్పలేనటువంటి ఇబ్బంది ఏర్పడింది. మామిడి తోటలో కాయలు బాగా కాస్తున్నాయి. దిగుబడి బాగుంది. ఈ మామిడికాయ చెట్లకు ప్రతిరోజూ రాళ్ళు పడుతున్నాయి. ఆ చుట్టుప్రక్కల ఉన్న పిల్లజెల్లా, పెద్దవాళ్ళు అందరూ రాళ్ళేసి చెట్లను కొట్టడం, గోడదూకి తోటలోకి వచ్చి మామిడికాయ తీసుకుని పోవడం, అడ్డుకున్న కూలీలను నాలుగు పీకటం పరిపాటిగా తయారైంది. మాధవరావు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నా ఏ రకమైన మంచిఫలితాలు రావడం లేదు. పూర్తిగా విసిగిపోయి ఈ రాళ్ళదెబ్బల తాటికి తట్టుకోలేక పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చాడు. పోలీస్ స్టేషన్‌లో పని కాకపోగా, అవమానాల పాలయ్యాడు. మేము కేసులన్నీ పక్కనపెట్టి మీ తోటకు కాపలా కాయాలా ? నీకంటికి మేము ఎలా కనబడుతున్నాము, మామిడి చెట్ల మీద రాళ్ళు పడడం చాలా సహజమైన విషయం. ఇవన్నీ చిన్నపిల్లల చేష్టలకిందే పరిగణించాలని కానీ హత్యనేరం క్రింద కేసు నమోదు చేయలేము కదా. ప్రభుత్వ ఉద్యోగం చేసిన నువ్వు ఏమాత్రం కామన్‌సెన్స్ లేకుండా మాట్లాడుతున్నావు. పైగా దిక్కుమాలిన కంప్లైంట్ ఒకటి రాసి ఇస్తావా ? ఇది మా వాళ్ళ అయ్యే పనికాదు, నీకు దిక్కున్న చోట చెప్పుకో దాంతో మాధవరావు పూర్తిగా మనోబలాన్ని కోల్పోయాడు. మామిడి చెట్లకు వేసిన రాళ్ళు ఇంట్లోకి కూడా వచ్చి పడ్తున్నాయి. ఇక చివరికి మామిడి చెట్లు మొత్తం కొట్టేసి, అది కూడా వరిచేను క్రింద మారుద్దామని నిర్ణయించుకున్నాడు. ఇది జరిగినటువంటి ఒకవారం తర్వాత తోటలో కూర్చొని ఉంటే ఒక బైరాగి వచ్చాడు. అయ్యా జ్యోతిష్యం చెబుతాను. మీకు ఉన్న సమస్యలకు, మీ కష్టాలకు తగిన నివారణోపాయాలు చెబుతాను. ఒక ఐదు రూపాయలు ఇస్తే చాలు అన్నాడు. జేబులో ఐదు రూపాయలు తీసి ఇచ్చాడు, మాధవరావు. బైరాగి చేయి చూసి బాల్యం నుండి జరిగిన అన్ని సంఘటనలు చెప్పాడు. ప్రస్తుతం ఉన్న సమస్య కూడా చెప్పాడు. దాంతో మాధవరావుకి ఆ బైరాగి మీద విశేషమైన గౌరవం ఏర్పడింది. తనతోపాటే భోజనానికి పిలిచాడు. ఇద్దరూ భోజనం చేస్తూ లోకాభిరామాయణం మాట్లాడుకుంటూ ఉన్నారు. భోజనం అయిన తర్వాత ఈ మామిడి చెట్ల వల్ల కలుగుతున్న మానసిక వ్యధ గురించి, పోలీస్ స్టేషన్‌లో జరిగిన అవమానం గురించి ఊరి పెద్దలు కూడా ఈ అక్రమాన్ని ఖండించకపోవడం, ఇలా అన్ని విషయాలు చెప్పాడు. బైరాగి పదినిమిషాల పాటు దీర్ఘంగా ఆలోచన చేశాడు. తర్వాత దానికి పరిష్కారమార్గం ఒక్కటే ఉందని చెప్పి, ఆ పరిష్కారమార్గాన్ని మాధవరావుకి చెప్పాడు. ఇదంతా పూర్తయ్యే వరకు నువ్విక్కడే ఉండాలని బైరాగిని కోరాడు మాధవరావు. సరేనన్నాడు బైరాగి. ఒక పదిరోజులు గడిచాక రాత్రిపూట మామిడి చెట్టుపైన తెల్లగుడ్డలు కట్టుకున్న ఒకస్త్రీ, జుట్టు విరబోసుకుని వచ్చేపోయేవాళ్ళని పిలుస్తుంది కీచు గొంతుతో. దాంతో చాలామంది భయపడి పరుగెత్తారు. కాస్త గుండెధైర్యం ఉన్నవాళ్ళు పరీక్షించి చూశారు. ప్రతిరోజూ అర్ధరాత్రి పూట చెట్టుకొమ్మల్లోకి దెయ్యం రావడం, అందరినీ పిలవడం జరుగుతూ ఉంది. కొద్దిపాటి ధైర్యం ఉన్నవాళ్ళు కూడా వెన్నులో చలిపుట్టి, కనిపించిన దిక్కుకల్లా పరుగెత్తారు. ఊరు పెద్దలు కూడా దీనిగురించి కొంచెం ఆలోచన చేశారు. ఇంకో వారం తర్వాత మరో చెట్టుమీద తెల్లవస్త్రలు కట్టుకొని, జుట్టు విరబోసుకుని, వచ్చేపోయేవాళ్ళను పిలుస్తోంది మరో దెయ్యం. చుట్టుప్రక్కల ఊళ్ళలో కూడా ఇదే పెద్ద టాపిక్ అయ్యింది. పగలు పూట కూడా మామిడితోట పక్కనున్న రోడ్డు నుండి వెళ్ళే వాళ్ళుకూడా తక్కువయ్యారు. రెండు సినిమాహాల్స్ కి సంబంధించిన కలెక్షన్స్ పూర్తిగా డౌన్ అయ్యాయి. సెకండ్ షో కి జనమే రావడం లేదు. ఇలా ఊరంతా దెయ్యాల ఫీవర్‌లో ఉంది. ఒకరోజున పదిమంది కుర్రాళ్ళను తీసుకుని, ఊరిపెద్దలు కర్రలతో తోటవైపు బయలుదేరారు, అప్పుడు సమయం అర్ధరాత్రి 12.05 ని॥లు. ఎక్కడ దెయ్యమని చూస్తున్నారు, రెండు దెయ్యాలు కనబడ్డాయి. కిచకిచ నవ్వుతున్నాయి. పొడవైనటువంటి గోళ్ళతో ఉన్న చేతులతో రమ్మని పిలుస్తున్నాయి. అంతటితో చాలనట్లు ఊరిపెద్దల మీదకి, ఆ వచ్చినవాళ్ళ మీదికి మామిడి కాయలు విసిరేస్తున్నాయి. రెండు దెయ్యాలు విపరీతమైన వేగంతో చెడామడా విసురుతున్న మామిడికాయలతో ఆ ప్రాంతమంతా భయకంపితమైంది. ఊరుపెద్దలు, వచ్చినటువంటి కుర్రాళ్ళు పొలాలకు అడ్డంపడి పరుగెత్తారు. ఇక మామిడితోట ప్రాంతంలోకి కానీ, మామిడితోటకి వెళ్ళే రోడ్డుమీదకు కానీ జనం, పిల్లలు రావడం మానేశారు. రాత్రి పదిగంటలకే ఇంట్లో తలుపేసుకుని పిల్లలను దగ్గర పడుకోబెట్టుకొని భయంభయంగా ఉన్నారు. మామిడితోట పరిసర ప్రాంతాలకు కనీసం ఒక్కరంటే ఒక్కరు రావడం మానేశారు. చుట్టూ తిరిగి వేరే రోడ్డున వెళ్తున్నారు. అది దెయ్యాల మామిడితోటగా పేరుపడింది. మొత్తంమీద మామిడితోటను కాపాడడానికి మాధవరావుకి ఇచ్చిన మాట తప్పకుండా బైరాగి ఈ నాటకమంతా ఆడించాడు. మాధవరావు సమస్య పరిష్కారమైంది. బైరాగికి పెద్దమొత్తంలో డబ్బులు ఇచ్చాడు. మాధవరావు ప్రశాంతంగా పడుకుంటున్నాడు, చక్కగా వ్యవసాయం చేసుకుంటున్నాడు. దాంతో పోలీసులకు కూడా పరోక్షంగా సిగ్గుపోయింది. పోలీస్ బీట్ కూడా మామిడితోట వైపుకి రావడం లేదు. మాధవరావు జాతకంలో కుజ మహర్ధశలో రావడంతో ఈ సమస్య పరిష్కారమైంది.

జాతకాలు – జీవితాలు

గుళిక – ధూమ్రకేతు ఉపగ్రహ ఫలితాలు

సుబ్బారాయుడు మెడికల్ రిప్రజంటేటివ్, మూడు జిల్లాలకు సంబంధించిన కంపెనీ విషయాలు, సేల్స్ ప్రమోషన్ ఇవన్నీ ఒక్కడే చూసేవాడు. నెలలో కనీసం పదిరోజుల నుండి పదిహేను రోజుల వరకు ఊళ్ళు తిరగడానికి అద్దెకారులో వెళ్ళేవాడు. ఈ అద్దెకార్లకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉందని, హెడ్ ఆఫీస్ సిఇఓ మోహన్‌రావు కంపెనీ తరఫున కారు కొని సుబ్బారాయుడికి ఇచ్చాడు. సుబ్బారాయుడు నిజాయితీపరుడు. కష్టపడి పనిచేస్తాడు. కంపెనీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాడు. కంపెనీకి కూడా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మంచిఫలితాలు, సేల్స్ రెట్టింపు కావడం జరిగింది. ఈ సుబ్బారాయుడికి ఒక బలహీనత ఉంది. అయిందానికి, కానిదానికి సెల్‌ఫోన్ దగ్గర పెట్టుకొని గంటలు గంటలు మాట్లాడడం. మూడు సెల్‌ఫోన్‌లు మేంటేన్ చేసేవాడు. సుబ్బారాయుడి జాతకంలో రవిమహర్ధశ నడుస్తోంది. రవి ధూమ్రకేతు, గుళికా అను ఉపగ్రహాలతో కలిసి ఉన్నాడు. దీని వల్ల రవి దశ ప్రారంభమైనప్పటి నుండి ఏదో ఒక రకమైన అనారోగ్యం, ఆర్థికనష్టం, తగాదాలు, వివాదాలు, నరఘోష, బంధువులతో శత్రుత్వం, ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం లేకపోవడం, అప్పులు ఎక్కువ కావడం, ఇలాంటివన్నీ జరుగుతున్నాయి. ఓ రోజు ఉదయం క్యాంప్‌కి బయలుదేరాడు, విజయవాడ నుండి ఒంగోలుకి వెళ్తున్నాడు. ఈ సెల్‌ఫోన్‌ల పిచ్చి ఎంతగా ఉన్నా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడేవాడు కాదు. మరి ముఖ్యమైన ఫోన్ అయితే కారు పక్కకు తీసి, మాట్లాడేవాడు. ఆ రోజు ఒంట్లో పెద్దగా ఓపిక లేదు. క్యాంప్‌కి వెళ్ళవలసింది ముఖ్యమైన పని. డ్రైవర్ రాలేదు. అందుకని సెల్ఫ్ డ్రైవింగ్ తప్పలేదు. చిలకలూరిపేట దాటిన తర్వాత మార్టూరు దగ్గర ముఖ్యమైన ఫోన్‌కాల్ వచ్చింది. అది హెడ్ ఆఫీస్ నుండి. కారు పక్కన ఆపి, ఫోన్‌కాల్‌కు ఆన్సర్ చేస్తున్నాడు. ఐదు నిమిషాల తర్వాత ఆగి ఉన్న సుబ్బారాయుడి కారుని వెనక నుండి లారీ ఢీకొట్టింది. లారీ డ్రైవర్ పూర్తిస్థాయిలో తాగి ఉన్నాడు. సుబ్బారాయుడి కారు పక్కనే ఉన్న చెట్టుకి కొట్టుకుని రెండు ముక్కలైంది. కార్‌లో మంటలు వ్యాపించాయి. చుట్టుప్రక్కల వాళ్ళందరూ గుమిగూడి సుబ్బారాయుడిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు, ఇంతలో పోలీస్‌లు, ఫైర్‌ఇంజన్ రావడం జరిగింది. అతికష్టం మీద మంటలు ఆర్పి, సుబ్బారాయుడిని బయటకు తీశారు. హుటాహుటిన చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుబ్బారాయుడి శరీరం 90% కాలిపోయింది. డాక్టర్‌లు ప్రాణం లేదని చెప్పారు. గ్రహదశలు బాగాలేకపోతే మనం సక్రమంగా ఉన్నా మరొకరి తప్పిదం వల్ల ఘాతుకాలు సంభవించే అవకాశం స్పష్టంగా ఉంది.

2) అవంతి యం.బి.బి.యస్ పాసైంది. హైదరాబాద్‌లో పేరుమోసిన ఒక మెడికల్ కాలేజీలో పి.జి. చేస్తుంది. రోజు హన్మకొండ నుండి హైదరాబాద్ రావడం, వెళ్ళడం జరుగుతుంది. ఒకరోజు మామూలుగానే హన్మకొండ నుండి హైదరాబాద్ బయలుదేరింది. ఎప్పుడు టిఫిన్‌చేసి, కాఫీ తాగి, ప్రయాణం అయ్యేది అవంతి. ఆ రోజు కొంచెం లేట్ అవ్వడం వల్ల టిఫిన్ తినకుండా, కాఫీ మాత్రమే తాగి బయలుదేరింది. హైదరాబాద్‌కి ఒక పాతిక కిలోమీటర్ల దూరంలో ఉండగా కడుపులో కాఫీ తిప్పి, వాంటింగ్ సెన్సేషన్‌గా మారింది. ఇక తప్పని పరిస్థితిలో బస్సు కిటికి వెనకకు తోసి, తయ బయటకు పెట్టి వాంతి చేసుకుంటుంది. తర్వాత మళ్ళీ సీట్లో కూర్చోని, తనతో తెచ్చుకున్న మంచినీళ్ళు తాగి, ప్రయాణం చేస్తుంది. మళ్ళీ తీవ్రమైన వాంటింగ్ సెన్సేషన్ వచ్చింది. మళ్ళీ కిటికి డోర్ తెరిచి, తల బయటకు పెట్టి వాంతి చేసుకుంటుంది. అటుగా వస్తున్న టిప్పర్ అవంతి తలను కొట్టేసింది. తలకాయ బయట రోడ్‌మీద పడింది, మొండెం సీట్లో పడింది. ప్రాణం పోయిందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అవంతి జాతకంలో కుజుడితో కలిసిన మాంది ఈ రకమైన దుర్యోగాన్ని కుజుడి ద్వారా సంప్రాప్తం చేసాడు. ఉపగ్రహాలు స్వతంత్రించి మంచి,చెడులకు కారణం కాకపోయినా ఆ రకమైన ఫలితాలను ఇవ్వలేకపోయినా తాము కలిసి ఉన్నటువంటి గ్రహం ద్వారా తాము అనుకున్న ఫలితాలను ఇప్పిస్తాయి. అన్ని గ్రహాలకు ఈ సూత్రం వర్తిస్తుంది. ఉపగ్రహాల ఫలితంతో సంబంధం లేనివాడు, స్వతంత్రమైన ఫలితాలను మాత్రమే ఇచ్చేటివాడు శనిభగవానుడు ఒక్కడే. అంతరిక్షంలో కనబడే మృగవ్యాదరుద్రుడు ఏకాదశ రుద్రుడులలో ఒకడు. ఈ మృగవ్యాదరుద్రుడు జన్మచక్రాన్ని అనుసరించి, గోచారాన్ని అనుసరించి, శుభాశుభా ఫలితాలను ఇవ్వగలిగిన శక్తికలిగినవాడు. ఈ రుద్రుడి ఫలితాలు ఏ విధంగా ఉంటాయో వీరశైవ రుద్రాధ్యాయం" అనే పుస్తకంలో స్పష్టంగా వివరించడం జరిగింది. ఇది ప్రస్తుతం ప్రింటింగ్‌లో లేదు. పురాతన గ్రంథంలో చేతివ్రాతతో వ్రాసి, గ్రంథస్తం చేయడం జరిగింది. కొన్నిరకాల అంశాలు, కొన్ని విషయాలు, కొన్ని సూత్రాలు, తాళపత్ర గంథాలలో కూడా నిక్షిప్తం చేయబడినవి. కనుక జాతకచక్రం పరిశీలించినప్పుడు మృగవ్యాదరుద్రుడు సంచారాన్ని అనుసరించి ఫలితాలు చెబితే జ్యోతిష్యశాస్త్ర ఫలితాలలో మరింత స్పష్టత వస్తుంది.

జాతకాలు – జీవితాలు

[redacted]

రఘురామ్ సునీత ఇద్దరూ భార్యాభర్తలు. ఇద్దరు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా పనిచేస్తున్నారు. వాళ్ళకి ఆరు సం॥రాల అబ్బాయి ఉన్నాడు. అబ్బాయి పేరు వేణు. జీవితం సజావుగా సాగిపోతుంది. ఓ రోజు వీకెండ్ సందర్భంగా ఎప్పుడు వెళ్ళినట్టే టూరిజం స్పాట్‌కి వెళ్ళారు. పొద్దటి నుండి మధ్యాహ్నం వరకు అన్నిరకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు. సాయంత్రం స్విమ్మింగ్‌పూల్‌లో ఈతలు కొడ్తున్నారు. సునీత, వేణు స్విమ్మింగ్ పూల్ బయట ఉన్నారు. రఘురామ్ స్విమ్మింగ్ చేస్తున్నాడు. స్విమ్మింగ్ అయిపోయాక బయటకు వచ్చి ఒళ్ళు తుడుచుకుంటున్నాడు. ఇంతలో వేణు స్విమ్మింగ్‌పూల్‌లో దిగి ఆడుతున్నాడు. క్షణం క్షణం గడిచేటప్పటికీ స్విమ్మింగ్‌పూల్‌లో గొంతులోతు నీళ్ళవరకు వెళ్ళాడు. యథాలాపంగా రఘురామ్ స్విమ్మింగ్‌పూల్‌లో ఉన్నటువంటి వేణుని చూశాడు, షాక్ కొట్టినట్లైంది, అదిరిపోయాడు, భయపడిపోయాడు. ఒక ఊపులో స్విమ్మింగ్‌పూల్‌లోకి దూకి, వెణుని రెక్క బట్టుకుని పైకి తీసుకువచ్చాడు. ఆవేశంలో వేణుని నాలుగైదు దెబ్బలు కొట్టాడు, స్విమ్మింగ్‌పూల్‌లోకి ఎందుకు దిగావు అని ? భార్య సునీతను కూడా తిట్టాడు. పిల్లవాడు ఎటుపోతున్నాడో చూస్కో అక్కర్లేదా ? ఏం చేస్తున్నావు అని. దాంతో సునీతకు కోపం, అవమానం రెండు కలగాబులగంగా వచ్చాయి. నాకేం తెలుసు వీడు ఇలా చేస్తాడని అని గట్టిగా అరిచింది. సునీత కూడా పిల్లవాడిని నాలుగు దెబ్బలు కొట్టింది. పిల్లవాడు గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. ఒక గంట తర్వాత మామూలు స్థితికి వచ్చాడు. పిల్లవాడికి కావల్సినవన్ని కొనిపెట్టి, గారాబం చేసి, అలా నీళ్ళలోకి వెళ్లకూడదు నాయనా అని మెల్లిగా చెప్పి, ఇంటికి చెరారు. పిల్లవాని కొట్టే పరిస్థితి వచ్చినందుకు రఘురామ్ ఎంతో బాధపడ్డాడు. సునీత కూడా బాధపడి కన్నీళ్ళు పెట్టుకుంది. యథా ప్రకారం మరుసటి రోజు పిల్లవాడు స్కూల్‌కి వెళ్ళాడు. టీచర్ అడిగింది, చెంపల మీద ఆ దెబ్బలు ఏమిటి ? అని. వేణు జరిగింది చెప్పాడు. టీచర్ చొక్కా విప్పదీసి చూసింది. వీపుమీద దెబ్బలు స్పష్టంగా కనబడుతున్నాయి. చిన్నపిల్లవాడు లేత చర్మం, దెబ్బలు బాగా కందినట్లుగా కనబడ్డాయి. టీచర్ వెంటనే పోలీస్ కంప్లైంట్ ఇచ్చింది. పోలీసులు వచ్చి విచారణ చేశారు. ఆ దేశంలో పిల్లలను కొట్టడం పెద్ద నేరం. రఘురామ్, సునీత ఇచ్చిన వివరణ పోలీసులకు నచ్చలేదు. కోర్టుముందుకు హాజరుపరిచారు. జడ్జీ గారు విషయమంతా విని రఘురామ్‌కి సునీతకు మూడు సం॥రాలు జైలుశిక్ష విధించారు. మాంది, ధూమ్రకేతు అను ఉపగ్రహాల వల్ల ఈ దుర్యోగం కలిగింది. బంధువులందరూ లబోదిబమని మొత్తుకున్నారు, పిల్లవాడిని వాళ్ళ సంరక్షణలో ఉంచుకున్నారు. పై కోర్టుకు వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. క్షమాభిక్ష కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కఠినమైనటువంటి ఉపగ్రహ గ్రహస్థితి ఇలాంటి విధివ్రాతకు కారణమయ్యాయి.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు – జీవితాలు

ఉపగ్రహాలు ఇచ్చే దుర్యోగాలు

గంగారామ్ కోటీశ్వరుడు. యం.ఎల్.ఏ గా ఉన్నాడు. నాలుగు సార్లు ఎం.ఎల్.ఏగా గెలిచినటువంటి రాజకీయ చరిత్ర ఆయనది. ఎప్పుడు గెలిచినా పార్టీ అధికారంలోకి రాలేకపోవడం, ఈయన ప్రతిపక్షానికే పరిమితం కావడం జరుగుతుంది. ఇతను పెద్ద ఫ్యాక్షన్ లీడర్. ఇతనిమీద ఎన్నో కేసులు ఉన్నాయి. ఇతనిని కలవాలంటే ఐదంచెల సెక్యూరిటిని దాటి వెళ్ళాలి. ఈయన ఇంటికి చుట్టుప్రక్కల ఇల్లేమీ ఉండవు. యాభై ఎకరాల భూమిలో మధ్యలో పెద్ద భవంతి. చుట్టూ రాతిబండలతో నిర్మించిన గోడ. అక్కడంతా తుపాకులు చేతబూని కాపలా కాసే పఠిష్ఠమైనటువంటి సెక్యూరిటి ఉంది. గంగారామ్ ఎంతమందిని చంపించాడో, ఎన్ని కుటుంబాలను నాశనం చేశాడో అతనికే తెలియదు. అతనొక ప్రాంతీయ పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నాడు. ప్రాంతీయ పార్టీ కార్యాలయంలో బ్రహ్మయ్య అనే అటెండర్ ఉన్నాడు. ఎప్పటినుండో అంటే దాదాపుగా చిన్నతనం నుండి బ్రహ్మయ్య కుటుంబం వాళ్ళ నీడలో కాలం వెళ్ళదీస్తుంది. ఆ రకమైన నమ్మకం ఉండబట్టి బ్రహ్మయ్య జిల్లా పార్టీ కార్యాలయానికి పి.ఆర్.ఓ గా ఉన్నాడు. అన్నిరకాల పనులు చేసేవాడు. అతనికి తీవ్రమైనటువంటి మద్యం పిచ్చి ఉంది. ఎప్పుడూ తాగి కార్యాలయంలో ఓ మూల పడుకుని ఉండేవాడు. ఫోన్‌లు వచ్చినా, ఎవరైనా కార్యాలయానికి వచ్చినా బాధ్యతగా ప్రవర్తించేవాడు. కాకపోతే ఇతను తాగి తాగి బ్రహ్మయ్యకు పొట్ట బాగా ముందుకు వచ్చింది. దాంతో అందరూ బాణకడుపు బ్రహ్మయ్య అనేవాళ్ళు. కాలం గడుస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది. గంగారామ్ ఎప్పటిలాగే నామినేషన్ వేయడానికి సిద్ధమవుతున్నాడు. అయితే అక్కడొక చిన్న ఇబ్బంది వచ్చింది. ఒకే పార్టీ తరుపున మరొకళ్ళు డమ్మీగా నామినేషన్ వేయాలి. ఎందుకంటే ఏ కారణం చేతనైనా పార్టీ అభ్యర్థి అంటే గంగారామ్ నామినేషన్ తిరస్కరించబడితే డమ్మి క్యాండిడేట్‌గా నామినేషన్ వేసినవాడు పార్టీ అభ్యర్థి అవుతాడు. ఈ రూలు దేశమంతా ఉన్నదే. కాకపోతే గంగారామ్‌తో కలిసి డమ్మి నామినేషన్ వేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. వాళ్ళందరికీ గంగారామ్ అంటే ఉన్నటువంటి భయం, భక్తి అలాంటివి. అందరూ కలిసి బ్రహ్మయ్యకు నెత్తిన నీళ్ళుపోసి, మత్తు దిగినతర్వాత స్నానం చేయించి, నామినేషన్ పత్రాల మీద సంతకాలు చేయించారు. బ్రహ్మయ్యకు ఇదేమీ అర్థం కావడం లేదు. అంతా అయోమయంగా ఉంది. వేసుకున్న మందు దిగిపోయింది. దాంతో కొంత కోపంగా, చికాకుగా ఉన్నాడు. కలెక్టర్ ఆఫీస్‌కి వెళ్దామని పిలిచారు. కలెక్టర్ ఆఫీస్‌కి నేను రాను, ముందు నాకొక క్వార్టర్ మందు కావాలి అన్నాడు. వాడి బొందమీద ఒక క్వార్టర్ బాటిల్ పడేయండ్రా అని ఒక చోటా నాయకుడు తిట్టాడు. తిట్టినా బ్రహ్మయ్యలో చలనం లేదు. క్వార్టర్ బాటిల్ వచ్చేంత వరకు ఉండి, అది తీసుకుని హుషారుగా కలెక్టర్ ఆఫీస్‌కి బయలుదేరి, డమ్మి క్యాండిడేట్‌గా నామినేషన్ వేశాడు. మళ్ళీ కార్యాలయానికి వచ్చి ఫుల్‌గా తాగి పడుకున్నాడు. నామినేషన్‌ల పరిశీలన, నామినేషన్‌ల స్క్రుటిని జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ ఆఖరిరోజు బ్రహ్మయ్య స్పృహలో లేనంత ఇదిగా తాగాడు. మిగతా వాళ్ళు కూడా పెద్దగా పట్టించుకోలేదు. అదేమి పెద్ద విషయం కాదన్నట్లుగా మరిచిపోయారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అధికారులు వచ్చినటువంటి నామినేషన్లను పరిశీలిస్తున్నారు. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా పన్నెండు గంటలైంది. ఇంతలో ఒక పిడుగులాంటి వార్త. రాష్ట్రం మొత్తం అట్టుడికిపోయింది. గంగారామ్ నియోజకవర్గం ధనవరం ఆహాకారాలతో దద్దరిల్లిపోయింది. ఎక్కడ చూసినా ఆవేదన, ఎక్కడ చూసినా విధ్వంసం, రోడ్లమీద కొట్లాటలు, ఒకళ్ళమీద ఒకరు రాళ్ళు విసురుకోవడం, పోలీసులు అదుపు చేయలేకపోవడం, దుకాణాలు బస్సులు దగ్ధమవుతున్నాయి. ఆ చుట్టుప్రక్కల ఊళ్ళు అన్నీకూడా భూకంపం వచ్చినట్లు ఊగిపోతున్నాయి. ఎక్కడ చూసినా భయం, దుఃఖం. ఇక అసలు విషయం ఏమిటంటే గంగారామ్‌కు ఒక హత్యకేసులో హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఎన్నికల అధికారులు రిటర్నింగ్ ఆఫీసర్ గంగారామ్ నామినేషన్‌ని తిరస్కరించారు. జైలుకు వెళ్ళాల్సివస్తుందన్న భయంతో గంగారామ్ అజ్ఞాతవాసంలోకి వెళ్ళాడు. బ్రహ్మయ్య పార్టీ అభ్యర్థి అయ్యాడు. పార్టీ సింబల్ కూడా అతనికే వచ్చింది. ఇక అందరూ పార్టీ తరుపున ఎవరో ఒకరు ఉండాలి కాబట్టి ఉన్నాడు అని విధిలేని పరిస్థితిలో బ్రహ్మయ్యని గెలిపించారు. బ్రహ్మయ్య ఎం.ఎల్.ఎ అయ్యాడు. మంత్రివర్గ నిర్మాణంలో బ్రహ్మయ్య సామాన్యవర్గానికి చెందినవారెవరూ లేరు. దీవిటి పెట్టి వెతికినా ఒక్కడు కనబడలేదు, పోనీ ఎం.ఎల్.సి అభ్యర్థిని మంత్రిగా చేద్దామనుకున్నా, ఆ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి ఎవరూ లేరు. ఇక తప్పనిపరిస్థితిలో బ్రహ్మయ్యనే క్యాబినేట్‌లోకి తీసుకున్నారు. బ్రహ్మయ్య జాతకంలో ఉచ్చస్థితిలో ఉన్నటువంటి రవి మహర్దశ నడుస్తోంది. అంతకంటే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఉపగ్రహ ఫలితాలు గంగారామ్ కొంపదీసాయి. సుప్రీమ్‌కోర్టులో కూడా గంగారామ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష ఖరారైంది. జాతకంలో నవగ్రహాల ప్రభావమే కాకుండా కొన్ని ఉపగ్రహాల ఫలితం కూడా ఉంటుందని అనేక జాతకాలలో పరిశీలించడం జరిగింది.

జాతకాలు – జీవితాలు

ద్రోణాచార్యులు

ద్రోణాచార్యుడు నిమిత్తమాత్రుడు. మహాభారతంలో చెప్పబడిన మహావీరులలో కారణజన్ములలో ఒకరు ద్రోణాచార్యులవారు. మహాపరాక్రమశాలి. అస్త్రవిద్యా దురంధరుడు. కౌరవులకు, పాండవులకు విలువిద్య నేర్పిన గురువు. ఈయన కష్టకాలంలో ఉన్నప్పుడు ద్రోణాచార్యుని శక్తిని, పరాక్రమాన్ని తెలుసుకుని, కొలువులో గౌరవమైనటువంటి గురుస్థానాన్ని ఇచ్చాడు, ధృతరాష్ట్రుడు. పాండవులకు, కౌరవులకు విలువిద్య నేర్పుతున్న సందర్భంలో ఏకలవ్యుడు ద్రోణాచార్యుల వారికి నమస్కరించి నాక్కూడా విలువిద్య నేర్పమని కోరాడు. ద్రోణాచార్యుడు అందుకు తిరస్కరించాడు. ఏకలవ్యుడు పట్టుదలతో ద్రోణాచార్యుల వారిని మనసులో నిలుపుకొని అఖండమైన విలువిద్య ధ్యానీకరుణిగా ఎదిగాడు. అన్నిరకాల విలువిద్య సంబంధమైన మెలుకువలు తెలుసుకున్నాడు. విలువిద్యలో సాటిలేని వీరుడిగా ఆకాశమంతా ఎత్తుకు ఎదిగాడు. ఒక సందర్భంలో ద్రోణాచార్యుల వారు కౌరవులు, పాండవులు ఏకలవ్యుని పరాక్రమం చూసి, విలువిద్య కౌశలం చూసి ఆశ్చర్యపోయారు. మనసులోనే ద్రోణాచార్యుల వారిని ప్రతిష్ఠించుకుని విలువిద్య నేర్చుకున్నాను కావున నేను గురుదక్షిణ ఇవ్వాలని భావిస్తున్నాను అని ఏకలవ్యుడు బావించాడు. అదే విషయాన్ని ద్రోణాచార్యుల వారికి వినయంగా తెలియజేశాడు. గురుదక్షిణగా కుడిచేతి బొటనవేలిని అడిగారు ద్రోణాచార్యులు. క్షణం కూడా ఆలోచించకుండా బొటనవేలిని కోసి గురుదక్షిణగా సమర్పించాడు ఏకలవ్యుడు. ఈ నేపథ్యంలో తెలిసినవాళ్ళు, తెలియనివాళ్ళు ద్రోణాచార్యుల వారిని అనేకరకాలుగా విమర్శించారు. విలువిద్యనేర్పడానికి కానీ అన్య కులస్థులు విలువిద్య నేర్చుకోవడానికి కానీ, వీలులేదని మహారాజు

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ధృతరాష్ట్రుల వారి ఆజ్ఞ. ఆయన ఆజ్ఞ మేరకే ద్రోణాచార్యులవారు నడుచుకున్నారు. చివరికి కురుక్షేత్ర మహాసంగ్రామంలో యుద్ధం చేయడానికి ఇష్టం లేకపోయినా ద్రోణాచార్యుల వారు పాండవుల మీద బాణాల వర్షం కురిపించాడు. కేవలం మహారాజైన ధృతరాష్ట్రుని ఆజ్ఞను పాటించాడు తప్పా, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం కానీ, స్వతంత్రంగా ప్రవర్తించడం కానీ ద్రోణాచార్యులతో సహా మిగిలినవాళ్ళకు కూడా స్వేచ్ఛ లేదు. రాజాజ్ఞను పాటించి తీరవలసిందే. ఇష్టం లేకపోయినా భీష్ముడు కురుక్షేత్ర మహాసంగ్రామంలో తన ప్రతాపాన్ని చూపించాడు. అందరూ ద్రోణాచార్యుల వారిని విమర్శిస్తుంటారు. ఆయన ఉద్దేశ్యపూర్వకంగా ఏకలవ్యుని నిర్విర్యం చేయలేదు. ఇది మహారాజైన ధృతరాష్ట్రుల వారి ఆజ్ఞ. రాజాజ్ఞని అనుసరించి ద్రోణాచార్యుడు ప్రవర్తించాడు. చెప్పిందల్లా చేశాడు. చివరికి తన ప్రియ శిష్యుడైన అర్జున కుమారుని కొడుకు అభిమాన్యుని చావుకు కూడా చాలావరకు ద్రోణాచార్యుల వారే కారణమయ్యారు. ఆనాటి పరిస్థితులు, ఆనాటి రాజాజ్ఞలు ఆ విధంగా ఉండేవి. అన్ని విషయాలు తెలుసుకుని, మన మహర్షులు చెప్పిన మంచి విషయాలలో కొన్నైనా మనం పాటిస్తే మన జీవితం చరితార్థం అవుతుంది.

జాతకాలు – జీవితాలు

ఉచ్ఛస్థితిలో ఉన్న చంద్ర మహర్ధశ

రజనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. ఆమె చాలా అందంగా ఉంటుంది. తల్లిదండ్రులు ఇద్దరూ చిన్నప్పుడే పుష్కరస్నానాలకు వెళ్ళి చనిపోయారు. అప్పటి నుండి తాతాయ్య పరందామయ్య, అమ్మమ్మ అనసూయమ్మ పెంచి పెద్దచేశారు. గారాబంగా పెంచుకున్నారు. రజనీ మంచి తెలివిగల విద్యార్థిని. విద్యార్థిలో బాగా ఎక్కివచ్చింది. ఆమె జాతకంలో రవి నీచస్థితిలో ఉన్నాడు. తాతయ్య అమ్మమ్మ పెళ్ళి సంబంధం చూసి, పెళ్ళిచేశారు. పెళ్ళికుమారుడు రమేష్. అతను కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. రజనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నాగపూర్‌లోనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. అపార్ట్‌మెంట్ అద్దెకు తీసుకున్నారు. ఒక నెలరోజులపాటు కాపురం బాగానే నడిచింది. తర్వాత రమేష్ రోజు తాగి రావడం, రజనీని కొట్టడం చేస్తున్నాడు. వృద్ధులైన తాతయ్యకి, అమ్మమ్మకి ఈ విషయాలు చెప్పి వాళ్ళను బాధపెట్టడం ఇష్టం లేక తాను చాలా సంతోషంగా ఉన్నానని చెప్పేది రజని. పోనుపోను రమేష్ తాగడం, స్నేహితులను కూడా ఇంటికి పిలిచి పేకాడటం, తాగటం నిత్యకృత్యమైపోయింది. సెలవులు పెట్టడం, ఆఫీస్‌కు తాగి రావడం, ఇలా చేస్తున్న రమేష్‌ని కంపెనీ వాళ్ళు ఉద్యోగంలో నుండి తీసేశారు. అప్పటి నుండి రజని దగ్గర డబ్బులు తీసుకోవడం, తాగడం, డబ్బులు ఇవ్వకపోతే రజనిని విచక్షణారహితంగా కొట్టడం చేసేవాడు. ఇంట్లో ఉన్న బంగారపు వస్తువులన్నీ అయిపోయాయి, రమేష్ అమ్మేశాడు, తాగేశాడు. కర్రతీసుకుని, బెల్ట్ తీసుకుని రజనీని తీవ్రంగా హింసిస్తున్నాడు. రజని ఆఫీస్‌లో కొలీగ్ శ్రీనివాస్ . శ్రీనివాస్ రజనీకి బాగా దగ్గరయ్యాడు. రజనీ పడుతున్న కష్టాలు, జీవితం నడుస్తున్న తీరు అన్ని శ్రీనివాస్‌కు చెప్పింది. ఒకరోజు రజనీకి విపరీతమైన జ్వరం వచ్చింది. వారంపాటు మెడికల్ లీవ్ పెట్టింది. ఏమైందోనని శ్రీనివాస్ కంగారుపడి రజనీ ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత మరుసటి రోజు డాక్టర్‌ని తీసుకువచ్చాడు. డాక్టర్ ఇంజక్షన్ చేసి, టాబ్లెట్స్ ఇచ్చాడు. పదిరోజుల తర్వాత కోలుకుంది రజని. ఇదంతా గమనించిన రమేష్ ఆఫీస్‌కు వచ్చి శ్రీనివాస్‌ని ఇష్టం వచ్చినట్లుగా తిట్టి, నాలుగు దెబ్బలు కొట్టి వెళ్ళాడు. మా ఇంటి చాయలోకి వస్తే నీ ప్రాణం తీస్తానని వార్నింగ్ ఇచ్చాడు. రజనీ, శ్రీనివాస్ ఒక నిర్ణయానికి వచ్చారు. వాళ్ళ ఊరు వెళ్ళి తాతయ్య, అమ్మమ్మకు జరిగిన విషయాలన్నీ చెప్పారు. రమేష్‌తో విడాకులు తీసుకుని శ్రీనివాస్‌ని పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. తాతయ్య, అమ్మమ్మలు సంతోషంగా ఒప్పుకున్నారు. ఎక్కడున్నా నువ్వు సంతోషంగా ఉంటే మాకు అదే చాలు అన్నారు. రమేష్‌తో డైవర్స్ తీసుకుంది. నిరాడంబరంగా శ్రీనివాస్‌తో వివాహం జరిగిపోయింది. రమేష్ మీ ఇద్దరు ఎలా కాపురం చేస్తారో, మీ ఇద్దరు ఎలా సంతోషంగా ఉంటారో చూస్తానని బెదిరించి వెళ్ళాడు. శ్రీనివాస్, రజని స్కూటర్ మీద వెళ్తుంటే చిల్లరపోరగాళ్ళతో రాళ్ళు వేయించేవాడు. రాత్రిపూట కుళ్ళిపోయిన కోడిగుడ్లు, కుళ్లిపోయిన టమాటాలు వాళ్ళ అపార్ట్‌మెంట్ మీద వేయించేవాడు. సినిమాకు వెళ్ళి వదిలి పెట్టడం లేదు. పక్క సీట్లలలో రౌడీలను, కేడీలను కూర్చోబెట్టి వీళ్ళను నానాహింస పెట్టేవాడు. ఆ న్యూసెన్స్ తట్టుకోలేక సినిమా చూడకుండానే ఇంటికి వచ్చిన రోజులు అనేకం. వీళ్ళిద్దరి గురించి పాంప్లెట్స్ వేయడం., వీళ్ళిద్దరి ఫోటోలు వేసి, పట్టించిన వారికి పదిలక్షలు, ఆచూకి తెలిపిన వారికి ఐదులక్షల, వేలాది పాంప్లెట్స్ ప్రింట్ చేయించి, ఊరు ఊరంతా పంపిణి చేసేవాడు. ప్రతివాళ్ళు వీళ్ళిద్దరూ స్కూటర్ మీద వెళ్తుంటే వింతగా చూస్తున్నారు. వాళ్ళు ఎందుకు వింతగా చూస్తున్నారో వీళ్ళకు అర్థం కావడం లేదు. రెండు రోజులు గడిచక అసలు విషయం తెలిసింది. ఇకి లాభం లేదు. ఊరు నుండి వెళ్ళి ఎక్కడోచోట ఉద్యోగం చేసుకుని బ్రతుకుదామని నిర్ణయించుకున్నారు. శ్రీనివాస్ జాతకంలో బుధ మహర్ధశ, రజనీ జాతకంలో నీచస్థితిలో ఉన్న రవి మహర్ధశ నడుస్తోంది. వీళ్ళిద్దరినీ ఎలాగైనా చంపాలని రమేష్ నిశ్చయించుకున్నాడు. జీపుతో స్కూటర్‌ని గుద్ది చంపాలని ప్లాన్ చేసుకున్నాడు. రమేష్ జాతకంలో గురు మహర్ధశ అయిపోయి శని మహర్ధశ ప్రారంభమైంది. రజనీ శ్రీనివాస్ స్కూటర్ మీద చాలా వేగంగా వెళు న్నారు. వెనకనే నలుగురు స్నేహితులతో తప్పతాగి జీపు నడుపుతున్నాడు రమేష్. స్కూటర్ చాలా సమీపంగా వచ్చింది జీపు. ఇక కొద్దినిమిషాల్లో జీపు స్కూటర్‌ని గుద్దే దారిలో వస్తుంది. రమేష్ పట్టుదలగా వేగంగా నడపుతున్నాడు జీపు. జీపు స్కూటర్‌ని గుద్దే సమయంలో ఎదురుగుండా వస్తున్న ఆర్.టి.సి. బస్సును చూసి శ్రీనివాస్ స్కూటర్‌ని బాగా పక్కకు తీశాడు. ఎందుకంటే ఆర్.టి.సి బస్సు చాలా వేగంగా వస్తుంది. ఈ స్కూటర్‌ని గుద్దే సమయంలో జీపుకు ఆర్,టి.సి. బస్సు అడ్డం వచ్చింది. బస్సు కూడా వేగంగానే వస్తుంది. ఆర్.టి.సి. బస్సు వచ్చి క్షణాల్లో జీపును గుద్దుకుంది. జీపు నాలుగు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న గోతిలోపడింది. క్షణాల్లో జనం పోగయ్యారు. కోలాహలం, గందరగోళం పోలీసులు వచ్చారు. జీపులో ఉన్న వాళ్ళందరినీ బయటకు తీశారు. ఒక్కరూ కూడా బ్రతికిలేరు,.. రమేష్‌తో సహా మిగిలిన వాళ్ళందరూ చనిపోయారు. మహాదేవుడు సమన్యాయాన్ని ఇస్తాడని జ్యోతిష్యశాస్త్రంలో రచించిన విషయం మనందరికీ తెలిసింది. రజీని శ్రీనివాస్‌తో బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇనీరగ్ పనిచేస్తూ సౌఖ్యంగా ఉంది. రజనీ జాతకంలో నీచస్థితిలో ఉన్న రవి మహర్దశ పోయి, ఉచ్చస్థితిలో ఉన్న చంద్రమహర్ధశ ప్రారంభమైంది. శ్రీనివాస్ జాతకంలో బుధ మహర్ధశ చాలా బలంగా ఉంది. ఏ పరిస్థితులు ఎలా ఉన్నా గ్రహగతులను అనుసరించే ఫలితాలు వస్తాయన్న విషయం మరోసారి రుజువైంది.

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నహుష భ్రష్టత

నహుషుడు కఠోరమైనటువంటి తపస్సు చేశాడు. ఆ తపస్సుకు ఫలితంగా బ్రహ్మదేవుడు నహుషుడిని ఇంద్రుడిగా నియమిస్తాడు. నహుషుడు ఇంద్రపదవి స్వీకరిస్తాడు. ఇంద్రపదవితో పాటు అంతకుముందున్న ఇంద్రుడి భార్య నాకేచెందాలని పట్టుబట్టాడు. మహర్షులు, పెద్దలు అందరూ చెప్పారు. ఇది మంచిపని కాదు, ఈ రకమైనటువంటి విపరీతమైన కోరికలు మంచికి దారితీయవు, నీ పద్ధతి మార్చుకోవాలి అని అందరూ చెప్పారు. అంతకు ముందున్న ఇంద్రుడి భార్య శచీదేవి నా స్వంతమే అని మొండిపట్టుబట్టాడు. శచీదేవి ఆందోళనకు గురైంది. శచీదేవిని నహుషుడు ఇబ్బందులపాలు చేస్తున్నాడు. నువ్వు నా స్వంతం, ఇంద్రపదవితో పాటు నిన్ను కూడా స్వీకరించే అధికారం నాకుంది అని మన్మథవ్యామోహంతో ప్రవర్తిస్తున్నాడు. ఇది ముక్కోడి దేతవలందరికీ కూడా తలనొప్పిగా పరిణమించింది. ఎంతచెప్పినా నహుషుడు వినట్లేదు. పరస్త్రీ వ్యామోహంలో ఉన్నాడు. ఆ సందర్భంగా శచీదేవి దేవతలకు గురువైనటువంటి బృహస్పతిని ఈ గండం తప్పించే మార్గం చెప్పమని వేడుకుంది. అందుకు బృహస్పతి చెప్పాడు. తల్లీ కామాతురాణాం నభయం – నలజ్జ. కామాంధకారంలో ఉన్నవాళ్ళకి సిగ్గులజ్జ వావివరుసలు ఉండవు. ఇప్పుడు నహుషుడు కూడా ఇలా ప్రవర్తిస్తున్నాడు. వ్యామోహంలో ఉన్న నహుషుడు నిన్ను వదిలిపెట్టడు. కనుక నువ్వే నహుషుడిని ఆహ్వానించు. బ్రహ్మపల్లకిపై వస్తే నిన్ను స్వీకరిస్తానని చెప్పు. బ్రహ్మపల్లకి అంటే సప్తరుషులు మోసేటువంటి పల్లకి. బృహస్పతి సలహాను అనుసరించి శచీదేవి బ్రహ్మపల్లకిపై వస్తే నిన్ను స్వీకరిస్తానని నహుషుడికి వర్తమానం పంపింది. పదవీగర్వంతో ఉన్న నహుషుడికి బ్రహ్మపల్లకిలో కూర్చునే అర్హత ఉందా ? లేదా అని కూడా ఆలోచన చేయక బ్రహ్మపల్లకిపై వస్తానని కబురుపెట్టాడు శచీదేవికి. సప్తఋషులు ఇంద్రపదవిలో ఉన్న నహుషుడి మాటను ఆమోదించవలసి వచ్చింది. సప్తఋషులు పల్లకి మోస్తుండగా నహుషుడు శచీదేవిని తొందరగా కలవాలి అనే కామోద్రేకంతో పల్లకిని మోస్తున్న ఋషులకి సర్ప సర్ప అంటూ వేదిస్తున్నాడు. ఇక్కడ సర్ప అంటే వేగంగా వెళ్ళండి వేగంగా వెళ్ళండి అని అర్థం. చేసేది లేక నహుషుడి ఆజ్ఞను గౌరవించి, పల్లకిని త్వరితగతిన మోస్తున్నారు. అదే సమయంలో సర్ప సర్ప అని కేకలు పెడుతూ రథాన్ని మోయలేక మోస్తున్న విశ్వామిత్రుడిని కాలితో ఒక తన్ను తన్ని సర్ప అన్నాడు. విశ్వామిత్రుడికి కోపం వచ్చింది. వెంటనే తథాస్తు సర్పభు అన్నాడు. నహుషుడు అప్పటికప్పుడు కొండచిలువగా మారిపోయాడు. బ్రహ్మపల్లకి నుంచి కిందపడి ఒక మహారణ్యం మధ్యలో పడ్డాడు. పదవీ పోయింది, పరువూ పోయింది, చివరికి పళ్ళు లేనటువంటి సర్పంగా మారి ఇంద్రసింహాసనం మీద కూర్చోవలసిన నహుషుడు కీకారణ్యంలో ఒంటరిగా పడిపోయాడు. పరస్త్రీ వ్యామోహం ఎన్నో అనర్థాలకు కారణమవుతుందని, ఎన్నో సంఘటనలు నిరూపించాయి. భ్రష్టత్వానికి పరాకాష్ట నహుషుడు. అందుకే ఎవరైనా దుర్మార్గుడు కష్టాలపాలైతేనో, చనిపోతేనో వాడు నహుషభ్రష్టత పట్టాడ్రా అని అంటారు మన పెద్దలు. ఏమైనా బృహస్పతి (గురువు) బృహస్పతే. ఆయన ఇదంతా ఊహించే శచీదేవికి బ్రహ్మపల్లకి మీద రమ్మనమని వ్యూహాత్మకమైన ఎత్తుగడను ఉపదేశించాడు.

రోగిష్టి ప్రపంచం - దిక్కుమాలిన కరోన

అకాల వర్షాల వల్ల జలబీభత్సాల వల్ల రకరకాల తుఫాన్‌ల వల్ల ఎన్నోవిధాలుగా మనం నష్టపోతున్నాము. మోయలేనంత బరువు హాస్పటల్స్ బిల్స్. ఇవి చెల్లించడానికి కొంప గూడు అమ్ముకున్నవాళ్ళు చాలామంది ఉన్నారు. ఏ వర్గం వాళ్ళు కూడా సంతృప్తికరంగా లేరు. ఎవరి ఇబ్బందులు వాళ్ళకు ఉన్నాయి. ఇక బాధల గురించి, సినిమా కష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రతివాళ్ళకి సినీకరోనా కష్టాలు కర్ణుడి శాపాలు. ఇలాంటివే నేటి సమాజంలోనూ, ప్రపంచంలోనూ గోచరిస్తున్నాయి. దీనికి కారణం ఏమిటంటే గోవధ ఎక్కువ కావడం, ఆవు మాంసాన్ని విదేశాలలో అమ్ముకోవడం, ఇలాంటివి కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయి. పశుసంపద చాలాచాలా తగ్గిపోతుంది. ఈ రకమైనటువంటి ఆవురక్తంతో తడిసిపోయిన ఈ భూమిమీద దేవతలు నివసించరు. రాక్షసులు, దుష్టశక్తులు మాత్రం ఈ భూమిలో పదిలంగా ఉంటాయి. సమస్త అరిష్టాలకు కారణం గోవధ. ఇలాంటి గో అపచారం వల్ల కరోనా వైరస్‌లు, ఒమిక్రాన్ వైరస్‌లు ఇలాంటివి అన్నికూడా సంప్రాప్తిస్తున్నాయి. ఎక్కడైతే గోవులు, స్త్రీలు పూజింపబడతారో, గౌరవింపబడతారో, పూజలు స్వీకరించ గలుగుతారో అక్కడ దేవతలు ఆనందంతో నృత్యం చేస్తారు. సమాజ అభివృద్ధి బాగుంటుంది. ప్రతివాళ్ళు గో సేవ చేయాలి. పరస్త్రీలను గౌరవించాలి. అదేవిధంగా సమాజ శ్రేయస్సుకు రకరకాలుగా పాటుపడేవాళ్ళకు తగిన గౌరవం, ఆర్థికసహాయం చేయాతనివ్వటం చెప్పదగినటువంటి సూచన. లయకారకుడైనటువంటి పరమేశ్వరుడు పశుపతి అనగా అన్నిరకాల పశువులకి ఆయనే అధిపతి. ఈ విషయం గుర్తుంచుకోవడం చాలా అవసరం.

కాశ్మీర్ లోయ

మనకు ఊహ తెలిసినప్పటి నుండి కాశ్మీర్‌లో అప్రశాంతవాతావరణం నెలకొంది. ఎన్నిరకాలుగా ప్రయత్నం చేసినా కాశ్మీర్ లోయలో ప్రశాంతమైన వాతావరణమే లేదు. జమ్మూకాశ్మీర్ దురదృష్టానికి ప్రతీకలుగా ఉన్నట్లుగా పరిస్థితులు గోచరిస్తున్నాయి. దీనికి కారణం ఏమిటి ? రకరకాల వ్యక్తులు, వివిధరంగాల ప్రముఖులు, వాళ్ళకు సంబంధించిన అభిప్రాయాల్ని విశ్లేషణ తెలియజేస్తారు. ఇక జ్యోతిష్యశాస్త్రరీత్యా గమనించవలసిన అంశం ఏమిటంటే జనమేజయ మహారాజు సర్పయాగం చేశాడు. అందులో ప్రధానమైనటువంటి వేదపండితులు కాశ్మీరిపండిత్‌లే. కాశ్మీర్ నుంచి అనేక వేలమంది బ్రాహ్మణులు జనమేజయ మహారాజు ఆహ్వానం మేరకు వచ్చారు. అదేవిధంగా బీహార్ రాష్ట్రంలో ఉన్నటువంటి బ్రాహ్మణులను కూడా జనమేజయ మహారాజు ఆహ్వానం మేరకు వచ్చి సర్పయాగం చేశారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మొదలగుచోట్ల ఉన్నటువంటి బ్రాహ్మణులకు కూడా ఈ సర్పయాగం చేయడానికి జనమేజయ మహారాజు నుండి ఆహ్వానం అందింది. అయితే ప్రతికూలమైన వాతావరణపరిస్థితుల వల్ల, వానలు, వరదలు ఉప్పొంగుతున్న కారణం వల్ల వీళ్ళు వెళ్ళడానికి పరిస్థతులు అనుకూలించలేదు. ఉత్తరప్రదేశ్ నుండి ఎవరూ వెళ్ళలేదు. వాళ్ళకు ఆహ్వానాలు అందలేదు. పంజాబ్ నుండి కొంతమంది పండితులు ఈ సర్పయాగానికి వచ్చారని, ఇందులో పాల్గొన్నారని మహాభారత

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

విశ్లేషణ చేసిన కొంతమంది పరిశోధకులు తెలియజేశారు. ఆస్తీక మహర్షి వచ్చి సర్పయాగాన్ని ఆపించాడు. మహామంత్రా నుష్ఠాపరుడైన కశ్యపుడు తక్షకుడి మాటలు విని తక్షకుడి ఇచ్చినటువంటి భూరి దక్షిణలను స్వీకరించి పరీక్షిత్ మహారాజును రక్షించడానికి తన మంత్రబలాన్ని ఉపయోగించలేదు. తక్షకుడి ద్వారా ప్రయోజనాలు పొంది వెనక్కి వెళ్ళిపోతాడు. దాంతో కశ్యపుని మీద ఎన్నోరకాలైనటువంటి విమర్శలు రావడం వేంకటేశ్వరస్వామి వారి పుష్కరణిలో స్నానం చేసి, పాపపరిహారం చేసుకున్నాడని కొంతమంది విశ్లేషించారు. వీటిల్లో నిక్షిప్తాలు ఉన్నాయో ? ప్రక్షిప్తాలు ఉన్నాయో ? అనే విషయాలు పక్కనపెట్టి వాస్తవంగా జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే ఆస్తీక గోత్రం వాళ్ళకి కశ్యప గోత్రం గలవారికి సర్పదోషం వర్తించట్లేదు. పైగా ఆ దశలు వచ్చినప్పుడు వీళ్ళు మంచి యోగాన్ని పొందగలుగుతున్నారు. కాశ్మీరి పండితులు ఆస్తులు కోల్పోయారు, స్థిరత్వం, నివాసం కోల్పోయారు. సమస్తం కోల్పోయి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అదేవిధంగా బీహార్‌లో పండితుల ప్రాభవం చాలా వరకు తగ్గిపోయింది. అందుకే జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి ఎక్కువగా అరిష్టాలు వచ్చి పడ్తున్నాయి. ఇది తిరుగులేనటువంటి సామూహిక సర్పదోషం. కాశ్మీర్‌లో ఎప్పటికీ ప్రశాంత వాతావరణం ఏర్పడదు. ప్రశాంతమైన వాతావరణం కోసం ఎన్నిరకాల చర్యలు తీసుకున్నా దానివల్ల చెప్పుకోదగిన ప్రయోజనాలు ఉండవు.

కొంపదీసిన ప్రోత్సాహం

చాలా సంవత్సరాల క్రితం ఒక అగ్రహారంలో వేదవ్యాసుడు అనే వేదపండితుడు ఉన్నాడు. ఈ పండితుడు ప్రతిరోజూ సాయంత్రం పూట వేదపారాయణ చేసేవాడు. వీళ్ళ ఇంటిపక్కనే ఉన్నటువంటి దంపతులు గోడమీద కూర్చొని ఈ వేదపారాయణ శ్రద్ధగా వినేవాళ్ళు. వాళ్ళు వింటున్నారన్న ఉత్సాహంతో ప్రతిరోజూ వేదపారాయణ చేసేవాడు. ఆ వేదపారాయణ అపస్వరాలతో ఉండేది. వేదం చదవడానికి అవసరమైన స్వరం కానీ, ఇతరత్ర ఉన్నటువంటి వేదప్రామాణిక విషయాలను పాటించకుండా ప్రతిరోజూ అపస్వరంతో పారాయణ చేసేవాడు. ఈ దంపతులు ఆ వేదపారాయణ బాగా వినేవాళ్ళు. వాళ్ళు రోజూ ఇదొక కార్యక్రమంగా పెట్టుకున్నారు. కొన్నాళ్ళకు వేదవ్యాసుడు కాలం చేశాడు. మరికొన్నాళ్ళకు ఆ దంపతులు కూడా కాలం చేశారు. యమభటులు ఈ వేదవ్యాసుడిని ఆ దంపతుల్ని యమధర్మరాజు ముందు ప్రవేశపెట్టారు. చిత్రగుప్తుడు చెప్పిన అన్ని విషయాలు విని, యమధర్మరాజు ఈ వేదవ్యాసుడికి ఒక సంవత్సరం నరకప్రాప్తి, ఈ దంపతులకు మూడు సంవత్సరాల నరకప్రాప్తి శిక్ష విధించాడు. చిత్రగుప్తుడు యమధర్మరాజు పొరపాటు పడ్డాడేమోనని భావించి జరిగిన విషయమంతా వివరంగా చెప్పాడు. అపస్వరంతో వేదపారాయణ చేసింది వేదవ్యాసుడనే పండితుడు, ఆ దంపతులు వేదపారాయణ చేయలేదు, వేదపారాయణ జరుగుతున్న సమయంలో అక్కడ ఉండి, విన్నారు అని స్పష్టంగా తెలియజేశాడు. దానికి సమాధానం చెబుతూ యమధర్మరాజు చిత్రగుప్త ఈ వేదవ్యాసుడు అపస్వరంతో వేదపారాయణ చేయడం చాలా తప్పు. కానీ ఇక్కడ గమనించవలసిన ప్రధానమైన విషయం ఏమిటంటే ఆ దంపతులు ఈ వేదపారాయణ విని ప్రోత్సహించారు. వాళ్ళు ప్రోత్సహించకపోతే లేక వాళ్ళు వేదపారాయణ ఆలకించకపోతే వేదవ్యాసుడు అపస్వర వేదపారాయణ చేసేవాడే కాదు. దీనికి ప్రధానమైన బాధ్యత ప్రోత్సహించినటువంటి ఈ దంపతులదే. తప్పు చేయడం కన్నా, ఆ తప్పుని సమర్థించడం, ప్రోత్సహించడం మరింత పాపం. అందుకే వాళ్ళకు మూడేళ్ళు నరకప్రాప్తి, ఈ వేదవ్యాసుడికి ఒక సంవత్సరం నరకప్రాప్తి విధించాను. నేను అన్ని విని జాగ్రత్తగా ఆలోచన చేసి, శిక్ష వేసాను అని చెప్పాడు యమధర్మరాజుల వారు.

అర్జునుడి సందేహం

కురుక్షేత్ర మహాసంగ్రామంలో భీకరమైన పోరు జరుగుతుంది. అర్జునుడి పరాక్రమానికి ఎదురునిలిచే వాళ్ళే లేకపోయారు. మరోవైపు భీముడు శత్రుసైన్యాన్ని పచ్చడి పచ్చడి చేస్తున్నారు. అర్జునుడు బాణం వేసిన దిక్కున శత్రువర్గం చిన్నాభిన్నం అవుతున్నారు. అర్జునుడు పట్టుదలతో ప్రతీకారంతో పడినటువంటి కష్టాలన్నింటినీ నెమరు వేసుకుంటూ విజయం వైపు ప్రయాణించడానికి తన పరాక్రమాన్ని అంతా ఉపయోగిస్తున్నాడు. కృష్ణ పరమాత్మ విజయసారథిగా తన యొక్క ధర్మాన్ని సక్రమంగా అద్భుతంగా నిర్వహిస్తున్నాడు. అర్జునుడికి సంగ్రామం మొదలుపెట్టిన రోజు నుండి ఒక విషయం అర్థంకాకుండా పోయింది. తన మనసులో ఉన్న సందేహాన్ని తీరిగ్గా ఉన్నప్పుడు కృష్ణపరమాత్మతో చెప్పాడు. బావ నేను ఏ దిక్కున బాణం వేస్తే పదిమంది చనిపోవాల్సిన చోట వెయ్యిమంది చనిపోతున్నారు. బాణం వేసిన ప్రతీదిక్కు శవాల గుట్ట అవుతుంది. నా రథానికి ముందు భాగంలో పొడవాటి నీడ కనబడుతుంది. ఆ నీడలో జడలు ధరించిన నీడ కనబడుతోంది. ఆ నీడ పడుతున్నంత సేపు నా పరాక్రమానికి ఎదురు లేకుండా పోతుంది. మళ్ళీ సూర్యాస్తమయం అయి యుద్ధం ముగిసాక మళ్ళీ ఆ నీడ కనబడడం లేదు. మళ్ళీ యుద్ధం ప్రారంభం కాగానే ఆ నీడ కనబడుతోంది. ఇదేదో నా ఆలోచనలకు అర్థం కావడం లేదు. దీనికి సమాధానం నువ్వే చెప్పాలి అన్నాడు అర్జునుడు. చెప్పడానికి ఇది సందర్భం కాదు సమయం వచ్చినప్పుడు చెప్తానని కృష్ణపరమాత్మ సెలవిచ్చాడు. కురుక్షేత్ర మహాసంగ్రామం అయిపోయింది, కృష్ణపరమాత్మ కాస్త కుదుటగా కూర్చున్నప్పుడు అర్జునుడు వెళ్ళి ఈ నీడ విషయమై అడిగాడు. అర్జున అది నీడ కాదు. ప్రచండమైనటువంటి మృత్యువు. ఆ నీడలో నీకు కనబడుతున్న జడలు పరమేశ్వరుడివి. లయకారకుడైన ఈశ్వరుడు నీకు సహకరించాడు. నిన్ను ఆశీర్వదించాడు. నీవు వేసే ప్రతి బాణంలోనూ రుద్రశక్తి నిక్షిప్తమై శత్రువులను పీనుగుల పెంటగా మార్చింది. అప్రతీతమైన పరమేశ్వరుని సంకల్పం ముందు ఏదీ నిలవలేదు. ఇవన్నీ ఊహించే ఆ పరమేశ్వరుడు నీకు పాశుపతాన్ని ప్రసాదించాడు. పాశుపతమంటే తిరుగులేన అస్త్రం. వాయువేగ మనోవేగాలతో వెళ్ళి శత్రువుల్ని ఖండిస్తుంది. కనుక ఈ యుద్ధమంతా కూడా ఈశ్వర మాయ వల్ల జరిగింది. శివసంకల్పం వల్ల కౌరవులు వాళ్ళకు తోడుగా వచ్చిన సేనలు, ఒక్కడంటే ఒక్కడూ లేకుండా ప్రాణాలు విడిచారు. శివానుగ్రహం కలిగిన వాడివి నీ జన్మధన్యం అన్నాడు. అందరి అనుగ్రహానికి కారణం నువ్వే కదా అని అర్జునుడు కృష్ణుడి రెండు కాళ్ళు గట్టిగా పట్టుకుని నమస్కరించాడు.

వీరఖడ్గము

దీనిని స్త్రీపురుషులు ఇద్దరూ ధరించవచ్చు. నరదృష్టి, బంధుఘోష, గాలి, ధూళి, మంత్రప్రయోగాలు, రాకుండా అడ్డుపడుతుంది. ఉద్యోగప్రాప్తి, ప్రమోషన్స్ కలిసివస్తాయి. అప్పుల బాధనుండి బయటపడతారు. ఈ రుద్రఖడ్గాన్ని రుద్రపాశుపతంతో సంప్రాతార్ఘ్య చేస్తారు. దీనిని ధరించడం వల్ల మీరు అనుకున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు. నష్టపోయినటువంటి ఆస్తులను తిరిగి కొనుగోలు చేయగలుగుతారు. దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారమవుతాయి. ఇది ధరించడం సర్వదా శుభప్రదం.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



2022-2023 లో మేషరాశి ఫలితములు

ఆదాయం - 14	వ్యయం - 14	రాజ - 03	అవ - 06

అశ్వని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు. "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

మేషరాశి వారికి ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం బాగున్నాయి. ఈ రాశివారికి గురుబలం బాగుంది. కష్టానికి తగినటువంటి ప్రతిఫలం, గుర్తింపు లభిస్తుంది. వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరిస్తారు. ఉద్యోగసంబంధమైన విషయాలలో మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. నూతన వాహనాన్ని కొనుగోలు చేస్తారు. పురాతన విద్యల వల్ల (అనగా జ్యోతిష్యం మొదలగునవి) మీకు మేలు చేకూరుతుంది. మేషరాస్యాధిపతియైన కుజుడు బిందుప్రస్తార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి అత్యంత బలంగా ఉన్నాడు. ఇది ఈ రాశి వారికి ఎంతగానో ఉపకారం కలిగించే అంశం. సర్వాష్టకవర్గుని కూడా పరిశీలించడం జరిగింది. నిష్కారణంగా కొంతమంది వ్యక్తులతో విభేదాలు ఏర్పడుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. గృహసంబంధమైన పనులు కలిసివస్తాయి. గృహంలో మార్పులు చేర్పులు జరుగుతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న శుభకార్యాల విషయంలో, పెళ్ళి విషయంలో కొంత ఆందోళన ఏర్పడుతుంది. భృగుపాశుపత హోమం చేయించి, అరటిచెట్టు వివాహం జరిపించండి. ఇందువల్ల వివాహాది శుభకార్యాలు ఒక కొలిక్కి వస్తాయి. విదేశీయాన సంబంధిత విషయాలు సానుకూలపడతాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించబడతాయి. సమాజంలో మీ పరపతి పెరుగుతుంది. మీ స్థాయిని అంతస్తుని అభివృద్ధి చేసుకోగలుగుతారు. శుభకార్యాల విషయంలో మీ మాటే నెగ్గించుకుంటారు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. ఆరోగ్యవృద్ధి కోసం చేసే నూతన విధానాలు, మంచి ఫలితాలను ఇస్తాయి. స్వయంకృతాపరాధాల వల్ల కొంత ఇబ్బందిపడతారు. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. కొంతమంది పాతభాగస్వాములకు ఉద్వాసన చెప్పి కొత్త భాగస్వాములను చేర్చుకుంటారు. అంతర్గత రాజకీయల కారణంగా ఒకరికి తెలియకుండా మరొకరికి ఆర్థిక సహాయం చేస్తారు. ముఖ్యమైన ప్రయాణాలు, దూరప్రయాణాలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ప్రజా జీవితంలో విశేష ప్రభావం చూపే అంశాలను చలనచిత్ర విషయాలు, రాజకీయాలు వీటిని మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. రాని బాకీలు, మీరు చెల్లించాల్సిన డబ్బులు వివాదస్పదం అవుతాయి. మధ్యవర్తి పంచనామాల వల్ల కొద్దిపాటి లాభాలతో మీరు బయటపడతారు. ఒకచోట నష్టపోయినా భగవంతుని దయ వల్ల మరోచోట లాభపడతారు. సివిల్, క్రిమినల్ కేసులలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థలు, అనాథ ఆశ్రమాలు పురోగమనంలో వుంటాయి. పేరుప్రతిష్ఠలు, దూరప్రాంతాల నుండి ఆర్థికసహాయం లభిస్తాయి. విద్యార్థినీవిద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారు. నిత్యం సరస్వతీ తిలకం ధరించి, జ్ఞానచూర్ణాన్ని సేవించాలి. ఇందువల్ల జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతుంది. అవివాహితులైన వారికి వివాహకాలం. స్త్రీలతో వైరానికి ముందుకు దూకవద్దు. వీలైనంత సంయమనం పాటించండి. వీలైనంతవరకు వివాదాలకు, వివాదస్పద చర్చలకు దూరంగా వుండండి. అనువంశిక ఆస్తుల విషయమై డాక్యుమెంట్స్‌లో ఉన్న విషయాలు అస్పష్టంగా ఉండటంతో విభేదాలకు వివాదాలకు దారితీస్తుంది. డాక్యుమెంట్స్‌లో స్పష్టత ఉండదు. చెవి, ముక్కు, గొంతుల సంబంధమైన అనారోగ్యాలు ఇబ్బందులు రావచ్చు. మధ్యమధ్యలో వైరల్ జ్వరాలు ఇబ్బంది పెడతాయి. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. వ్యాపార వ్యవహారాలలో అయినవాళ్ళను, బంధువులను దూరంగా ఉంచి సరైన నిర్ణయం తీసుకుంటారు. చాలా సందర్భాలలో సరియైన సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆర్థిక ప్రయోజనాలను, బంధుత్వాలను వేరువేరుగా చూస్తారు. ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఆప్యాయతలు, పరిచయాలు, స్నేహాలు ఇవి ధనం ముందు పనిచేయవని తెలుసుకుంటారు. ప్రతి విషయము ధనంతో ముడిపడి ఉందని తెలుసుకొని జాగ్రత్తగా వ్యవహరిస్తారు. అధికారులతో మంతనాలు, రాజకీయ పైరవీలు లాభిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలకు అధికంగా ధనం ఖర్చు చేయవలసిన పరిస్థితి వస్తుంది. మీ పెద్దలపరంగా ఆర్థికలబ్ధి చేకూరుతుంది. వ్యాపారపరంగా చేసిన మార్పుల వలన మంచి ఫలితాలు వస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలపైన కొంతమంది వ్యక్తులు చెడుప్రచారం చేస్తారు, పిటీషన్లు పెడతారు. అపనిందలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. మీ సమర్థతను నిరూపించుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. సంతానాన్ని చదువులకోసం విదేశాలకు పంపించే ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకురుణాలు లభిస్తాయి. ఆకర్షణీయమైన స్కీమ్స్ వల్ల, స్కీమ్స్‌లో చేరడంవల్ల చిట్టీలు కట్టడం వల్ల నష్టపోతారు. ప్రైవేటు ఆర్థిక సంస్థలలో పెట్టిన డబ్బు పోతుంది. ధనాన్ని తిరిగి తెచ్చుకునే ప్రయత్నాలు ఫలించవు. మీ స్నేహితులు, సన్నిహితులు రాజకీయ పదవులకోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తారు. మీ వంతు సహాయం మీరు అందిస్తారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలలో పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ప్రతివిషయంలోనూ, ప్రతి రంగంలోనూ గట్టి పోటీ ఉంటుంది. దానిని విజయవంతంగా ఎదుర్కొంటారు. రియల్ ఎస్టేట్ మరియు ఆహారధాన్యాల వ్యాపారం బాగుంటుంది. వ్యవసాయసంబంధమైన విషయాలు, లాభాలు కొంత అయోమయంగా ఉంటాయి. సహోదరసహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బలపడతాయి. సంతానానికి సంబంధించి వివాహ ప్రయత్నాలు ఆకస్మికంగా లాభిస్తాయి. ఈ రాశిలో జన్మించిన వారికి మంచి సంబంధం కుదురుతుంది. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. కొన్నాళ్ళు ఉద్యోగంలో అసంతృప్తి వాతావరణం నెలకొంటుంది. కార్యాలయంలో మీ పనితీరు చాలామందికి నచ్చదు. ఉద్యోగం చేయడం కత్తిమీద సాముగా తయారవుతుంది. మీరు చేసే పని ఒకరికి మంచి అనిపిస్తే, పదిమందికి చెడు అనిపిస్తుంది. పూజలలో సుగంధసిద్ధగంధాక్షితలను ఉపయోగించండి. ఇవి సర్వదేవతా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ప్రీతికరమైనవి. కష్టపడి సాధించుకున్న పదవి మానసిక అశాంతికి కారణమవుతుంది. సర్వీస్‌లో వివాదాస్పద వ్యక్తిగా మిగలకుండా ఉండటానికి కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. మీడియాపరంగా చికాకులు రావచ్చు, కోపాన్ని అదుపులో ఉంచుకోవడం మంచిది. స్త్రీలతో వివాదాస్పద అంశాల సర్దుబాటుకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ఎన్నడూ లేనంత ఉత్సాహంగా పాల్గొంటారు. ప్రత్యర్థులలో ఐకమత్యం లేకపోవడం మీకు లాభిస్తుంది. ఇతరులపై మీరు చేసే ఆరోపణలకు సంబంధించిన విషయాల తాలూకు సాక్ష్యాధారాలు ఏమీ ఉండవు. అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగానే పరిస్థితులు ఉంటాయి. రెండు నెలలు ఇంట్లో ఐకమత్యం లోపిస్తుంది. జల, వాయువు, ఆహార కాలుష్యం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. ఊహలు, అపోహలు ప్రక్కనపెట్టి నిజజీవితంలో బ్రతకడం చెప్పదగినటివంటి సూచన. ఇంటి కొనుగోలు విషయంలో ఆచితూచి అడుగు వేయండి. చేతివృత్తి పనివారికి, హోల్‌సేల్ వ్యాపారం చేసేవారికి, నిర్మాణరంగ పనులు చేసేవారికి కాలం అనుకూలంగా వుంది. నూతన బ్యాంకు ఖాతాలు తెరుస్తారు. ఇతరులు మీకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యే పరిస్థితి గోచరిస్తుంది. మీ హితవు కోరే పెద్దలను, ఆత్మీయులను దూరం చేసుకోవద్దు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. హోమియోపతి, ఆయుర్వేదం వైద్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. ప్రయాణాలలో వస్తు భద్రత గురించి, దొంగల భయం గురించి గట్టి జాగ్రత్తలు తీసుకోండి. అనవసరమైన వివాదాలతో కాలయాపన చేసే మీ వాళ్ళను సరైన దారిలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. భూమి సంబంధమైన విషయాలు మీకు అనుకూలంగా మారడం వల్ల మీ సొంతవారికి, తోటివారికి అసూయ పెరుగుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు బాగుంటాయి. మీరు చేయాలనుకునే కార్యక్రమాలు వెంటనే అమలు చేయండి. రహస్య చర్చలు, సంభాషణలు ఉపయోగపడతాయి. కాలయాపన చేయకుండా అనుకున్న కార్యక్రమాల్ని వెనువెంటనే అమలు చేయండి. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగంలో బదిలీ కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ పలుకుబడివల్ల మీకు టెండర్లు వస్తాయి. మీరు అందలం ఎక్కించిన రాజకీయ నాయకులు, మీ ద్వారా ఉద్యోగం పొందినవాళ్ళు ఎవరైతే ఉన్నారో వాళ్ళ వల్ల మీకు ఇబ్బందులు కలుగుతాయి, జాగ్రత్త వహించండి. ఎన్నో అవకాశాలు మీకు కలసివస్తాయి. ఏది మంచిదో ఎంచుకుంటే ఎక్కువగా లాభపడతారు. జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోండి. ఓర్పు, నేర్పు, సహనంతో అందరితో కలిసి పనిచేసే ధోరణి అవలంభిస్తారు. ప్రజా సంబంధాలు పెంచుకుంటారు. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ మొదలయిన వాటి భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సమేతంగా పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రదేశాలను శ్రమించి దర్శించుకుంటారు. అవసరమైన సమాచారం కొరకు ఎక్కువ ధనాన్ని, పరిచయాలను ఉపయోగిస్తారు. ఒప్పందాలు, ఒడంబడికలు, తొందరగా పూర్తిచేయటమే మంచిది. ఆలస్యం చేస్తే మీ ప్రయోజనాలకు ఇబ్బంది కలుగవచ్చు. మీ ఇంటి ఆడపడుచులకు అన్యాయం జరగకుండా గృహ ఆస్థి విషయాలను సక్రమంగా నిర్వహిస్తారు. వాయిదా పడుతున్న ఒక ముఖ్య విషయం పరిష్కారం అవుతుంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య సంబంధ విషయాలు మీకు అనుకూలిస్తాయి. దీనికి సంబంధించి చేసే దూర ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రజాసంబంధమైన వృత్తులలో ఉన్న వారికి విశేష ఆదరణ లభిస్తుంది. ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. క్రమశిక్షణతో వచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకుంటారు. విందులు, వినోదాలలో అపశ్రుతులు సంభవిస్తాయి. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణాన్ని ధరించండి. కొంతమంది వ్యక్తులతో శాశ్వతంగా విడిపోతారు. సంతాన, ఆధ్యాత్మిక విషయాలు మీకు సంతృప్తిని కలిగిస్తాయి. మీ భార్యవైపు బంధువులకు సరి అయిన సమయంలో సహాయం చేసి ఆదుకుంటారు. వివాహాది శుభకార్యాలలో రాజీలేని ధోరణి అవలంభిస్తారు. కొన్ని ముఖ్యమైన బాధ్యతలనుండి పాతవాళ్ళను తప్పించి యువతకు బాధ్యతలు అప్పచెపుతారు. అస్తవ్యస్తంగా ఉన్న కొన్ని వ్యవహారాలను మీ వ్యక్తిగత నైపుణ్యంతో చక్కబెడతారు. పాత స్నేహితులను వదులుకోరు. పోలీస్ స్టేషన్లు, కోర్టులు, మధ్యవర్తి పంచాయితీలు, విడాకులు కొంత మంది విషయంలో సంప్రాప్తిస్తాయి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రవచనాలు, గురువుల బోధనలు, జ్యోతిష్యశాస్త్రం వంటివి మానసిక ధైర్యం కలిగిస్తాయి. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. మంచి పనులకు సహితం విమర్శలు ఎదురవుతాయి. రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్, లైసెన్సులు, లీజులు పునరుద్ధరణవంటివి సజావుగా సాగిపోతాయి. ఇలాంటి విషయాలలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదు. గురువు అయిన భార్గవరాముడు శపిస్తే కర్ణుడు ఎవరికి చెప్పుకుంటాడు? ఏమని చెప్పుకుంటాడు? అదే విధంగా పెద్దలు, అయినవాళ్ళు మీకు అన్యాయం చేస్తే ఎవరికి చెప్పుకుంటారు? ఆ బాధ మిమ్ములను వేధిస్తుంది. గతించినపోయిన ఒక జీవి తాలూకు జ్ఞాపకాలు మీ మనోవేదనకు కారణమవుతాయి. గతంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభిస్తారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారు. యోగాసనాలు, మెడిటేషన్ వంటి విషయాలలో ఆసక్తి పెరుగుతుంది. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తారు. మధ్యవర్తి సంతకాలు చేయవద్దు. మీ కుటుంబ సభ్యులకు నూతన అవకాశాలు కలిసివస్తాయి. ప్రాధాన్యత లేని చోట ఉద్యోగం చేస్తున్న వారికి ప్రాధాన్యతగల సీటు లభిస్తుంది. విద్యా సంబంధమైన విషయాలలో అఖండ కీర్తి లభిస్తుంది. జీవితాశయం నెరవేరుతుంది. ప్రతి పోటీలోనూ విజయలక్ష్మీ ఆశీస్సులు లభిస్తాయి. తల్లిదండ్రులను మెప్పించలేక ఇటు ఇంట్లో పోరు, బయట పోరు తట్టుకోలేక ఎవరినీ సంతృప్తిపరచలేరు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. తల్లిదండ్రుల ప్రేమను సృష్టిలో ప్రతి జీవి ఆస్వాదిస్తుంది. మనోహరమైన తల్లిదండ్రుల ప్రేమముందు ప్రపంచం చాలా చిన్నదిగా అనిపిస్తుంది. అన్ని బంధాలకు అతీతమైనది మాతృప్రేమ. అటువంటి పవిత్రమైన సృష్టి సహజమైన ప్రేమను కొనుక్కోవలసి రావటం దురదృష్టానికి పరాకాష్ట. తల్లి విషం పెడితే ఆ విషయం నలుగురికి చెప్పి రచ్చచేయటం కన్నా ఆ విషం త్రాగటమే మంచిది. బాధాతప్త హృదయంతో ఇలాంటివి ఎన్నో భరిస్తారు. ఇలాంటి స్థాయి కలిగిన సంఘటనలు ఎదురవుతాయి. ప్రతి విషయాన్ని ప్రశాంతంగా ఆలోచన చేసి పరిష్కార మార్గాలు కనుగొంటారు. ఇందుకు అవసరమైన మనోధైర్యం కలిగి ఉంటారు. కొంతకాలం క్రితం సంభవించిన మహాప్రస్థానం మీ మనస్సు మీద చెప్పలేని ప్రభావం చూపిస్తుంది. పెట్టుబడిపెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు, ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు ఇలాంటివి మీకు కలిసిరావు, దూరంగా ఉండండి. అదేవిధంగా సంతానసంబంధమైన విషయాలలో క్రమశిక్షణ చాలా అవసరం. పిల్లలు దారితప్పకుండా జాగ్రత్తలు తీసుకోండి. విభేదాలలో ఉన్న ఆస్థిలో కొంతభాగం భాగస్వాములకు ఇవ్వవలసి వస్తుంది. కుడి మోకాలు ఇబ్బంది పెట్టవచ్చు. ఇతరులు చెప్పిన విషయాలు వినిపించుకోని వ్యక్తులు, తాము పట్టుకున్న

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కుందేటికి మూడే కాళ్ళు అని వాదించే వ్యక్తులు ఇబ్బందికరంగా మారి వాళ్ళ జీవితాలను పాడు చేసుకుంటారు. అయిన వాళ్ళు, ఆత్మీయులు జీవితాలను పాడు చేసుకుంటుంటే ప్రేక్షకపాత్ర పోషించవలసి వస్తుంది. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. అవగాహన లోపం వల్ల తక్కువ ఖరీదు చేసే స్థిరాస్థిని ఎక్కువ మొత్తం వెచ్చించి కొనుగోలు చేస్తారు. ఎంతో అనుభవం ఉన్న మీరు ఈ ఒక్క విషయంలో పొరపాటు నిర్ణయం తీసుకుంటారు. ఉపకరించే పరిచయాలను దుర్వినియోగం చేయరు. మీ ఆత్మీయులను, కష్టాలలో ఉన్న స్నేహితులను, బంధువులను కష్టసమయంలో ఆదుకుంటారు. కరోనా వల్ల ఆర్థికంగా, వ్యాపారపరంగా ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తివ్యాపార సంబంధమైన విషయాలను మళ్ళీ గాడిలో పెడతారు. కరోనా వల్ల చాలామంది కంటే తక్కువగా నష్టపోయామని భావిస్తారు. దగ్గరి దాకా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న పెళ్ళి సంబంధాల విషయంలో నిరాశ కలుగుతుంది. భృగుపాశుపత హోమం చేయించండి. అరటిచెట్టు వివాహం జరిపించండి. ఇందువల్ల అనకూలమైనటువంటి ఫలితాలు, శుక్రగ్రహ అనుగ్రహం వల్ల పెళ్ళి ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. మీ చేతిలో ఉన్న రాజకీయ అధికారం మీకన్న ఇతరులకు ఎక్కువ లాభిస్తుంది. ఈ రాశిలో జన్మించిన వారు అత్యంత ముఖ్యమైన వ్యక్తిని లేక స్త్రీని శాశ్వతంగా చట్టబద్ధంగా విడిపోవడం జరుగుతుంది. ఇది అందరి విషయంలో కాదు కొద్దిమంది విషయంలోనే. పెళ్ళికాని మగపిల్లలు కన్యాపాశుపత హోమాన్ని చేయించాలి, పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ మానసికమైనటువంటి కోరికలు సిద్ధించడానికి సిద్ధగంధంతో మీకిష్టమైన దేవతను లేదా దేవుణ్ణి పూజించండి, అభిషేకం చేయండి. ఇవన్నీ మీకు లాభించే అంశాలు. మనోధైర్యంతో చాలా సమస్యల్ని ఎదుర్కొంటారు. మీరు అనుకున్న పనులను సాధించగలుగుతారు. కప్పు సాంబ్రాణితో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించి వారిపట్ల మీ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తారు. కళా, సాహిత్య సంగీత రంగాలలో సంతానాన్ని ప్రోత్సాహిస్తారు. మీ ప్రోత్సాహానికి తగిన మంచి ఫలితాలు సంతానం సాధిస్తారు. చెప్పుడు మాటలు విని వాస్తవాలను విస్మరిస్తారు. మంచి వాళ్ళను అపార్థం చేసుకుంటారు. కుటుంబంలో విషబీజం నాటే వ్యక్తులు మీకు అత్యంత ఆత్మీయులు అవుతారు. నిష్కారణమైన తగాదాలు, స్పర్థలు చోటు చేసుకోవడం ప్రారంభమవుతుంది. ప్రతిరోజూ ప్రతినిత్యం సర్పదోషనివారణా చూర్ణంలో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయండి. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తయిన తర్వాతనే ఇతరులకు చెప్పండి. ముందుగానే మీ ప్రయత్నాలను, మనోభావాలను వెల్లడించవద్దు. కొన్ని దురలవాట్లను వదిలించుకుంటారు. ఇంట్లో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. ముఖ్యమైన పెండింగ్ బిల్లులు వసూలు అవుతాయి. విదేశాలలో ఉన్న వారికి కాలం అనుకూలంగా వుంది. గ్రీన్‌కార్డు, హెచ్-1బి వీసా, పి.ఆర్. లభిస్తాయి. విదేశాలకు వెళ్ళి చదువుకునే అవకాశం కూడా లభిస్తుంది. మొత్తం మీద ఈ సంవత్సరం అభివృద్ధి సంవత్సరంగా ఉంటుంది. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్థంలో సౌరపాశుపత హోమం, ద్వితీయార్థంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సుబ్రహ్మణ్య పాశుపత కంకణం చేతికి ధరించాలి. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా, వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్ర మౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మీరు కోరుకున్న లక్షణాలు ఉన్న అమ్మాయితో వివాహం జరుగుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి, పునర్వివాహ సంబంధమైన ప్రయత్నాలు చక్కగా అనుకూలపడతాయి. జీవితం మళ్ళీ మరో కోణంలో చిగురిస్తుంది. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

మేషరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. ముఖ్యమైన విషయాలు ముడిపడతాయి. ఆర్థిక ఇబ్బందులను అధిరోహించగలుగుతారు. ఆర్థికపరిస్థితి క్రమక్రమంగా మెరుగుపడుతుంది. వృత్తి, ఉద్యోగాలలో స్థిరత్వం వస్తుంది. విద్యా సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. విదేశాలకు సంబంధించిన అంశాలు కూడా అనుకూలంగా ఉన్నాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మంచి ఉద్యోగం సాధించగలిగామన్న సంతృప్తిని కలిగి ఉంటారు. నమ్మిన వ్యక్తి ఆశ్చర్యంగా మోసం చేయడం జరుగుతుంది. ప్రేమ వివాహాల పట్ల నమ్మకం పోతుంది. (ఇది కొద్దిమంది విషయంలో మాత్రమే అందరికీ కాదు). ఐ.ఐ.టి మరియు మెడిసిన్ సీటు సాధిస్తారు. గతంలో జరిగిన తప్పిదాలను తిరిగి జరగకుండా జాగ్రత్త వహిస్తారు. నూతన గృహం కొనుగోలు చేయాలనే మీ ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. స్థిరాస్థుల విక్రయానికి ఇష్టపడరు. కొన్ని సందర్భాలలో నిర్ణయాలు వెంటవెంటనే చెప్పలేని పరిస్థితులు నెలకొంటాయి. మెతక వైఖరి కొంత ఇబ్బందులను తెచ్చిపెడుతుంది. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. అవివాహితులైన వారికి మంచి సంబంధం కుదురుతుంది, ఘనంగా వివాహం జరుగుతుంది. ఫైనాన్స్ కంపెనీల ద్వారా నష్టపోతారు. సంతాన విషయంలో ఏకపక్ష నిర్ణయాలను తీసుకుంటారు. సంతానం ప్రవర్తన, వాళ్ళ చదువు, వాళ్ళ నడవడిక ఇవన్నీ మీ మానసికమైన ఆందోళనకు కారణమవుతాయి. సహోదర సహోదరీవర్గంతో నిష్కారణ విభేదాలు ఏర్పడతాయి. కొన్ని ముఖ్యమైన విషయాలలో తల్లిదండ్రులను ఒప్పించలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందరినీ కాదనుకుని మీకు మీరుగా కఠిన నిర్ణయాలను తీసుకుంటారు. శ్వేతార్క గణపతికి సుమంగళి పసుపు, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన వాస్తు మరియు సమస్త దోషాలు నశిస్తాయి. వృత్తి, ఉద్యోగాల పట్ల ఉన్నటువంటి చికాకులు తొలగిపోతాయి. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా వచ్చినా మానసికమైన సంతృప్తి ఉండదు. ఆత్మీయతలని, అనురాగాలని మరచిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. విలాసవంతమైన జీవితం గడపాలని ఊహాగానాలు చేస్తారు. అది నిజమవుతుంది. సంగీత సాహిత్య రంగాలలో రాణిస్తారు. క్రీడలలో గుర్తింపు వస్తుంది. మార్షల్ ఆర్ట్స్, డ్రైవింగ్ నేర్చుకోవాలని ఇష్టపడతారు, కష్టపడతారు. ఆరోగ్య పరిరక్షణకు, శారీరక సౌందర్య పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. సాంకేతిక విద్యపరంగా మంచి రాణింపు వస్తుంది. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో సీటు లభిస్తుంది. విదేశీయాన సంబంధమైన విషయాలు అనుకూలిస్తాయి, గ్రీన్‌కార్డు, పి.ఆర్. లభిస్తుంది. మొత్తం మీద ఒకటి రెండు విషయాలు మినహా ఈ సంవత్సరం చాలా సంతృప్తికరంగా ఉంటుంది. కరోనా వల్ల వచ్చినటువంటి ఆర్థిక సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటారు. మళ్ళీ అన్ని విషయాలు ఒక దారికి వచ్చే వరకు శ్రమిస్తారు. మీ శ్రమ ఫలిస్తుంది. సమాజంలో అసూయ ద్వేషాలకు మీరు కారణమవుతారు. మీతో ఎలాంటి సంబంధం లేని వారు కూడా మీమీద వ్యతిరేకతను పెంచుకోవడం, మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. అన్నం పెట్టిన చేతిని కుక్క కూడా కరవదు. అలాంటిది నా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ద్వారా ఎంతో మేలు పొందినటువంటి వ్యక్తులు ఒక స్థానాన్ని సాధించి, మీకు వ్యతిరేకమైనటువంటి శక్తులుగా మారడం, మీ ఆగ్రహానికి కారణమవుతుంది. మీకున్న రాజకీయ పలుకుబడితో, తెలివితేటలతో ప్రతి ఒక్క విషయాన్ని చక్కగా పరిష్కరించుకోగలుగుతారు. శుత్రవర్గానికి తగిన గుణపాఠం నేర్పుతారు. మీ జీవితంలోకి ప్రవేశించాలనుకున్న ఒక వ్యక్తికి నో అని చెబుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ధైర్యంచేసి సందర్భాను సారంగా తీసుకునే నిర్ణయాలు కలిసివస్తాయి. భాగస్వామ్య విభేదాలు జీవితంలో ఓ మలుపుగా చెప్పదగినది. లిఖిత పూర్వక విషయాల్లో ఇతరులకు చెప్పే జాగ్రత్తలు ఏవీ ఆచరణలో పెట్టరు. అనుభవం లేని వ్యాపారాలలో నమ్మకమే పెట్టుబడిగా పెట్టి నష్టపోతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. కుల,మత, వర్గసంబంధమైన వైషమ్యాలు ప్రారంభంలో ఇబ్బంది కలిగించినా, ఎక్కువగా లాభిస్తాయి. గనుల వ్యాపారం, నూనెల వ్యాపారం లాభిస్తాయి. అదేవిధంగా బ్యూటీపార్లర్లు, అలంకార సామాగ్రి విక్రేతలకు, టి.వి. ఆర్టిస్టులకు అనుకూలంగా ఉంది. ఎందరికో ఉపాధి కల్పిస్తారు. మీ చేతిలో ఉన్న రాజకీయ అధికారాన్ని ఉపయోగించుకోని నలుగురుకి సహాయం చేస్తారు, పదిమందిని పోషిస్తారు. సోమరితనం పట్ల చెప్పలేని కోపం, సాధారణంగా అబద్ధాలు ఆడని నైజం, వైద్య విషయాలలో అఖండ జ్ఞాపకశక్తి, పేరుప్రతిష్ఠలు లభిస్తాయి. ఓ స్థాయికి వచ్చిన తదుపరి పాత అనుచరగణం ఇబ్బందికరంగా మారుతారు. కుటుంబంలో ఐక్యత, ప్రశాంతత ఉన్నంత వరకూ బయట అన్నివిషయాలను విజయపథంలో నడిపించగలరు. ప్రతిరోజూ ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో, శివుడి దగ్గర ఓం నమశ్శివాయ వత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. మంచి ఫలితాలు ఉంటాయి. సుమంగళీ పసుపు జలాలతో మహాలక్ష్మీదేవితో సహా ఇతర అమ్మవార్లకు అభిషేకం చేయండి. అదేవిధంగా మహాతీర్థం పొడిని కూడా అభిషేకాలలో ఉపయోగించండి. ఆ తీర్థం సేవించండి. మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. మీ స్థాయి, స్థానం పెరుగుతుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా
సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

హరిచందనం



సుగంధద్రవ్యాలతో, దేవతా వృక్షాల వేర్లతో, తొమ్మిది రకాల ఔషధ మొక్కల మూలికలతో విష్ణుమారెడు, గంధం చెక్క పొడితో, దేవదారు గంధంతో విధివిధానంగా చేయబడినదే హరిచందనం. ఈ హరిచందనాన్ని అన్నిరకాల పూజలలో ఉపయోగించుకోవచ్చు. ఈ హరిచందనంతో మీకు ఇష్టమైన దేవత, దేవుడికి అభిషేకం చేయవచ్చు. దీక్షా కార్యక్రమాలలో ఉపయోగించవచ్చు. స్త్రీలు, పురుషులు నిత్యం ధరించదగినది. అన్నిరకాల దుష్టశక్తుల నుండి ఈ హరిచందనం కాపాడుతుంది.



2022-2023 లో వృషభరాశి ఫలితములు

ఆదాయం - 08	వ్యయం - 08	రాజ - 06	అవ - 06

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదముల యందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

వృషభరాశి వారికి ఈ సంవత్సరము ఆర్థికపరిస్థితి బాగుంది. ఆర్థికంగా సంవత్సర ద్వితీయార్థంలో మంచిగా పుంజుకుంటారు. ఈ రాశి వారికి సంవత్సర ప్రథమార్థం, సంవత్సర ద్వితీయార్థం రెండూ అనుకూలంగా వున్నాయి. జాతకంలో విశేషమైనటువంటి గురుగ్రహ బలం అన్ని కార్యక్రమాలలో విజయప్రాప్తిని సూచిస్తుంది. ఈ రాస్యాధిపతియైన శుక్రుడు బిందుప్రస్తార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి బలంగా ఉన్నాడు. ఇందువల్ల స్వగృహం, శుభకార్యాలు, విలాసవంతమైన జీవితం, మంచి వాహనాలు కొనుగోలు చేయడం, పిల్లల చదువు నిమిత్తం ఎంతైనా ఖర్చుపెట్టగలిగే స్థోమత ఉండటం, అధికారంలో ఉన్న స్త్రీల వల్ల మేలు జరగడం, వృత్తిఉద్యోగాల పట్ల ప్రమోషన్ రావడం, మంచి ఆరోగ్యం, ఆధ్యాత్మిక చింతన, సినిమాలు, టి.వి.రంగంలో రాణించడం లేదా వాటివల్ల ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ లాభపడటం, ముఖ్యమైన వ్యక్తులకు దగ్గరివాళ్ళు కావడం, వాళ్ళు మీ సలహాలను ఆచరించడం, మేధస్సుకి శ్రమకి తగిన గుర్తింపు లభించడం గోచరిస్తున్నాయి. సర్వాష్టకవర్గు కూడా పరిశీలించడం జరిగింది. శుక్రుడు వివాహ కారకుడు కనుక మంచి సంబంధం, మీ మనసుకి నచ్చిన సంబంధం కుదురుతుంది. విదేశీయాన సంబంధమైన విషయాలు లాభించడం కూడా జరుగుతుంది. గతంలో చేసినటువంటి అప్పులను తీర్చివేయడం రాజకీయ అధికారం మీకు, మీ కుటుంబానికి ఉపయోగపడటం, హేళనగా చూసిన వాళ్ళ ముందు తలెత్తుకు తిరగడం, మీ శత్రువర్గం కూడా దారిగమ్యం లేకుండా పోవడం, మీ శత్రువర్గంలోని ఒకవర్గం మీ అనుచరులుగా మారిపోవడం. ఇలాంటివి సంప్రాప్తిస్తాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించాలి. ఏ విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఉంటే మంచి ప్రయోజనాలు దక్కుతాయి. శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు, చదివిన చదువుకి తగిన ఉద్యోగం లభిస్తుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. గ్రీన్‌కార్డు కోసం ప్రయత్నించేవారికి ఈ సంవత్సరం గ్రీన్‌కార్డు లభిస్తుంది, పి.ఆర్ లభిస్తుంది, హెచ్.-1బి వీసా లభిస్తుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. మీ శక్తి కొలదీ ఇతరులకు సహాయపడతారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమాలు, విద్యాసంస్థలు, అనాధ ఆశ్రమాలు, దివ్యాంగులకు సంబంధించిన ఆశ్రమాలు మొదలైన వాటికి మంచిఖ్యాతి లభిస్తుంది. ఆర్థికసహాయం అందుతుంది. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం

ఏర్పడుతుంది. రాజకీయాలలో ఉన్నవారికి ఊహించని విధంగా మంచి పదవి లభిస్తుంది. శత్రువర్గం మీద ఆధిపత్యం చెలాయించాలనే మీ చిరకాలవాంఛ నెరవేరుతుంది. ఈ సంవత్సరం మీ జీవితాశయం నెరవేరుతుంది. విద్యాసంబంధమైన విషయంలో, పోటీ పరీక్షల సంబంధమైన విషయంలో ఎంతో శ్రమించి మంచి ఫలితాలు సాధిస్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు, బ్యాంకు పరీక్షలు, టీచరు పరీక్షలు మొదలైన వాటిల్లో సానుకూల ఫలితాలు సాధిస్తారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి ప్రతిష్టాత్మకమైన వాటికి ఎంపిక అవుతారు. మెడిసిన్ సీటు లభిస్తుంది. సమాజంలో గౌరవం పెరుగుతుంది. మీ వ్యక్తిత్వం మరింత ప్రకాశిస్తుంది. నలుగురికి సహాయపడాలనుకునే మీ మనస్తత్వానికి భగవంతుడు తగినవిధంగా మంచి అవకాశాలను అందిస్తాడు. మీ ప్రతిభా సామర్థ్యాలతోపాటు మీ పూజలు, పురస్కారాలు, దానధర్మాల ఫలితం అన్ని విషయాలలోనూ అక్కరకు వస్తుంది. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. కరోనా వ్యాప్తి సందర్భంగా ఎదురైనటువంటి చేదు అనుభవాలను చాలా కష్టంమీద ఒకదారికి తీసుకురాగలుగుతారు. కరోనా వల్ల ఏర్పడినటువంటి ఆర్థిక ఇబ్బందులను, ఇతర ఇబ్బందులను అన్నింటినీ ఒక్కొక్కటిగా బాగుచేసుకుంటూ వ్యాపార వ్యవహారాలను మళ్ళీ ఒకక్రమంలోకి తీసుకురాగలుగుతారు. ముఖ్యమైన భాగస్వాములను పక్కనపెట్టి నూతనమైన వ్యాపారంలో మీరొక్కరే భాగస్వాములుగా ఉండి, ఇతరుల ప్రమేయం లేకుండా మీ ప్రయోజనాలను దక్కించుకుంటారు. మంత్రులు, అధికారుల అండదండలు లభిస్తాయి. వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. లాభాలు బాగుంటాయి. నూతనంగా ప్రారంభించిన మీ వ్యాపారం విజయవంతం కావడం, మీ వైరివర్గానికి, మీ భాగస్వాములకు మింగుడపడని అంశంగా మారుతుంది. సమాజం పోకడ మీద నమ్మకం పోతుంది. ఎవరినీ నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలుసుకోవడం అత్యంత కష్టమైన పని అని భావిస్తారు. ఆప్యాయతలు, అనుబంధాలు, స్నేహాలు, బంధుత్వాలు ఇవన్నీ డబ్బుల ముందు ఎందుకు పనికిరావని, అన్ని బంధుత్వాలు, అన్ని నమ్మకాలు డబ్బుల చుట్టే తిరుగుతున్నాయని ఇంతకు మించి మనుషులకు మనుషులకు మధ్య ఎలాంటి బంధాలు కానీ, అనుబంధాలు కాని లేవని కొంత నష్టపోయిన తర్వాత తెలుసుకుంటారు. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు లభిస్తాయి. ఏ దేవతకైనా, దేవునికైనా ఈ సుగంధసిద్ధ గంధాక్షితలతో పూజించినా మంచి ఫలితాలు ఉంటాయి. సమాజం పోకడ మీద నమ్మకం పోతుంది. తెలిసినవారైనప్పటికీ, సన్నిహితులైనవారైనప్పటికీ లంచం ఇవ్వనిదే పని జరగదని తెలుసుకుంటారు. చిరునవ్వుల వెనుక ఉన్న వైషమ్యాన్ని గ్రహించలేరు. అందరూ మనవాళ్ళే కదా అని భావిస్తారు. ఇందువల్ల కొంత ఇబ్బంది పడతారు. సమాజం పోకడ పూర్తిగా అర్థమవుతుంది. కుటుంబ పురోగతి బాగుంటుంది. సంతాన పురోగతి గురించి, వాళ్ళ క్రమశిక్షణ, చదువు, అలవాట్లు వీటన్నింటిని జాగ్రత్తగా పర్యవేక్షించాలి. సంతానం చదువు కొరకు శక్తికి మించి ఖర్చుచేస్తారు. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని ధరించాలి, జ్ఞానచూర్ణం సేవించాలి, మేధోదక్షిణామూర్తి రూపుని మెడలో ధరించాలి. ఇందువల్ల మంచి ఫలితాలు ఉంటాయి. జ్ఞాపకశక్తి పెరిగే అవకాశం వుంది. కాంట్రాక్టులు, లీజులు మీకు లాభిస్తాయి. వ్యాపారానికి ఇబ్బంది లేనటువంటి వాతావరణాన్ని ఏర్పరచుకోగలుగుతారు. రాజకీయ వ్యాపారం చేస్తున్నామా అని ఒక దశలో ఆలోచిస్తారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల బ్యాంకు లోనులు తీసుకుంటారు. ప్రైవేటు వ్యక్తులనుండి లోనులు తీసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. మాట తప్పే వ్యక్తులవల్ల చికాకు, నష్టం కలుగుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు నూటికి తొంభైశాతం కలిసొస్తాయి. అయినప్పటికి సామాజిక పరిస్థితులవల్ల, వాతావరణ పరిస్థితులవల్ల కొద్దిగా ఇబ్బంది కలుగుతుంది. లీజులకి సంబంధించిన విషయాలు, గనులకు సంబంధించిన విషయాలు, ఇసుక వ్యాపారం, ఇటుకరాళ్ళ వ్యాపారం, నీళ్ళ వ్యాపారం, పాల వ్యాపారం కొంత వివాదస్పదమైనప్పటికీ ఆర్థికపరమైనటువంటి ప్రయోజనాలకు లోటు లేదు. కళ, సాహిత్య, సాంస్కృతిక రంగాలలోని వారికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అవార్డులు, బిరుదులూ లభిస్తాయి. రాజకీయం చేసి అవార్డులు సాధించారని మీపై నిందారోపణ రావడం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. ఈ దుష్ప్రచారం మీ మీద అనుకూలంగా ప్రభావం చూపిస్తుంది. మరింత సాధన చేసి మీ నైపుణ్యాన్ని బహిరంగ సభలలో చాటుతారు. ప్రజలే మీ ప్రతిభకు పట్టం కడతారు. ప్రశంసల జల్లు కురుస్తుంది. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. మిత్రబృందాన్ని విస్తరింపచేయడం కన్నా నిజమైన మిత్రులను గుర్తించి, వారితో సఖ్యత పెంచుకోవడం మంచిదని భావిస్తారు. కొంతమంది నమ్మకద్రోహం చేసినా అది ఎవరికీ చెప్పరు. లోపంలేని మనిషి ఉండడని సరిపెట్టుకుని, సన్మార్గంలో నడవమని హెచ్చరించి వదిలివేస్తారు. కంటి సైటు పెరిగే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఈ రాశివారు సంవత్సర ప్రథమార్ధంలో కుబేర కంకణం ధరించాలి, ద్వితీయార్ధంలో రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణాన్ని సర్వదా ధరించడం చెప్పదగినటువంటి మంచి సూచన. దీర్ఘకాలిక అనారోగ్యాలు తగ్గుముఖం పడతాయి. ఒక మందిరం కాని, గుడినికాని కడతారు, లేకపోతే దీనికి విశేషంగా సహాయం చేస్తారు. క్రమశిక్షణతో పొదుపు పథకాలను అమలుపరిచే ఆర్థిక స్థిరత్వం కోసం ప్రయత్నిస్తారు. దుర్వ్యసనాల ప్రభావం, స్నేహితుల ప్రభావం కొంత పెడదోవ పట్టించే అవకాశం ఉంది. జూదార్జిత ధనం కోసం ఎదురుచూడకండి. బెట్టింగులు, కోడిపందాలు, పేకాట, స్పెక్యులేషన్లకు దూరంగా ఉండండి. పదిమందికి బాగోగులు చెప్పే స్థానంలో ఉన్న మీరు చిన్నవాళ్ళతో నీతులు చెప్పించుకోవలసిన పరిస్థితులు ఏర్పడకుండా జాగ్రత్తపడండి. సరైన సమయంలో వచ్చినటువంటి మంచి సంబంధాలను తిరస్కరించినందుకు ఇప్పుడు బాధపడే పరిస్థితి ఏర్పడుతుంది. అమ్మాయి నచ్చితే జాతకం కుదరకపోవడం, జాతకం కుదిరితే అమ్మాయి నచ్చకపోవడం ఇవన్నీ బాగుంటే అమ్మాయి తరపువారు సంబంధం వద్దు అనడం, దగ్గరిదాకా వచ్చిన సంబంధాలు వెనక్కి వెళ్ళిపోవడం మానసిక వేదనకు కారణమవుతాయి. మీరు చేసిన దానధర్మాల పుణ్యం వల్ల ఎట్టకేలకు ఒక మంచి సంబంధం కుదురుతుంది, మానసిక సంతోషం కలుగుతుంది. శుభకార్యాల విషయంలో మీ మీదున్న బాధ్యతలు సక్రమంగా నెరవేర్చగలుగుతారు. వివాహం ఒక అంతుపట్టని రహస్యంగా భావిస్తారు. కాలప్రవాహం వివాహాన్ని ఎటు తిప్పుతుందో మనం గ్రహించలేమని తెలుసు కుంటారు. ప్రతిరోజు నుదుటన యజ్ఞభస్మం ధరించండి, చెప్పదగినటువంటి సూచన. చాలా విషయాలలో ఎంతో పరిజ్ఞానం ఉన్న మేధావులు మీరు. అలాంటి మీరు చిన్నచిన్న విషయాలలో పొరపాటు అడుగులు వేస్తారు. చాలా సామాన్యమైన వ్యక్తి చేతిలో మోసపోతారు. మీరు అమాయకురాలు, బుద్ధిమంతురాలు అని భావించిన ఒక స్త్రీ అగ్గిపిడుగు అవుతుంది. మీ అంచనాలు తలక్రిందులు అవుతాయి. స్నేహితులు, సన్నిహితులు ప్రక్కవారి మాట వింటే మీకు ఇలాంటి పరిస్థితులు దాపురించేవి కావు. అతి గోప్యమే మీ శత్రువు అని గ్రహించండి. దిద్దుబాటు చర్యలు, బుజ్జగింపులు, మధ్యవర్తి పంచనామాలు ఇలాంటివి కొంత ఊరట కలిగిస్తాయి. మార్కెట్‌లో మీకు రావలసిన డబ్బు కొంత చేతికి అందుతుంది. మీరు చెల్లించాల్సిన చోట ఇబ్బంది లేకుండా కొంత డబ్బుని సర్దుబాటు చేస్తారు. దిద్దుబాటు చర్యలు, బుజ్జగింపులు మధ్యవర్తి పంచనామాలు ఇలాంటివి కొంత ఊరట కలిగిస్తాయి. సహాయం చేసినవాళ్ళ ఎదుట అంతా మరచిపోయినట్లుగా నటించే వ్యక్తులు మీ ఆగ్రహానికి కారణమవుతారు. చిన్న

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సమస్యలే కదా అని నిర్లక్ష్యం చేస్తే అవే పెరిగి పెరిగి కొండలాంటి సమస్యలుగా తయారవుతాయి, కనుక అలాంటి పరిస్థితి రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోండి. సంతానం పురోగతి గర్వించే విధంగా ఉండాలని మీరు భావిస్తారు. కానీ వాస్తవ జీవితంలో పరిస్థితులు వేరుగా ఉంటాయి. తగినటువంటి జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగినటువంటి సూచన. ఇష్టమైన స్వగృహాన్ని ఏర్పరచుకోగలుగుతారు. అపార్టుమెంటు కల్చర్‌కు దూరంగా ఉండాలని భావిస్తారు. చెల్లించినటువంటి బిల్లులనే తిరిగి చెల్లించాలని ఒత్తిడి ఏర్పడుతుంది. ఈ విషయమై ట్రిబ్యునల్స్‌ను, కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి రావచ్చు. మంచి స్వప్నాలు (కలలు) మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. రాత్రిపూట చేసే ఆలోచనలు కలిసివస్తాయి. చాలామంది జీవితాలు మీ ఆలోచనా విధానాల మీద, మీ ఇష్టాయిష్టాల మీద ఆధారపడి ఉంటాయి, కనుక ఎప్పుడూ మనస్సు ప్రశాంతంగా ఉంచుకోండి. యోగాభ్యాసాలు, మెడిటేషన్ గురించి ప్రచారంలో ఉన్నటువంటి ప్రయోజనాలు మీకు దక్కవు. దైవాంశసంభూతులమని ప్రచారం చేసుకునే వారి మాటలు విని నష్టపోతారు. బంధువులతో ఉన్న విభేదాలను పరిష్కరించి ఒక శుభకార్యం జరగడానికి మీరు కారకులు అవుతారు. మీ చేతిలో ఉన్న రాజకీయ అధికారం కూడా అందరికీ ఉపయోగపడుతుంది. కొద్దికాలం జ్యేష్ఠ సంతానం వైఖరి ఇబ్బందికరంగా మారుతుంది. కుటుంబంలో మరోకొత్త ఆదాయం ప్రారంభమవుతుంది. అంటే మరొకరికి ఉద్యోగం వస్తుంది. దైవానుగ్రహం వలన చాలా విషయాలలో అదృష్టం మిమ్మల్ని వరిస్తుంది. వైరివర్గంతో ఏర్పడినటువంటి స్థిరాస్థి వ్యవహారాలూ, లిటిగేషన్ వ్యవహారాలూ, వాటికి సంబంధించిన తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. దైనందిన జీవితంలో మార్పులు తెస్తారు. పగ, ప్రతీకారం, ముక్కుమీద కోపం, వ్యసనాలు మొదలైన వాటికి దూరంగా ఉండటం చెప్పదగినటువంటి సూచన. అన్ని విషయాలలోనూ లౌక్యం ప్రదర్శించడం చెప్పదగినటువంటి మరొక సూచన. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి "త్రిశూల్"ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. ఇతర భాషలు నేర్చుకోగలుగుతారు. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం బాగుంటుంది. పాతస్నేహాలు, కొత్తస్నేహాలు కలగలుపుగా పరపతి కలిగిన వారి పరిచయాలే ప్రాతిపదికగా, ప్రామాణికంగా కొన్ని కాంట్రాక్టులు, వ్యాపారాలు చేసి ప్రయోజనం పొందుతారు. ఎంత ఒత్తిడి తెచ్చినా శ్రమించని సోమరిపోతులకు భాగం ఇవ్వడానికి ఇష్టపడరు. మీ వ్యక్తిగత రహస్యాలను ఇతరులకు చేరవేస్తున్న వ్యక్తులను గమనిస్తారు. వారిని తగినవిధంగా దండించి దూరంగా ఉంచి, మీ పరిధి ఏమిటో, మీ శక్తి ఏమిటో తెలిసే విధంగా చేస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ప్రతిరోజూ ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో ఓం నమోనమారాయణ వత్తులతో, ఓం నమశ్శివాయ వత్తులతో దీపారాధన చేయండి. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవికి పూజ చేయండి. నాగబంధం కుంకుమతో అమ్మవారికి ముఖ్యంగా కనకదుర్గాంబ దేవికి పూజ చేయండి. మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. సిద్ధగంధంతో పూజలు, అభిషేకాలు మంచి ఫలితాలను ఇస్తాయి. కుటుంబ విషయాలలో బయటివారి అతి జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. ఎవరి పరిధిలో వారిని ఉంచి మీ పరిధి ఏమిటో తెలుసుకుని ప్రవర్తిస్తారు. నీతులు చెప్పడమే కాదు ఆచరణయోగ్యమని నిరూపిస్తారు. కొంతమంది విషయాలలో వాలెంటరీ రిటైర్మెంట్ గురించి ఇంట్లో ఒత్తిడి వస్తుంది. ఇంట్లో అందరూ ఇష్టపడరు. దానివల్ల ప్రయోజనాల కన్నా నష్టాలే ఎక్కువని భావించి ఆ విషయాన్ని పక్కనపెట్టే సూచనలు గోచరిస్తున్నాయి. స్నేహితుల ఒత్తిడి మేరకు యూనియన్ కార్యక్రమాలలో పాల్గొనవలసి వస్తుంది. యూనియన్ కార్యక్రమాలను పకడ్బందీగా, జాగ్రత్తగా నడిపి మీడియా దృష్టిని ఆకర్షిస్తారు. రాజకీయ పరపతి పెరుగుతుంది. దురాశకు పోయి నష్టపోయినటువంటి ఆత్మీయులను ఆదుకుంటారు. కార్యాలయంలో నిష్కారణంగా మిమ్ములను వేధిస్తున్న ఓ అధికారికి ట్రాన్స్‌ఫర్ రావడం మీకు ఊరట కలిగిస్తుంది. కుటుంబానికి సంబంధించిన కొన్ని విషయాలలో కఠినంగా వ్యవహరిస్తారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారు. గతంలో పొదుపు చేసినటువంటి ధనం ఇప్పుడు కొన్ని మంచి కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది. ఇదే విధంగా గతంలో పెట్టుబడి పెట్టిన రకరకాల అంశాలు ఇప్పుడు కొండంత అండగా నిలబడతాయి. స్థిరాస్థుల విలువ బాగా పెరుగుతుంది.సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). పసుపు, మిర్చి, కాటన్, కూరగాయలు, బియ్యం, కందిపప్పు, మినపప్పు వ్యాపారాలకు మంచి లాభాలు ఈ సంవత్సరం సూచిస్తున్నాయి. ఈ సంవత్సరం మీ సమస్యల కంటే ఎక్కువగా ఇతరుల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం కేటాయించవలసిన పరిస్థితి వస్తుంది. మీ ఫ్యాక్టరీలో మీరు తయారుచేస్తున్న ఉత్పత్తులకు డూప్లికేట్స్ బెడద పొంచి ఉంది. ఈ విషయంలో చట్టపరంగా మీకు మేలు జరుగుతుంది. అర్థంలేని రాజకీయాలు, అంతుచిక్కని మనుష్యుల ఆంతర్యం చికాకు కలిగిస్తాయి. భ్రాంతితో, భయంతో వెళ్ళదీస్తున్న వ్యక్తులను చేరదీసి, ధైర్యం చెబుతారు. మీ నైపుణ్యానికి సంబంధించి అవార్డులు, రివార్డులు వస్తాయి. మీ మనస్తత్వానికి విరుద్ధంగా మీకు ఇష్టం లేకపోయినా కొన్ని పైరవీలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభాల దిశగా నడుస్తాయి. అయితే భాగస్వాముల నిజాయితీని పరిశీలించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వ్యాపార సంబంధమైన లోనులు తీసుకుంటారు. కొన్ని మొండిబాకీలు వసూలు అవుతాయి. ప్రభుత్వపరంగా, ప్రైవేట్ సంస్థలపరంగా రావాల్సిన ధనం అతికష్టం మీద చేతికి వస్తుంది. బ్యాంకు బ్యాలెన్స్ చూసుకోకుండా చెక్కులు ఇవ్వడం వలన స్వల్ప ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వుంది. నిర్మాణ సంబంధమైన పనులకు సంబంధించి మంచి లాభాలు, పేరుప్రతిష్ఠలు లభిస్తాయి. ఫైనాన్సియల్ స్కీమ్స్‌లలో చేరవద్దు, నష్టపోతారు. విదేశాల లోని మిత్రులనుండి కొద్దిపాటి ఆర్థికసాయం లభిస్తుంది. లాభం చేకూర్చే ప్రయాణాలు, వ్యూహ ప్రతివ్యూహాలు, ఆర్థికపరమైన రహస్య లావాదేవీలు మొదలైనవి మీకు అనుకూలంగా వుంటాయి. ఆహార నియమాలు పాటిస్తారు. తలనొప్పి, పార్శ్వపునొప్పి కొంత ఇబ్బందిని కలిగించే అవకాశం వుంది. వర్గ వైషమ్యాలు, తగాదాలు, వివాదాలు చికాకు కలిగిస్తాయి. సందర్భోచిత నిర్ణయాలు తీసుకుని తామరాకు మీద నీటిబొట్టువలె ప్రవర్తిస్తారు. మీ వ్యక్తిత్వానికి ఎలాంటి మచ్చ రాకుండా జాగ్రత్తపడతారు. పరోపకారం చేయకుండా అదేపనిగా గొప్పలు చెప్పుకోవడం, అహంభావం ప్రదర్శించడం, పరనిందతో కాలం గడిపేవారిని దూరంగా ఉంచుతారు. ఇందుకోసం కొన్ని ప్రయోజనాలను కూడా త్యాగం చేస్తారు. ఇతరుల పేరుమీద మీరు చేసే వ్యాపారాలు కలసివస్తాయి. గో-పూజ, గో-సేవ చాలా మంచి ఫలితాలనిస్తాయి. ఇంట్లో పూజా కార్యక్రమంలో లక్ష్మీ ప్రమిదలను ఉపయోగించండి. గడప గౌరమ్మ ఇంటికి లక్ష్మీప్రదం, అది వాడండి. పశువుల పెంపకం, కోళ్ళ పెంపకం, ఆహారసంబంధమైన వ్యాపారాలు కలసివస్తాయి, వ్యూహాత్మకమైన విషయాలు లాభిస్తాయి. ఏకాంతంగా జరిగిపోయిన కొన్ని విషయాల గురించి ఆలోచిస్తారు. కొన్ని విషయాలను డైరీలలో భద్రపరుస్తారు. కాలప్రవాహానికి ఎదురీదుతారు, కాలగమనానికి అనుకూలంగా నడుచుకుంటారు. ఎదుటివాళ్ళను అంచనా వేయడంలో దాదాపుగా పొరపాటు పడరు. మీ అంచనాలు, వ్యూహాలు, పలుకుబడి, సమయస్ఫూర్తి, భాగస్వాములకు, సంస్థలకు కొండంత అండగా నిలుస్తాయి. మీ మానసిక పరిస్థితిని అర్థం చేసుకోగలిగినవారు నిజంగా ఎవరని తెలసుకోగలుగుతారు. అవసరమైన వ్యక్తులను, స్వార్థపరులను చేరదీసినందులకు విచారిస్తారు. దూర ప్రాంతాలనుండి ప్రతిష్ఠాత్మకమైన ఆహ్వానం అందుకుంటారు. న్యాయపరమైన చిక్కుల్లో వున్న మీ వాళ్ళను రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది. కనుమరుగైన వస్తువులు తిరిగి లభిస్తాయి. స్వల్ప కారణాలు పెరిగి పెద్దవై, భేదాభిప్రాయాలు ఎక్కువై ముఖ్యమైన వ్యక్తులతో

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

చట్టపరంగా విడిపోతారు (ఇది కొంతమంది విషయంలోనే). సర్దుకుపోయే మనస్తత్వం ఇరువైపులా ఉండదు, విడిపోవటమే పరిష్కారమార్గమవుతుంది. గతంలోమీకు రవ్వంత సహాయంచేసిన వాళ్ళు ఆ సహాయాన్ని భూతద్దంలో చూపి గొప్ప మేలు చేశామని ప్రచారం చేస్తారు, మీ నుండి పెద్ద మొత్తంలో సహాయాన్ని ఆశిస్తారు. న్యాయనిపుణుల సలహాలు, సంప్రదింపులు జరిపిన తరువాత వివాదంలో ఉన్న ఓ ఆస్తిని కొనుగోలు చేస్తారు. గతంలో వద్దు అనుకున్న వ్యవహారాలను తిరిగి ప్రారంభిస్తారు. పురోభివృద్ధికి ఉపకరించే ఏ అంశాన్నీ నిర్లక్ష్యం చేయరు. మీ ప్రవర్తనలో ఉన్న లోపాలను ఇతరులు విమర్శించకముందే మార్పులు చేసుకుంటారు. మాట నిలకడలేని మనుషుల వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. మీ సన్నిహిత వర్గం చేసిన పనులకుగాను మీరు ఓ సామాజిక వర్గానికి దూరం అవుతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా కొంతకాలం చికాకులు ఏర్పడతాయి. మీతో జాగ్రత్తగా ఉండక పోతే దెబ్బతింటామని కార్యాలయంలో సహోద్యోగులు తెలుసుకుని జాగ్రత్తగా మసలుకొంటారు. నష్టం వస్తుందని భావించిన ఓ విషయంలో నష్టం రాదు, ఇదే గొప్ప అదృష్టంగా భావిస్తారు. ప్రచారానికి ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. దీర్ఘకాలిక ఋణాలను గడువుకు ముందే తీర్చివేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తాయి. ఆర్థికమాంద్యాన్ని మీరు అధిగమిస్తారు. కొన్ని సందర్భాలలో అసమర్థులైన రాజకీయ దురంధరుల వల్ల ఎలాంటి ఉపయోగం లేకపోవడం నిరాశకు దారితీస్తుంది. విధిలేని పరిస్థితిలో మీ ఉనికికి ముప్పు వస్తుందని భావించి శత్రువర్గం విషయంలో కఠినంగా వ్యవహరిస్తారు, దెబ్బతీస్తారు. యాదృచ్ఛికంగా జరిగే సంఘటనలు మీకు లాభిస్తాయి. అనవసరమైన పోచుగోలు సంభాషణలతో కాలయాపన చేస్తున్న మీ ఆత్మీయవర్గాన్ని మందలించి దారిలో పెడతారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. ప్రతిష్ఠాత్మకమైన సభలను, సమావేశాలను, మీటింగులను ఏర్పాటుచేసి మీ పరపతి మరింత పెంచుకుంటారు. వాయిదాల మీద వాయిదాలు పెడుతూ మిమ్ములని విసిగిస్తున్న ఓ ముఖ్యమైన పని కార్యాలయంలో పరిష్కారమవుతుంది. కీలకమైన స్థానంలో ఉన్న ఓ అధికారి ద్వారా దాన్ని సాధిస్తారు. వివాహాది శుభకార్యాల విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి, కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడుతుంది. తెలివిగా ప్రవర్తించి అన్ని విధాలా ఆలోచన చేసి శుభకార్యాల విషయాన్ని ఓ కొలిక్కి తెస్తారు. పునర్వివాహ సంబంధ విషయాలలో కూడా మీ కృషి ఫలిస్తుంది. ప్రేమవివాహాలను మాత్రం కఠినంగా వ్యతిరేకిస్తారు. అవివాహితులకు వివాహం జరిగే అవకాశాలు ఉన్నాయి. పెళ్ళికాని మగపిల్లలు కన్యాపాశుపత హోమాన్ని చేయించాలి, పెళ్ళికాని కన్యలు భృగుపాశుపత హోమం చేయించాలి. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారు భృగుపాశుపత హోమం, అరటిచెట్టు వివాహం జరిపించాలి. ఇవన్నీ మీకు లాభించే అంశాలు. మీ మనస్సాక్షికి విరుద్ధంగా కొన్ని కార్యక్రమాలు చేయవలసి వస్తుంది. విదేశీ సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. స్వతంత్ర నిర్ణయాలు తీసుకుని కుటుంబంలోనూ, బంధువులలోనూ కొంత అలజడి సృష్టిస్తారు. ఇతరులకు సంబంధించిన ముఖ్యమైన డాక్యుమెంట్స్ మీ దగ్గర భద్రపరుస్తారు. ఆర్థికాభివృద్ధి కొరకు "నాగబంధం" అనే పూజాద్రవ్యాన్ని ఉపయోగించండి. సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి. మొత్తంమీద మానసిక సంతృప్తి మిగులుతుంది. పెట్టుబడి పెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీలనుండి డబ్బులు రావు. ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు దూరంగా ఉండండి. సెల్ఫీలు ప్రాణాలు తీస్తాయి. జాగ్రత్త. సెల్ఫీ పిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో అవుతుందని గ్రహించండి. పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం, పిల్లలు క్రమశిక్షణాయుతమైన మార్గంలో ఉన్నారా ? లేరా ?, వాళ్ళ చదువు, వాళ్ళ నడవడిక, స్నేహితులు వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, వాళ్ళకు కౌన్సిలింగ్ చేయాలి. ఏది ఏమైనా అడ్డాలనాడు బిడ్డలు గాని, గడ్డాలనాడు కాదు అని మీ అంతరాత్మ చెబుతుంది. ఈ రాశివారికి శని, గురువు, రాహుకేతువులు అనుకూలంగా ఉన్న కారణం చేత అన్ని విషయాలలోనూ అదృష్టం కలిసివస్తుంది. వృత్తిఉద్యోగాలపరంగా అభివృద్ధి బాగుంటుంది. మొత్తం మీద ఈ సంవత్సరం మానసిక సంతృప్తి కలుగుతుంది. గతంలో మీరు పెట్టుబడి పెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు. ఈ రాశిలో జన్మించిన వారు ప్రథమార్థంలో సౌరపాశుపత హోమం, ద్వితీయార్థంలో అంగారక పాశుపత హోమం చేయాలి. విందులు, వినోదాలు, విహారయాత్రలకు దూరంగా వుండటం చెప్పదగిన సూచన. మకర, కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ, మీనములో గురుగ్రహ సంచారం, వృషభ, మేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్ర మౌఢ్యములు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ సంవత్సరం అనేక బరువుబాధ్యతలను మోయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. విద్యారంగంలో మంచి ఫలితాలను సాధిస్తారు. మీరు కోరుకున్న మెడిసిన్ సీటు లభిస్తుంది. సివిల్ సర్వీసులకు ఎంపికయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసేవారికి ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. విలువైన వస్తువులు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందుతారు. శత్రువులు సైతం మిత్రులుగా మారి సహాయం అందిస్తారు. ఇంటా బయటా మీ మాటకు విలువ పెరుగుతుంది. రాజకీయ అధికారం లాభిస్తుంది. అధికారుల వల్ల, రాజకీయ నాయకుల వల్ల, ప్రభుత్వంలో ఉన్న పెద్దల వల్ల మేలు జరుగుతుంది. వృత్తి,వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన కాంట్రాక్టులు దక్కుతాయి. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. కానీ అవి గుర్తింపుకు నోచుకోవడానికి చాలా సమయం పడుతుందని గ్రహిస్తారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. స్వగృహనిర్మాణ ఆలోచనలు కలిసిస్తాయి. సంఘంలో ఆదరణ పెరుగుతుంది. సంతానం నూతన విద్యా, ఉద్యోగాలకు ఎంపికవుతారు. ఒకప్పుడు మిమ్ములను కించపరిచిన వాళ్ళు మీ సహాయాన్ని అర్థించే స్థితి వస్తుంది. కక్ష్యసాధింపు చర్యలు చేపట్టక అందరితో మంచి అనిపించుకుంటారు. మీ చేతిలో ఉన్న సహాయాన్ని చేస్తారు. వాస్తవాలను నమ్మించడానికి అధికంగా శ్రమించాల్సి వస్తుంది. ప్రతీసారి ఏదో ఒక కారణం చేత రావలసిన ప్రయోజనాలు వాయిదాపడతాయి. విద్యారంగంలో రాణింపు ఆరోగ్యస్థితిపై అధారపడి ఉంటుంది. అనువంశిక ఆస్తులను వృద్ధిచేయగల తెలివితేటలు ఉంటాయి. కుటుంబంలో ప్రశాంతత లోపించకుండా జాగ్రత్త వహిస్తారు. నమ్మిన వ్యక్తులు అయినకాడికి డబ్బులు దుర్వినియోగం చేయడం, దిగమింగటం జరుగుతుంది. దొంగలని తెలిసికూడా చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. ప్రసార సాధనాల వల్ల లాభనష్టాలు సరిసమానంగా ఉంటాయి. మీడియా ద్వారా మీ వైరివర్గం ప్రయోజనం పొందకుండా చర్యలు తీసుకుంటారు. స్వంత మనుషుల ద్వారా ఆశించిన

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పనులు నెరవేరవు, దీనికిగాను మీరు మరొకరిని వెతుక్కోవలసి వస్తుంది. కోర్టుతీర్పులు అనుకూలంగా వచ్చినా ప్రయోజనాలు మాత్రం ఆలస్యంగా ఆచరణలోకి వస్తాయి. ఆధ్యాత్మిక, సామాజిక విషయాలు బాగున్నాయి. పితృదేవతల జ్ఞాపకార్థం ధనం వెచ్చిస్తారు. మీ ఉన్నతస్థితిని చూసి మనస్ఫూర్తిగా సంతోషపడే ఒక జీవి శాశ్వతంగా ఒరిగిపోవడం మీకు మనోవేదన కలిగిస్తుంది. ప్రేమ వివాహాలు మోసమని గ్రహిస్తారు. కొంతమంది విషయంలో ఆత్మీయులతో అనురాగాలు పంచుకోవలసింది పోయి, చట్టపరంగా శాశ్వతంగా విడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. (ఇది కొందరి విషయంలో మాత్రమే అందరికీ కాదు). ప్రేమ వివాహాలు మోసం అని గ్రహిస్తారు. కొంతమంది విషయంలో ఆత్మీయులతో అనురాగాలు పంచుకోవలసింది పోయి, చట్టపరంగా శాశ్వతంగా విడిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నతవిద్యా అవకాశాలు కలసివస్తాయి. ఆయాచితంగా కొన్ని శుభఫలితాలు చేతికి అందుతాయి. పెట్టుబడులు, స్థిరాస్థుల వ్యవహారాలు క్రమవృద్ధిలో ఉంటాయి. పెద్దలు, వృద్ధుల పట్ల మీ బాధ్యతలు నెరవేర్చుకోగలుగుతారు. రహస్యంగా కొంతమందికి ఆర్థికసాయం అందజేస్తారు. ప్రశాంతంగా జరుగుతున్న మీ జీవితంలో ఓ వ్యక్తి ప్రవేశం కొన్ని మార్పులకు దారితీస్తుంది. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. సంతాన క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. క్రమశిక్షణాయుతమైన జీవితాన్నే మీరు గడుపుతారు. స్వయం సంపాదన కొండంత అండగా నిలుస్తుంది. యోగా, మెడిటేషన్ వల్ల లాభపడతారు. ఆప్యాయతలకు, అన్యోన్యతకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. చాలా విషయాలలో ఓర్పు, సహనం కనబరుస్తారు. మంచి సంబంధం కుదురుతుంది. వివాహం జరుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి కాలం అనుకూలంగా ఉంది. అన్యభాషలు నేర్చుకోవాలనే ఆసక్తి కలుగుతుంది. మార్షల్ ఆర్ట్స్, డ్రైవింగ్ పట్ల మక్కువ చూపుతారు. పూలతోటల పెంపకం, వ్యక్తిగత సౌందర్య పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. బ్యూటీపార్లర్స్ నడిపేవారికి కాలం చాలా అనుకూలంగా ఉంది. మీరు వేసే ప్రతి అడుగు అభివృద్ధికి సోపానం కావాలని చాలా మంది కోరుకుంటారు. అనారోగ్యపరమైన సమస్యలు తగ్గుముఖం పడతాయి. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తాయి. అధ్యాపకుల వల్ల లాభం పొందుతారు. కోపం, మాట దురుసుతనం తగ్గించుకుంటే మరింత మంచి ఫలితాలు ఉంటాయి. స్థిరాస్థులు ఏర్పడతాయి, ఆర్థిక పురోగతి బాగుంటుంది. విదేశాలలో చదువుకునే అవకాశం లభిస్తుంది. ముఖ్యమైన విషయంలో పెద్దల మాటలు వినడం మీకు సర్వదా శ్రేయస్కరం. మధ్యమధ్యలో మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. రాజకీయ పదవి ప్రాప్తి ఉంది. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో మహాగణపతికి దీపారాధన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. స్త్రీకి స్త్రీయే శత్రువు అన్న సామెత మీ విషయంలో నిజమవుతుంది. మంచి ఆశయం కోసం, మంచివాళ్ళ సాంగత్యం కొరకు, భాగస్వామ్యం కొరకు ఎదురుచూస్తారు. ఇలాంటి ప్రయత్నాలు ఫలించి ఐకమత్యంతో మంచి ఫలితాలు సాధిస్తారు. ఎవరో అద్భుతాలు సాధించి ఉద్ధరిస్తారని ప్రోత్సహిస్తారు, అవి ఫలించవు, మీరే కష్టపడి సాధించుకోవలసిన పరిస్థితి వుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121





2022-2023 లో మిథునరాశి ఫలితములు

ఆదాయం 11	వ్యయం - 05	రాజ - 02	అవ - 02

మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, జ్ఞ, చ్ఛా, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

మిథునరాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ముఖ్యమైన విషయాల్లో విజయం సాధిస్తారు. ప్రజలలో పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆర్థికస్థితి బాగుంటుంది. ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగాలు, అవార్డులు లభిస్తాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. స్థిరాస్తులు వృద్ధి చెందుతాయి. అనారోగ్య సమస్యలు పోతాయి. కోర్టుతీర్పులు అనుకూలంగా వచ్చినా ప్రయోజనాలు మాత్రం ఆలస్యంగా ఆచరణలోకి వస్తాయి. ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేదు. ఈ కారణం చేత ఈ రాశిలో జన్మించిన వారికి ఆకస్మిక అదృష్టం కలిసొస్తుంది. గురుబలం బ్రహ్మాండంగా ఉంది. ఈ రాస్యాధిపతియైనటువంటి బుధుడు బిందుప్రస్తార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి బలంగా ఉన్నాడు. ఈ కారణం చేత మధ్యవర్తి పంచనామాలు కోర్టులకు సంబంధించిన వ్యవహారాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, వ్యాపారాలు నూతనంగా ప్రవేశపెట్టిన ప్రొడక్టులు, గణిత విద్య, చార్టెడ్ అకౌంటెన్సీ సలహాదారుడిగా, మంత్రిగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సర్వాష్టకవర్గు కూడా పరిశీలించడం జరిగింది. విద్యార్థినీవిద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తారు. ప్రతిరోజూ ప్రతినిత్యం సరస్వతీ తిలకాన్ని ధరించాలి. జ్ఞానచూర్ణాన్ని సేవించడం, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం, ఇందువలన మరిన్ని మంచి ఫలితాలు సాధించడం జరుగుతుంది. వృత్తి ఉద్యోగాల అభివృద్ధికి వ్యూహరచన ఫలిస్తుంది. దివారాత్రులు కష్టపడి పనిచేస్తారు. సానుకూలమైన ఫలితాలు సాధిస్తారు. విద్యాసంబంధమైన విషయాలు వృత్తి, ఉద్యోగాలపరంగా పోటీదారులను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. విద్యా సంబంధమైన విషయాలు, సాంకేతిక సంబంధమైన విషయాలు, వైద్యవిద్యకు సంబంధించిన విషయాలు, సివిల్ సర్వీసులకు సంబంధించిన విషయాలు సానుకూలపడతాయి. జీవితాశయం సాధించామన్న సంతృప్తి కలుగుతుంది. కుటుంబం పట్ల మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. పెద్దలను, వృద్ధులను గౌరవిస్తారు. వాళ్ళ అవసరాలు దగ్గరుండి చూసుకుంటారు. కుటుంబంలో మరొకరికి ఉద్యోగం వస్తుంది. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. పగలూ, ప్రతీకారాలకు దూరంగా ఉంటారు. వివాదాస్పదమైన అంశాలలో తలదూర్చరు. ఎప్పుడో కొనుగోలు చేసిన స్థిరాస్తులకు మంచి ధర వస్తుంది. స్థిరాస్తులు వేటినీ అమ్మకూడదని కుటుంబపరంగా నిర్ణయం తీసుకుంటారు. విదేశాలలో ఉన్న వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. పి.హెచ్.డి చేయాలన్న మీ కోరిక ఫలిస్తుంది. నూతన భాగస్వాములతో చేసే నూతన వ్యాపారాలు బాగుంటాయి. ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా వర్క్ ఆర్డర్స్ వస్తాయి. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, లీజులు అనుకూలిస్తాయి. వ్యాపారంలో నూతన బ్రాంచీలను నెలకొల్పుతారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సేవాసంస్థలు, విద్యాసంస్థలకు మంచి పేరు వస్తుంది. మీరు చదివిన చదువుకి తగిన ఉద్యోగం లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం చాలా తేలికగా సాధించగలుగుతారు. ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ దాఖలు చేసే విషయంలో జాగ్రత్త వహించండి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అగ్రిమెంట్లు పూర్తవుతాయి. నూతన లైసెన్సులు లభిస్తాయి. పి.ఎఫ్. లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వల్ల లాభం పొందుతారు. రహస్యంగా బ్యాంకు అకౌంట్స్ ప్రారంభిస్తారు. (కొందరి విషయంలో విడాకులు అనివార్యం అవుతాయి). పాల ఉత్పత్తులకు సంబంధించి లాభాలు సంతృప్తికరంగానే ఉంటాయి. ఇంటర్నెట్, వైద్య పరికరాలు అమ్మే వ్యాపారులకు కాలం అనుకూలంగా ఉంది. రాజకీయ పైరవీలు లాభిస్తాయి. మీకున్న రాజకీయ అధికారం కూడా ఉపయోగపడుతుంది. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలలో అవకతవకలు చోటు చేసుకుంటాయి. మీ సన్నిహితుల సహకారంతో వీటిని గాడిలో పెట్టగలుగుతారు. కరోనా వల్ల ఏర్పడిన నష్టాలను కొద్దికొద్దిగా పూడ్చుకుంటారు. వ్యాపారంలో ఒక్కొక్క మెట్టు నిర్మించుకుంటూ మళ్ళీ పూర్వపు స్థితిని సాధించగలుగుతారు. సామాజిక, సేవాకార్యక్రమాలలో, అనాథాశ్రమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సేవ చేస్తారు. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పనిచేసి మంచి ఫలితాలు సాధించి, ఉన్నత అధికారుల మెప్పు పొందుతారు. పోస్ట్‌పోన్ చెక్కులు వివాదాస్పదం కాకుండా జాగ్రత్త వహించండి. ఫైనాన్షియల్ స్కీమ్‌లు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి, మీ స్థానం పెరుగుతుంది. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. లాభం చేకూర్చే ప్రయాణాలు చేస్తారు. విద్యార్థినీ విద్యార్థులకు కొద్దికాలం చదువులో ఏకాగ్రత లోపిస్తుంది. నూతన భాషలు అభ్యసించాలని, జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని, ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. సాంప్రదాయ వంటకాల వైపు మొగ్గు చూపుతారు. ఫాస్ట్‌ఫుడ్స్‌లకు దూరంగా ఉంటారు. కీళ్ళనొప్పులు, ఇ.ఎన్.టి. సమస్యలు ఇబ్బంది పెడతాయి. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. యోగాసనాలు, మెడిటేషన్ వల్ల లాభం పొందుతారు. తెలిసీ తెలియని వైద్యాలు చేయించుకోవద్దు. ఇందువలన తప్పనిసరిగా ఇబ్బందులు ఎదురవుతాయి. పుస్తక పఠనం, గ్రంథరచన పట్ల శ్రద్ధ పెడతారు. పట్టుదలతో కృషి చేస్తారు. దీని వెనుక ఆంతర్యంలో పట్టుదల, ప్రతీకారం పొంచి ఉంటాయి. సందర్భోచిత నిర్ణయాలు తీసుకుని మీ పెద్దరికాన్ని కాపాడుకుంటారు. సహోదర సహోదరీవర్గంతో బాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళని అవసరమైనప్పుడల్లా ఆదుకుంటారు. తల్లిదండ్రులపట్ల మీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారు. కోర్టుపరమైన వ్యవహారాల గురించి విస్తృతమైన చర్చలు కొనసాగిస్తారు. కోర్టుతీర్పులు రాకుండానే మధ్యవర్తి రాజకీయ యత్నాలు చేస్తారు. మీ ప్రయోజనాలను పరిరక్షించుకుంటారు. మీ భాగస్వాముల వద్ద, స్నేహితుల వద్ద మీ నిజాయితిని నిరూపించుకోవలసి రావటం ఇబ్బందికరంగా మారుతుంది. మానసిక వేదనకు కారణమవుతుంది. మీరు అందరిలోనూ ప్రత్యేకంగా ఉండడం కొందరి అసూయకు కారణమవుతుంది. మొండికి పడిన పనులు సానుకూలపడతాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. సెంటిమెంటు వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్త వహించండి. వర్గ వైషమ్యాలు మీ మీద వ్యతిరేక ప్రభావం చూపిస్తాయి. కొంతమందికి ఉద్యోగాలు ఇప్పించి మంచి ఉపకారం చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మొక్కుబడులు తీరుస్తారు. వినూతన్నమైనటువంటి ఆలోచనలతో మీరు ప్రవేశపెట్టే కార్యక్రమాలు జనాకర్షణకు నోచుకుంటాయి. ప్రేమ వివాహాలకు సంబంధించిన విషయాలలో ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. అయితే, చివరకు నిరాశే మిగులుతుంది. పెద్దలు కుదిర్చిన వివాహమే చేసుకోవలసి వస్తుంది. కొంతమంది విషయంలో ప్రేమ వివాహాలు ఫలిస్తాయి. వివాహానంతర పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా మారుతాయి. విడాకులు అనివార్యం అవుతాయి. పరపతి కలిగిన వ్యక్తులతో పరిచయాలు బలపడతాయి. కొన్ని సందర్భాలలో ఇతరులను ఆదర్శంగా తీసుకుని వినూత్న ప్రయోగాలు చేసి నామమాత్రపు ప్రయోజనాలు పొందుతారు. అపరిమితమైన విజ్ఞానాన్ని చేజిక్కించుకుంటారు. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా ప్రతిస్పందించడం మంచిది కాదని గ్రహించండి. మీ ప్రతిస్పందన శత్రువులకు బలం చేకూరుస్తుంది. కేశ సంరక్షణకై మీరు తీసుకునే జాగ్రత్తలు సఫలీకృతం అవుతాయి. స్వార్థపరుల సంకుచిత వైఖరి మీకు స్పష్టంగా అర్థం అవుతుంది. అపరిమితమైన విజ్ఞానాన్ని చేజిక్కించుకుంటారు. కొన్ని దీర్ఘకాలిక కాంట్రాక్టుల పట్ల విముఖత ఏర్పడుతుంది. వివాదాస్పదమైన సంపాదన, ఇతరులకు లాభాలు పంచటం, మానసిక ఉద్వేగం, మిగిలేది కొద్ది మొత్తం. ఈ తరహా వ్యవహారాలు మీకు విసుగును కలిగిస్తాయి. ఇలాంటి పనులకు స్వస్తి చెబుతారు, కొద్దిపాటి ప్రయోజనాలు వదులుకుంటారు. స్త్రీలతో విరోధం, స్త్రీల సహాయ నిరాకరణ, వాళ్ళతో అభిప్రాయభేదాలు ఏర్పడి కొన్ని మంచి కార్యక్రమాలను అనుకున్న సమయానికి పూర్తి చేయలేరు. మీ ఐకమత్య సిద్ధాంతం వల్ల మీరు ఒంటరివాళ్ళవుతారు. కట్టడాల నిర్మాణ సంబంధమైన పనులు అనుకూలిస్తాయి. అందులో పురోగతి బాగుంటుంది. కొన్ని ప్రయోజనాలను వదులుకుని మీ పెద్దరికాన్ని, మర్యాదని నిలుపుకుంటారు. గతించిపోయినటువంటి ఒక జీవి జ్ఞాపకాలు మీ మనోవేదనకు కారణమవుతాయి. (ఇది కొందరి విషయంలో మాత్రమే). దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. జనాకర్షణ పెరుగుతుంది. మీకు ఇబ్బంది కలిగించే ఉత్తర్వులు, మీ ప్రమేయం లేకుండానే రద్దవుతాయి. దైవానుగ్రహం ఉంది అని నిరూపించే విధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. రాజకీయ రంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. స్థిరాస్థుల కొనుగోలుకి సంబంధించి తొందరపడి అడ్వాన్సులు ఇవ్వద్దు. అన్నీ సరిచూసుకుని నిపుణుల సలహాలు తీసుకున్న తరువాత అడ్వాన్సులు ఇవ్వండి. ప్రత్యామ్నాయం లేక చాలామందికి మీరే దిక్కవుతారు. పనిచేసే సామర్థ్యం, నేర్పరితనం ఇవే మిమ్ములను నిలబెడతాయి. పాత విషయాలకు సంబంధించిన వివాదాలు తిరిగి తెరపైకి వస్తాయి. అష్టమూలికా తైలంతో దీపారాధన, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ, నాగబంధంతో దేవతలందరికీ కుంకుమార్చన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. గణపతికి ఇష్టమైనటువంటి తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి. ప్రతిరోజూ ప్రతినిత్యం సర్వదోషనివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణాన్ని కలిపి స్నానం చేయండి. మీకు లేని ఉద్దేశ్యాలు ఆపాదించబడతాయి. మీరు ద్వేషించే వ్యక్తులే మీకు ఆత్మీయులని ఆరోపణ వస్తుంది. మీ వాళ్ళ ప్రతిభ విదేశాలలో రాణిస్తుంది. ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. వ్యాపార విస్తరణకు, ఫ్యాక్టరీ కట్టడానికి సంబంధించి అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. సాంకేతిక నిపుణులతో

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సాన్నిహిత్యం ఏర్పడటం వల్ల మీకు అనుభవంలేని వ్యాపారాలలో కూడా అడుగుపెడతారు. ఖనిజ, లోహ సంబంధమైన వ్యాపారాలు కలిసివస్తాయి. గ్రానైట్స్ వ్యాపారం కూడా లాభిస్తుంది. ప్రత్యర్థివర్గ బలహీనతలను సందర్భానుసారంగా ఉపయోగించుకుంటారు. ప్రింటింగ్, అడ్వర్టైజ్‌మెంట్ రంగంలోని వారికి అనుకూలంగా ఉంది. దురాలవాట్లు ఉన్న వారికి ముఖ్యమైన పనులు అప్పజెప్పి మీరు ఇబ్బందుల్లో పడతారు. కుల, మత, వర్గ విచక్షణ లేకుండా పనిచేసుకునే వ్యక్తిగా, ఏ వర్గానికీ చెందని వ్యక్తిగా అందరికీ మీపై సదాభిప్రాయం ఉంటుంది. ఆత్మీయ వర్గంలోని ఒక వ్యక్తి పేరుమీద పెద్ద స్థాయిలో స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. భవిష్యత్తులో మంచి ధర వస్తుందన్న ఆశతో కొనుగోలు చేస్తారు, మీ అంచనాలు నిజమౌతాయి. కొనుగోలు చేసిన ఆస్థులు నాలుగురెట్లు అవుతాయి. కొంతమంది పొట్ట, ఒళ్ళు తగ్గించుకోవడానికి చాలా డబ్బు ఖర్చు పెడతారు. ఇందువల్ల ఆశించిన ప్రయోజనం ఉండదు. ప్రకటనలు అబద్ధాలు అని తేలిపోతుంది. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ దైవికం అనే పొడితో ధూపం వేయండి. బ్యాంకు రుణాలకు సంబంధించి సింగిల్‌టర్మ్ సెటిల్మెంటు కుదురుతుంది. చందాలు, విరాళాలు ఇవ్వడం ఎక్కువ అవుతుంది. దూరపుకొండలు నునుపు అని భ్రమపడతారు, జీవితంలో పొరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. పెద్దలు నిర్ణయించిన వివాహం సఫలం అవుతుంది. పునర్వివాహం కోసం ప్రయత్నించే వారికి అనుకూలమైన మంచి సంబంధం కుదురుతుంది. మోడువారిన జీవితం మళ్ళీ చిగురిస్తుంది. ఈ రాశివారికి ఆకస్మిక అదృష్టం కలిసివస్తుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. సాధారణంగా జరగవలసిన శుభకార్యాల పట్ల మీకు సరి అయిన అవగాహన ఉంటుంది. ఆందోళన పడరు, కొత్త బంధుత్వాలు ఏర్పడతాయి. ఊబకాయం, అంగవైకల్యంతో బాధపడుతున్న వారిని చూసి మనోవేదన చెందుతారు, మీకు చేతనైనా సహాయాన్ని చేస్తారు. మీ రాజకీయ అధికారం అందుకు ఉపయోగపడుతుంది. సుయోధనుడు, కర్ణుని పరాక్రమాన్ని నమ్ముకుని యుద్ధంలో భంగపడినట్లు మీరు ఇతరుల నుండి సలహాలను తీసుకోవడం మంచికి దారితీయదు. ప్రచార, ప్రసార సాధనాలు మీపై ఎక్కువ ప్రభావం చూపిస్తాయి. శక్తిసామర్థ్యాలు ఎక్కువగా ఉన్న మీకు ఇతరుల సలహాలు అవసరం లేదని గ్రహించండి. వైరివర్గాన్ని బహిరంగంగా విమర్శించి వాళ్ళకు విలువ తీసుకురావద్దు, చాలా విషయాలలో పట్టించుకోనట్లుగా ఉండడం మంచిదని గ్రహిస్తారు. ఉపయుక్తమైన సభలు, బహిరంగ సభలు ఏర్పాటుచేస్తారు. మీ శక్తిసామర్థ్యాలు మరొకసారి నిరూపించుకోగలుగుతారు. ఈ రాశిలో జన్మించిన వారు రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణాన్ని ధరించండి. సంవత్సర ద్వితీయార్థంలో మహాపాశుపత కంకణాన్ని చేతికి ధరించండి. కొన్ని విషయాలలో అందరూ పక్కనే ఉన్నా ఒంటరిగా ఫీల్ అవుతారు. ఈ విషయంలో మీ పద్ధతి మార్చుకోవాలి. మర్మావయవాలకు సంబంధించిన సమస్యలు రావచ్చు. జాగ్రత్త వహించండి. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది.మానవతా విలువలు నశించిపోవడం మీకు బాధ కలిగించే అంశంగా మారుతుంది. బద్దకం, అతినిద్ర వల్ల మంచి అవకాశాలు కోల్పోతున్న మీ సన్నిహితులలో మార్పు తేవడానికి ప్రయత్నిస్తారు. వారిని గాడిలో పెడతారు. ఏ పరిస్థితులు ఏ విధంగా ఉన్నా మీరు మాత్రం కార్యనిర్వహణలో వెనుకంజ వేయరు. సిద్ధగంధాన్ని ధరించండి. సిద్ధగంధంతో, మహాతీర్థం పొడితో ఏ దేవుడినైనా, దేవతనైనా అభిషేకించండి. ఇందువల్ల ధనాకర్షణ, జనాకర్షణ ఏర్పడుతుంది.

కుటుంబం పట్ల శ్రద్ధ ఉందని, ఆప్యాయత ఉందని, కుటుంబ సభ్యులపై విశ్వాసం ఉందని నిరూపించుకోవాల్సి రావటం మీ మానసిక వైరాగ్యానికి కారణమవుతుంది. గణితంలో లోపాలు జరగడం వల్ల పెనాల్టీ చెల్లించాల్సి వస్తుంది. అర్థంలేని ఆలోచనలకు స్వస్తి చెప్పండి. మీకు రావాల్సిన బిల్లులు వాయిదాల మీద వాయిదాలుగా వస్తాయి. పెట్టుబడి పెట్టడానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుంది, భాగస్వాములతో పెట్టుబడి పెట్టిస్తారు. మీరు భాగస్వాములను మోసం చేస్తున్నారనే నిందలు ప్రచారంలో ఉంటాయి. కొంతమంది అమాయకులకు దీర్ఘకాలిక వేధింపులనుండి విముక్తి కలిగిస్తారు, వారికి రక్షణ కలిగిస్తారు, దీనికి మీ రాజకీయ అధికారం ఉపయోగపడుతుంది. చట్టాన్ని, న్యాయాన్ని తెలివిగా ఉపయోగించుకుంటారు. విద్యాసంబంధమైన వ్యాపారాలు బాగుంటాయి, విద్యాసంస్థలు లాభాల బాటలో నడుస్తాయి. మధ్యవర్తి సంతకాలు చేయవద్దు, మధ్యవర్తిగా ఉండవద్దు. స్థిరచరాస్థులకు సంబంధించిన విషయాలలో కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు ఎదురవుతాయి. బంధువులలోని ఒక వర్గం మీతో కలసిరాకపోవడం, వ్యతిరేక వ్యాఖ్యానాలు చేయడం మనస్సుకి కష్టం కలిగిస్తుంది. వాళ్ళు కాళ్ళ బేరానికి వచ్చే విధంగా వ్యూహరచన చేస్తారు. మీకు రావాల్సిన పెండింగ్ బిల్లు ఆలస్యంగా చేతికి అందుతాయి. అతీంద్రియ శక్తుల గురించి, మానవాతీత శక్తుల గురించి చెప్పి మిమ్ములని భయపెట్టాలని అనుకునేవారిని దూరంగా ఉంచుతారు. ఈ సమాజంలో విష మనస్తత్వం కలిగిన వ్యక్తుల వలన చెడు జరుగుతుందని గాని, శ్మశానంలో శాశ్వతనిద్రలో ఉన్నవారి వలన ఎటువంటి అపకారం కలగదనే నమ్మకం కలిగి ఉంటారు. మిమ్ములను ఎంతో అభిమానించే స్త్రీ ఆకస్మికంగా మనస్సు మార్చుకుంటుంది. ఇది మీకు మింగుడు పడని అంశంగా మారుతుంది. అసాంఘిక శక్తులతో (రౌడీలు) మీ స్థాయి మరచి పోరాడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. భయపడి చందాలు ఇవ్వడానికి గాని, దౌర్జన్యానికి విరాళాలు రాల్చడం కాని (ఇవ్వడం) చేయరు. ఇలాంటి విషయాల పట్ల పోరాడటానికి ఎంతదూరం అయినా వెళతారు. పెద్దలకు సంబంధించిన సెంటిమెంటు వ్యవహారాలలో ఏ లోటూ లేకుండా విధి విధానంగా నిర్వహిస్తారు. ఆత్మసాక్షికి విలువనిచ్చి మున్ముందుకు సాగిపోతారు. మీ పోరాటం వలన కార్యాలయంలో మీ సహోద్యోగులకు కూడా ఉద్యోగపరంగా చాలా మేలు జరుగుతుంది. అష్టమూలికా తైలంతో, అరటినార వత్తులతో దీపారాధన చేయండి. భాగస్వాములు, మీరు నమ్మిన సన్నిహితుల పనితీరు మీకు నచ్చదు. ప్రతి విషయానికి తగాదాలుపడి వారి విలువ చెప్పుకోదగిన స్థాయిలో చికాకు కలుగుతుంది. అర్థంలేని తగాదాలకు పరిష్కారం కనిపించదు. మీరుమీరుగా కొన్ని కఠినమైన బాధ్యతలనుండి తప్పుకుంటారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మకంగా ఈ పనిచేస్తారు. నష్టాల దిశగా పయనిస్తున్న కొన్ని వ్యాపార వ్యవహారాలను మీ కృషి, పలుకుబడి వలన లాభాల బాటలో నడిపిస్తారు. మీరు అందరి విషయంలో ఒకే విధంగా ప్రవర్తించి విమర్శలు రాకుండా జాగ్రత్తపడతారు. అన్యభాషలు నేర్చుకోవడానికి విశేషమైన కృషి చేస్తారు. మీరు శ్రమించిన స్థాయిలో మెరిట్ మార్కులను సంపాదించగలుగుతారు. వడ్డీ వ్యాపారాలు, ఫైనాన్స్ వ్యాపారాలకు దూరంగా ఉండడం మంచిది. సంతానానికి సంబంధించిన విషయాలలో బంధువుల సహాయసహకారాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబ ఖర్చులు, వ్యక్తిగతమైన ఖర్చులు ఎక్కువ అవుతాయి. అందుకు తగ్గట్టుగానే ఆదాయం కూడా పెరుగుతుంది. స్టేషనరీ ఖర్చులు, ఇంటి

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సామాను ఖర్చులు, సమాచార సంబంధమైన ఖర్చులు, సెల్‌ఫోన్, ఎలక్ట్రిసిటీ బిల్లుల ఖర్చులు అధికమవుతాయి. ప్రతిష్టాత్మకమైన, రహస్యమైన సమావేశాలకు మీకు ఆహ్వానం అందుతుంది. ఇతరులకు సంబంధించిన స్థిరాస్థులు లిటిగేషన్ వ్యవహారాలు పరిష్కరించి కొంత ప్రయోజనం పొందగలుగుతారు. రాజకీయంగా మీ ద్వారా ప్రయోజనం పొందిన వ్యక్తులు మీ అవసరాలకు తగినవిధంగా సహాయం చేయరు. ఈ విషయమై ఒంటరిగా పోరాడి మీ ప్రయోజనాలను కాపాడుకుంటారు. స్వార్థప్రయోజనాల కోసం దిగజారే వ్యక్తుల ప్రవర్తన మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. వాళ్ళు మీ సహచరులు కావడం మీ మానసిక వేదనకు మరింత కారణం అవుతుంది. కలిసి ప్రయోజనాలు పంచుకుందామన్న కనీస ఇంగిత జ్ఞానం మీ సన్నిహిత వర్గంలో లోపిస్తుంది. అవగాహనా లోపం వల్ల బంధువర్గం, మిత్రవర్గం నష్టపోయి మిమ్మల్ని కూడా కొంతవరకు నష్టపరుస్తారు. జీవితాన్ని ఇప్పుడు చూస్తున్న కోణంలో కాకుండా మరో కోణంలో చూస్తారు. ప్రజలను ఒప్పించి మెప్పించి మీరు అనుకున్న కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయగలుగుతారు. వ్యాపార ప్రదేశం గురించి కొంత వివాదం చెలరేగుతుంది. స్నేహితులతో బంధుత్వం కలుస్తుంది. కొంతకాలం విందులు, వినోదాలు, పిక్నిక్‌లు అధికం అవుతాయి. వైరివర్గంతో ముఖాముఖీ తలపడటానికి ఇష్టపడరు. వాళ్ళ బారినుంచి తప్పించుకోవడానికి మాత్రమే చూస్తారు. పూలతోటలు, పళ్ళతోటలు లాభిస్తాయి. వివాదాస్పద భూమి ఎటువంటి అధికారపత్రం లేకుండా మీకు స్వాధీనం అవుతుంది. రెండు మూడు చోట్ల వాయిదా పద్ధతిలో స్థిరాస్థులు కొనుగోలు చేస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సిద్ధగంధం ధరించండి. దైవికంతో ధూపం వేయండి, అన్ని విధాలా మంచిది. చాలా కాలంగా మీ సహోదర, సహోదరీ వర్గానికి పంచాలనుకున్న ఆస్థిని పంపిణీ చేస్తారు. తేనెటీగలాగా ఎంతో కష్టించి ఓర్పుతో, నేర్పుతో ఒక స్థాయిని సంపాదించుకుంటారు. ఎందుకో, ఏమిటో తెలియనివిధంగా ఎదుటివారు విమర్శల వర్షం కురిపిస్తారు. కష్టపడి విద్యను అభ్యసించడం, మరింతగా కష్టపడి స్థాయిని, సంఘంలో ఒక స్థానాన్ని సమకూర్చుకోవడం కూడా ఒక నేరమా? అనే భావన మీ మనస్సుని కలచివేస్తుంది. కాకులవంటి లోకుల మాటలు ఈటలవలె బాధిస్తాయి. ఒక విధమైన నైరాశ్యభావన కలుగుతుంది. ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు, నీతి, నిజాయితీలు, ప్రేమాస్పదమైన వాతావరణం సమాజంలో మచ్చుకైనా కానరానట్టుగా మనస్సు బాధపడుతుంది. మితిమీరిన మంచితనం వద్దు. కొన్ని దీర్ఘకాలిక వేధింపులనుండి విముక్తి పొందుతారు. పలుకుబడిని, ధనాన్ని ఉపయోగించి కొన్ని సమస్యలను రూపుమాపు కుంటారు. ప్రజాజీవితంలో మీ స్థాయి మరింతగా పెరుగుతుంది. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్ధం సౌర పాశుపత హోమం, సంవత్సరం ద్వితీయార్ధంలో కన్యాపాశుపత హోమం చేయాలి. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మొత్తం మీద ఈ సంవత్సరం చాలా బాగుంది. జీవితంలో మీ స్థాయి మరింతగా పెరుగుతుంది. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు చాలా బాగుంది, విద్యారంగంలో, వైద్యరంగంలో, సాంకేతిక విద్యారంగంలో బాగా రాణిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటారు. తల్లిదండ్రులు పడుతున్న ఆర్థిక కష్టాలలో భాగం పంచుకుంటారు. సహోదర, సహోదరీవర్గాన్ని మంచిదారిలో పెడతారు, స్వసుఖాన్ని కొంతవరకు త్యాగం చేస్తారు. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు బాగుంటాయి. బ్యూటీ పార్లర్లు, ఫ్యాన్సీ షాపులు బాగా సాగుతాయి. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేస్తున్నవారికి కాలం అనుకూలంగా వుంది. మీ సున్నిత మనస్తత్వం వల్ల ఇబ్బందులు ఏర్పడుతాయి. విమర్శలను లెక్క చేయకుండా ఉంటే చాలా మంచిది. మహోన్నతమైన ఆశయాల సాధన దిశగా పయనిస్తారు. దూరప్రాంత విద్యావిషయాలు కలసివస్తాయి. విదేశీ, వన సంబంధమైన విషయాలు లాభిస్తాయి. విదేశాలలో ఉద్యోగాలకోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). చదువుకు సంబంధించిన బ్యాంకు రుణాలు లభిస్తాయి. పెద్దలమీద గౌరవంతో కొన్ని నిర్ణయాలు వెనక్కు తీసుకుంటారు. బంధువులతో భేదాభిప్రాయాలు రాకుండా జాగ్రత్తపడతారు. ఆర్థిక వ్యవహారాలు ఒక దరికి వస్తాయి. చిట్టీలవల్ల, ఫైనాన్స్ వ్యాపారాల వల్ల నష్టపోతారు. పొదుపు పథకాలు అమలుపరుస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్థుల విలువ పెరుగుతుంది. మెరిట్ మార్కులు సాధిస్తారు. కొంతమంది విషయంలో ప్రేమపెళ్ళి వ్యవహారాలు వివాదాస్పదం అవుతాయి. అసూయాగ్రస్తులైన తోటి స్త్రీలవల్ల ఇబ్బంది పడతారు. అత్యున్నత సాంకేతిక విద్యను (ఐ.ఐ.టి) అభ్యసిస్తారు. టి.వి, సినిమారంగంలో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంది. అరటినార వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. పోలీసు ఉద్యోగాలకు సెలెక్ట్ అవుతారు. తాత్కాలిక ఉద్యోగులకు, ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. సంతానాన్ని గాడిలో పెట్టగలుగుతారు. మధ్య మధ్యలో జీవితభాగస్వామితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. కొందరి విషయంలో జీవితభాగస్వామి దురభ్యాసాలవల్ల ఆందోళనకు గురవుతారు. స్వంత ఇంటి కల నిజమవుతుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సామాజిక సేవాకార్యక్రమాలలో మీరు చేస్తున్న సేవకు అవార్డులు వస్తాయి. కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు కానీ, అవి ఆచరణలో సాధ్యం కావు. ఉద్యోగపరంగా మంచి మార్పులు సంభవిస్తాయి. అవి మీ మంచికే దారితీస్తాయి. మీకు జరిగిన అన్యాయానికిగాను భయపడకుండా సమాజ పోకడను లక్ష్యం చేయకుండా న్యాయస్థానాలకు వెళతారు. కొంతకాలం పిల్లల జీవితమే ఆధారంగా సంసారాన్ని నెట్టుకొస్తారు. జీవితభాగస్వామికి తెలియకుండా మీరు సమాలోచన చేసే కార్యక్రమాలు వ్యతిరేక ఫలితాలను ఇస్తాయి. మీరుచేసే దానాలే మిమ్ములను రక్షిస్తాయని భావిస్తారు. వ్యాపారపరంగా నూతన ఆలోచనలు కలసివస్తాయి. ఇతరుల్లో మార్పు తేవాలని, తాము అనుకున్నది సామరస్యంగా సాధించు కోవాలని చూస్తారు. సందర్భాన్నిబట్టి మాట్లాడడంలో నేర్పు ఉంటుంది. అది మీకు ఎంతగానో లాభిస్తుంది. భవిష్యత్ ప్రణాళిక చక్కగా నిర్మించుకుంటారు. చిన్నతనం నుండే కష్టసుఖాలను, ఎత్తుపల్లాలను చూస్తారు. జీవితంలో ఎంతో అనుభవం,

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఎన్నోరంగాల పట్ల స్పష్టమైన అవగాహన చిన్న వయస్సులోనే ఏర్పడుతుంది. వివాహం జరుగుతుంది, సంతానప్రాప్తి కలుగుతుంది, ఊహించిన ఇబ్బందులు ఎదురుకాకుండా నడిచిపోతాయి. మాట తప్పే మనుషులు, ఉపయోగించుకొని ప్రత్యుపకారం చేయని వాళ్ళు జీవితంలో అధికంగా కష్టం కలిగిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. ఇంటా బయటా మీదే పైచేయి ఉంటుంది. ఇతరుల ఆవేశాన్ని మీకు అనుకూలంగా మార్చుకుంటారు. వ్యక్తిగత ప్రయోగార్థమైన వాటిని ధన,కనక,వస్తు, వాహనాలను జాగ్రత్తగా భద్రపరుచుకొంటారు. ఆగిపోయిన కార్యక్రమాలు తిరిగి పూర్తిచేస్తారు. కరోనా వలన తగిలిన దెబ్బలను తట్టుకుని నిలబడతారు. కీలకనిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు అనుకూలిస్తాయి. విదేశీయాన సంబంధమైన అన్ని విషయాలు లాభిస్తాయి. సామాజిక సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. కోపాన్ని అదుపులో ఉంచుకుంటే చాలా సాధిస్తారు. కుటుంబంలో ఐక్యత, ప్రశాంతత ఉన్నంతవరకూ బైట అన్ని విషయాలను విజయపథంలో నడిపించగలుగుతారు. పత్రికలు, సమాచార సాధానాల వల్ల ప్రయోజనం, నష్టం సరిసమానంగా ఉంటాయి. స్త్రీలకు జీవితభాగస్వామి, సంతానం వల్ల కొంత ఒడిదుడుకులు ఏర్పడినా చివరకు సమస్యలు సమసిపోతాయి. చాలా విషయాలలో మనోధైర్యమే రక్షిస్తుంది. ఆడంబరం లేని పూజా విధానం, రహస్యంగా చేసే దానాలు మంచి ఫలితాలనిస్తాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి, మంచి ఫలితాలు ఉంటాయి. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. ఓం నమశ్శివాయ వత్తులతో శివలింగం దగ్గర దీపారాధన చేయండి, గణపతి అనుగ్రహం గురించి తెల్లజిల్లేడు వత్తులతో, మహా విష్ణువు అనుగ్రహం కోసం ఓం నమోనారాయణ వత్తులతో దీపారాధన చేయాలి. అరిష్టాలు పోవడానికి అరటినార వత్తులతో దీపారాధన చాలా మంచిది. మంచి మిత్రులకు ఇచ్చిన వాగ్దానాలు మరువకండి, మేలు జరుగుతుంది. సహాయ సహకారాలు అర్థించే వారందరూ అవకాశవాదులు, దొంగలు కాదని గ్రహించండి, ఒకప్పుడు వాళ్ళు కూడా బాగా బతికిన వాళ్ళేనని గమనించండి. మీరు గతంలో ప్రయత్నించిన సాంకేతిక ఉద్యోగాల కోసం తిరిగి ప్రయత్నించండి. అనుకూలమైన ఫలితాలు వస్తాయి. ఆరోగ్య విషయాలకు ప్రాధాన్యతనివ్వండి, ఆయుర్వేద వైద్యం వల్ల మేలు పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు. రాజకీయాలు లాభిస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం అంతా మీ హవా నడుస్తోంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా
సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

త్రిశూల్

మీకు, మీ కుటుంబసభ్యులకు దగ్గరివరకు వచ్చిన సంబంధాలు, అవకాశాలు దూరంగా పోతున్నాయా ? నరఘోష, బంధుఘోష అధికంగా ఉందా ? ఉద్యోగంలో శాంతి లేదా ? పిల్లలు అలవాట్లు బాగాలేవా ? అనారోగ్యం ప్రతినెలా ఇంట్లో ఎవరో ఒకరికి, డబ్బునష్టం వంటి సమస్యలకు త్రిశూల్‌ని ఉపయోగించడం వలన ఆ సమస్యల నుండి బయటపడతారు. ఇది విజయప్రాప్తికి కారణమవుతుంది.



2022-2023 లో కర్కాటకరాశి ఫలితములు

ఆదాయం 05	వ్యయం - 05	రాజ - 05	అవ - 02

పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టిన వారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

కర్కాటక రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. అయితే అందులో ఎక్కువగా మంచి ఫలితాలు ఉన్నాయి. ఈ రాస్యాధిపతియైన చంద్రుడు బిందుప్రస్తార అష్టకవర్గులో నాలుగు బిందువులు కలిగి మధ్యస్థమ ఫలితాలు ఇస్తాడు. ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేని కారణం చేత ఈ రాశివారికి స్థిరాస్తులు కలిసొస్తాయి. వృత్తి ఉద్యోగాల పరంగా అబివృద్ధి, శుభకార్యాలు ఘనంగా చేయడం, ప్రజలలో మంచి ప్రఖ్యాతి, ఆరోగ్యవృద్ధి, మానసిక సంతోషం కలిగించేటువంటి సంఘటనలు, సమాజంలో గౌరవప్రతిష్ఠలు ఇవన్నీ అనుకూలంగా ఉన్నాయి. సర్వాష్టకవర్గుని కూడా పరిశీలించడం జరిగింది. ఆర్థిక, విద్యా విషయాలు సంతృప్తికరంగా ఉన్నాయి. ఆర్థికంగా గొప్పగా కాకపోయినా అవసరాలకు ఇబ్బందిలేని ఆర్థికస్థితి వుంటుంది. వృత్తి, ఉద్యోగాలపరంగా కొన్ని ఒడిదుడుకులను అధిగమిస్తారు. మీస్థాయిని, స్థానాన్ని నిలబెట్టుకుంటారు. మిమ్ములను కీలక సమయంలో ఆదుకుంటాడని భావించిన వ్యక్తి భీష్మునివలె అస్త్ర సన్యాసం చేస్తాడు. మీరు ఒంటరి పోరాటం చేసి విషయాలను చక్కబెట్టవలసిన పరస్థితి గోచరిస్తుంది. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలు బాగుంటాయి. కొన్ని ఆరోపణలు వచ్చినా అవి అబద్ధం అని తేలిపోతుంది. మీ నేతృత్వంలో నడిచే సామాజిక సంస్థలకు, అనాధశరణాలయాల వంటి వాటికి, ఆధ్యాత్మిక సంస్థలకు విరాళాలు అందుతాయి. కుటుంబ సమస్యలు కొంత ఇబ్బందికరంగా మారుతాయి. గతించిన (జీవి) వ్యక్తి జ్ఞాపకాలు ప్రతిసందర్భంలోను గుర్తుకువస్తాయి. సౌఖ్యాలు అనుభవించవలసిన వారు శాశ్వతంగా దూరమై ఆ సౌఖ్యాలు మీరు అనుభవించవలసిన స్థితిలో మనస్సు, గుండె మొద్దుబారినట్లు నిస్సహాయస్థితి ఆవరిస్తుంది. కాలం అనే మహాసముద్రాన్ని ఈదగలిగిన శక్తి మానవునికి లేదని గ్రహిస్తారు. సరిపెట్టుకోవడం, మరిచిపోవడం తప్పనిసరి అని తెలుస్తుంది. పరిష్కారంలేని సమస్యల గురించి ఆలోచన చేయడం అనవసరం. యాంత్రికంగా మీ పనులలో నిమగ్నమవుతారు. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). చంద్రసమిధలతో చెవులను కాల్చినట్టి కొన్ని నిజాలను భరించి తీరవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బంధువులలో, స్నేహితులలో వైషమ్యాలు పెచ్చరిల్లకుండా, విధ్వంసానికి దారితీయకుండా ముందు జాగ్రత్తలు

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తీసుకుంటారు. ఐ.ఏ.ఎస్., ఐ.పిఎస్. గ్రూపు సర్వీసులకు ఎంపిక అవుతారు. విద్యారంగంలో ఘనవిజయం సాధిస్తారు. పోటీపరీక్షలలో మీ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తారు. అనుకూలమైనటువంటి ఫలితాలను సాధిస్తారు. ఆహారధాన్యాల వ్యాపారాలు, హోటల్ వ్యాపారులు, నీళ్ళ వ్యాపారులు, విద్యాసంస్థల యజమానులు, డాక్టర్లు, గొప్ప ఫలితాలను సాధిస్తారు. ఆర్థికంగా ఆశించిన దానికన్నా ఎక్కువగా సంపాదిస్తారు. నికృష్టమైన వ్యాపారాలు చేసేవారికి అనుకూలమైన కాలం. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రచారంలో ఉన్న నిందలను సమర్థవంతంగా తిప్పి కొడతారు. మీడియా తోడ్పాటు లభిస్తుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. ఇది మీ మానసిక సంతోషానికి కారణమవుతుంది. గొప్ప సంబంధం కుదరడం, అబ్బాయి, అమ్మాయికి పరిస్పరం ఇష్టపడడం ఇవన్నీ మీకు కలిసొచ్చే అంశాలుగా గోచరిస్తున్నాయి. దిక్కుతోచని స్థితిలో ఉన్న బంధువులను ఆదుకుంటారు. కప్పు సాంబ్రాణితో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి. రౌడీలు, అసాంఘిక శక్తులను మీ పేరు బయట పెట్టకుండా చట్టానికి పట్టిస్తారు. మీ కార్యక్రమాలు సంస్థల పరివేక్షణకు సమర్థులైనవారిని నియమిస్తారు. ఆంతరంగికుల సలహాలు పాటించి ప్రయోజనం పొందుతారు. అనుమానాలు నివృత్తి చేసుకుని పాత మిత్రులను తిరిగి దరి చేర్చుకుంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసం నష్టానికి దారితీస్తుందని గ్రహించండి. దీర్ఘకాలిక ఋణాలు తీర్చివేస్తారు. ఇందులో కూడా కొంత రాయితీ లభిస్తుంది. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తాయి. ఆర్థిక మాంద్యాన్ని మీరు అధిగమిస్తారు. అసమర్థులైన రాజకీయ అధికార దురంధరుల వల్ల ఎలాంటి ఉపయోగం లేకపోవడం మీ నిరాశకు, కోపానికి కారణం అవుతుంది. దీర్ఘకాలిక శత్రువర్గాన్ని దెబ్బతీస్తారు. విధిలేని పరిస్థితిలో మీ ఉనికికి ముప్పు వస్తుందని భావించి శత్రువర్గ విషయంలో కఠినంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. యాదృచ్ఛికంగా జరిగే సంఘటనలు మీకు లాభిస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి. విదేశాలలో విద్యను అభ్యసించాలనే మీ కోరిక కొంతకాలం వాయిదా పడుతుంది. తర్వాత అదే సఫలమవుతుంది. బంధువుల సహాయసహకారాలు లభిస్తాయి. సంబంధం కలుపుకోవాలనే మీ బంధువుల కోరికను మీరు వ్యతిరేకిస్తారు. వృత్తి, ఉద్యోగాలపరంగా కొంత విపక్షతకు గురి అవుతారు. మానసిక, సంతోషం, ప్రొఫెషనల్ సాటిస్‌ఫాక్షన్ కరువవుతుంది. సామర్థ్యంలేని వారు గంటగంటకూ ఎదుగుతారు. ఇది కలియుగ మహత్యం. దౌర్భాగ్యమే సామర్థ్యం, కులమత వర్గాలే అర్హతలు అవుతాయి. ఇలాంటి వాతావరణాన్ని సహించలేక దూరంగా తప్పుకోవాలని భావిస్తారు. కుటుంబంలో మీ ప్రమేయం లేకుండానే తగాదాలు, శపథాలు, ఆదిపత్యపోరు అధికం అవుతాయి. ఎవ్వరికీ ఏమీ చెప్పలేని పరిస్థితి, చెప్పినా వినిపించుకునేవారు లేని పరిస్థితి ఏర్పడుతుంది. కొంతమంది స్త్రీల వల్ల ఇబ్బందులు రావచ్చు. కొంతమంది స్త్రీలు మీ జీవితంలో ప్రవేశించే ప్రయత్నం చేస్తారు. ఇటువంటి ఆపదలను అధిగమించడానికి అన్యమనస్కంగానే వివాహానికి అంగీకరిస్తారు. వ్యక్తిత్వం కాపాడుకోవడానికి. సిద్ధాంతాలను పరిరక్షించుకోవడానికి కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలను వదులుకుంటారు. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. సహోదర, సహోదరీవర్గం చేసిన అప్పులను తీరుస్తారు. పెడమార్గం పడుతున్న హితులను, సోదరులను మంచి దారికి తెస్తారు. వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా సాయపడతారు. తెల్లవారు ఝామున వచ్చే ఆలోచనలు ఫలిస్తాయి. సంగీత, సాహిత్యరంగాలలో పురోగతి సాధించాలని నిర్ణయించుకుంటారు. సంగీతం బాగా కలిసొస్తుంది. ఈ దిశగా విశేషమైన కృషిచేస్తారు. గృహంలో ప్రశాంత వాతావరణానికిగాను ఎంతో శ్రమిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వల్ల వచ్చే ఆదాయం ఎంతో ఉపకరిస్తుంది. చౌకగా కొన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఇదే బంధువుల అసూయకు కారణమవుతుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన లీజులు, ఆక్షన్స్, రెన్యువల్స్ లైసెన్సులు అనుకూలంగా ఉంటాయి. మీరు నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకుంటారు. ప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కరు. సహోదర, సహోదరీ వర్గానికి ఆర్థికసహాయం చేసి జీవిత భాగస్వామికి విరోధం అవుతారు. మీ వ్యక్తిగత అభిప్రాయాలను నెగ్గించుకోవడానికి అధిక ప్రాముఖ్యతను ఇస్తారు. పెద్దవాళ్ళ సలహాలు కాని, సూచనలుగాని మీకు రుచించవు, వినరు. మీ అంతరంగికులు చెప్పిన మాటలు మీకు తోచిన ఆలోచనలు అమలు చేస్తారు. దాదాపు మీవి ఏకపక్ష నిర్ణయాలు అవుతాయి. తప్పులు చేసిన వారిని కాపాడే ప్రయత్నంలో మీరు కూడా కొన్ని ఇబ్బందులకు గురువుతారు. ఆరోగ్య విషయంలో కొన్ని ఒడిదుడుకులు ఉంటాయి. అలంకార సంబంధమైన వ్యాపారాలు బాగుంటాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి, సిద్ధగంధాన్ని ధరించండి. నాగబంధం అనేటువంటి కుంకుమతో స్త్రీ దేవతలందరినీ పూజించవచ్చును. ఇది అత్యున్నతమైన కుంకుమ. ఈ రాశికి సంబంధించిన కొద్దిమంది విషయంలో వైవాహిక స్పర్థలు అధికమవుతాయి, విడాకులు వంటివి సంభవించవచ్చు, విడాకుల అనంతరం సంతానం విషయంలో మనోవేదన ఏర్పడుతుంది. అధికారుల మనస్సు నొచ్చుకోకుండా పనులు చక్కదిద్దుకోగలుగుతారు. ధర్మానికి మీరు కట్టుబడి ఉంటారు. ఇతరులు కూడా అలాగే ఉండాలని భావిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో భూమి సంబంధమైన విషయ వ్యవహారాలకు మధ్యవర్తిగా వుండి వాటిని సానుకూలపరచి ఆర్థిక ప్రయోజనం పొందుతారు. అధికారులను మెప్పించి కోరుకున్న చోటుకి బదిలీ చేయించుకుంటారు. పెండింగ్‌లో ఉన్న పనులు సానుకూలపడతాయి. ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. ఆర్థిక ప్రయోజనాలు సున్నితమైన అంశాలతో, వివాదాస్పదమైన వ్యక్తులతో ముడిపడి ఉంటాయి. ఓర్పుతో, నేర్పుతో మీ ప్రయోజనాలను రక్షించుకోగలుగుతారు. మీ సహనానికి పరీక్షలు ఎదురవుతాయి. ధర్మబద్ధంగా మీకు రావాల్సిన ధనం కొద్దికొద్దిగా మీ చేతికి అందుతుంది. అయినా ఓర్పు వహిస్తారు. శారీరకంగా, మానసికంగా తగిన విశ్రాంతి లభించదు. ఇతరుల మీద అతిగా ఆధార పడుతున్నామన్న భావన ఏర్పడుతుంది. వెన్నుపోటు దారులకు అవకాశం కల్పించవద్దు. జాగ్రత్త వహించండి. నిర్మాణ సంబంధమైన పనులు నిదానంగా సాగుతాయి. అర్థంలేని ఆలోచనలు కొన్ని అనర్థాలు తెచ్చిపెడతాయి. సమాజంలో పలుకుబడి కలిగిన కీలకమైన వ్యక్తులను మీ వైపు మలచుకోవడంలో విజయం సాధిస్తారు. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. సంతానాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలని మీరు ఎంతగానో ప్రయత్నాలు చేస్తారు. మీ పేరు ప్రతిష్ఠలకు ఎటువంటి మచ్చ రాకుండా అత్యంత జాగ్రత్త వహిస్తారు. వ్యూహ ప్రతివ్యూహాలను రచించడంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. మీ వైరివర్గాన్ని బోల్తా కొట్టించడానికి మీరు పన్నిన వ్యూహం ఫలిస్తుంది. కొన్ని సందర్భాల్లో స్త్రీల సహాయ సహకారాలు, వృద్ధుల, పెద్దల ఆశీస్సులు మీకు లభిస్తాయి. దూరప్రాంతాలకు వెళ్ళి చదువుకోవాలనుకునే మీ ఆలోచనలు సంవత్సర

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ద్వితీయార్థంలో ఫలిస్తాయి. కీలకమైన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చగలుగుతారు. మీ వర్గానికి సంపూర్ణ న్యాయం చేయగలుగుతారు. రాజకీయ సంబంధమైన అధికారం ఉపయోగపడుతుంది. ఇతరులకు కొద్దిగానే సహాయం చేస్తారు. పక్షపాత వైఖరితో వ్యవహరించారని మీపై విమర్శలు వస్తాయి. మీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉంది. ఇతరుల దుష్ప్రభావం, మాటల ప్రభావం సంతానం మీద ఉన్నదని గ్రహిస్తారు. రాజకీయ రంగంలో మీ అంచనాలు ఫలిస్తాయి. పదవీప్రాప్తి సంభవం. మీ సన్నిహిత వర్గం, స్నేహితులు ఆరంభ సూరత్వంతో కొన్ని వ్యాపారాలు ప్రారంభిస్తారు. అవి పురిటిలోనే సంధి కొడతాయి. వాళ్ళను ఆదుకోవాల్సిన బాధ్యత మీ మీద పడుతుంది. సనాతన విద్యలపట్ల ఆసక్తి చూపుతారు. చిన్నపాటి ప్రయోజనాలను కూడా వదులుకోరు. శుభకార్యాలకు సంబంధించిన ప్రసంగాలు, రాజీలు, రాయబారాలు ఫలిస్తాయి. ముఖ్యమైన కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. మిత్రులనుండి వచ్చే చిన్న పాటి సమస్యలు, సమాజంలో మీ ప్రతిష్టకు ఇబ్బందిగా మారుతాయి. మీ సామాజికవర్గం వారే మిమ్మల్ని దూరంగా ఉంచడం కొంత ఇబ్బంది కలిగించే పరిణామంగా మారుతుంది. మీ ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో పనిచేయదు. అయితే కృత్రిమంగా, ప్రభుత్వపరంగా స్వల్ప ఇబ్బందులు రావచ్చు, వాటిని మీరు తేలికగా అధిగమించ గలుగుతారు. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్త దోషాలు నశిస్తాయి. సొంత విషయాలకు, స్వజనులకు సంబంధించి అధికంగా ఖర్చుపెడతారని మీ మీద వచ్చిన ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుంది. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చలతో సమస్యను పరిష్కరించడానికి ప్రాధాన్యతనిస్తారు. మీపై పడిన నిందల బరువును దింపుకుంటారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నుల గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. మీ వాళ్ళు ఇబ్బందిపడడం, సమస్యలలో ఇరుక్కుపోవడం, విడాకులు, భార్యాభర్తలు విడిపోవడం వంటి సమస్యలు మీ మానసిక వేదనకు కారణమవుతాయి. రాబోయే రోజులు చాలా గడ్డు రోజులని వాటిని ఎదుర్కోవడం మీవల్ల కాదని నిరుత్సాహపరిచే శల్య సారథ్యం చేసే వ్యక్తులను దూరంగా ఉంచండి. మీ స్వయంకృతాపరాధాలు, తప్పుడు నిర్ణయాలు పెద్దగా నష్టం కలిగించవు, ప్రభావం చూపవు. మీరు అభిమానించి ఒక స్థాయికి తీసుకునివచ్చిన మనుషులు మీ పట్ల సక్రమంగా ప్రవర్తించరు, కృతజ్ఞత చూపించరు, పైగా మీ వైరివర్గానికి సహాయం చేస్తారు. అదృష్టవశాత్తు, ఒకనాటి మీ శత్రువులు మీకు మిత్రులు కావడంవల్ల మీకు మనశ్శాంతి, ఊరట కలుగుతుంది. నమ్మకద్రోహాన్ని మీరు భరించలేరు, ఈ సంఘటనలు పదేపదే గుర్తుకువచ్చి మనస్సును బాధిస్తాయి. కొన్ని సమస్యలను ధైర్యంగా, ఒంటరిగా ఎదుర్కోవాలని నిర్ణయించుకుంటారు. భగవదానుగ్రహం వల్ల సమస్యలను దాటుకుని అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. మీ కష్టానికి తగిన ఫలితం లభించినందుకు సంతోషం కలుగుతుంది. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. గ్రీన్ కార్డు లభించే ప్రయత్నాలు దాదాపు చివరిదశకు చేరుకుంటాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగంలో ఒడిదుడుకులు ఏర్పడతాయి. స్టేషనరీ వ్యాపారస్థులకు అలంకార సామాగ్రి విక్రేతలకు, గృహనిర్మాణ సంబంధ సామాగ్రి విక్రేతలకు అనుకూల వాతావరణం సూచిస్తున్నాయి. విద్యాసంబంధమైన సంస్థలు నడిపేవారికి కూడా కాలం అనుకూలంగా ఉంది. వైద్యులకు ఖ్యాతి, రెండుచేతులా సంపాదన సూచిస్తున్నాయి. వంశపారంపర్యంగా వస్తున్న కొన్ని ఆచారవ్యవహారాలను సక్రమంగా నిర్వహించలేక మాట పడతారు. కాఫీ, టీ, చిరుతిండ్ల మీద అభిరుచి పెరుగుతుంది. క్రీడా సంఘాలలో మీకు ప్రముఖమైన పాత్ర లభిస్తుంది. అధికారంలో ఉన్న మీరు పలుకుబడిని ఉపయోగించి కొంత మంది వ్యక్తులకు మరచిపోలేని సహాయం చేస్తారు. సుదీర్ఘమైన కాలగమనంలో ఎన్నో మజిలీలు మనస్సుకు నచ్చిన, నచ్చని సంఘటనలు, ఎంతచేసినా నచ్చని పనులు, అడుగడుగునా అభద్రతా భావన, ఎవరికి సహాయంచేసినా వ్యతిరేక ఫలితాలే, ఎటూ తోచనటువంటి స్థితి, అపనమ్మకంతోనే ఎదుటివారిని నమ్మి కాలం గడపవలసిన స్థితి, మానసిక అశాంతికి కారణమవుతుంది. అన్నింటికీ అతీతంగా మీ మనస్సును రాయి చేసుకుంటారు. అవసరమైన సమయంలో సహోదర, సహోదరీ వర్గం అండదండగా నిలుస్తారు. అన్నదమ్ముల ఐకమత్యం వల్ల భార్యవైపు బంధువులతో విరోధాలు వస్తాయి. శాడిస్టిక్ నేచర్ గల స్త్రీలవల్ల కొంతకాలం ఇబ్బందిపడతారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. పుణ్యనదీ జలాలలో స్నానమాచరించి మనశ్శాంతిని పొందుతారు. ప్రతిరోజూ సిద్ధగంధం ధరించండి, సిద్ధగంధంతో పూజ చేయండి, ఇది అత్యంత శుభప్రదమైనది. దైవధ్యానము, మంత్రానుష్టానం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుంది. దీర్ఘకాలిక అనారోగ్య బాధలు దాదాపుగా సమసిపోతాయి. మీ భాగస్వాముల నిర్ణయాల వల్ల ఎంతో లాభం పొందవలసిన వ్యవహారంలో కొద్దిపాటి ప్రయోజనాలు మాత్రమే దక్కుతాయి. భాగస్వాముల అత్యుత్సాహం వల్ల కొన్ని నష్టాలు సంభవిస్తాయి. రావాల్సిన లాభాలు రాకపోవడం, అధికారులతో వివాదాలు ఏర్పడతాయి. మీరు ఊహలోకాలకు తెరదించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వాస్తవ విషయాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కళా, సాహిత్య రంగాలలో మీరు చేసిన కృషికిగాను ప్రశంసాపత్రాలు, అధికార పత్రాలు వంటివి చేతికి అందుతాయి. కీలక సమయంలో మీకు అండగా నిలిచే అధికారికి స్థానచలనం రావడం వలన తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదుక్కొంటారు. దొంగస్వామీజీల వల్ల, దొంగ జ్యోతిష్కుల వల్ల నష్టపోతారు. విదేశాలనుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా స్థిరమైనటువంటి ఆస్థులు కొనుగోలుచేస్తారు. ఇందువల్ల బంధువులలో అసూయాద్వేషాలు కలుగుతాయి. ఎవ్వరు చెప్పినా వినని వారు మీ మాట వింటారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించుకు పోతున్నాయన్న భావన మీకు కలుగుతుంది. మీ వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలు, వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలియడం వల్ల వివాదాలు, విమర్శలు, పోటీ మొదలైనవి చోటు చేసుకుంటాయి. కుటుంబ విషయాలను నిర్లక్ష్యం చేసినందుకు తగిన మూల్యం చెల్లించవలసిన పరిస్థితి వస్తుంది, పద్ధతులు మార్చుకుంటారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. వృత్తి, ఉద్యోగాలకు సంభందించిన ఒక ముఖ్య విషయం కలిసివస్తుంది, ఆ విషయాన్ని రహస్యంగా ఉంచుతారు. మానసిక ఉల్లాసానికి ప్రాముఖ్యతనిస్తారు, మానసిక వత్తిడి తగ్గించుకునే ప్రయత్నం చేస్తారు. ఆయుర్వేద చిట్కాలు, ప్రకృతి వైద్య సంబంధించిన విషయాలు మీకు అనుకూలిస్తాయి. వాటిని ఆచరిస్తారు. గతించిన జీవుల జ్ఞాపకాలు బాధిస్తాయి, వాళ్ళ ఆత్మశాంతికి ఆచరించవలసిన మంచిపనులు కొన్ని చేస్తారు. నూతన గృహం, నూతన వాహనం ఏర్పడుతుంది. ఎంత చేసినా తగిన గుర్తింపు పొందలేదనే భావన కొన్ని సందర్భాలలో కలుగుతుంది. గతంలో వివాదాస్పదమైన డాక్యుమెంట్స్ తిరిగి తెరమీదికి రావడం వలన మీకు లాభం

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

చేకూరుతుంది. సరి అయిన సమయంలో మీ ప్రయోజనాలు మీకు దక్కకపోయినా, కొంత ఆలస్యంగానయినా మీకు మరింత ప్రయోజనాలు చేకూరుతాయి. మాట నిలకడలేని మనుష్యుల వల్ల కొన్ని ఇబ్బందులు, కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. కార్యాలయంలో మీ పట్ల వ్యతిరేక భావన లేకపోయినా అభిమానాలు, ఆప్యాయతలు తగ్గినట్లుగా తోస్తుంది. ఇది కొంతకాలం ప్రభావం చూపుతుంది. ఎవరో చేసిన తప్పిదానికి మీరు కొంతమందికి విరోధం అవుతారు. వృత్తి, వ్యాపారాల పరంగా కొద్దికాలం పోరాటం తప్పదు. మీతో జాగ్రత్తగా మసలుకోవడం ఎందుకైనా మంచిదని చాలామంది గ్రహిస్తారు. సన్నిహిత, సహచర వర్గం చేసే కార్యక్రమాలను మీరు దగ్గర ఉండి పర్యవేక్షిస్తారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా మెలుగుతారు. సంవత్సర ద్వితీయార్ధంలో నష్టం వస్తుందనుకున్న వ్యాపారంలో నష్టం రాదు, దైవం అండగా ఉన్నాడన్న భావన బలపడుతుంది. వివాహాది శుభకార్యాల విషయంలో మీ అభిప్రాయాలను వాయిదా వేయడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎదుటివారు మెచ్చుకున్నా, నొచ్చుకున్నా మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలియజేయండి. మీ వల్ల ఇతరులు చెడిపోయారన్న మాట రాకుండా జాగ్రత్త వహించండి. సన్నిహిత సహచర వర్గం బలం పుంజుకుని కొంత అండగా నిలబడగలుగుతారు. వీసా, పాస్‌పోర్టు లభిస్తాయి. మీ అంతరాత్మకు విరుద్ధంగా ఒకరికి సన్నిహితం అవుతారు. నూతన విద్యను అభ్యసించాలని ఉత్సాహపడే వారికీ విదేశాలలో చదువుకుని, ఉద్యోగం చేసి అప్పులు తీర్చి కుటుంబ స్థాయిని పెంచాలని ఆరాటపడే వారికి ఇది అనుకూల కాలం. ఎప్పుడో కొనుగోలు చేసిన స్థిరాస్థికి విలువ పెరుగుతుంది. జీవితంలో నూతన వ్యక్తులు ప్రవేశిస్తారు, నిష్క్రమిస్తారు. మీరు మాత్రం రాగభావ ద్వేషాలకు అతీతంగా ప్రవర్తిస్తారు. విద్యార్థినీవిద్యార్థులు విశేషంగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కొన్ని సందర్భాలలో అనుకూల ఫలితాలు ఆలస్యమయినా ఉత్తమ ఫలితాలకు ఢోకాలేదు. మీ మిత్రుల రాజకీయ అధికార ప్రయత్నాలకు మీరు ఎంతగానో సహాయపడతారు. ప్రేమవివాహాలు ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ప్రభావం చూపిస్తాయి. కష్టపడి దాచిన సొమ్ముతో ఒక స్థలాన్ని గాని, కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఒక షాపునుగాని కొనుగోలు చేస్తారు. బంధువులతో సంబంధం కలుపుకోవడానికి అవకాశం వస్తుంది. మీరు ఆలోచనలో పడతారు. మీ సన్నిహిత బంధువర్గం ఉద్దేశ్యపూర్వకంగా కీలకమైన డాక్యుమెంట్స్‌లో మీ పేరు లేకుండా చేస్తారు. వాళ్ళు చేసిన ద్రోహం మీ మీద ప్రభావం చూపించదు. సన్నిహితంగా ఉండే వ్యక్తులతో కొంతకాలం దూరం ఏర్పడుతుంది. నూతన వృత్తి, ఉద్యోగాలలో ఆ కుర్చీలో కూర్చుని, అవకతవకపనులు చేసినవారి తప్పులను సవరించవలసి వస్తోంది. వేళకు తిండి, నిద్ర కూడా కరువవుతుంది. మహిమాన్వితమైన వస్తువులని, వీటిని కొనాలని కొంతమంది మోసగాళ్ళు మిమ్ములను కలుస్తారు. వాళ్ళను చట్టానికి అప్పగించి దేహశుద్ధి చేయిస్తారు. మిమ్ములను మోసం చేసే ప్రయత్నాలు ఎంత చిన్నవైనా సహించరు. స్త్రీ సంతానం పట్ల మీ ప్రేమ వెల్లడవుతుంది. వారికోసం రకరకాల సౌకర్యాలు ఏర్పరుస్తారు. కంటికిరెప్పలా చూసుకుంటారు. అతి గారాబం చేస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తిరిగి పుంజుకుంటారు, మారుతున్న సామాజిక పరిస్థితులు మీపై ప్రత్యక్షంగా ప్రభావం చూపిస్తాయి. మీకు రావాల్సిన ధనాన్ని వేరొకరు అడ్డదారులలో ఫోర్జరీ చేసి ప్రభుత్వపరంగా తస్కరిస్తారు. పేరు మీది సొమ్ము మరొకరిది. ఈ విషయమై న్యాయ నిపుణులతో సంప్రదించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. మీ స్వంత మనుషులని పొరపాటుగా భావించి కొంతమంది అమాయకులు, మీకు అందజేయమని ధనాన్ని అందజేస్తారు. ఇటు డబ్బులు రాకపోగా కళంకరహితమైన మీ వ్యక్తిత్వానికి బురద జల్లు పడుతుంది. ఈ విషయాన్ని స్వయంగా పరిష్కరించాలని నిర్ణయించుకుంటారు. చట్టాలకు, న్యాయాలకు అతీతంగా మోసం చేసిన వారిని, అందుకు సహకరించిన వారిని దేహశుద్ధి చేసి, వాస్తవాలను సమాజానికి వెల్లడయ్యేలా చేస్తారు. కార్యాలయంలోను, వ్యాపార ప్రదేశంలోను జరిగే పొరపాట్లను సరిదిద్దుకుంటారు. కళంకితులను, దుర్మార్గులను, అవినీతిపరులను నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొడతారు. మీరు పాదం మోపిన ప్రతిచోటా అన్నీ విజయలక్ష్యాల దిశగా నడుస్తాయి. నీతి, నిజాయితీ, శ్రమ, అంకితభావం వాటికి మాత్రమే మీ దగ్గర చోటు ఉంటుంది. సమాజంలో మీరంటే గౌరవ ప్రతిష్టలతో పాటు భయం కూడా ఉంటుంది. డబ్బు నీళ్ళలాగా ఖర్చు అవుతుంది. పొదుపు పథకాల ఆలోచనలు ఏనాడో అటకెక్కుతాయి. కొన్ని ప్రయోజనాలు ప్రాతిపదికగా మీరు ఇష్టంలేని వ్యక్తులతో, అవినీతి మార్గంలో డబ్బులు సంపాదించే మార్గానికి, మరికొంతమంది మధ్యవర్తులు రాజీ ప్రయత్నాలు, రాయబార ప్రయత్నాలు చేస్తారు. నిస్వార్థంగా ఈ ప్రతిపాదనలను మీరు తిరస్కరిస్తారు. అవినీతి పరులతో కూర్చుని పంచ భక్షపరమాన్నాలు తినేకన్నా నీతిగా గంజితాగి బ్రతకడమే నయమని భావిస్తారు. నిన్ను ఎవరూ మార్చలేరు, నీ ఖర్మ ఇంతే అని స్నేహితులు నిందిస్తారు. మధ్యవర్తిత్వానికి, మధ్యవర్తి సంతకాలకు దూరంగా ఉండండి. 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ' అన్న సామెతను గుర్తుకు తెచ్చుకుంటారు. సరైన కారణం లేకుండా రోజుకు ఒకరు విరోధిగా మారతారు. ఇది మీకు అంతుపట్టని విషయంగా పరిణమిస్తుంది. మీ ఆర్థిక మూలాలను పెకలించి, మిమ్మల్ని ఆర్థికంగా దెబ్బతియ్యాలని ఒక వర్గం గట్టిగా ప్రయత్నిస్తుంది. వాళ్ళ ప్రయత్నాలు విఫలం అవుతాయి. మీ దగ్గర ఉండే జ్ఞానం, విజ్ఞానం, మంచి చెడు తెలుస్తుంది, మరొకరి దగ్గరికి వెళితే ధనం లభిస్తుంది. మంచిచెడుకన్నా ధనమే ముఖ్యమని అందరూ దూరం అవుతారు. ఈ రెండిటికి ఉన్న భేదం ఏమిటో మీకు బాగా అర్థం అవుతుంది. కళా, సాంస్కృతిక, క్రీడారంగాలలో రాణిస్తారు. పోటీ పరీక్షలలో సంబంధించిన విషయాలలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది. అయితే దాని ప్రభావం పరీక్షలు రాసే దానిమీద ఉండదు. అనుకూల ఫలితాలు వస్తాయి. ప్రతి విషయాన్ని వ్యతిరేక కోణంలో చూసి, ఆలోచన చేసి, మంచి చెడులు బేరీజు వేసుకుని, నిర్ణయాలు తీసుకుంటారు. మీ నిర్ణయాలలో ఇతరుల ప్రమేయాన్ని అంగీకరించరు. ప్రతిరోజూ నుదుటన నాగసింధూరం ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. బాల్యస్నేహితులు, చిరకాల పరిచితులతో కలిసి తాత్కాలిక వ్యవధిగల వ్యాపారాలు చేస్తారు. అందులో లాభాలు వస్తాయి. పనిచేయనివాళ్ళకు, సోమరిపోతులకు గతంలో ఇచ్చిన విధంగా వాటా ఇవ్వరు. కాంట్రాక్టులకన్నా, సబ్ కాంట్రాక్టులు ఎక్కువ లాభాలను ఇస్తాయి. ప్రభుత్వపరమైన బిల్లులు పెండింగ్‌లో ఉంటాయి. అవి చాలా కష్టం మీద మంజూరు అవుతాయి. ప్రభుత్వ సంబంధ పనులకన్నా, ప్రైవేట్ సంబంధమైన పనులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. భవిష్యత్తులో ఉపకరించే విధంగా స్త్రీ సంతానం పేరు మీద ప్రతి నెల కొంత మొత్తాన్ని

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పొదుపు చేస్తారు. షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన వ్యవహారాలలో ఇబ్బంది పడతారు, కొంతమంది అద్దే ఇవ్వరు, ఖాళీ చేయరు, వివిధ రకాల మార్గాలను ఉపయోగించి ఎట్టకేలకు ఖాళీ చేయిస్తారు. మీరు ఉంటున్న ఇల్లు వాస్తు బాగాలేదని మనసులో ఆలోచన తొలుస్తుంది, కానీ అది వాస్తవం కాదు. మీ జాతకమే ప్రధానం. సంవత్సర ప్రథమార్థంకన్నా, ద్వితీయార్థం బాగుంటుంది. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతాయి. రెండు మూడు రకాల వ్యాపారాలు కలిసివస్తాయి. ఒక పండితునికి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేరు. కారు చౌకగా కొన్న భూములను, అత్యంత విలువైన ధరలకు అమ్మి, ఆ డబ్బుతో వేరు వేరు ప్రాంతాలలో స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ప్రథమార్థంలో సౌరపాశుపత హోమం, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, ద్వితీయార్థంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సుబ్రహ్మణ్య పాశుపత కంకణం ధరించాలి. శారీరక శ్రమ చేసే వృత్తులలో ఉన్నవారికి చేతినిండా పని, డబ్బుకు లోటు ఉండదు. ప్రభుత్వ సంబంధమైన పథకాలు కీలక సమయంలో ఆదుకుంటాయి. సుగంధద్రవ్యాల వ్యాపారం, మూలికల వ్యాపారం, ఔషధ, మొక్కల వ్యాపారం, సౌందర్య సామాగ్రి, రసాయనాల వ్యాపారం, అల్లోపతి మందులు, వైద్యపరికరాలు అమ్మే వ్యాపారస్థులకు, అదే విధంగా డ్రై ఫ్రూట్స్ వ్యాపారులకు కాలం చాలా అనుకూలంగా ఉంది. పేరుప్రతిష్ఠలు, ధనం బాగా సంపాదిస్తారు. అల్యూమినియం, స్టీలు, ఇనుము, ఇత్తడి, రాగి, వైట్ మెటల్, వెండి, బంగారం మొదలైన వ్యాపారాలు బాగుంటాయి. చట్టపరమైన అంక్షలు కూడా ఈ వ్యాపారాల మీద ఉండే అవకాశం ఉంది. పై రెండు కోవలకు చెందిన వ్యాపారస్థులు లాభాలు గడించినప్పటికీ ప్రజలలో విశ్వసనీయత కోల్పోతారు. తాళ్ళ పరిశ్రమ, పేపరు మిల్లు, హోమియోపతి, ఆయుర్వేద మందులకు, చెప్పుల వ్యాపారస్థులకు, రెడీమేడ్ వ్యాపారస్థులకు, టైలర్లకు కాలం అనుకూలంగా ఉంది. మంచి గుర్తింపు, ధనం చేతికి అందుతాయి. ఆర్థికాభివృద్ధి కొరకు "సిద్ధగంధం" అనే పూజాద్రవ్యాన్ని ఉపయోగించండి. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరియు దేవాలయాలకు విరాళాలు ఇస్తారు. మీ వ్యక్తిగత ప్రాముఖ్యత అన్ని చోట్లా పెరుగుతుంది. జీవిత భాగస్వామికి ఆభరణాలు చేయిస్తారు. ఎన్ని వ్యవహారాలు కలిసివచ్చినా రాకపోయినా గృహశాంతి ముఖ్యమని భావిస్తారు. సంతానంలేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. అవివాహితులకు వివాహం జరుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునేవారికి కాలం అనుకూలంగా ఉంది. మంచి సంబంధం కుదురుతుంది. జాతకం కుదిరితే పిల్ల నచ్చదు, పిల్ల నచ్చితే జాతకం కుదరదు, ఈ రెండు బాగుంటే ఇంకేదో అడ్డం వస్తుంది. మగపిల్లల వివాహం పెనుసమస్యగా మారుతుంది, కన్యాపాశుపత హోమం చేయాలి. కోర్టుకేసులలో అమాయకంగా ఇరుక్కుపోయిన నిర్దోషులైన మీ బంధువర్గాన్ని రక్షించడానికి మీ పలుకుబడి ఉపయోగిస్తారు. వ్యవసాయ భూములను కొనడంలోను, వాటి పెంపకంలోను మానసిక ఆనందం కలుగుతుంది. అన్యభాషలు నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది. సంస్కృతం నేర్చుకుంటే మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తారు. వ్యాపారంలో నూతనమైన మార్పులు తెస్తారు. శ్రేయోభిలాషుల మాటలు ఊరట కలిగిస్తాయి, నూతన ఉత్సాహం కలిగిస్తాయి. కొన్ని ముఖ్యమైన కార్యక్రమాల వ్యవహారాలను, బాధ్యతలను వారికి అప్పగిస్తారు. ముఖ్యమైన చర్చలు జరిపేటప్పుడు మీ నేర్పరితనం ప్రదర్శించి మీకు అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. అనుకున్న మాటలన్నీ అగ్రిమెంటు రూపంలో సంతకాలు చేయించి, మీ దగ్గర పెట్టుకుంటారు. మాటమీద నిలబడతారన్న నమ్మకం లేకనే మీరు ఈ విధంగా చేస్తారు. ఆర్థిక వ్యాపార వ్యవహారాలు మీరు ఊహించిన దానికన్నా సంతృప్తికరంగా ఉంటాయి. స్నేహితులైనటువంటి రాజకీయ నాయకులకు, మీరు కష్టపడి సేవ చేసినవారికి డబ్బులు ఇచ్చి పని చేయించుకోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. వృత్తి, ఉద్యోగాలపరంగా మీ నీతి, నిజాయితీ, ఎగతాళి పంచాయితీ అవుతుందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఆర్థికపరంగాగాని, మరో విధంగాగానీ ఇబ్బందులు ఉన్నా ఉన్నంతలో సంతృప్తికరంగా ఉంటారు. భాగస్వాములలో వచ్చిన మంచిమార్పు వ్యాపారంలో లాభాలను, అనుకూల ఫలితాలను తెచ్చిపెడుతుంది. మీ బోధనలు పనిచేసినందుకు సంతోషిస్తారు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు ప్రథమార్థంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, ద్వితీయార్థంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సౌరకంకణం ధరించాలి. మొండి బాకీలకు సంబంధించిన వ్యవహారాలు కొర్టులో మీకు అనుకూలిస్తాయి. మధ్యమధ్యలో ఆరోగ్యం కొంత ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో పదేపదే మార్పులు జరుగుతుంటాయి. మీ సహోద్యోగులు చేసిన పొరపాటువలన కార్యాలయంలో ఉన్నతాధికారుల మందలింపులను మీరు చవిచూడవలసి వస్తుంది. తప్పుచేసినవారి పేర్లను బయటికి రానివ్వకుండా మీరే నైతికబాధ్యత వహిస్తారు. యూనియన్ కార్యక్రమ వ్యవహారాలలో మీకు ఇష్టంలేకపోయినా పాల్గొనవలసి వస్తుంది. నిత్యం పూజలలో, హరిచందనం ఉపయోగించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. సంవత్సర ప్రథమార్థంలోను, ద్వితీయార్థంలోను కలుసుబాటు ఉంటుంది. గురుబలం బాగుంది. శ్రమకు తగిన ఫలితం కాస్త ఆలస్యంగా అందుతుంది. విద్యాసంబంధమైన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు సానుకూలపడతాయి, మంచి ఉద్యోగం లభిస్తుంది. బ్యాంకు ఉద్యోగాలు, టీచరు ఉద్యోగాలు సాధిస్తారు. గతంలో వచ్చిన మంచి సంబంధాలను తిరస్కరించినందుకు ఇప్పుడు బాధపడతారు. కొన్ని సంబంధాలు దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతాయి, దైవానుగ్రహం వలన ఎట్టకేలకు మంచి సంబంధం కుదురుతుంది. వివాహ జీవితంలో ఆటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలి జీవిత భాగస్వామితో కొన్ని విషయాలలో అభిప్రాయ బేధాలు చోటు చేసుకుంటాయి (కొంతమంది విషయంలో). యంత్రంలా పనిచేయవలసి ఉంటుంది. గడియారంతో పాటు జీవనగమనం నడుస్తుంది. ఆర్థిక పురోగతి బాగుంటుంది. మీరు పొదుపు చేసిన ధనాన్ని, మీకు నెలనెలా వచ్చే ఆదాయాన్ని ఏదో విధంగా చేజిక్కించుకోవాలని కొంతమంది కనిపెట్టుకుని కూర్చుంటారు, ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ఆర్థికాభివృద్ధి కొరకు ఐశ్వర్యనాగినితో స్నానం చేయండి. అధ్యాపకుల వైఖరివల్ల నష్టం జరుగుతుంది. ఒకటి రెండు మార్కుల తేడాలతో పరీక్షా ఫలితాలలో మార్పురావచ్చు. రీవాల్యూయేషన్ లాభిస్తుంది. సామాజికపరమైన గొడవలు, మార్పులు మీపై ప్రభావం చూపిస్తాయి. ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం, కేశ సంరక్షణకు తగిన ప్రాముఖ్యతనివ్వండి. జుట్టు రాలిపోనివ్వకుండా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తగిన జాగ్రత్తలు తీసుకోండి. ఎలర్జీ ప్రాబ్లమ్స్, చెవి, ముక్కు, గొంతు సంబంధ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు బాధించవచ్చు. ఐ.ఏ.ఎస్, ఐ.పిఎస్, ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. మెడిసిన్ సీటు లభిస్తుంది. సమాజంలో మంచి పేరు ఉంటుంది. పాత మిత్రులు మళ్ళీ దగ్గరవుతారు. అభిమానులు, మిత్రుల ముసుగులో ఉన్న వ్యక్తుల నిజరూపం కాస్త ఆలస్యమయినా తెలుసుకుంటారు. సుమంగళీ పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవుళ్ళకు అభిషేకం చేయండి. దూరప్రాంత విద్య, ఉద్యోగ అవకాశాలు శనిగ్రహ అనుకూల ప్రభావం వల్ల విజయవంతం అవుతాయి. మీరు సరైన దారిలో వెళుతూ ఉంటే మీరు నమ్మిన సన్నిహిత వర్గం వక్రమార్గంలో వెళ్ళమని సలహాచెబుతారు. దైవానుగ్రహం వల్ల నష్టపోకుండా సరి అయిన దారిలోనే వెళతారు. ప్రతి విషయానికి ఇతరులపై అధికంగా ఆధారపడటం మంచిదికాదని గ్రహిస్తారు. సాహిత్య, సాంస్కృతిక కళారంగంలో మరియు క్రీడారంగంలో కొన్ని విజయాలు నమోదు చేసుకుంటారు. దొంగస్వామీజీల వల్ల, దొంగ జ్యోతిష్కుల వల్ల నష్టపోతారు, ఆర్థికంగా ఇబ్బంది పడతారు. ప్రేమ వివాహాలు ప్రధాన ప్రస్థావనాంశాలు అవుతాయి, రెండు నెలలు మానసిక అశాంతి ఏర్పడుతుంది. ముఖ్యమైన విషయాలలో పెద్దలతో, తల్లిదండ్రులతో విభేదాలు ఏర్పడతాయి. పొరపాటు నిర్ణయము తీసుకునే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. పెద్దలమాటలు వినటమే మీకు శ్రేయస్కరం. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. న్యాయపరమైన చిక్కుల నుండి బయటపడటానికి న్యాయ నిపుణులను సంప్రదిస్తారు. అవివాహితులైన స్త్రీలకు వివాహం జరుగుతుంది. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. నూతన ఉద్యోగాలు మంచి అనుభూతినే కలిగిస్తాయి. మితిమీరిన ఆత్మవిశ్వాసం వలన, స్వయంకృతాపరాధన వల్ల నష్టపోయే అవకాశం ఉంది, జాగ్రత్తగా వ్యవహరించండి. రాజకీయ అధికారం లభిస్తుంది. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. మీ రాజకీయ అధికారం వల్ల మీ బంధువులు, స్నేహితులు ఎక్కువగా లాభపడతారు. రాజ్యాంగం కల్పించినటువంటి అధికారం కొంతమంది వరకే పరిమితం కావడం మీ మనోవేదనకు కారణమవుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. దగ్గరి దాకా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న పెళ్ళి సంబంధాల విషయంలో నిరాశ కలుగుతుంది. భృగుపాశుపత హోమం చేయించండి. అరటిచెట్టు వివాహం జరిపించండి. ఇందువల్ల అనకూలమైనటువంటి ఫలితాలు, శుక్రగ్రహ అనుగ్రహం వల్ల పెళ్ళి ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. బ్యూటీపార్లర్లు నడిపేవారికి, అలంకార సామాగ్రివిక్రేతలకు కాలం అంత అనుకూలంగా లేదు. మీ జీవితంలోకి ప్రవేశించాలనుకున్న ఒక వ్యక్తికి షరతులతో కూడిన స్వాగతం చెబుతారు. విదేశాలలో ఉన్న మీకు ఉద్యోగం మారే అవకాశం వస్తుంది. కొత్త ఉద్యోగం బాగుంటుంది. మోకాళ్ళనొప్పులు, నడుము నొప్పులు బాధించే అవకాశం వుంది. జాగ్రత్తలు వహించాలి. భారతీయ సాంప్రదాయాలను, ఆచారాలను, హిందూధర్మ ఆచరణ ముఖ్యమైన విషయాలుగా భావిస్తారు. ఎవ్వరినీ దగ్గరకు రానివ్వరు. మనస్సులో స్థానం ఇవ్వరు. అందరినీ అల్లంత దూరంలో ఉంచే ముక్తసరిగా మాట్లాడుతారు. అనవసరమైన విషయాలలో మీపై నిందలు వచ్చే అవకాశం వుంది. వాటిని పట్టించుకోండి. కానీ మనసుకు తీసుకోవద్దు. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ఈ రాశిలో జన్మించిన కొందరికి సంతానసంబంధమైన విషయాలలో పురోగతి మానసిక సంతోషానికి కారణమవుతుంది. కరోనా వల్ల ఇబ్బందులు పడ్డ రోజులు, చేస్తున్న ఉద్యోగంలో జీతం రాక, వ్యాపారం చేయడానికి అనుమతి లేక ఇబ్బందులు పడిన సంఘటనలను జీవితంలో మరిచిపోలేరు. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ దైవికం అనే పొడితో ధూపం వేయండి. కొంతమంది విలువైన ఆభరణాలను, ఆస్తులను వైద్యం కోసం ఇతరత్ర అవసరాల కోసం తక్కువ ధరకే అమ్మివేస్తారు. ఇది అందరి విషయంలో కాదు కొందరి విషయంలో మాత్రమే. దివారాత్రులు శ్రమించి, అన్నివిషయాలను గాడిలో పెట్టగలుగుతారు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. అన్నింటికంటే ప్రధానమైనది దైవ సంకల్పం, ఆ తదుపరి క్రమశిక్షణాయుతమైనటు వంటి జీవనం. వీటివల్ల ఎక్కడ ఉన్నా రాణించగలుగుతామని మీరు భావించిన సిద్ధాంతమే నిజమవుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి మంచి సంబంధం కుదురుతుంది. శనిప్రభావం వల్ల భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయి.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

వివాహం జరిగిన పదహారు రోజుల పండగలోపు శ్రీశైలంలో భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారికి కళ్యాణం జరిపించండి. తిరుమలలో శ్రీనివాస కళ్యాణం జరిపించండి. వైవాహిక జీవితం అన్నివిధాలుగా బాగుంటుంది.

పరిమళగంధం

ఇది అత్యంత శ్రేష్ఠమైనది. మహాలక్ష్మీదేవి అనుగ్రహము లభిస్తుంది. ఋణాలు తీరుతాయి. రోగాలు పోతాయి. పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు. చిన్న గుడ్డ ముక్క మీద ఈ పరిమళ గంధము ఓ చుక్క వేసి దేవుని విగ్రహమునకు ధరింపచేయవచ్చును. దీపారాధన కుందిలో ఒక చుక్క పరిమళ గంధము వేయాలి. అభిషేకములో కూడా ఉపయోగించవచ్చు. ఈ పరిమళ గంధము సర్వ దేవతలకు సమస్త పూజా కార్యక్రమాలలో ఉపయోగించవచ్చు. వివాహాది శుభ కార్యాలలో ఉపయోగించవచ్చు. అక్షింతలలో ఈ పరిమళ గంధాన్ని కాస్త వేసిన శుభప్రదము. హరిచందనం, లక్ష్మీచందనం పూజలలో ఉపయోగించండి.



వివాహం చేసేటప్పుడు వధూవరుల జాతకం పరిశీలించడం చాలా అవసరం. ఈ జాతకాలను అనుసరించే భార్యాభర్తల మధ్య అనుబంధం, ఆప్యాయతలు, సంతానప్రాప్తి ఇలాంటివన్ని జరుగుతాయి. వధూవరుల జాతకాలు పరిశీలించి ములుగు శివజ్యోతిగారు (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) మీకు మంచి సలహాలు ఇవ్వగలరు.

- MNM Institute - Srisailam

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



2022-2023 లో సింహరాశి ఫలితములు

ఆదాయం 08	వ్యయం - 14	రాజ - 01	అవ - 05

మఘ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టిన వారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

సింహరాశి వారికి ఈ సంవత్సరం అనుకూలఫలితాలు ఎక్కువగా సూచిస్తున్నాయి. కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు దైవానుగ్రహం వల్ల పూర్తిచేస్తారు. సింహరాస్యాధిపతియైనటువంటి రవి, బిందుప్రస్తార అష్టకవర్గులో నాలుగు బిందువులు కలిగి మూడువంతులు బలం కలిగి ఉన్నాడు. గురుగ్రహ బలం కూడా మీకు కలిసొస్తుంది. సర్వాష్టకవర్గ కూడా పరిశీలించడం జరిగింది. ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేదు. ఆర్థికపరమైన విషయాల్లో ఒడిదుడుకులు ఉన్నా సమయానికి ధనం చేతికి అందుతుంది గురు బలం వలన. విద్యా, విదేశీయాన విషయాలు సానుకూలపడతాయి. మంచి ఉద్యోగం లభిస్తుంది. నూతన వ్యాపార వ్యూహాలు బాగుంటాయి. వ్యాపార విస్తరణ కోసం బ్యాంకు ఋణాలు తీసుకుంటారు. నూతన భాగస్వాముల చేరిక ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మీరు ఎన్నుకున్న ప్రదేశాలను బట్టి లాభనష్టాలు ఉంటాయి. మహోన్నతమైన శిఖరాలను అధిరోహించాలని, అందరికీ ఆదర్శంగా ఉండాలని భావిస్తారు. మీరు శ్రమించిన ఒకానొక వ్యవహారంలో లాభం వస్తుంది. ఒక తిరుగులేని అరుదైన విజయాన్ని నమోదు చేసుకుంటారు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు, చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. గ్రీన్‌కార్డుకోసం, పి.ఆర్ కోసం, హెచ్-1బి వీసా కోసం ప్రయత్నించేవారికి ఈ సంవత్సరం సానుకూల ఫలితాలు ఉన్నాయి. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణా మూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. సామాజిక సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. మీ శక్తి కొలది సహాయపడతారు. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, వికలాంగులకు సంబంధించిన వాటికి మీ సంపూర్ణ సహకారాలను అందజేస్తారు. విదేశాల నుండి కూడా నిధులు పోగుచేసి వారికి సహాయం చేద్దామనుకున్న మీ ప్రయత్నాలకు ఓ వ్యక్తి సైంధవుడిగా అడ్డుపడతారు. మాటతప్పే మనుషులవల్ల నష్టం కలుగుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలకు కాలం అనుకూలంగా ఉన్నప్పటికి సామాజిక పరిస్థితులు, వాతావరణ పరిస్థితుల వలన కొంత ఇబ్బంది కలుగుతుంది. లీజులకు సంబంధించిన విషయాలు, ఇసుక వ్యాపారం కొంత వివాదాస్పదం అవుతాయి. మీరు నిలబెట్టిన మీ ఆత్మీయులు, సన్నిహితులు రాజకీయంగా ఉన్నతస్థానంలో ఉన్న కారణంగా ప్రభుత్వసంబంధమైన కాంట్రాక్టులు మీకు లభిస్తాయి. వ్యాపారానికి ఇబ్బందిలేనటువంటి వాతావరణాన్ని ఏర్పరచుకోగలుగుతారు. రాజకీయాన్ని వ్యాపారం చేస్తున్నామా అని ఒక దశలో ఆలోచిస్తారు. ప్రతి కీలక సమయంలోనూ దైవానుగ్రహం, రాజకీయ పలుకుబడి మిమ్ములను రక్షిస్తాయి. ప్రైవేటు వ్యక్తులనుండి లోనులు తీసుకోవాల్సిన పరిస్థితి బహుశా రావచ్చు, కానీ ఆ ఊబిలో ఇరుక్కోవద్దు. వృత్తిఉద్యోగాల పట్ల అంకితభావంతో దివారాత్రులు శ్రమిస్తారు, అందరి మెప్పులను పొందగలుగుతారు, ప్రమోషన్ లభిస్తుంది, కానీ కొంతమంది కుహనా వ్యక్తులు మీ శ్రమ, అంకితభావం వెనుక స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని ప్రచారం చేస్తారు. మీ వ్యక్తిత్వంలో, దినచర్యలో ఉన్న లోపాలను తెలుసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తారు, చివరికి విఫలమవుతారు. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). వివాదంలో ఉన్న ఆస్థితగాదాల పట్ల జోక్యం చేసుకోరు. దాని పట్ల భ్రాంతి కలిగి ఉండరు. రక్తాన్నంలో భాగం పంచుకోవడానికి ఇష్టపడరు. కోర్టుతీర్పుల ప్రకారం ఎవరికి వచ్చిన భాగం వారు తీసుకోండి అని తెగేసి చెబుతారు. ఆరోగ్య సంబంధమైన సమస్యలు కొంతకాలం బాధపెడతాయి. అరికాలి మంటలు, మోకాళ్ళనొప్పులు ఇ.ఎన్.టి. ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. ప్రధానంగా కీళ్ళు, వెన్నుముక బాధలు ఉండ వచ్చు. మీ ఆత్మీయులకు రక్తసంబంధీకులకు సహోదర సహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థికసహాయం అందిస్తారు. వాళ్ళలో ఐకమత్యం లేకపోవడం వల్ల మీరు చేసిన సహాయం బయటపడుతుంది. ఉద్యోగంలో ఒక వ్యక్తిని రక్షించడానికి అతను చేసిన పొరపాటును మీ మీద వేసుకుంటారు. మీ గుడ్‌విల్ పెద్దది కావడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవు. ఎంత కలిసి వచ్చినా డబ్బులు ఉన్నా సంఘంలో మంచి స్థాయి లభించినా దేనికీలేని లోటు పరిస్థితి ఉన్నా, ఏదో ఒక మానసిక, అప్రశాంతత బాధిస్తుంది. గతించిపోయిన జీవి జ్ఞాపకాలు ఎంతగానో బాధిస్తాయి. మరుపు అంత తెలిక కాదని గ్రహిస్తారు. కాలానికి ఎదురీదడం ఎవరివల్ల కాదని గ్రహిస్తారు. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్త దోషాలు నశిస్తాయి. కాలం కలిసివస్తుంది. వ్యవసాయ రంగంలో ఉన్న వారికి ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. డాక్టర్లకు, లాయర్లకు, విద్యాసంస్థల వారికి, హోస్పటల్స్ నడిపే వారికి ఇబ్బంది లేనటువంటి కాలం వుంది. అయినప్పటికీ సొంత వ్యక్తుల పొరపాట్లు అపఖ్యాతికి దారితీస్తాయి. పోటీ పరీక్షలలోగానీ, మామూలు పరీక్షలలోగాని మీరు వ్రాసింది కాపీ కొట్టిన వారికి ఎక్కువ మార్కులు, మీకు తక్కువ మార్కులు వస్తాయి. కాపీయింగును ప్రోత్సాహించడమే తప్పని తెలుసుకుంటారు. వివిధ ప్రాంతాలను సందర్శించాలన్న మీ కోరిక ఈ సంవత్సరం నెరవేరుతుంది. రాజకీయ మార్పులు చేర్పులు మీకు లాభిస్తాయి. విదేశాలలో ఉన్న మీ ఆత్మీయవర్గం ప్రశాంతంగా ఉన్నారని తెలుసుకుంటారు. అక్కడినుండి వచ్చే ఫోన్‌కాల్సు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. నిష్కారణ వేధింపులకు గురి అవుతున్న మీ సంతానానికి ఏదో ఒక పరిష్కారమార్గం చూపించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చిల్లరమల్లర తగాదాలు, మధ్యవర్తిత్వాలు, రాజీయత్నాలు విసుగుపుట్టిస్తాయి. మీ రాజకీయ పలుకుబడి చాలా సందర్భాలలో ఉపయోగపడుతుంది. కానీ స్వంత వ్యక్తుల విషయంలో మాత్రం పెద్దగా ఉపకారం చేయలేదు. ఏ పని చేయాలనుకున్నా సమాజాన్ని, ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకోవాల్సి వస్తుంది. ఇందువలన చేతిలో ఉన్న పనులను కూడా చేయలేకపోతారు. అందరూ అన్ని పనులు చేయలేరని సరిపెట్టుకుంటారు. జ్యోతిష్కుల సలహాలు ఉపకరిస్తాయి. ఆధ్యాత్మిక భావనవల్ల కొంత మానసిక ప్రశాంతత చేకూరుతుంది. పరిష్కరించలేని సమస్యలను కాలానికి, దైవానికి

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వదిలివేస్తారు. ఇది ఒకరకంగా బాధ్యతా రాహిత్యమైనా చేయగలిగింది ఏమీ లేదు, పొరపాటు నిర్ణయం జరిగింది. ఇది పూర్తిగా మీ స్వయంకృతాపరాధం అని మీ సన్నిహితులైన వారికి గుర్తుచేస్తారు. ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం వివాహం జరుగుతుంది. మంచి ఉద్యోగం లభిస్తుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగు తుంది. పిల్లలు లేనివారు సంతానపాశుపత హోమాన్ని, పుత్రకామేష్టి హోమాన్ని చేయటం మంచిది. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో మహాగణపతికి దీపారాధన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. ఒకనాడు ఆత్మీయతా భావంతో, మితిమీరిన సంతోషంతో మీరు కొంతమందికి చేసిన ఉపకారానికి గాను ప్రస్తుతం బాధపడవలసి పరిస్థితి ఏర్పడుతుంది. ట్రాన్స్ పోర్టు, ట్రావెలింగ్ బిజినెస్‌లో ఉన్నవాళ్ళకి బాగుంది. ప్రజా సంబంధాలు తగ్గించు కుంటారు. న్యాయస్థానాల పరంగా న్యాయం జరుగుతుంది. మీకు పోటీగా వస్తున్నటువంటి శత్రువుని లేక పోటీదారుని నిలువరించడంలో మీరు విజయం సాధిస్తారు. కళా, సాహిత్య సాంస్కృతిక రంగాలలో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అవార్డులు, బిరుదులూ లభిస్తాయి. రాజకీయం చేసి అవార్డులు సాధించారని మీపై నిందారోపణ రావడం, మానసిక వేదనకు కారణమవుతుంది. కంటి సైటు పెరిగే అవకాశం ఉంది. మనస్సులో ఉన్న భావాలు ఇతరులకు తెలియకుండా జాగ్రత్తపడతారు. నిత్య సంతోషిగా అందరికీ కనిపిస్తారు. స్వగృహ యోగం సానుకూలపడుతుంది. మీమీద ఉన్న బాధ్యతలను తీర్చుకోవాలని తీవ్రంగా ఆలోచన చేస్తారు. ప్రతిపనిలోనూ కష్టపడితేగానీ ఫలితాలు రావు. అనూహ్యంగా ప్రతి విషయంలోనూ అదృష్టం కలిసివస్తుందని భావించవద్దు. అదృష్టం-మన ఆశ, కృషి-వాస్తవం. ఈ విషయాన్ని గ్రహించి తగినవిధంగా ప్రవర్తించండి, కుటుంబసభ్యుల దృష్టిలో అది కొనుగోలు, మీ దృష్టిలో అది పెట్టుబడి. ప్రభుత్వ సంబంధమైన కొన్ని ఉత్తర్వులు మీకు మేలు చేస్తాయి. మీ పలుకుబడిని ఉపయోగించి తక్కువ కొటేషన్‌తో ఎక్కువ లాభాలు ఉన్న కాంట్రాక్టులను మీ స్వంతం చేసుకుంటారు. ప్రతిరోజూ ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుళ్ళకి, దేవతకి పూజ చేయండి. సిద్ధగంధాన్ని ధరించవచ్చు. సిద్ధగంధంతో ఏ దేవుడికైనా అభిషేకం చేయవచ్చును. సుమంగళీ పసుపు జలాలతో అమ్మవారికి అభిషేకం చేయడం వల్ల, ఆ తీర్థం స్వీకరించడం వల్ల మంచి ఫలితాలు ఆకస్మికంగా కలిసివస్తాయి. కొంతమంది దూరప్రాంతాలకు పిల్లలని పంపించి, మంచి చదువులు చదివిస్తారు. మీరు పెట్టుబడి పెట్టిన ధనం చిక్కుల్లో పడుతుంది. ఇది కొంతకాలం ఇబ్బంది పెడుతుంది. బ్లాక్ మార్కెట్, చట్టవ్యతిరేక వ్యాపారాలు చేసేవారికి ప్రతికూల కాలం. పద్ధతులు మార్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. మీకు అవగాహన లేని అంశాలలో, విషయాలలో తలదూర్చి పెట్టుబడి నష్టపోవడమే కాకుండా మీ గుడ్‌విల్ దెబ్బతినే పరిస్థితి రావచ్చు. మంచివాళ్ళు అని భావించి, సహధర్మాన్ని అనుసరించి మీ శక్తియుక్తులను, పలుకుబడిని ఉపయోగించి ఏ వ్యక్తిని రాజకీయ అధికార పీఠం ఎక్కడానికి కృషిచేశారో అదే వ్యక్తి గతం మరిచి, మిమ్ములను ఎదగనీయకుండా చేస్తారు. అపాత్రదానం చేసినందుకు బాధపడతారు. ఆనాడు ఎంతో ఉత్సాహంగా చేసిన పనికి ఈ రోజు విచారించాల్సిన పరిస్థితి రావడం మనోవేదనకు కారణమవుతుంది. ఏది ఏమైనా గట్టి పట్టుదలతో, మంచివాళ్ళ సాంగత్యంతో ఓ కూటమిని ఏర్పరుస్తారు, మీకు ద్రోహం చేసిన వ్యక్తిని రాజకీయంగా అడుగడుగునా ఇబ్బందుల పాలు జేసి, మీరంటే ఎమిటో తెలిసి వచ్చేలా చేస్తారు. ఎక్కడా పొరపాటు చేయకుండా పొగడ్తలను లెక్కచేయకుండా, ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. మగపిల్లల పెళ్ళి పెనుసమస్యగా మారుతుంది. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో మనోవేదన కలుగుతుంది. కన్యాపాశుపత హోమం చేయించండి. వివాహం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ రాశివారికి గురుగ్రహ బలం చాలా ఎక్కువగా ఉంది. ఇది చాలా విషయాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది. మీ గౌరవాన్ని పెంచుతుంది. అన్ని విషయాల పట్ల స్పష్టమైన అవగాహన కోసం కృషి చేస్తారు. మీకు తెలిసిన విషయాలు తెలియజేసి, మీకు తెలియని విషయాలను తెలుసుకుని నిర్మొహమాటంగా మాట్లాడతారు. భేషజాలకు పోరు, అన్ని తెలిసినట్టు నటించే మీ సన్నిహిత వర్గానికి హితబోధ చేస్తారు. కాలచక్ర గమనంలో మానవుడు నిమిత్తమాత్రుడని, భగవంతుని సంకల్పానికి ఎదురులేదని గ్రహించి నడుచుకుంటారు. ఇష్టదేవతా ప్రార్థనలో ఏకాగ్రత కుదురుతుంది. విలాసవంతమైన జీవితం గడుపుతున్న కుటుంబ సభ్యులకు, ఖర్చులు తగ్గించుకొవాలని బోధనలు చేస్తారు. సమాజంలో ఒదిగి ఉంటేనే విలువ పెరుగుతుందని, ఆధునిక పోకడలు మంచికి దారితీయవని మీవాళ్లకు బ్రతిమాలి చెబుతారు. ప్రతిరోజూ నుదుటన నాగసింధూరం ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. వివాదంలో ఉన్న భూమి అమ్మకం వలన వచ్చిన ధనం చాలా విషయాలకు ఉపయోగపడుతుంది. ముఖ్యమైన అవసరాలు తీరతాయి. భగవత్ అనుగ్రహం వల్ల వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. నమ్మకమైన వ్యాపారాలలో పెట్టుబడి పెడతారు. వృద్ధులను, పెద్దలను, తల్లిదండ్రులను ప్రేమగా చూస్తారు. ఎన్నో విషయాలు మరచి పోతారేమో గాని మీ మీద ఉన్న బాధ్యతలను మరచిపోరు. మీ వ్యక్తిత్వం, మంచితనం, హోదా, సహాయం చేసే గుణం ఇవన్నీ సమాజంలో, బంధువులలో కీర్తిప్రతిష్టలకు కారణమవుతాయి. ఒకేఒక బలహీనతవల్ల కొందరి దృష్టిలో మీ వ్యక్తిత్వం విమర్శలకు దారితీస్తుంది. ఈ విషయంలో ఏం చేయాలో మీరే నిర్ణయించుకుని మీరే జాగ్రత్తలు తీసుకోండి. ఇది ఎదుటివాళ్ళు సలహాలు చెప్పేటువంటి అంశం కాదు. చాలా సున్నితమైన విషయం. ప్రతిష్టాత్మకమైన సంస్థలు, యూనియన్లు, క్లబ్బులు మొదలైనవాటిల్లో సభ్యత్వం తీసుకుంటారు. సేవా కార్యక్రమాలు చేయడానికి అందరికంటే ముందుంటారు. మీరంటే అసూయపడే సహోదర, సహోదరీ వర్గం ఇంట్లో తల్లిదండ్రులకు ఏమీ చేయరు, బయటివాళ్ళని ఉద్ధరిస్తారట, ఇలాంటి వ్యాఖ్యానాలు చేసి పరనింద, ఆత్మస్తుతితో కాలం గడుపుతారు. ఆ దౌర్భాగ్యుల గురించి పట్టించుకోకూడదని నిర్ణయించుకుంటారు. మీ ఆధ్వర్యంలో పనిచేసే సేవాసంస్థలకు ప్రఖ్యాతి, విరాళాలు లభిస్తాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. వాతావరణ సంబంధమైన విషయాల గురించి మీరు చేసిన కృషికి అవార్డులు, పేరు లభిస్తాయి. ఇద్దరు స్త్రీల మధ్య ఏర్పడిన వివాదాలను పరిష్కరించడానికి ఎంతగానో శ్రమిస్తారు. కానీ ఫలితం ఉండదు. వీళ్ళ తగాదాల వల్ల గృహశాంతికి ఇబ్బంది రాకుండా జాగ్రత్తపడతారు. ఒరిగిపోయిన (గతించిన) ఓ జీవి జ్ఞాపకాలు అదేపనిగా గుర్తుకురావడం వలన మానసిక వేదన, హృదయ భారము, వైరాగ్యం, నిర్వేదం, నిరుత్సాహం కలిగిస్తాయి. కొన్ని సందర్భాలలో ఏమి సాధించాలని జీవిస్తున్నామో అనే భావన మనస్సును తొలచివేస్తుంది. గతించిపోయిన మృత్యు విషాద ఘోష ఇంకా చెవులలో మారు మ్రోగుతున్నట్లు అనిపిస్తుంది. (ఇది కొంతమంది విషయంలోనే అందరికీ కాదు). భగవంతుని సంకల్పం ముందు మానవుని శక్తిసామర్థ్యాలు, అభ్యర్థన, విన్నపములు, విజ్ఞాపనలు, ప్రార్థనలు పనిచేయవన్న కఠోర సత్యాన్ని తెలుసు కుంటారు. ఇదే విషయాన్ని మీ స్నేహితులకు కూడా చెప్పి బాధపడతారు. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. ప్రభుత్వపరంగా కొన్ని మినహాయింపులు, రాయితీలు ఎవరికీ లభించనివి మీకు లభిస్తాయి. రాజకీయపదవి లభిస్తే చాలా

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ప్రయోజనాలను పొందగలుగుతామని భావిస్తారు. ఈ భావన మీలో బలపడుతుంది. రాజకీయ పదవీప్రాప్తి కోసం మీరు చేసే ప్రయత్నం ఫలిస్తుంది. గనులు, బొగ్గు, వనమూలికలు, ఆయుర్వేద ఔషధాలు మొదలైన వ్యాపారాలు, వ్యాపారప్రదమైన చర్చలు ఫలప్రదం అవుతాయి. చిన్నచిన్న విషయాలలో సంతానం మీ మాటను ధిక్కరించడం జరుగుతుంది. స్త్రీ సంతానాన్ని అపరిమితమైన ప్రేమతో చూస్తారు. ఆత్మీయవర్గం, సన్నిహిత, సహచర వర్గం అంతరంగికులు చేసే పొరపాట్లు, నష్టం మీ కంటికి కనిపించవు, కనిపించినా అవి మీకు తప్పుగా అనిపించవు. ఈ రకమైన ఆశ్రిత పక్షపాతం వలన కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. శుభకార్య చర్చలు ఫలప్రదం అవుతాయి. మంచి సంబంధం కుదురుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో మీ బరువుబాధ్యతలను దించుకుంటారు. శుభకార్యాలు పూర్తిచేస్తారు. మారని మనుషులను మార్చడానికి విఫల ప్రయత్నం చేస్తారు. మీకు ఏమాత్రం సంబంధంలేని విషయాలలో మీ పేరు వినపడుతుంది. అనవసర అపనిందలు మనోవేదనకు కారణం అవుతాయి. సన్నిహితులు, నిపుణులతో సంప్రదించకుండా ఏ ముఖ్య కార్యక్రమాన్నీ అమలు చేయవద్దు. కొన్ని సున్నితమైన వ్యవహారాలలో మీ అభిప్రాయాలను మీ సన్నిహితులు సమర్థించరు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. కుటుంబంలో స్వల్పమైన భేదాభిప్రాయాలు వస్తాయి. సంగీత, సాహిత్య, కళారంగాలలో మీ పాత్ర ప్రశంసనీయంగా ఉంటుంది. చిన్ననాటి మిత్రులు దగ్గరవుతారు, పాత జ్ఞాపకాలు సంతోషం కలిగిస్తాయి. వ్యాపారంలో మీ స్థాయి పెరుగుతుంది. రాజకీయ అధికారం లాభిస్తుంది. కనుమరుగైన కొన్ని సెంటిమెంటు వస్తువులు, డాక్యుమెంట్లు, తిరిగి మీకు దొరుకుతాయి. ఎవ్వరినీ తక్కువగా అంచనా వేయవద్దు. మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. మారుతున్న రాజకీయ సమీకరణకు అనుగుణంగా మీ వ్యూహాలలో మార్పులు చేస్తారు. నూతన పథకాలు రచిస్తారు. ఫైనాన్స్ వ్యాపారాలకు దూరంగా ఉండండి. మీ భాగస్వాముల అసమర్థత వల్ల, ప్రభుత్వ అధికారుల వల్ల ఇబ్బందులు వస్తాయి. ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. గత అనుభవాలు నేర్పిన గుణపాఠాలనుండి క్రొత్త పాఠాలు నేర్చుకుంటారు. కప్పు సాంబ్రాణితో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి. యోగా, ప్రకృతి వైద్యం వంటివి బాగా ఆకర్షిస్తాయి. కానీ వాటిని పూర్తిగా ఆచరణలో పెట్టలేరు. కొన్ని ముఖ్యమైన విషయాలలో ఒంటరిపోరాటం చేయవలసి వస్తుంది, అయినా వెనుకడుగు వేయరు. కారణాలు ఏమైనా ఓ సామాజిక వర్గానికి మీరు దూరం అవుతారు. శత్రువర్గం ఈ విధంగా బురద జల్లుతుందని మీరు ఊహించలేరు. సమయం కోసం ఎదురుచూసి అదనుచూసి దెబ్బ తీయాలని అనుకుంటారు. సంవత్సర ద్వితీయార్ధంలో పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని సందర్భాలలో దైవానుగ్రహం మీకు అండగా ఉందని రుజువుచేసే సంఘటనలు ఎదురవుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. దూరప్రాంత ప్రయాణాలకు తేదీలను నిర్ణయించుకుంటారు. వాయిదా పడుతూవస్తున్న వ్యక్తిగత పనులను ముఖ్యఅధికారి ద్వారా పరిష్కరించుకుంటారు. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం ఇప్పుడు దొరుకుతుంది. అయినదానికీ, కానిదానికీ వాస్తవాలను మీకు తెలియకుండా మభ్యపెట్టి, పొగడ్తలతో ముంచేసే భజనబృందాల వల్ల నష్టపోతారు, జాగ్రత్త వహించండి. ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వల్ల వచ్చే వడ్డీలు అనుకున్న కార్యక్రమాలకు సరిపోవు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు, అభివృద్ధి, కోసం కొన్ని ఋణాలను తెస్తారు. మొండిబాకీల విషయమై క్రిమినల్ చర్యలు చేపట్టవలసి వస్తుంది. ఆహారనియమాలు తప్పనిసరిగా పాటించండి. అరుగుదలపై, జీర్ణకోశంపై ప్రతికూల ఫలితాలు చూపించే అవకాశం ఉంది. విద్యారంగంలో మెరిట్ మార్కులు, స్కాలర్‌షిప్పులు లభిస్తాయి. గణితం వంటి విభాగాలలో ఏకాగ్రత లోపించవచ్చు, జాగ్రత్త వహించండి. సంవత్సరం ద్వితీయార్ధంలో పోటీ పరీక్షలు కఠినమైన సవాళ్ళుగా మారతాయి. పట్టుదలతో చదివి మంచి ఫలితాలను సాధిస్తారు. విదేశాలలో ఉండేవారికి గ్రీన్‌కార్డు, హెచ్-1బి వీసా, పి,ఆర్ లభిస్తుంది. జాతకం ఎంత గొప్పగా నడుస్తున్నా ప్రతివారికీ ఏదో సందర్భంలో ఇబ్బందులు, అనూహ్యమైన సంఘటనలు జరుగుతాయి. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. కొంతకాలం మీకు ఇష్టంలేని వ్యక్తి పర్యవేక్షణలో పనిచేయవలసి వస్తుంది. సత్యహరిశ్చంద్ర చక్రవర్తి అంతటివాడు కాటికాపరి పనిచేశాడు. మహోన్నతమైన నవరత్న ఖచ్చితమైన కిరీటం ధరించి, మహోన్నత సింహాసనాన్ని అధిరోహించిన సత్యహరిశ్చంద్ర చక్రవర్తి శ్మశానంలో ఒంటరి అయి, చితిమంటలలో కాలుతున్న కట్టెను పట్టుకుని శ్మశానానికి కావలి కాశాడు. భగవత్ సంకల్పం ముందు అన్నీ దిగదుడుపే అని గ్రహిస్తారు. వైవాహిక జీవితంలో వచ్చిన ఒడిదుడుకులను కష్టపడి సరిదిద్దుకుంటారు. రెండు మూడు సమస్యలు ఒకేసారి వస్తాయి, యుక్తిగా పరిష్కరించుకుంటారు లేదా సమస్యలను వాయిదా వేస్తారు. అతీంద్రియ శక్తులు ఆవహించాయని భూతాలూ, దెయ్యాలు బాధ పెడుతున్నాయని, కొంతమంది మిత్రులు భయపడి, మిమ్ములను కూడా భయ పెడతారు. మీరు వాళ్ళ అజ్ఞానానికి ఆశ్చర్యపోతారు, అలాంటి వాటిని పట్టించుకోరు. దెయ్యాలు, భూతాలు సమాజంలో ఉన్నాయి, కానీ శ్మశానంలో లేవని మీ భావన. "గతించి పోయినవారు శాశ్వతంగా నిద్రిస్తున్న ప్రదేశమే శ్మశానము. అక్కడ గాఢమైన నిశ్శబ్దమే తప్ప మరేమీ లేదు" ఇలాంటి భావజాలం కలిగిన మీరు ఇతరుల మాటలను ఈ విషయంలో నమ్మరు. వినోద సాధనాలు మీపై చెప్పుకోదగిన ప్రభావాన్ని చూపుతాయి. టి.వీ రంగంలో, సినీరంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు కలిసివస్తాయి. బంధువులలోనే కొత్త బంధుత్వాలు ఏర్పడతాయి. కుదరని ఓ సంబంధం గురించి ఎక్కువగా ఊహించుకుంటారు, తప్పిపోయింది మంచి అవకాశం అని భావిస్తారు. కొంతకాలం తరువాత మీ ఉద్దేశం తప్పని తెలుస్తుంది. ఇతరులతో పోల్చుకుని వాళ్ళ వ్యక్తిత్వానికి ప్రభావితం అవుతారు. చమత్కారాలు, హాస్యోక్తులు మితిమీరడం వలన, కొంతమంది దూరం అవుతారు. సమాజంలో అసాంఘిక శక్తులు కొన్ని మిమ్ములను బెదిరిస్తాయి. వాళ్ళు కలలో కూడా ఊహించని ట్రీట్‌మెంట్ ఇస్తారు. మీ జోలికి వస్తే ఏం జరుగుతుందో అందరికీ తెలిసేలా చేస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ప్రథమార్ధంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి. ద్వితీయార్ధంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సౌరకంకణం ధరించాలి. పెంపుడు జంతువుల విషయంలో మనస్తాపం కలుగుతుంది. కేశ సంరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. దురాశకుపోయి నష్టపోయిన మీ సహచర వర్గానికి కొంతవరకు న్యాయం జరిగేలా చేస్తారు. దిక్కుమాలిన కార్యక్రమాలకు దూరంగా ఉండమని హెచ్చరిస్తారు. ఎవరిని దూరంగా ఉంచాలో, ఎవరిని ఆదరించాలో స్పష్టమైన అవగాహన కలిగి ఉంటారు. బద్ధకం, అతినిద్ర వల్ల కొన్ని ప్రయోజనాలకు ఇబ్బంది కలుగుతుంది. నేరం చేసి తెలివిగా తప్పించుకున్న వారిని, మీ వ్యూహంతో కాస్త ఆలస్యంగా చట్టం ముందు నిలబెడతారు. అధికారుల అభినందనలను అందుకుంటారు. కొన్ని సందర్భాలలో శ్రమ పడకుండానే కార్యానుకూలత చేకూరుతుంది. అరిష్టాలు పోవడానికి అరటినార వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. పోలీస్

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

డిపార్ట్‌మెంట్‌లో ఉన్నవారికి కఠినమైన సవాళ్ళు ఏర్పడుతాయి. భాగస్వాములు తయారుచేసే గణితాలలో లోపాలు ఉంటాయి. మీకు రావాల్సిన లాభాలు అంకెలగారడీ వల్ల తక్కువగా చూపించబడతాయి. అన్నీ తెలిసికూడా కొంతకాలం వేచి చూడాలని భావిస్తారు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మీ శత్రువర్గంలో ఒకరు మితిమీరి మాట్లాడడంవల్ల పరువునష్టం దావా వేస్తారు. రహస్య వ్యూహరచనల అమలుకోసం, రహస్య ప్రయాణాలు చేస్తారు. పెద్ద మొత్తంలో ధనాన్ని భద్రపరుస్తారు. ఇన్‌కంటాక్స్ అధికారుల వల్ల, ఇతరుల వల్ల ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. మీ అనుమానాలు నిజం అవుతాయి. నమ్మకద్రోహులను గుర్తించగలుగుతారు. అన్ని విషయాలను ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన మీ అభిమానులను ప్రక్కన ఉంచుకుంటారు. మొత్తం మీద గడిచిన సంవత్సరం కంటే బాగుంటుంది. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. పునర్వివాహ సంబంధమైన విషయవ్యవహారాలు ముడిపడతాయి. వృత్తి, వ్యాపారాలు బాగున్నాయి. ప్రభుత్వ పథకాల వల్ల మేలు పొందుతారు. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు అనుకూలిస్తాయి. గురుబలం బాగుంది. అంతర్గతమైన పట్టుదల మంచి ఫలితాలకు దారితీస్తుంది. పోటీపరీక్షలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. ప్రతి విషయం నాకే తెలుసునన్న మీ ఆత్మవిశ్వాసం సరైన ఫలితాలను ఇవ్వదు. విద్యా, సాంస్కృతిక రంగాలలో మంచి పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రీడారంగంలో ఉన్నవారికి అవార్డులు లభిస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. అధికారుల వేధింపుల వల్ల బదిలీలకు సిద్ధం అవుతారు. విలువైన వస్తువుల కొనుగోలులో మోసపోయే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. చిట్టీలు వేయకండి, ఫైనాన్స్ వ్యాపారానికి దూరంగా ఉండండి. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. మీకిష్టం లేకపోయినా రాజకీయరంగ ప్రవేశం చేస్తారు. మీ భావాలను స్పష్టంగా ప్రకటించడం వల్ల ఎన్నో వివాహ సంబంధాలను దూరం చేసుకుంటారు. మీరు కలలుగన్న స్వగృహాన్ని ఏర్పరచుకోగలుగుతారు. ఈ పాటికే గృహం ఉన్నవారికి స్థిరాస్థి మరొకటి ఏర్పడుతుంది. సంతాన సంబంధ విషయంలో అసంతృప్తి ఉంటుంది. సంసార జీవితంలో బేధాభిప్రాయాలు ఉన్నా అవి పెద్దగాప్రభావం చూపవు. మీకు ఇష్టంలేని పనులు చేయించడమే కొంతమంది పనిగా పెట్టుకుంటారు. మీ సహనానికి, ఓర్పుకి పరీక్ష పెడతారు. ఆత్మీయులతో కొంతకాలం దూరంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేస్తారు. కుటుంబ విషయాలలో ఇతరుల జోక్యం ఎక్కువ అవుతుంది. పదిమందికి సహాయం చేసే స్థితిలో ఉన్నా సొంతవారికి సహాయం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. చేతులకు కనిపించనటువంటి, కంటికి కనిపించనటువంటి కర్కశమైన సంకెళ్ళు పడతాయి. పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి దివారాత్రులు శ్రమిస్తారు. మీరు కలలుగన్న ఉద్యోగ సామ్రాజ్యాన్ని మీరు మీరుగానే ఏర్పరచుకోవాలని శ్రమించి, సాధిస్తారు. ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి సివిల్ సర్వీస్ పరీక్షలలో మీ శ్రమకు తగినటువంటి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. గ్రూప్-1 పరీక్షలు, బ్యాంక్ పరీక్షలు కూడా మీకు అనుకూలంగా ఉంటాయి. అనుకూలమైన గురుగ్రహ బలం వల్ల మెడిసిన్ సీటు లభిస్తుంది. వివాదాలకు, విభేదాలకు కోర్టు అంతిమ పరిష్కారం చూపిస్తుంది. భూములు, స్థిరాస్థులు ఏర్పరచుకోవాలని ఆశపడతారు. శ్రమతో శ్రమిస్తే సాధ్యం కానిది లేదని గ్రహిస్తారు. సంతానంలేని వారికి సంతానం కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్ఠి హోమం చేయాలి. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. కొన్ని సంతాన సాఫల్య కేంద్రాలను నమ్మి మోసపోతారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునేవారికి కాస్త అటూ ఇటుగా అనుకూలమైన సంబంధమే కుదురుతుంది. జీవితంలో మరో అధ్యాయం ప్రారంభమవుతుంది, దీనినైనా సుఖమయం చేసుకోవాలని భావిస్తారు. బ్యూటీపార్లర్స్ నడిపేవారికి, అలంకార సామాగ్రి వారికి, ఇతరత్ర వ్యాపారాలు చేసే వారికి కాలం అనుకూలంగా వుంది. కరోనా కాలంలో తగిలినటువంటి దెబ్బలను తట్టుకుని నిలబడతారు. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. కొంతమంది విషయంలో సంసార జీవితం బాగుండదు. జీవితభాగస్వామితో శాశ్వతంగా చట్టబద్ధంగా విడిపోవాలని నిర్ణయించుకుంటారు. వైద్యవృత్తిలో బాగా రాణిస్తారు. బంధువులలో అసూయాద్వేషాలు ఎక్కువ అవుతాయి. నమ్ముకున్న వ్యక్తి మోసం చేస్తాడు. పెద్దల అభిప్రాయాలను ధిక్కరించినందుకు తగిన మూల్యం చెల్లిస్తారు. ప్రతి విషయంలోనూ పెద్దవాళ్ళను గౌరవించడమే మీకు మేలు. అన్యభాషలు నేర్చుకోవడానికి, డ్రైవింగ్ నేర్చుకోవడానికి కష్టపడతారు. మీరు వద్దనుకున్నా పోలీసు ఆఫీసరు ఉద్యోగానికి ఎంపిక అవుతారు. నిత్యం ఓం నమో నారాయణాయ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి. సుమంగళీ పసుపు జలాలతో, మహాతీర్థం పొడితో మీకు ఇష్టమైన స్త్రీ దేవతలకు అభిషేకం చేస్తే అద్భుతమైన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి, మీ జీవితాశయం నెరవేరుతుంది. ఇంట్లో ఒకరికి విదేశాలలో ఉద్యోగంవస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. వివాహం కాని మగపిల్లల విషయం పెను సమస్యగా మారుతుంది. ఎన్నో సంబంధాలు దగ్గరగా వచ్చి దూరం వెళ్ళిపోతాయి. సమాజంలో కుటుంబ కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం, మోకాళ్ళ నొప్పులు బాధించే అవకాశం ఉంది. అన్ని విషయాలకు భగవంతుని మీద భారం వేయకుండా మానవ కృషి కూడా ఉండాలని భావిస్తారు. ఇతరులు చెప్పకుండానే మీకు మీరే అనేక మార్పులు తెచ్చుకుంటారు. పాస్‌పోర్టు, గ్రీన్ కార్డు, పి.ఆర్. హెచ్-1బి వీసా వంటివి లభిస్తాయి. క్రమశిక్షణకు, ఆరోగ్యానికి, సమయపాలనకు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తారు. ఉన్నతస్థితి సాధించినా మరింత పురోగతి సాధించాలని సుఖం లేకుండా శ్రమజీవితాన్ని గడుపుతారు. ఆర్థిక విషయాల్లో గట్టి మనుషులుగా ప్రఖ్యాతి వహిస్తారు. చేసిన సహాయాలకు, దానధర్మాలకు మంచి పనులకు పెద్దగా ప్రచారం రాదు. చాలా కఠినంగా వ్యవహరించే వ్యక్తులుగా పేరు వస్తుంది. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. సన్నిహిత, సేవకావర్గంతో ఏ పనైనా కొంత ఆలస్యంగానైనా చేయించుకోగలుగుతారు. వీళ్ళను భయపెట్టి లొంగదిసుకునే యత్నాలు దాదాపు ఫలించవు. తాను నమ్మిన విషయాన్ని ఇతరులు నమ్మకపోయినా మీరు లెక్కచేయరు. నూటికి తొంభైసార్లు వీరి అంచనా చాలా విషయాల్లో నిజం అవుతుంది. పదిశాతం వైఫల్యం చెప్పుకోదగిన నష్టం కలిగిస్తుంది. బంధువుల వల్ల, సన్నిహిత రక్తసంబంధీకుల వల్ల, పరస్త్రీల వల్ల నష్టం జరుగుతుంది. అందంగా ఉండటం

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కూడా కొన్ని సమస్యలకు కారణం అవుతుందని మీరు గమనిస్తారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఉన్న లోపాలు ఇబ్బంది కలిగిస్తాయి. మనీ రొటేషన్ చేయడంలో మంచి నేర్పరితనం ఉంటుంది. వివాహ, ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది. త్వరితగతిన ఇతరులపై నమ్మకం ఏర్పర్చుకోరు. అయినా నమ్మి మోసపోతారు. వీలునామాలు, లిటిగేషన్ వ్యవహారాలు లాభిస్తాయి. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగం చేసే స్త్రీలకు పై అధికారుల వలన చికాకులు కలుగుతాయి. కుటుంబసభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. రవాణా వ్యాపారం కొంతవరకు అనుకూలంగా వుంటుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ప్రకృతిబీభత్సాల వల్ల పరోక్షంగా గాని, ప్రత్యక్షంగా కానీ నష్టపోతారు. రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. స్నేహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు. అందరిలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉన్నతస్థానాలలో ఉండి సామాన్యులను దూరం చేసుకుంటారు. సామాన్యస్థితిలో ఉన్నప్పుడు ఉన్నత స్థానాలలోని వారికి దూరం అవుతారు. కరోనా వల్ల ఆర్థికంగా, వ్యాపారపరంగా ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తివ్యాపార సంబంధమైన విషయాలను మళ్ళీ గాడిలో పెడతారు. కరోనా వల్ల చాలామంది కంటే తక్కువగా నష్టపోయామని భావిస్తారు. సంస్థల స్థాపన, విస్తరణే ధ్యేయంగా కృషిచేస్తారు. స్థాయిలేని వ్యక్తుల్ని మీకు పోటీగా నిలపాలనే ప్రయత్నాలు అత్యున్నత స్థానాలలోని వ్యక్తులు చేస్తారు. అవి ఫలించవు. కొనుగోలు చేసిన ఆస్తులు వివాదాస్పదం కావచ్చు. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. స్వజనులు బాధ్యతలు వదిలేసి వెళ్ళిన తరుణంలో అన్ని మీరొక్కరే అయి సరిదిద్దాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కఠినమైన కాలాన్ని అధిగమిస్తారు. అయినప్పటికీ స్వంతవాళ్ళే సమస్యగా మారుతారు. తృప్తిలేని మనుషులు అధికంగా విసిగిస్తారు. వ్యతిరేక ధోరణిలో ఆలోచన చేయనంత కాలం మేలు జరుగుతుంది. మహోన్నతమైన ఆశయ సాధన ఉంటుంది. దానికి తగిన కృషి కూడా ఉంటుంది. విదేశీ వ్యవహారాలు లాభించడం జీవితంలో చెప్పుకోదగిన అంశం. విదేశాలలో చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి రాహుగ్రహ అనుకూలత వల్ల మంచి అవకాశాలు కలిసివస్తాయి. మీ ఉద్దేశ్యాలు మంచివే అయినా ఆచరణలో కొన్ని కష్టమని గ్రహించండి. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. సంతానసంబంధమైన విషయాలలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. పునర్వివాహ సంబంధమైన విషయాలు ఒక కొలిక్కి వస్తాయి, ముడిపడతాయి. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. మీ ఆధ్వర్యంలో నడిచే ఏ వ్యాపారమైనా అనుకూలంగా వుంటుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఏ విషయం చర్చించకుండా ఉండటం మంచిది. షేర్ మార్కెట్ జోలికి వెళ్ళవద్దు. వైద్య విద్యలో అఖండ జ్ఞాపకశక్తి, మంచి పేరు ప్రతిష్ఠలు రావడానికి కారణ మవుతుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా
సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121



2022-2023 లో కన్యారాశి ఫలితములు

ఆదాయం 11	వ్యయం - 05	రాజ - 04	అవ - 05

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, ష, ణ, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యారాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

కన్యారాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. అందులో ఎక్కువగా అనుకూల ఫలితాలు ఉన్నాయి. ప్రతి పని ఎంతో కష్టంతో పూర్తవుతుంది. ముఖ్యమైన పనులు దైవానుగ్రహం వలన పూర్తవుతాయి. నిష్కారణమైన విభేదాలు, సామర్థ్యానికి తగిన గుర్తింపు లభించకపోవడం జరుగుతుంది. మీ కన్నా స్థాయి తక్కువవాళ్ళు, సామర్థ్యం లేనివాళ్ళు, మీ కంటే ఉన్నత స్థానంలో ఉంటారు. ఇటువంటి సంఘటనలు మానసిక వేదనకు దారి తీస్తాయి. దైవానుగ్రహం వల్ల పోటీ పరీక్షలలో విజయం సాధించి, ఇంటర్వ్యూలలో కూడా మీ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. మంచి ఉద్యోగం సంపాదించి, గతంలో చెప్పినవాళ్ళ కన్నా మీరు మంచి స్థితిలో ఉంటారు. మీ సామర్థ్యానికి తగిన గుర్తింపు రావడం, మీకన్నా స్థాయి తక్కువ వాళ్ళు సాధించిన స్థాయి ఇలాంటివన్నీ మీరు అధిగమించగలుగుతారు. కొంతకాలం ఉద్యోగంలో సంతృప్తి ఉండదు. ఈ రాస్యాధిపతియైన బుధుడు బిందుప్రస్థార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి, బలంగా ఉన్నాడు. ఈ కారణం చేత విద్యాసంబంధమైన విషయాలు, చార్టెడ్ అకౌంటెన్సీకి సంబంధించిన విషయాలు, కళాసాహిత్య రంగాలలో, మీ ప్రతిభాపాటవాలకు గుర్తింపులు లభిస్తాయి. కోర్టుపరంగా రావలసిన తీర్పుల కోసం ఎక్కువకాలం వేచిఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సర్వాష్టకవర్గు కూడా పరిశీలించడం జరిగింది. స్థిరాస్థులకు సంబంధించిన వ్యవహారాలు ఇబ్బందిపెడతాయి. విద్యాసంబంధమైన విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉన్నత విద్యలు అభ్యసించగలుగుతారు. టీచర్స్ వల్ల, ప్రొఫెసర్స్ వల్ల మీకు అన్యాయం జరుగుతుంది. కుల,మత,వర్గ ప్రాంతీయ విద్వేషాలు మీ మీద ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ప్రభావం చూపుతాయి. మిమ్ములను మీరు నిరూపించుకోవడానికి ఎంతో కష్టపడవలసి వస్తుంది. లిఖితపూర్వకంగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులకు వక్రభాష్యం చెప్పి మీ ప్రయోజనాలను కొంతమంది అధికారులు అడ్డుకుంటారు. న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుంది. వారసత్వంగా రావాల్సిన ఆస్తుల విషయంలో మీకు అన్యాయం జరుగుతుంది. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). కొంతమంది విషయంలో కొత్త ఆలోచనలు వేధిస్తాయి. ఎన్నాళ్ళీ జీవనగమనం అని ప్రశ్నించుకుంటారు. నైరాశ్యం,

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వైరాగ్యం ఎక్కువ అవుతాయి. ఎక్కువగా ఆలోచన చేసి, డిప్రెషన్‌కు లోనుకావద్దు. సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి. కురుక్షేత్ర మహాసంగ్రామానికి ముందు భీష్ముడు అంతటివాడు కర్ణుణ్ణి అర్ధరహితుడని నిర్ణయించి, కృంగదీసినట్లుగా కొందరు పెద్దలు మీ మీద పక్షపాతంతో వ్యవహరిస్తారు. న్యాయం చెప్పవలసినవాళ్ళే అన్యాయం చేస్తారు. బంధువర్గం ఆస్థులపరంగా మీకు జరిగిన అన్యాయానికి సంబంధించి మౌనం వహిస్తారు. మీ ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందిన బంధువర్గం కూడా ఇలాగే ప్రవర్తిస్తారు. లోకం తీరు మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది, ఆవేదన కలిగిస్తుంది. ఆరోగ్యం విషయంలో, శారీరక సౌందర్య పోషణకు సంబంధించిన విషయంలో అధిక ప్రాధాన్యతనిస్తారు. డబ్బులు బాగా ఖర్చు పెడతారు. స్త్రీలవల్ల కొన్ని ప్రయోజనాలను పొందుతారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో, మానవీయ కోణంలో సహాయం చేస్తున్న ఓ స్త్రీ విషయంలో అసభ్యకరమైన అసత్య ప్రచారం మీమీద కొనసాగుతుంది. స్నేహానికి అర్థం తెలుసుకోలేని మూర్ఖులు ఇలాంటి ప్రచారం చేస్తున్నారని భావిస్తారు. స్త్రీ, పురుషుల మధ్య ఉన్న స్నేహాన్ని వక్రీకరించే ఈ సమాజం పట్ల విరక్తి కలుగుతుంది. అరిష్టాలు పోవడానికి అరటినార వత్తులతో, అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. సామాజిక కార్యక్రమాల్లో, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ప్రింటింగ్, స్టేషనరీ, హోటల్, లోహపు వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ లాభసాటిగానే నడుస్తాయి. డబ్బులు వస్తాయి. వ్యాపారంలో లాభాలు వచ్చినా, మరెందులోనైనా లాభాలు వచ్చినా ధనం ఏదో ఒక రూపేణా జారిపోతుంది. పొదుపు చేయడానికి గట్టి ప్రయత్నం చేస్తారు. అందులో కొంత విజయం సాధిస్తారు. కార్యాలయంలో గ్రూపు తగాదాలు పరాకాష్టకు చేరుకుంటాయి. పని చేయకుండా మొండికేస్తున్న వారి పని కూడా మీరే చేయవలసి వస్తుంది. మోకాళ్ళ, కీళ్ళనొప్పులు, ఎలర్జీ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఈ రాశిలో జన్మించిన ఆయుర్వేద, హోమియోపతి వైద్యులకు కాలం అనుకూలంగా ఉంది. లాయర్లకు, స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ అడ్వైజరీ పోస్టులు లభిస్తాయి. పెద్దలు, వృద్ధులు, అయినవాళ్ళ సంతోషానికి మీ శక్తికి మించి ఖర్చుపెట్టి, వాళ్ళను సంతృప్తిపరుస్తారు. పెద్దలు మీ ద్వారా అన్ని సహాయాలను, సంరక్షణను పొందుతారు. అయితే ప్రేమ మాత్రం వేరేవాళ్ళమీద ఉంటుంది. నా సంపాదన మంచిది కాదు, నా చేయి మంచిది కాదు, నా జాతకం మంచిది కాదు అని మనోవేదన చెందుతారు (కొంతమందికి మాత్రమే ఇది వర్తిస్తుంది). నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. సర్వోన్నత న్యాయపీఠాన్ని అధిరోహించిన ఆ పరమేశ్వరుడే మేలు చేశాడని, మేలు చేయాలని ప్రార్థిస్తారు. క్రీడాసంబంధమైన విషయాలలో కొంత మానసికసంతృప్తి కలుగుతుంది. సంతానం క్రీడాసంబంధమైన విషయాల్లో రాణిస్తారు. మీ మానసిక సంతోషానికి కొన్ని విషయాలు కారణం అవుతాయి. ఉద్యోగానికి సంబంధించి స్పోర్ట్స్ సర్టిఫికేట్స్ బాగా ఉపకరిస్తాయి. జలసంబంధమైన వ్యాపారాలు బాగుంటాయి. మీరు కోరుకున్న ఆస్తులకు విలువ పెరుగుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో విదేశీయాన వ్యవహారాలు లాభిస్తాయి. గ్రీన్‌కార్డు లభిస్తుంది. పి.హెచ్.డి. కోర్సులు పూర్తవుతాయి. మంచి జరిగినప్పుడు పొంగిపోవడం, లేనప్పుడు కృంగిపోకుండా ధైర్యంగా కష్టసుఖాలను రెండిటినీ ఆహ్వానిస్తారు. ఓర్పుతో, సంయమనంతో ప్రవర్తిస్తారు. కొంతమంది విషయంలో పిల్లల భవిష్యత్తు విషయమై వాలెంటరీ రిటైర్మెంట్ ఆలోచనలు వస్తాయి. కార్యాలయంలో సహోద్యోగుల మధ్య వివాదాలు తారాస్థాయికి చేరి, కార్యాలయం పరువు పోతుంది. కార్యాలయం ఉనికికే ముప్పు కలుగుతుంది. మీరు ఎంతో కష్టపడి సమస్యలను పరిష్కరించి కార్యాలయాన్ని ఓ దారిలో పెడతారు. ఉన్నత అధికారులు మీ శ్రమకు, సామర్థ్యాన్ని ఎట్టకేలకు మంచి గుర్తింపునిస్తారు, మంచి ప్రయోజనాలు వస్తాయి.స్వయంగా పరిశీలించి వాస్తవ విషయాలు తెలుసుకుంటారు. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. మీ పరపతిని ఉపయోగించి కొంతమందికి పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తారు. సుగంధద్రవ్య వ్యాపారాలు, హోల్‌సేల్ వ్యాపారాలు, రిటైల్ మార్కెటింగ్, తక్కువ సమయంలో సాగే వ్యాపారాలు, నీళ్ళకు సంబంధించిన వ్యాపారాలు, ఆటోమొబైల్స్, ట్రావెల్స్ వ్యాపారాలు లాభిస్తాయి. తాత్కాలికంగా చేస్తున్న ఉద్యోగం పర్మనెంట్ అవుతుంది. రైల్వే, బ్యాంకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రేమ వివాహాలు నిరుత్సాహపరుస్తాయి. ఎవరి అండదండలు లభించవు. కార్యాలయానికి సంబంధించి కొత్త కొత్త బ్రాంచీలు ప్రారంభిస్తారు. ఒంట్లో శక్తి ఉన్నప్పుడే, గుడ్ విల్ ఉన్నప్పుడే సంపాదించుకోవాలని నిర్ణయించుకుంటారు. వృత్తి, ఉద్యోగాలలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. జాయింట్ వ్యవహారాలలో, వివాహ సంబంధాలలో ఒక అపరిచిత వ్యక్తి సహకరిస్తారు. పిల్లల స్వతంత్ర నిర్ణయాలు ఇబ్బంది కలిగిస్తాయి. గత స్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. మీకు అందిన రహస్య సమాచారం ఉపయోగపడుతుంది. మీ పరిధిలోలేని పనిని చేసిపెట్టమని ఒత్తిడి పెరుగుతుంది. విధినిర్వహణలో ఇది మీకు జటిల సమస్యగా మారుతుంది. ఎ.సి.బి కోర్టుల నుండి నిర్దోషులుగా బయటపడతారు. పాతస్నేహితుల కూటమితో కొంతమంది కొత్త వ్యక్తులను చేరుస్తారు. సమిష్టిగా వ్యవహరించే నూతన వ్యవహారాలు నిర్వహించే విషయంలో స్పష్టమైన అవగాహనకు వస్తారు. ఏది ఏమైనా మీరు చేసే కృషి, శ్రమ మీకన్నా ఇతరులకు ఎక్కువ మేలు చేస్తుంది. గతంలో సహాయం చేసిన వ్యక్తులను విస్మరించి మీ వ్యక్తిత్వానికి మచ్చ తెచ్చుకోవద్దు. మిమ్ములను ఇబ్బంది పెట్టే ఉత్తర్వులు, సాంకేతిక కారణాలవల్ల అమలు కావు. అనవసరపు ఖర్చుచేసే మీవాళ్ళను అదుపులో పెట్టడంలో మీరు విఫలమవుతారు. మంచి చెప్పే ఆత్మీయవర్గంతో సహా చాలామందికి మీరు విరోధులు అవుతారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులతో ఉన్న సాన్నిహిత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. ప్రతి విషయానికి భయపడడం, ఆందోళనపడడం మానుకుంటారు, దృఢమైన మనసుని కలిగి ఉంటారు. మహోన్నతమైన వ్యక్తులు కలిసి సాధించుకున్న విషయాలను మీరు సామాన్యులతో కలిసి సాధిస్తారు. ఇది సంచలనం అవుతుంది. మీ ద్వారా సహాయం పొందినవారు నమ్మకద్రోహం చేస్తారు. మీరు పట్టించుకోనట్లు వ్యవహరిస్తారు. ఎప్పుడూ మిమ్ములను వ్యతిరేకించే వర్గం మీకు సన్నిహితం అవుతుంది. వృత్తి, ఉద్యోగాలపరంగా సంవత్సర ద్వితీయార్ధంలో కొన్ని సంజాయిషీలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అపనిందలకు దగ్గరగా గ్రహస్థితి నడుస్తుంది, జాగ్రత్త వహించండి. చిత్రవిచిత్రమైన వ్యూహాలతో మీ ప్రతిష్ఠ దెబ్బతినకుండా, మీ జీవనశైలిని నడిపిస్తారు. ప్రతిరోజూ నుదుటన నాగసింధూరం ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. ఉద్యోగసంబంధమైన అవకాశాలు, విదేశీసంబంధమైన అవకాశాలు మీ రక్త సంబంధీకులకు కలిసివస్తాయి. ఇది మీ కుటుంబ ప్రతిష్ఠను పెంచుతుంది. కృషి వ్యర్థం కాదన్న సంగతి చాలా సందర్భాలలో రుజువు అవుతుంది. మీరు ప్రస్తుతం అధిష్టించిన స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని ఆశించే వ్యక్తులు

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

భంగపడతారు, మీకు ఆశ్చర్యం కలిగించదు. డాక్యుమెంట్స్, అప్లికేషన్లు, ఇంటర్వ్యూ కార్డ్స్ మొదలైన విషయాలలో పొరపాటుపడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. మీమీద అతిగా ఆధారపడిన వ్యక్తులను ఓ దారిలో పెడతారు. స్త్రీలకు సంబంధించిన వివాదాలలో మీ పేరు లాగబడే అవకాశం ఉంది. సంవత్సర ద్వితీయార్థంలో మీకు రావాల్సిన ప్రయోజనాలు చేతికి అందుతాయి. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చలతో సమస్యలని పరిష్కరించుకుని మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. మీ ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో అంతగా పనిచేయదు. అయితే కక్కుర్తిపడే అధికారులవల్ల చిక్కులు వస్తాయి. భగవత్ అనుగ్రహం వల్ల మంచి సంబంధం కుదురుతుంది. మీ మీద ఉన్న బాధ్యతలను దింపుకోగలుగుతారు. గొప్ప చరిత్ర కలిగిన వంశం నుండి వచ్చిన సంబంధం మానసిక సంతోషానికి కారణమవుతుంది. పెళ్ళి సంబంధాల విషయంలో గతంలో ఎంతగానో విసిగిపోయారు. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలోనూ, నిశ్చితార్థం వరకు వచ్చిన వెళ్ళిపోతున్న సంబంధాల విషయాలలోనూ ఎక్కడా ఏది కుదరకపోవడం, అంతా కుదిరిన సంబంధం అనుకున్న తరుణంలో తెలిసీ తెలియని జోస్యాలతో, కుదిరిన సంబంధాలు చెడిపోవడం మానసిక వేదనకు కారణమవు తుంది. ఈ వేదనాధ్యాయంలో కడిగిన ముత్యం లాంటి సంబంధం రావడం పిల్లల అదృష్టంగా భావిస్తారు. వివాహపరమైన విషయాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండటానికి పెళ్ళైన పదహారు రోజుల పండగలోపు శ్రీశైలం వెళ్ళి భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారికి కళ్యాణం చేయించండి. పార్వతీపరమేశ్వరుల అనుగ్రహం జీవితాంతం ఉంటుంది. వాతావరణంలో వచ్చిన మార్పులు, ఆరోగ్యం మీద, వృత్తి, ఉద్యోగాల మీద ప్రభావం చూపుతాయి. సొంత విషయాలకు విచ్చలవిడిగా ఖర్చుపెడతారని మీమీద ఆరోపణలు వస్తాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, మినహాయింపులు వస్తాయి. లీజులు, లైసెన్సులు అనుకూలిస్తాయి. బంధువుల అనారోగ్యంపట్ల మీరు శ్రద్ధ వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ సహచరులలో నిజమైన ప్రతిభా పాటవాలు ఉన్నవాళ్ళను గుర్తించలేకపోయాం అన్న బాధ కలుగుతుంది. ఈ విషయమై మానసికంగా ఎంతో వ్యధ చెందుతారు. నిబంధనలకు, నైతికధర్మాలకు తిలోదకాలిచ్చి మీ సాటివాళ్ళు అధికంగా దరిదాపుగా మీతో సమానంగా ప్రయోజనాలు పొందుతారు. ఆలోచనలు పరిపరి విధాలుగా పోతాయి. నైతికధర్మం తగలబడిందా? లేక నైతికధర్మాన్ని నమ్ముకుని నేను తగలబడ్డానా? అన్న వైరాగ్యం కలుగుతుంది. కుటుంబ విషయాలపై శ్రద్ధ తగ్గుతుంది. ఏది ఏమైనా కుటుంబ విషయాలు పురోగతిలో ఉండటం మీకు ఊరట కలిగిస్తుంది, కొన్ని బాధ్యతలు విస్మరించి వృత్తి, ఉద్యోగాలకు తాళి కట్టినందుకు బాధపడతారు. మీ వైపు జరిగిన లోపాలను మీ కుటుంబసభ్యులు అర్థం చేసుకుని మిమ్ములను సమర్థిస్తారు, మీ ఆశయాల సాధనకు కుటుంబ సభ్యులు సహకరిస్తారు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. అయితే గర్భస్థ శిశువు రక్షణకు జాగ్రత్తలు వహించాలి. సంతాన పాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయాలి. మధ్యవర్తి పంచనామాలు చేసి నష్టపోయినవారికి తగిన న్యాయం చేస్తారు. ష్యూరిటీ సంతకాలు చేయవలసిన పరిస్థితులు అనివార్యంగా గోచరిస్తున్నాయి, జాగ్రత్త వహించండి. కొంతమందికి ఆత్మీయులతో సంబంధ బాంధవ్యాలు చట్టపరంగా, శాశ్వతంగా విడిపోవాల్సిన పరిస్థితి గోచరిస్తుంది. పిల్లలు ఎంత మొండిపట్టు పట్టినా ద్విచక్రవాహనం కొనిపెట్టవద్దు, ఈతలకు, పిక్నిక్‌లకు పంపించవద్దు. జ్యేష్ఠ సంతాన విషయంలో కొన్ని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. మీరు చెల్లించాల్సిన రుణాలకు గాను స్థిరాస్థులలో కొంతభాగం అమ్మాలని ప్రయత్నిస్తారు, స్థిరాస్థులు అమ్ముడుపోక ఇబ్బందులు పడతారు. ఆప్యాయతతో, ఆదరణతో వచ్చినవాళ్ళే మిమ్ములను దూరంగా ఉంచుతారు. మీరు ఎక్కడ సహాయం అడుగుతారో అని సన్నిహితులు మొహం చాటువేస్తారు. సమస్యల పరిష్కారానికి విదేశాలకు వెళ్ళి ఎదో ఒకటి చేద్దామని ఆలోచిస్తారు. ఈ ప్రయత్నాలు కూడా పెద్దగా ఫలించవు. ఆరోగ్యపరమైన అంశాలలో జాగ్రత్త వహించాలి. కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు ఇబ్బంది పెట్టవచ్చు. సంవత్సర ద్వితీయార్థంలో ఎటుచూసినా పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాజకీయంగా నమ్మక ద్రోహానికి గురౌతారు. మళ్ళీ చక్రం తిప్పి నమ్మకద్రోహులకు తగిన గుణపాఠం నేర్పుతారు, మీ స్థాయిని, మీ స్థానాన్ని దక్కించుకుంటారు. మంచీ, చెడు ఒకే నాణెంపై ఇరువైపులా ఉంటాయని గ్రహిస్తారు. అరణ్యవాసం చేస్తున్నామా, అజ్ఞాతవాసం చేస్తున్నామా అనే సందేహం కలుగుతుంది. కోర్టు సంబంధమైన వ్యవహారాలలో ఒక కోర్టు తీర్పు అనుకూలంగానూ, మరొక కోర్టు తీర్పు ప్రతికూలంగానూ వస్తాయి. స్థిరాస్థులను రక్షించుకోవడానికి మధ్యవర్తి పరిష్కారాలు ఫలిస్తాయి. అధిక వడ్డీలు చెల్లించాల్సిన ఇబ్బందుల నుండి తప్పుకోగలుగుతారు. సన్నిహిత మిత్ర, మిత్రుల, ఆత్మీయుల సహకారంతో అధిక వడ్డీల ఋణాలను చెల్లించివేస్తారు. కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని విద్యాసంబంధమైన విషయాలు పూర్తిచేస్తారు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. నూతన కోర్సులను పూర్తిచేస్తారు. విద్యా సంబంధమైన లోనులు లభిస్తాయి. రాజకీయ స్నేహితులు కీలక సమయంలో పెద్దగా మేలు చేయకపోయినా, జరగబోవు కీడును ఆపగలుగుతారు. మీరు మాట్లాడిన ప్రతి మాటకు దుష్ప్రచారం వక్రమైన అర్థాలతో పుకార్లు సంభవిస్తాయి, ఓర్పు వహించండి. గతంలో ఇతరులకు చేసిన సహాయానికిగాను ఇప్పుడు విచారించాల్సి వస్తుంది. ఒకనాడు మహదానంద కార్యక్రమానికి సహకరించినందుకు ఇప్పుడు బాధపడాల్సి వస్తుంది. పెంపుడు జంతువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. సేవక సిబ్బంది నమ్మకంగా పనిచేస్తారు. రివాల్వర్ లైసెన్స్ కోసం ప్రయత్నిస్తారు. కొండంత అండగా ఉన్న సేవక సిబ్బంది వల్ల మానసిక సంతోషం కలిగి ఉంటారు. మితిమీరిన మంచితనంవల్ల, ఆత్మవిశ్వాసంవల్ల కొంతమందికి దగ్గరవుతారు, కొంత మందికి దూరమవుతారు. ఉద్యోగపరంగా ఉన్నటువంటి దీర్ఘకాలిక వేధింపుల నుండి బయటపడతారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీ కటాక్షం కలుగుతుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు వాటి నిర్వహణ పురోగమనంలో ఉంటాయి, మంచి పేరు వస్తుంది. కేశసంరక్షణకు, వస్త్రధారణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. కొన్ని సందర్భాలలో జీవితం మళ్ళీ ప్రారంభిస్తున్నామా అని అనిపిస్తుంది. గృహనిర్మాణ సంబంధమైన లోనులు మంజూరు అవుతాయి. హోల్‌సేల్, వ్యాపారానికన్నా, రిటైల్ మార్కెటింగ్‌లో ఎక్కువ లాభాలు పొందుతారు. సినిమా రంగంలోని వారికి, టివి రంగంలోని వారికి మంచి అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యాపారం సంస్థ విస్తరించడంకోసం దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. రహస్య చర్చలు పూర్తిచేస్తారు. సమాలోచనలు, సమీకరణలు, సభలు, సమావేశాలు, వ్యూహ ప్రతివ్యూహాలు, ఒకటేమిటి మీరు సర్వశక్తులు వినియోగిస్తారు, లాభపడతారు. సమాజంలో మీ స్థాయి పెరుగుతుంది. మీరు సాధించిన విజయాలను చూసి సంతోషించే ఇష్టుడు, సన్నిహితుడు, మీ శ్రేయోభిలాషి శాశ్వతంగా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

దూరమవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. (ఇది కొంతమందికి మాత్రమే). ఆత్మీయుడే లేనప్పుడు ఎందుకు కష్టపడాలి, ఎవరికోసం కష్టపడాలి ఈ విజయాలను చూసి మనస్ఫూర్తిగా సంతోషించేవాడే లేనప్పుడు, ఎందుకు శ్రమించాలి, ఈ విజయాలు నాకు మన:సంతోషాన్ని కలిగించనప్పుడు నేను దేనికోసం పోరాటం చేయాలి, నా పోరాటానికి, ఆరాటానికి అర్థం ఏమిటి? అని పరిపరి విధాల మనసు వ్యాకులపడుతుంది. ప్రేమ పెళ్ళిళ్ళు వికటిస్తాయి. కొంతమంది విషయంలో కోర్టులు, విడాకులు తప్పనిసరి అవుతాయి. వృత్తి, ఉద్యోగాల కారణంగా భార్యాభర్తలు, పిల్లలకు దూరంగా ఉండవలసిన పరిస్థితి గోచరిస్తుంది. మీ సన్నిహితవర్గానికి, ఆత్మీయవర్గానికి విదేశాలలో ఊహించనటువంటి అపశ్రుతులు సంభవిస్తాయి. వాళ్ళను అడ్డుకోవడానికి కొన్ని ప్రయత్నాలు చేస్తారు. నూతన భాషలను అభ్యసించడానికి ఉత్సాహం చూపుతారు. అయితే ఏకాగ్రత లోపిస్తుంది. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, సి.ఏ. వంటి వాటికి ఎంపిక అవుతారు. మంచి ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడతారు. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. వివాహాది శుభకార్యాలు దైవానుగ్రహం వలన ఆకస్మికంగా కుదురుతాయి. ప్రేమపెళ్ళిళ్ళు విఫలం అవుతాయి. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునేవారికి కాలం అనుకూలంగా ఉంది. మంచి సంబధం కుదురుతుంది. రొటేషన్ మనీ ముఖ్యమైన సందర్భాలలో లభించదు. అందువలన ముఖ్యమైన కొనుగోలు చేజారిపోతాయి. అనుకూలంగా వచ్చిన కోర్టు తీర్పులు అమలుకావడంలో జాప్యం జరుగుతుంది. ఎందుకంటే కోర్టులో ఓడిపోయినవారు బలవంతులు గనుక. మీరు చేసే నూతన వ్యాపారాలలో అనుకూలమైన ఫలితాలు లభిస్తాయి. టీలు, కాఫీలు ఎక్కువ అవుతాయి. సమయానికి నిద్ర, ఆహారం లేకుండా శ్రమిస్తారు. నిద్రలేని రాత్రులలో భవిష్యత్తు దీపాన్ని పరిరక్షించుకోవాలని పరిపరి విధాలుగా ఆలోచిస్తారు. సమస్యలు ఏర్పడినపుడు, ఆరోగ్యం సరిగ్గాలేనపుడు కార్యక్రమాలను వాయిదా వేసుకుంటారు. విద్యాపరమైన ముఖ్యవిషయాలలో స్నేహితుల సలహాలు తీసుకుంటారు. ప్రతి విషయంలో సందర్భోచితంగా వ్యవహరిస్తారు. గాలి వాటాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటారు. దరఖాస్తులు పంపేటప్పుడు రెండు మూడు సార్లు పరిశీలించి పంపించండి. దొంగస్వామీజీలవల్ల నష్టపోతారు. కొంత మంది విషయంలో కోరి తెచ్చుకున్న కోడలు నానా విధాలా బాధపెట్టడం. కోర్టుచుట్టూ, పోలీసుల చుట్టూ తిరగవలసిన పరిస్థితి రావడం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి చాలా శ్రమపడవలసి వస్తుంది. కోడలు విడాకులు ఇవ్వదు, కాపురానికి రాదు, ఇలాంటి సమస్యలు కొందరికి సంప్రాప్తిస్తాయి. ప్రస్తుతం వాడుతున్న కళ్ళద్దాలు మార్చవలసి వస్తుంది. బ్యాంకులలో డిపాజిట్స్ చేస్తారు. నిర్మాణసంబంధమైన వ్యవహారాలలో ప్రత్యక్ష నాన్యతను పరిశీలించుకోవడం చాలా ముఖ్యమని గ్రహిస్తారు. ఇద్దరు స్త్రీలమధ్య వివాదాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేసి సఫలం అవుతారు. నాన్ వెజిటేరియన్ తినేవాళ్ళు కొంత కాలం మానేస్తారు. పిల్లల చదువులు, ఫీజులు మీ అంచనాలు దాటిపోతాయి. మిల్క్ డైరీ ప్రారంభించాలని ఆలోచన చేస్తారు. వెంటనే ప్రారింభిస్తారు. ఆహార సంబంధమైన వ్యాపారాలు ప్రారంభించాలనే ఆలోచన వస్తుంది. సువర్ణ ఆభరణాల విషయంలో భద్రత తీసుకుంటారు. కళా, సాహిత్యరంగంలోని వారికి మంచి గుర్తింపు. అవార్డులు లభిస్తాయి. మీ పిల్లలకు మీ బంధువుల పిల్లలకు చదువులో ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. ఒకరిని మించి మరొకరు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని పోటీ పడతారు, ఇది విద్వేషాలకు దారితీస్తుంది. భార్య అనారోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మిమ్ములను నమ్మి అప్పగించిన పనులను సక్రమంగా పూర్తిచేస్తారు. ప్రతి విషయాన్ని గోప్యంగా రహస్యంగా ఉంచాలని ప్రయత్నిస్తారు, ఈ నిర్ణయం అన్ని వేళలా మంచి చేయదు, కొన్ని సమయాలలో వికటిస్తుంది. ప్రతి విషయం ఆర్థిక కోణంలోనే చూస్తారు. నైతిక విలువలు ముఖ్యమా? ఆస్తులు, అంతస్తులు ముఖ్యమా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. చిన్న విషయాలు పట్టించుకోకుండా పెద్దపెద్ద విషయాలను సెటిల్ చేసుకోవాలనే ఆలోచన ఫలిస్తుంది. ఈ నేపథ్యంలో చిన్న చిన్న విషయాలను కూడా వదిలిపెట్టరు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్ధంలో సౌర పాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్ధంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సౌరకంకణం ధరించాలి. ముఖ్యమైనటువంటి డాక్యుమెంట్స్‌లలో ప్రభుత్వ ఉత్తర్వులలో రాసినటువంటి విషయాలు మీకు ఉపయుక్తంగా ఉంటాయి. ఈ సమాజంలో జీవించాలని అనుకుంటే అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా ప్రవర్తించాల్సిందే అన్న నిర్ణయానికి వస్తారు. ఈ రాశిలో జన్మించిన పురుషులకు మంచి సంబంధం కుదురుతుంది. కన్యాపాశుపత హోమం చేయాలి, స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. బంధువర్గంలో ఉన్న రెండు వైరివర్గాలను కలిపి ఒక శుభకార్యాన్ని బాధ్యతగా తీసుకుని పూర్తిచేస్తారు. ఇది మహత్తరమైన పుణ్యకార్యంగా భావిస్తారు. మొత్తం మీద ఈ సంవత్సరం గడిచిన రెండు సంవత్సరాల కంటేబాగుంది. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

కన్యారాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. అవివాహితులైన వారికి వివాహం కుదురుతుంది, మంచి సంబంధం వస్తుంది. ప్రేమ వివాహాలు ఫలించవు. ఇతర దేశాల్లో సంబంధాలకు అవకాశాలున్నాయి. మెడిసిన్, ఐ.ఐ.టి లలో సీటు వస్తుంది. జీవితాశయం సాధిస్తారు. పెద్దపెద్ద విషయాలు సానుకూలబడతాయి, పరిష్కారం అవుతాయి. ఎటొచ్చీ చిన్న సమస్యలు ఇబ్బంది పెడతాయి. నమ్మక ద్రోహానికి గురవుతారు. మాటతప్పే మనుష్యుల వల్ల ఇబ్బంది కలుగుతుంది. చేతిలో ఉన్న రాజకీయఅధికారం ఉపయోగపడుతుంది. ఆత్మీయులతో చట్టపరంగా విడిపోవాల్సిన పరిస్థితి రావచ్చు (కొందరికి). విలాసవంతమైన వస్తువులను, సువర్ణ ఆభరణాలను కొనుగోలు చేస్తారు. కుటుంబంలో క్రమశిక్షణ కొరకు గట్టి ప్రయత్నాలు చేస్తారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. విద్యా, సాంస్కృతిక వ్యవహారాలలో గట్టిపోటీ ఎదుర్కొని మంచి ఫలితాలు సాధిస్తారు. పోటీ ఉంటేనే మీ శక్తిసామర్థ్యాలు బయటికి వస్తాయి. పోటీలేని చోట మీరు సాధారణంగా రాణిస్తారు. పోటీ పరీక్షలకు గాను దివారాత్రులు శ్రమించి, అద్భుతమైన ఫలితాలను సాధిస్తారు. ఈ సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. ఉద్యోగంలో బదిలీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగపరంగా కొన్ని అదనపు బాధ్యతలను నిర్వహించవలసి

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వస్తుంది. మీకు అనుభవం లేనటువంటి కొన్ని పదవులను నిర్వహించవలసి వస్తుంది. గైనిక్ ప్రాబ్లమ్స్ పట్ల జాగ్రత్త వహించండి. కీళ్ళకు సంబంధించిన సమస్యలు, అరికాలి మంటలు, మోకాళ్ళ నొప్పులు మొదలైనవి ఇబ్బందిపెట్టె అవకాశం ఉంది. మీ పరపతిని ఉపయోగించి మీ బంధువులకు, ఫ్యామిలీ ఫ్రెండ్స్‌కు ఉద్యోగాలు ఇప్పించి మరపురాని మేలు చేస్తారు. సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. అన్ని విషయాలు బాగానే ఉన్నాయి, పిల్లల మొండితనం అది మార్చలేని మీ ఆశక్తత, రెండూ కలిసి కోపం, విసుగు తెప్పిస్తాయి. భార్యాభర్తల మధ్య విభేదాలు బయటకు రాకుండా జాగ్రత్త వహిస్తారు. సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. గర్భస్థశిశు రక్షణ గురించి సంతానరక్షా పాశుపతహోమం చేయాలి. గృహనిర్మాణం అనే కోరిక నెరవేరుతుంది. శుభకార్యాలు ఆకస్మికంగా అనుకూలిస్తాయి. చిన్నప్పుడే నేర్చుకున్న విద్యావిజ్ఞాన సంబంధమైన విషయాలు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. చట్టపరమైన తీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. స్వయం సంపాదనతో కొన్ని స్థిరాస్థులు కొనుగోలు చేస్తారు. మీ పేరుమీద ఇతరులు చేసేవ్యాపారాలు బాగుంటాయి. కుటుంబానికి అండగా ఉంటారు. కోపతాపాలకు దూరంగా ఉండిండి. కాని గతంలో బంధువులు, ఆత్మీయులు చేసిన అవమానాలు, చేదు జ్ఞాపకాలుగానే మిగిలిపోతాయి. విదేశాలలో చదువు కోవడానికి అవకాశం వస్తుంది, ఉద్యోగం కూడా వస్తుంది. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో మహాగణపతికి దీపారాధన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. క్రీడారంగంలోనూ, మీకు ప్రావీణ్యం ఉన్న ఏ రంగంలోనైనా మీ శక్తిసామర్థ్యాలు గుర్తింపుకు నోచుకుంటాయి. సంగీతపరంగా మంచి ప్రఖ్యాతి, అవార్డులు లభిస్తాయి. టి.వి, సినిమారంగంలో ఉన్నవారికి అనుకూల కాలం. సనాతన సాంప్రదాయాల పట్ల ఆచార వ్యవహారాల పట్ల గౌరవం కలిగి ఉంటారు. ఓ వ్యక్తి మీ జీవితంలో ప్రవేశించే ప్రయత్నం చేస్తాడు, తెలివిగా ఆ చిక్కుల నుండి బయటపడతారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునేవారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి సంబంధం కుదురుతుంది. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉంటారు. సుఖవంతమైన జీవితాన్ని గడపడానికి ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. ఇబ్బందులతో కూడిన సంభాషణలు, బాధలు, కష్టాలు వినడానికి కూడా ఇష్టపడరు. మీ ఆధ్వర్యంలో నడిచే బ్యూటీ పార్లర్స్ బాగా నడుస్తాయి. వివిధరకాల ఎలక్ట్రానిక్ సామానులు కొనుగోలు చేస్తారు. గృహ అలంకరణకు, సౌందర్య పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. స్వయం ప్రతిభ కలిగి ఉంటారు. ఇతరుల ప్రతిభా సామర్థ్యాలను చక్కగా గుర్తించగలరు. ఏ పనికి ఎవరు సరియైనవారో తెలివిగా నిర్ణయం చేయగలుగుతారు. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్తదోషాలు నశిస్తాయి. రైటింగ్ వర్క్‌లో నేర్పరులు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు సంబంధించిన స్కీములను సద్వినియోగం చేసుకోగల నేర్పు ఉంటుంది. ప్రభుత్వరంగ సంస్థలలో ఉన్న లోపాలు ఇబ్బంది కలిగిస్తాయి. మనీ రొటేషన్ చేయడంలో మంచి నేర్పరితనం ఉంటుంది. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణా మూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. త్వరితగతిన ఇతరులపై నమ్మకం ఏర్పర్చుకోరు. అయినా నమ్మి మోసపోతారు. వీలునామాలు, లిటిగేషన్ వ్యవహారాలు లాభిస్తాయి. మేధావులతో, ఆధ్యాత్మిక గురువులతో సన్నిహిత సంబంధాలు ఉంటాయి, ఇవి లాభిస్తాయి. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలోని వారికి సన్మానాలు, సత్కారాలు జరుగుతాయి. స్వయంకృతాపరాధాలు ఇబ్బంది పెడతాయి. మధ్యస్థ జీవితం నుండి విలాసవంతమైన జీవితానికి ప్రమోట్ అవుతారు. విలువైన వస్తువులు, వస్త్రాలు, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇబ్బందుల్లో ఉన్న స్త్రీలను ఆదుకొని కష్టాలు కొనితెచ్చుకుంటారు. సంతానం చేపట్టిన నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. ప్రింటింగ్, టెండర్లు, కాంట్రాక్టులు, న్యాయసంబంధమైన వృత్తివ్యాపకాలు రాణిస్తాయి. చెస్, క్రికెట్ మొదలైన క్రీడారంగాల్లో కూడా మంచిగా రాణిస్తారు. బలమైన వర్గాన్ని ఏర్పర్చుకుంటారు. మీరు అనుకున్న కార్యక్రమాలకు, ఆశయాలకు లోబడి పనిచేసే అభిమానవర్గం ఉంటుంది. స్పెక్యులేషన్ వ్యాపారంలో అభివృద్ధి సాధిస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. బాగాలేని సంస్థ రూపు రేఖల్ని మార్చి మంచి దారిలో పెట్టగలరు. కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా పనికిరాదని గ్రహిస్తారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన పనులకు శ్రీకారం చుడతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహా తీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

ఫోన్ ద్వారా జాతకం

మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు శ్రీమతి ములుగు శివజ్యోతి గారు (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం ఉంటే సరిపోతుంది.

వివరాలకు ఫోన్ నెం : 84669 32223/ 2224/ 2225, 77318 81113, 90141 26121

ఫోన్ ద్వారా జాతకం

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



2022-2023 లో తులారాశి ఫలితములు

ఆదాయం 08	వ్యయం - 08	రాజ - 07	అవ - 01

చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు తులారాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

తులారాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం బాగుంది. అనుకున్న పనులు నిదానంగా పూర్తి అవుతాయి. సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి. మీ శ్రమకు తగినటువంటి ఫలితాలు కొంతమేరకు మాత్రమే మీ చేతికి అందుతాయి. స్థిరచరాస్తులకు సంబంధించినటు వంటి వివాదాలు సమసిపోతాయి. ఈ రాస్యాధిపతియైన శుక్రుడు బిందుప్రస్తార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి, విశేషమైన బలం కలిగి ఉన్నాడు. ఈ కారణం చేత, ఈ సంవత్సరం మీ జీవితాశయాన్ని నెరవేర్చుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగాలలో ఒడిదుడుకులు, బంధువులతో విభేదాలు సంభవిస్తాయి. ప్రేమపెళ్ళికి సంబంధించిన వ్యవహారాలు వివాదాస్పద మవుతాయి. మహోన్నతమైన వ్యక్తులతో మీకు ఏర్పడిన సాన్నిహిత్యం, స్నేహం మీకు ఎంతగానో ఊరటను కలిగిస్తాయి. ఎలాంటి వర్గవిచక్షణలు లేక అందరినీ కలుపుకుని ఐకమత్యంతో కొన్ని విజయాలు సాధిస్తారు. అందులో రాజకీయపరమైన విషయాలు కూడా ఉంటాయి. సర్వాష్టకవర్గ కూడా పరిశీలించడం జరిగింది. స్త్రీల సహాయసహకారాలు మీకు ఎంతగానో లాభిస్తాయి. క్రమశిక్షణాయుతమైన పద్ధతిలో పరిస్థితులను సక్రమంగా అంచనా వేసి ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. నిదానంగా అనుకున్న ఫలితాలు వస్తాయి. మితిమీరిన ఆత్మవిశ్వాసాన్ని ప్రక్కనబెట్టి వాస్తవ విషయాలు బేరీజు వేసుకుని, దానికనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. సంవత్సర ప్రథమార్ధంలో కాలం కొంత కఠినమైన సమస్యలు ఉన్నా, నిర్భయంగా వాటిని ఎదుర్కోగలుగుతారు. మీరు చేసే పనులు ఫలితాలు ఆశించకుండా చేసుకుని పోవడమే చెప్పదగిన సూచన. విద్యాసంబంధమైన వ్యవహారాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలు, ఉన్నత విద్యాభ్యాసము, ప్రతిష్టాత్మకమైన సంస్థలలో సీటు సంపాదించడం, ఐ.ఐ.టి., ఎం.బి.బి.ఎస్ మొదలైనవి లాభిస్తాయి. జనరల్ నాలెడ్జ్‌ని మరింత అభివృద్ధి చేసుకునే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగం కోసం రాసే పరీక్షలు, విదేశాలలో చదువుకోవడానికి రాసే పరీక్షలు ఫలిస్తాయి. విదేశీయాన ప్రయాణాలు కూడా అనుకూలంగా ఉంటాయి. విదేశాలలో ఉద్యోగ ప్రయత్నాలు చేసుకునేవారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. స్వగృహ యోగ్యత ఏర్పడుతుంది, నూతన వాహనాన్ని కొనుగోలు చేస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలు రెండు నెలలు అధికంగా ఇబ్బంది పెడతాయి, సమాజంలో పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. నరఘోష కూడా అధికంగా ఉంటుంది, నాగ సింధూరాన్ని ధరించండి. కార్యాలయంలో మీపై నిష్కారణంగా దుష్ప్రచారం చేసే వారికి బదిలీ అవుతుంది. ఇందువల్ల మీకు ఊరట లభిస్తుంది. కళా, సాహిత్య, క్రీడా, వైద్యరంగాల లోని వారికి కాలం అనుకూలంగా ఉంది. సాంకేతిక రంగంలోని వారికి ఒడిదుడుకులు సూచిస్తున్నాయి. మనవాళ్ళని నమ్మి కొంత మందికి పనులు అప్పగించటం వలన చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అయోమయ పరిస్థితి ఏర్పడుతుంది. మీరు పెంచి పోషించిన వ్యక్తులే కీలక సమయంలో మీ అభివృద్ధికి ఆటంకం అవుతారు. స్వంత మనుషుల సేవలను కూడా డబ్బులు ఇచ్చి కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడుతుంది. మానవ సంబంధాలలో ఎక్కడా అపేక్షలు, ఆప్యాయతలు కనిపించవు. అన్నీ ఆర్థికసంబంధాలే, అన్నీ వాణిజ్య సంబంధాలే అన్న భావన ఏర్పడుతుంది. భగవంతుని దయ వలన వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి, శుభకార్యాలు ఘనంగా నిర్వహించడం కోసం ఋణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ముఖ్యమైన బాధ్యతలు తీర్చగలిగామనే సంతృప్తి ఎక్కువ సంతోషాన్ని కలిగిస్తుంది. ప్రభుత్వ అధికారుల వల్ల చిక్కులు రావచ్చు. జాగ్రత్త వహించండి. జమా ఖర్చుల వివరాలు అందుకు సంబంధించిన పుస్తకాలు భద్రపరచండి. సంతాన పురోగతి కోసం సంతానరక్షా పాశుపత హోమం చేయించండి. పిల్లలు మొండిగా వ్యవహరిస్తూ, స్వంత నిర్ణయాలు తీసుకోవడం బాధ కలిగిస్తుంది. ఆధ్యాత్మిక గ్రంథ పఠనం అలవాటు చేసుకుంటారు, మానసిక ప్రశాంతతను ఏర్పరచుకుంటారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఇక ఆర్థికపనుల విషయాలలో వంద రూపాయలు ఖర్చుపెట్టవలసిన చోట వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టవలసివస్తుంది. దుబారా ఖర్చులు అధికం అవుతాయి. మీరు ఖర్చు పెట్టే ధనంలో సగం మాత్రమే సద్వినియోగం అవుతుంది. వృత్తిఉద్యోగాల పరంగా దూరప్రాంతాలలో అవకాశాలు కలసివస్తాయి. అయితే కొత్తకొత్త ప్రయోగాలు చేయడం ఇష్టంలేక ఉన్నచోట ఉండడం మేలని నిశ్చయించుకుంటారు. ఏనాడో సమసి పోయినటువంటి ఒక వివాదం మళ్ళీ తెరమీదకు వస్తుంది. న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసిన పరిస్థితి మళ్ళీ ఏర్పడుతుంది. సంవత్సర ద్వితీయార్ధం నుండి ఆర్థికపరిస్థితి కొంతమేర చక్కబడుతుంది. విలువ పెరిగిన స్థిరాస్తులను అమ్మకూడదని నిర్ణయించుకుంటారు. కొంతమందికి వంశపారంపర్య ఆస్తులు కలసి వస్తాయి. లక్కీ డ్రాలు, చిట్టీలు, ఫైనాన్స్ స్కీమ్స్‌ల వల్ల నష్టపోయే అవకాశం ఉంది. మధ్యవర్తి సంతకాలు చేయవద్దు, మధ్యవర్తిగా ఉండవద్దు. రాయబారాలు, రాజీయత్నాలు, మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు వీటికి దూరంగా ఉండడం చెప్పదగిన సూచన. మీ ప్రమేయం లేకుండా కొన్ని పనులు, ప్రకటనలు చేసి అవి మీ మీదకు వచ్చే విధంగా ప్రచారం చేయడం జరుగుతుంది. ఇలాంటి వ్యక్తుల కూటమికి దూరంగా ఉండడం మంచిది. ఆదర్శవంతమైన మనస్సుతో ఎంతో శ్రమించి ఒక పునర్వివాహం జరగడానికి కారణం అవుతారు. మీరు చేసే శ్రమ ఎండమావిలా ఊరిస్తూ ఉంటుంది. స్వాతి చినుకు కోసం వేచి ఉన్నట్లు బంగారు భవిత కోసం నిరీక్షించవలసి వస్తుంది. అయితే ఈ నిరీక్షణ ఎంత కాలం అనేది మీ మేధస్సుకు అందని శేషప్రశ్నగా మిగులుతుంది. దైవం మీద భారం వేసి మచ్చలేని మనిషిగా మనుగడ సాగించాలని నిశ్చయించుకుంటారు. ఇతరులకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్స్‌ను మీరు భద్రపరచవలసి ఉంటుంది.

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. నూతన బాధ్యతలు స్వీకరిస్తారు, వాటిని సక్రమంగా నిర్వర్తించడానికి, పాత సమస్యలను పరిష్కరించవలసిన అనవసర శ్రమ మీపై పడుతుంది. వ్యాపారంలో లాభాలు మెరుగ్గా ఉంటాయి. రాజకీయంగా, సామాజికంగా, సామూహికంగా జరిగే కొన్ని మార్పులు మీపై పరోక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. మీ సన్నిహితవర్గం చేసిన పొరపాట్లకు మీరు బాధ్యులు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మీడియా, ప్రచార సాధనాల వల్ల ఇబ్బందులు వస్తాయి. మీకు కొండంత ధైర్యం ఉందని రుజువు అవుతుంది. మీ మాటలకు, ప్రకటనలకు తప్పుడు భాష్యాలు చెప్పి ప్రయోజనాలు పొందడానికి మీ వైరివర్గం కుట్ర చేస్తుంది. మీపై అపార్థాలు, ఆరోపణలు కొంత కాలం నడుస్తాయి. దాని వల్ల చెప్పుకోదగిన నష్టం జరగక ముందే జాగ్రత్త పడతారు. మిత్రభేదం వలన ప్రయోజనం పొందుతారు. మీ వైరివర్గంలో ఐకమత్యం లేకపోవడం మీకు ఎంతగానో లాభిస్తుంది. అందువల్ల చాలా పనులు సునాయాసంగా చేసుకుపోగలుగుతారు. ఇతరులు తమ నిర్ణయాలు ప్రకటించక ముందే వాతావరణాన్ని పరిశీలించుకుని సందర్భాను సారంగా మీరే ఒక ప్రకటన చేయండి మేలు జరుగుతుంది. రహస్య సమాచార వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉంటే మీరు అంత ప్రయోజనాలు పొందగలుగుతారు. రహస్య సమాచారాన్ని ఇతరులకు చేరవేస్తున్న వ్యక్తులని గుర్తించగలుగుతారు, వాళ్ళని చాలా దూరంగా ఉంచుతారు. మీరు ఇతరులపై అతిగా ఆధారపడుతున్నారనే భావన ఎవరికి రానీయవద్దు. ఊహాజనితమైన విషయాలకు ప్రాముఖ్యతనివ్వవద్దు. శక్తిసామర్థ్యాలు లేని సోమరిపోతులైన స్నేహితుల కొరకు ఏమాత్రం ధైర్యం చేయలేని వాళ్ళకు, కొన్ని నిర్ణయాలు చేయలేనివాళ్ళకు మీరు ఒక పెద్దదిక్కు అవుతారు. సుమంగళీ పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవతలకు అభిషేకం చేయండి. ఉత్తరప్రత్యుత్తరాలు, ఖండనలు, ప్రకటనలు ఏ సమయంలో పడితే ఆ సమయంలో ప్రయాణాలు, విందులు, వినోదాలు మీ విలువైనటువంటి కాలాన్ని హరిస్తాయి, మీ వ్యక్తిగత ప్రతిష్ఠ మీద ప్రభావం చూపిస్తాయి. సమయం వచ్చినప్పుడు మీకు ద్రోహం చేయడానికి ఒక వర్గం ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది. వాళ్ళ చర్యలను గమనించడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం కష్టతరమవుతుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన బిల్లులు ఆలస్యంగా చేతికి అందుతాయి. భాగస్వామ్య వ్యాపారంలో జరుగుతున్న దుబారా, ఇతర భాగస్వాములు వ్యక్తిగత ఖర్చులు ఇవన్నీ మీ దృష్టికి వస్తాయి. ఇన్ని రోజులు నేను నమ్మినది వీళ్ళనా అని బాధపడతారు. మీ తెలివి తక్కువతనానికి చింతిస్తారు. సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులను వెళ్ళగొట్టడం కంటే మనమే వాళ్ళను వదిలి వెళ్ళటం మంచిదని నిర్ణయించుకుంటారు. మీ గుడ్‌విల్‌తో నూతన వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు బాగుంటాయి. వృత్తి, ఉద్యోగాలపరంగా మీ నిపుణతకు సంబంధించి ప్రభుత్వ ప్రశంసలు అందుకుంటారు. పెద్దలు, వృద్ధులు, తల్లిదండ్రులు వాళ్ళ మనస్తత్వాలను, అభిప్రాయాలను గమనించి మసలుకుంటారు, అవసరాలు తీరాక పెద్దలను నిర్లక్ష్యం చేయలేదన్న మంచి పేరును నిలబెట్టుకుంటారు. సంతాన పురోగాభివృద్ధికిగాను మీ ఆత్మసాక్షికి విరుద్ధంగా మీ పరపతిని, ధనాన్ని వినియోగిస్తారు. సభలు, సమావేశాలు నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఓ అపూర్వమైన ఫంక్షన్‌కు మీకు ప్రత్యేక ఆహ్వానం అందుతుంది. ఆధ్యాత్మిక ఆచారాలను శ్రద్ధగా చేస్తారు. పొదుపుపైన దృష్టి సారిస్తారు, అయితే ఎంతగా ప్రయత్నించినప్పటికీ పొదుపు పథకాలకు గండి పడుతూనే ఉంటుంది. తోటల పెంపకం వలన లాభపడతారు. ప్రభుత్వపరమైన నూతన స్కీమ్స్‌ను అమలుచేస్తారు, అందుకు సంబంధించి రావాల్సిన ప్రభుత్వపరమైన సబ్సిడీలను పెద్దమొత్తంలో అందుకుంటారు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. మీపై ఆధారపడినవారి ప్రయోజనాలను కాపాడటానికి మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా అభిప్రాయాలను మార్చుకుంటారు. ఒకటికి మించి వ్యాపారాలు చేయాలనుకునే మీ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఫర్నీచర్స్, ఫాస్ట్‌ఫుడ్స్, హాస్టల్స్, బేకరీల వ్యాపారాలు బాగుంటాయి. సినిమా, టి.వి రంగంలోని వారికి నూతన అవకాశాలు కలిసివస్తాయి. వివాదాలు ముదిరి పాకాన పడటానికి ముందే ఆదిలోనే పరిష్కరించుకుంటారు. తాత్కాలిక ప్రయోజనాలే తప్ప దీర్ఘకాలిక ప్రయోజనాలను పట్టించుకోరు. ఇంట్లోవాళ్ళు పెట్టే పోరు తీవ్రమైన కోపానికి కారణం అవుతుంది. మోకాళ్ళనొప్పులు, కీళ్ళనొప్పులు, పాదాలు, వెన్నుముక నొప్పులు బాధిస్తాయి. జీర్ణకోశ సంబంధమైన సమస్యలు తలెత్తుతాయి. ఆహార, ఆరోగ్య నియమాలను పాటించండి. అరుగుదల తక్కువగా ఉంటుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఇష్టదైవాన్ని దర్శించుకున్నామన్న సంతృప్తి కలుగుతుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి బాగుంది. మంచి పనులకు, మంచి కార్యక్రమాలకు పురోగమనానికి సంబంధించిన విషయాలలో కుటుంబంలో ఆత్మీయుల సహకారం అంతగా లభించదు. ముఖ్యమైన కార్యక్రమాలకి పెద్ద ఎత్తున ఋణాలు చేస్తారు. బ్యాంకు ఋణాలు కూడా లభిస్తాయి. పెట్టుబడి పెట్టి భాగస్వాములుగా చేరుతామన్న వారు మాట నిలబెట్టుకోలేరు. దాంతో భారం అంతా మీపై పడుతుంది. ధైర్యం చేసి కార్యక్రమాలను ఒంటరిగా ముందుకు తీసుకువేళ్ళే ప్రయత్నాలు చేసి ఘనవిజయం సాధిస్తారు. ఉద్యోగ అవకాశాలకన్నా వ్యాపారాల వైపే మొగ్గు చూపిస్తారు. తోడబుట్టిన వాళ్ళు, రక్తసంబంధీకులు కొంతమేర సహాయపడతారు. మొండి మనుషులలో మార్పు తీసుకురావాలని మీరు చేసే ప్రయత్నాలు వ్యర్థం అవుతాయి. మగపిల్లల పెళ్ళి విషయం పెనుసమస్యగా మారుతుంది. కన్యాపాశుపత హోమం చేయించండి. కొంతమంది వ్యక్తులతో దీర్ఘకాలికంగా ఉన్న విద్వేషాన్ని రూపుమాపుకుంటారు. పోరాటం చేసినా ఫలితం దక్కనప్పుడు ఇదే ఉత్తమమైన మార్గం అని భావిస్తారు. తగాదాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని మీరు ప్రయత్నించినా ప్రయోజనం ఉండదు. ఉపయోగంలేని విషయాలను పట్టుకుని సాగదీయవద్దు, దానివల్ల ప్రయోజనం లేదు. ఇతరులకు సలహాలు ఇవ్వడం వలన విరోధులు అవుతారు, వాళ్ళకి లేని శ్రద్ధ మీకు అనవసరం, ప్రతివాళ్ళకి అడగకుండా సలహాలు చెప్పి విసిగిపోతారు. ఇలాంటి విషయాలలో మీ పద్ధతులు మార్చుకోరు. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకుంటారు, యోగా, మెడిటేషన్ వైపు దృష్టిసారిస్తారు. ఇదే మీకు మేలు చేస్తుంది. విలాసవంతమైన జీవితానికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఊహలు, అపోహలు వీడి నిజ జీవితంలో వాస్తవాలు తెలుసుకోవడమే చెప్పదగిన సూచన. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోలు చేస్తారు. మొండి బకాయిలు వసూలు అవుతాయి. మీరు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవడం వివాదాస్పదం అవుతుంది. సంతానం వలన ధన నష్టం కలుగుతుంది. విలువైన వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్త వహించండి. దొంగలు ఇంట్లోనే పొంచి ఉన్నారని గ్రహించండి. దొంగస్వామీజీల మాటలు విని నష్టపోతారు. ఇన్‌కం ట్యాక్స్ అధికారుల వల్ల, కమర్షియల్ ట్యాక్స్ అధికారుల వల్ల, అవినీతి నిరోధకశాఖ అధికారుల

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వల్ల కొన్ని ఇబ్బందులు వస్తాయి, జాగ్రత్త వహించండి. లీజులు పొడిగించబడతాయి, కొత్త అగ్రిమెంట్లు లాభదాయకంగా ఉంటాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌ను ఉపసంహరించి స్థిరాస్థులను కొనుగోలు చేస్తారు. చెల్లించిన బిల్లులను తిరిగి చెల్లించాలని ఒత్తిడి వస్తుంది, మీరు సొమ్ము కట్టినట్లు ఋజువులు చూపించి, నష్టపోకుండా బయటపడతారు. స్నేహితుల అసమర్థతవల్ల తొందరపాటుతనం వల్ల మీకు రావాల్సిన ప్రయోజనాలు దెబ్బతింటాయి, ఇతరులను నమ్మి ఏ పనీ అప్పజెప్పకూడదని, అన్నీ స్వయంగా పరిశీలించుకోవాలని నిర్ణయించుకుంటారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కొన్ని మంచి నిర్ణయాలు తీసుకుంటారు. కొంత మంది విషయంలో వాలెంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలనే ఆలోచనలు కొనసాగుతాయి. దుష్ప్రచారాలు, వైరివర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా మీ పని మీరు చేసుకుపోవడం వలన మంచి ఫలితాలను అందుకుంటారు. సభలు, సమావేశాలకు, బుక్స్ ఎగ్జిబిషన్‌లకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. యాంకరింగ్ రంగంలో రాణిస్తారు. బహిరంగ సభలలో మీ ఉపన్యాసాలకు మంచి పేరు, గుర్తింపు వస్తుంది. చెప్పుడు మాటలు వినడం వలన నష్టపోవడం తప్ప ఏమాత్రం లాభం ఉండదు. ఈ విషయాన్ని గ్రహించండి. దురుసుగా మాట్లాడి అయిన వాళ్ళను దూరం చేసుకోకండి. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). ఆటోమొబైల్స్ వ్యాపారంలో అదృష్టం కలసి వస్తుంది. శాశ్వతంగా విడిపోదామని భావించిన కొందరు దంపతులకు చట్టపరంగా విడిపోయే అవకాశం లభిస్తుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశాలలో స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. చరిత్ర గురించి, పురావస్తు విషయాల గురించి తెలుసుకోవాలని ఎంతగానో తాపత్రయపడతారు. నిరుద్యోగులైన విద్యావంతులకు ఈ సంవత్సరం ఉద్యోగం వస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కాల్ లెటర్స్ వల్ల ఉద్యోగాలు వస్తాయిగాని, ఉద్యోగపరంగా తృప్తి ఉండదు. కొంత కాలం ఉద్యోగం మానివేసి వ్యాపారం చేస్తారు. ఆ వ్యాపారం మానేసి తిరిగి ఉద్యోగం చేయాలని నిర్ణయించుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆదాయం పెరుగుతుంది. వెనుదిరిగిన కెరటం ఉవ్వెత్తున ఎగిసిపడినట్లు మీరు వెనకడుగు వేస్తారని భావించిన మీ శత్రువర్గంపై విరుచుకుపడతారు. కాలం కలిసివస్తే ఏదైనా చేయవచ్చు అనేది వారికి తెలియజేస్తారు. తుఫాను ముందు ప్రశాంతతను చూసి మురిసిపోయిన వైరివర్గానికి తగిన గుణపాఠం చెప్పడంలో మీరు కృతకృత్యులవుతారు. కొన్ని విషయాలలో ఏకాగ్రత లోపిస్తుంది. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. ఫ్యాషన్ డిజైనింగ్‌లో రాణిస్తారు. గ్రంథ రచన చేయాలని సంకల్పిస్తారు. లిటిగేషన్ వ్యవహారాలు ఓ కొలిక్కివస్తాయి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే లొంగిపోవడం, ఇతరులు చేసిన ప్రతిదానికి తల ఊపడం మీకు చేతగాదని తేల్చిపారేస్తారు. దైవానుగ్రహం ఉంటే, దైవం నా వైపే ఉంటే నాకే విచారంలేదు నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నాను, పనికిరానివాళ్ళ సహాయం అక్కరలేదని తెగతెంపులు చేసుకుంటారు. కొన్ని ప్రయోజనాలను వదులుకుంటారు, బెదిరింపులకు లొంగరు, భగవంతుడిని కోరికలు అడిగే పద్ధతికి స్వస్తి చెబుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల సారాంశం కోరికలను చంపుకోవడమే అన్న కొత్త సూత్రాన్ని అవలంభిస్తారు. మీరు అడిగే ప్రశ్నలకు మీ భాగస్వాముల దగ్గర సమాధానం ఉండదు. మోసానికి సాక్ష్యం మౌనమే అని అర్థం అవుతుంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారు. కొంతమందికి ఉద్వాసన చెబుతారు. ఆఖరి క్షణంలో ఉద్యోగంలో బదిలీ వేటు తప్పుతుంది. గతంలో కొనుగోలు చేసిన పొలాలను అమ్మాలని మీపై ఒత్తిడి పెరుగుతుంది. ఉన్న ఆస్తులను అమ్మకూడదని నిశ్చయించు కుంటారు, మీ నిర్ణయాలను కుటుంబ సభ్యులకు స్పష్టంగా తెలియజేస్తారు. చెప్పుడు మాటలు మీ కుటుంబసభ్యులపై తీవ్ర ప్రభావం చూపడం మీకు సమస్యగా మారుతుంది. గతంలోకంటే భిన్నంగా ఉన్న మీ ప్రవర్తన, ఆలోచనా విధానం మంచి ఫలితాలకు దారితీస్తుంది. కార్యాలయంలో ఆధిపత్య పోరు అధికం అవుతుంది, కొంతమంది ప్రవర్తన అభ్యంతరకరంగా ఉన్నా, ఇష్టం లేకపోయినా భరించాల్సి వస్తుంది. సమయం కోసం నిరీక్షిస్తారు ఒక గ్రూపును విడదీసి కొంతమంది వ్యక్తులను మీవైపు తిప్పుకుంటారు. చిన్ననాటి స్నేహితుల కలయిక ఆనందాన్ని కలిగిస్తుంది. మీరు అభిమానించిన వ్యక్తులు ఇబ్బందులలో పడటం బాధిస్తుంది, వారికీ రహస్యంగా, పరోక్షంగా సహాయపడతారు. మాటమీద నిలబడే వ్యక్తిగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అయితే మీకు మాట ఇచ్చినవారు మాత్రం వాయిదాలతో కాలక్షేపం చేస్తారు. స్వయంకృతాపరాధనలు, పొరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త వహించండి. గ్రహణ జాగ్రత్తలు తప్పక పాటించండి. గతించిన ఆత్మీయుల జ్ఞాపకాలు ఎంతగానో బాధిస్తాయి. అంతరంగవర్గంలో విభేదాలు, వృత్తి, ఉద్యోగాలలో ఇబ్బందికరమైన పరిస్థితి కొంతకాలం ఇబ్బంది పెడుతుంది. ఏదో ఒక వర్గానికి కాపు కాయాల్సిన పరిస్థితి నుండి తప్పుకుంటారు. రెండు పడవలలో ప్రయాణం చేయడం శ్రేయస్కరం కాదని తెలిసినా, ఇరువర్గాలతో సఖ్యతగా ఉంటారు. కోర్టు వెలుపల మధ్యవర్తి ద్వారా పరిష్కారానికి ఓ వర్గం మిమ్ములను ఆశ్రయిస్తుంది, చట్టమా? లేక నైతిక ధర్మమా? వీటిలో ఏ నిర్ణయం తీసుకోవాలి? అనే ప్రశ్న ఉదయిస్తుంది. చివరికి నైతిక ధర్మానికి, స్నేహానికి ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించు కుంటారు. క్లిష్టమైన సమయంలో సంతానం ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలుస్తారు. మీ సామర్థ్యం, మీ శ్రమ, శక్తియుక్తులు మాత్రమే ఈ సమాజానికి, సహచరులకు అవసరం. మీ బాగోగులు మాత్రం ఎవరికీ అక్కరలేదు, పట్టించుకోరు. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ దైవికం అనే పొడితో ధూపం వేయండి. జీవిత భాగస్వామితో వీలైనంతగా సర్దుకు పోవడం మంచిది. నిదానంగా విషయాలను అర్థమయ్యేలా విడమరిచి చెప్పి మార్పుకోసం ప్రయత్నించండి. ఏ విషయంలోనైనా తప్పులు జరగకుండా, కృషిలో లోపం లేకుండా చూసుకోండి, ఫలితాల కోసం, ప్రశంసల కోసం ఎదురు చూడవద్దు. ఇతర భాషలను నేర్చుకోవాలనుకునే మీ కోరిక కార్యరూపం దాలుస్తుంది. స్వంత వాళ్ళకు బరువు కాకూడదన్న భావన కలుగుతుంది, కొంతమందికి అవకాశాలు చేతిదాకా వచ్చి చేజారిపోతాయి. ముఖ్యంగా ఉద్యోగ, వివాహాల విషయంలో ఇలా జరుగుతుంది. ఆధునిక పోకడలపైన ఆకర్షితులైనా, సాంప్రదాయ కార్యక్రమాలను విస్మరించరు. బయట మీకు ఎదురవుతున్న అనుభవాలను ఇంట్లో వాళ్ళకి సంపూర్ణంగా చెప్పరు. ఆశించిన లాభాలు మీ చేతికి అందుతున్న వేళ దుష్ట పన్నాగంతో కొంత మంది మీకు సన్నిహితంగా మెలుగుతారు, జాగ్రత్త వహించండి. నవగ్రహాల దగ్గర నవగ్రహ వత్తులతో దీపారాధన చేయండి. సాహసోపేతమైన నిర్ణయాలు అన్నివేళలా లాభించవు. సమాజంలో బాగా వ్యాపించిన అవినీతి వల్ల మీరు వ్యక్తిగతంగా ఇబ్బంది పడతారు. మీ పోటీవర్గం అవినీతిపరులను సంతృప్తిపరిచి మీకు రావాల్సిన, చెంద వలసిన ప్రయోజనాలకు గండి కొడతారు. విలువైన వస్తువులు అని భావించి మీరు కొన్న ఆధ్యాత్మిక వస్తువులు అంతగా విలువ చేయవని గ్రహిస్తారు. మోసపోయామని ఆలస్యంగా తెలుసుకుంటారు, ఎప్పటికైనా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఉపయోగపడుతుందని భావించి కొనుగోలు చేసిన స్థలం అమ్ముడుపోక ఇబ్బంది పడతారు. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు అప్పగించబడతాయి. ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి కార్యాలయానికి మేలు చేకూరుస్తారు. అయితే అందుకు సంబంధించి ఏ మాత్రం ఆర్థిక ప్రయోజనం ఉండదు, ఆదరణ కూడా లభించదు. చదువులు, క్రీడలు, కళాసాహిత్య రంగాలకు సంబంధించి మీరు చేసే దూరప్రయాణాలు ఫలిస్తాయి. మీమీద ఉన్న నమ్మకాన్ని, గుడ్‌విల్‌ను రుజువు చేసుకుంటారు. శ్రమవిభజన సక్రమంగా చేస్తారు. ఇతరుల శక్తిసామర్థ్యాలను మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. సహచరులు, మిత్రులు వారికి ఇబ్బంది లేనప్పటివరకు మీకు సహకరిస్తారు. మీ స్థాయివారితో బంధుత్వం కలుస్తుంది. పెద్దగా కృషి చేయకపోయినా ఓ వ్యక్తికి మీ లాభాలలో, గౌరవాలలో భాగం ఇస్తారు. దానికి కారణం గతంలో తీసుకున్న తొందరపాటు నిర్ణయాలే. మీరు చెప్పే మంచి మాటలు స్త్రీలకు నచ్చవు, స్వయంగా వాహనం నడుపుట వీలైనంతగా తగ్గించండి. కాలం కలిసిరానప్పుడు చక్రవర్తులే అరణ్యవాసం చేశారు, యాచించారు. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. మీ పట్ల దుర్మార్గంగా ప్రవర్తించిన వారిలో వచ్చిన ఆకస్మిక మార్పులు మిమ్ములను ఆశ్చర్యానికి గురిచేస్తాయి. మీ సహాయం కొరకు లేని అభిమానాన్ని ఒలకబోస్తున్నారని గ్రహించండి. ఈసారి అర్హత గలిగిన వారికి సహాయం చేయండి, పొగడ్తలకు, కట్టుకథలకు ప్రాధాన్యతనిచ్చే పద్ధతులు మార్చుకోండి. దూరప్రాంతంలో ఉన్న ఆత్మీయులకు ఆర్థికసహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. గనులు, ఇసుక, ఇటుకలు, గృహనిర్మాణ వస్తువుల వ్యాపారాలు బాగుంటాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారపరంగా గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని చిక్కులు వస్తాయి. చట్టవిరుద్ధమైన పనులు చేసే సన్నిహితులకు, స్నేహితులకు అండగా నిలువవద్దు, మీరు బాధ్యత వహించ వద్దు. స్నేహధర్మం నిరూపించుకోవడానికి ఇది సక్రమమైన మార్గం కాదు. స్నేహాల వల్ల పిల్లలు వక్రమార్గం పట్టకుండా జాగ్రత్త వహించండి. విదేశాలలో ఉన్న వారికి, ఆదేశంలో శాశ్వతంగా నివసించడానికి అనుమతులు వస్తాయి. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్ధంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్ధంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, పాశుపత కంకణం చేతికి ధరించాలి. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న పనిని పూర్తి చేసుకోవడానికి అధికారులను, రాజకీయ నాయకులను ఆశ్రయిస్తారు. అయినా పనేమీ జరగదు, అధికార పత్రాలు చేతికి అందవు, చిట్టచివరికి లంచాలు ఇవ్వడం వలన ఆ పని సానుకూల పడుతుంది. అర్ధరాత్రిపూట చేసే ఆలోచనలు కలిసివస్తాయి. గుర్రాన్ని గాడిదాకా తీసుకువెళ్ళడం కుదురుతుంది, కాని దానితో నీళ్ళను తాగించడం మనవల్ల కాదని గ్రహిస్తారు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. కరోనా వలన కలిగిన చేదు అనుభవాలు మెల్లమెల్లగా సర్దుకుంటాయి. శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. గృహప్రవేశం, ఉపనయనం, శంఖుస్థాపన సక్రమంగా జరుగుతాయి. పెట్టుబడిపెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు, ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు దూరంగా ఉండండి. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆరోగ్యపరమైన విషయాలలో ప్రత్యేకమైన శ్రద్ధ అవసరం, దీర్ఘకాలిక వ్యాధులు కలిగినవారు జాగ్రత్త వహించాల్సిన కాలం. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. సంతానానికి సంబంధించిన కొన్ని విషయాలు ఇబ్బందులు కలిగిస్తాయి. వాళ్ళను సరైన దారిలో పెట్టడానికి మీ శక్తినంతా ఉపయోగిస్తారు. సమష్టిగా చేసే వ్యాపారంలో లాభం వస్తుంది. అలంకార సంబంధమైన వ్యాపార విషయాలలో మీ నూతన ప్రయోగాలు సత్ఫలితాలను ఇస్తాయి. జీవితంలో ఆర్థిక పరిపుష్టి సాధించడానికి, సొంతకాళ్ళ మీద నిలబడటానికి విశేషంగా శ్రమిస్తారు, అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రతికూల వాతావరణంలో కూడా సామాజిక పరిస్థితులు బాగాలేకపోయినా మంచి ఫలితాలు సాధిస్తారు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. ఇప్పటివరకు మిమ్ములను చులకన భావంతో చూసినవారు ఉద్యోగం రాగానే భజనపరులుగా మారతారు. వాళ్ళ స్వార్థ ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి ఆర్థికపరమైన ప్రయోజనాలు పొందడానికి శతవిధాలా ప్రయత్నిస్తారు. స్వప్రయోజనాల కోసం ఇంత నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ప్రవర్తించేవాళ్ళు ఉంటారా ? అని ఒక విధమైన దిగ్భ్రాంతికి లోనవుతారు. ఆశ్చర్యం, కాలం కఠినంగా నడుస్తున్నప్పుడు ఒక అదృష్ట కెరటంవల్ల అన్నీ సమిసిపోతాయి. పూలమొక్కల వ్యాపారాలు, పాలవ్యాపారం, చేతివృత్తి పనులు, గ్రూపుగా చేసే వ్యాపారాలు కలసివస్తాయి. ప్రభుత్వపరంగా ప్రోత్సాహం లభిస్తుంది. విద్యారంగంలో ఉన్నవారికి శక్తిసామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. మీ సామర్థ్యంతో కొన్ని విద్యాసంస్థలు పురోగతిలో నడుస్తాయి. మీ ఒక్కళ్ళ మీద సంస్థ పురోగతి ఆధారపడి ఉంటుంది. కంప్యూటర్ పరిజ్ఞానంతో నిపుణత సాధిస్తారు. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో మహాగణపతికి దీపారాధన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో మీ ప్రతిష్టను, ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకో గలుగుతారు. మనస్సు మార్చుకొని సహోదర సహోదరీ వర్గానికి చేయూతనిస్తారు, దగ్గర ఉండి ప్రతి విషయంలో శ్రద్ధ చూపిస్తారు, మార్గదర్శకులు అవుతారు. మీ వ్యక్తిగత సౌఖ్యాలు మానుకుని నమ్ముకున్న వాళ్ళకు ఆర్థిక సాయం చేస్తారు. అనూహ్యమైన కొన్ని సంఘటనల వల్ల ఒక వ్యక్తి మీ జీవితంలో ప్రవేశించడం జరుగుతుంది. ఆ వ్యక్తిని ఆహ్వానించాలో, తిరస్కరించాలో తెలియనటు వంటి డోలాయమాన పరిస్థితులలో ఉండిపోతారు (కొంతమంది విషయంలో). వ్యక్తిగతమైన యిష్టాఇష్టాలకన్నా జీవితంలో మచ్చలేని మనిషిగా జీవించాలని నిర్ణయించుకుంటారు. అందుకు అనుగుణంగానే మీ జీవితంలో ఎవరికీ చోటు ఇవ్వరు. కారణాలు ఏమైనా ఓ వ్యక్తి మీ జీవితం నుండి చట్టబద్ధంగా విడిపోవడం జరుగుతుంది. కాలానికి, దైవానికి కొన్ని విషయాలు వదిలేసి చూస్తూ ఉంటారు. మీ హితవుకోరి పెద్దలు తీసుకున్న నిర్ణయాలు మీకు మేలు చేస్తాయి. వ్యాపారసంబంధమైన, విద్యాసంబంధమైన, బ్యాంకులోనులు లభిస్తాయి. కొన్ని మొండిబాకీలు వసూలు అవుతాయి. అధిక వడ్డీల పీడను వదిలించుకోగలుగుతారు. ఫైనాన్స్ స్కీములు, చిట్టీలు, లక్కీడ్రాల వల్ల మోసపోతారు. ఆర్థికాభివృద్ధి కొరకు "నాగబంధం" అనే పూజాద్రవ్యాన్ని ఉపయోగించండి. స్పెక్యులేషన్స్‌కు, షేర్ మార్కెట్లకు దూరంగా ఉండండి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వాయిదా పద్ధతులలో విలువైన మరికొన్ని వస్తువులు కొనుగోలు చేస్తారు. సంతానంలేని వారికి సంతానప్రాప్తి, సంతాన పాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. అవివాహితులకు వివాహప్రాప్తి, గొప్ప సంబంధం కుదురుతుంది. పునర్వివాహాల గురించి

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ప్రయత్నించే వారికి ఇది అనుకూల కాలం. మీ అంచనాలకు తగినటువంటి, అభిరుచులకు తగినటువంటి సంబంధం కుదురుతుంది. ఆహార నియమాలు పాటించడం అవసరం, అరుగుదల ఇబ్బందికరంగా మారవచ్చు. ఈ సంవత్సరం విదేశీ పౌరసత్వం లభిస్తుంది. కొంతమందికి విదేశీ వివాహ సంబంధం నిశ్చయమయ్యే అవకాశం ఉంది. కనుక ఆ ప్రయత్నాలు చేసేవారికి ఇది విజయవంతమైన సంవత్సరం. జీవితాన్ని పోటీగా తీసుకుంటారు. జీవితప్రారంభంలో ఎదురైన ఘట్టాలకు కృంగిపోకుండా, ఉపాయంతో మంచి లక్ష్యాలను సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతారు. తమ ఆలోచనా విధానాన్ని ఇతరులకు, కుటుంబసభ్యులకు చెప్పరు. ఇతరుల కుయుక్తులు మీపై ప్రభావం చూపవు. ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో అందెవేసిన చేయి. మేధావులుగా గుర్తింపు పొందుతారు. అత్యున్నత స్థానాలను అధిరోహిస్తారు. ప్రజాకర్షణ ఎక్కువగా ఉంటుంది. ప్రజల అభిమానంతో ముడిపడిన వృత్తి,ఉద్యోగ,వ్యాపార, వ్యాపకాల్లో బాగా రాణిస్తారు. ఆర్థిక క్రమశిక్షణ బాగా పాటిస్తారు. స్థిరాస్తుల వృద్ధి జరుగుతుంది. అలంకార ప్రియుల ఎక్కువమంది అభిరుచి ఎలా ఉంటుందో తెలివిగా తెలుసుకోగలరు. కళా,సాహిత్య, రాజకీయ రంగాల్లో రాణిస్తారు. రాజకీయ అధికారం ఉపయోగపడుతుంది. జీవితంలో అనేక సౌఖ్యాలు అనుభవిస్తారు. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తారు. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. బంధువర్గంతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించు కొంటారు. ఏ విషయంలోనూ రాజీలేకుండా శ్రమించే మనస్తత్వం ఉంటుంది. అన్ని విషయాల్లో కూతురికి మాత్రం మినహాయింపు ఉంటుంది. వ్యక్తిగత సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకునే ప్రయత్నాలు చేస్తారు. ఓ స్థాయికి వచ్చినా పాత అలవాట్లు క్రమశిక్షణ పోవు. ఆత్మీయుల నుండి సహాయసహకారాలు అందుతాయి. సాంకేతిక విద్యారంగంలో, వైద్య విద్యారంగంలో రాణిస్తారు. మంచి మార్గదర్శక, ప్రతిభ కలిగి ఉంటారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. మీ పురోగతి చూసి ఎంతో సంతోషించే ఒక జీవి శాశ్వతంగా దూరం కావడం, మీ మనోవేదనకు కారణమవుతుంది. (కొంతమందికి మాత్రమే). జీవితంలో ప్రదానంగా నిందారోపణలు బాధకలిగిస్తాయి. వైరివర్గం సిద్ధాంతాలను, భేదాభిప్రాయాలను పక్కనుంచి మీ విషయం వచ్చేటప్పటికీ అందరూ ఏకం అవుతారు. అయినప్పటికీ మిమ్ములను ఏమీ చేయలేరు. వైరివర్గంలో నిజమైన ఐకమత్యం లేదు వాళ్ళలో ఐక్యమత్యం లేనంతకాలం ఇబ్బంది లేదు. స్వంత వర్గం బెదిరిపోకుండా జాగ్రత్తవహిస్తారు. ఆంతర్యాన్ని గ్రహించే ప్రయత్నాలు చేయరు. స్వజనుల అసమ్మతికి తగిన కారణం కనుగొనడంలో విఫలం చెదుతారు. ఉన్నతస్థానంలోని వారివల్ల అన్యాయ తీర్పులు అమలులోకి వస్తాయి. న్యాయపరమైన అంశాలు జీవితంలో ప్రాధాన్యత సంతరించు కోకుండా జాగ్రత్త వహించాలి. సాహసోపేతమైన నిర్ణయాలు కలిసివస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం చాలా బాగుంటుంది. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. జీవితభాగస్వామి నుండి ధన లాభాలు పొందుతారు. స్థలాలు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. పూర్వీకుల ఆస్తి వలన ప్రయోజనాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. మొత్తం మీద ఈ సంవత్సరం మీ జీవితాశయం నెరవేరుతుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా
సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121



2022-2023 లో వృశ్చికరాశి ఫలితములు

ఆదాయం - 14	వ్యయం - 14	రాజ - 03	అవ - 01

విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు వృశ్చికరాశికి చెందినవారు

2022-2023 సంవత్సర ఫలితములు

వృశ్చికరాశి వారికి ఈ సంవత్సరం బాగుంది. ప్రధానమైన విషయాలు ముడిపడతాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. వ్యక్తిగత స్థాయిని పెంచుకోగలుగుతారు. కఠినమైన సవాళ్ళను, సమస్యలను ఒంటరిగా ఎదుర్కోవలసి వస్తుంది. అందరూ తోడుగా ఉన్నా ఒంటరిగా ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఈ రాస్యాధిపతియైన కుజుడు బిందుప్రస్థార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి, అత్యంత బలంగా ఉన్నాడు. ఈ కారణం చేత కఠినమైనటువంటి సమస్యలను కూడా ఈ సంవత్సరం అవలీలగా ఎదుర్కొని, విజయవంతమైన ఫలితాలను సాధిస్తారు. ఆర్థిక, విద్యాపరమైన అంశాలు అనుకూలిస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. మీ సామర్థ్యానికి తగిన గుర్తింపు లభిస్తుంది. అయితే ఆశించిన జీతం రాదు. సర్వాష్టకవర్గ కూడా పరిశీలించడం జరిగింది. కుటుంబపరమైన విషయాలలో దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి, కొత్త సమస్యలు పుట్టుకు వస్తాయి. విదేశీయాన సంబంధ విషయాలు, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, విదేశాలలో ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఈ సంవత్సరం ఫలిస్తాయి. నూతన వ్యాపార ప్రారంభానికి బ్యాంకు ఋణాలు చేస్తారు, మీ రాజకీయ పలుకుబడి ఉపయోగపడుతుంది, రాజకీయాలలో రాణిస్తారు. కఠినమైన లక్ష్యసాధనకు విశేషమైన కృషి చేస్తారు. అనువంశిక ఆస్థులు కలిసివస్తాయి. దీర్ఘకాలిక ప్రాణమిత్రులతో విభేదాలు వస్తాయి. మీ సహోదరసహోదరీ వర్గం మీకు వ్యతిరేకంగా మీ తల్లిదండ్రుల వద్ద, పెద్దల వద్ద వ్యతిరేక ప్రచారం చేస్తారు. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). విదేశాలలో ఉన్నవారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. కోర్టు జోక్యం వల్ల ఉద్యోగానికి న్యాయం జరుగుతుంది. డబ్బులకు అమ్ముడుపోయే అధికారుల వద్ద పనిచేయడం మానుకూంటారు. కొంత మంది విషయంలో వాలెంటరీ రిటైర్మెంట్ వాయిదా పడుతుంది. కుటుంబ ఖర్చులు అధికం అవుతాయి. అసమర్థులైన అంతరంగిక స్నేహితవర్గాన్ని దూరంగా ఉంచుతారు. మీరు ఒక కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పదవిలో ఉన్నప్పుడు మీపై తప్పుడు ప్రచారాలు, అపనిందలు

చోటు చేసుకుంటాయి. మీమీద పడిన బురదను వదుల్చుకునే యత్నం చేయరు, కాలానికి, దైవానికి వదిలేసి మిన్నకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. రాజకీయ పైరవీలకు దూరంగా ఉండటం వల్ల ఓ వర్గానికి దూరం అవుతారు. కొంత మంది విషయంలో కలకాలం కలిసి ఉండాల్సిన వారితో, విభేదాలు వచ్చి, చట్టపరంగా శాశ్వతంగా విడిపోతారు. కలియుగ ధర్మం, సనాతన సంప్రదాయ విలువలకు గొయ్యితీసి పాతేస్తుంది. చాలా విషయాలలో మానవుడు బలవంతుడు అని భావిస్తారు. కానీ అన్ని విషయాలలో మానవుడు భగవత్‌సంకల్పము ముందు బలహీనుడేనని గుర్తించలేరు. కఠోరమైన ఈ సత్యాన్ని మీరు గమనించలేరు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. సంతాన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ప్రభుత్వ పరంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మీరు ఇచ్చిన ఉత్తర్వులు వివాదాస్పదమవుతాయి. మీ వ్యక్తిత్వాన్ని, గుడ్‌విల్‌ను నిలబెట్టుకోవడానికి శ్రమించాల్సి వస్తుంది. సహచరవర్గంలోని ఓ వ్యక్తి ఉన్నతస్థాయిని పొందుతారు. గృహశాంతి ఏర్పరచుకోవడానికి తగిన వ్యూహాన్ని అనుసరిస్తారు. ఎట్టి పరిస్థితులలోనూ ఆత్మసాక్షికి విరుద్ధంగా, సిద్ధాంతాలకు విరుద్ధంగా ప్రవర్తించరు. సంవత్సర ప్రథమార్ధంలో కొన్ని కీలకమైన విషయాలు విజయవంతం అవుతాయి. దీనికి సాంకేతిక కారణాలే కలిసివస్తాయి. శక్తికి మించి శ్రమిస్తారు, అందరూ కూడివచ్చి సహాయం చేస్తామని మాట ఇస్తారు. సమస్యలు మొదలుకాగానే మొహం చాటువేస్తారు. కష్టాలు ఎప్పుడూ ఒంటరిగా రావు, రెండో మూడో కలిసే వస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి కుటుంబ వ్యవహారాలలో పరిష్కరించాల్సిన పరిస్థితులలో, వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి వైరివర్గం చిరాకు పెడుతున్న తరుణంలో అండదండగా ఉంటాడని భావించిన ఓ జీవి శాశ్వతంగా దూరం కావడం మీ మనోవేదనకు కారణమవుతుంది. (ఇది కొంతమంది విషయంలోనే). ఈ సమస్యల వలయం నుండి బయటకు రావాల్సిన స్థితిలో ఆర్థిక ఒత్తిళ్ళు, అనారోగ్యం, న్యాయపరమైన ఒత్తిళ్ళు వస్తాయి, మనోవేదనకు గురవుతారు. స్త్రీల సహకారం లభిస్తుంది, వృద్ధుల సహకారం వల్ల కొంత ఊరట చెందుతారు. కోర్టుకేసుల నుండి క్షేమంగా బయటపడతారు. మీకు ఈ రకమైన ఇబ్బందులు రావడానికి మూడు వంతులు మీ ఆత్మీయవర్గమే కారణం. మానవాతీత శక్తులు బాధిస్తున్నాయని కొందరు సలహాలు చెబుతారు, వాటిని పట్టించుకోవద్దు. యాంకరింగ్, మార్కెటింగ్, సంగీత సాహిత్యాది విషయాలలో మంచి పురోగతి ఉంటుంది. మీరు సూచించి ఏర్పాటుచేసిన ఓ చిన్న వ్యాపారం వృద్ధి చెందుతుంది. మీ వాళ్ళకు కొంత మేర ఊరట కలుగుతుంది. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణా మూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు క్రయవిక్రయాలు లాభిస్తాయి. విద్యాసంస్థల విషయంలో లాభాలు ఉంటాయి. కానీ గుడ్‌విల్ దెబ్బతింటుంది. హోమియోపతి, ఆయుర్వేద వైద్యులకు మంచి కాలం, పురోగతి బాగుంటుంది. విమర్శకులకు మంచి ఫలితాల ద్వారా చక్కటి సమాధానం చెబుతారు. పాల వ్యాపారాలకు, నీళ్ళ వ్యాపారాలకు, శీతల పానీయాల వ్యాపారాలకు చాలా బాగున్నాయి, అయితే అధికారుల వేధింపులు ఉంటాయి. అనేక రకాల బాధలను ఇతరులను చెప్పకుండా దిగమింగుతారు. ఒంటరిగా ఆలోచనలు పనికిరావని గ్రహిస్తారు. మానసిక, శారీరక ఒత్తిడులను అధిగమించడానికి కృషి చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల కొంతకాలం విరక్తిగా ఉంటారు. మీ ఆస్థులు కాజేయాలని పన్నాగాలు పన్నే వారుంటారు, వాళ్ళతో ఇబ్బందులు హోరాహోరి పోరాటాలు తప్పవు. సభ్యసమాజంలో చట్టాలు, కోర్టులు, పోలీసు వ్యవస్థ ఉన్నాయన్న విషయాలు మరచి మీపై దౌర్జన్యానికి పాల్పడే శత్రువర్గం ఆగడాలు మితిమీరి పోతాయి. ఏం చేసినా మీరేం చేయలేరనే ధీమా, మీకున్న అండదండలు పోయాయన్న భావన, శత్రువర్గం రెచ్చిపోయేలా చేస్తాయి. సౌమ్యమైన మీ ప్రవర్తన మీ చేతగానితనంగా భావించబడుతుంది. సమయం అనే ఆయుధం కోసం వేచి ఉంటారు. ప్రాంతీయ, కులమత విద్వేషాల కారణంగా ఉద్యోగులు చేస్తున్న కృషికి అధికారుల ప్రశంసలు లభించవు. వీలైనప్పుడల్లా మీ పనిలో తప్పులు వెదకడానికి చూస్తారు. పనికిమాలిన వ్యక్తులకు వివరణ ఇవ్వవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఎంతో ఔన్నత్యం, స్థాయి కలిగిన మీకు ఇటువంటివి ఎదురుకావడం ఆశ్చర్యంగా ఉంటుంది. అంచనాలు వేరు, నిజ జీవితంలో జరిగేవి వేరు. కురుక్షేత్ర సంగ్రామానికి ముందు ధృతరాష్ట్రుడు, భీష్ముడిపై ఎంతో ఆశపెట్టుకున్నాడు. పాండవ పరాక్రమమనే మహా సముద్రం ఉప్పొంగితే నా బిడ్డలైన కౌరవులు, భీష్ముని పరాక్రమమనే మహాపర్వతం మీద క్షేమంగా ఉంటారని భావించాడు. హిమాలయపర్వతం చిరుచేపల చెరువులో మునిగినట్లు భీష్ముడు శిఖండి చేతిలో నిహతుడయ్యాడు. దీన్ని ఎవరైనా ఊహించారా ? లేదు ! ఈశ్వరేచ్ఛ ఎవరికీ తెలియదు, శుభకార్యాల విషయమై కార్యానుకూలత కోసం గట్టిగా ప్రయత్నిస్తారు, మంచి ఫలితాలు వస్తాయి. శుభకార్యాలు నిశ్చయం అవుతాయి. మీపై ఆధారపడిన వృద్ధులైన తల్లిదండ్రులను ప్రేమగా చూడడం ధర్మమే అవుతుంది. కానీ మీ విషయంలో ఇది పెద్ద అపరాధంలా పరిగణింప బడుతుంది, ఆశ్చర్యం! కలియుగ ధర్మానికి ఇది పరాకాష్ట. వివాహం చేసుకోవడంతోనే అన్నిరకాల బంధాలు తెగిపోతాయా ? స్వేచ్ఛ నశించిపోతుందా? తల్లిదండ్రులకు సేవ చేయకూడదా ? వాళ్ళను ఆదుకోకూడదా ? మొదలైన ప్రశ్నలకు అంతరాత్మకు మనస్సు సమాధానం చెప్పలేదు. కుటుంబ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. సంతాన పురోగతి బాగున్నప్పటికీ వాళ్ళలో ఒకరి ప్రవర్తన ఇబ్బందిగా మారుతుంది, క్రమశిక్షణ లోపిస్తుంది. సక్రమమైన మార్గంలో నడిపించడానికి మీరు చేసే ప్రయత్నాలు చేస్తారు. “గారాబం గజ్జలకేడిస్తే, వీపు దెబ్బలకు ఏడ్చిందనే సామెత” ఇక్కడ వర్తిస్తుంది. పిల్లల విషయంలో జీవితభాగస్వామితో వాగ్వివాదాలు ఏర్పడతాయి. కుటుంబ ప్రతిష్ట దెబ్బతినకుండా లౌక్యంగా వ్యవహరిస్తారు. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. మంచి సెంటర్‌లో ఉన్న స్థిరాస్థిని కొనుగోలు చేస్తారు. వాహన మార్పు చేస్తారు. పాతమిత్రులు మళ్ళీ సన్నిహితమవుతారు. శుభకార్యాల విషయంలో కఠినంగా, దృఢంగా వ్యవహరిస్తారు. బంధువులలో వచ్చిన ఓ సంబంధాన్ని తిరస్కరిస్తారు, మీ అంచనాలకు తగిన సంబంధం చేయాలని నిశ్చయించుకుంటారు. మీ హితవు కోరే బంధువులు ఎవరో తెలుస్తుంది. సంవత్సర ద్వితీయార్ధం అన్ని విధాలా బాగుంది. గతం గుర్తుకు వస్తే ఇప్పుడు ఎంత బాగున్నామో అర్థం అవుతుంది. కానీ గతం గుర్తుకు తెచ్చుకునే సమయం, తీరిక ఉండదు. అకాల భోజనాలు, కాఫీ, టీలు అధికం అవుతాయి. భగవద్గీత మీరు చదివినా, చదవకపోయినా

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కృష్టపరమాత్మ చెప్పినట్టు మీ కర్తవ్యం, కృషి శక్తి వంచన లేకుండా చేస్తారు. ఫలితం కొరకు ఎదురుచూడరు. అన్ని విషయాలు దైవానికి వదిలివేస్తారు. హేళన, మితిమీరిన చతురతల వల్ల సున్నిత మనస్కులకు దూరమయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఎన్నో సమస్యలను ఎదురొడ్డి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. జీవిత భాగస్వామి విషయంలో మాత్రం మీ వాక్‌చాతుర్యం పనిచేయదు. స్నేహితులకు డబ్బులు ఇచ్చి, వాళ్ళకు సహాయంచేసి, వాళ్ళ కోసం కొంతమందికి దూరం అవుతారు. మీ ద్వారా ప్రయోజనం పొందిన స్నేహితులు కూడా మిమ్ములను శత్రువుగానే చూస్తారు. వాస్తవాలను గ్రహించి స్నేహితులకు స్వస్తి చెబుతారు. స్నేహము అనే మూడు అక్షరముల తీయని మాట ఆచరణలో కాలకూట విషమని గ్రహిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో నిర్మొహమాటంగా వ్యవహరిస్తారు. విందులు, వినోదాలకు గతంలోలా ఖర్చుచేయరు, చర్చలను ప్రక్కవాళ్ళ మీదకు తోయడానికే ప్రయత్నిస్తారు. మీ పనిలో ఎదుటివాళ్ళ జోక్యం అధికమవుతుంది. ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పనిచేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వాళ్ళు మీరు అవునన్న దానికి కాదని, కాదన్నదానికి అవునని అంటారు, పని జాప్యం జరుగుతుంది. ఏ పనీ కదలదు, స్తంభన ఏర్పడుతుంది. 'గ్రహమే పోయింది ఇక నాడా పోయిందని బాధపడడం ఎందుకు' అని సరి పెట్టుకుంటారు. కష్టపడి సంపాదించుకున్న ఆస్థులను రక్షించుకునే ప్రయత్నం చేస్తారు. ఒరిగిపోయిన ఓజీవి జ్ఞాపకాలు వెంటాడి వేధిస్తాయి. సమాజంలో ఎదురయ్యే సంఘటనలు మానసిక వేదనకు, వైరాగ్యానికి దారితీస్తాయి. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. మీ మనస్సుకు సన్నిహితమయిన వారి ప్రవర్తన మీకు ఆందోళన కలిగిస్తుంది. మీ స్నేహితులు చేయవలసిన పని తాలూకు పనులు మీమీద పడతాయి. కార్యాలయంలో మీరు చేస్తున్న అదనపు కృషికిగాను తగిన ఫలితం ఇవ్వాలని కోరుతారు. అడ్డమైన వాళ్ళకి చేతికి ఎముక లేకుండా, విచ్చలవిడిగా సహాయం చేసిన అధికారులు మీదాకా వచ్చేటప్పటికి చదివిన న్యాయశాస్త్రం, ధర్మశాస్త్రాల సారాంశం గుర్తుకుతేవడం విచిత్రంగా ఉంటుంది. ఇతరులకు వర్తించని ధర్మసూత్రాలు మీకు వర్తంపచేస్తారు. అధికారులకు బదిలీ చేయటమే సామర్థ్యం, కాలమే సమర్థతకు కొలమానం అవుతుంది. విలాసంవతమైన జీవితం గడపాలని భావిస్తారు. ఈ మేరకు మార్పులు తెస్తారు. చోరభయం పొంచివుంది. గృహం, ఆఫీసులలో భద్రతకు అధిక ప్రాముఖ్యతనివ్వాలి. ముఖ్యమైన టెండర్లు పనులు చేతికి అందుతాయి. ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించిన వర్క్ ఆర్డర్లు లభిస్తాయి. ఒక స్త్రీ సహాయ సహకారాలు లభిస్తాయి. మీకు వచ్చిన చెక్కులు కొన్ని బౌన్స్ అవుతాయి, మొండిబాకీలు వసూలుకావు. ఫైనాన్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టి నష్టపోతారు. ఆర్థికాభివృద్ధి కొరకు "నాగబంధం" అనే పూజాద్రవ్యాన్ని ఉపయోగించండి. వీధి తగాదాలు, పోలీస్ స్టేషన్ పరిష్కార తగాదాలకు దూరంగా ఉంటారు, ఇందుకోసం కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. పునర్వివాహ సంబంధమైన విషయ వ్యవహారాలు కలిసొస్తాయి. విడిపోవాలని భావించే వారికి మీరు కోరుకున్న విడాకులు లభిస్తాయి. స్థాయి తగ్గించుకోవడానికి ఇష్టపడరు. పుస్తక పఠనంవల్ల మంచి మంచి విషయాలు తెలుసుకుంటారు. అనుకూల ఫలితాలు వస్తాయి. పునర్వివాహ ప్రయత్నాలు చేయువారికి సంవత్సర ద్వితీయార్ధం బాగుంది. డిటెక్టివ్ ఏజెన్సీల వల్ల, పోలీసుల ద్వారా మీకు ఇతరులు చేసిన నష్టాన్ని తెలుసుకోగలుగుతారు. సాంప్రదాయ సంబంధ విషయాల వల్ల కొన్ని శుభకార్యాలు వాయిదా పడతాయి. సంతానం లేని వారికి ఈ సంవత్సరం సంతానం కలుగుతుంది. సంతాన పాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయాలి. విలువైనటువంటి ఆభరణాలు సహోదర సహోదరీ వర్గానికి ఇచ్చి వాళ్ళను ఆదరిస్తారు, గతంలోని విషయాలను మనసులో ఉంచుకోరు. క్రీడాజీవితంలో అనుకోని మలుపులు వస్తాయి. కళాసాహిత్య రంగాలలో దీర్ఘకాలికంగా పాతుకుపోయిన అధికారుల నీచ రాజకీయాలకు మీరు బలిపశువు అవుతారు. కుళ్ళు రాజకీయాలు మీపై ప్రయోగిస్తారు. బహుమతులు రావాల్సిన చోట, అందరూ మీరే గెలిచారని భావించే ఉద్వేగ క్షణాలలో రాజకీయాలు చోటు చేసుకుంటాయి. మీడియా పరంగా న్యాయం జరగదు. వ్యక్తిగత రక్షణకుగాను, రివాల్వర్ లైసెన్సులకు సంబంధించి అర్జీలు దఖలు పరుస్తారు. అధికారుల అనుమతులు లేని మారణాయుధాలు కలిగి ఉంటారు. పరిష్కారం లేని సమస్యల గురించి అనవసరంగా ఎక్కువగా ఆలోచిస్తారు. ఇది మీ ఆరోగ్యం మీద ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఫాస్ట్‌ఫుడ్స్ పట్ల అయిష్టత ఏర్పడుతుంది. సాంప్రదాయక వంటకాలపై మొగ్గుచూపిస్తారు. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని, పరిమళగంధాన్ని ఉపయోగించండి. చెవి, ముక్కు, గొంతు, సంబంధమైన ఇబ్బందులు, అరికాలి మంటలు, ఎడమ మోకాలి నొప్పులు బాధించే సూచనలు ఉన్నాయి. రుచికరమైన ఆహారాన్ని తినగలగటం కూడా ఒక అదృష్టం అని భావిస్తారు. నమ్మకస్తులతో ఒక టీం ఏర్పాటు చేసి శత్రువుల కార్యకలాపాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటారు. మీ రాజకీయ పదవి మీకు లాభిస్తుంది. ప్రకృతి వైద్యం, మెడిటేషన్, యోగాసనాల వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉండవు. సంవత్సర ద్వితీయార్ధంలో ఉద్యోగంలో ఆకస్మికంగా ఉన్నతస్థితి లభిస్తుంది. ప్రేమపెళ్ళిళ్ళ పట్ల ఏవగింపు కలుగుతుంది. ఇలాంటి విషయాలను మీరు సహించరు. వర్ణాంతర వివాహాలను తీవ్రంగా వ్యతిరేకిస్తారు, ఇటువంటివి జరగకుండా మీ సర్వశక్తులు ధారపోస్తారు. మీ సహోదరీవర్గానికి చెందిన ఆస్థులను, వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తారు. కొన్ని గిఫ్ట్ డీడ్‌లు మీ పేరుమీద రిజిస్ట్రేషన్ అవుతాయి. విదేశాలలో ఉన్న మీ ఆత్మీయవర్గం స్వదేశానికి రాబోతున్నామన్న సమాచారం అందుతుంది. వాళ్ళకు మీరు ఇవ్వవలసిన ధనాన్ని సిద్ధం చేయాల్సిన పరిస్థితి పరోక్షంగా కనిపిస్తుంది. సంవత్సరం ద్వితీయార్ధంలో మీరు ఆశలు పెట్టుకున్న కొన్ని విషయాలు విజయవంతమైన ఫలితాలను ఇస్తాయి. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. ప్రతి విషయంలోనూ జీవితభాగస్వామి తోడ్పాటు లభిస్తుంది. ఆరోగ్యకరమైన, ఐకమత్యపూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. మీరు నడుపుతున్న విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు, ఆశ్రమాలకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అవార్డులు కూడా లభిస్తాయి. అత్యున్నత స్థానంలో ఉన్న వారి చేతులమీదుగా, మీ సేవలకుగాను రివార్డులు లేదా మెడల్స్‌గాని అందుకుంటారు. దైవం మీద నమ్మకం మరింత కలుగుతుంది. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్ధంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్ధంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, శక్తికంకణం ధరించాలి. ఆర్థిక, ఆరోగ్యస్థితులు మెరుగుపడతాయి. దాయాదుల మధ్య ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. దేశకాలమానానికి అనుగుణంగా మీ అభిప్రాయాలను, సిద్ధాంతాలను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఏదిఏమైనా కొన్ని ముఖ్యమైన విషయాలను, వ్యవహారాలను ఈ సంవత్సరం నెరవేర్చగలిగామన్న సంతృప్తి మిగులుతుంది. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. కరోనా వల్ల పడిన ఇబ్బందుల నుండి కొద్దికొద్దిగా కోలుకుంటారు. వివాహాది శుభకార్యాలు ఘనంగా చేస్తారు. మగపిల్లల పెళ్ళి విషయంలో ఎటుతోచని పరిస్థితి ఏర్పడుతుంది, కన్యాపాశుపత హోమం చేయించండి. పెట్టుబడిపెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు. ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు దూరంగా ఉండండి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో కూడా జాగ్రత్తలు చాలా అవసరం. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఆశ్చర్యకరమైన కలుసుబాటు ఉంటుంది. చేసిన కృషికి, శ్రమకు తగిన ఫలితం కాస్త ఆలస్యంగానైనా పెద్దస్థాయిలో వస్తుంది. విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ మార్కులు, స్కాలర్ షిప్పులు వస్తాయి. సాహిత్యకళారంగంలో, సాంస్కృతికరంగంలో అభివృద్ధి బాగుంటుంది. పేరుప్రతిష్టలు వస్తాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వృద్ధి చెందుతాయి. ఫైనాన్సియల్ స్కీమ్స్ నష్టపరుస్తాయి. గత అనుభవాలను గుర్తుంచుకోండి. అందరూ అభిమానంతో, ప్రేమతో చూస్తారు. మీరు వేసే ప్రతి అడుగు అభివృద్ధికి సోపానం కావాలని చాలా మంది కోరుకుంటారు. అనారోగ్య పరమైన సమస్యలు తగ్గుముఖం పడతాయి. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తాయి. అధ్యాపకుల వల్ల లాభం పొందుతారు. కోపం, మాట దురుసుతనం తగ్గించుకోవాలి. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. స్థిరాస్థులు ఏర్పడతాయి. క్రమక్రమంగా ఆర్థికపురోగతి బాగుంటుంది. సివిల్ సర్వీస్‌లకు ఎంపిక అవుతారు. ఐ.ఐ.టిలో సీటు వస్తుంది, మెడిసిన్ సీటు వస్తుంది. విదేశాలలో చదువుకోవడానికి అవకాశం వస్తుంది, అక్కడ ఉద్యోగం కూడా చేస్తారు. దీర్ఘకాలిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ప్రేమ వివాహాలు ఫలిస్తాయి, కాపురాలు మాత్రం బాగుండవు. జాగ్రత్త వహించండి. పోటీ పరీక్షలకు ముందు చికాకులు ఎదురైనా విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళనొప్పులు కొద్దిగా బాధిస్తాయి. రాజకీయ పదవి ప్రాప్తి ఉంది. ఉద్యోగం చేసేవారికి ప్రమోషన్ లభిస్తుంది. సమాజంలో స్త్రీలకు ఎదురయ్యే సమస్యలు మీదాకా వస్తాయి. వాటిని పట్టించుకోకుండా మీ దారిన మీరు వెళతారు. చిల్లర విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని నిశ్చయించుకుంటారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. నూతన భాషలు నేర్చుకుంటారు. అన్యభాషలలో ఉన్న మీ ప్రావీణ్యం ఉపయోగపడుతుంది. కంటి ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి మధ్యవర్తుల వల్ల మేలు జరుగుతుంది. మంచి సంబంధం కుదురుతుంది. అవివాహితులైన వారికి వివాహం కుదురుతుంది. మీరు కోరుకున్న మంచి సంబంధం వస్తుంది. అబ్బాయికి అమ్మాయి, అమ్మాయికి అబ్బాయి నచ్చడం జరుగుతుంది. జాతకాలు పక్కనపెట్టి వివాహం చేస్తారు. సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. మీ పేరుమీద ఉన్న స్థిరాస్థుల విలువ పెరుగుతుంది. మీరు చదివిన చదువుకు సంబంధించిన ఉద్యోగం కొద్దిపాటి ఆలస్యంగా వస్తుంది. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. సన్నిహితులు, స్నేహితులు, బంధువులలో మంచి పేరు తెచ్చుకుంటారు. ఉద్యోగపరంగా మీ ఎదుగుదల చూడలేక కొంతమంది వ్యక్తులు నిందలు, పుకార్లు ప్రచారం చేస్తారు. వీటన్నింటిని మీరు లెక్కచేయరు. ఉద్యోగపరంగా మీరు ఇచ్చే ఆదేశాలను లెక్కచేయరు. కఠినమైన ఈ సమస్యను పై అధికారుల ద్వారా పరిష్కరించుకుంటారు. నిందలు, పుకార్లు అబద్ధాలు అని తేలిపోతుంది. చట్టపరమైన ఉద్యోగపరమైన హక్కులను అధికారులను మీకు అనుకూలంగా మలచుకోగలుగుతారు. దొంగ స్వామీజీలను నమ్మడం వలన నష్టపోతారు. అతీంద్రియ శక్తులు మీమీద పనిచేయడం లేదని గ్రహించండి. అనవసరమైన అనుమానాలకు తెరదించండి. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. సాంప్రదాయక వంటకాలకన్నా ఫాస్ట్‌ఫుడ్స్‌నే ఇష్టపడతారు. కొంతమంది విషయంలో వైవాహిక జీవితంలో అన్యోన్యత లోపించినట్లుగా భావిస్తారు, చట్టపరంగా విడిపోతారు (కొంతమంది విషయంలో). విదేశాలలో ఉన్నవారికి గ్రీన్ కార్డు లభిస్తుంది. మంచి ఉద్యోగం కూడా లభిస్తుంది. ఐ.టి రంగంలో రాణిస్తారు. విదేశాలలో స్థిరాస్థులు కొనుగోలు చేస్తారు. విదేశాలలో స్వంత ఇంటిని కొనుక్కోగలుగుతారు. లాభం చేకూర్చే కొన్ని ప్రయాణాలు సంభవిస్తాయి. పొదుపు పథకాలు అమలు చేసి లబ్ధిపొందుతారు. ఆకస్మిక ధనలాభం సూచిస్తుంది. విలువైన వస్తువుల భద్రత పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించండి. దొంగ భయం పొంచి ఉంది, జాగ్రత్త. బ్యూటీపార్లర్లు నడిపేవారికి అనుకూలంగా ఉంది. ఈ రాశివారు రహస్య స్వభావులు, మనసులోని విషయాలు బయటకు చెప్పరు. ఇతరుల రహస్యాలు కూడా గోప్యంగానే ఉంచుతారు. ఇతరులు చెప్పే విషయాల్లో నిజానిజాలు తెలివిగా గ్రహిస్తారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. వాహన సంబంధిత, యంత్రసామాగ్రి సంబంధిత విషయాలు కలిసివస్తాయి. ప్రతిరోజూ నుదుటన నాగసింధూరం ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. మంచితనం, పట్టుదల అధికంగా ఉన్న వ్యక్తులుగా ముద్రపడతారు. సహోదరసహోదరీ వర్గం ఎదుగుదలలో ముఖ్యపాత్ర వహిస్తారు. కొందరిపట్ల బాధ్యతయుతంగా మీరు చూపించే అభిమానం ఇతరులకు ఆటంకంగా మారుతుంది. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకొంటారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది, మీ స్థాయి పెరుగుతుంది. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ఆత్మీయులు ప్రతిభా పాటవాలు సాధించాలని కోరుకుంటారు. వృత్తి,వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని,

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పరిమళగంధాన్ని ఉపయోగించండి. సాంస్కృతిక, సాహిత్య రంగాలలో ఆసక్తి కనబరుస్తారు. ప్రతి విషయాన్ని మానసిక ధైర్యంతో ఎదుర్కొంటారు. సాహస నిర్ణయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు కలిసివస్తాయి. ధైర్యం చేసి సందర్భానుసారంగా తీసుకునే నిర్ణయాలు కలిసివస్తాయి. భాగస్వామ్య విభేదాలు జీవితంలో ఓ మలుపుగా చెప్పదగినది. లిఖితపూర్వక విషయాల్లో ఇతరులకు చెప్పే జాగ్రత్తలు ఏవీ మీరు ఆచరణలో పెట్టరు. అనుభవం లేని వ్యాపారంలో నమ్మకమే పెట్టుబడిగా పెట్టి నష్టపోతారు. వర్గసంబంధమైన వైషమ్యాలు ప్రారంభంలో ఇబ్బంది కలిగించినా ఎక్కువగా లాభిస్తాయి. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్తదోషాలు నశిస్తాయి. గనుల వ్యాపారం, నూనెల వ్యాపారం లాభిస్తాయి. ఎందరికో ఉపాధి కల్పిస్తారు. సోమరితనం పట్ల చెప్పలేని కోపం, సాధారణంగా అబద్ధాలు ఆడని నైజం, వైద్య విషయాలలో అఖండ జ్ఞాపకశక్తి, పేరుప్రతిష్ఠలు లభిస్తాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. లెక్కలు, పద్దులు క్రమశిక్షణలో ఎక్కడా రాజీధోరణి ఉండదు. కానీ కూతురు విషయంలో విశేషమైన అభిమానం మినహాయింపులు ఉంటాయి. కళాసంబంధమైన వృత్తి,వ్యాపారాలు లాభిస్తాయి. సహచర వర్గం విమర్శలను వింటారు, పట్టించుకోరు. మీ ప్రతి విజయానికి మరొకరిని కారణంగా చూపిస్తారు. మిమ్మల్ని పక్కనపెడతారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని ఆపలేరు, మీ విషయంలో మీ శత్రువులు చేసే పని కూడా అలాగే ఉంటుంది. విలాసవంతమైన జీవితం గడుపుతారు. సుమంగళీ పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవుళ్ళకు అభిషేకం చేయండి. సామాన్య ప్రజలకు అవగాహన లేని చాలా విషయాలలో మీరు పరిజ్ఞానం, నిపుణత కలిగి ఉంటారు. సలహాలు చెప్పే మేధావులుగా రాణిస్తారు. ముఖ్య స్థానాలలోని వారికి సర్వస్వం మీరే అవుతారు. మాట సహాయం చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. లేని విషయాలు, నిందలు ప్రచారంలో ఉంటాయి. స్వంత విషయాలు, రహస్యాలు స్వంత మనుషులు బయట పెట్టనంత వరకు చెప్పుకోదగిన ఇబ్బందులు రావు. మొత్తం మీద ఈ సంవత్సరం చాలా అనుకూలంగా వుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా
సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

సర్పదోష నివారణా చూర్ణము

సర్పదోష నివారణా చూర్ణముతో స్నానము చేస్తే సర్పదోషాలు నివృత్తి అవుతాయి. జాతకంలో ఉన్న సర్పదోషాలేగాక అనువంశికంగా వస్తున్న సర్పదోషాలు పోతాయి. 1.అనంత కాలసర్పదోషం 2. గుళికా కాలసర్పదోషం 3.వాసుకి కాలసర్పదోషం 4.శంఖపాల కాలసర్పదోషం 5.పద్మ కాలసర్పదోషం 6.మహాపద్మ కాలసర్పదోషం 7. తక్షక కాలసర్పదోషం 8. కర్కోటక కాలసర్పదోషం 9.శంఖపాల కాలసర్పదోషం 10. ఘటక కాలసర్పదోషం 11. విషధార కాలసర్పదోషం 12.శేష నాగ కాలసర్పదోషం మొదలగు సర్పదోషాలు పోతాయి. స్నానం చేసే నీళ్ళలో రెండు స్పూన్ల చూర్ణాన్ని వేసుకుని స్నానం చేయాలి. ఈ చూర్ణముతో స్నానము చేయడం వలన చాలా శుభప్రదం. తలస్నానం చేయరాదు. సర్వరక్షా చూర్ణముతో మిళితం చేయండి (చాలా మంచిది)



2022-2023 లో ధనుస్సురాశి ఫలితములు

ఆదాయం - 02	వ్యయం - 08	రాజ - 06	అవ - 01

మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1వ పాదముల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, భా, ద, భే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు ధనుస్సురాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

ధనుస్సు రాశివారికి ఈ సంవత్సరం బాగుంది. సంవత్సర ప్రథమార్ధంకన్నా ద్వితీయార్ధం బాగుంది. అనుకున్న పనులు మూడొంతులు పూర్తి అవుతాయి. ఆర్థికపరమైన సర్థుబాట్లు ఎక్కువ అవుతాయి. డబ్బులు చేతికి అంది వస్తాయి, ఎంత డబ్బులు వచ్చినా చేతిలో నిలబడవు, సమస్యలు వస్తాయి, సమసిపోతాయి. ఈ రాస్యాధిపతియైనటువంటి గురువు బిందుప్రస్తార అష్టకవర్గులో ఆరు బిందువులు కలిగి, విశేషమైనటువంటి బలం కలిగి ఉన్నాడు. అంతేకాకుండా ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేదు. ఆ కారణం చేత ధనుస్సు రాశి వారికి గురుబలం బాగుంది. సర్వాష్టకవర్గను కూడా పరిశీలించడం జరిగింది. గురువు అనుకూలంగా ఉన్న కారణం చేత అప్పులు తీరి, ఆర్థికపురోగతి సాధించగలుగుతారు. సమాజంలో ఉన్నతమైనటువంటి స్థాయి కలిగినటువంటి వ్యక్తులకు సన్నిహితులు అవుతారు. ఆకస్మిక అదృష్టం కలిసివస్తుంది. సమాజంలో మీ విలువ పెరుగుతుంది. గ్రంథరచన, న్యాయశాస్త్రం, ఐ.ఐ.టి మెడిసిన్ వీటన్నింటిని కూడా అవలీలగా సాధించగలుగుతారు. చాలా సందర్భాలలో మీ మాటకు ఎదురులేకుండా కాలం నడుస్తోంది. రాజకీయ పదవి, అధికారం ఉపయోగపడతాయి. వైష్ణవ దేవత అనుగ్రహం లభిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఈ గురుగ్రహ బలం వలన మీ జీవితాశయాన్ని సాధించుకోగలుగుతారు. ప్రతి విషయం కొండంత కష్టంగా అనిపిస్తుంది, మబ్బులంత తొందరగా విడిపోతుంది, మనోస్థైర్యం చాలా అవసరం. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. ఆధ్యాత్మిక రంగంలో ఉన్నతస్థితి సాధించాలని భావిస్తారు. కొంతమంది మంత్రోపదేశం తీసుకుంటారు. క్రమబద్ధమైన ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతారు. చిన్న విషయాలకు కూడా అతిగా భావిస్తారు. మీ సలహాలను పెడచెవిన పెట్టి దురాశకు పోయి నష్టపోయిన మీ సన్నిహితులను మందలించి తగిన సహాయం కూడా అందజేస్తారు. జీవితంలో అశాంతిని సృష్టిస్తున్న ఓ స్త్రీని వదిలించుకోవడానికి న్యాయపోరాటం చేసి విజయం సాధిస్తారు. మనశ్శాంతి కోసం పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ఉద్యోగానికి సరైన కారణం లేకుండా కొంతకాలం సెలవు పెడతారు. స్త్రీ పురుషుల అనుబంధానికి, స్నేహానికి ఎవరైతే వక్రభాష్యాలు చెబుతున్నారో వీరితో ఏకీభవించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు అభిమానించిన స్త్రీ కనుమరుగు అవుతుంది (కొంత

మంది విషయంలో). ఈ విషయాన్ని మౌనంగా భరిస్తారు. కొంత మంది విషయంలో వన్ సైడ్ లవ్ ఫలించదు. మీ ఊహలకు, అపోహలకు, భయాలకు ఇతరులను నిష్కారణంగా బలిచేస్తారు. ఇతరుల విధానాలకు మీరు అతిగా ప్రభావితులు అవుతారు. కొంతలో కొంత ఇది మేలు చేస్తుంది. వాస్తవాలను స్పష్టంగా గ్రహిస్తారు. ఊహాలోకాలలో విహరించే పరిస్థితికి స్వస్తి చెబుతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ఇతరుల నుండి సలహాలు తీసుకునే పద్ధతికి స్వస్తి చెబుతారు, మంచి చెడూ మీరే ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకుంటారు. ఊబకాయం, ఒళ్ళు తగ్గించుకునే ప్రయత్నాలు ప్రారంభిస్తారు, ఇది ఆరంభ సూరత్వమే, విధివిధానంగా చేయలేరు. కొన్ని సమయాలలో మీ సామర్థ్యాన్ని, నిజాయితీని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నిప్పులాంటి మనిషిగా మీ నిజాయితీని నిరూపించుకుంటారు. ఇదే పరిస్థితి మీ కుట్రదారులకు కూడా ఏర్పడుతుంది. వీళ్ళు నిజాయితీని నిరూపించుకోలేక ముఖం చాటువేస్తారు. ఎవరికీ అందుబాటులో లేకుండా పోతారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. వృద్ధాశ్రమాలను నిర్మించి వాటిని ఓ దారిలో పెట్టి, ఆర్థికంగా వాటికి పరిపుష్టి కలిగించి నిర్వహణా బాధ్యతలని వేరొకరికి అప్పగిస్తారు. ఉద్దేశపూర్వకంగా మిమ్ములను అవమాన పరచాలని ఓ ముఖ్యకార్యక్రమానికి మీ వైరివర్గం మీకు ఆహ్వానం పంపించరు. ప్రోటోకాల్ ప్రకారం మిమ్ములనే ముందుగా ఆహ్వానించాలి. ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకుని సందర్భం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకుంటారు. గతించిపోయిన వారి జ్ఞాపకాలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. ఓ కష్టమో సుఖమో, పండగో వచ్చినప్పుడు వాళ్ళు జీవించి ఉంటే ఇలా ఉండేదా పరిస్థితి? అని తలచుకుని బాధపడతారు (ఇది కొంతమంది విషయంలోనే). సమాజం ఒక వేదిక, మనోభావాలను చెప్పడం కూడా ఒక పొరపాటు అవుతుంది. అన్నింటినీ దిగమింగి సంతోషంగా, ధైర్యంగా ఉన్నట్లు నటించాలి, మీరు అదే చేస్తారు. భావస్వేచ్ఛకు బంగారు సంకెళ్ళు పడతాయి. ఉద్యోగంలో ప్రమోషన్ల కొరకు పరీక్షలు రాసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రమోషన్ ఆర్డర్లు అమలు కావటం ఆలస్యం అవుతుంది. కొంతమందికి వాలెంటరీ రిటైర్మెంట్ ఆలోచనలు వస్తాయి, కార్యాలయంలో నీచ రాజకీయాలు, ఇంట్లో పరిస్థితి మీ మనోవేదనకు కారణం అవుతుంది. మీ స్నేహిత వర్గం దీనికి అడ్డు పడటం జరుగుతుంది. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). వ్యాపారంలో మాత్రం నూతన ప్రయోగాలు చేసి మంచి ఫలితాలను సాధిస్తారు. మీ కంపెనీకి ప్రజలలో గుడ్‌విల్, నమ్మకం పెరుగుతుంది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఒక ఆశ ఫలించడం మీకు, మీ భాగస్వాముల ఆనందానికి అవధులు ఉండవు. బ్యాంకు రుణాలు, అనుకూలమైన స్థలం, ప్రభుత్వ రాయితీలు, మొదలైనవాటికి ప్రోత్సాహం లభిస్తుంది. మీరు ఆశించిన విధంగా, ఊహించని విధంగా మీ జ్యేష్ఠ సంతానానికి ఉద్యోగం లభిస్తుంది. ఆడపిల్లల గురించి, వాళ్ళ పెళ్ళిళ్ళ గురించి గట్టిగా ఆలోచన చేస్తారు. వివాహ ప్రయత్నాలు ప్రారంభిస్తారు. అవి సఫలం అవుతాయి, మంచి సంబంధం కుదురుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి అతికష్టం మీద సంబంధం కుదురుతుంది. బంధువులలో స్త్రీల మధ్య విభేదాలు వస్తాయి, అవి పెద్దవై అందరినీ చికాకు పరుస్తాయి. చాకచక్యంగా ఈ సమస్యలను పరిష్కరించి ఆపద్బాంధవుడని అనిపించుకుంటారు. దురాశాపరులైన బంధువర్గం వల్ల, ఆత్మీయుల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. ఎన్నో విధాలుగా సహాయం చేసినా, వాళ్ళను తృప్తిపరచలేరు. కుటుంబానికి సంబంధించినంత వరకు మీ అభిప్రాయాలను ఎవ్వరూ సమర్థించరు, ఖండించరు. ప్రేమవివాహాలు చేసుకున్నవారికి చేదు అనుభవాలు సంభవిస్తాయి. న్యాయస్థానాల వరకు ఈ వివాదాలు పాకుతాయి. నిరంతరం కష్టపడటంలో దైవాన్ని, సంతృప్తిని చూసుకుంటారు. భగవంతుడు నొసట రాసిన రాత శాశ్వతమని నమ్ముతారు. ఈ నమ్మకం చాలా విషయాలలో మీకు మనోధైర్యాన్ని కలిగిస్తుంది. అనుకూలమైన వారిని నిత్యం వేధింపులకు గురిచేస్తున్న ఓ రౌడీ మూకకు మీ పలుకుబడిని ఉపయోగించి తగిన శాస్తి చేస్తారు. కొన్ని సందర్భాలలో దయాదాక్షిణ్యం, మంచితనం మరిచి పోయినట్లుగా ప్రవర్తిస్తారు. నైతిక బాధ్యతలను విస్మరించారని సన్నిహితవర్గం నుండి ఆరోపణలు వస్తాయి. భాగస్వామ్య వ్యాపారంలో మీరే కేంద్ర బిందువు అవుతారు. మిగిలిన భాగస్వాముల పాత్ర నామమాత్రం అవుతుంది. పగటిపూట తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి, విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. తలనొప్పి లేదా పార్శ్వపునొప్పి కొంతకాలం బాధిస్తుంది. కీలకమైన పోటీ పరీక్షలలో నామమాత్రంగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. అనూహ్యంగా ప్రతి విషయంలోనూ అదృష్టం కలసివస్తుందని భావించవద్దు, అదృష్టం కోసం ఎదురు చూడటం మన ఆశ, కృషికి తగిన ఫలితం వాస్తవం. ఈ విషయాన్ని గ్రహించి తగిన విధంగా ప్రవర్తించండి, కృషిని నమ్ముకోండి. నిత్యం పూజలలో సుగంధసిద్ధగంధాక్షితలను ఉపయోగించండి, ఇవి చాలా విశిష్టమైనవి. స్థిరాస్థుల కొనుగోలు అనేది కుటుంబసభ్యుల దృష్టిలో అది కొనుగోలు, మీ దృష్టిలో మాత్రం పెట్టుబడి. పాస్‌పోర్టు, వీసాల కోసం ప్రయత్నించేవారికి అవి లభిస్తాయి. గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూసే వాళ్ళకి అనుకూలమైన ఫలితాలు ఉన్నాయి. ప్రభుత్వ సంబంధమైన కొన్ని రకాల ఉత్తర్వులు మీకు మేలు చేస్తాయి. మీ పలుకుబడిని ఉపయోగించి తక్కువ కొటేషన్‌తో ఎక్కువ లాభాలు ఉన్న కాంట్రాక్టులను మీ స్వంతం చేసుకుంటారు. దూరప్రాంతాలకు మీ పిల్లలను పంపించి చదివిస్తారు. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ దైవికం అనే పొడితో ధూపం వేయండి. 'సంసారం గుట్టు, రోగం రట్టు' అనే సామెత మీ విషయంలో నిజమవుతుంది. మీ సమస్యలను ఎవరితోనూ పంచుకోవడానికి ఇష్టపడరు. మంచి విషయాలు చెబితే జనం ఓర్చుకోలేరు, చెడ్డ విషయాలు చెబితే లోకువగా చూస్తారని మీ అభిప్రాయం. రెన్యువల్స్, లీజుకాలం పొడిగించబడతాయి. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీని ఎదుర్కొంటారు. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసే వ్యాపారులకు, కమీషన్ ఏజెంట్లకు మంచి కాలం. చట్ట వ్యతిరేకంగా నిల్వలు చేస్తే చాలా ఇబ్బందులు వస్తాయి, జాగ్రత్త. వచ్చిన డబ్బులను వచ్చినట్లుగానే ఖర్చు పెట్టే పద్ధతిని మార్చుకోవాలని అనుకుంటారు, పొదుపు పథకాలలో ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. పుత్రసంతానం కన్నా ఆడపిల్లల మీద ఎక్కువ ప్రేమ పెంచుకుంటారు. వాళ్ళకు జీవితంలో ఏ కష్టం రాకుండా ధనబలం అనే గోడను వాళ్ళ చుట్టూ కట్టాలని అనుకుంటారు. ఇందు కోసం నిర్విరామంగా కృషి చేస్తారు. కళా సాంస్కృతిక రంగాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. మీ టాలెంట్ పట్ల నమ్మకం ఉన్న స్నేహితులు నచ్చజెప్పి మీరు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చేస్తారు. మీ సామర్థ్యం మీడియా పరంగా ప్రశంసించ బడుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయాలి. ఉద్యోగాల విషయంలో మధ్యవర్తులవల్ల, కమీషన్ ఏజెంట్లవల్ల నష్టపోయే ప్రమాదం ఉంది, జాగ్రత్త వహించండి. దొడ్డిదారిలో ఉద్యోగాలు సంపాదించుకునే

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మార్గాలకు స్వస్తి చెప్పండి, అవి ఎండమావులని గ్రహించండి. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మీ మనస్తత్వాన్ని మార్చుకోలేరు. సనాతన సాంప్రదాయాల మీద మీకున్న నమ్మకం అంత బలీయమైంది. స్వల్ప విషయం కారణంగా ఓ ముఖ్య రాజకీయనాయకుడిని దూరం చేసుకుంటారు. ప్రాణంకన్నా ఆత్మగౌరవం ముఖ్యమని భావిస్తారు. భూమి సంబంధమైన వ్యవహారాలు, కొనుగోళ్ళు, అమ్మకాలు సంవత్సర ద్వితీయార్ధంలో రాణిస్తాయి. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో మహాలక్ష్మీ అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. అనవసరంగా స్వామీజీల చుట్టూ తిరగడం, జ్యోతిష్కులకు జాతకం చూపించడం మానుకోండి. సమస్యలను దేవుని పాదాలకు విన్నవించడం మంచిదని గ్రహించండి. మీరు వ్రాసిన చక్కని ఇంగ్లీషు డ్రాఫ్టింగ్‌లు, ప్రసంగాలు పలువురి ప్రశంసలు అందుకుంటాయి. ఇతర భాషలలో ప్రవేశం, ప్రావీణ్యత మీకు అండగా నిలుస్తుంది. జనరల్ నాలెడ్జ్ కొరకు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయిస్తారు. మీ ఆదాయవ్యయాలకు సంబంధించిన జమాఖర్చులు, గణితానికి సంబంధించిన పుస్తకాలలో లోపాలు ఉన్నాయని గ్రహించి, చివరినిముషంలో జాగ్రత్తపడతారు. మీ తొందరపాటుతనం వల్ల, నోటిదురుసుతనం వల్ల మీకు అత్యంత సన్నిహిత మిత్రుణ్ణి దూరం చేసుకుంటారు. అతడు శత్రువర్గానికి సహాయపడతాడనే భయంతో మరొక మిత్రుని ద్వారా రాయబారం నడిపి తిరిగి సన్నిహితం చేసుకుంటారు. ఇతరులకు సంబంధించిన ఆర్థికపత్రాలు, డాక్యుమెంట్స్ మీ దగ్గర దాచిపెట్టవలసిన పరిస్థితి వస్తుంది. కూతురివైపు బంధువులకు మీ రాజకీయ పలుకుబడి ఉపయోగించి చాలా పనులు చేసిపెడతారు. బంధువులతో బంధువులుగా కాక స్నేహితుల్లా మెలుగుతారు. మీ సలహాలు, నైపుణ్యం, శ్రమ ఇతరులకు ఉపయోగపడుతుంది. నవగ్రహాల దగ్గర నవగ్రహ వత్తులతో దీపారాధన చేయండి. ప్రశంసలకు పరిమితం కాకుండా మీకు రావాల్సిన భాగాన్ని నిర్మొహమాటంగా వసూలు చేస్తారు. మీలో వచ్చిన మార్పు కుటుంబసభ్యుల ఆనందానికి, మిత్రుల ప్రశంసలకు దారితీస్తుంది. దైవసంబంధమైన మొక్కుబడులు తీరుస్తారు. ఓ స్థిరాస్థికి సంబంధించి అడ్వాన్సు ఇస్తారు, మరొకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయిస్తారు. ఇందు వలన శ్రమలేకుండా ధనాదాయం వస్తుంది. కొంతకాలం సంతాన విషయం మీరు పట్టించుకోకపోయినా వాళ్ళ అభివృద్ధి బాగుంటుంది. మెరిట్ మార్కులు సాధిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి, ఉద్యోగం కూడా సాధిస్తారు. సహజీవనం సాగించవలసిన వారితో ఇమడలేక సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటారు. వివాదాస్పదమైన ఆస్తివ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి. మీ తోటివారు ఎంతగానో ఎదిగిపోతున్నారనే భావం మనోవ్యాకులతకు కారణం అవుతుంది. ఇది అనవసరంగా మనస్సు పాడు చేసుకోవడమే. సమాజంలో మీకున్న స్థాయి గుడ్ విల్ వాళ్ళకు లేదని, మీకూ వాళ్ళకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని గ్రహించండి. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన అన్నిరకాల దోషాలు నశిస్తాయి, అన్నివిధాలుగా కలిసొస్తుంది. కార్యాలయంలో మీరు చేస్తున్న ప్రతిపనికీ వివరణ అడుగుతున్న అధికారుల ప్రవర్తన నచ్చక సెలవు పెడతారు. డబుల్ రిజిస్ట్రేషన్ ఆస్తిని కొనుగోలు చేసే ప్రమాదం నుండి చివరి నిముషంలో బయటపడతారు. అమ్ముడుపోని కొన్ని స్థిరాస్థులు గుదిబండగా మారతాయి. కుటుంబ వ్యవహారాలలో బంధువుల, స్నేహితుల జోక్యం అరికడితేగానీ గృహశాంతి లభించిందని గ్రహిస్తారు. ఇ.ఎన్.టి ప్రాబ్లమ్స్ రావచ్చు. స్పెక్యులేషన్ లాభించదు. మధ్యవర్తిత్వాల వల్ల, పెద్దల తీర్పుల వల్ల నష్టపోతారు. మీ వ్యూహరచన వల్ల, దైవానుగ్రహం వల్ల శక్తివంతమైన కూటమి మీకు దగ్గరవుతుంది.

ఎంతమంది మీ చుట్టూ వలయంగా ఉన్నా మనస్సులోని భావాలు మీరు చెప్పుకోవడానికి ఆత్మీయులే కరువవుతారు. అహంకారులు, సోమరిపోతులు ఎవరైతే ఉన్నారో వాళ్ళను మీ సర్కిల్‌లో లేకుండా తరిమికొడతారు. మీ నైపుణ్యానికి సంబంధించిన ప్రశంసాపూర్వకమైన సర్టిఫికెట్లు చేతికి అందుతాయి. మీకు అందిన ఓ రహస్య సమాచారాన్ని అనుసరించి వృత్తి, ఉద్యోగాలలో కీలకమైన మార్పులు తెస్తారు. మీ మీద ఆధారపడినవారి కోసం మీ అభిప్రాయాలను, సిద్ధాంతాలను మార్చుకుంటారు. కృతజ్ఞతలేని వ్యక్తులను పట్టించుకోకూడదని నిర్ణయించుకుంటారు. మీకు తెలిసిన రాజకీయనాయకులు, అధికారుల వద్ద డబ్బు లేనిదే పని జరగదని గ్రహిస్తారు. గోప్యంగా వ్యవహరించి మీ పనులు వేరే వారిద్వారా లంచం ఇచ్చి పూర్తి చేయించుకుంటారు. రాజకీయపరంగా కొంత మంది వ్యక్తులకు అండగా నిలిచి వారికోసం శ్రమిస్తారు. శ్రీకృష్ణపరమాత్మ అర్జునుని విజయం కొరకు సారధ్యం వహించిన విధంగా మీరు వ్యవహరించి చరిత్రపుటలలో నిలిచిపోతారు. అత్యంత సన్నిహితులను నమ్మి కొన్ని ముఖ్యకార్యక్రమాలను వారికి అప్పగిస్తారు. అయితే కార్యక్రమాలు విజయవంతం అవుతాయిగానీ మంచి ఫలితాలు మాత్రం మీదాకా రావు. సొమ్ము చేతికి రాకపోగా స్నేహితులతో విభేదాలు ఏర్పడతాయి. పరిస్థితుల ప్రభావం వల్ల సహోదర సహోదరీ వర్గానికి సహాయపడతారు, అండగా నిలుస్తారు. ప్రింటింగు, ప్రచార సంబంధిత విషయాలు, లీజులు, సబ్ లీజులు మీకు లాభిస్తాయి. మీ ప్రయోజనాలు స్థిరంగా ఉంటాయి. లౌక్యంగా మాట్లాడి చొరవగా చొచ్చుకుపోయే వ్యక్తుల వల్ల మీ ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉంది. కొన్ని సందర్భాలలో ముఖ్యమైన వ్యక్తులు చెప్పుడు మాటలు విని మీ నుండి కనీస వివరణ కోరకుండా ఏకపక్ష నిర్ణయాలు చేస్తారు. కొంత మంది సన్నిహితవర్గం మీ పేరు చెప్పి అప్పులు చేయడం, ఆ విషయం మీకు చెప్పకపోవడం, మీ సిబ్బంది మీద మీకన్నా ఎక్కువగా ఇతరులు అధికారం చెలాయించడం, పద్ధతిలేకుండా ప్రవర్తించడం, ఇష్టంవచ్చినట్లు తిట్టడం ఇలాంటివి ఆలస్యంగా మీ దృష్టికి వస్తాయి. స్థాయికి తగని వ్యక్తులను తలకెక్కించుకున్నందుకు చింతిస్తారు, నష్టపోతారు. సామూహిక న్యాయం కోసం పోరాడి స్వప్రయోజనాలకు ఇబ్బంది తెచ్చుకుంటారు. ఈ విషయం మీరు ఊహించినదే అయినా న్యాయం కోసం పాటుపడతారు. పదవిలో ఉండి అందరికీ మేలు చేస్తారు. అనారోగ్య కారణాలవల్ల, టెన్షన్‌వల్ల ముఖ్యమైన పరీక్షకుగాని, ఇంటర్వ్యూలకుగాని సరైన న్యాయం చేయలేరు, ఫలితాలు ప్రతికూలంగా ఉంటాయని భావిస్తారు, భయపడ్తూ మీరు చేసిన పనులు విజయవంతం అవుతాయి. ఆత్మవిశ్వాసం ఎప్పుడూ మిమ్ములను రక్షిస్తుంది. ఆత్మవిశ్వాసంతో చేసే ఏ మంచి పనైనా మంచి ఫలితాలు ఉంటాయి. స్త్రీలతో చమత్కారాలు, కబుర్లు, గంటలు గంటలుగా సంభాషణలు, మొదలైన వాటితో కాలం దొర్లిపోతుంది. దీనివలన అభివృద్ధి, ప్రయోజనం ఉన్నాయో లేవో దేవుడికే తెలియాలి. మనం చేసే పనులను సమాజం గ్రహిస్తుందని గ్రహించండి. అపనిందలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. వాటికి మీరే అవకాశం కల్పిస్తే ఎలా? మీ మనస్సులో దురుద్దేశ్యం లేకపోవచ్చు, సమాజానికి మాత్రం మీ చేష్టలు కనబడతాయి, వినబడతాయి, మనస్సు మాత్రం కనిపించదు. గురువులపట్ల దైవభావం కలిగి ఉండుట మీకు మేలు చేసే అంశం. కీలక సందర్భాలలో వాళ్ళ అవసరం ఉంటుందని మరచిపోవద్దు. టూవీలర్ కొనుగోలు చేయవద్దు, రాహుదశ, శనిదశ నడుస్తున్న ముగ్గురు కలసి ప్రయాణం చేయవద్దు. ఉద్యోగానికి అప్లికేషన్లు పెట్టేటప్పుడు తప్పులు లేకుండా చూసుకోండి. నిపుణుల సలహా తీసుకోండి, నామర్దాగా భావించవద్దు. అనుకూలమైనటువంటి గురు గ్రహప్రభావం వల్ల ఊహించిన దానికన్నా మంచి ఫలితాలు

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వస్తాయి. తొందరగా ఉద్యోగంలో చేరి డబ్బులు సంపాదించి ఇంట్లో ఇవ్వాలన్న మీ కోరిక తప్పక నెరవేరుతుంది. మీ మనస్తత్వమే మిమ్ములను దైవానికి దగ్గర చేస్తుంది. భగవంతుని పాత్ర కూడా ఆదర్శవంతమైనదే. కృషి ఫలించాలని ప్రార్థిస్తారు తప్పులేదు, చేయడానికి పని ఇవ్వమని కోరుతారు తప్పులేదు, అత్యాశ కోరికలు ఉండకూడదు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. సామాజిక సేవాసంస్థలలోనూ, ఆధ్యాత్మిక కేంద్రాలలోనూ, యూనియన్లలోనూ ఏ పదవీ నిర్వహించకుండా సేవ చేస్తారు. పదవులు లేకుండా సామాన్యరీతిగా ఉంటేనే స్వేచ్ఛగా ఉంటారని భావిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థికంగా పుంజుకుంటారు. విలువైన స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. ఋణాలు తీరుస్తారు, తనఖాలు విడిపిస్తారు. వ్యాపారంలో లాభాలు, ఉద్యోగంలో స్థితి బాగుంటుంది. కొన్ని రాజకీయ కారణాల వల్ల భూమి ధర పెరుగుతుంది. ఇందువల్ల మీకు ఆర్థికబలం ఏర్పడుతుంది. బ్యాంకు ఋణాలు, సింగిల్ సెటిల్మెంట్లు పూర్తవుతాయి. వ్యాపార విస్తరణ చేస్తారు, బ్రాంచీలు నెలకొల్పుతారు. కుడి మోకాలినొప్పి కుడి మోకాలినొప్పి బాధించవచ్చు, కంటి సైటు పెరుగుతుంది. యోగా, మెడిటేషన్ వల్ల, ప్రకృతి వైద్యం వల్ల ప్రయోజనాలు పొందలేరు. దైవాంశ సంభూతులమని చెప్పుకునే వారి మాయమాటలు నమ్మి నష్టపోతారు. ఇలాంటివారిని నమ్మితే ఇలాంటి "మహిమలే" ఎదురవుతాయని సరిపెట్టుకుంటారు. సినీరంగంలో, టి.వి రంగంలో ఉన్న వారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. శివాలయంలో పూజారికి ఐదుకిలోల బియ్యం, వస్త్రం, మీ శక్తిమేర దక్షిణ ఇవ్వండి, మంచి జరుగుతుంది. ప్రతి విషయాన్ని ప్రశాంతంగా ఆలోచన చేసే మనస్తత్వం వల్ల మేలు జరుగుతుంది. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. తల్లిదండ్రులు, వృద్ధులు, పెద్దలు మిమ్ములను ప్రేమగా చూసుకుంటారు. మానసిక దృఢత్వం అలవరచుకోండి. ప్రతి విషయంలో సున్నితత్వం పనికిరాదు. పెద్దవాళ్ళ మనస్సు కష్టపెట్టకండి. అన్నదాన పథకాలకు విరాళాలు ఇస్తారు. సాంకేతికపరమైన కొన్ని ప్రయోగాలు ఫలిస్తాయి. ఆప్యాయత, ఆత్మీయత పెంచుకున్న ఓ జీవితో మీరు శాశ్వతంగా విడిపోతారు. మనోదు:ఖం కలుగుతుంది. భగవంతుని సంకల్పానికి ఎదురీదలేమని గ్రహిస్తారు. కొన్ని సంఘటనలు చూసిన తరువాత విధి అనెడి రెండు అక్షరముల మాట ఎంతో బలీయమైనదని, విధి సృష్టించిన విషవలయాన్ని ఎవరూ దాటలేరని గ్రహిస్తారు. అధికారుల వేధింపులు భరించలేక ఎదురు తిరుగుతారు. నీతినిజాయితీ, శక్తిసామర్థ్యాలు, నియమబద్ధమైన జీవితం, నిత్యదేవతారాధన అన్నీ వ్యర్థం అని భావిస్తారు. దొడ్డిదారి రాజకీయాలు, లంచాలు, కులమతాలు, ప్రాంతీయ విచక్షణ అభివృద్ధికి సోపానాలు అని స్పష్టంగా తెలుసుకుంటారు. దొంగలు, అసమర్థులతో కలిసి ఉన్నత శిఖరాలు అధిరోహించేకన్నా చెప్పులు లేని కాళ్ళతో నడిచి వెళ్ళడం ఉత్తమమని భావిస్తారు. దేవుడిమీద కోపం వచ్చినా అది తాత్కాలికమే, ఆధ్యాత్మిక కార్యక్రమాలు యథావిధిగా చేస్తారు. వివాహం చేసుకున్న కొద్ది రోజులకే భేదాభిప్రాయాలతో విడిపోవాలని నిర్ణయించుకున్న దంపతులను చూసి నైరాశ్యం ఏర్పడుతుంది. వాళ్ళను కలిపే ప్రయత్నాలు ఫలించవు. ఈ రకమైన ధోరణి సమాజంలో ఉన్మాదంగా మారడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలను మార్చుకుంటారు, ప్రోత్సహించకూడదని నిర్ణయించుకుంటారు. మనస్సులో మాట స్పష్టంగా చెప్పడం వల్ల లౌక్యం లేకపోవడం వల్ల లేక ముక్కుసూటిగా ప్రవర్తించడం వల్ల స్వతంత్ర నిర్ణయాల వల్ల చాలా సమస్యలను ఒంటరిగా ఎదుర్కోవలసి వస్తుంది, ధైర్యంగా ఎదుర్కొంటారు. మనస్సులోని ఆలోచన, వ్యూహం ఇతరులకు తెలియనివ్వరు, ఆకస్మికంగా మంచి పెళ్ళి సంబంధం కుదురతుంది. అబ్బాయికి అమ్మాయి, అమ్మాయికి అబ్బాయి నచ్చడం, వచ్చిన సంబంధం చాలా మంచిది కావడం, మీ మానసిక సంతోషానికి కారణమవుతుంది. ఇది దైవానుగ్రహం వల్ల జరిగిన మంచి పని అని భావిస్తారు. ఎరుపు, పసుపు వత్తులతో, అష్టమూలికా తైలంతో అమ్మవారికి దీపారాధన చేయండి. మీ వ్యూహాన్ని అమలు చేసే ముందు ఆత్మీయులకు తెలియజేస్తారు. ఐతే వాళ్ళ సలహాలను స్వీకరించరు. మీ ఆలోచనలను అమలు చేస్తారు. ముఖ్యమైన బాధ్యతలు మీకు అప్పగించబడతాయి. ప్రచండమైన సింహగర్జనకు అడవిలో జంతువులు పారిపోయినట్లుగా మిమ్ములను చూసి మీ శత్రువర్గం గజగజలాడిపోతుంది. ప్రతి విషయంలోనూ విజయం నాదేనన్న అహంభావం కానీ, మితిమీరిన ఆత్మవిశ్వాసం కానీ కలిగి ఉండరు. ప్రతి విషయంలో శాంతంగా వ్యవహరిస్తారు. సర్వసంగ పరిత్యాగులైన నిజమైన స్వామీజీలు మీకు సన్నిహితం అవుతారు. వాళ్ళ బోధనలు మీకు మంచి మార్గం చూపిస్తాయి, మనశ్శాంతిని కలిగిస్తాయి. దీవెనలు, కోరికలు మన ఆలోచనలు జరిగేది మాత్రం దైవసంకల్పమే. ఒకానొక కీలక సమయంలో మీ స్వంత మనుషులను ఆదుకునే అవకాశం మీకు వస్తుంది. అయినా అధికారానికి స్వేచ్ఛలేదని భావిస్తారు, సహాయపడలేరు. ధర్మాన్ని అతిక్రమించలేరు. కఠినమైన ధర్మము అనెడి బంగారు గొలుసులతో బంధించబడిన చేతులకు స్వేచ్ఛ ఉండదని తెలియబరుస్తారు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్థంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్థంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, శక్తి కంకణం ధరించాలి. పెట్టుబడిపెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు, ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు, సెల్ఫ్‌డ్రైవింగ్‌లకు దూరంగా ఉండండి. స్వగృహనిర్మాణం అనే కోరిక నెరవేరుతుంది. పూర్వీకుల ఆస్తి తాలూకు వివాదాలు, దానికి సంబంధించిన కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా వుంటాయి.అన్నీ అనుకూలంగా ఉన్నా సంతాన సంబంధమైన విషయాలలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో వాళ్ళను నడిపించాలని మీరు శ్రమిస్తారు. కరోనా వల్ల దిగజారిన పరిస్థితుల నుండి నిదానంగా బయటపడతారు, మెల్లిమెల్లిగా కోలుకుంటారు. పూర్వపు వైభవం వస్తుంది. ఈ రాశిలో జన్మించిన వారికి ఏలినాటి శని నడుస్తున్నది. కావున 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయండి, 8 శనివారాలపాటు నల్లవత్తులతో శనికి దీపారాధన చేయండి. ఒకటిన్నర కేజీల నల్లనువ్వులు దానంగా ఇవ్వండి. 11 మంగళవారాలపాటు శ్రీఆంజనేయస్వామి వారికి ఆకుపూజ చేయించి, వడమాల సమర్పించండి. కాలభైరవ రూపును మెడలో ధరించండి. ప్రతినిత్యం కాలభైరవాష్టకం పారాయణం చేయండి. "అఘోర పాశుపతహోమం" చేయించండి. ఆహార విషయంలో, ఆరోగ్యం విషయంలో, డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం.అఘోరపాశుపత హోమం చేయాలి. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలు ఈ సంవత్సరం జీవితాశయం సాధిస్తారు. గురుబలం బాగుంది. నూతన నిర్ణయాలు ఫలిస్తాయి. ఆర్థికంగా కొంత మెరుగైన ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పురోగతికి శారీరకంగా,

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మానసికంగా శ్రమిస్తారు. పొదుపు చేసిన ధనంతో, స్థిరాస్థి కొనుగోలు చేస్తారు. ఆభరణాల పట్ల గతంలో ఉన్న మోజు తగ్గుతుంది. అవివాహితులైన వారికి వివాహ కాలం, మంచి సంబంధం కుదురుతుంది. సన్నిహిత బంధువుల విమర్శలు బాధించినా పైకి లెక్కచేయనట్లుగా ఉంటారు. మీ నుండి ఎటువంటి వ్యతిరేకత లేకపోయినా ముఖ్యమైన వాళ్ళు మీ నుండి దూరంగా వెళ్ళిపోతారు. న్యాయపరమైన చిక్కులు, పోరాటాలు ఓ దరికి చేరుతాయి. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. మిమ్ములను ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బంది పెట్టేవాళ్ళను వదిలించుకోవాలని నిర్ణయించుకుంటారు. చాలా సందర్భాలలో మీకు ఇష్టంలేని విషయంపైనే చర్చించవలసి వస్తుంది. మన ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా భగవంతుడే నిర్ణయాలు తీసుకుంటాడని కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. పి.హెచ్.డి వంటివి పూర్తవుతాయి. సివిల్ సర్వీస్‌లకు, పోటీ పరీక్షలకు ఎంపిక అవుతారు. సరదాగా ఇతర భాషలు నేర్చుకుంటారు. వినోదం పేరిట ప్రసారం అవుతున్న అసభ్య సీరియల్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. ముఖ్యంగా పిల్లలు టి.వి చూడకుండా జాగ్రత్త వహిస్తారు. పెళ్ళిచూపులు వంటి తతంగాలు మీకు నచ్చవు, సనాతన సాంప్రదాయాలను గౌరవించాలని కుటుంబ ప్రతిష్ట నిలబెట్టడానికి కొన్ని ఇష్టంలేని పనులు చేస్తారు. మీరు ఓ ప్రశాంతమైన దారిలో వెళుతుంటే మిమ్ములను మరో మార్గంలోకి లాగాలని కొంతమంది ప్రయత్నిస్తారు, ఆశలు చూపిస్తారు. పరుగెత్తి పాలు తాగే కన్నా నిలబడి నీళ్ళు తాగడానికే మీరు మొగ్గుచూపుతారు, మీ మీద ఏ ప్రలోభాలూ పనిచేయవు. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో మహాగణపతికి దీపారాధన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. కొంత మందికి పోటీ పరీక్షలలో మంచి మార్కులు వచ్చినా, ఇంటర్వ్యూలలో మాత్రం చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎట్టకేలకు అదృష్టం మిమ్ములను వరిస్తుంది, దిగులు చెందకండి. మంచి ఉద్యోగం లభిస్తుంది. ప్రేమవివాహాలు విఫలం అవుతాయి. చాలా మందికి మీ సంపాదన మీద ఉన్న ప్రేమ మీ మీద ఉండదు. ఈ విషయాన్ని కాస్త ఆలస్యంగా గ్రహిస్తారు. విదేశీయాన సంబంధమైన విషయాలు ఫలిస్తాయి. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో సీటు వస్తుంది. కప్పు సాంబ్రాణితో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి. విదేశాల నుండి వచ్చిన సమాచారం వల్ల భవిష్యత్ కార్యాచరణలో మార్పులు చేస్తారు. మారుతున్న ప్రపంచ స్థితిగతులు మిమ్ములను ప్రభావితం చేస్తాయి. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. సంతాన పాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. గృహనిర్మాణ సంబంధమైన మీ కల నెరవేరుతుంది. విద్యా, సాంఘిక, సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిర్దిష్ట సమయం కేటాయిస్తారు. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళనొప్పులు, పాదాల మంటలు బాధించే అవకాశం ఉంది. కేశ సంరక్షణకు తగిన ప్రాధాన్యతనివ్వండి, జుట్టురాలిపోకుండా జాగ్రత్తపడండి. పరోక్షంగా మీ మీద ఆధారపడ్డ రక్తసంబంధీకులకు, సన్నిహితులకు మీ శక్తికి మించిన సహాయం చేస్తారు. కొన్ని సందర్భాలలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవాలని భావించినా తండ్రి మీద ఉన్న ప్రేమ అందుకు అడ్డంకి అవుతుంది. స్వంత విషయాలు ఇతరులకు అవసరమైన మేరకే తెలియజేస్తారు. క్రమశిక్షణ, వ్యాపారరంగం పట్ల ఆసక్తి, ఆధునిక విద్య, వినూత్న వ్యాపారాల్లో శ్రద్ధ రాణింపు ఉంటాయి. సంఘంలో మంచి పేరుప్రతిష్ఠలు కలిగి ఉంటారు. ఉన్నతస్థానాలను మేధస్సుతో సాధిస్తారు. పెద్దలయందు వినయ విధేయతలు కలిగి ఉండడం బాధ్యతగా భావిస్తారు. అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయలేరు. న్యాయం, ధర్మం, సహధర్మం ఇవన్నీ పరిగణలోకి తీసుకుంటారు. అవకాశం ఉండి కూడా స్వంత వాళ్ళకు సహాయం చేయలేదనే నిందలు మోయాల్సి వస్తుంది. ఆత్మీయుల ప్రతిభాపాటవాలు సాధించాలని కోరుకుంటారు. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్తదోషాలు నశించి, మంచి ఫలితాలు పొందగలుగుతారు. మీ జీవితాశయం కూడా నెరవేరుతుంది. సమాజానికి, ధర్మానికి భయపడి అడ్డగోలుగా సహాయం చేయలేము, స్వంత వర్గానికి చెందిన వ్యక్తులతోనే బద్ధవైరం ఏర్పడుతుంది. ఆర్థికంగా మిమ్ములను అధిగమించి ప్రత్యర్థివర్గం కాలు దువ్వుతారు. ధనం ఒక్కటే కాదు జీవితం అంటే సాధించాల్సినవి చాలా ఉంటాయి అనే భావనతో మీరు ఉంటారు. డబ్బు సంపాదించడం చేతగాక ఇలా మాట్లాడుతున్నారన్న వైరివర్గం మీ మీద నిందలు వేస్తారు. ఎవరికైనా, ఏ రంగంలోనివారికైనా మీరే ఆదర్శంగా ఉండాలని వాళ్ళే మిమ్ములను అనుసరించాలని మీరు కోరుకుంటారు. కరోనా వల్ల ఏర్పడినటువంటి చేదు అనుభవాలను నష్టాలను అధిగమించగలుగుతారు. మీతో మంచిగా ఉండి కావల్సినవి సాధించుకున్నవారు మీ వ్యక్తిత్వం గురించి వ్యతిరేకంగా మాట్లాడడం జరుగుతుంది. ఇది మీరు ఊహించలేని విషయం. దానధర్మాలు అధికంగానే చేస్తారు. మీకు అందే సహాయసహకారాలు కూడా గొప్పగానే ఉంటాయి. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. పేరుప్రతిష్ఠలకు, వృత్తిలో రాణింపుకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. డబ్బుకోసం తాపత్రయపడరు. ధనమే మీ చుట్టూ తిరగాలని కోరుకుంటారు. ఇతరులకు మంచి సలహాలు నిజాయితీగా చెబుతారు. ఆ సలహాలు పాటించమని ఒత్తిడి తెచ్చే ప్రయత్నం మాత్రం చేయరు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. భూములు, స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు. కుటుంబసభ్యులు, ఆత్మీయ బంధువర్గం వలన పరువుప్రతిష్ఠలకు ఇబ్బంది ఏర్పడుతుంది. స్వంతవాళ్ళు స్థాయి మరిచి ప్రవర్తించడం, ఇతరుల ముందు తగాదాలు, నోరు పారేసుకోవడం వంటి పనులు చేసి ఇబ్బంది కలిగించవచ్చు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థంపొడిని ఉపయోగించండి, ఆ తీర్థం స్వీకరించండి. స్వజనులు కొందరు చాలా కాలం సిద్ధాంతాల కారణంగా దూరంగా ఉండి పోతారు. మీ నైతిక బాధ్యతల్ని సక్రమంగా నెరవేరుస్తారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సమాజంలో ఎందరికో జీవనోపాధి కల్పిస్తారు. అధికారం కలిగిన పదవులకు ఎంపిక అవుతారు. మీకిష్టమైన వివాహం కుదురుతుంది. కొంతమంది దూరమయ్యారన్న మనోవేదన ఉంటుంది. మీ జీవితంలోకి ప్రవేశించాలని ఓ వ్యక్తి తాపత్రయపడుతున్న తరుణంలో మీ జీవితంలోకి అతడిని ఆహ్వానిస్తారు. మీ నిర్ణయాలు అమలు చేసే క్రమంలో పెద్దవాళ్ళను కూడా లెక్కచేయరు (ఇది కొందరి విషయంలో మాత్రమే). పునర్వివాహ సంబంధమైన విషయవ్యవహారాలు లాభిస్తాయి, మంచి సంబంధం కుదురుతుంది. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



2022-2023 లో మకరరాశి ఫలితములు

ఆదాయం - 05	వ్యయం - 02	రాజ - 02	అవ - 04

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదముల యందు పుట్టినవారు "బో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

మకరరాశి వారికి ఈ సంవత్సరము అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా అభివృద్ధి, స్థిరత్వం కలుగుతుంది. ఈ రాస్యాధిపతియైనటువంటి శని బిందుప్రస్తార అష్టకవర్గులో ఐదు బిందువులు కలిగి బలంగా ఉన్నాడు. సర్వాష్టకవర్గును కూడా పరిశీలించడం జరిగింది. సంవత్సర ప్రథమార్ధంలో ఆర్థికస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ద్వితీయార్ధంలో ఆర్థికస్థితి చాలా బాగుంటుంది. ముఖ్యమైన రెండు కార్యక్రమాలు శనిభగవానుని అనుకూలత వల్ల పూర్తి అవుతాయి. అడ్డంకిగా మారినటువంటి కొన్ని ఇబ్బందికరమైన విషయాలు ఎదుర్కొవలసి ఉంటుంది. స్వయంకృతాపరాధాల వల్ల మీరు నష్టపోతారు. నష్టాన్ని పూరించుకోవడానికి కఠినమైన క్రమశిక్షణతో మిమ్ములను మీరు సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తారు. కొత్త మిత్రులు దూరం అవుతారు, పాతమిత్రులు దగ్గరవుతారు. రాజకీయ పరమైన విషయాలలో మీ జోక్యం అనివార్యం అవుతుంది. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మీ రాజకీయ రంగప్రవేశం ఉంటుంది. మీరు కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. మాహోన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులతో కలిసి పనిచేయాలనుకునే మీ ఆరాటం ఫలిస్తుంది. సమాజంలో ఉన్నతస్థానంలో ఉన్నవారికి మీ సలహాలు, సంప్రదింపులు అవసరమవుతాయి. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. మొండికి పడిన ఓ అధికారి ఎంతమంది ముఖ్యులు చెప్పినా, మీకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకపోవడం జరుగుతుంది. మీ పాలిట సైంధవుడిలా అడ్డుపడుతున్న ఆ అధికారికి స్థానచలనం సంభవిస్తుంది, దాంతో మీ సమస్య తీరుతుంది. మీరు కోరుకున్న మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి శక్తి సామర్థ్యాలకు తగినటువంటి మంచి ఉద్యోగం లభిస్తుంది. విదేశాలలో చదువుకోవాలనే మీ ఆరాటం ఈ సంవత్సరం ఫలిస్తుంది. అంతేగాక విదేశాలలో ఉద్యోగం చేయటానికి అవకాశం కోసం ఎదురు చూస్తున్నవారికి అటువంటి అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యపరంగా చిన్నచిన్న చిక్కులు ఏర్పడతాయి. కుడి మోకాలికి సంబంధించి ఎలాంటి నొప్పులు రాకుండా జాగ్రత్తపడండి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. మిమ్ములను నిత్యం పొగిడే భజన బృందాలకు దూరంగా ఉండండి. మోసగాళ్ళ మాటలు విని ఆత్మీయులను దూరం చేసుకుంటారు. మీ కార్యక్రమాలన్నీ క్రమశిక్షణా యుతంగా, రహస్యంగా ముందుకు సాగుతాయి. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. విలువైన భూమిని కొనుగోలు చేస్తారు, కమర్షియల్ ఏరియాలో ఒక అపార్ట్‌మెంటు కొనుగోలు చేస్తారు. మీ కొనుగోళ్ళు అన్నీ గోప్యంగా ఉంటాయి. ఉద్యోగంలో బదిలీ వేటు తప్పక పోవచ్చు, అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల మీ బదిలీ ఆగిపోతుంది. విద్యాపరంగా అభివృద్ధి బాగుంటుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఓ ముఖ్యమైన వ్యక్తికి మీరు అంతరంగికులు కావడం వల్ల ఆ వ్యక్తి చేసే తప్పుడు పనులకు మీరే కారణం అని వైరివర్గం భావిస్తారు. అయితే వాస్తవ రూపంలో ఇది కొంత వరకు మాత్రమే నిజం. పోలీస్ స్టేషన్‌లు, కోర్టులు, తగాదాలు, వివాదాలు, మధ్యవర్తి పరిష్కారాలు ఇలాంటి సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో మీ బరువు బాధ్యతలు పెరుగుతాయి, కష్టపడి పనిచేస్తారు. మంచి ప్రయోజనాలు పొందుతారు. శుభకార్యాల విషయంలో మీ అంచనాలు నిజమవుతాయి. వివాహాదిశుభకార్యాలు నిర్విఘ్నంగా జరుగుతాయి. కర్ణుడు ప్రయోగించిన నాగాస్త్రం తృటిలో తప్పిపోయినట్లుగా పునర్వివాహ సంబంధమైన వివాహయత్నాలు తృటిలో తప్పిపోతాయి. కుటుంబంలో ఐకమత్యం సాధించడానికి మీరు చేసే ప్రయత్నాలు విఫలమవుతాయి. కొంతమంది వ్యక్తులలో మార్పు రాదని ఆలస్యంగా గ్రహిస్తారు. మీ కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాలను మీరు నిరోధించలేక పోతారు. కొంతమంది వాటికి భయపడి విధిలేని పరిస్థితిలో అన్యాయాలను ఆమోదిస్తారు. ఏ దేవతకైనా, దేవునికైనా సుగంధసిద్ధగంధాక్షితలతో పూజించిన మంచి ఫలితాలు పొందుతారు. ధనం ఒక్కటే శాశ్వతమని భావించిన వ్యక్తులకు మీ ధర్మసూత్రాలు నచ్చవు. నూతన వాహనయోగం, గృహయోగం కలిసివస్తాయి. కోల్పోయినటువంటి వాటిని తిరిగి పొందగలుగుతారు. ప్రజలలో మీ పేరును, ప్రతిభను రుజువు చేసుకుంటారు. "సమాజం" అనే చక్కని పదము అన్యోన్యతకు, ఆప్యాయతలకు పెట్టింది పేరుగా ఈ దేశంలో వర్ధిల్లింది. సమాజంలోని వ్యక్తుల పరస్పర సహాయ సహకారాల వల్ల ఎంతోమంది విద్యావంతులయ్యారు, ఉద్యోగస్తులయ్యారు. ఒకరి బాధను అందరూ పంచుకునేవారు, ఓదార్పు అందరికీ కొండంత అండగా నిలిచేది. ఇటువంటి ఆరోగ్యకరమైన సమాజం నశించిపోయి, మనుషుల మధ్య ద్వేషాలు పెరిగిపోయి, అకారణమైన ఈర్ష్యాద్వేషాలు ప్రధానంగా నిలిచాయి. పక్కింట్లో చనిపోతే పలకరించ లేని పరిస్థితి ఏర్పడింది. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ధనం, కులమత వర్గాలు ఒక్కటే ప్రధానమైన ఆకర్షణగా నిలిచింది. చివరకు పనులు చేసుకోవటానికి బంధువులకు కూడా లంచం ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి సమాజంలో ఏ విధంగా నెగ్గుకు రాగలుగుతామనే ఆందోళన మీకు కలుగుతుంది. భగవంతుని దయ వలన గ్రహాల అనుగ్రహం వల్ల ఇలాంటి కుళ్ళు విషయాలను మీరు అధిగమిస్తారు, మీ స్థానాన్ని కాపాడుకుంటారు. సామాజిక పోకడలు మీపై ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని కొంత ప్రభావం చూపుతాయి. మీరు తీసుకున్న నిర్ణయాలపైన వాటి ప్రభావం ఉంటుంది. సమ్మెలు, బంద్‌లు, ఉద్యమాలు వాటివల్ల కొన్ని సందర్భాలలో లాభపడతారు, కొన్ని సందర్భాలలో నష్టపోతారు. కార్యాలయంలో మీకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తాయి. ఉన్నతాధికారులు మీకు స్వేచ్ఛను ఇస్తారు. దాని వలన దీర్ఘకాలికంగా అన్యాయానికి గురవుతున్నవారికి మీ వల్ల న్యాయం జరుగుతుంది. అదేవిధంగా మీ ఉత్తర్వులు వివాదాస్పద

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మవుతాయి. కొందరు కోర్టుకు ఎక్కుతారు. ఇందులో మీకు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవు గనుక నిశ్చింతగా ఉంటారు. సివిల్ సర్వీసులకు ఎంపిక అవుతారు. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలు, సేవాసంస్థలు పురోగమనంలో ఉంటాయి. ఆధ్యాత్మిక రంగంలో ఉన్నవారికి మంచి పేరు ప్రతిష్ఠలు, ధనం లభిస్తాయి. మీ పాండిత్యానికి, కృషికి అన్ని విధాలుగా తగిన గుర్తింపు లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్ధంలో కొన్ని మంచి పనుల నిర్వహణకు, కుటుంబ భవిష్యత్తుకు విశేషంగా ధనాన్ని ఖర్చుచేస్తారు. కొన్ని వ్యాపార వ్యవహారాలకు సంబంధించి మీరు తీసుకునే నిర్ణయాలు ఆలస్యం కావడం వల్ల అనుకున్న ప్రయోజనాలు సాధించలేరు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు వెనువెంటనే అమలు చేయాలని నిర్ణయం తీసుకుంటారు. పెట్టుబడులు పెట్టడానికి భయపడకూడదని నిర్ణయించుకుంటారు. ఇంట్లో వాళ్ళను సంతృప్తి పరచడానికి కొన్ని విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆపద సమయంలో చిన్ననాటి మిత్రుడు ఆదుకుంటాడు. గతించిపోయిన ఓ వ్యక్తి జ్ఞాపకాలు విశేషంగా బాధిస్తాయి. బాధలు పంచుకోవడానికి వ్యక్తులు కరువు అవుతారు, బయటి వ్యక్తులకు మీ భావాలు అర్థమవుతాయి. కుటుంబం పట్ల మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలు వస్తాయి, నూతన వ్యక్తులను కలుపుకుని చేసే పనులు, వ్యాపార వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక ప్రయోజనాలు క్రమంగా వృద్ధిచెందుతాయి. మీ గుడ్‌విల్‌ను కాపాడుకోవడానికి నిరంతరం శ్రమించాల్సి వస్తుంది. నిర్మాణసంబంధమైన విషయాలలో లోపాలు కనిపెడతారు. అధికమొత్తంలో ధనం ఖర్చయినా మీ భాగస్వాములు ఎందుకు లెక్కలు చూపడం లేదో మీకు అర్థమవుతుంది. మీ వ్యక్తిగత విషయాలను ఆసరాగా తీసుకుని మీకు అన్నివిధాలా నష్టం తెస్తున్నారని గ్రహిస్తారు. భాగస్వాములతో విడిపోవాలని నిర్ణయించుకుంటారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. మీ అసమర్థతను మీ కుటుంబసభ్యులు ఎత్తి చూపుతారు, మీ నిర్ణయాలు, ముక్కుసూటితనం, తెలివితేటలు వ్యాపారం వరకే పరిమితంగా పనిచేస్తాయి. లౌకిక విషయాలలో కుటుంబ విషయాలలో మీ పద్ధతులు పనిచేయవు. "మేధావులు ఇతరుల సమస్యలను పరిష్కరించినంత తేలికగా సొంత విషయాలను పరిష్కరించుకోలేరని తెలుస్తుంది". ఈ విషయాన్ని మీరు బాగా గుర్తుపెట్టుకుంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మీ వాళ్ళు చేసేపనులను మీరే అడ్డుకుంటారు. సమన్వయంతో వ్యవహరించాలని నిర్ణయించుకుంటారు. రాజకీయంగా దూకుడు నిర్ణయాలు తీసుకోకుండా ఆచితూచి వ్యవహరిస్తారు. ప్రభుత్వ సంబంధమైన గౌరవ అవార్డులు లభిస్తాయి. మీ ఎదుగుదల, అభివృద్ధి కొంతమందికి ఇబ్బందిగా మారుతుంది. మీ మీద ద్వేషం పెరుగుతుంది, అసూయాగ్రస్తులైన వారితో, మీ వైరివర్గంతో మీ సన్నిహితులు, స్నేహితులు చేరిపోవడం మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. కొందరి విషయంలో ఉద్యోగపరంగా కొన్ని నూతన అవకాశాలు కలిసివచ్చినప్పటికీ ఆర్థికపరమైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం చేయటమా? మానటమా? అనే మీమాంశలో పడతారు. వాలెంటరీ రిటైర్మెంట్ ఆలోచనలు వస్తాయి, కేవలం మాటలు చెప్పి పబ్బం గడుపుకునే వ్యక్తులవల్ల మీకు ఉపయోగంలేదని గ్రహిస్తారు. మధ్యవర్తి పంచాయితీలు, సివిల్, క్రిమినల్ కోర్టులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉంటాయి. కొండంత అండగా ఉంటారని భావించిన వ్యక్తులు అడ్రస్ లేకుండా పోతారు. న్యాయరంగంలోని వారికి, వైద్యరంగంలోని వారికి, ఆయుర్వేద వైద్యులకు, హోమియోపతి వైద్యులకు, హెర్బల్ వ్యాపారులకు, ఎగుమతి, దిగుమతి, వ్యాపారస్థులకు, ఆహార సంబంధమైన వ్యాపారాలకు ఈ సంవత్సరం శ్రమకు తగిన ఫలితాలు లభిస్తాయి. రహస్యంగా స్థిరాస్థులు కొనుగోలు చేస్తారు. గుర్తింపులేదని మీరు పడిన బాధకు ఉపశమనం లభిస్తుంది, గుర్తింపు లభిస్తుంది. కంటికి సంబంధించి సైటు పెరిగే అవకాశం ఉంది. కేశ సంరక్షణ (జుట్టు) విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. కార్యాలయానికి సంబంధించిన కొన్ని విషయాలు అబద్ధాల కల్పనతోటి మీడియా ద్వారా వెల్లడవుతాయి. ఇవి పాత శత్రువులు చేసిన పనే అని గ్రహిస్తారు. కార్యాలయ ప్రతిష్టకు ఎలాంటి భంగం కలగకుండా మీరు నిలువరించ గలుగుతారు. గతంలో మీ వల్ల ప్రయోజనం పొంది రాజకీయంగా ఉన్నతస్థానాలు పొందిన వ్యక్తులు తిరిగి మీ సహాయసహకారాలు అర్థిస్తారు. ఇటువంటి రాజకీయ నక్కలను ప్రోత్సాహించ కూడదని కఠినంగా నిర్ణయం తీసుకుంటారు. ప్రజలలో మీకున్న పలుకుబడి చాలా మందికి తెలిసి వస్తుంది. సంవత్సర ద్వితీయార్ధంలో బంధువులతో బంధుత్వం కలుపుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ సంబంధమైన పైరవీలు ఫలిస్తాయి. ఊహించనటు వంటి మంచి పరిణామాలు వృత్తిఉద్యోగాలలో చోటు చేసుకుంటాయి. కొంత ధనాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్స్ రూపంలో దాస్తారు, ఆ ధనం మీరు అనుకున్న వ్యక్తులకు ఉపయోగపడాలని ఆశించి ఆ విధంగా చేస్తారు. బలవంతులైన ప్రత్యర్థుల బలహీనతలకు సంబంధించిన ఆధారాలు మీకు సాక్ష్యాలతో సహా దొరుకుతాయి, వాటిని మీరు సమయానుకూలంగా ఉపయోగించుకుంటారు. పునర్వివాహాల విషయంలో ఇతరులకు మీరు చేసే సహాయం ఫలిస్తుంది, మానసిక సంతోషం కలుగుతుంది. కుటుంబంలో అశాంతికి కారణమైన వ్యక్తులను గుర్తించి కూడా మీరు ఏమీ చేయలేరు. మీకులేని ఉద్దేశ్యాలను మీకు ఆపాదించి రక్త సంబంధీకులకు, సన్నిహితులకు అందరికీ దూరం చేయాలని మీ శత్రుకూటమి విశేష ప్రయత్నాలు చేస్తుంది. ఈ సందర్భంగా ఓ పెద్దమనిషి మీకు అండగా నిలుస్తాడు, ఎలాంటి దుష్పరిణామాలు కలగకుండా చేయగలుగుతాడు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. రాళ్ళు, రత్నాలు వంటి ఆధ్యాత్మిక సామాగ్రి కొని మోసపోతారు. జీవిత భాగస్వామి విషయంలో ఎంతో ఉదారంగా వ్యవహరిస్తారు, గతంలో ఏర్పడిన స్పర్థలు మరచిపోయి మంచి భర్తగా వ్యవహరిస్తారు. ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తిగా, స్పష్టంగా అభిప్రాయాలు చెప్పే వ్యక్తిగా ఓ మంచి పేరును సంపాదిస్తారు. వస్తు భద్రత పట్ల, ఇన్సురెన్స్ పట్ల జాగ్రత్త వహించండి. గ్రహ ప్రభావం వల్ల అన్య స్త్రీల గురించి ఆలోచనలు ఎక్కువ అవుతాయి, పరిచయాలు కూడా పెరుగుతాయి. ఈ విషయాలను ఆలోచనల వరకే పరిమితం చేస్తే మంచిది. పరిచయాలను తగ్గించుకోవడానికి, తెగతెంపులు చేసుకోవడానికి ప్రయత్నించండి. ఇంట్లో శుభకార్యాల పట్ల దృష్టి సారిస్తారు, బాధ్యతాయుతంగా వాటిని పూర్తిచేయగలుగుతారు. వంశ పారంపర్యంగా రావాల్సిన ఆస్తులు కొంత వివాదాస్పదం అవుతాయి. సంతానం లేనివారికి సంవత్సర ద్వితీయార్ధంలో సంతానం కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయాలి. పునర్వివాహం చేసుకునేవారికి కాలం అనుకూలంగా లేదు, చేతిదాకా వచ్చిన సంబంధాలు చేజారిపోతాయి. ఇలాంటి సంఘటనలు నైరాశ్యానికి, కోపానికి, వేదాంతానికి, నిర్లిప్తతకు దారితీస్తాయి. మిత్రుల ప్రోత్సాహం వల్ల మీకు ఇష్టంలేని చిన్న చిన్న వ్యాపారాలు చేసి కొద్దిగా నష్టపోతారు. సంవత్సర ద్వితీయార్ధంలో గ్రీన్ కార్డు లభిస్తుంది. హెచ్ -1బి వీసా కోసం ప్రయత్నించేవారికి హెచ్-1బి

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వీసా లభిస్తుంది. "వెనుదిరిగిన కెరటం ఉవ్వెత్తున ఎగిసి పడినట్లు" వెనకడుగు వేస్తారని భావించిన మీ శత్రువర్గంపై విరుచుకుపడతారు. కాలం అండగా నిలిస్తే ఏమైనా చేయవచ్చుననేది వారికి రుచి చూపిస్తారు. ఆకస్మికంగా పునర్వివాహ సంబంధమైన విషయాలు కుదురుతాయి, మంచి సంబంధం కుదురుతుంది. తుఫానుకు ముందు ప్రశాంతతను చూసి సంతోషపడ్డ వైరివర్గానికి తగిన గుణపాఠం చెబుతారు. అందరినీ ఏకం చేయటంలో విజయం సాధిస్తారు. సంగీత, సాహిత్య కళారంగాలలో రాణిస్తారు. బహిరంగ సభలు, బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేసేటప్పుడు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోండి. అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు సృష్టిస్తున్న ఓ స్త్రీ కాలం చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ఏలినాటి శని నడుస్తుంది, కావున ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించండి, ఒకటిన్నర కేజీల నల్లనువ్వులు దానంగా ఇవ్వండి, కాలభైరవ రూపును మెడలో ధరించండి. పదకొండు మంగళవారాలపాటు శ్రీ ఆంజనేయస్వామి వారికి ఆకుపూజ చేయించి, వడమాల సమర్పించండి. అనుకూలమైన శనిగ్రహ ప్రభావం వల్ల ఆకస్మిక ధనప్రాప్తి, స్థిరాస్థుల పురోగాభివృద్ధి జరుగుతుంది. ఎంత సాధించినా, ఏమి చేసినా ఇంట్లో రాజకీయాలకు తెరపడదు. ఇంట్లో వాళ్ళే తప్పుడు లెక్కలు, దొంగ లెక్కలు చూపిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి? తల్లి, చెల్లి, భార్యా మధ్య సమస్యలు ఎలా పరిష్కరించాలి? ఎవరి తరపు మాట్లాడాలి? ఏమని తీర్పు ఇవ్వాలి? ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించక మీరు మనోవేదనకు గురవుతారు. ఎవరికీ సర్దుకుపోయే మనస్తత్వం ఉండదు. అన్ని విషయాలలో మీరే సర్దుకుపోవాలి, సమాధానం చెప్పుకోవాలి. ప్రతిష్టాత్మకమైన విద్యా సంబంధమైన, ఉద్యోగ సంబంధమైన పోటీ పరీక్షలలో నెగ్గుతారు. ఐ.ఐ.టి, సి.ఏ., ఎంసెట్ పరీక్షలలో కూడా రాణిస్తారు. అతీంద్రియ శక్తులు ఉన్నాయని భ్రాంతిపడి, భయపడుతున్న కొందరు వ్యక్తులను మార్చడానికి మీ శాయశక్తులా ప్రయత్నిస్తారు. ఐశ్వర్యానాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. గృహనిర్మాణ సామాగ్రి వ్యాపారం చేసేవారికి, ఎలక్ట్రానిక్స్, స్టేషనరీ వ్యాపారులకు అనుకూల కాలం. జూద సంబంధమైన ఏ విషయంలోనూ చేయి పెట్టవద్దు. పరిచయాలను ఉపయోగించుకుని అన్ని విధాలుగా ఈ సంవత్సరం లాభపడతారు. చేతలు ఎక్కువగా ఉంటాయి, మాటలు తక్కువగా ఉంటాయి. ఇష్టం లేకపోయినా నలుగురి బాటలోనే మీరూ పయనిస్తారు. ఈ పయనంలో అందరికంటే మీరే అధికంగా లాభపడతారు. సాంకేతిక కారణాలవల్ల కొత్తగా కొన్ని ఋణాలను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది, అభివృద్ధి చెందే వాటిలో ఆ డబ్బులు పెట్టుబడిగా పెడతారు. దూరప్రాంతంలో ఉన్న మీ సన్నిహితవర్గం ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తారు. సుగంధ ద్రవ్యాల వ్యాపారాలు, హోల్‌సేల్ మార్కెటింగ్, రిటైల్ మార్కెటింగ్, తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, ఆటోమొబైల్స్, నిర్మాణరంగం, ట్రావెల్స్ మొదలైన వ్యాపారాలలో ఉన్నవారికి కాలం అనుకూలంగా వుంది. చెల్లింపులు, రాబడులు కొంతకాలం సరిసమానంగా ఉంటాయి. ఫ్యాషన్ డిజైన్ రంగంలో ఉన్నవారికి అనుకూలమైన కాలం. స్నేహితులతోటి పోటి ఏర్పడుతుంది. మాటకు మాట చిలికి చిలికి గాలివాన అవుతుంది. ఇది మీరు ఊహించని పరిణామం. కనుక సాధ్యమైనంతవరకు సామరస్యంగా నడుచుకోండి. విదేశాలలో మీరు కోరుకున్న పురోగాభివృద్ధి మీరు ఆశించిన వారివల్ల నెరవేరదు, మీ స్వయంకృషితోనే అది సాధ్యపడుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో విదేశీ విషయాలపై దృష్టి సారించడం చెప్పదగిన సూచన. సంతానం వారి వారి వృత్తి, ఉద్యోగాల పరంగా అభివృద్ధి సాధిస్తారు (కొంతమంది విషయంలో). ప్రతిష్టాత్మకమైన కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి. మీలో కొన్ని బలహీనతలు చోటు చేసుకుంటాయి. దురభ్యాసాలవైపు మనస్సు పోతుంది. సుఖంగా ఉన్న జీవితాన్ని మీకు మీరుగా ఇబ్బందుల పాలు చేసుకుని మీ స్థాయిని మీరే తగ్గించుకుంటారు. అనవసరమైన కొనుగోళ్ళు చేస్తారు. ధనాన్ని దుర్వినియోగం చేస్తారు. కొన్ని సందర్భాలలో తాత్కాలికంగా భయానికి, భ్రాంతికి లోనవుతారు. ఒక విందులో జరిగిన సంభాషణలలో అపశ్రుతులు చోటు చేసుకుంటాయి, దాని వలన మీలో పరివర్తన కలుగుతుంది. ఆహార నియమాలు పాటిస్తారు. క్రమశిక్షణా యుతంగా ఉంటారు. మీరు చేసిన తప్పులను తెలుసుకుంటారు స్వయంకృతాపరాధాలు మళ్ళీ దొర్లకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తారు. మీలో వచ్చిన మార్పు ఇంట్లోవారి ఆనందానికి కారణం అవుతుంది. ప్రతిరోజూ నుదుటన నాగసింధూరం ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. ఉపయోగంలేని అంశాలు ప్రక్కన పెడతారు, మానసిక వత్తిడి నుండి బయటపడతారు. ముఖ్యమైన పోటీ పరీక్షల ఫలితాలు కొన్ని సాంకేతిక కారణాలవల్ల పెండింగ్‌లో ఉండటం మీ అసహనికి కారణమవుతుంది. తల్లిదండ్రులను, వృద్ధులను ఏ లోటూ లేకుండా బాగా చూసుకుంటారు. కొద్దికాలం పిల్లలను వదిలిపెట్టి ఉండటం మానసిక వేదనకు కారణం అవుతుంది. స్థిరాస్థుల అభివృద్ధికి బాల్య మిత్రులతో కలిసి ఒక యూనిట్ ఏర్పరచుకుంటారు. వ్యాపారంలో స్త్రీల భాగస్వామ్యం, ఈ జీవితభాగస్వామి భాగస్వామ్యం కలిసివస్తుంది. జీవితంలో ఏదో కోల్పోయామన్న భావన, వైరాగ్యం, గతస్మృతులు మీ మనోవేదనకు కారణం అవుతాయి, అన్నీ ఉండి అనుభవించలేకపోతున్నామనే భావన మీ మనస్సుని కలవరపరుస్తుంది. పుష్కలంగా డబ్బు లేకపోయినా గతంలోనే బాగుందనే భావన పదేపదే అనిపిస్తుంది. కర్కశం అనే కాలానికి అందరూ ఒక్కటే అన్న భావన మీకు మింగుడు పడదు. గతం అనే సముద్రంలో పడిపోయిన ఆత్మీయుల గురించి ఇంకా బాధపడటం మీ మానసిక బలహీనతలను సూచిస్తుంది. మీ ముందు ఉన్న బాధ్యతలను, కఠినమైన సవాళ్ళను యాంత్రికంగా, సమర్థవంతంగా ఎదుర్కొంటారు. దొంగ స్వామీజీల వల్ల కుటుంబం అంతా నష్టపోయే అవకాశం ఉంది. దైవాంశసంభూతులమని చెప్పుకునే వారి రాక్షస స్వరూపం మీకు తెలుస్తుంది. మారుతున్న రాజకీయ, సామాజిక పరిస్థితులు, వాతావరణ పరిస్థితులు, కుల, మత,వర్గ, ప్రాంతీయ విద్వేషాలు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ మీమీద ప్రభావం చూపుతాయి. ఎరుపు, పసుపు వత్తులతో, అష్టమూలికా తైలంతో అమ్మవారికి దీపారాధన చేయండి. బంగారం, వెండి రాగి మొదలైన లోహపు వ్యాపారులకు కాలం అనుకూలంగా లేదు. ఇనుము, స్టీలు మొదలైన వ్యాపారులకు కాలం అనుకూలంగా ఉంది. బలమైన, నమ్మకమైన అనుచర గణం మీకు అన్ని విషయాలలో అండదండగా ఉంటారు. వారికోసం మీరు ఖర్చుపెట్టిన దానికన్నా నాలుగింతలు లాభపడతారు. దూరప్రాంతంలో ఉన్న మీ ఆత్మీయులు, బిడ్డలు పంపిన ధనాన్ని అనుకూలమైన రంగాలలో పెట్టుబడిగా పెడతారు. ఈ విషయంలో చాలా మంది నష్టపోయినా మీరు నష్టపోరు. శుక్ర మౌఢ్యమి వచ్చినపుడు, సూర్యగ్రహణాలు, చంద్రగ్రహణాలు వచ్చినపుడు జాగ్రత్తలు తీసుకోవాలి, నవగ్రహ వత్తులతో దీపారాధన చేయాలి. గ్రహణాలు వచ్చినపుడు 27 రోజులలోపు శివాలయంలో సర్పసూక్త సహిత మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించాలి, శివాలయంలోని పూజారికి వస్త్రాలు సమర్పించాలి. కళాసాహిత్య రంగాలలో, సాంస్కృతిక రంగాలలో మీ ప్రతిభకు ఉద్యోగం వస్తుంది. ఈ పోటీ ప్రపంచంలో ప్రతిదానికి ప్రత్యామ్నాయం ఉందని గ్రహిస్తారు. ఈ భావమే మీ ఎదుగుదలకు కారణం అవుతుంది. అనుకూలమైన శని గ్రహ ప్రభావం వల్ల ఉద్యోగంలో మీకు ఎదురులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇక్కడే మీరు జాగ్రత్త

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వహించాలి. ఒదిగి ఉంటేనే మంచి ఫలితాలు దరికిచేరతాయన్న విషయాన్ని మీరు గమనించాలి. వద్దించేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్నా ఫరవాలేదు, కానీ విస్తరి ఉండాలనే విషయం గమనికలోకి తీసుకోండి. విస్తరి లేకపోతే నేలమీద ఎవరూ వడ్డించలేరు. తప్పులను వెనువెంటనే సరిదిద్దుకోవడం భగవంతుడు మీకు ఇచ్చిన విద్య. మీ వల్ల జరిగిన తప్పిదాలను రాత్రికిరాత్రే మీరు సవరించుకుంటారు. కార్యాలయంలో తిరిగి ఐకమత్యం సాధిస్తారు. పురాతన చరిత్రను తెలుసుకోవడానికి మక్కువ చూపిస్తారు. శుభకార్య సంబంధమైన విషయాలలో మీ మాటే చెల్లుబాటు అయ్యే విధంగా పరిస్థితులు ఉంటాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. డాక్టర్లు, లాయర్లు, చార్టెడ్ అకౌంటెంట్లకు కాలం అనుకూలంగా ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో డబ్బు రాదు, ఆశించని దానిలోనే డబ్బు అధికంగా వస్తుంది. కమర్షియల్ ట్యాక్స్, ఇన్‌కంట్యాక్స్, మున్సిపల్ ట్యాక్స్ అధికారుల వల్ల, ఎసిబి అధికారులవల్ల, విజిలెన్స్ అధికారుల వల్ల ఇబ్బందులు రావచ్చు, జాగ్రత్త వహించండి. ఇలాంటి ఇబ్బందులు కొండలాగా వచ్చినా మబ్బులాగా తొలగిపోతాయి. మీ మీద పెద్దగా ప్రభావం చూపలేవు. అయితే ఇదొక గుణపాఠంగా తీసుకుని ఎవరు మీ మీద ఈ అస్త్రాన్ని ప్రయోగించారో తెలుసుకుంటారు. తగిన సమయంలో వారికి జీవితంలో మరచిపోలేని విధంగా గుణపాఠం చెబుతారు. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని, పరిమళగంధాన్ని ఉపయోగించండి. జనసామాన్యంలో సాధారణమైన వ్యక్తులను కూడదీసి సమిష్టిగా మహోన్నతమైన విజయాన్ని సాధిస్తారు. ఇది సమాజానికి, పేదవారికి, శ్రామిక కర్షక, కార్మికవర్గాలకు, చేతివృత్తి, పనివారికి, సన్నకారు రైతులకు మంచి ఉదాహరణగా ఉపయోగడుతుంది, స్ఫూర్తినిస్తుంది. మీ వర్గం ఐకమత్యం దెబ్బతీసే ప్రయత్నాలు నెరవేరవు. యూనియన్స్‌ను సమర్థవంతంగా నడుపగలుగుతారు. మీమీద అందరూ నమ్మకం కలిగి ఉంటారు. కీలకమైనటువంటి బాధ్యతలను విజయవంతంగా నిర్వహించామన్న సంతృప్తి కలుగుతుంది. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా, వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్ధంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్ధంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, మహాపాశుపత కంకణం ధరించాలి. గురుబలం బాగుంది. పెట్టుబడిపెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు. ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు దూరంగా ఉండండి. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. కరోనా వల్ల అప్పుల పాలైన పరిస్థితిని మెరుగుపరుచుకుంటారు. కరోనా వల్ల ఎదురైన చేదు అనుభవాలను గాడిలో పెట్టే ప్రయత్నాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. వివాహాది శుభకార్యాలు కలిసివస్తాయి. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం : -

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. విద్యా, విదేశీవ్యవహారాలు లాభిస్తాయి. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభసాటిగా నడుస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే బ్యూటీపార్లర్లు, విద్యాసంస్థలు, సామాజిక సేవాసంస్థలు, హాస్పటల్స్ బాగా నడుస్తాయి. మంచి పేరు వస్తుంది. మొండికి పడిన సంతానాన్ని ఓ దారిలో పెట్టడానికి శ్రమిస్తారు. పొదుపు చేసిన ధనం అక్కరకు వస్తుంది. స్వగృహయోగం కలుగుతుంది. విలువైన, ఆభరణాలు, వస్తువులు, వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. అవివాహితులైన వారికి వివాహకాలం, పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. అలంకార సామాగ్రి అమ్మేవారికి, చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారికి సానుకూలంగా ఉంది. కొంతమందికి జీవితభాగస్వామితో విభేదాలు వస్తాయి. కొంతమంది చట్టపరంగా విడిపోయే పరిస్థితి గోచరిస్తుంది. పుట్టింటి యోగక్షేమాలు ఎలా ఉన్నాయో విచారించడం పెద్ద నేరంగా పరిగణించబడుతుంది. మీరు ఫోన్లలో, సెల్‌ఫోన్లలో ఏమేమి మాట్లాడుతున్నారో తెలుసుకోవాలని మీ ఇంట్లో వారే పరిశోధిస్తారు. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగం సాధిస్తారు. చాలా మంది దృష్టి మీ సంపాదన మీదే ఉంటుంది. విదేశాలలో చదువుకునే అవకాశాలు కలిసివస్తాయి. అవివాహితులైన వారికి వివాహం కుదురుతుంది. మంచి సంబంధం వస్తుంది. సంతానంలేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. రాజకీయరంగంలోని వారికి పదవులు లభిస్తాయి. అనేకమందికి సలహాలు ఇచ్చి మేధావిగా, మంచి స్నేహితురాలిగా పేరుతెచ్చుకున్న మీరు స్వంత విషయాలలో నిర్ణయాలు తీసుకోవడానికి కంగారపడతారు. కొంతమంది జీవితంలో మొట్టమొదటిసారిగా ఓ వ్యక్తి చేతిలో మోసపోవడం జరుగుతుంది. ఏలినాటి శని నడుస్తుంది కావున కాలభైరవ రూపును మెడలో ధరించండి, అఘోరపాశుపత హోమం చేయాలి. శనిగ్రహం దగ్గర నలుపు వత్తులతో దీపారాధన చేయండి. సామాజిక సేవాకార్యక్రమాలలో మంచిపేరు లభిస్తుంది. క్రీడా సాంస్కృతిక రంగాలలో మంచి ప్రతిభ లభిస్తుంది. ఇతరుల ఈర్ష్యాద్వేషాలను లెక్కచేయకపోవడమే మీ గొప్పతనం సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సాయం అందిస్తారు. కార్యాలయంలో మీరు చేసే పని నలుగురికి ఆదర్శవంతమవుతుంది. అది కొంతమంది అసూయకు కారణమవుతుంది. చిన్ననాటి స్నేహితులకు సహాయం చేయలేక పోయామన్న బాధ కలుగుతుంది. దూరప్రాంత విద్యావిషయాలు ఫలిస్తాయి. చదువుకు సంబంధించిన బ్యాంకు ఋణాలు లభిస్తాయి. పెద్దలమీద గౌరవంతో కొన్ని నిర్ణయాలు వెనక్కి తీసుకుంటారు. బంధువులతో వున్న భేదాభిప్రాయాలు, ఉన్న ఇబ్బందులు బయటకి రాకుండా జాగ్రత్తపడతారు. ఆర్థికవ్యవహారాలు ఓ దారికివస్తాయి. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తి విలువ గొప్పగా పెరుగుతుంది. కొంతమంది విషయంలో ప్రేమ, పెళ్ళి వ్యవహారాలు వివాదాస్పదమవుతాయి. ప్రేమ వివాహాలు ముడిపడవు. జీవితభాగస్వామితో చాలా తక్కువ సమయంలోనే విభేదాలు వస్తాయి. అసూయగ్రస్తులైన తోటి స్త్రీల వల్ల ఇబ్బందిపడతారు. సుమంగళీ పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవతలకు అభిషేకం చేయండి. అత్యున్నతమైన ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఐ.టిమెడిసిన్ వంటి వాటికి ఎంపిక అవుతారు. టి.వి. సినిమారంగంలో ఉన్నవారికి నూతన అవకాశాలు కలిసివస్తాయి. పోలీసు ఉద్యోగాలకు సెలక్ట్ అవుతారు. తాత్కాలిక ఉద్యోగాలు చేసుకునే వారికి ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. జీవితంలో ఎదురయ్యే సంఘటనల ఆధారంగా అపార అనుభవాన్ని, మేధస్సును సొంతం చేసుకుంటారు. ఎక్కువగా వింటారు, అదే విధంగా మాట్లాడుతారు. మంచి మాటకారితనం ఉంటుంది. పక్కవాళ్ళ మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటారు. అనుకున్న వాటిని ఏదోరకంగా సాధిస్తారు. పట్టుదల, అంతర్గత

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ప్రతీకారవాంఛ, పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. రచనావ్యాసాంగాలు, పుస్తక రచన, పరిశోధన, నటన, కళా సంబంధమైన వృత్తి, ఉద్యోగాలలో విశేషమైన నిపుణత కలిగి ఉంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. స్వంతవాళ్ళు స్థాయి మరిచి ప్రవర్తించడం ఇతరుల ముందు తగాదాలు, నోరు పారేసుకోవడం వంటి పనులు ఇబ్బంది కలిగించవచ్చు. కాంట్రాక్టులు దక్కుతాయి. నాగబంధం అనే కుంకుమతో దేవతలందరికీ కుంకుమ పూజ చేయండి, ఇది అత్యున్నతమైన కుంకుమ. వృద్ధులైన తల్లిదండ్రులను మీపై ఆధారపడిన వృద్ధులను ప్రేమగా చూడడం ధర్మమే అవుతుంది. కానీ మీ విషయంలో ఇది పెద్ద అపరాధంగా పరిగణింపబడుతుంది. ఆశ్చర్యం ! కలియుగ ధర్మానికి ఇది పరాకాష్ట, వివాహం చేసుకోవడంతోనే అన్ని రకాల బంధాలు తెగిపోతాయా ? స్వేచ్ఛ నశించి పోతుందా ? మొదలైన ప్రశ్నలకు అంతరాత్మకు, మనస్సు ఏ సమాధానం చెప్పలేదు. కుటుంబ విషయాలలో ప్రత్యేకశ్రద్ధ వహిస్తారు. సంతానానికి సంబంధించి ఒకరి ప్రవర్తన ఇబ్బందికరంగా మారుతుంది. క్రమశిక్షణ లోపిస్తుంది. సక్రమమైన మార్గంలో నడిపించడానికి మీరు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. అతి గారాబం చెడు తెచ్చిపెడ్తుందని భావిస్తారు. ఈ సందర్భంగా జీవితభాగస్వామితో వాగ్వివాదాలు ఏర్పడతాయి. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. కుటుంబ ప్రతిష్ఠ దెబ్బతిన కుండా లౌక్యంగా వ్యవహరిస్తారు. బంధువులలో వచ్చిన ఓ సంబంధాన్ని తిరస్కరిస్తారు. మీకు అనుకూలమైన సంబంధం కుదురుతుంది. ఇది మా మానసిక ఉత్సాహానికి కారణమవు తుంది. పునర్వివాహ సంబంధమైన విషయాలు ముడిపడతాయి. మంచి సంబంధం కుదురుతుంది. మోడువారిన జీవితం మళ్ళీ చిగురిస్తుంది. ఆర్థికస్థితి కూడా బాగుంటుంది. కప్పు సాంబ్రాణితో గృహంలోనూ,వ్యాపార ప్రదేశాలలోనూ ధూపంవేయండి. రాజకీయ అధికారం మీకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. మొత్తంమీద ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

లక్ష్మీ ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీ ప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి. ఆవుపేడ, సుమంగళి పసుపుతో తయారు చేస్తారు.

సుమంగళి పసుపు



ఇది స్వచ్ఛమైన పసుపు. దీన్ని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు. నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము.

ఆహార పదార్థాలలో ఉపయోగించరాదు.



2022-2023 లో కుంభరాశి ఫలితములు

ఆదాయం - 05	వ్యయం - 02	రాజ - 05	అవ - 04

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు కుంభరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

కుంభరాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి. ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ఆర్థికస్థితి మెరుగుపడుతుంది. ఈ రాస్యాధిపతియైన శని బిందుప్రస్తార అష్టకవర్గులో ఆరు బిందువులు కలిగి, విశేషమైనటువంటి బలం కలిగి ఉన్నాడు. ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేదు, ఆ కారణం చేత మీకు గురుబలం బాగుంది. సర్వాష్టకవర్గును కూడా పరిశీలించడం జరిగింది. నిర్మాణ సంబంధమైన వ్యవహారాల పనులు పూర్తవుతాయి. సమాజంలో గుడ్ విల్ పెరుగుతుంది. కుటుంబం కొరకు అధికంగా ధనం ఖర్చువుతుంది. ఏదోక ఖర్చు తగ్గించుకోవాలని మీరు ప్రయత్నించినా సఫలీకృతం కాలేరు. విచిత్రమైన విషయం ఏమిటంటే అవసరం వచ్చినప్పుడు డబ్బు ఏదోకరూపంలో వస్తుంది. అవసరం లేనప్పుడు డబ్బు ఏ విధంగానూ రాదు. కొన్ని పెళ్ళి సంబంధాలు దగ్గరివరకూ వచ్చి వెనక్కి వెళ్ళిపోతాయి. అనేక రకాలైన ఒడిదుడుకులు ఏర్పడతాయి. జ్యోతిష్కుల అభిప్రాయాలవల్ల కూడా కొన్ని సంబంధాలు దగ్గరగా వచ్చి తప్పిపోతాయి. ఆటుపోట్లు ఏర్పడినా చివరకు మంచి సంబంధం కుదురుతుంది. 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయండి, 8 శనివారాలపాటు నల్లవత్తులతో శనికి దీపారాధన చేయండి. ఒకటిన్నర కేజీల నల్లనువ్వులు దానంగా ఇవ్వండి. 11 మంగళవారాలపాటు శ్రీఆంజనేయస్వామి వారికి ఆకుపూజ చేయించి, వడమాల సమర్పించండి. కాలభైరవ రూపును మెడలో ధరించండి. ప్రతినిత్యం కాలభైరవాష్టకం పారాయణం చేయండి. "అఘోర పాశుపతహోమం" చేయించండి. ఆధ్యాత్మికరంగంలో కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. వ్యాపార విషయంలో మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మీరు తీసుకున్న నిర్ణయాలు ప్రతికూల ఫలితాలు ఇస్తాయి. సన్నిహితుల సలహాలు తీసుకోనందుకు మిమ్ములను మీరే నిందించుకుంటారు. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, నిర్లక్ష్యం పనికిరాదు. కాంట్రాక్టులు, లీజులు, లైసెన్సులు, సబ్ కాంట్రాక్టులు మొదలైనవి లాభిస్తాయి. వ్యాపార విస్తరణకు ప్రారంభంలో ఆటంకాలు ఎదురైనా వ్యాపారం వృద్ధి చెందుతుంది. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). సంతాన

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పురోగతి, కుటుంబ పురోగతి బాగుంటుంది. సామాజికంగా, రాజకీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల సంతాన విషయమై ఎక్కువ శ్రద్ద కనబరుస్తారు. వాళ్ళని క్రమశిక్షణలో పెట్టడానికి మీ శాయశక్తులా ప్రయత్నిస్తారు. సంతానం కోసం అధికంగా డబ్బు ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. ఇది వృధా ఖర్చులు కావు, సంతానానికి బంగారు బాట అవుతాయి. (ఇది కొంతమంది విషయంలోనే). వారసత్వంగా రావాల్సిన స్థిరచరాస్తులు మీకు దక్కుతాయి. కొన్ని సందర్భాలలో ఇంట్లో అప్రశాంత వాతావరణం, చిల్లర తగాదాలు ఏర్పడతాయి. మీ తగాదాల ప్రభావం పిల్లల మీద పడే అవకాశం ఉంది, అందువల్ల, కష్టమైనా, నిష్టురమైనా కోపానికి ఎక్కడా తావు ఇవ్వవద్దు. దూరప్రాంతాలలో ఉన్న మీ సన్నిహితవర్గానికి, రక్తసంబంధీకులకు మేలు చేస్తారు. వాళ్ళ డబ్బులతో వారి పేరుమీద ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసి, వాటి విలువ ఇక్కడ నాలుగింతలు చేస్తారు. ఒక్కరూపాయి కూడా ఆశించకుండా వాళ్ళ ఆస్థులను వారికి భద్రంగా అప్పగిస్తారు. మీ బంధువులలో మీ నిజాయితీ ప్రశంసించ బడుతుంది. కొన్ని సందర్భాలలో పరిస్థితులు కలిసి రాకపోతే మీ రూపాయి పోగొట్టుకుంటారు కానీ పక్కవాళ్ళ నెత్తిమీద చేయిపెట్టరు. ఈ రకమైన వ్యక్తిత్వం భవిష్యత్తులో మీకు లాభిస్తుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా, చిన్నచిన్న ఉద్యోగాలు చేసినా, పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. ఇది గురుబలానికి ఒక ఉదాహరణ. మగపిల్లల పెళ్ళిళ్ళ గురించి కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. కన్యాపాశుపత హోమం చేయించండి. ఆడపిల్లల విషయంలో వివాహ సంబంధమైన విషయాలు ఆలస్యమైతే భృగుపాశుపత హోమం చేయించండి. ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఆర్.ఎస్. మరియు గ్రూపు సర్వీసులకు ఎంపిక అవుతారు. రాజకీయరంగంలో ఉన్నవారికి రాజకీయపరమైన నిర్ణయాలు లాభిస్తాయి. కొంతమంది ముఖ్యమైన రాజకీయ నాయకులతో విభేదాలు ఏర్పడినా, మీదే పైచేయి అవుతుంది. సంతానం జీవితంలో స్థిరపడటం మానసిక సంతోషానికి కారణమవుతుంది. వంశవృద్ధి ఉంటుంది. వాళ్ళ కోసం మరింత ఉత్సాహంగా శ్రమిస్తారు. కొన్ని సామాజిక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. కొన్ని బాధ్యతలను మీరే తీసుకుంటారు. నిజాయితీతో కూడిన మీ సేవలు అందరిలో ప్రశంసించబడతాయి, ప్రభుత్వపరంగా అవార్డులు లభిస్తాయి. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ఆస్థుల విలువ పెరుగుతుంది, కుటుంబసభ్యుల అవసారాలు గమనించి, ఎంతో ధనాన్ని వెచ్చించి వాళ్ళకు కావాల్సినవన్నీ ఏర్పరుస్తారు. నూతనమైన గృహాన్ని కొనుగోలు చేస్తారు. వాహనాలు మార్పు చేస్తారు. ప్రతి విషయం మీ కనుసన్నల్లోనే జరుగుతుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు విస్తరణ చెందుతాయి, మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. ఈ సందర్భంగా ఒరిగిపోయిన ఓ జీవి జ్ఞాపకాలు పదేపదే గుర్తుకురావడం మీ మనోవేదనకు కారణమవుతాయి. భగవంతుని నిర్ణయాన్ని మీరు జీర్ణం చేసుకోలేరు. ఆధ్యాత్మిక భావాలు మీ ఆవేదనకు అడ్డుకట్ట వేయలేవు. ఇన్ని విజయాలు సాధించినా, సంఘంలో గొప్ప స్థాయి సాధించినా, అనేక విజయాలు అష్టైశ్వర్యాలు భగవంతుడు ఇచ్చినా, అవి చూసి సంతోషపడడానికి, అనుభవించడానికి నా హితుడు, సన్నిహితుడు, ప్రేమికుడు శాశ్వతంగా దూరం అయ్యాడన్న బాధ మిమ్ములను ఎంతగానో వేధిస్తుంది, ఇక చేసేది ఏమీ లేక వారి పేరుమీద కొన్ని ధర్మ కార్యక్రమాలు చేస్తారు (ఇది కొంతమంది విషయంలో మాత్రమే). మీరు ప్రేమించి, అభిమానించే వ్యక్తులు అభివృద్ధి చెందుతారు. కొన్ని కారణాల వల్ల మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థల వంటి వాటికి సేవాసంస్థల వంటి వాటికి కొన్ని సందర్భాలలో మంచి, కొన్ని సందర్భాలలో చెడు ప్రచారం జరుగుతుంది. అయితే సంస్థల గుడ్‌విల్ మాత్రం దెబ్బతినదు. ఏది ఏమైనా నరదృష్టి, మీ పట్ల వ్యతిరేకత, అపనిందలు, చెడు ప్రచారం చేసేవారు ఉంటారు. నిత్యం నాగసింధూరం ధరించండి. కీళ్ళనొప్పులు, ఇ.ఎన్.టి సమస్యలు ఇబ్బంది పెడతాయి. ప్రకృతివైద్యాల పట్ల, వనమూలికల పట్ల ఎక్కువ ఆకర్షితులవుతారు. అందుకు సంబంధించిన గ్రంథాలను ఆసక్తిగా పరిశీలిస్తారు. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్తదోషాలు నశిస్తాయి. పట్టువదలని విక్రమార్కుడిలాగా మూర్ఖులైనవారిని సరైన దారిలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇందు వలన సమయం, ధనం వృథా అవుతాయి. తరతమ భేదం పాటించకుండా కొంత మంది వ్యక్తులను, వాళ్ళ ఖర్మకు వారిని వదిలి వేయడమే చెప్పదగిన సూచన. ఎగుమతి దిగుమతి వ్యాపారాలు కలసి వస్తాయి, ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. స్నేహం అన్న మూడు అక్షరముల మెత్తని మాట, ఆప్యాయత, అనురాగాలకు దీర్ఘకాలిక జ్ఞాపికం అవుతుంది. స్నేహంలో ఉన్న నమ్మకమే నయవంచన, ఆశ్రిత పక్షపాతానికి కారణమై, నమ్మిన వాళ్ళను నట్టేట ముంచుతుంది. కనుక గుడ్డిగా ఎవరినీ నమ్మవద్దు. ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్త వహించండి. సాంస్కృతిక, క్రీడారంగాలలో మీ ప్రతిభా పాటవాలు గుర్తింపుకి నోచుకుంటాయి. ఎరోనాటికల్ ఇంజనీర్‌గా రాణిస్తారు. నీచ రాజకీయాలను అధిగమిస్తారు. కార్యాలయంలో సమర్థవంతంగా పనిచేస్తున్న మీరు మంచి కోసం కొన్ని సంస్కరణలు, మార్పులు చేస్తారు. సోమరిపోతులకు మీ ఉత్తర్వులు నచ్చవు. చట్టంలో ఉండే లొసుగులను ఉపయోగించుకుని మిమ్ములను ఇబ్బంది పెట్టే ఆలోచన చేస్తారు. చివరికి మీ నిజాయితీయే గెలుస్తుంది. సమాజంలో ఉన్నటువంటి ఇలాంటి అనారోగ్య పరిస్థితులు కుల, మత, వర్గ, ప్రాంతీయ ద్వేషాలు అగ్ని జ్వాలలుగా సమాజాన్ని ఆవరించడం మీకు భరించలేని అంశంగా మారుతుంది. కృషికి, సామర్థ్యానికి, ధర్మానికి కాని కాలం దాపురించిందని సమర్థించుకుంటారు. మనస్సులో భావాలు ఏ విధంగా ఉన్నా నలుగురు నడిచిన దారిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ అంతరాత్మసాక్షికి విరుద్ధంగా కొన్ని ముఖ్యమైన పత్రాల మీద సంతకాలు చేస్తారు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. జల సంబంధమైన, నూనె సంబంధమైన, ఖనిజ సంబంధమైన వ్యాపార వ్యవహారాలు మీకు లాభిస్తాయి. మీకు వచ్చిన లాభాలలో కొంత శాతం సామాజిక, ఆధ్యాత్మిక అవసరాల కోసం ఖర్చుపెడతారు. మీ దగ్గర లంచాలు తీసుకున్న వాళ్ళు అవినీతి గురించి మాట్లాడటం మీకు చెప్పరాని ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అవినీతి గురించి మాట్లాడడానికి అవినీతి పరులకే ఎక్కువ హక్కు ఉందని మీరు భావిస్తారు. చాలా సందర్భాలలో సమస్యల నుండి తప్పించుకోవడానికి అవకాశమున్నా ఆ విధంగా చేయక సమస్యలను, బాధ్యతలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. నైతిక ధర్మానికి ప్రాతిపదికగా నిలుస్తారు. పాల ఉత్పత్తులు, తత్సంబంధిత వ్యాపారాలు చేసేవారికి కాలం అనుకూలంగా ఉంది. వ్యాపారాన్ని మరింత విస్తృతం చేస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో సీటు లభిస్తుంది. అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసిస్తారు. మందుల వ్యాపారం, మద్యం వ్యాపారం తక్కువ ఖరీదు కలిగిన గృహముల

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వ్యాపారాలు లాభిస్తాయి. అయితే సగానికి పైగా లాభాలు పెట్టుబడుల రూపంలో చూసుకోవాల్సి ఉంటుంది. ఏది ఏమైనా ఈ మాత్రం లాభపడటం మంచిదని సంతోషిస్తారు. అనవసరమైన ఆలోచనలు చేసి మనస్సు చెడగొట్టుకోరు, అత్యాశకు దూరంగా ఉంటారు. తెలియని విషయాలు తెలుసుకోవడానికి అన్యభాషలు నేర్చుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. ప్రతిరోజు నుదుటన యజ్ఞభస్మం ధరించండి. చెప్పదగినటువంటి సూచన. ఈ సంవత్సరం చిరకాల వాంఛ నెరవేరుతుంది. కొంత మంది దంపతుల విషయంలో చట్టరీత్యా శాశ్వతంగా విడిపోవడం జరుగుతుంది. కుటుంబ సంబంధమైన కలహాలు, భార్య వేధింపులు, కోర్టులు, పోలీస్‌స్టేషన్లు మొదలైన వ్యవహారాలన్నింటికీ తెరపడుతుంది, తాత్కాలిక ప్రశాంతత లభిస్తుంది. కోరితెచ్చుకున్న కోడలు ఊహించనటువంటి సమస్యలను సృష్టిస్తుంది. సమాజంలో వివిధ రంగాలలో పేరుప్రతిష్ఠలు కలిగిన వ్యక్తులకు సన్మాన సత్కారాలు చేసి మీ ప్రజాసంబంధాలను మరింతగా అభివృద్ధి చేసుకుంటారు. మీరు ఏ విషయం చెప్పినా కాదు, వద్దు అని అపశకునాలు పలికి, మిమ్ములను నిరుత్సాహపరిచే వ్యక్తులు, మీరు కార్యక్రమాలు ప్రారంభించగానే సిగ్గు విడిచి మరలా మీతో నడిచివస్తారు. ఆస్తులకోసం, ధనంకోసం తల్లిదండ్రులతో కూడా వివాదం కల్పించే ప్రయత్నాలు కొందరు చేస్తారు. మీకు లేని ఉద్దేశ్యాలను మీపై ఆపాదించి రక్తసంబంధీకులకు దూరం చేయాలని బంధువులలో ఓ కూటమి విశేష ప్రయత్నాలు చేస్తుంది. అయితే వీటన్నింటినీ మీరు సమర్థవంతంగా ఎదుర్కొని, మీ వ్యక్తిత్వాన్ని నిరూపించు కుంటారు. జ్యేష్ఠకుమారుడు లేక జ్యేష్ఠ కుమార్తె విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగినటువంటి సూచన. కొంతమంది విషయంలో కొన్ని సందర్భాలలో పిల్లలు చాలా పెద్ద విషయాలలో స్వతంత్ర్య నిర్ణయాలు చేస్తారు, మీ మాటలు లెక్కచేయరు. లాటరీలు, జూదాలు, క్రికెట్ బెట్టింగులకు దూరంగా వుండండి. స్పెక్యులేషన్, షేర్‌మార్కెట్ కలిసివస్తుంది. ఇష్టదేవతా ప్రార్థనలో మనస్సు లగ్నం అవుతుంది. ఏకాంతంగా ఎక్కువసేపు భగవదారాధన చేయగలుగుతారు. సంవత్సర ద్వితీయార్ధం వచ్చేటప్పటికి ఆర్థికంగా, ఆస్తులపరంగా, శక్తిసామర్థ్యాలపరంగా బలోపేతం కాగలుగుతారు. ఇతరులు ఊహించలేనంత ఉన్నత స్థితిలో ఉంటారు. ముఖ్యంగా మీ వైరివర్గానికి, మీ పురోగతి నోట్లో పచ్చివెలక్కాయ పడ్డట్లు అవుతుంది. స్త్రీలతో సంబంధ బాంధవ్యాలు రచ్చకెక్కనంత వరకూ మీకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. నకిలీ ఆధ్యాత్మిక సామాగ్రి కొని మోసపోతారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదువుతున్న వారికి, చదువు పూర్తయినవారికి మంచి అవకాశాలు కలసివస్తాయి. పోలీసుశాఖలో పనిచేస్తున్న వారికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అవార్డులు లభిస్తాయి. ఆర్థికాభివృద్ధి కొరకు "నాగబంధం" అనే పూజాద్రవ్యాన్ని ఉపయోగించండి. వ్యాపార లావాదేవీలలో భాగస్వాములు పరోక్షంగా స్వంతలాభాలు చూసుకుని, సామూహిక, సంస్థాగత ప్రయోజనాలను పట్టించుకోరు. పౌల్ట్రీ వ్యాపారం బాగుంటుంది. గృహనిర్మాణ సామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువుల సామాగ్రి వ్యాపారవ్యవహారాలు బాగుంటాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు లభిస్తాయి. విద్యాపరంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి బాగుంటుంది. మీరు ఎవరితో పోల్చుకోవద్దు, మీ పని మీది, వాళ్ళపని వాళ్ళది. మీరు మీ అభివృద్ధి కోసం ఆలోచన చేయండి, కష్టపడండి ఫలితాలు భగవంతుడు ఇస్తాడు. ఇతరుల కార్యక్రమాలు పరిశీలించి, వాళ్ళ పురోగతి ఎలా వుందో పరిశీలించి, మీతో సరిపోల్చుకుని ఇబ్బందిపడవద్దు. ఎవరి దారి వారిదేనని గ్రహించండి. పగలకు, ప్రతీకారాలకు అతీతంగా పెద్దమనిషిగా వ్యవహరిస్తారు. కొన్ని సందర్భాలలో ఎందుకు కృషి చేస్తున్నామో, దానికి అంతం ఏమిటో అర్థంకాని అయోమయస్థితి ఏర్పడుతుంది. అయినప్పటికీ కార్యక్రమాలను మధ్యలో వదిలివేయరు. మంచి ఫలితాలు వచ్చేవరకూ కృషి చేస్తారు. మెడిసిన్ సీటు లభిస్తుంది. విదేశాలలో చదువుకోవడానికి అవకాశాలు వస్తాయి. విదేశాలలో ఉండి ఉద్యోగప్రయత్నాలు చేస్తున్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. ప్రతి విషయంలోనూ మంచి ఫలితాలు వచ్చేవరకు కృషి చేస్తారు. ఏదో ఒకటి సాధించాము, ఇక చాలు, విశ్రాంతి తీసుకుందామనేటువంటి ఆలోచనలు మీ దగ్గరకి కూడా రాకుండా జాగ్రత్తపడతారు. డాక్యుమెంట్స్ మీద సంతకాలు చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని ఆ కాగితంపై సంతకం చేయండి. మీరు ఎలాంటి ఫైనాన్స్ స్కీములలో చేరవద్దు. గణితవిద్యకు (చార్టెడ్ అకౌంటెన్సీ) సంబంధించి విశేషంగా కృషిచేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఎంతోకాలంగా వేధిస్తున్న ఓ సమస్య పరిష్కారమవుతుంది. విద్యార్థినీ ద్యార్థులు ఉన్నత విద్యాకోర్సులను అభ్యసిస్తారు, స్కాలర్‌షిప్పులు లభిస్తాయి. కొంతమందికి మెడల్స్ కూడా వస్తాయి. సంఘంలో పలుకుబడి కలిగినవారి అండదండలు, ఆశీస్సులు లభిస్తాయి. వృత్తిఉద్యోగాలపరంగా మంచి పేరుప్రతిష్ఠలు వస్తాయి. ఆర్థికస్థితి బాగుంటుంది. కన్సల్టెన్సీ ఫీజును పెంచుతారు. దారిద్ర్యానికి దూరంగా కుటుంబాన్ని ఉంచాలనే ఉద్దేశ్యంతో దివారాత్రులు కష్టపడతారు. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్థి అమ్ముడు పోకుండా ఇబ్బంది పెడుతుంది. డబుల్ రిజిస్ట్రేషన్ వల్ల నష్టం వచ్చే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఉన్నంతలో విలాసవంతమైన జీవితం గడుపుతారు, పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మానవీయ కోణంలో మీరు గడుపుతున్న జీవనం కొందరికి కంటకప్రాయంగా తయారవుతుంది, మీరు పనిచేస్తున్న విధానం మీ పై అధికారులకు తప్ప ఇతరులకు నచ్చదు. మీ అంతర్గత భావాలని, కోపాన్ని అదుపుచేసుకుని మనస్సులో ఓ విధంగా పైకి ఓ విధంగా ఉంటారు. మనస్సు విప్పి మాట్లాడటంవల్ల సమస్యలు వస్తాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. వివాహాది శుభకార్యాలు ఘనంగా పూర్తిచేస్తారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. ఆభరణాల భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలి, చోర భయం పొంచి వుంది. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలు వివాదాస్పదం అవుతాయి. మీ ఎదుగుదలను మీ ఆత్మీయవర్గం, బంధువర్గం సహించలేరన్న విషయాన్ని కొన్ని సంఘటనలు రుజువు చేస్తాయి. ఇది మీకు అత్యంత ఆశ్చర్యం కలిగిస్తుంది. మీరు దూరంగా ఉంచాలన్న వ్యక్తులతోటి మీ కుటుంబసభ్యులు సన్నిహితంగా ఉండడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. అంతరంగిక విషయాలలో ఇతరుల జోక్యాన్ని అతికష్టం మీద నిరోధిస్తారు. మీకు దక్కవలసిన ప్రయోజనాలకుగాను స్వల్పమైన సాంకేతిక సమస్యలు ఏర్పడతాయి. దానిగురించి మీరు పెద్దగా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కాస్త ఆలస్యమైనా మీ ప్రయోజనాలు మీ చేతికి అందుతాయి. సహోదర సహోదరీవర్గానికి సంబంధించిన కొన్ని బాధ్యతలు మీ నెత్తిన పడతాయి. ధర్మాన్ని అతిక్రమించలేక, కుటుంబ సభ్యులను ఒప్పించలేక మానసిక ఒత్తిడికి లోనవుతారు. మీకు జరిగిన నమ్మకద్రోహానికి తగిన ప్రతీకారం తీర్చుకుంటారు. ఉన్నత స్థానాన్ని అధిరోహించడానికి మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలకు అడ్డుపడతారు, శత్రువర్గాన్ని జయిస్తారు. వాస్తవాలకు అతీతంగా ఊహాలోకంలో మీరు తీసుకున్న నిర్ణయాలు సక్రమయైన ఫలితాలు ఇవ్వవు, ఏకపక్ష నిర్ణయాలు కూడా కలిసిరావు. నలుగురితో కలిసి చర్చించి, నిపుణుల సలహాలు తీసుకుని, మీ ఆలోచనలు అమలు

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

చేయండి మేలు జరుగుతుంది. ఊరేగింపులు, ఉద్యమాలు, నిరాహారదీక్షలు, సామాజిక పోరాటాలు మొదలైనవి చక్కగా నిర్వహించగలుగుతారు. వాయిదాల చెల్లింపులపైన ఓ స్థిరాస్థిని కొనుగోలు చేస్తారు. కీలక సమయంలో కర్ణుడు భార్గవాస్త్రాన్ని మరచిపోయినట్లుగా, మీరు కొన్ని ముఖ్యమైన విషయాలను మరచిపోతారు. అందువల్ల కొంత నష్టం జరుగుతుంది. ఇలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడాలని భావిస్తారు, డైరీ మెయిన్‌టెయిన్ చేసే పద్ధతి ప్రారంభిస్తారు. ప్రేమ వివాహాలు ఫలించవు. కొన్ని అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు గోచరిస్తున్నాయి. సమాజంలో మీకంటే ఎక్కువ స్థాయిలో ఉన్నవారు మీ మాటను ధిక్కరిస్తారు, మీ ముందు పొగడడమూ, మీ చాటున తిట్టడం కొంత మందికి నిత్యకృత్యం అవుతుంది. గట్టిగా మాట్లాడి సాక్ష్యాధారాలు చూపించి కొన్ని వివాదాస్పదమైన అంశాలను పరిష్కరించ గలుగుతారు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజలలో, అభిషేకాలలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. కరోనా వల్ల ఎంతో నష్టపోవడం జరుగుతుంది. నమ్మకస్తులైన పనివాళ్ళను కూడా దూరంగా ఉంచవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తివ్యాపారాలకు తీవ్రమైన ఆటంకాలు కలగడం, అప్పులు చేయడం, అనారోగ్యం ఇలాంటివి గతంలో ఎదుర్కొన్న మీరు మళ్ళీ స్వయం శక్తితో, భగవంతుని అనుగ్రహంతో మీ కార్యక్రమాలన్నింటినీ తిరిగి ఒక గాడిలో పెట్టగలుగుతారు. విదేశాలలో చదువుకోవడానికి అవకాశం వస్తుంది. విదేశాలలో ఉండి పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. మీరు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న గ్రీన్‌కార్డు, పి.ఆర్., హెచ్-1బి వీసా లభిస్తాయి. వైద్యరంగంలో ఉన్నవారికి ముఖ్యంగా డాక్టర్లకు ప్రాక్టీస్ బాగా పెరుగుతుంది. హస్తవాసి మంచిదని ప్రఖ్యాతి లభిస్తుంది. ఇదేవిధంగా ప్రతిరంగంలో ఉన్న వారికి మంచి ఫలితాలే గోచరిస్తున్నాయి, ఇదంతా శనిభగవానుని అనుగ్రహం వల్ల, గురుబలం వల్ల ఇలాంటి ఫలితాలు సంప్రాప్తిస్తాయి, కలిసివస్తాయి. సంతానంలేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. మధ్యవర్తి పంచనామాలు మీకు అనుకూలంగా ఉంటాయి, కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. ఎన్నో సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించినటువంటి మీ మేధస్సు పిల్లల విషయంలో మాత్రం పనిచేయదు. వాళ్ళ నిర్ణయాలు, వాళ్ళ కార్యక్రమాలు మీ మనోవేదనకు కారణమవుతాయి (ఇది కొందరికి మాత్రమే, అందరికి కాదు). పురుషులకు సంబంధించి దీర్ఘకాలికంగా వివాహం కాక, ఇక వివాహం కాదు, మీకు వివాహ యోగం లేదు అని నిర్ధారించుకుని బాధపడుతున్న వారికి ఈ సంవత్సర ద్వితీయార్థంలో వివాహం జరుగుతుంది. దురుసుగా అహంకారంతో మాట్లాడుతున్న వారికి పద్ధతులు మార్చుకోమని తీవ్రంగా హెచ్చరిస్తారు, ఈసారి మంచిగా చెప్పడం జరగదని హెచ్చరిస్తారు. పూజలు హోమాది క్రతువులు చేస్తారు. ఇన్సురెన్స్, ఫైర్ ఇన్సురెన్స్, మెడికల్ ఇన్సూరెన్స్ మొదలైన వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి. చిన్న చిన్న చేతి వృత్తులు, చిన్నచిన్న వ్యాపారాలు చేస్తున్న వారికి, రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి మంచి ఫలితాలు సంభవిస్తాయి. ఆధ్యాత్మిక సంబంధమైన వృత్తులలో ఉన్న వారికి పరీక్షా కాలం. క్రీడారంగంలోని వారికి కుళ్ళు రాజకీయాలు, ఇబ్బందులు ఏర్పడతాయి. టీవి, సినిమారంగంలోని వారికి రోజులు ఆశాజనకంగా వున్నాయి. చిత్రకళాకారులకు, ఆర్ట్ డిజైన్ చేసే వారికి, సివిల్ ఇంజనీర్‌లకు మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. ప్రొఫెసర్స్ చేతిలో ఉన్న మార్కులు సంతృప్తికరంగా లభించవు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. భాగస్వామ్య వ్యాపారంలో లాభాల పంపకాల విషయంలో మీకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఉన్నత స్థానాలలో ఉన్నవారు, పెద్దలు, గౌరవనీయులు సమసమాజ నిర్మాణానికే కంకణం కట్టుకున్నామని చెబుతున్న పెద్దలు మీ పట్ల అన్యాయమైన తీర్పునిస్తారు. ఎవరో చేసిన పనికి మీరు బాధపడాల్సి వస్తుంది, మనోవేదనకు గురౌతారు. న్యాయం, ధర్మం గాడితప్పి సామాజిక స్పృహ కోల్పోయి, మీకు జరిగిన అన్యాయాన్ని ఎవరు ఖండించరు ప్రేక్షకపాత్ర వహిస్తారు. కాలం అనంతమైనది చాలా గొప్పది. ఈశ్వరేచ్ఛననుసరించి కాలమే అన్యాయానికి సమాధానం చెబుతుంది. మీ ద్వారా పనులు చేయించుకుని, మీ శ్రమను, శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకుని కొంతమంది వ్యక్తులు ఇవ్వవలసిన ప్రతిఫలం కన్నా తక్కువ ఇచ్చి ఎంతో చేశామని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆ ధనాన్ని మీరు తిరస్కరిస్తారు. మీరు అనుకున్నది సాధించడానికి ఏటికి ఎదురీదుతారు. కొంత వరకు అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆత్మీయులైనవారు వక్రమార్గంలో వెళుతుంటే అడ్డుకుని, మంచి సలహాలు చెబుతారు. అందువలన మీరు విరోధులు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. మీ మాటలు వారి చెవికెక్కవు. వాళ్ళ జీవనగమనంలో మార్పురాదు. మరీ మాట్లాడితే ఈ దుస్థితికి కారణం నువ్వే అని, మిమ్ములను నిందించే పరిస్థితి వస్తుంది. మాతృ సంబంధిత వర్గం నుండి వివాహ సంబంధిత విషయాలు ప్రస్తావనకు వస్తాయి, బంధువులు పూనుకుని ఐకమత్యంగా నిర్ణయాలు తీసుకుంటారు. వివాహాది శుభకార్యాలు చేస్తారు. మీరు అతి గోప్యంగా ఉండటం వల్ల మీ అంతరంగిక వర్గానికి విసుగు కలుగుతుంది. ఎంతో ఆశపెట్టుకుని చేసిన పనికి తగిన ప్రతిఫలం లభించకపోవడం మీ నిరాశకు కారణం అవుతుంది. సమయం కోసం వేచి ఉండడం తప్ప చేయగలిగింది ఏమీ లేదని గ్రహిస్తారు. అనవసరమైన వ్యక్తుల గురించి చర్చించడం, మీకు సంబంధంలేని విషయాల గురించి బహిరంగ ప్రకటనలు చేయడం మంచిది కాదు. కుటుంబసమేతంగా విదేశీయానం చేస్తారు. అనేక పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. ఆత్మీయ వర్గానికి ఋణాలు యిచ్చి, ఆదుకుని, వాళ్ళకు విరోధం అవుతారు. అందుకే పెద్దలు ఒక సామెత చెబుతారు "పిల్లనిచ్చి పగ, డబ్బులిచ్చి పగ" ఈ సామెత మీ విషయంలో బాగా వర్తిస్తుంది. భగవదనుగ్రహం వల్ల ఉన్నటువంటి స్థాయికి ఇబ్బంది లేదు. సమాజ స్వరూపం గ్రహించి సందర్భానికి తగిన నిర్ణయాలు తీసుకుని నష్టపోకుండా, మీ ప్రయోజనాలను కాపాడుకుంటారు. సమాజంలో వివాదాస్పదమైన వ్యక్తులు మీకు స్నేహితులు అవుతారు. వీళ్ళ వల్ల భవిష్యత్తులో ఇబ్బంది ఉందని గ్రహిస్తారు, వీళ్ళను ఎలా వదిలించుకోవాలో తెలియక ఆలోచనలో పడతారు. ఎంత ధనం వచ్చినా అంత ఖర్చులను ఎదుర్కోవడానికి విసుగు, విరామం లేకుండగా శ్రమిస్తారు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఒక సామాజిక వర్గం అయినవారి అండదండలు లభించడం వలన అన్ని విధాలుగా లాభపడతారు. రాజకీయ నాయకులు మీకు ఇచ్చిన వాగ్దానాలు తప్పుతారు. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్థంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్థంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, కుబేర కంకణం ధరించాలి. పన్నులు వసూలు చేసే అధికారులవల్ల కృత్రిమంగా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఖర్చులు ఎంతగా ఉన్నప్పటికీ ఆర్థికపరమైన

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఇబ్బంది ఉండదు. ఏది ఏమైనప్పటికీ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం బాగున్నాయి, సమాజంలో మీ స్థాయి పెరుగుతుంది. ద్విచక్రవాహనం నడిపేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలి. ఈతలు, పిక్నిక్‌లకు వెళ్ళవద్దు. గ్రహగతులు అనుకూలంగా లేవు. సెల్ఫీ పిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో అవుతుంది. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన వారికి చాలా బాగుంది. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శారీరక వ్యాయామాలు, యోగా, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి. ఉన్నంతలో చక్కగా కనబడడానికి ప్రయత్నం చేస్తారు. అలంకార సామాగ్రి అమ్మేవారికి, బ్యూటీపార్లర్స్ నడిపేవారికి, చిన్నచిన్న వ్యాపారాలు చేసేవారికి కాలం అనుకూలంగా వుంది. కుటుంబసంబంధమైన వ్యవహారాలు మధ్యమధ్యలో చికాకు పెడతాయి. కొంతమంది విషయంలో జీవితభాగస్వామితో విభేదాలు తారాస్థాయికి చేరి చట్టబద్ధంగా విడిపోయే పరిస్థితి గోచరిస్తుంది. పుట్టింటి వారి యోగక్షేమాలు ఎలా ఉన్నాయో తెలుసుకో గలుగుతారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞాన చూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. అవివాహితులైన వారికి వివాహకాలం. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. సంతానంలేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. గ్రీన్ కార్డు లభిస్తుంది. ఐ.టి. రంగంలో గొప్పగా రాణిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగాలకు ఎంపిక అవుతారు. మోకాళ్ళనొప్పులు వెన్ననొప్పి బాధించే అవకాశంఉంది. జుట్టు రాలిపోకుండా జాగ్రత్తలు తీసుకోండి. పెద్దవాళ్ళు చెప్పిన మంచి మాటలు వినకపోవడం వల్ల నష్టపోతారు. పిల్లల విషయమై జీవిత భాగస్వామితో కొన్ని సందర్భాలలో విభేదాలు వస్తాయి. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటారు. ఆరోగ్య పరంగా జాగ్రత్తలు అవసరం, గైనిక్ ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. విద్యాపరంగా మంచి మెరిట్ మార్కులు సాధిస్తారు. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ప్రేమ పెళ్ళిళ్ళు, కులాంతర వివాహాలు చర్చనీయాంశం అవుతాయి. మీరు మనోధైర్యంతో కుటుంబ అభివృద్ధే ధ్యేయంగా పరిశ్రమిస్తారు. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారికి పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. వ్యాపారపరమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. మీకు రావాల్సిన స్థిర చరాస్తులు కోర్టు ద్వారా వస్తాయి. ఇతరులు డాక్యుమెంట్స్‌లో చేసిన మార్పులవల్ల (మోసం) కొంత వరకు నష్టపోతారు. అయినవాళ్ళు, సన్నిహితులు మీ ప్రయోజనాలకు గండి కొడతారు. అయితే దైవానుగ్రహం వల్ల అవి మీమీద ప్రభావం చూపలేవు. సమాజంలో మానవీయ కోణాలు, స్నేహం,ధర్మం నశించి కేవలం ధన ప్రాతిపదిక మీదనే ప్రపంచం నడుస్తుందని గ్రహిస్తారు. దుష్టులకు, దుర్మార్గులకు సహాయం చేయకూడదని నిశ్చయించుకుంటారు. సంతానంలేని వారికి సంతానప్రాప్తి, ఉద్యోగపరంగా ప్రమోషన్ వస్తుంది. కొంతమంది వ్యక్తులు నమ్మకద్రోహం చేస్తారు. మనోధైర్యం వహించండి. సమాజంలో అనాదిగా స్త్రీ మోసపోవడం జరుగుతుందని గ్రహించి సరిపెట్టుకోండి. మీ జాగ్రత్తలు మీరు తీసుకోండి. చట్టం మీకు అండగా ఉందనే విషయాన్ని మరిచిపోకండి. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. కళాశాలలో ర్యాగింగ్ చేస్తున్నవారికి తగిన విధంగా బుద్ధి చెబుతారు. మంచి ధైర్యసాహసాలు ప్రదర్శిస్తారు. స్త్రీ అంటే అబల కాదు సబల అని నిరూపిస్తారు. డ్రైవింగ్, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటారు. అధునాతన పోకడలపట్ల ఆకర్షితులవుతారు, మీరు ధరించే దుస్తులు, మాట్లాడే విధానం ఈ కాలానికి తగిన విధంగానే ఉంటుంది. సనాతన సాంప్రదాయాల గురించి మీ దగ్గర మాట్లాడటానికి పెద్దవాళ్ళు సహితం జంకుతారు. మనకిష్టమైన పద్ధతిలో మనం జీవించే హక్కు ఉందని మీరు భావిస్తారు. డిజైనింగ్ వర్క్ చేసేవారికి, ఎంబ్రాయిడరీ వర్క్ చేసేవారికి, సివిల్ ఇంజనీర్లకు కాలం అనుకూలంగా ఉంది, సీజనల్ వ్యాపారాలు చేసేవారికి ఈ సంవత్సరం కలసివస్తుంది. పూజాద్రవ్యాలు అమ్ముకునే షాపుల వారికి కూడా చాలా బాగుంది. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశాలలో మీ మనస్సుకు తగిన ఉద్యోగం దొరుకుతుంది. స్వయంకృషితో కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు మీకు మీరుగా పూర్తిచేసుకొగలుగుతారు. మీ పేరుమీద ఉన్న స్థిరాస్థి విలువ పెరుగుతుంది. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. జీవితంలో ఓ ఆత్మీయుడితో విడిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. స్త్రీకి స్త్రీయే శత్రువు అన్న విషయం మీ విషయంలో ఋజువు అవుతుంది. అనేక రకాలుగా అష్టకష్టాలుపడి న్యాయబద్ధంగా మీకు రావాల్సిన ఉద్యోగాన్ని సాధించుకుంటారు, కోర్టుతీర్పుల వల్ల మీ ఉద్యోగానికి న్యాయం జరుగుతుంది. రాజకీయరంగంలో ఉన్నవారికి పదవులు లభిస్తాయి. కళాసాంస్కృతిక, క్రీడా రంగాలలో ఉన్నవారికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అవార్డులు వస్తాయి. బంధువులతో వైరం ఏర్పడుతుంది. నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలకు మందులేదని గ్రహిస్తారు. బానిసత్వపు సంప్రదాయాలు ప్రక్కనపెట్టి, స్వేచ్ఛాజీవితాన్ని కోరుకుంటారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. దైవాంశ సంభూతులమని చెప్పుకునే వారి మాటలు విని మోసపోతారు. ప్రేమవివాహాలు కలిసిరావు. బంధువులు, సహచరులు, పెద్దల మనస్సు బాధపడే విధంగా ప్రవర్తిస్తారు. వ్యక్తులను, వాళ్ళు చేసిన మేలును గుర్తుంచుకుంటారు. కొత్తగా ఎందరు పరిచయమైనా పాతవర్గాన్ని, బాల్య స్నేహితులను, బంధుత్వాలను మరిచిపోరు. ఫైవ్‌స్టార్ హోటల్‌లో భోజనం కన్నా ఇంట్లో భోజనమే మేలని భావిస్తారు. క్రమశిక్షణ, అలవాట్లలో మార్పు తెచ్చుకున్నా ఆ అలవాట్లు, క్రమశిక్షణ ఎక్కువకాలం నిలబడని విధంగా పరిస్థితులు మారుతాయి. యంత్రంలా పనిచేయవలసి ఉంటుంది. గడియారంతో పాటు జీవనగమనం నడుస్తుంది. ఆర్థికపురోగతి బాగుంటుంది. మీరు పొదుపుచేసిన ధనాన్ని, మీకు నెలనెలా వచ్చే ఆదాయాన్ని ఏదోవిధంగా చేజిక్కించుకోవాలని కొంతమంది కనిపెట్టుకుని కూర్చుంటారు. ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. అధ్యాపకుల వైఖరి వల్ల నష్టం కలుగుతుంది. ఒకటి రెండు మార్కుల తేడాలతో పరీక్షా ఫలితాలలో మార్పురావచ్చు. రివాల్యుయేషన్ లాభిస్తుంది. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). సామాజికపరమైన గొడవలు, మార్పులు మీపై ప్రభావం చూపిస్తాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. కేశ సంరక్షణకు, తగిన ప్రాముఖ్యతనివ్వండి. సమాజంలో మంచిపేరు ఉంటుంది.

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పాతమిత్రులు మళ్ళీ దగ్గరవుతారు. అభిమానులు, మిత్రుల ముసుగులో ఉన్న వ్యక్తుల నిజరూపం కాస్త ఆలస్యమయినా తెలుసుకుంటారు. సుమంగళీ పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవుళ్ళకు అభిషేకం చేయండి. ముఖ్యమైన విషయాలలో పెద్దలతో, తల్లిదండ్రులతో విభేదాలు ఏర్పడతాయి. పొరపాటు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. పెద్దల మాటలు వినడమే మీకు శ్రేయస్కరం. న్యాయపరమైన చిక్కుల నుండి బయటపడటానికి న్యాయ నిపుణులను సంప్రదిస్తారు, మంచి ఫలితాలను సాధిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం మీదే. కాంట్రాక్టులు దక్కుతాయి. స్థిరాస్తుల విక్రయానికి ఇష్టపడరు. కొన్ని సందర్భాలలో కీలక నిర్ణయాలు వెంటవెంటనే చెప్పలేని పరిస్థితులు నెలకొంటాయి. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా వచ్చినా వాటివల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆస్థి విలువ పెరగడమే ధనవంతులు కావడానికి కారణం అవుతుంది. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ దైవికం అనే పొడితో ధూపం వేయండి. వ్యాపార కూడలి ప్రదేశాలు అద్దెకు ఇచ్చి అదృష్టాన్ని జారవిడుచుకుంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. జీవితంలో ఘనవిజయాలు సాధిస్తారు. అసమర్థులను జాలిపడి అందలం ఎక్కిస్తారు. ఆ అసమర్థులే అఖండులై మీకు బలమైన ప్రత్యర్థులుగా తయారవుతారు. పోటీలేని చోట కూడా మీ మంచితనం వల్ల పోటీదారుల్ని మీరే కొని తెచ్చుకుంటారు. ఇతరుల ఎత్తులను చాలా తేలికగా చిత్తు చేసే శక్తి ఉంటుంది. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంటుంది. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కరోనా వల్ల ఆర్థికంగా, వ్యాపారపరంగా ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తివ్యాపార సంబంధమైన విషయాలను మళ్ళీ గాడిలో పెడతారు. కరోనా వల్ల చాలామంది కంటే తక్కువగా నష్టపోయామని భావిస్తారు. దగ్గరి దాకా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న పెళ్ళి సంబంధాల విషయంలో నిరాశ కలుగుతుంది. భృగుపాశుపత హోమం చేయించండి. అరటిచెట్టును వివాహం జరిపించండి. ఇందువల్ల అనుకూలమైనటువంటి ఫలితాలు, శుక్రగ్రహ అనుగ్రహం వల్ల పెళ్ళి ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. ఈ రాశిలో జన్మించిన వారు అత్యంత ముఖ్యమైన వ్యక్తిని శాశ్వతంగా చట్టబద్ధంగా విడిపోవడం జరుగుతుంది (ఇది అందరి విషయంలో కాదు కొద్దిమంది విషయంలోనే). ప్రతిరోజూ నుదుటన నాగసింధూరం ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. మనుషుల మనస్తత్వం తెలుసుకోవడంలో విజయం సాధిస్తారు. ఎవరు ఏ సందర్భంలో ఏ విధంగా ప్రవర్తిస్తారో చక్కగా అంచనా చేయగలరు. మీ కంటే వెనుక వచ్చిన వాళ్ళు మిమ్ములను దాటి ముందుకు పోయినా వాళ్ళ కన్నా అధిక్యాన్ని దీర్ఘకాలంలో సాధించగలుగుతారు. జీవితంలో పరాయి వాళ్ళ వలన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తపడగలరు. శత్రువర్గంపై మీరే విజయం సాధిస్తారు. సెల్‌ఫోన్ వాడటం వీలైనంత వరకు తగ్గించండి. పిల్లలకు టూ వీలర్ కొనిపెట్టవద్దు. ఈతలు పిక్నిక్‌లు, డే & నైట్ పార్టీలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

2022-2023 లో మీనరాశి ఫలితములు

ఆదాయం - 02	వ్యయం - 08	రాజ - 01	అవ - 07

పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి, 1,2,3,4 పాదముల యందు పుట్టిన వారు "ది,దు,శ్యం,ఝా,దా,దే,దో,చా,చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.

2022-2023 సంవత్సర ఫలితములు

మీనరాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణాలు తీర్చివేస్తారు. కరోనా వల్ల దెబ్బతిన్నటువంటి వృత్తిఉద్యోగవ్యాపారాలను ఒకదరికి తీసుకువస్తారు. సహాయం చేసే పెద్దవాళ్ళు ఉంటారు. చేతిలో ఉన్న రాజకీయ అధికారం కొద్దో గొప్పో ఉపయోగపడుతుంది. నూతన నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తారు. స్థిరాస్థులపరంగా కలసి వస్తుంది. విద్యా, ఉద్యోగ సంబంధమైన విషయాలు బాగుంటాయి. సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగుంటాయి. ఈ రాస్యాధిపతియైనటువంటి గురువు బిందుప్రస్తార అష్టకవర్గులో ఆరు బిందువులు కలిగి విశేషమైన బలాన్ని కలిగి ఉన్నాడు. గురుమౌఢ్యమి కూడా లేదు. కనుక గురుబలం విశేషంగా ఉంది. సర్వాష్టకవర్గ కూడా పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ పరంగా రావాల్సిన ఉత్తర్వులు కాస్త ఆలస్యంగా చేతికి అందుతాయి. రాజకీయంగా అనుకూలంగా ఉంది. సామాజిక సేవాకార్యక్రమాలలో మంచి పేరు వస్తుంది. మీమీద ఆధారపడిన అనేకమందిని ఆదుకుంటారు, న్యాయం చేస్తారు. అనుకూలమైన గురుగ్రహ ప్రభావాల వల్ల ఏ పని చేపట్టినా తిరుగులేకుండా ఉంటుంది, ప్రజాకర్షణ ఏర్పడుతుంది. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూలిని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. భాగస్వామ్య వ్యాపారంలో మీరే కీలకమైన వ్యక్తి అవుతారు. మీ పలుకుబడి ఉపయోగించి ప్రభుత్వపరంగా మంచి ఆర్డర్లు తీసుకువస్తారు, మంచి లాభాలు పొందగలుగుతారు. సమాజంలో ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేస్తారు. స్త్రీల వల్ల కొన్ని ఉపయోగాలు ఏర్పడతాయి. చాలామంది మీ పట్ల నమ్మకం కలిగి వాళ్ళ సమస్యలను చెప్పుకుంటారు. వాళ్ళ సమస్యలు పరిష్కరించి స్త్రీల దగ్గర ఓ నమ్మకాన్ని ఏర్పరచుకోగలుగుతారు. సంవత్సర ద్వితీయార్థంలో రెండు నెలలు వృత్తి, ఉద్యోగాల పరంగా సంతృప్తి ఉండదు. సాంకేతికపరమైన విద్యారంగంలో రాణిస్తారు. అత్యున్నత సాంకేతిక విద్యను (ఐ.ఐ.టి, మెడిసిన్ వంటివి) అభ్యసించడానికి అవకాశాలు కలసివస్తాయి. జ్యేష్ఠ కుమార్తె, లేక జ్యేష్ఠ కుమారుని విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నూతన భాగస్వాములతో కలిసి కొత్త వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. వ్యాపారంలో లాభాలు సంతృప్తి కరంగానే

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఉంటాయి. భాగస్వాముల అసమర్థతవల్ల అధికారులతో చిక్కులు వస్తాయి. ఉద్యోగంలో స్థానచలనం తప్పక పోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడు కోగలుగుతారు. కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించి ఎంతోకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించ గలుగుతారు. జరగవు అనుకున్న శుభకార్యాలు ఆకస్మికంగా ముడిపడతాయి, పెళ్ళి ఘనంగా చేయాలని నిర్ణయించుకుంటారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. దురభ్యాసాలు కలిగి, క్రమశిక్షణలేని మీ సన్నిహితులవల్ల ఇబ్బందిపడతారు. ఇసుక నుండి తైలం తీయవచ్చు. ఇష్టంలేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించడం వల్లకాదని గ్రహిస్తారు. కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. కొంతకాలం రక్తసంబంధీకులతో విభేదాలు చోటు చేసుకుంటాయి. కంటికి సంబంధించిన అనారోగ్యాలు రావచ్చు. మనోనిగ్రహంతో కఠినమై క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని ఓ గాడిలో పెడతారు. వివాదాలకు, తగాదాలకు దూరంగా ఉండాలని మీరు భావించినా కాలం అందుకు సహకరించదు. మీమీద వచ్చిన ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొడతారు. విదేశీయాన విషయాలు, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, విదేశీ వ్యాపారాలు, గ్రీన్‌కార్డు, హెచ్-1బి వీసా మొదలైనవి సానుకూలపడతాయి. సమాజంలో గుడ్‌విల్ పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆత్మీయులతో విభేదాలు, నమ్మకద్రోహం చేసే మిత్రబృందం వల్ల ఇబ్బందులు పడతారు. దీనికి సంబంధించి నిర్ణయాలు చెప్పలేక అధికారులు మౌనంగా ఉంటారు. న్యాయం, ధర్మం, మీ దగ్గరకు వచ్చేటప్పటికి కుంటుపడుతుంది. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ దైవికం అనే పొడితో ధూపం వేయండి. కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన వ్యాపారాలలో వచ్చే లాభాలు మీకు పూర్తిగా అందవు. మీ శిష్యులు అనుచరులు మంచి అవకాశాలు దక్కించుకుని స్థిరపడటం వంటి సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఉద్యోగంలో కీలకమైన బాధ్యతలు స్వీకరిస్తారు. మీ ప్రాధాన్యత ఎంతమాత్రం తగ్గదు. ప్రత్యామ్నాయం లేని పరిస్థితులలో చాలా మందికి మీరే దిక్కవుతారు. పనిచేసే సామర్థ్యం, నేర్పరితనం మిమ్ములను నిలబెడతాయి. అంతే గాని ఎవరో చూపించిన అభిమానం మాత్రం కాదు. అయిన వాళ్ళ విషయంలో జోక్యం చేసుకుంటారు. మీ పరపతివల్ల వాళ్ళకు ప్రభుత్వపరమైన స్కాలర్ షిప్పులు, ప్రభుత్వపరమైన స్కీములవల్ల లబ్ధి చేకూరుతుంది. కుటుంబంలో చిన్నచిన్న తగాదాలు అభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తాయి. వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. కొన్ని అవకాశాలు చేతిలో ఉండి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థికపరమైన మినహాయింపులు, ఇన్‌కం ట్యాక్స్‌లకు సంబంధించిన సమస్యలు తొలగిపోతాయి. అందరినీ కలుపుకుని సమిష్టి ప్రయోజనాల కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇందు వలన కీర్తి, ధనం, లభిస్తుంది. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ చోరీకి గురి అయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. సంతానానికి సంబంధించిన విద్యావిషయాలలో ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. గతంలో మీ ప్రతిష్టను దెబ్బతీసిన వాళ్ళను ఇబ్బంది పెట్టడానికి అనుకోకుండా అవకాశం వస్తుంది. ఆర్ట్ గ్యాలరీలకు, బ్యూటీపార్లర్స్‌కు, అలంకార సంబంధిత వ్యాపారాలకు, సివిల్ ఇంజనీర్లకు, చిత్రలేఖకులకు, గాయనీగాయకులకు కాలం అనుకూలంగా ఉంది. విలాసవంతమైన జీవితానికి దూరంగా ఉండాలని భావిస్తారు అయితే అది ఆచరణలో సాధ్యం కాదు. వస్త్ర వ్యాపారాలు చేసే వ్యాపారులకు ప్రతికూల కాలం. మీ పరిధిలో లేని పనులు చేసిపెట్టమని ఒత్తిడి పెరుగుతుంది. విధి నిర్వహణలో ఇది సమస్యగా మారుతుంది. చేసిన పొరపాట్లను మళ్లీ చేయకూడదని నిర్ణయించుకుంటారు. చెప్పుడు మాటలు నమ్మవద్దు, ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా అంటే మీ కంటితో చూసి నిజాలు నిర్ధారించుకోండి, దీనివల్ల మేలు జరుగుతుంది. అపార్థాలు, అపోహలకు దూరంగా వాస్తవాలు గ్రహించడానికి ప్రయత్నించండి. ప్రింటింగ్, వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్ మధ్యస్థంగా ఉన్నాయి. దురభ్యాసాలు ఉన్నవారికి ముఖ్యమైన పనులు అప్పజెప్పి భంగపడతారు. మీరు ఎంత ధర్మంగా వ్యవహరించినా ఏదొక వర్గానికి చెందిన వ్యక్తిగా మీమీద ముద్రపడుతుంది. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది. కాలక్రమంలో ఏర్పడుతున్న మార్పులు మీ ఆలోచనా విధానంపైన ప్రభావం చూపుతాయి. నిజాలు చెప్పి ఎదుటివారిని నమ్మించలేని వ్యక్తులు వ్యర్థులు అని కాలం నిర్ణయిస్తుంది. ఎక్కడ చెప్పవలసిన మాటను అక్కడ చెప్పి లౌక్యంగా విధులు నిర్వహించుకోవడమే సమాజ ప్రవృత్తి అని భావిస్తారు, ఆ విధంగా ప్రవర్తించకపోతే పాము పడగనీడలోనైనా సురక్షితంగా ఉండవచ్చుగానీ, ఈ మోసపూరితమైన సమాజంలో బ్రతకలేమని గ్రహిస్తారు. ఇది మీకు మింగుడుపడని అంశంగా మారుతుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే లొంగి ఉండటం, మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేయడం మీకు చేతకాదని తేల్చి చెప్పేస్తారు. ఆత్మగౌరవం లేని వ్యక్తుల సహాయం అక్కరలేదని తెగతెంపులు చేసుకుంటారు. కృషిని నమ్ముకుంటారు, భగవంతుణ్ణి కూడా కోరికలు అడిగే పరిస్థితికి స్వస్తి చెబుతారు. మీకృషి వ్యర్థం కాదన్న సంగతి చాలా సందర్భాలలో రుజువు అవుతుంది. వివాహ సంబంధమైన విషయాలలో అనుబంధాలకు, బాధ్యతలకు అతీతంగా వ్యవహరించండి. సున్నితమైన విషయాలలో కొన్ని తప్పిదాలు జరుగుతాయి. అందుకు మీ ప్రమేయం ఉండదు. అతికష్టం మీద ముఖ్యమైన తప్పిదాలలో మీ తప్పులేదని మాత్రం బుజువు అవుతుంది. మీ స్థాయికి సరిసమానంగా కొంతమంది చేరుకుంటారు, ఇది మీకు బాధ కలిగించే అంశంగా మారుతుంది. దైవానుగ్రహం ఉంటే చెడు కూడా మంచిగా మారుతుందని బుజువు అవుతుంది. పంతాలకు, పట్టింపులకు పోకుండా చర్చలతో చాలా సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుంటారు. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో మహాగణపతికి దీపారాధన చేయండి, మంచి ఫలితాలు ఉంటాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, బిల్లు సానుకూలపడతాయి. వినూత్నమైన కార్యక్రమాలు, సరికొత్త వ్యాపారాలు చేసేవారు మీకు సన్నిహితం అవుతారు. మిమ్ములను భాగస్వాములుగా చేరమని వత్తిడి చేస్తారు. అనుభవంలేని రంగాలలో కొత్తవారిని నమ్మి వ్యాపారంలో దిగుతారు. కార్యాలయంలో మీ పరపతి పెరుగుతుంది. విదేశీయాన ప్రయత్నాలు ఊహించిన సమయంకన్నా ముందే అనుకూలిస్తాయి. భాగస్వాముల గణాంకాలలో కొన్ని లోపాలను అడ్డుపెట్టుకుని మీకు సంబంధం లేకపోయినా మీమీద నిందలు వేస్తారు. చెల్లించిన ధనం చెల్లించలేదని, తీసుకోని ధనం తీసుకున్నారని మొదలైన నిందలు మానసిక అశాంతికి కారణం అవుతాయి. విలువైన వస్తువులను ఇన్సురెన్స్ చేయించడం మరవవద్దు. కుటుంబ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు, వివాదస్పదమైన లావాదేవీల జోలికి వెళ్ళరు. మీ భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ కలిగిస్తుంది. నిష్కారణంగా తగాదాలు పెట్టుకుని, నోరుజారి పరువు తీసుకుని బజారుకెక్కే ఆత్మీయుల ప్రవర్తన మనోవేదనకు కారణం అవుతుంది.

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చిపెట్టుకున్నారని అందరికీ అర్థమవుతుంది. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ఊహలకు, వాస్తవానికి ఉన్న తేడా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మీ పై అధికారుల అంతరంగిక విషయాలు మీకు తెలుస్తాయి. విదేశాలనుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్థులు కొనుగోలు చేస్తారు. ఈ విషయంలో కొంతమందికి అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాటవిని బాగుపడటం బంధువులలో ఆశ్చర్యం కలిగిస్తుంది. మీపై వచ్చిన ఆరోపణలు, పిటిషన్లు, ఏవీ ప్రభావం చూపవు. స్థిరాస్తులు అమ్మేటప్పుడు అన్ని విషయాలలో జాగ్రత్త వహించండి. గొప్ప కార్యక్రమాలకు ఒంటరిగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నత స్థానాలలో ఉన్నవారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తాయి. కళా సాంస్కృతిక రంగాలలో, క్రీడలలో కుళ్ళు రాజకీయాలు మీకు కోపం, నిరాశ కలిగిస్తాయి. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు హరించుకుపోతున్నాయన్న భావన మీకు కలుగుతుంది. మీ వ్యాపారాలకు సంబంధించిన విషయాలు, వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలియడం వల్ల విమర్శలు చోటుచేసుకుంటాయి, దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటారు. కుటుంబ విషయాలు నిర్లక్ష్యం చేయరు. అన్నీ మీ పర్యవేక్షణలోనే జరుగుతాయి. ఉద్యోగానికి సంబంధించి దొర్లిన ఓ పెద్ద పొరపాటుని రహస్యంగా చక్కబెడతారు. మీ మనోభావాలు బయటకు కనబడకుండా ఇతరుల మనోభావాలు తెలుసుకునే ప్రయత్నాలు చేస్తారు. ప్రతిరోజు సిద్ధగంధాన్ని ధరించండి. విదేశాలలో ఉన్న మీ ఆత్మీయవర్గం ఆకస్మికంగా రావడం జరుగుతుంది. మీరు చేసిన అభివృద్ధి చూసి వాళ్ళు సంతోషిస్తారు. కొన్ని విషయాలు పట్టించుకోకుండా ఉంటేనే మనశ్శాంతి లభిస్తుందని తెలుసుకుంటారు. విద్యార్థినీ విద్యార్థులు మెరిట్ మార్కులు సాధిస్తారు. ప్రేమవివాహాలు విఫలం అవుతాయి. ఇష్టదైవానికి సంబంధించిన దీక్షలు చక్కగా పూర్తిచేస్తారు. ప్రతి విషయంలోనూ మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఇబ్బందులు, విమర్శలు ఎదుర్కొంటారు. ఆపేక్షలు, ఆప్యాయతలు ధనానికి అమ్ముడుపోతుంటే పంటి బిగువున బాధను దిగమింగేలా భయంకరమైన లావాను తనలో నిబిడీకృతం చేసుకున్న అగ్నిపర్వతాన్ని తలపిస్తారు. ఎంతటి వారికైనా ఇటువంటి స్థితిని ఏదో ఒకనాడు ఎదుర్కొన్నవారే అని సరిపుచ్చుకుంటారు. ఇతరులు మిమ్ములను ఉపయోగించుకుని దూరంగా పెట్టడం చాలా దురదృష్టకరం. మీరు ఎంత ఓర్పు వహించినా ఇది రూపుమాపలేని అన్యాయం. 'ఏరు దాటేవరకూ ఏటిమల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న" అన్న సామెత మీ విషయంలో నిజమవుతుంది. ఏ.టి.ఎం. కార్డ్స్, క్రెడిట్ కార్డ్స్ పట్ల జాగ్రత్త అవసరం. ఆహార నియమాలు పాటిస్తారు. ప్రభుత్వరంగంలో పనిచేసేవారికి డిప్యుటేషన్ మీద మంచి స్థానం లభిస్తుంది. రెండు వర్గాల మధ్య ఏర్పడిన విభేదాలు మధ్యేమార్గంగా మీకు లాభిస్తాయి. దూరప్రాంతంలో వున్న మీ వాళ్ళను కొంత కాలం ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొనుగోలు చేసిన స్థిరాస్థి విలువ పెరిగినా, వాటిని అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతివిషయంలోనూ ఇంట్లో వాళ్ళ జోక్యం అధికమవుతుంది. జోక్యానికి అడ్డుకట్ట వేస్తే విభేదాలు, తగాదాలు, ప్రశాంత వాతావరణం లోపిస్తుంది. అందుకని మీరే సర్దుకుపోతారు. బలవంతులు సమర్థులు అని నమ్మి కొంతమందితో కలిసి మీరు చేసే వ్యాపార వ్యవహారాలు చేదు అనుభవాలకు దారితీస్తుంది. సంస్థ పూర్తిగా దివాలా తీయకముందే తెలివిగా తప్పుకుంటారు. ఫైనాన్స్ సంస్థలవల్ల నష్టపోయిన ధనం తిరిగిరాదు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. మీ సంతానంలో ఒకరు పోటీ పరీక్షలలో మంచి విజయం సాధిస్తారు, మంచి ఉద్యోగం సాధిస్తారు. కొన్ని పరిస్థితుల ప్రభావంవల్ల కొద్దికాలం అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పనిచేయవలసి వస్తుంది. అక్కడ కూడా మీ శక్తిసామర్థ్యాలు గుర్తింపబడతాయి. అయితే ఇదంతా మీ మనస్సుకు నచ్చిన కథ. కోర్టుసంబంధమైన వివాదాలు కొత్త మలుపులు తిరుగుతాయి. న్యాయవాదులను మార్చవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబపరంగా ఆర్థిక భారం అధికమవుతుంది. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేస్తారు, వాళ్ళని బాగా చూసుకుంటారు. ఆదర్శవంతమైన మార్గంలో సక్రమంగా నడుస్తున్న మీకు బంధువర్గం నుండి విమర్శలు వస్తాయి. ఇది ఎంతో బాధ కలిగించే అంశంగా మారుతుంది. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి, బాగా చదివించడానికి నిర్ణయించు కుంటారు, అందుకు తగిన ధనం కోసం మీ సిద్ధాంతాలను మార్చుకుంటారు. మీ సిద్ధాంతాలను ప్రక్కన పెట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చేజారిపోయిందనుకున్న పూర్వీకుల ఆస్థి తిరిగి మీ చేతికి వస్తుంది. మీరు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తిస్తారు. విహారయాత్రలు, తీర్థయాత్రలు మానసిక ఆనందానికి కారణం అవుతాయి. ట్రాన్స్‌పోర్టు వ్యాపారం లాభిస్తుంది. స్త్రీలతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. నూతన వ్యాపారం నెలకొల్పడానికి బ్యాంకు ద్వారా భారీ ఋణం మంజూరు అవుతుంది. చలనచిత్ర సంబంధమైన విషయాలు కొంతమేర లాభిస్తాయి. బరువైన బాధ్యతలను దించుకో గలుగుతారు. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహకాలం, కొన్ని సంబంధాలు దగ్గర వరకూ వచ్చి ఆగిపోయినా చివరకు మంచి సంబంధమే కుదురుతుంది. శుభకార్యాలకు మీరు ఊహించిన దానికంటే ఎక్కువ ఖర్చు అవుతుంది, బలవంతులైన సన్నిహితులు ఆర్థికసాయం అందిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో భాగస్వామ్య వ్యాపారాలలో జరుగుతున్న మోసాలను గ్రహించి నమ్మకద్రోహులను సాగనంపుతారు, అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. మీ అతినమ్మకం, అతిమంచితనం నష్టం కలిగిస్తాయి. విడిపోవాలని నిర్ణయించుకున్న భార్యా భర్తలు చట్టపరంగా విడిపోవడం జరుగుతుంది. కొంత మంది విషయంలో పెళ్ళి చేదు అనుభవంగా మిగులుతుంది. ద్వితీయ వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవితం ఓ గాడిలో పడుతుంది. గతించిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు మనస్సును బాధిస్తాయి. కొన్ని సందర్భాలలో మార్గదర్శకం అవుతాయి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. సమాజంలో ఉన్నతస్థాయి కలిగి, మహోన్నతమైన భావాలు కలిగిన వ్యక్తులతో కొంతకాలం పనిచేస్తారు. వాళ్ళకు మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తిగా మారుతుంది. మధురస్మృతిగా మిగులుతుంది. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధ్యమే అని కాలం మరోసారి ఋజువు చేస్తుంది. మీ సంస్థ ప్రాబల్యం పెంచుకోవడానికి మీరు చేపట్టిన నూతన పథకాలు మంచి ఫలితాలు ఇస్తాయి. చట్టపరమైన చిక్కుల్లో ఉన్న మీ సన్నిహితులను కాపాడవలసిన బాధ్యత మీపై పడుతుంది స్నేహితులకోసం, సన్నిహితుల కోసం, బంధువుల కోసం మీ ధనాన్ని, పరపతిని వినియోగించాల్సి వస్తుంది. స్థాయితక్కువ మనుషులతోటి, కర్కోటకులతోటి వ్యవహారాన్ని నడిపించాల్సి వస్తుంది. మీరు చెప్పిన జాగ్రత్తలు మొత్తం తుంగలో తొక్కినందుకు తగిన ఫలితమే లభించిందని మీవాళ్ళు బాధపడతారు. లంచాలు ఇవ్వడం మీకు ఇష్టం లేకపోయినా లంచాలు ఇస్తారు, సమాజంలో అదొక

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

గౌరవమైన గిఫ్ట్ అని తెలుసుకుంటారు. మీ మనోవేదన ఊరికేపోదు, మీడియా ద్వారా కొన్ని అక్రమాలను బయటకు తీసుకువస్తారు. ఉద్యోగపరంగా మంచి అవకాశం రావడం వల్ల వేరే కంపెనీకి మారతారు, జాబ్ సాటిస్ఫ్యాక్షన్ ఉంటుంది. మీ పరపతిని ఉపయోగించి బంధువులకు, స్నేహితులకు ఉద్యోగాలు ఇప్పిస్తారు. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు, మీరు చేసే బినామీ వ్యాపారాలు లాభిస్తాయి. వ్యాపారసంస్థలను విస్తరింప జేయడమే ధ్యేయంగా దివారాత్రులు కష్టపడతారు, అనుకున్న ఫలితాలు సాధిస్తారు. కొన్ని వ్యాపారాలలో మీ షేర్లను తగ్గించుకుంటారు. ఊహించని విధంగా కళాసాహిత్య రంగాలలో మీరు చేసిన కృషికి మంచి గుర్తింపు లభిస్తుంది. మీ క్రియేటివిటీతో రూపొందించిన సీరియల్స్, డాక్యుమెంట్స్ మంచి ఆదరణకు నోచుకుంటాయి. కార్యాలయంలో ఇతరుల అసమర్థత మీ పాలిట వరం అవుతుంది. ముఖ్యమైన బాధ్యతలు, అధికారాలు మీ చేతికి అప్పగించ బడతాయి. దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలు ఇబ్బంది పెడతాయి. ఆయుర్వేదవైద్యం వల్ల ఉపశమనం లభిస్తుంది. యోగా మెడిటేషన్ పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతారు. వాటివల్ల ప్రయోజనం నామమాత్రంగానే ఉంటుంది. కొత్త కొత్త ఆహారనియమాలు పాటించడం వలన ప్రయోజనం కలగకపోగా ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. మీకు రావాల్సిన ధనం కొంతమంది వద్ద చిక్కుల్లో పడుతుంది. దాని గురించి ప్రస్తుతం అనుకూల ఫలితం లేకపోయినా రావాల్సిన సొమ్ముకు ఇబ్బందిలేని పరిస్థితి ఏర్పడుతుంది. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ ధూపం వేయండి, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమ చూపుతారు. ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారు. ఈ సందర్భంగా కొంతమంది ఈర్ష్యాద్వేషాలు మీరు స్పష్టంగా చూడగలుగుతారు. అయిన వాళ్ళతో సంబంధాలు కలుపుకోవాలనే మీ నిర్ణయాన్ని మార్చుకుంటారు. విందులు, వినోదాలకు గతంలో కంటే కాస్త దూరంగా ఉంటారు. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగంలో అధిక శ్రమ, అబద్ధాలు చెప్పి తప్పించుకునే సిబ్బంది వల్ల ఇబ్బంది కలుగుతుంది. కొన్ని సమయాలలో విశ్రాంతికి సమయం ఉండదు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. ఎప్పుడెప్పుడు ప్రయోగాలు చేయాలో వాటికి సంబంధించిన తేదీలను చాలా ముందుగానే నిర్ణయించుకుంటారు. సమయానికి నిద్ర, ఆహారం అవసరం అని గ్రహించండి. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. ముఖ్యమైన వ్యక్తులతో రహస్యమైన సమావేశాలు, చర్చలు కొనసాగిస్తారు. అనుకున్న పురోగతిలో కొంత భాగం సాధిస్తారు. కొందరి విషయంలో శుభకార్యాలకు సంబంధించి అనుకూలమైన ఫలితాలు వస్తాయి. మంచి అవకాశాలు వచ్చినా ఏదోఒక రకమైన వంకలు పెట్టేవాళ్ళు, సంతృప్తి పడని వాళ్ళతో మీకు ఇబ్బందులు వస్తాయి. వచ్చిన సంబంధానికి ఏదో వంక పెడతారు, కారణం చూపిస్తారు. స్వంతవాళ్ళుగా భావించిన వ్యక్తులు మీ దగ్గర రహస్యాలు దాచడం మీ కోపానికి అసంతృప్తికి కారణం అవుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో భూమి, వాహన సంబంధమైన విషయాలు, కొనుగోళ్ళు అమ్మకాల విషయంలో లాభిస్తాయి. గతంలో ఆగిపోయిన ఓ అమ్మకం వల్ల ప్రస్తుతం లాభం పొందుతారు. ఆర్జించిన వాటిపై అంతగా లాభాలు రాకపోయినా సరదాగా చేసిన కొన్ని కార్యాక్రమాలు వల్ల ప్రయోజనాలు ఎక్కువగా వస్తాయి. సమాజంలో కుటుంబస్థాయి పెరుగుతుంది. పెట్టుబడి పెట్టి మోసపోయిన ఫైనాన్స్ కంపెనీల నుండి డబ్బులు రావు, ఈతలు, పిక్నిక్‌లు, బైక్ రైడింగ్‌లకు దూరంగా ఉండండి. కొన్ని ప్రమాదాలు తప్పుకుని చేదు వాస్తవాలు తెలుసుకుంటారు. కపటంలేని మనుషులు సహాయంగా ఉంటారు. మకర కుంభాలలో శనిగ్రహ సంచారం, కుంభ మీనములో గురుగ్రహ సంచారం, వృషభమేషరాశులలో రాహుగ్రహ సంచారం, తులా,వృశ్చికరాశులలో కేతుగ్రహ సంచారం, శుక్రమౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు సంవత్సర ప్రథమార్ధంలో సౌరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం ధరించాలి, సంవత్సర ద్వితీయార్ధంలో సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సర్పదోష నివారణా కంకణం ధరించాలి. అప్లికేషన్స్ పెట్టేటప్పుడు జతచేయవలసిన కాగితాల విషయంలో జాగ్రత్త వహించాలి. మీ పట్ల హేళనభావన కలిగిన వారికి, మీ ఉన్నత స్థితితో తగిన సమాధానం చెప్పగలరు. వ్యక్తిగత జాతకం పరిశీలిస్తే మరిన్ని విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంది. కొన్ని ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. నిత్యం పూజలలో హరిచందనం ఉపయోగించండి, ధరించండి.

స్త్రీలకు ప్రత్యేకం :-

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది.ఆర్థికస్థితి, గురుబలం బాగుంది. స్వయంశక్తితో ఉన్నతస్థాయిని అధిరోహిస్తారు, సంసారానికి సంబంధించిన విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. కీళ్ళనొప్పులు బాధిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు చాలా అనుకూలంగా ఉన్నాయి. ఉన్నత స్థానాలలో ఉన్నవారు (ప్రొఫెసర్లు, టీచర్లు) మీ పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తారు.పరీక్షలలో రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తుంది. జీవితం యాంత్రికంగా జరుగుతున్నట్లు తోస్తుంది.సంతానం లేని వారికి పుత్రసంతాన ప్రాప్తి కలుగుతుంది. సంతానపాశుపత హోమం, పుత్రకామేష్టి హోమం చేయించండి. భర్తపట్ల అనుమానం, అపోహలతో ఏవేవో ఊహించుకుని బాధపడతారు, మీ బాధలకు సాక్ష్యాధారాలు ఉండవు. కొందరి విషయంలో అత్తమామల సహాయ సహకారాలు లభించవు. పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు, కోర్టుకేసులు అనివార్యం అవుతాయి. పిల్లల విషయంలో సంరక్షణ బాధ్యతలను స్వీకరిస్తారు. మీ ప్రేమ, ప్రవర్తన కారణంగా సంతానం మీకు దగ్గరవుతారు. శ్వేతార్క గణపతికి శ్రీ లక్ష్మీచందనం, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయడం వలన సమస్తదోషాలు నశిస్తాయి. ఈ రాశిలో జన్మించిన తక్కువమంది స్త్రీలు మినహా, ఎక్కువమంది విడాకులు కోరుకోరు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు కలిసివస్తాయి. అన్యభాషలు నేర్చుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఎంతగానో తాపత్రయ పడతారు. ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తారు. యోగా, మెడిటేషన్ వంటివి ఎక్కువగా ఆకర్షిస్తాయి, యోగా టీచరుగా మీరు రాణిస్తారు. అనువంశిక ఆస్తులు సంప్రాప్తిస్తాయి. స్థిరాస్తులు వృద్ధి బాగుంటుంది. కళాసాహిత్య, సంగీత రంగాలలో చెప్పుకోదగిన స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. అవార్డులు, రివార్డులు లభిస్తాయి. క్రీడారంగంలో కూడా బాగా రాణిస్తారు. సామాజిక పరమైన ద్వేషాలవల్ల నష్టపోతారు. అలంకార సామాగ్రివ్యాపారాలు, బ్యూటీ పార్లర్స్ అనుకూలిస్తాయి. రాజకీయ పదవి ప్రాప్తి ఉంది.శుభకార్యాలకు సంబంధించి మీరు తీసుకున్న చొరవ మంచి ఫలితాన్ని ఇస్తుంది. పునర్వివాహ ప్రయత్నాలు సంపూర్ణంగా ఫలిస్తాయి. కొంత మంది విషయంలో స్వయంకృతాపరాధాల గురించి విచారించవలసి వస్తుంది. పెద్దవాళ్ళ మాట వినినందుకు

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఆవేదన కలుగుతుంది.సివిల్ సర్వీసులకు ఎంపిక అవుతారు. ఐ.ఐ.టి, సి.ఏ.వంటి విద్యా సంబంధమైన విషయాలు లాభిస్తాయి. నమ్మక ద్రోహానికి గురయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఎరుపు, పసుపు వత్తులతో, అష్టమూలికా తైలంతో అమ్మవారికి దీపారాధన చేయండి. స్టేషనరీ, ప్రింటింగు, డయాగ్నొస్టిక్ సెంటర్స్, పూలమొక్కలు వ్యాపారం మొదలైనవి లాభిస్తాయి.ఉత్సాహంగా ముందుకు వెళ్లామని ఎంతగా ప్రయత్నించినా వెనక్కిలాగి శల్య సారధ్యం చేసేవారు అధికం అవుతారు. గ్రీన్ కార్డు, హెచ్-1బి వీసా, పి.ఆర్ లాభిస్తాయి.కుటుంబంలో అందరూ కలిసి ఉన్నా మీరు ఒంటరివాళ్ళు అనే భావన కలుగుతుంది. స్వయంశక్తితో జీవించి కుటుంబాన్ని కుడా ఆదుకోవాలని మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గైనిక్ సమస్యలు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. సంతానంలో ఒకరు మీ మాటను ధిక్కరించడం సమస్యగా మారుతుంది. ప్రతిరోజూ దైవికం అనే పొడితో ధూపం వేయండి, దుష్టశక్తులకు దూరంగా ఉండండి. సనాతన సాంప్రదాయాలకు విలువనిచ్చే మీ మనస్తత్వానికి విరుద్ధంగా కుటుంబసభ్యులు ప్రవర్తించడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. సహోదర సహోదరీ వర్గానికి మీ పరపతిని ఉపయోగించి సహాయం చేస్తారు. లెక్చరర్‌గా విద్యాలయంలో మంచిపేరు లభిస్తుంది. ఇతరుల మనస్సు అంతర్యం తెలుసుకునే విషయంలో వైఫల్యం చెందుతారు. హనుమాన్ వత్తులతో దీపారాధన చేయండి.శ్రీలక్ష్మీచందనంతో మహాలక్ష్మీ పూజ చేయండి. వృత్తి, ఉద్యోగాలపరంగా కొంత ఓర్పు పాటించడం అవసరం. కార్యాలయంలోగానీ,వ్యాపార ప్రదేశంలోగాని మీరు కోరుకున్న మంచి మార్పులు క్షణంలో రావు, రాత్రికిరాత్రే అద్భుతాలు జరగవు, సహనం పాటించాలి. గడిచిన రెండు సంవత్సరాల కన్నా ఈ సంవత్సరం బాగుంది. వచ్చిన సదవకాశాలను సద్వినియోగం చేసుకోండి. కరోనా వల్ల ఆర్థికంగా, వ్యాపారపరంగా ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తివ్యాపార సంబంధమైన విషయాలను మళ్ళీ గాడిలో పెడతారు. కరోనా వల్ల చాలామందికంటే తక్కువగా నష్టపోయామని భావిస్తారు. దగ్గరిదాకా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న పెళ్ళిసంబంధాల విషయంలోనిరాశ కలుగుతుంది. భృగుపాశుపత హోమం చేయించండి. అరటిచెట్టు వివాహం జరిపించండి. ఇందువల్ల అనుకూలమైనటువంటి ఫలితాలు, శుక్ర గ్రహ అనుగ్రహం వల్ల పెళ్ళి ప్రయత్నాలు సఫలీకృత మవుతాయి. ఈ రాశిలో జన్మించిన వారు అత్యంత ముఖ్యమైన వ్యక్తితో శాశ్వతంగా చట్టబద్ధంగా విడిపోవడం జరుగుతుంది (ఇది అందరి విషయంలో కాదు కొద్దిమంది విషయంలోనే). ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్వ్యూలలో నెగ్గి, మంచి ఉద్యోగాన్ని సంపాదిస్తారు. మీ జీవితాశయం నెరవేరే ఉద్యోగం కూడా, అందుకు సంబంధించిన సెలక్షన్ కూడా ఈ సంవత్సరం నెరవేరుతుంది. విదేశాలకు వెళ్ళడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి, మేధోదక్షిణామూర్తి రూపును మెడలో ధరించండి, జ్ఞానచూర్ణాన్ని సేవించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ఐ.టి రంగంలో గొప్పగొప్ప విజయాలు సాధిస్తారు. పెద్ద పెద్ద ఉద్యోగాలు చెప్పుకోదగిన స్థాయిలో గొప్ప సాలరీ ఇలాంటివన్ని కూడా గురుబలం వల్ల మీకు సంప్రాప్తిస్తాయి. ఆరోగ్య విషయంలో మీరు తీసుకున్న జాగ్రత్తలు మంచి ఫలితాలను ఇస్తాయి. మీరు కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. వచ్చే ఆదాయాన్ని బంగారం మీద గానీ, భూమ్మీద గానీ పెట్టుబడి పెట్టాలని మీరు భావిస్తారు.అదే అమలు జరుగుతుంది. స్వేచ్ఛాయుతమైన మీ జీవితానికి ఎవరూ అడ్డురారు. కాకపోతే కొన్ని విచిత్రమైన సమస్యలు ఎదురవుతాయి. అందంగా ఉండటం కూడా ఈ కీచక సామ్రాజ్యంలోఒక శాపంగా మారుతుంది. పోలీస్ ఆఫీసర్ ఉద్యోగం కోసం మీరుచేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సివిల్ సర్వీస్‌లకు ఎంపిక అవుతారు.ఐ.ఐ.టి, మెడిసిన్ సీటు లభిస్తుంది. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ వల్ల లాభపడతారు. రాజకీయరంగంలో ఉన్న వారికి నామినేటెడ్ పోస్టు వస్తుంది. మీ శక్తి సామర్థ్యాలు రుజువు చేసుకోవడానికి కొన్ని అవకాశాలు వస్తాయి. వాటిని సద్వినియోగపరుచుకొని సమాజంలో మీ స్థాయిని పెంచుకోగలుగుతారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి మంచి సంబంధం కుదురుతుంది. మానసిక ఉత్సాహాన్ని కలిగి ఉంటారు. ప్రతిరోజు నుదుటన యజ్ఞభస్మం ధరించండి, ఇది చెప్పదగినటువంటి సూచన. కొంతమంది వ్యక్తుల జ్ఞాపకాలు వెంబడిస్తాయి. మీరు చేసే పూజలు, పునస్కారాలు, వ్రతాలు, నోములు, దైవకార్యక్రమాలు, అన్నదానం,విద్యాదానం ఇలాంటివన్ని కూడా మీకు, మీ కుటుంబానికి లాంభ చేకూరుస్తాయి. మీ జీవితంలోకి రావాలని ప్రయత్నిస్తున్న ఒక వ్యక్తికి సున్నితంగా నో అని చెబుతారు.పరిచయాలు స్నేహాలుగా మారవచ్చు, స్నేహాలు మాత్రం పెళ్ళికి దారితీయకూడదు అనే అభిప్రాయాన్ని వెళ్ళడిస్తారు. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. అన్నిరంగాలలోనూ మీదైన స్థాయిలో ముద్ర వేయ గలుగుతారు. మీకున్న ప్రత్యేకతను నిలబెట్టుకోగలుగుతారు. సహోదరసహోదరీ వర్గానికి అండగా వుంటారు. అన్ని మీరే అయి వాళ్ళకు ఏ లోటు రాకుండా చూసుకుంటారు. సర్పదోష నివారణా చూర్ణములో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు, గ్రహాల వలన కలుగు బాధలు నశిస్తాయి (తలస్నానం చేయరాదు). అభిమానించిన వ్యక్తులు, రక్తసంబంధీకులు మీ మీద చేస్తున్న ఆరోపణలకు మీకు ఆశ్చర్యం వేస్తుంది. మనుషులు ఈ స్థాయికి కూడా దిగజారి మాట్లాడుతారా ? అని విస్తుపోతారు. సమాజంలో డబ్బుల కోసం ఏ పనైనా చేసే వాళ్ళు ఉన్నారని కొద్దిగా ఆలస్యంగా తెలుసుకుంటారు.తొందరపడి ఒక ఆస్థి కొనుగోలుకి సంబంధించి అడ్వాన్స్ ఇవ్వడం జరగదు. తదుపరి మీరు అడ్వాన్స్ ఇద్దామనుకున్న ఆస్తి పదిహేను మంది పేరు మీద రిజిష్టర్ చేయబడిందని తెలుసుకుంటారు, భగవంతుడు మేలు చేశాడని మీరు భావిస్తారు. మీ ఇంటి విషయాల గురించి ఆరా తీస్తున్న చుట్టుపక్కల వాళ్ళకి తగినవిధంగా సమాధానం చెబుతారు. ఈతలకు, పిక్నిక్‌లకు దూరంగా వుండండి. సెల్ఫీపిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 9014126121

అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వ పరమైన పనులు అనుకూలించడానికి, నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి, ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులు తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలలో ఈ వత్తులతో దీపారాధన చేయడం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వంద వత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యి వత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటి వత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

శుభప్రదమైన కంకణాలు - శక్తివంతమైనవి

అష్టగణపతి పీఠం – వాస్తుదోషాలు నశిస్తాయి, అనవసర వివాదాలు పోతాయి.

స్వర్ణాకర్షణ భైరవయంత్రం – ఐశ్వర్యసిద్ధి, దారిద్ర్య నిర్మూలన, వ్యాపార వృద్ధికి ఉపకరించు యంత్రం **(11,21,41రోజులు పూజించాలి)**

శక్తి కంకణం / రూపు – వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యారంగంలో మంచిస్థితి.

పాశుపత కంకణం / రూపు – ఉద్యోగప్రాప్తి – వివాహప్రాప్తి, విఘ్నాలు నశిస్తాయి.

మహాపాశుపత కంకణం / రూపు – శక్తివంతమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు.

సౌరకంకణం / రూపు – రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం అవుతాయి.

కుబేర కంకణం / రూపు – మంచి శకునం – డబ్బులు దాచేచోట, వ్యాపార ప్రదేశంలో ఉంచడం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు.

ఇంద్రాణి రూపు – రూపు మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్రగ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి.

కాలభైరవ రూపు – ఏలిననాటి శని నడుస్తున్నవాళ్ళు, శని మహర్దశ నడుస్తున్నవాళ్ళ మెడలో ధరించాలి, శనిదోషం పోతుంది. జనాకర్షణ ఏర్పడుతుంది.

మేధోదక్షిణామూర్తిరూపు – రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీవిద్యార్థులకు ఉత్తమమైనది.

సర్పదోష నివారణా కంకణం / – సర్పదోషాలు పోతాయి, పిల్లల అభివృద్ధి ఆస్తుల రూపు అభివృద్ధి, వివాహ సమస్యలు పోతాయి.

సుబ్రహ్మణ్య పాశుపత కంకణం / – కోర్టులలో విజయం, సంతానప్రాప్తి, వివాహప్రాప్తి, రూపు వ్యాపారంలో కలుసుబాటు కలుగుతుంది.

కౌముది – వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వంశాభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది.

వీరఖడ్గము – నరదృష్టి, బంధుఘోష, గాలి, ధూళి, మంత్ర ప్రయోగాలు రాకుండా అడ్డుపడుతుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

రాహుకేతుగ్రహదోష పరిహార – నరఘోషను నివారించి, ఆర్థిక, ఉద్యోగ, ఆరోగ్య కంకణము / రూపు విషయాలలో మేలు కలుగజేస్తుంది. 12 రకాల సర్పదోషాల నుండి విముక్తి కలుగుతుంది.

వైరాగ్యం

1) సభా వైరాగ్యం – ఎవరైనా ఒక సభలో మంచి విషయాలు, ప్రవచనాలు చెబుతుంటే చాలా మంది మంత్రముగ్ధులు అవుతారు. వాళ్ళలో ఒక వైరాగ్యం కలుగుతుంది. ఎన్నో మంచి విషయాలు ఇవాళ విన్నాము, వాటిలో ఓ ఒక్కటి కూడా నేను చేయలేకపోతున్నాను, నా మనిషి జన్మకు వ్యర్థం. రేపటినుండైనా నా పద్ధతులు మార్చుకోవాలి, కొన్ని మంచి విషయాలను పాటించాలి అని గట్టిగా అనుకుంటారు. అనుకున్న విధంగానే ఒక వారం రోజులపాటు పూజా, పునస్కారాలు, దానధర్మాలు చేస్తారు. ఆధ్యాత్మిక గ్రంథపఠన చేస్తారు. ఒకవారం పోయాక ఇదంతా విసుగుగా అనిపిస్తుంది. మళ్ళీ స్నేహితులు రావడం, వాళ్ళతో కలవడం, విందులు,వినోదాలు ఇవన్నీ మామూలే. సభావైరాగ్యం ఒకవారం పాటు పనిచేసింది.

2) ప్రసూతి వైరాగ్యం అందరికీ తెలిసిందే.

3) స్మశాన వైరాగ్యం – ఎవరైనా దగ్గరివారు చనిపోతే వెళ్ళి చూడడం, అంత్యక్రియలు చూడటం, స్మశానంలో ఉన్న సమాధుల్ని చూసి ఎప్పటికైనా మనకి స్మశానానికి వచ్చే రోజు వస్తుంది కదా, మనకేం సంపూర్ణ ఆయుర్దాయం లేదు. ఈ ముదనష్టపు పొట్టని పోషించుకోవడానికి అన్యాయాలు, అక్రమాలు, లంచాలు తీసుకోవడం, దౌర్జన్యం, భూముల్ని ఆక్రమించుకోవడం, కల్తీ వస్తువులు అమ్మడం, వృత్తిఉద్యోగాలపరంగా పచ్చి అబద్ధాలు చెప్పడం, డబ్బులకోసం ఏదైనా చేయడం, క్షణిక సుఖానికి బానిసలవడం ఇవన్నీ ఎందుకు ? పోయేటప్పుడు మన వెంట ఏదీ రాదు కదా, మనం చేస్తున్న పుణ్యం మాత్రమే మనతో వస్తుంది అని ఎంతగానో బాధపడతారు. జీవితంలో మంచి పనులు చేయనందుకు విచారిస్తారు. ఇక అప్పటి నుండి మంచి మార్పు వస్తుంది. అన్నిరకాల చెడ్డపనులకు దూరంగా ఉంటారు. చెడు అలవాట్లకి దూరంగా ఉంటారు. కుటుంబ విషయాలు, ఆధ్యాత్మిక విషయాలు తప్ప, మరేది పట్టించుకోరు. ఇలా ఒక పదిహేను రోజులు గడిచాక వీళ్ళలో మళ్ళీ మార్పు వస్తుంది. మళ్ళీ యథాప్రకారం అక్రమాలు, అన్యాయాలు, తాగటం, ఇతరత్ర దుర్వ్యసనాలు అన్న షరామామూలే. మానవుడికి నిజమైన, శాశ్వతమైన వైరాగ్యం రావడం కష్టం. ఈ మూడు విధాలుగా చెప్పిన వైరాగ్యాలు తాత్కాలికమైనవే. సంపూర్ణమైనటువంటి జ్ఞానాన్ని ఇవ్వలేవు.

శ్రీకృష్ణపరమాత్మ

శ్రీకృష్ణపరమాత్మ మహాయోగి. అస్కలిత బ్రహ్మచారి. మోక్షప్రదాత. చాలామంది కృష్ణపరమాత్మ ఎక్కువమంది స్త్రీలను పెళ్ళి చేసుకున్నాడని, ఈయన మహా సంసారి అని భావిస్తారు. అవకాశం లేనివాళ్ళ రకరకాల వ్యాఖ్యానాలు చేస్తారు. శ్రీకృష్ణపరమాత్మ తాను కఠోర బ్రహ్మచర్యా వ్రతం కలిగినవాడినని చెప్పకనే చెప్పాడు. స్వామివారి కిరీటంలో నెమలి పించమే ఒక సందేశం. నెమలికి సంతానం ఉంది కాని సంపర్కం లేదు. ఆడ నెమలి, మగ నెమలి కలిసి నృత్యం చేస్తాయి. అలా నృత్యం చేయటం పూర్తి అయ్యాక మగ నెమలి కంట్లో నుండి ఒక జిగురు పదార్థం కిందపడుతుంది. దానిని ఆడనెమలి మింగుతుంది. తరువాత గుడ్లు పెట్టడం జరుగుతుంది.

Muluguam శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguam
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సమన్యాయం

చక్రవర్తి ఫారెస్ట్ ఆఫీసర్. చాలా అహంబావి, వ్యవసనపరుడు, అవినీతి తిమింగలం. ఇతను పనిచేసే ప్రతిచోట ఆఫీస్‌లో ఉద్యోగస్తుల్ని నానా ఇబ్బందులకు గురిచేసేవాడు. డబ్బులు ఇస్తే సరేసరి లేకపోతే ఏదో ఒక చార్జి మెమో ఇచ్చేవాడు. ఆఫీస్ స్టాఫ్ అంతా కష్టపడటం, లంచంగా వచ్చిన సొమ్ము తానొక్కడే తీసుకోవడం, మిగిలిన వాళ్ళకి చిల్లర డబ్బులు కూడా విసరడు. మొత్తం నాకే కావాలని అంతా తనే తీసుకునేవాడు. చక్రవర్తి జాతకంలో ఉచ్ఛస్థితిలో ఉన్న గురుమహర్దశ నడుస్తోంది. గురువు పాపగ్రహాలతో చూడబడుతున్నాడు. చక్రవర్తికి మణిదుర్గం అనే చోటుకి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. మణిదుర్గం ట్రాన్స్‌ఫర్ అంటే పై అధికారులకు ఎంతోకొంత సమర్పించుకోనిదే పనిజరగదు. మణిదుర్గంలో ఉన్నటువంటి అడవులు చాలా విశిష్టమైన సంపద కలిగి ఉన్నాయి. చందనం, ఎర్రచందనమే కాకుండా రకరకాల ఔషధసంబంధమైన మూలికలు ఆ అడవిలో దొరుకుతాయి. చక్రవర్తి ఇక్కడ కూడా గతంలో లాగానే ప్రవర్తిస్తున్నాడు. ఇతని వేదింపులకు తట్టుకోలేక ఇద్దరు మహిళా ఉద్యోగులు లాంగ్ లీవ్ పెట్టి వెళ్ళిపోయారు. మణిదుర్గం ప్రాంతానికి రంగురంగుల పిట్టలు ఎన్నో వచ్చేవి. వేటగాళ్ళ ద్వారా ఆ పిట్టల్ని కాల్పించి, వండించుకుని తినేవాడు. పిట్టమాంసం అంటే ఇతనికి చాలా ఇష్టం. ఆఫీస్ సూపరింటెండెంట్ సర్వేశ్వరరావు గారు చాలా పెద్దమనిషి. జీతం డబ్బులు తప్ప ఇతరత్ర ఒక్కరూపాయి కూడా సంపాదించలేదు. స్మగ్లర్లతో చక్రవర్తి మంచి సంబంధాలు కలిగి ఉన్నాడు. లక్షలకు లక్షలు తీసుకుని ఎర్రచందనం స్మగ్లింగ్‌కి పూర్తిగా సహకరించేవాడు. నెలకో రెండు నెలలకో రామస్వామి అనే బడా స్మగ్లర్ వచ్చేవాడు. అతనితో పాటు నాలుగురు ఐదుగురు వచ్చేవారు. అందరూ కలిసి ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో కూర్చొవడం, జింక మాంసమో, దుప్పి మాంసమో తినడం, పీకలవరకు తాగడం, ఇక ఆ పైనా చెండాలపు పనులు చాలా జరిగేవి. సర్వేశ్వరరావు గారికి ఆరోగ్యపరంగా ఇబ్బందులు వచ్చాయి. ఆయుర్వేదిక్ డాక్టర్ ఆనంద్‌రావు మందు ఇచ్చాడు. తేనెలో కలుపుకుని ఈ మందు వాడాలి. ఆ కారణం చేత తెలిసిన వాళ్ళ ద్వారా రెండు సీసాలు తేనె తెప్పించుకున్నాడు, ఆ డబ్బులు ఇచ్చేశాడు. ఈ విషయం ఎలా తెలిసిందో చక్రవర్తికి తెలిసింది. పీకలవరకు తాగివచ్చి సర్వేశ్వరరావుని నానా మాటలు మాట్లాడాడు. నీ బతుక్కితోడు తేనె కావాలెట్రా ? బద్మాష్, ఇష్టం వచ్చినట్లుగా తిట్టి చంపలు వాచిపోయేట్లుగా రెండు దెబ్బలు కొట్టాడు. దాంతో మనస్థాపం చెంది ఇంటికి వెళ్ళి స్పృహలేకుండా పడుకున్నాడు. భార్య సరోజినమ్మకు జరిగిందంతా చెప్పాడు. ఇలాంటి పాడు ఉద్యోగం మనకి వద్దు మానేయండని చెప్పింది. భార్య మాటలు పట్టించుకోలేదు. వారం తర్వాత మళ్ళీ ఆఫీస్‌కి వెళ్ళాడు సర్వేశ్వరరావు. వెనకటి కంటే ఫారెస్ట్ ఆఫీసర్ చక్రవర్తితో చాలా మంచిగా ఉండేవాడు. అడవిలో పుల్లలు ఏరుకునే వారి దగ్గర, ఇతరత్ర అటవీ సంపదను తీసుకువెళ్తున్న వాళ్ళద్వారా చక్రవర్తికి డబ్బులు ఇప్పించేవాడు. పట్టణంలో తనకు తెలిసినటువంటి సన్నిహితులైన మిత్రుల ద్వారా స్కాచ్ బాటిల్స్ తెప్పించి చక్రవర్తికి ఇచ్చేవాడు. దాంతో చక్రవర్తి పూర్తిగా సర్వేశ్వరరావుని నమ్మాడు. ఇది ఇలా ఉండగా సర్వేశ్వరరావు భార్య సరోజినమ్మ విశాఖపట్టణంలో ఎస్పైగా పనిచేస్తున్న తన కొడుకు శ్రీనివాసరావుకి ఇక్కడి విషయాలన్నీ చెప్పింది. శ్రీనివాస్ రావు ఒక నెలరోజులు లీవ్ పెట్టుకుని వచ్చేసాడు. సర్వేశ్వరరావు, చక్రవర్తి మధ్య సంబంధబాంధవ్యాలు బాగున్నాయి. ఆ నెల రెండో ఆదివారం రోజున వస్తున్నట్లు రామస్వామి కబురుపెట్టాడు. ఆ విషయం చక్రవర్తి ఆఫీస్‌లో కూర్చున్న సర్వేశ్వరరావు కూడా విన్నాడు. ఆఫీస్ సమయం అయ్యాక ఇంటికి చేరుకున్నాడు సర్వేశ్వరరావు. ఇంట్లోకి వచ్చేసరికి ఆశ్చర్యం, కుమారుడు శ్రీనివాస్‌రావుని చూశాడు, నువ్వెప్పుడు వచ్చావని అడిగాడు. ఆ రోజు రాత్రి భోజనం చేస్తూ తండ్రికొడుకులు ఇద్దరూ ఒక వ్యూహాన్ని రచించారు. ప్లాన్‌లో అనుకున్నట్లు ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో అన్ని గదుల్లోనూ సి.సి. కెమెరాలు ఏర్పాటు చేశాడు శ్రీనివాస్‌రావు. ఆదివారం వచ్చింది రామస్వామి వచ్చాడు. రామస్వామి స్నేహితులు వచ్చారు. యథాప్రకారం గెస్ట్‌హౌస్‌లో కూర్చొని తాగుతున్నారు. రాత్రి పదకొండు ఆ ప్రాంతంలో గోనె సంచిలో మూటగట్టినటువంటి జింకను తీసుకువచ్చారు చక్రవర్తి అనుచరులు. జింకను చంపడం, దాని మాంసం వండటం, అందరూ మద్యం తాగుతూ దానిని తినడం ఇవన్నీ సి.సి. కెమెరాలో రికార్డు అయ్యాయి. ఏ తెల్లవారుఝాముకో వాళ్ళు పడుకున్నారు. శ్రీనివాస్‌రావు చాలా జాగ్రత్తగా సి.సి. కెమెరాలను తీసి భద్రపరిచాడు. అనుకున్నట్లుగానే ఈ చక్రవర్తి బాగోతం మొత్తం ఒక రిప్రజేంటషన్‌లాగా తయారుచేసి డి.జి.ఐజికి ఇచ్చి, అన్నివిషయాలు ఆయనతో చెప్పారు. సి.సి.కెమెరాలో అన్ని చాలా స్పష్టంగా కనబడుతున్నాయి. డిజిపి ఆదేశం మేరకు చక్రవర్తిని, అతని బృందాన్ని అరెస్ట్ చేసి, కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ విషయం పేపర్లో వచ్చింది. చాలా చోట్ల సామాజిక కార్యకర్తలు, పేట వాళ్ళు అందరూ నానా గందరగోళం చేశారు. ముఖ్యమంత్రి ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. చక్రవర్తిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేశారు. ఏసిబి వాళ్ళు రైడ్ చేసి సంపాదించుకున్న ఆస్తులు, బంగారం, డబ్బుని స్వాధీనం చేసుకున్నారు. చక్రవర్తికి గురుమహర్దశ అయిపోయి, శని మహర్దశ వచ్చింది. శని సమన్యాయానికి, నైతిక ధర్మానికి కారకుడు కనుక ఈ విధంగా పరిస్థితులు మారాయి. వన్యప్రాణి సంరక్షణ సంఘాలు హైకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు కూడా దాఖలు చేశారు. కేసు విచారణ పూర్తయింది. చక్రవర్తికి, అతని బృందానికి వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద పదిహేను సం॥రాలు కారాగార శిక్ష పడింది. సర్వేశ్వరరావు తనకు జరిగిన అవమానానికి బదులు తీర్చుకున్నాడు. తన తండ్రికి జరిగిన అవమానానికి తగిన ప్రతీకారం చేశాడు శ్రీనివాస్‌రావు. అన్నింటికి మించి శని చక్రవర్తి విషయంలో సమన్యాయం చేశాడు.

సెల్‌ఫోన్

రామక్రిష్ణ శ్రీదేవి హనీమూన్‌కి వెళ్ళారు. వీళ్ళిద్దరిది ప్రేమవివాహం. వీళ్ళిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే. శ్రీదేవి జాతకంలో నీచబడ్డ చంద్రమహర్దశలో కేతుగ్రహ అంతర్దశ నడుస్తోంది. చంద్రుడు, కేతువు ఇద్దరూ నీచలో ఉన్నారు. పైగా చంద్రుడు రాహుగ్రస్తుడయ్యాడు. అంటే రాహువుతో కలిసి ఉన్నాడు. రామక్రిష్ణ జాతకంలో శనిమహర్దశ నడుస్తోంది. శ్రీదేవి వాళ్ళ అన్నయ్య మోహన్‌క్రిష్ణకు ఈ పెళ్ళి నచ్చలేదు. రామక్రిష్ణనే పెళ్ళి చేసుకుంటానని శ్రీదేవి పట్టుబట్టడంతో విధిలేక సరేనన్నాడు మోహన్‌క్రిష్ణ. వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు కానీ ఇంటిపెత్తనమంతా మోహన్‌క్రిష్ణదే. మోహన్‌క్రిష్ణ స్నేహితుడు వంశీక్రిష్ణకు శ్రీదేవిని ఇచ్చి పెళ్ళిచేయాలని మోహన్‌క్రిష్ణ అనుకున్నాడు. వంశీక్రిష్ణ ఐ.పి.యస్. ఆఫీసర్. చాలా మంచివాడు. మోహన్‌క్రిష్ణకు బాగా సన్నిహితుడు. ఈ నేపథ్యంలో రామక్రిష్ణ మీద కొంతవ్యతిరేక భావన పెంచుకున్నాడు మోహన్‌క్రిష్ణ. హనీమూన్‌కి వెళ్ళినటువంటి రామక్రిష్ణ, శ్రీదేవి చాలాచోట్ల

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పర్యటించారు. ప్రేమించ పెళ్ళిచేసుకుంటున్నామన్న ఆనందాన్ని పొందగలిగారు. ఒకరోజు ప్రముఖమైనటువంటి పర్యాటక కేంద్రానికి వెళ్ళారు. అక్కడ రకరకాల టూరిస్ట్ స్పాట్స్‌ని చూసి ఎంజాయ్ చేశారు. మధ్యాహ్నం భోజనం చేసుకుని రివర్‌వ్యూ స్పాట్‌కి వెళ్ళారు. శ్రీదేవికి విపరీతమైన సెల్ఫీపిచ్చి. రివర్స్ స్పాట్ చాలా బాగుంది. అక్కడ జనం ఎవరూ లేరు. రివర్స్ స్పాట్‌ని దగ్గరగా చూడడానికి అక్కడ స్టీల్ రాడ్స్‌తో ఒక వలయంలాగా కట్టారు. అది తక్కువ ఎత్తులో ఉంది. అంటే భూమికి మూడు అడుగుల ఎత్తులో మాత్రమే ఉంది. చూసినవరకు చూశాము కదా వెళ్ళిపోదామని అన్నాడు రామక్రిష్ణ. చలిగా ఉంది, కొద్దిగా మంచు కురుస్తుంది. ఎండగా ఉన్నప్పటికీ చలి ప్రభావమే ఎక్కువగా ఉంది. ఫోటోలు తీసుకుని వెళ్ళిపోదామని చెప్పింది శ్రీదేవి. ఇక చేసేది లేక రామక్రిష్ణ సరేనన్నాడు. నాలుగైదు రకాల సెల్ఫీలు తీసింది. స్టీల్ బ్రాడికేట్ల దగ్గర నిలబడి నది ప్రవాహాన్ని సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తుంది. రామక్రిష్ణ వెళ్ళిపోదామని ఎంత గట్టిగా చెప్పినా ఈ ఫోటో ఒక్కటి ఈ ఫోటో ఒక్కటి అంటూ సెల్ఫీ పిచ్చిలో ఉండిపోయింది. బ్యారికేడ్ల దగ్గర నిలబడి బాగా వెనక్కి వంగి వీడియో తీస్తుంది. ఆ క్రమంలో కర్మగాలి వెనక్కిపడింది. ఉలిక్కిపడి రామక్రిష్ణ మందుకు వచ్చేసరికి నదిలో పడిపోయింది. పడిపోవటం, కొట్టుకుపోవడం వెంటవెంటనే జరిగిపోయాయి. రామక్రిష్ణ అతలాకుతలమైన పోయాడు. ఆందోళన, భయం, ఏడ్పు అన్ని ఒక్కసారిగా ముంచుకొచ్చాయి. రామక్రిష్ణ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి జరిగిందంతా వివరించాడు. రిటర్న్ కంప్లైంట్ కూడా ఇచ్చాడు. దాంతో పోలీసులు రంగంలోకి దిగారు. అన్ని వార్తా పత్రికల్లో, టీవీ ఛానల్స్‌లో శ్రీదేవి మరణం గురించి, సెల్ఫీ గురించి అనేకమైన వార్తాకథనాలు ప్రసారమయ్యాయి. శవం దొరికింది, శవాన్ని పోస్ట్‌మార్టర్ చేయించారు పోలీసులు. యాక్సిడెంటల్ డెత్‌గా కేసుకట్టారు. రామక్రిష్ణ బంధువులు, శ్రీదేవి బంధువులు అందరూ వచ్చేశారు. మోహన్‌క్రిష్ణ అతని స్నేహితులు కలిసి వంశీక్రిష్ణ ఐపియస్ ఆఫీసర్‌కి జరిగిందంతా చెప్పారు. ఇప్పుడు ఏం చేయమంటావని అడిగాడు. వంశీక్రిష్ణ ఐపియస్ సూచన మేరకు శ్రీదేవిని రామక్రిష్ణ నదిలోకి తోసాడని ఆ విధంగా కంప్లైంట్ ఇవ్వమని చెప్పాడు. అదే చేశాడు మోహనక్రిష్ణ. పోలీసులు రామక్రిష్ణని అదుపులోకి తీసుకున్నారు. పత్రికల్లో, ఛానల్స్‌లో భార్యని చంపిన హంతకుడని, కిరాతకుడని, కీచకుడని, ప్రేమ వివాహాలు కొంపదీస్తాయని, ఈ రామక్రిష్ణ గతంలో కూడా ఇలాంటి పనులు చేశాడని ఉన్నవి లేనివి కల్పించి, మీడియా మొత్తం ఎండగట్టింది. ఇక రకరకాల సంఘాల గోల, రామక్రిష్ణని కఠినంగా శిక్షించాలని. దాంతో పై అధికారుల జోక్యం కూడా తప్పలేదు. రామక్రిష్ణకు దాదాపుగా మతిపోయినంత పనైంది. ఓ వైపు ప్రేమించిన శ్రీదేవి పోవటం, ఆ బాధలో ఉంటే ఈ పోలీస్ కేసులు, ఛానల్స్ ద్వారా అపఖ్యాతి ఇవన్నీ మనోవేదనకు దారితీసాయి. మహోన్‌క్రిష్ణ ఇచ్చిన కంప్లైంట్ మేరకు 302 సెక్షన్ కింద మర్డర్‌కేసు రిజిష్టర్ చేశారు పోలీసులు. రామక్రిష్ణకు ఉరిశిక్ష తప్పదని కొన్ని కథనాలు వచ్చాయి. ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల గోల తట్టుకోలేక కేసు విచారణ వేగవంతంగా చేయాలని ఆదేశించింది. రామక్రిష్ణ ఫోటో పేపర్లో పడటం, శ్రీదేవి రామక్రిష్ణ పెళ్ళి ఫోటోలు పేపర్లోనూ, టీవీల్లోనూ చూపించడం జరిగింది. ఇవన్నీ చూట సమన్, సుమలత చాలా షాక్ అయ్యారు. ఎందుకంటే వీళ్ళు టూరింగ్ స్పాట్‌లో ఫోటోలో తీయటం, సెల్ఫీ వీడియో తీసే క్రమంలో శ్రీదేవి నదిలో పడిపోవటం, ఇవన్నీ వీళ్ళు చూశారు, పైన ఉన్న హిల్ కాలనీ నుండి. అవన్నీ సెల్‌ఫోన్‌లో వీడియో తీశారు. ఎప్పుడైతే శ్రీదేవి నదిలోకి పడిపోయిందో సాక్ష్యాలని, రుజువులని మనల్ని కోర్టుచుట్టూ తిప్పుతారు అనే భావనతో, భయంతో సుమన్, సుమలత అక్కడి నుండి వడివడిగా వెళ్ళిపోయారు. ఇవన్నీ చూసినటువంటి సుమన్ ఒక నిర్ధోషికి శిక్ష పడకూడదని నిశ్చయించుకున్నాడు. సుమలత కూడా సుమన్ ఉద్దేశ్యాన్ని సమర్థించింది. ఇద్దరూ వెళ్ళి డిజిఐజిని కలిసారు. తాము చూసిందంతా చెప్పి సెల్‌ఫోన్‌లో రికార్డు చేసిన వీడియోను కూడా చూపించారు. అందులో చాలా స్పష్టంగా అన్నివిషయాలు కనబడ్డాయి. రామక్రిష్ణ నూటికనూరుపాళ్ళు నిర్దోషి అని డిజిఐజి నమ్మాడు. పోలీస్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ పెట్టి ఈ వీడియో చూపించాడు. అందరూ ఆశ్చర్యపోయారు. ఈ కేసుని ఇన్వెస్టిగేట్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్‌పై డిజిఐజి బాగా కోప్పడ్డాడు. నీలాంటి వాళ్ళ వల్లే డిపార్ట్‌మెంట్‌కి చెడ్డపేరు వస్తుందని వ్యాఖ్యానించాడు. ఎవిడెన్స్‌లు కోర్టుకి ప్రొడ్యూస్ చేసి, కేసు విత్‌డ్రా చేసుకున్నారు పోలీసులు. రామక్రిష్ణకు నడుస్తున్న శని మహర్దశ ఆయుర్భావాన్ని కాపాడింది. ఎందుకంటే ఆయుర్ధాయానికి కారణం శని. శని ఆయుష్కారకుడు.

దిక్కుమాలిన ప్రయాణం

కృష్ణమోహన్ కేంద్రప్రభుత్వ ఉద్యోగి. బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. అతని చదువు, పుట్టుక, వివాహం అన్నీ హైదరాబాద్‌లోనే. తల్లిదండ్రులు హైదరాబాద్‌లోనే ఉంటారు. సంక్రాంతి పండగకు రమ్మని వాళ్ళ చెల్లెలు సుగుణ గట్టిగా చెప్పింది. నాలుగు రోజులు లీవ్ పెట్టకుని హైదరాబాద్ బయలుదేరాడు. హైదరాబాద్‌కు వెళ్ళే బస్సులు కానీ, ట్రైన్‌లు కానీ కిటకిటలాడుతున్నాయి. ఎన్నివిధాలుగా ప్రయత్నించినా ఎక్కడా టికెట్స్ దొరకలేవు. ఇంతలో హైదరాబాద్ టాక్సీ హైదరాబాద్ టాక్సీ అని ఒక డ్రైవర్ అరుస్తున్నాడు. వెంటనే వెళ్ళాడు కృష్ణమోహన్. హైదరాబాద్ వెళ్ళడానికి మూడు వేలు డిమాండ్ చేశాడు డ్రైవర్. ఒక్కటే సీటు ఖాళీ ఉంది. ఆలస్యం చేస్తే అదికూడా పోతుందేమోనని మూడువేలు ఇచ్చి టాక్సీలో కూర్చున్నాడు. అది అంబాసిడర్ కారు. వెనక ముగ్గురు కూర్చున్నారు. ముందర డ్రైవర్ పక్క సీట్లో కృష్ణమోహన్ కూర్చున్నాడు. టాక్సీ స్పీడ్‌గా వెళ్తుంది. బెంగుళూరు నుండి తిరుపతి వచ్చారు. తిరుపతిలో ఇద్దరు దిగారు. ఇక వెనక సీట్లో ఉన్న వ్యక్తి, ముందు సీట్లో ఉన్న తను డ్రైవర్ మినహా ఇంకా ఎవరూ లేరు. తిరుపతి నుండి కడప వచ్చారు. కడపలో ఆ వెనుక కూర్చున్న ప్రయాణికుడు దిగిపోయాడు. డ్రైవర్ ఖాళీ అయిన సీట్లలో వేరే ప్రయాణికులను ఎక్కించుకోకుండా వెళ్తున్నాడు. కృష్ణమోహన్ డ్రైవర్‌ని అడిగాడు, కారు ఖాళీగా ఉంది కదా, ఎవరినైనా ఎక్కించుకోవచ్చు కదా అన్నాడు. దానికి డ్రైవర్ ఏదో సమాధానం చెప్పాడు, కృష్ణమోహన్ ఏమీ మాట్లాడలేదు. కృష్ణమోహన్‌కి మెల్లిగా నిద్ర ప్రారంభమైంది. డ్రైవర్ మధ్యలో దాబా దగ్గర దిగి టీ తాగాడు, కృష్ణమోహన్ ఇంకా నిద్రలోనే ఉన్నాడు. ట్యాక్సీ కర్నూలు వరకు వచ్చింది. చెక్‌పోస్ట్ దగ్గర కారుని ఆపారు. ఆ చెక్‌పోస్ట్ దాటుకుని హైదరాబాద్ నగర శివారులోకి ట్యాక్సీ వచ్చింది. సుమారుగా యాభైమంది పోలీసులు ట్యాక్సీని రౌండప్ చేశారు. ఈ హడావిడికి కృష్ణమోహన్ నిద్రలేచాడు. కారు అంతా సోదా చేశారు. డిక్కీలో రెండు సూట్‌కేసుల్లో డ్రగ్స్ పొట్లాలు కనబడ్డాయి. పోలీసులు విచారించారు. ట్యాక్సీ ఎక్కడి నుండి వస్తుంది, ఈ ట్యాక్సీ ఎవరిది ? డిక్కీలో ఉన్న సరుకు ఎవరిది ?. డ్రైవర్ ఒక్కటే చెప్పాడు, నేను కేవలం ట్యాక్సీ డ్రైవర్‌ని హైదరాబాద్‌కి బాడుగ కోసం వచ్చాను. కారుకి సంబంధించిన కాగితాలన్నీ చూపించాడు. డ్రైవింగ్ లైసెన్స్ చూపించాడు. మరి

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

4	శుక్రవారం	ఏకాదశి సా. 6.08	పూర్వాభాద్ర రా. 12.12	ఉ. 7.03-8.36	ఉ. 8.24-9.10 మ. 12.13-12.59	ఉ. 6.05-6.50 సా. 5.30-6.15
5	శనివారం	ద్వాదశి సా. 5.07	ఉత్తరాభాద్ర రా. 11.56	ఉ. 9.42-11.17	ఉ. 6.07-6.53	ఉ. 11.02-12.02 ఉ. 9.04-10.20
6	ఆదివారం	త్రయోదశి సా. 4.28	రేవతి రా. 12.04	మ. 12.00-1.36	సా. 4.02-4.48	ఉ. 7.05-7.40 సా. 8.06-9.15
7	సోమవారం	శు. చతుర్దశి సా. 4.16	అశ్వని రా. 12.37	రా. 8.32-10.10	మ. 12.13-12.59 మ. 2.31-3.16	ఉ. 7.38-8.18 సా. 5.05-5.45
8	మంగళవారం	పౌర్ణమి సా. 4.31	భరణి రా. 1.38	ఉ. 10.38-12.18	ఉ. 8.25-9.11 రా. 10.35-11.26	ఉ. 7.05-7.48 సా. 6.00-6.37
9	బుధవారం	బ.పాడ్యమి సా. 5.17	కృత్తిక రా. 3.09	మ. 2.24-4.06	ఉ. 11.28-12.14	ఉ. 9.05-9.50 సా. 5.31-6.15
10	గురువారం	విదియ సా. 6.33	రోహిణి తె. 5.08	రా. 8.28-10.12	ఉ9.57-10.42 మ. 2.30-3.16	ఉ. 7.50-8.30 సా. 4.50-5.30
11	శుక్రవారం	తదియ రా. 7.17	మృగశిర పూర్తి	రా. 11.17-1.03	ఉ. 8.26-9.12 మ. 12.14-12.59	ఉ. 6.30-7.15 సా. 5.45-6.20
12	శనివారం	చవితి రా. 10.26	మృగశిర ఉ. 7.32	సా. 4.54-6.41	ఉ. 6.10-6.56	ఉ. 7.50-8.38 సా. 7.15-7.50
13	ఆదివారం	బ.పంచమి రా. 12.51	ఆరుద్ర ఉ. 10.18	రా. 11.46-1.34	సా. 4.01-4.46	ఉ. 7.08-7.50 రా. 8.01-9.15
14	సోమవారం	షష్ఠి రా. 3.23	పునర్వసు మ. 1.15	రా. 10.14-12.02	మ. 12.14-12.59 మ. 2.30-3.16	ఉ. 6.05-6.50 సా. 4.45-5.18

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నవంబరు - 2022

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
15	మంగళవారం	సప్తమి తె. 5.50	పుష్యమి సా. 4.12	లేదు	ఉ. 8.27-9.13 రా. 10.36-11.26	ఉ. 7.00-8.05 సా. 5.45-6.39
16	బుధవారం	అష్టమి పూర్తి	ఆశ్లేష సా. 6.58	ఉ. 6.28-8.16	ఉ. 11.29-12.14	ఉ. 9.07-10.20 రా. 8.12-9.25
17	గురువారం	బ. అష్టమి ఉ. 7.57	మఖ రా. 9.20	తె. 5.56ల.	ఉ. 9.59-10.44 మ. 2.30-3.15	ఉ. 11.04-12.25 సా. 6.22-7.35
18	శుక్రవారం	నవమి ఉ. 9.33	పుబ్బ రా. 11.08	వ.శే.ఉ. 7.39	ఉ. 8.29-9.14 మ. 12.15-1.00	ఉ. 6.02-7.25 రా. 8.06-9.18
19	శనివారం	దశమి ఉ. 10.30	ఉత్తర రా. 12.14	ఉ. 6.40-8.20	ఉ. 6.14-6.59	ఉ. 8.25-8.58 సా. 5.35-6.15
20	ఆదివారం	ఏకాదశి ఉ. 10.41	హస్త రా. 12.36	ఉ. 8.46-10.23	సా. 4.01-4.46	ఉ. 7.05-8.15 రా. 8.19-9.25
21	సోమవారం	ద్వాదశి ఉ. 10.07	చిత్త రా. 12.14	ఉ. 8.28-10.03 తె. 5.35 ల	మ. 12.15-1.00 మ. 2.31-3.16	ఉ. 6.12-7.19 సా. 10.02-11.32
22	మంగళవారం	త్రయోదశి ఉ. 8.49	స్వాతి రా. 11.12	వ.శే.ఉ7.07 తె. 4.26-5.55	ఉ. 8.30-9.15 రా. 10.37-11.28	ఉ. 11.03-12.28 సా. 6.05-7.35
23	బుధవారం	● చతుర్దశి ఉ. 6.53 అమావాస్య తె. 4.27	విశాఖ రా. 9.37	రా. 1.17-2.45	ఉ. 11.31-12.16	లేదు

శ్రీ శుభకృత నామ సంవత్సర మార్గశిర శుద్ధ పాడ్యమి గురువారం నవంబరు 24 నుండి డిసెంబరు 23 శుక్రవారం అమావాస్య వరకు హేమంత ఋతువు దక్షిణాయణం

24	గురువారం	మార్గశీర్ష శు.పాడ్యమి రా. 1.37	అనూరాధ రా. 7.37	రా. 12.41-2.08	ఉ. 10.01-10.46 మ. 2.31-3.16	ఉ. 7.38-8.23 సా. 5.43-6.16
25	శుక్రవారం	శు. విదియ రా. 10.35	జ్యేష్ఠ సా. 5.21	లేదు	ఉ. 8.32-9.17 మ. 12.16-1.01	ఉ. 6.15-7.25 సా. 4.45-5.32

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నవంబరు - 2022						
తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
26	శనివారం	తదియ రా. 7. 28	మూల మ. 2. 58	మ. 1. 31-2. 58 రా. 11. 38-1. 05	ఉ. 6. 17-7. 02	ఉ. 5. 30-5. 58 సా. 5. 50-6. 20
27	ఆదివారం	చవితి సా. 4. 25	పూర్వాషాఢ మ. 12. 38	రా. 7. 55-9. 22	సా. 4. 01-4. 46	ఉ. 6. 00-6. 50 రా. 7. 01-8. 15
28	సోమవారం	పంచమి మ. 1. 35	ఉత్తరాషాఢ ఉ. 10. 29	మ. 2. 10-3. 39	మ. 12. 17-1. 02 మ. 2. 32-3. 17	ఉ. 6. 15-7. 20 సా. 4. 47-5. 20
29	మంగళవారం	షష్ఠి ఉ. 11. 04	శ్రవణం ఉ. 8. 38	మ. 12. 23-1. 53	ఉ. 8. 34-9. 18 రా. 10. 39-11. 30	ఉ. 7. 05-7. 45 సా. 4. 50-5. 30
30	బుధవారం	సప్తమి ఉ. 8. 58	ధనిష్ఠ ఉ. 7. 11 శతభిష తె. 6. 12	మ. 2. 05-3. 35	ఉ. 11. 33-12. 18	ఉ. 6. 08-6. 50 సా. 5. 05-5. 48
డిసెంబరు - 2022						
1	గురువారం	శు. అష్టమి ఉ. 7. 21 నవమి తె. 6. 15	పూర్వాభాద్ర తె. 5. 43	మ. 12. 28-2. 02	ఉ. 10. 04-10. 49 మ. 2. 33-3. 17	ఉ. 8. 18-9. 45 సా. 6. 25-8. 00
2	శుక్రవారం	దశమి తె. 5. 39	ఉత్తరాభాద్ర తె. 5. 45	మ. 3. 20-4. 56	ఉ. 8. 35-9. 20 మ. 12. 19-1. 03	ఉ. 6. 05-6. 40 సా. 5. 30-6. 18
3	శనివారం	ఏకాదశి తె. 5. 34	రేవతి తె. 6. 16	సా. 6. 01-7. 39	ఉ. 6. 21-7. 06	ఉ. 7. 40-8. 30 సా. 5. 30-6. 25
4	ఆదివారం	శు. ద్వాదశి తె. 5. 58	అశ్వని పూర్తి	రా. 3. 05-4. 45	సా. 4. 03-4. 47	ఉ. 9. 02-10. 20 సా. 8. 06-9. 10
5	సోమవారం	త్రయోదశి పూర్తి	అశ్వని ఉ. 7. 15	సా. 5. 24-7. 06	మ. 12. 20-1. 04 మ. 2. 34-3. 18	ఉ. 6. 40-7. 15 సా. 4. 05-4. 58
6	మంగళవారం	త్రయోదశి ఉ. 6. 47	భరణి ఉ. 8. 38	రా. 9. 31-11. 15	ఉ. 8. 37-9. 22 రా. 10. 41-11. 32	ఉ. 7. 10-7. 50 సా. 4. 58-5. 38
7	బుధవారం	చతుర్దశి ఉ. 8. 01	కృత్తిక ఉ. 10. 25	రా. 3. 50-5. 34	ఉ. 11. 36-12. 21	ఉ. 9. 05-9. 50 సా. 6. 18-7. 12

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

డిసెంబరు - 2022

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
8	గురువారం	○ పౌర్ణమి ఉ. 9. 37	రోహిణి మ. 12. 32	సా. 6. 43-8. 28	ఉ. 10. 07-10. 52 మ. 2. 35-3. 19	ఉ. 7. 45-8. 30 సా. 3. 25-4. 15
9	శుక్రవారం	బ. పాడ్యమి ఉ. 11. 34	మృగశిర మ. 2. 59	రా. 12. 20-2. 07	ఉ. 8. 39-9. 23 మ. 12. 21-1. 06	ఉ. 9. 30-9. 50 సా. 5. 05-5. 40
10	శనివారం	విదియ మ. 1. 48	ఆరుద్ర సా. 5. 42	లేదు	ఉ. 6. 26-7. 10	ఉ. 8. 00-8. 20 సా. 5. 40-6. 18
11	ఆదివారం	బ. తదియ సా. 4. 14	పునర్వసు రా. 8. 36	ఉ. 7. 09-8. 56 తె. 5. 36 ల.	సా. 4. 05-4. 50	ఉ. 6. 00-6. 38 సా. 7. 05-7. 48
12	సోమవారం	చవితి సా. 6. 49	పుష్యమి రా. 11. 36	వ. శే. ఉ. 7. 24	మ. 12. 23-1. 07 మ. 2. 36-3. 21	ఉ. 9. 10-9. 48 సా. 5. 15-6. 05
13	మంగళవారం	పంచమి రా. 9. 21	ఆశ్లేష రా. 2. 32	మ. 1. 58-3. 46	ఉ. 8. 41-9. 25 రా. 10. 44-11. 36	ఉ. 7. 20-8. 30 సా. 6. 05-6. 58
14	బుధవారం	బ. షష్ఠి రా. 11. 42	మఖ తె. 5. 16	మ. 3. 54-5. 41	ఉ. 11. 39-12. 24	ఉ. 6. 00-6. 50 సా. 6. 00-6. 59
15	గురువారం	సప్తమి రా. 1. 39	పుబ్బ పూర్తి	మ. 2. 02-3. 47	ఉ. 10. 11-10. 55 మ. 2. 38-3. 22	ఉ. 7. 50-8. 25 సా. 4. 15-4. 55
16	శుక్రవారం	అష్టమి రా. 3. 02	పుబ్బ ఉ. 7. 34	మ. 3. 17-5. 00	ఉ. 8. 42-9. 27 మ. 12. 27-1. 09	ఉ. 6. 03-7. 15 సా. 4. 18-8. 20
17	శనివారం	నవమి మ. 3. 41	ఉత్తర ఉ. 9. 18	సా. 6. 03-7. 43	ఉ. 6. 29-7. 14	ఉ. 8. 03-9. 00 సా. 9. 15-10. 03
18	ఆదివారం	దశమి రా. 3. 32	హస్త ఉ. 10. 18	సా. 6. 22-7. 59	సా. 4. 08-4. 52	ఉ. 8. 05-8. 40 సా. 8. 05-8. 30
19	సోమవారం	ఏకాదశి రా. 2. 32	చిత్త ఉ. 10. 30	మ. 3. 58-5. 32	మ. 12. 26-1. 11 మ. 2. 40-3. 24	ఉ. 5. 16-5. 48 సా. 5. 45-6. 16
20	మంగళవారం	ద్వాదశి రా. 12. 45	స్వాతి ఉ. 9. 54	మ. 3. 11-4. 42	ఉ. 8. 44-9. 29 రా. 10. 47-11. 39	ఉ. 7. 09-8. 12 సా. 8. 12-9. 00

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

డిసెంబర్ - 2022

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
21	బుధవారం	త్రయోదశి రా. 10.16	విశాఖ ఉ. 8.33	మ. 12.13-1.41	ఉ. 11.43-12.27	ఉ. 6.05-6.40 సా. 5.15-6.30
22	గురువారం	చతుర్దశి రా. 7.13	అనూరాధ ఉ. 6.33 జ్యేష్ఠ తె. 4.02	ఉ. 11.33-12.59	ఉ. 10.14-10.59 మ. 2.41-3.25	ఉ. 7.39-8.18 సా. 4.25-5.16
23	శుక్రవారం	● అమావాస్య మ. 3.46	మూల రా. 1.13	రా. 11.48-1.15	ఉ. 8.46-9.30 మ. 12.28-1.13	ఉ. 6.04-7.01 సా. 5.01-6.15
శ్రీ శుభకృత్ నామ సంవత్సర పుష్య శుద్ధ పాడ్యమి శనివారం డిసెంబరు 24 నుండి జనవరి 21 శనివారం అమావాస్య వరకు హేమంత ఋతువు దక్షిణాయణం						
24	శనివారం	పుష్య శు.పాడ్యమి మ. 12.06	పూర్వాషాఢ రా. 10.15	ఉ. 9.38-11.02 తె. 5.17 ల.	ఉ. 6.33-7.18	ఉ. 5.05-5.58 సా. 4.50-5.30
25	ఆదివారం	విదియ ఉ. 8.24 తదియ తె. 4.51	ఉత్తరాషాఢ రా. 7.21	వ.శే.ఉ. 6.41 రా. 10.54-12.19	సా. 4.11-4.56	ఉ. 7.00-7.35 సా. 8.03-9.22
26	సోమవారం	చవితి రా. 3.08	శ్రవణం సా. 4.41	రా. 8.19-9.46	మ. 12.30-1.14 మ. 2.43-3.28	ఉ. 9.05-9.48 సా. 5.30-6.20
27	మంగళవారం	పంచమి రా. 10.53	ధనిష్ఠ మ. 2.27	రా. 9.08-10.38	ఉ. 8.48-9.32 రా. 10.51-11.42	ఉ. 7.00-8.05 సా. 4.45-5.08
28	బుధవారం	షష్ఠి రా. 8.44	శతభిష మ. 12.45	సా. 6.53-8.25	ఉ. 11.46-12.31	ఉ. 6.10-7.15 సా. 4.50-5.30
29	గురువారం	సప్తమి రా. 7.17	పూర్వాభాద్ర ఉ. 11.44	రా. 9.12-10.46	ఉ. 10.18-11.02 మ. 2.45-3.29	ఉ. 7.45-8.10 సా. 4.50-5.38
30	శుక్రవారం	అష్టమి సా. 6.34	ఉత్తరాభాద్ర ఉ. 11.24	రా. 11.35-1.13	ఉ. 8.49-9.34 మ. 12.32-1.16	ఉ. 6.15-7.22 సా. 4.06-5.19
31	శనివారం	నవమి సా. 6.33	రేవతి ఉ. 11.47	లేదు	ఉ. 6.36-7.21	ఉ. 12.02-1.19 సా. 5.04-6.13

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జనవరి - 2023

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	ఆదివారం	శు.దశమి రా.7.11	అశ్వని మ.12.48	ఉ.8.38-10.18 రా.11.03-12.45	సా.4.17-5.01	ఉ.7.10-7.50 రా.4.30-6.00
2	సోమవారం	ఏకాదశి రా.8.23	భరణి మ.2.24	రా.3.25-తె.5.09	మ.12.34-1.18 మ.2.48-3.32	ఉ.6.20-7.15 సా.4.55-5.20
3	మంగళవారం	ద్వాదశి రా.10.01	కృత్తిక సా.4.26	లేదు	ఉ.8.51-9.35 రా.10.55-11.46	ఉ.10.19-11.17 సా.6.03-7.01
4	బుధవారం	త్రయోదశి రా.12.00	రోహిణి సా.6.49	ఉ.10.01-11.46 రా.1.01-2.48	ఉ.11.50-12.35	ఉ.6.12-6.58 సా.5.33-6.18
5	గురువారం	చతుర్దశి రా.2.14	మృగశిర రా.9.26	లేదు	ఉ.10.21-11.06 మ.2.49-3.34	ఉ.7.48-8.18 సా.3.55-4.30
6	శుక్రవారం	○ పౌర్ణమి తె.4.37	ఆరుద్ర రా.12.14	ఉ.6.49-8.36	ఉ.8.52-9.37 మ.12.36-1.20	ఉ.9.40-10.18 సా.5.16-5.59
7	శనివారం	బ.పాడ్యమి పూర్తి	పునర్వసు రా.3.08	మ.1.41-3.29	ఉ.6.38-7.28	ఉ.7.40-8.15 సా.5.38-6.18
8	ఆదివారం	పాడ్యమి ఉ.7.07	పుష్యమి ఉ.6.05	మ.12.07-1.55	సా.4.20-5.05	ఉ.7.14-8.50 రా.2.15-3.45
9	సోమవారం	విదియ ఉ.9.39	ఆశ్లేష పూర్తి	రా.8.27-10.15	మ.12.35-1.22 మ.2.51-3.36	ఉ.6.00-6.48 సా.5.34-6.18
10	మంగళవారం	తదియ మ.12.09	ఆశ్లేష ఉ.9.01	రా.10.26-12.13	ఉ.8.53-9.38 రా.10.58-11.49	ఉ.7.30-9.00 సా.4.45-5.18
11	బుధవారం	బ. చవితి మ.2.31	మఖ ఉ.11.50	రా.8.42-10.28	ఉ.11-53-12.38	ఉ.6.15-7.20 సా.5.05-5.45
12	గురువారం	పంచమి సా.4.37	పుబ్బ మ.2.25	రా.10.16-12.01	ఉ.10.23-11.08 మ.2.53-3.38	ఉ.6.20-7.15 సా.5.00-5.45

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జనవరి - 2023

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
13	శుక్రవారం	షష్ఠి సా. 6.17	ఉత్తర సా. 4.36	రా. 1.34-3.17	ఉ. 8.54-9.39 మ. 12.39-1.23	ఉ. 6.15-7.20 సా. 6.45-5.30
14	శనివారం	సప్తమి రా. 7.22	హస్త సా. 6.14	రా. 2.33-4.13	ఉ. 6.39-7.24	ఉ. 5.15-6.20 సా. 5.30-6.15
15	ఆదివారం	అష్టమి రా. 7.45	చిత్త సా. 7.12	రా. 12.50-2.27	సా. 4.24-5.09	ఉ. 9.06-10.12 సా. 8.03-9.19
16	సోమవారం	నవమి రా. 7.20	స్వాతి రా. 7.23	రా. 12.51-2.24	మ. 12.40-1.25 మ. 2.55-3.40	ఉ. 11.04-12.13 సా. 4.15-5.19
17	మంగళవారం	దశమి సా. 6.05	విశాఖ సా. 6.46	రా. 10.32-12.03	ఉ. 8.55-9.40 రా. 11.01-11.52	ఉ. 7.40-8.15 సా. 4.45-5.20
18	బుధవారం	ఏకాదశి సా. 4.03	అనూరాధ సా. 5.23	రా. 10.30-11.57	ఉ. 11.55-12.40	ఉ. 6.20-7.20 సా. 4.40-5.30
19	గురువారం	ద్వాదశి మ. 1.18	జ్యేష్ఠ మ. 3.18	రా. 10.25-11.51	ఉ. 10.25-11.10 మ. 2.56-3.41	ఉ. 9.04-10.18 సా. 4.06-5.25
20	శుక్రవారం	త్రయోదశి ఉ. 9.59 చతుర్దశి తె. 6.16	మూల మ. 12.40	ఉ. 11.15-12.40 రా. 9.04-10.28	ఉ. 8.55-9.40 మ. 12.41-1.26	ఉ. 7.14-8.04 సా. 4.03-5.15
21	శనివారం	● అమావాస్య రా. 2.22	పూర్వాషాఢ ఉ. 9.40	సా. 4.37-6.00	ఉ. 6.40-7.25	లేదు

శ్రీ శుభకృత నామ సంవత్సర మాఘశుద్ధ పాడ్యమి ఆది వారం జనవరి 22 నుండి ఫిబ్రవరి 20 సోమవారం అమావాస్య వరకు శిశిర ఋతువు ఉత్తరాయణం

22	ఆదివారం	మాఘ శు.పాడ్యమి రా. 10.27	శ్రవణం రా. 3.21	ఉ. 9.58-11.22	సా. 4.28-5.13	సా. 8.01-9.12 ఉ. 10.25-11.59
23	సోమవారం	విదియ సా. 6.43	ధనిష్ఠ రా. 12.26	ఉ. 6.52-8.16	మ. 12.42-1.27 మ. 2.58-3.43	ఉ. 9.10-9.50 సా. 4.50-5.35

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
జనవరి - 2023						
24	మంగళవారం	తదియ మ. 3. 22	శతభిష రా. 9. 58	ఉ. 6. 54-8. 20	ఉ. 8. 56-9. 41 రా. 11. 03-11. 54	ఉ. 10. 35-11. 05 సా. 8. 30-6. 15
25	బుధవారం	చవితి మ. 12. 34	పూర్వాభాద్ర రా. 8. 05	తె. 5. 14 ల.	ఉ. 11. 55-12. 42	ఉ. 9. 10-9. 50 సా. 4. 50-5. 36
26	గురువారం	పంచమి ఉ. 10. 28	ఉత్తరాభాద్ర సా. 6. 57	వ.శే.ఉ. 6. 45	ఉ. 10. 26-11. 12 మ. 2. 59-3. 44	ఉ. 7. 50-8. 38 సా. 4. 25-5. 30
27	శుక్రవారం	షష్ఠి ఉ. 9. 10	రేవతి సా. 6. 37	ఉ. 6. 47-8. 21	ఉ. 8. 56-9. 41 మ. 12. 43-1. 28	ఉ. 6. 05-6. 40 సా. 5. 32-6. 08
28	శనివారం	సప్తమి ఉ. 8. 43	అశ్విని రా. 7. 06	తె. 5. 12-ల మ. 3. 01-4. 39	ఉ. 6. 39-7. 25 సా. 4. 31-5. 17	ఉ. 7. 40-8. 30 సా. 5. 25-6. 05
29	ఆదివారం	శు. అష్టమి ఉ. 9. 05	భరణి రా. 8. 21	వ.శే.ఉ. 6. 53	ఉ. 4. 31-5. 17	ఉ. 8. 01-9. 18 సా. 6. 06-7. 25
30	సోమవారం	నవమి ఉ. 10. 11	కృత్తిక రా. 10. 15	ఉ. 9. 18-11. 02	మ. 12. 44-1. 29 మ. 3. 00-3. 46	మ. 1. 30-2. 39 సా. 4. 35-5. 40
31	మంగళవారం	దశమి ఉ. 11. 53	రోహిణి రా. 12. 39	మ. 3. 51-5. 37	ఉ. 8. 56-9. 41 రా. 11. 05-11. 56	ఉ. 6. 08-6. 40 సా. 5. 15-6. 05
ఫిబ్రవరి - 2023						
1	బుధవారం	శు. ఏకాదశి మ. 2. 01	మృగశిర రా. 3. 23	ఉ. 6. 54-8. 40	ఉ. 11. 58-12. 44	ఉ. 8. 50-9. 30 సా. 6. 05-6. 40
2	గురువారం	ద్వాదశి సా. 4. 26	ఆరుద్ర తె. 6. 18	మ. 12. 48-2. 36	ఉ. 10. 27-11. 13 మ. 3. 01-3. 45	ఉ. 8. 04-9. 19 సా. 5. 06-6. 00
3	శుక్రవారం	త్రయోదశి సా. 6. 57	పునర్వసు పూర్తి	రా. 7. 47-9. 35	ఉ. 8. 55-9. 41 మ. 12. 44-1. 30	ఉ. 9. 45-10. 20 సా. 6. 00-6. 50
4	శనివారం	చతుర్దశి రా. 9. 29	పునర్వసు ఉ. 9. 16	సా. 6. 15-8. 03	ఉ. 6. 38-7. 23	ఉ. 7. 50-8. 15 సా. 5. 00-6. 05

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఫిబ్రవరి - 2023

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
5	ఆదివారం	○ పౌర్ణమి రా. 11.58	పుష్యమి మ. 12.13	రా. 2.32-4.19	సా. 4.35-5.20	ఉ. 7.00-7.40 రా. 9.04-10.00
6	సోమవారం	బ.పాడ్యమి రా. 2.18	ఆశ్లేష మ. 3.03	తె. 4.24-6.11	మ. 12.45-1.30 మ. 3.02-3.48	ఉ. 6.00-6.40 సా. 5.38-6.18
7	మంగళవారం	బ. విదియ తె. 4.28	మఖ సా. 5.45	రా. 2.35-4.21	ఉ. 8.55-9.41 రా. 11.06-11.56	ఉ. 7.05-7.50 సా. 5.30-6.05
8	బుధవారం	తదియ తె. 6.23	పుబ్బ రా. 8.15	తె. 4.06-5.51	ఉ. 11.59-12.45	ఉ. 6.15-7.25 సా. 4.15-4.50
9	గురువారం	చవితి పూర్తి	ఉత్తర రా. 10.27	లేదు	ఉ. 10.26-11.13 మ. 3.03-3.49	ఉ. 7.45-8.20 సా. 4.45-5.30
10	శుక్రవారం	చవితి ఉ. 7.58	హస్త రా. 12.18	ఉ. 7.30-9.13	ఉ. 8.54-9.40 మ. 12.45-1.31	ఉ. 9.50-10.15 సా. 5.35-6.18
11	శనివారం	పంచమి ఉ. 9.08	చిత్త రా. 1.40	ఉ. 8.45-10.27	ఉ. 6.35-7.21	ఉ. 5.05-5.48 సా. 5.15-6.01
12	ఆదివారం	షష్ఠి ఉ. 9.45	స్వాతి రా. 2.27	ఉ. 7.27-9.06	సా. 4.36-5.22	ఉ. 6.06-6.49 రా. 8.09-9.02
13	సోమవారం	సప్తమి ఉ. 9.45	విశాఖ రా. 2.36	ఉ. 8.05-9.42	మ. 12.45-1.31 మ. 3.04-3.50	ఉ. 6.50-7.15 సా. 4.59-5.15
14	మంగళవారం	అష్టమి ఉ. 9.04	అనూరాధ రా. 2.02	లేదు	ఉ. 8.53-9.39 రా. 11.07-11.57	ఉ. 10.04-11.01 సా. 6.03-7.00
15	బుధవారం	నవమి ఉ. 7.39 దశమి తె. 5.32	జ్యేష్ఠ రా. 12.46	ఉ. 7.20-8.51	ఉ. 11.58-12.45	ఉ. 9.15-10.00 సా. 4.04-5.02
16	గురువారం	ఏకాదశి రా. 2.49	మూల రా. 10.53	రా. 9.24-10.53 ఉ. 8.08-9.37	ఉ. 10.25-11.12 మ. 3.04-3.51	ఉ. 5.05-5.55 సా. 6.00-6.40

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఫిబ్రవరి - 2023

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
17	శుక్రవారం	బ. ద్వాదశి రా. 11.36	పూర్వాషాఢ రా. 8.28	ఉ. 7.31-8.57 రా. 3.33-4.58	ఉ. 8.52-9.39 మ. 12.45-1.31	ఉ. 10.05-11.02 సా. 6.15-7.04
18	శనివారం	త్రయోదశి రా. 8.02	ఉత్తరాషాఢ సా. 5.42	రా. 9.12-10.36	ఉ. 6.32-7.19	ఉ. 7.40-8.30 సా. 5.00-5.50
19	ఆదివారం	చతుర్దశి సా. 4.18	శ్రవణం మ. 2.44	సా. 6.14-7.38	సా. 4.38-5.25	ఉ. 7.00-7.50 సా. 7.50-8.20
20	సోమవారం	అమావాస్య ● మ. 12.35	ధనిష్ఠ ఉ. 11.46	సా. 6.08-7.33	మ. 12.45-1.31 మ. 3.05-3.51	లేదు

శ్రీ శుభకృత నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పాడ్యమి మంగళవారం ఫిబ్రవరి 21 నుండి మార్చి 21 మంగళవారం అమావాస్య వరకు శిశిర ఋతువు ఉత్తరాయణం

21	మంగళవారం	శు.పాడ్యమి ఉ. 9.04 విదియ తె. 5.57	శతభిష ఉ. 9.00	మ. 2.46-4.13 రా. 11.07-11.56	ఉ. 8.51-9.37	ఉ. 6.00-6.50 సా. 5.00-5.48
22	బుధవారం	తదియ తె. 3.24	పూర్వాభాద్ర ఉ. 6.38 ఉత్తరాభాద్ర తె. 4.50	మ. 3.31-5.00	ఉ. 11.58-12.44	ఉ. 5.30-6.05 సా. 5.38-6.17
23	గురువారం	చవితి రా. 1.33	రేవతి రా. 3.44	సా. 4.17-5.49	ఉ. 10.24-11.11 మ. 3.05-3.52	ఉ. 7.05-7.25 సా. 5.50-6.40
24	శుక్రవారం	పంచమి రా. 12.31	అశ్వని రా. 3.27	రా. 11.29-1.04	ఉ. 8.50-9.36 మ. 12.44-1.31	ఉ. 6.00-6.30 సా. 4.40-5.30
25	శనివారం	శు. షష్ఠి రా. 12.20	భరణి రా. 3.59	మ. 1.15-2.54	ఉ. 6.28-7.15	ఉ. 7.35-8.18 సా. 5.26-6.10
26	ఆదివారం	సప్తమి రా. 12.58	కృత్తిక తె. 5.19	సా. 4.39-6.20	సా. 4.39-5.26	ఉ. 7.30-8.20 సా. 6.40-7.10
27	సోమవారం	అష్టమి రా. 2.21	రోహిణి పూర్తి	రా. 10.39-12.23	మ. 12.44-1.31 మ. 3.05-3.52	ఉ. 11.09-12.05 సా. 8.16-9.00

Muluguu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఫిబ్రవరి - 2023						
తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
28	మంగళవారం	నవమి తె. 4. 18	రోహిణి ఉ. 7. 20	మ. 1. 31-3. 17	ఉ. 8. 48-9. 35 రా. 11. 07-11. 55	ఉ. 10. 23-11. 09 సా. 6. 15-7. 02
మార్చి - 2023						
1	బుధవారం	శు. దశమి పూర్తి	మృగశిర ఉ. 9. 52	రా. 7. 16-9. 03	ఉ. 11. 56-12. 44	ఉ. 9. 05-9. 50 సా. 5. 10-5. 50
2	గురువారం	దశమి ఉ. 6. 39	ఆరుద్ర మ. 12. 43	రా. 2. 13-తె. 4. 01	ఉ. 10. 21-11. 09 మ. 3. 05-3. 52	ఉ. 7. 45-8. 20 సా. 4. 00-4. 40
3	శుక్రవారం	ఏకాదశి ఉ. 9. 11	పునర్వసు మ. 3. 43	రా. 12. 43-2. 31	ఉ. 8. 46-9. 34 మ. 12. 43-1. 31	ఉ. 6. 00-6. 40 సా. 5. 30-6. 18
4	శనివారం	ద్వాదశి ఉ. 11. 43	పుష్యమి సా. 6. 41	లేదు	ఉ. 6. 24-7. 11	ఉ. 9. 15-10. 04 సా. 8. 03-9. 02
5	ఆదివారం	శు. త్రయోదశి మ. 2. 07	ఆశ్లేష రా. 9. 30	ఉ. 9. 00-10. 47	సా. 4. 40-5. 28	ఉ. 7. 35-8. 20 సా. 8. 04-9. 01
6	సోమవారం	చతుర్దశి సా. 4. 17	మఖ రా. 12. 05	ఉ. 10. 48-12. 34	మ. 12. 43-1. 30 మ. 3. 05-3. 53	ఉ. 6. 00-7. 05 సా. 5. 05-6. 15
7	మంగళవారం	○ పౌర్ణమి సా. 6. 09	పుబ్బ రా. 2. 22	ఉ. 8. 51-10. 36	ఉ. 8. 44-9. 32 రా. 11. 06-11. 54	ఉ. 7. 00-8. 20 సా. 5. 30-6. 15
8	బుధవారం	బ.పాడ్యమి రా. 7. 42	ఉత్తర తె. 4. 20	ఉ. 10. 10-11. 53	ఉ. 11. 55-12. 42	ఉ. 6. 05-6. 50 సా. 4. 45-5. 20
9	గురువారం	విదియ రా. 8. 54	హస్త తె. 5. 57	మ. 1. 18-3. 00	ఉ. 10. 19-11. 06 మ. 3. 05-3. 53	ఉ. 7. 00-7. 20 సా. 4. 45-5. 20
10	శుక్రవారం	తదియ రా. 9. 42	చిత్త పూర్తి	మ. 2. 02-4. 03 మ. 12. 42-1. 30	ఉ. 8. 43-9. 31 సా. 5. 30-6. 10	ఉ. 6. 00-7. 15 సా. 3. 05-4. 00
11	శనివారం	చవితి రా. 10. 05	చిత్త ఉ. 7. 11	మ. 12. 58-2. 38	ఉ. 6. 19-7. 07	ఉ. 5. 00-5. 50 సా. 5. 00-5. 38

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మార్చి - 2023

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
12	ఆదివారం	పంచమి రా. 10.01	స్వాతి ఉ. 8.00	మ. 1.41-3.18	సా. 4.41-5.29	ఉ. 7.00-7.40 రా. 9.01-10.11
13	సోమవారం	షష్ఠి రా. 9.27	విశాఖ ఉ. 8.21	మ. 12.20-1.55	మ. 12.41-1.29 మ. 3.05-3.53	ఉ. 6.50-7.20 సా. 4.45-5.30
14	మంగళవారం	సప్తమి రా. 8.22	అనూరాధ ఉ. 8.13	మ. 1.40-3.11	ఉ. 8.41-9.29 రా. 11.05-11.42	ఉ. 7.05-7.45 సా. 5.30-6.08
15	బుధవారం	బ. అష్టమి సా. 6.45	జ్యేష్ఠ ఉ. 7.34	మ. 3.10-4.42 తె. 4.53 ల.	ఉ. 11.52-12.41	ఉ. 8.06-9.01 సా. 4.15-5.00
16	గురువారం	నవమి సా. 4.39	మూల ఉ. 6.24	వ.శే. 6.24 మ. 3.21-4.51	ఉ. 10.16-11.04 మ. 3.05-3.53	ఉ9.15-10.02 సా. 6.09-7.00
17	శుక్రవారం	దశమి మ. 2.06	ఉత్తరాషాఢ రా. 2.46	మ. 12.07-1.35	ఉ. 8.39-9.27 మ. 12.40-1.28	ఉ. 6.20-7.15 సా. 4.45-5.15
18	శనివారం	ఏకాదశి ఉ. 11.13	శ్రవణం రా. 12.29	ఉ. 6.23-7.50	ఉ. 6.13-7.02 తె4.05-5.31	ఉ. 7.40-8.15 సా. 5.00-5.45
19	ఆదివారం	ద్వాదశి ఉ. 8.07 త్రయోదశి తె. 4.55	ధనిష్ఠ రా. 10.04	తె. 4.32-5.59	సా. 4.41-5.30	ఉ. 8.15-9.04 సా. 7.02-8.00
20	సోమవారం	చతుర్దశి రా. 1.47	శతభిష రా. 7.39	రా. 1.28-2.55	మ. 12.39-1.28 మ. 3.05-3.53	ఉ. 10.01-11.10 సా. 5.04-6.01
21	మంగళవారం	● అమావాస్య రా. 10.52	పూర్వాభాద్ర సా. 5.26	రా. 2.14-3.45	ఉ. 8.37-9.25 రా. 11.03-11.51	లేదు
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ప్రారంభం						
22	బుధవారం	చైత్ర శు.పాడ్యమి రా. 8.20	ఉత్తరాభాద్ర మ. 3.32	రా. 2.50-4.21	ఉ. 11.50-12.39	ఉ. 8.02-9.00 సా. 6.15-7.00

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తెల్లజిల్లేడు వత్తులు

శ్రీ గణపతి దేవుని అనుగ్రహం కలుగుతుంది. కోర్టువ్యవహారాలు, వివాదస్పద అంశాలు అనుకూలిస్తాయి. మానసిక అశాంతి, చిన్న చిన్న గొడవలు మనస్పర్ధలు పోతాయి. పోటీపరీక్షలలో విజయం. చేస్తున్న పనులలో కాలయాపన అంతరిస్తుంది. కార్యక్రమాలు స్తంభనలో ఉంటే ఆ స్తంభన పోతుంది. ఋణం లభిస్తుంది. ప్రభుత్వపరంగా వ్యక్తులపరంగా రావలసిన ప్రయోజనాలు దక్కుతాయి. శత్రుపీడ, నరదృష్టి తొలగిపోతుంది.

లక్ష్మీతామర వత్తులు

ప్రధానంగా ధనాకర్షణ, అదృష్ట ప్రాప్తి, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. స్థిరాస్తులకు ముప్పు ఉండదు. ఋణంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. సువర్ణలాభం, భూలాభం కలుగుతుంది. అన్ని విషయాల్లోనూ అదృష్టానికి దగ్గరగా, మంచికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది.

అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వపరమైన పనులు అనుకూలించడానికి నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

ఓం నమోనారాయణ వత్తులు

సర్వదేవ నమస్కారం కేశవం ప్రతి గచ్ఛతి ఆకాశం నుండి జాలు వారిన వర్షపు చినుకులు సముద్రంలోనే కలుస్తాయి. ఏ దేవునికి నమస్కరించినా అది శ్రీమన్నారాయణునికే చెందుతుంది. ఓం నమోనారాయణ అని ఒక్కసారైన జపించి స్వామికి నమస్కరించి ఓం నమోనారాయణ వత్తులతో దీపారాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. విద్య, ఆరోగ్యం, వివాహం, సిరిసంపదలు ప్రాప్తిస్తాయి. ఈ విషయాన్ని అనేక శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు స్పష్టంగా చెప్పాయి. ఈ వత్తులతో దీపారాధన చేసి వైష్ణవదేవతా అనుగ్రహం పొందండి. వైష్ణవ దేవతలకు ఈ వత్తులతో దీపారాధన చేయటం చాలా మంచిది.

నల్ల వత్తులు

శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్నవాళ్ళు ఈ వత్తులు ఉపయోగించవచ్చును. శనివారం పూజ, శని దగ్గర వెలిగించడం వలన మంచి ఫలితం ఉంటుంది. ఈ వత్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో, శ్రీ అయ్యప్ప స్వామివారి సన్నిధిలో కూడా వెలిగించవచ్చును. ఈ వత్తులు ఇంట్లోగానీ, దేవాలయాలలో గానీ ఉపయోగించవచ్చును.



శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం

ఆంజనేయుని పూజించడం వలన భూతప్రేత పిశాచ దుష్టగ్రహ పీడలు తొలగుతాయని ప్రతీతి. పనికి మాలిన భయాలు దరిచేరవు. విశేషించి శనిగ్రహ శాంతి కలుగుతుంది. కొంతమంది మంగళవారం, మరికొంతమంది శనివారం స్వామివారిని పూజించటం పరిపాటి. ఈ శని, మంగళవార విశేషాలు తెలుసుకుందాం.

శ్రీరామదూతగా హనుమంతులవారు ఆశోకవనంలో శోక తప్తమైన సీతమ్మవారిని చూసారు. తల్లీ శ్రీరామచంద్రుడు వస్తాడు. నీ కష్టం తీరుస్తాడని అమ్మవారికి ధైర్యం చెప్పారు. సీతమ్మవారు సంతోషించింది. అదే సమయంలో ఆంజనేయునికి అమ్మవారి పాపిటలోని సింధూరం మెరుస్తూ కనిపించింది. అమ్మా నీవు సింధూరం ధరించడానికి కారణం ఏమిటని హనుమంతుడు అడిగాడు. అందుకు సీతాదేవి " నాయనా నేను పాపిట ధరించే ఈ సింధూరం వలన నా స్వామియైన శ్రీరామచంద్రునికి క్షేమం కలుగుతుంది. అందుకనే పతివ్రతాధర్మంగా సీమంతంలో సింధూరం ధరించాను అని చెప్పింది. వెంటనే హనుమంతుని మదిలో మెరుపులాంటి ఆలోచన మెరిసింది. ఆహా ఒక్క చిటికెడు సింధూరం ధరిస్తే శ్రీరామునికి క్షేమం కలుగుతుందంటే నేను ఒంటినిండా వీడకుండా ఎప్పుడూ సింధూరం ధరించి ఉంటాను అని అనుకున్నాడు. వెంటనే ప్రక్కనే ఉన్న నువ్వుల నునెలో పొర్లి ఒంటినిండా సింధూరం అలముకున్నాడు. శ్రీరామునిపై ఆంజనేయునికి ఉన్న భక్తి అటువంటింది. ఆంజనేయునికి సింధూరం అంటే అందుకనే అంత ప్రీతి. స్వామి వారికి సింధూరం పూయించటం వలన ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది. ఈ విధంగా హనుమంతుల వారు సీతమ్మవారికి శ్రీరాముడు వస్తాడని చెప్పి, సీతాదేవికి శోకం పోగొట్టినది మంగళవారం నాడు. అందుకనే మంగళవారం ఆంజనేయుని పూజించినా, స్వామి వారికి ప్రదక్షిణలు చేసినా తీవ్రమైన కష్టాలు తీరతాయి. మంగళవారం ఉపవసించడం వలన ఋణబాధలు కూడా తీరతాయి.

శనివారం ఆంజనేయస్వామి వారి జన్మవారం. అందుకని శనివారం ఆంజనేయుని పూజించే సాంప్రదాయం ఏర్పడింది. శనివారం నాడు స్వామికి వడమాల సమర్పించడం, తమలపాకులతో పూజించడం వలన శని బాధలు తొలగుతాయి. స్వామి వారి అనుగ్రహం లభిస్తుంది. అది మంగళవారమయినా, శనివారమయినా మరి ఏ ఇతర వారాలయినా హనుమత్ పూజలో శ్రీరామనామ జపం మాత్రం తప్పక చేయాలి.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

విహారయాత్రలు -విషాధ సంఘటనలు

ఈ ప్రపంచంలోని ప్రతి ప్రాణికి సన్నిహితంగా ఎప్పుడూ వెంట వెంట ఉండేది. మృత్యువు. అందుకే శాస్త్రాలు అంటున్నాయి. ప్రాణినాం నిత్యం సన్నిహితో మృత్యుఎంకో ఆనందంగా, సంబరంతో అయిన వాళ్ళతో సన్నిహితులతో కలిసి వెళ్ళేది విహారయాత్ర. ఈ విహారయాత్ర సుఖంగా ముగియాలన్నా నవగ్రహానుగ్రహం ఉండాలి. గ్రహగతులు బలంగా ఉంటేనే ఈ విహారయాత్రలకు వెళ్ళాలి. మృత్యుయోగం వేరు అర్ధంతర మృత్యుయోగం వేరు. దీనినే గండం అంటారు. సాధారణంగా కాలధర్మం చెందడం వేరు. గండంలో చనిపోవడం వేరు. ఈ రెండింటికీ ఉన్న తేడా గమనించాలి. విహారయాత్రలకు, విజ్ఞాన యాత్రలకు సర్వసాధారణంగా వెళుతుంటారు. కానీ ప్రస్తుత గ్రహగతులు అందుకు అనుకూలంగా లేవు. ఏ ఒక్కరు తప్పు చేసినా చాలా మంది మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. జయనామసంవత్సర పంచాంగంలో విహారయాత్రలు విషాధ, యాత్రలుగా పరిణమిస్తాయని కఠినమైన సవాళ్ళు ఎదురవుతాయని చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరిగింది. విద్యార్థులు, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు విహార యాత్రలకు వెళ్ళ వద్దు అని గట్టిగా చెప్పడం జరిగింది. బియాస్ నదిలో ఇంజనీరింగ్ విద్యార్థులు కొట్టుకు పోయారు. దీనినే సామూహిక మరణయోగం అంటారు. దీనికి కారకుడు రాహువు. ప్రమాదం రైలులోనో, బస్సులోనో జరిగిందనుకోండి అందులో 50 మంది మనుషులు ఉంటే వాళ్ళలో 20 మందికి అయుర్దాయం లేక పోతే మిగిలిన 30 మందికి ఆయుర్దాయం ఉన్నా వాళ్ళు కూడా అల్పాయుష్కులు అవుతారు. అల్పాయుష్కులతో చేరిన ఆయుర్దాయం కలిగిన వారు కూడా అల్పాయుష్కులు అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాహుగ్రహ ప్రభావాన్ని అంచనా వేసి ఎన్నో సంఘటనలు చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం కూడా గ్రహగతులు బాగా లేవు. విహారయాత్రలకు, ఈతలకు దూరంగా ఉండండి.

ఆపద సమయంలోనయినా నిజం చెప్పాలి

ఆపద ముంచుకొచ్చినప్పుడు, అవసరం మీద పడినప్పుడు అయినా నిజం చెప్పడం అవసరం, ధర్మం కూడా. ఎప్పుడూ నిజం చెబితే మరీ మంచిది. కొంతమంది సినిమాహాలు బుకింగ్ దగ్గరకు వెళ్ళాక చెబుతారు. డబ్బులున్న చొక్కా ఇంట్లో మరచిపోయి వచ్చానురా, పర్లేదు గదా, ఇక తప్పేదేముంది క్యూలో ముందున్నవాడి జేబు ఖాళీ. ఇది అంత ప్రమాదకరం కాదు. మరోసారి సినిమాకు వెళ్ళేటప్పుడు డబ్బులున్న చొక్కా దగ్గరుండి తొడిగించి తీసుకెళ్ళవచ్చు. పెళ్ళి ఏర్పాటు చేసుకో, రెండ్రోజుల ముందు కలువు, డబ్బు సర్దుబాటు చేస్తా. పెళ్ళికి వారం ముందునుండి మాటిచ్చిన ఆ పెద్దమనిషి పత్తా ఉండడు.. ఇది ప్రమాదకరమైన అబద్ధం. నేను ఫోన్ చేసి చెప్పా. రేపు 11 గంటలకు కలెక్టర్ గారిని కలువు. పని అవుతుంది. ఎవరి దగ్గర్నుంచీ ఫోన్ రాలేదు. అసలు నీ పనేంటి? నీకేం కావాలి? కలెక్టర్ కార్యాలయంలో ఎదురయ్యే అవమానం, ఇలాంటి అబద్ధాలవల్ల, నిజం చెప్పకపోవడం వల్ల చాలా అనర్థాలు ఏర్పడతాయి. మహాభారతంలో కూడా కర్ణుడి వల్ల చాలా అనర్థం ఏర్పడింది. కర్ణుడు చాలా శక్తివంతుడని, మహాపరాక్రమవంతుడని సయోధనుడి విశ్వాసం. "ఇది కాదనలేని నిజం". పాండవులను వారి సైన్యాన్ని కర్ణుడు జయించగలడన్న నమ్మకంవల్లనే కురుక్షేత్ర సంగ్రామానికి సుయోధనుడు సిద్ధపడ్డాడు. విజయానికి కర్ణుడు కారకుడవుతాడన్న నమ్మకం, ఆయన పరాక్రమం మీద విశ్వాసమే యుద్ధానికి పురికొల్పింది. శ్రీకృష్ణ రాయబారానికి సైతం గండికొట్టింది. కర్ణుడు మహారథుడు, శక్తివంతుడు, ధనుర్విద్యా పారంగతుడు. దివ్యాస్త్ర ప్రయోగ సిద్ధవీరుడు, స్నేహధర్మానికి కట్టుబడినవాడు, ఆపదలో స్నేహితుని విడిచి అయినవాళ్ళతో చేతులు కలిపి అందలం ఎక్కనన్న మహాపురుషుడు, దానమే జీవిత భాగ్యంగా, ధ్యేయంగా జీవించిన ఆదర్శ పౌరాణిక పురుషుడు. అయితే ఈ మహనీయుడు నిజం చెప్పని కారణంగా అనర్థాలు ఏర్పడినాయి.

1. భూదేవి శాపం గురించి సుయోధనునకు చెప్పలేదు.
2. కుంతికి ఇచ్చిన మాట గురించి చెప్పలేదు.
3. భార్గవరాముని శాపం కారణంగా దివ్యాస్త్రాలు సరియైన సమయంలో మరిచిపోవుట జరుగుతోందన్న చేదు నిజం చెప్పలేదు.
4. బ్రాహ్మణ శాపం వల్ల యుద్ధరంగంలో కీలక సమయంలో అపశృతి సంభవిస్తుందన్న సంగతీ చెప్పలేదు.
5. ఒకే అస్త్రాన్ని రెండుసార్లు ప్రయోగించకూడదన్న తన నియమం నాగాస్త్రానికి కూడా వర్తిస్తుందని చెప్పలేదు. తనకున్న శాపాలు చెప్పకుండా దాచాడు. తానిచ్చిన వాగ్దానాలు బహిరంగపరచలేదు. తనను నమ్ముకొని యుద్ధానికి సమాయత్తమవుతున్న సుయోధనునికి వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యతను ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టాడు. ఆపద సమయంలో చెప్పని నిజం విలయతాండవానికి, వినాశనానికి, కురువంశ సమాధికి కారణమయింది. వంద అబద్ధాలు చెప్పి ఒక పెళ్ళి చేయవచ్చు, యుద్ధం మాత్రం చేయకూడదు. అంగరాజు శాపగ్రస్తుడని తెలిస్తే కురురాజు యుద్ధ నిర్ణయం చేసేవాడు కాదేమో!

దొంగతనాలు - నైతిక ధర్మసూత్రాలు

- F తోరణాలు కట్టిన గృహంలో దొంగతనం చేయరాదు.
- F శుభకార్య ధనం దొంగలించి కార్యభగ్నం చేయరాదు.
- F బాటసారులను దోచుకున్నప్పుడు దారి ఖర్చులు లేకుండా చేయరాదు.
- F ఒంటరియైన స్త్రీని బెదిరించి సొమ్ము కాజేయకూడదు.
- F చిన్నపిల్ల ఒంటిమీద ఉన్న ఆభరణాలు దొంగిలించరాదు.
- F మంగళసూత్రములు, కాలిమెట్టెలు, నల్లపూసల హారం దొంగిలించరాదు.
- F ప్రతిఘటించిన వృద్ధులను పిల్లలను, స్త్రీలను హతమార్చరాదు.
- F దొంగతనంలో హత్యలకు తావుండరాదు.
- F ధనము నిల్వ గలిగియుండి దొంగతనానికి బయలుదేరకూడదు.
- F బంగారము, ధనము, ఈ రెండింటినీ కలిపి దోచుకోరాదు.
- F వికలాంగుల ధనమును క్రూరచోరులు సైతం హరించరాదు.
- F అంధుల ధనమును దొంగిలించకూడదు.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- F వృద్ధాశ్రమాలు, ప్రార్థనామందిరాలు, సత్రాలు, వైద్యశాలలు, దేవాలయాలు అనాథాశ్రమా లలో దొంగతనములు చేయరాదు.
- F 16 సంవత్సరాలలోపు వయస్సు గలిగినవారు దొంగతనం చేసినా, దొంగపనిగా ఎంచరాదు. శిక్షించరాదు.
- F తోడు వచ్చిన దొంగకు దొంగిలించిన సొత్తు వివరములు తెలియజేయాలి.
- F తోటి దొంగకు అబద్ధం చెప్పరాదు. మోసం చేయరాదు. ఇవి సాధారణ చోర ధర్మములు.

లంచగొండులకు - ధర్మ సూత్రాలు

- F వికలాంగుల వద్ద లంచము తీసుకొనుట నిషిద్ధము.
- F పీడించి బహుమతులు గాని, లంచము గాని తీసుకొనరాదు.
- F సువర్ణం లంచంగా తీసుకోకూడదు. పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషులను పరస్పరం లంచాలు అడుగుట నిషిద్ధము.
- F ఎదుటివాళ్ళ శక్తికి మించిన ధనాన్ని లంచంగా అడగరాదు.
- F లంచము ఇచ్చి వ్యక్తిత్వమును - దేశ రహస్యములను కొనరాదు - అమ్మకూడదు.
- F ఒకే పనికి ఇద్దరి దగ్గర లంచం అడగరాదు.
- F లంచము ఇవ్వలేని వారని తెలిసి, వారికి సహాయము చేయుదునని వాగ్దానము చేయుట లంచగొండి ధర్మమునకు విరుద్ధము.
- F లంచముగా వచ్చిన ధనంలో భాగం అడుగరాదు.
- F లంచగొండులను ప్రోత్సహించి వారి ద్వారా ధనమును ప్రోగుచేసి గ్రహించుట అధర్మము.
- F మేలు చేయకుండా లంచము గ్రహించుట కూడని పని.
- F లంచముగా నిర్ణయించుకున్న ధనమును ఏ కారణము చేతనయిననూ మధ్యలో పెంచరాదు.
- F వాహనములు, బండ్లు, ఎద్దులు, జంతువులను లంచముగా గ్రహించకూడదు.
- F వయోవృద్ధులను లంచము అడుగరాదు.
- F సామూహిక నష్టం కలిగించే లంచం విసర్జించాలి. లంచము ఇచ్చు వాండ్లలో పోటీతత్వము పెంచరాదు.
- F విద్య, అన్నము, గూడు, వైద్యము, వస్త్రము, ఉపాధి, శుభకార్యములకు సంబంధించిన విషయములలో లంచము తీసుకొనుట నిషేధము.
- F లంచగొండి అని తెలిసి ఉచితముగా కార్యము చేసిపెట్టమని అడుగుట కూడా ధర్మసమ్మతము కాదు.
- F వందమంది అవినీతిపరుల మధ్యనున్న నిజాయితీపరుడు అవినీతిపరుడుగా నిరూపించ బడతాడు (కారణం 99 మంది వ్యతిరేక సాక్ష్యం చెబుతారు గనుక జనవాక్యం కర్తవ్యం.)

పాఠకులకు మనవి :

దొంగతనాలు, లంచాలు ఇతరత్రా సమాజ వ్యతిరిక్తమైనవి ప్రోత్సహించడం నా ఉద్దేశ్యం కాదు. ఈ రెండూ తప్పని చేసేవాళ్ళకు "మనకంటే" బాగా తెలుసు. చేసే పని తప్పు - నేరం - (దొంగతనం - లంచం). ఇలాంటి ప్రవృత్తి, సమాజంలో అధికమయింది. ఎక్కడ చూసినా లంచాల కుంభకోణాలు, దొంగతనాలు, దోపిడీలు. అవి మానలేని పక్షంలో కనీస ధర్మసూత్రాలు పాటిస్తారని వీటిని తెలియ జేయడమైనది. ఈ ధర్మసూత్రాలు తెలిసినందువల్ల అద్భుతాలు జరుగుతాయని నేను భావించడం లేదు. నా ధర్మం ప్రకారం తెలియజేశాను.

అనుమానపు సమాజం

అనుమానం అన్నది రాకూడదు. వస్తే పోవడం కష్టం. మనం సమాజ జీవనంలో ఉన్నాం. అడివిలోగాదు. ఏది చేసినా సమాజం - చుట్టుపక్కల వాళ్ళు గమనించే అవకాశం ఉంది. ఏదైనా సందర్భంలో పుణ్యం కోసమో, కార్యజయం కొరకో, పెళ్ళి కావాలనో, ఉద్యోగం కోసమో, ఆరోగ్యం కొరకో పూజలు, జపాలు, హోమాలు వంటివి శాస్త్రకారులు సూచించినపుడు చేయడం సహజం. ఇంట్లో పూజలు పెట్టగానే ఎవరికి ఏమైందో, ఏ రోగం పుట్టిందో వారం నుండి తెగపూజలు చేస్తున్నారు అని గుసగుసలు. హోమాలు చేస్తే-ఎవరికో చేతబడి చేస్తున్నారు. బహుశా వాళ్ళ దాయాదుల గురించి అయి ఉంటుంది. వాళ్ళు పోతే ఆస్తి మొత్తం వీళ్ళకేగా! పోయిన నెల ఇట్లాగే హోమం చేశారు. వాళ్ళపై ఆఫీసర్ రోగం నొప్పి లేకుండా చచ్చాడు. ఇప్పుడు ఆస్తి కోసం-దాయాదులకు పెట్టారు పెటకం. అందుకేనండీ ఈ హోమాలకు అంత ఖర్చు పెడుతుంది. ఇదీ వరస. పూజలు పునస్కారాలు చేస్తే ఇలాంటి విమర్శలు. ఏమీ చేయనివాళ్ళను ఊరుకుంటారా అంటే అదీ లేదు. ఒక్కనాడు గుడికెళ్ళడం చూడలేదు. హుండీలో పైసా వేయరండి వాళ్ళు. దీపారాధన లేదు, భక్తి లేదు. ఎప్పుడు చూసినా టీవిలు చూడడం, తినడం, సినిమాలు, షికార్లు మనిషన్నాక కాస్తంత భక్తి, దైవం, గుడి ఏదో ఒకటి ఉండాలి. ఏమీ లేక బరితెగించారు. కలియుగ ప్రభావం అంతే. పాపం పెరిగిపోతుంది. ఇలాంటి విమర్శలు ప్రత్యక్షమవుతాయి. అన్నదానం చేస్తున్నామని కొందరు వస్తారు. మన పేటలోనే, కాలనీలోనే చేస్తున్నాం అన్నదానానికి చందా ఇవ్వండి అంటారు. ఏదో మంచి పని చేస్తున్నారని రెండు బస్తాలు బియ్యం రాసుకోమంటే సంతోషంగా బైటికి వెళ్ళి ఎంత పాపం చేసి చచ్చాడో అన్నదానం అనగానే రెండు బస్తాలు వ్రాసుకోమన్నాడు. ఇట్లాగన్నా పాపం కడుక్కోవాలని ఇలాంటి వ్యాఖ్యానాలు, విమర్శలు సంభవం. అన్నదానానికి ఇవ్వకపోతే మరోరకంగా తిడతారు. దిక్కుమాలినంత సంపాదించారు. అన్నదానానికి బస్తాబియ్యం ఇవ్వడానికి చెయ్యిరాలేదు. వంద రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. పోయేటప్పుడు ఏం కట్టుకుపోతారు. ఇట్లాంటివాళ్ళే కూటికి లేక చచ్చేది. ఈ రకంగా తిట్లు, శాపనార్థాలు, వ్యతిరేకధోరణి ఆలోచనా విధానం సమాజంలో అధికమయింది. (నెగిటివ్ థింకింగ్) ఈ నేపథ్యంలో పిల్లలకు - పండ్లు, పాలు, తినుబండారాలు, వ్రతం కొరకో, శాంతి కొరకో, పుణ్యం కోసమో చేస్తే, అందులో ఏదో కలిపి పిల్లలకు పెట్టారు. కొత్తరకం చేతబడి కాబోలు, లేక దిష్టి తీసి పిల్లలకు పెట్టారనో విమర్శలు, అనుమానాలు వస్తాయి. నేను చెప్పదలిచిందేమి

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

టంటే, అవసరార్థం పూజలు చేసినా, హోమాలు చేసినా, వ్రతాలు చేసినా, పల్లిసిటి లేకుండా చేయడం ఉత్తమం. చేస్తుంది భగవంతుని కొరకు గనుక ఆయనకొక్కడికి తెలిస్తే ధన్యులం. అనవసరమైన వాళ్ళ కంటబడితే అనుమానాలు – శాపనార్థాలు. దైవకార్యక్రమాలు కూడా గోప్యంగానే చేసుకోవాల్సిన సామాజిక పరిస్థితులు నెలకొన్నాయని తెలియజేస్తున్నాను. నేను వ్రాసింది వాస్తవం అని భావిస్తున్నాను. ఇది నా అభిప్రాయం మాత్రమే. దశరథ మహారాజు దేశమంతా దండోరా వేయించి, యాగం చేయలేదా! ధర్మరాజు రాజసూయ యాగం చేయలేదా. ఇండియాకు వరల్డ్ కప్పు రావాలని యజ్ఞం చేయలేదా! అందరూ చేస్తే తప్పేంటి ఎవరూ ఏమీ అనుకోరు, అనుకుంటే మాత్రం నాకేంటీ అని భావించేవాళ్ళకు నా శుభాకాంక్షలు. వీటిల్లో ఏది మంచిదో మీరే నిర్ణయించుకోండి. (అవసరమైనది ఆచరించండి.)

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వివాహ భోజనం

(తప్పక చదవండి)

ఏడేడు పధ్నాలుగు లోకాలు పాలించే భగవంతుడి పెళ్ళి అంటే మాటలు కాదు కదా. స్వామివారి కళ్యాణానికి సకుటుంబ సపరివార సమేతంగా ముప్పది మూడు కోట్ల దేవతలు, హరిబ్రహ్మలు, శిష్యప్రశిష్య సమేతంగాను, సప్తఋషులతో సహా సమస్త ఋషిబృందము. ఇలా అందరూ విచ్చేస్తారు. లెక్కగట్టడం అటు ఉంచి వీరు పెళ్ళి భోజనానికి కూర్చుంటే తిరుమల నుండి శ్రీశైలం వరకు సరిపోయారు. ఇంతమంది విచ్చేసిన లోకనాయకుని పెళ్ళి విందుకు మామూలు గిన్నెలు అవి సరిపోవు కదా? పుష్కరిణిలో అన్నం, దేవతీర్థంలో కూర, పాపనాశనంలో పప్పు, కుమారధారలో భక్ష్యాలు, ఆకాశగంగలో పరమాన్నం, తుంబురతీర్థంలో చిత్రాన్నం, మిగిలిన తీర్థాలలో ఇతరత్రా వంటకాలు చేశారు. ఇంత గొప్ప వివాహ భోజనం నభూతో నభవిష్యతి. ఈ వివాహ భోజనంలో పాల్గొన్న మహనీయ మహర్షి బృందానికి, సిద్ధ, సాధ్య గణాలకు, సృష్టికర్త బ్రహ్మకు, పార్వతీ పరమేశ్వరులకు మన:పూర్వక నమస్సుమాంజలి. ఈ వ్యాసము భక్తితో ఒక్కసారైనా చదివితే ఆ పూటకు భోజనానికి ఇబ్బంది కలగదు.

బంగారం తయారుచేయు విధానం

(తప్పక చదవండి)

ఇటీవల కాలంలో బంగారం చేయడం పెచ్చుమీరి పోయినదిగా ప్రచారములోకి వచ్చినది. ఆకులు కలపటం వంటి రసవిద్యల ద్వారా బంగారం కడ్డీలు కడ్డీలుగా చేయవచ్చని కరిగించి అమ్ముకోవచ్చని ఆశపడుతున్నారు. పరిశోధనలు చేస్తూ లక్షలు నాశనము చేస్తున్నారని వింటున్నాము. మసిబొగ్గులు తప్ప బంగారం తయారుకావడం లేదు. వేపాకులను సైతం వదలని విదేశీయులు ఇలాంటివి ఫలించే స్థితి ఉంటే అదెప్పుడో కాజేసేవారు. మనదాకా మిగిల్చేవారు కాదు. బంగారం తయారుచేసే విధానం వినడానికి, చదవడానికి, ఆసక్తికరంగా ఉంటుంది. ఫలితాలు మాత్రం చాలా నిరాశాజనకంగా ఉంటాయి. క్రమశిక్షణ బంగారం కంటే మేలైనది. క్రమశిక్షణతో బంగారం వంటి ఫలితాన్ని సాధించవచ్చు. ఇది మన చేతుల్లో పని. చట్టబద్ధమైనవి, ఆరోగ్యాన్ని, మనశ్శాంతిని, అభివృద్ధిని ఇచ్చేది, ఇంతకు మించిన బంగారం ఏముందో పరుల విద్యల కోసం ప్రాకులాడేవారు ఆలోచన చేయాలి. బంగారం తయారుచేసే ప్రక్రియలో ఉన్న బంగారం ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇది చరిత్ర చెబుతున్న నిజం. యోగి వేమనను ఆదర్శంగా తీసుకోవాల్సిన విషయాలు ఉన్నాయి. వేమన పద్యాలు బంగారం కంటే విలువైనవేగా.

బల్లిపాటు శకునాలు – తొండపాటు శకునాలు – ఫలితాలు

(తప్పక చదవండి)

బల్లి శరీరం మీద ఏ భాగంలో పడినా ఎటువంటి చెడు ఫలితము లేదు. తినే పదార్థాలలోగాని, భోజనంలోగాని బల్లిపడితే ప్రమాదం. తగిన జాగ్రత్తలు అప్పుడు తీసుకోండి. తొండ శరీరంపై ఏ భాగంలో పడినా ఏ రకమైన మంచి ఫలితం గానీ, చెడు ఫలితం గానీ లేదు. తొండ కరిస్తే ప్రమాదం కావచ్చు. వైద్యుడిని సంప్రదించుట మేలు. మనల్ని అనుక్షణం ద్వేషించే వ్యక్తులు మనసులో ఏదో పెట్టుకొని అభినందన పూర్వకంగా దీవించడం, కరచాలనం చేయడం, భుజం మీద చేయి వేయడం వంటి కృత్రిమ హావభావ నటనాచార్యుల చేష్టల వల్ల కొన్ని చెడు ఫలితాలు సంభవించవచ్చు. నా సెల్‌ఫోన్ ఎప్పుడూ రిపేరు వస్తుందిరా. నీ సెల్‌ఫోన్ టాప్. అస్సలు రిపేరు రాదు. దేనికయినా పెట్టి పుట్టాలిరా. ఇక అంతే. సెల్‌ఫోన్ 24 గంటల్లో పోతుంది. ఇలాంటి వైషమ్యం గలిగిన విషమనస్కులైన వ్యక్తులు ఎదురురావడం వల్ల, వీళ్ళ దృష్టి వల్ల ఇబ్బందులు రావడానికి అవకాశం ఉంది. నిత్యం ఇలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. శకునాలు వీళ్ళని బట్టి నిర్ణయించుకోగలిగితే మేలు. పాపం బల్లులూ – తొండలూ పురుగుమందు కొడితే చచ్చిపోయేవి. చిన్న చిన్న కీటకాలను తింటూ బతికేవి. వాటివల్ల ఇబ్బందులు లేవు. విషమనస్కులై, స్నేహం నటించేవారే అసలైన శత్రువులు. వాళ్ళ వల్లనే శుభాశుభాలు నిర్ణయించాలని నా అభిప్రాయం.

అవయవాలు అదురుట వలన ఫలితాలు ఏమిటి?

(తప్పక చదవండి)

శరీరంలో వాతం, వేడి, పైత్యం అధికంగానున్నప్పుడు లేక వాటి పాళ్ళు సక్రమంగా లేక సమతుల్యం లోపించినప్పుడు, కొన్ని తేడాలు రావడం సహజం. అప్పుడు శరీరంలోని అవయవాలు అదురుట జరుగుతుంది. కుడి కన్ను అదిరితే ఓ ఫలితం. ఎడం కన్ను అదిరితే ఓ ఫలితం ఉంటుందని శాస్త్రము. ఈ శాస్త్రం నిర్ణయించేనాటి యుగ ధర్మం పరిస్థితులు – మనుష్యుల శక్తి సామర్థ్యాలు వేరు. మనుషులలో ఉన్న ఆధ్యాత్మిక శక్తి శరీరం, మనస్సును ఆవరించి ఉండేవి. శరీరంలోని "ప్రతీ కుండలి" ఉద్దీప్తమై ఉండేది.

న్యాయానికి, ధర్మానికి, దేవుడికి దగ్గరిగా నడిచిన జీవితాలు అవి. భవిష్యత్తును కొన్ని సందర్భాలలో "అశరీరవాణి" వినిపించేది. (ఉదా : కంసుని మరణహేతువు అశరీరవాణి తెలియజేయుట) ఆనాటి దేశకాలమాన పరిస్థితులను అనుసరించి మనుషులకు అంతర్గతంగా ఆధ్యాత్మిక శక్తి అధికంగా ఉండేది కనుక. అవయవాలు అదురుటవలన ఫలితాలు – శాస్త్ర సమ్మతమైనది. ఆనాటి ధనుర్విద్యను కూడా ఓ ఉదాహరణకు తీసుకుంటే బాణం మనసు అనుకున్న చోటుకు వెళ్ళేది. మేఘాలు, అగ్ని వర్షాలు, వాయు వర్షాలు కురిపించేవి. ఇప్పుడు ధనుర్విద్యతో వంద మీటర్ల లక్ష్యాన్ని ఛేదించడానికి వెయ్యి రకాల అగచాట్లు

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పడుతున్నారు. అయినా ఫలితం శూన్యం. ధనుర్విద్య, పుట్టిన ఈ ఖండంలో ద్రోణాచార్యులవారు, వారి శిష్యుడు అర్జునుడు, మహారథుడైన కర్ణుడు పరాక్రమం చూపి ధనుర్విద్యకు, అధర్వణ వేదానికి ఎనలేని కీర్తి తెచ్చారు. ఆనాటి పరిస్థితులు ఇప్పుడున్నాయా? లేవు. ధనుర్విద్యలో (ఆర్చరీ) మన భారతఖండం వెనుకబడి ఉంది. ఇతర దేశాల వారికి మెడల్స్ వచ్చినా, వాళ్ళు చేధించింది వంద మీటర్లు. మహా అయితే రెండు వందల మీటర్లు. కాకపోతే దీనికి కారణం ఒక్కటే యుగధర్మం మారింది. కనుక అవయవాలు అదరటం వల్ల చెడు ఫలితాలు గాని, మంచి ఫలితాలు గాని లేవు. ఇది పైత్యవాత, పిత్త, వేడి సంబంధితమైనదిగానే గ్రహించాలి. ఆ మధ్య ఓ అమ్మాయి ఎడం కన్ను అదిరింది, మంచి సంబంధం వస్తుందని అందుబాటులో ఉన్న సంబంధాన్ని వద్దంది. మంచి సంబంధం రాలేదు. ఉన్నదీ పోయింది ఇంత వరకు పెళ్ళి కాలేదు. ఎడం కన్ను మాత్రం అదురుతూనే ఉంది. తాళ్ళూరు గ్రామంలో ఓ పెద్దమనిషి కుడి కన్ను అదిరిందని అదృష్టం కలిసి వస్తుందని పేకాటలో కూర్చున్నాడు. కళ్ళజోడు తప్ప అన్నీ పేకాటలో పోయాయి. కనుక ఇలాంటి అదురుళ్ళకు ఎలాంటి విలువ లేదు. కృషి చేసే వాళ్ళకు దైవానుగ్రహం, గ్రహస్థితి అనుకూలిస్తుంది. వాస్తవ పరిస్థితులు గమనించి నిర్ణయాలు తీసుకోండి. మేలు జరుగుతుంది.

మాంగల్య బలం
(తప్పక చదవండి)

లక్ష్మీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు – సరస్వతీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు అని దీవించరు. గౌరీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు అని దీవిస్తారు. కారణం ఆమె మాంగల్య బలం మీద నమ్మకంతోనే పరమశివుడు హాలాహలాన్ని కంఠంలో ధరించాడు. అంత గట్టి మాంగల్యబలం ఆ తల్లిది. అందుకే గౌరీపూజ పెళ్ళికి ముందు చేస్తారు. వివాహానంతరం పెళ్ళి కుమార్తెను గౌరీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు అని దీవిస్తారు. శుక్రవారం కన్యాదానం చేయడం, అమ్మాయికి వివాహం చేయడం తప్పు కాదు, అప్పగింతలు శుక్రవారం కూడదు. సోమవారం వివాహం వీరశైవులకు, లింగధారులకు, లింగాయతులకు, జంగమదేవరలకు నిషిద్ధం కాదు.

కాలభైరవుడు

నమో భూతనాధం నమ్మ ప్రేతనాధం
నమ్మ కాల కాలం నమో రుండమాలం
నమ్మ కాళికా ప్రేమలోలం కరాళం
నమో భైరవం కాశిక్షేత్రపాలం

శివుని యొక్క తామస స్వరూపమే భైరవుడు. మన ప్రాంతంలో ఈ కాలభైరవ ఆరాధన చాలా తక్కువ. చాలా మందికి ఉపాసన తెలియక ఈ ఉపాసనను వివిధ రకాలుగా ఊహించు కొని ఈ స్వామి ఆరాధనకు దూరమయ్యారు. నల్లని వస్త్రాలు ధరించి కుక్కవాహనం మీద తీవ్రమైన ఆయుధాలను ధరించిన స్వామిని ఆరాధిస్తే ఈ లోకంలో పొందలేనిది లేదు. అంత్యాదశలో కైలాస ప్రాప్తి పొందవచ్చు. కాల స్వరూపుడైన స్వామి కనుక ఆరాధన వలన జీవితంలో వచ్చే గ్రహదోషాలు, గోచార దోషాలు, శని గ్రహ ఇబ్బందులు అన్నింటిని తొలగించుకోవచ్చు. ఇబ్బందులను తట్టుకొనగలిగితే శక్తి లభిస్తుంది.

దేవతలకు, ఋషులకు సర్వోత్తముడైన దేవుడెవరు అని సందేహము కలిగి వేదాలను ప్రార్థించారు. సృష్టిని ఉదయింపచేసి, వృద్ధి చేసి, లయము చేయగలిగిన పరమశివుడే సర్వోత్తముడైన దేవుడని వేదములు తెల్పినవి. కానీ! బ్రహ్మ అంగీకరించలేదు. ఓంకారము పురుష రూపంలో సాక్షాత్కరించి "శంకరుడే సర్వాధికుడు అని తెలియజేశాడు. బ్రహ్మ యొక్క తిరస్కారాన్ని చూసి శివుని తామో రూపుడైన రుద్రుడు ఆవిర్భవించి బ్రహ్మ యొక్క పంచమ శిరస్సును ఖండించాడు. ఆ శిరస్సు రుద్రుని చేతికి అతుక్కున్నది. బ్రహ్మ హత్యా ఫలితము వలన రుద్రునకు భైరవత్వము ప్రాప్తించింది. ఆ కాపాలాన్ని ధరించి, భిక్షాటన చేస్తూ..... కాలభైరవుడు లోక సంచారము చేస్తూ గంగాతీరములోని కపాల మోచన తీర్థములో స్నానము చేయగా ఆ కపాలము విడిపోయింది. బదరీ క్షేత్రంలో కూడా బ్రహ్మ కపాలం అని పిలవబడే ఒక స్థానం ఉన్నది.

శైవ శాక్తేయ మంత్రాలను సాధించటానికి భైరవుని అనుగ్రహము పొందాలి. చాలా మంది మేము కాశీకి వెళ్ళలేక పోతున్నాము అనుకుంటారు. అటువంటి వారందరికీ కాలభైరవుని అనుగ్రహము, అనుమతి కావాలి. భైరవుని అనుమతి లేనిదే కాశీలోకి ఎవ్వరు ప్రవేశించలేరు. విఘ్నములు తొలగించేవాడు విఘ్న వినాయకుడు రక్షణ సేవా ఇచ్చేవాడు కాలభైరవుడు, భయమును దూరం చేసే వాడు కాలభైరవుడు. కలియుగంలో చండి గణపతి, కాలభైరవుడు శీఘ్ర సిద్ధిని, శీఘ్ర ఫలితాలను ఇస్తారు.

"భైరవ" శబ్దంలో భ,ర,వ అను మూడు అక్షరాలు విశ్వాసాన్ని సృష్టించి, పాలించి, సంహరించే స్వామియే కాలభైరవుడు. భైరవ భక్తులు దీర్ఘాయువును, విద్యను, యశస్సును పొంది ధర్మవర్తనులు అగుదురు. ముఖ్యంగా ఏలినాటి శని ప్రభావము నిర్మూలనకు కాలభైరవ ఉపాసన ఎంతో శ్రేష్ఠము.

చాలా కొద్ది సమయంలోనే అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామిని ఆరాధిస్తే అత్యధిక ఫలాన్ని పొందవచ్చును. మానవ జన్మ పొంది, దుఃఖాలు అనుభవిస్తూ.. ఉంటాము. వాటిని కాలభైరవ సాధనతో తొలగించుకోవచ్చును. ఆత్మరక్షణకోసం, ఉపమృత్యు దోష నివారణ కోసం కాలభైరవ సాధన ఎంతో ఉపయోగం, గ్రహ బాధలు, ప్రయోగములు, భూత ప్రేత పిశాచాల బాధల నుండి బయటపడవచ్చును.

విష్ణు మానస పుత్రుడు– రావణ బ్రహ్మ

ఎంత గొప్పవాడైనా ఒక్క తప్పు చేస్తే ఆ తప్పుకు వచ్చిన ప్రచారం అపఖ్యాతి ఇతర మంచి లక్షణాలు రావు. సీతను అపహరించి తెచ్చి లంకలో పెట్టి లంకకు ముప్పు తెచ్చాడు. వంశం తానూ తన ఆశ్రిత జాతి–యావత్ లంకా సామ్రాజ్యం– రామబాణాగ్నిజ్వాలలో ఆహుతి అయిపోయింది. ఆ ఒక్క ఘోర తప్పిదం మినహా పురాణ ప్రముఖుల్లో గొప్పగా ఎంచదగిన లక్షణాలు ఎన్నో రావణ బ్రహ్మలో ఉన్నాయి. సమస్త ధర్మశాస్త్రాలు, జ్యోతిష వాస్తు మంత్ర, తర్క, తత్వ, నృత్య సంగీత, సాహిత్య, కళలు ఈ రావణునికి సొంతం. అద్భుతమైన లంకాపట్టణ – వాస్తు వైభోగం, అష్టైశ్వర్యములు, అష్టభోగములు– సుందరకాండలో సుస్పష్టం. ఆంజనేయుడు లంకాపట్టణ వాస్తు బలాన్ని కూల్చాడు. సమస్త శాస్త్రాలలో సాటిలేని మేటి

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పండితుడు రావణ బ్రహ్మ. ప్రేగులతో నరాలను పెనవేసి, నాదం వినిపించిన ఘనాపాటి. నిత్య శతకోటి లింగార్చనా దురంధురుడు. సాక్షాత్తూ పరమశివుని ఆత్మలిం గాన్ని పొంది

" రావణ" బిరుదును పరమేశ్వరుని ముఖత్ణ పొందిన ధన్య సన్మానితుడు. సాక్షాత్తు పరమేశ్వరుడే బిరుదు ప్రదానం చేస్తే వాని గొప్పతనం వర్ణించనెవరికి సాధ్యం? మృత్యువును కోరి రావణుడు సీతను అపహరించాడు. నిత్యం శివార్చనతో పాటు శ్రీమన్నారాయణుని స్మరించి, పూజించే వాడు. శోభాయమానమైన విష్ణు విగ్రహం రావణుని ఆంతరంగిక మందిరంలో నిత్యపూజలతో రాజోపచారాలతో నొప్పి యుండెడిది. పైకి మాత్రం నారాయణ ద్వేషం-దూషణలు, ఆంతరంగిక విష్ణుభక్తి. అందుచేతనే మహత్తరమైన రామబాణంతో అసువులు బాసి శ్రీ మన్నారాయణునిలో ఐక్యం అయ్యాడు. " పౌలస్త్య హృదయం" అను రావణ బ్రహ్మ ఆత్మకథలో-మండోదరి వేదనాధ్యాయములో రావణ బ్రహ్మ విష్ణు భక్తి పూజ, తెలియజేయబడింది. తన భర్తకు విష్ణుద్వేషం లేదని గ్రహించి, ఆశ్చర్యపడి, మనస్సులోనే ఆనందించింది. మండోదరి మంచి విజ్ఞానం, విద్వత్తు ఎక్కడున్నా మెచ్చుకోవలసిందే. చేతనయి ఆచరించగలిగితే మరింత మంచిది. రావణబ్రహ్మ పరాక్రమం, తపోనిష్ట, పాండిత్యం, పరిపాలనా దక్షత. హిమాలయ శిఖరాలకన్నా ఎంతో ఉన్నతమైనవి. పరస్త్రీల యందు ఆసక్తి కలిగిన భ్రష్టులందరూ రావణునితో పోల్చదగిన వారు కారు. ఇహంలో శివుని మెప్పించి పరంలో కేశవుడిని చేరుకున్న పౌలస్త్య బ్రహ్మ (రావణ బ్రహ్మ)తో పరస్త్రీ కాముకులను పోల్చడం వారిని ప్రోత్సహించడమే అవుతుంది. లేని గొప్పదనాన్ని వారికి ఆపాదించినట్లే అవుతుంది.

రుద్రాభిషేకం అంటే శివునికి చేసేది - హరిద్రాభిషేకం అంటే విష్ణువుకు చేసేది. కర్మ మూడు విధములు

1) సంచితము (పూర్వజన్మలో చేసింది).

2) ప్రారబ్ధము (జన్మమకృతంగా వచ్చినది)

3) ఆగామి (ఈ జన్మలో చేసిన వాటిననుసరించి వచ్చినది)

ఉదయం పాలు సాయంత్రం అభిషేకానికి పనికిరావు. ఉదయం తీసిన పాలను ఉదయమే ఉపయోగించాలి. సాయంత్రం తీసిన పాలను సాయంత్రమే ఉపయోగించాలి. మరుసటి దినములకు పనికిరావు.

శనైశ్చర గ్రహ - దోష నివారణ

శనిగ్రహ దోష నివారణకు - 19 వేలు జపము, నువ్వులు, నల్లని వస్త్రము దానము చేయవలెను. తైలాభిషేకము చేయించాలి. మందపల్లి, సింగణాపురము వంటి క్షేత్రములను సందర్శించాలి. క్షేత్ర ధర్మమును బట్టి కార్యక్రమములు చేయాలి. వృద్ధులు, పిల్లలు, స్త్రీల పట్ల, శునకముల పట్ల దయతో వ్యవహరించాలి. శనిగ్రహ దోషము ఉపశమిస్తుంది.

నాగ సిందూరం

పవిత్రత-ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ. స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. జ్ఞాపకశక్తి, వర్చస్సు కలుగుతుంది. అసూయపరమైన కంటి దృష్టి నుండి నాగ సిందూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది. ఈ నాగ సిందూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భుజపత్రి, రత్నపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవునెయ్యితో హోమం చేసి నాగ సిందూరంతో మిశ్రమం చేస్తారు.

అష్టమూలికా తైలం

అష్టమూలికా తైలము దీపారాధనకు ఉపయోగించు తైలము. ఈ తైలము దీపారాధనకు శ్రేష్ఠమైనది. లక్ష్మీతామర గింజలు, కస్తూరి బెండ, శివ మారేడు, విష్ణు మారేడు, లక్ష్మీ మారేడు మొదలగు పవిత్ర సుగంధ వృక్షముల నుండి తైలము తీసి దీర్ఘాయువు మూలికలతో సమ్మేళనము చేయడం ద్వారా ఈ అష్టమూలికా తైలమును తయారు చేస్తారు. ఈ తైలాన్ని తయారు చేయడానికి మంచి రోజు, తిథి, నక్షత్రము, వారం, యోగం చూసి ఈ తైలాన్ని మిశ్రితం చేయడం జరుగుతుంది. సర్వదేవతా ప్రీతికరమైన ఈ పవిత్ర తైలము నిత్య దీపారాధనకు అత్యంత శ్రేష్ఠమైనది. అష్టమూలికా తైలముతో దీపారాధన చేసి అష్టైశ్వర్యములతో, ఆయురారోగ్యములతో వర్ధిల్లుదురుగాక. ఈ తైలము కాంతి ప్రత్యేకత కలిగి ఉంటుంది. రేడియేషన్ నుండి రక్షణ కలిగిస్తుంది. ఇది యాంటీరేడియేషన్.



పడమటి వాయువ్య శివాలయము

పడమటి వాయువ్య శివాలయాన్ని సందర్శించండి. తెనాలి దగ్గర చిలుమూరులో, గుంటూరు మల్లికార్జున పేటలోను, అమరావతి రోడ్‌లోను, ఈ పడమటి వాయువ్య శివాలయం కలదు. ఇది అత్యంత శక్తివంతమైనది.

- ములుగు సిద్ధాంతి



వివాహం చేసేటప్పుడు వధూవరుల జాతకం పరిశీలించడం చాలా అవసరం. ఈ జాతకాలను అనుసరించే బార్యాభర్తల మధ్య అనుబంధం, ఆప్యాయతలు, సంతానప్రాప్తి ఇలాంటివన్ని జరుగుతాయి. వధూవరుల జాతకాలు పరిశీలించి ములుగు శివజ్యోతి గారు (ములుగు సిద్ధాంతిగారి అమ్మాయి) మీకు మంచి సలహాలు ఇవ్వగలరు. వివాహం జరిగిన పదహారురోజుల పండగలోపు శ్రీశైలంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణం జరిపించండి. తిరుపతిలో శ్రీనివాస కళ్యాణం జరిపించండి.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వ్యవసాయ పనులు ప్రారంభానికి



పంచమి – సప్తమి – దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు మంచివి. కందులు, రాగులు, జొన్నపంటల పనులకు త్రయోదశి మంగళవారం మంచిది. విత్తనములు నాటుటకు, చల్లుటకు, వరి నారు వేయుటకు విదియ, తదియ, సప్తమి, దశమి తిథులు మంచివి. పుష్యమి, పునర్వసు, పూర్వాభాద్ర, ఉత్తరఫల్గుణి, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం నక్షత్రాలు యోగ్యమైనవి. ఏకాదశి వరి నాట్లకు మంచిదికాదు. ద్వాదశి, షష్టి, అష్టమి పొగాకు మిరపపంటలకు మంచిది. హస్త, ఆశ్లేష, శ్రవణా నక్షత్రాలు వరి సాగుకు మంచిది. ఆరుద్ర నక్షత్రం మినుముల పంటకు యోగ్యము. విశాఖ, స్వాతి, అనూరాధ పునర్వసు, రేవతి, ఉత్తరాభాద్ర, పసుపు పంటకు మంచిది. పుబ్బ నక్షత్రం, నువ్వుల పంటకు మంచిది. కూరగాయలు పండించడానికి మూల, హస్త, ఆశ్లేష, పుబ్బ, స్వాతి, అనూరాధ, ధనిష్ఠ, భరణి మంచి నక్షత్రాలు. అశ్వనీ, మాఘ, ఆరుద్రా నక్షత్రాలు ఔషధ సంబంధమైన మొక్కల సాగుకు మంచిది. ఉత్తరాభాద్ర, పుష్యమి, రేవతి నక్షత్రములు గోంగూర, తోటకూర, కొబ్బరి, అరటి మొక్కల సాగుకు మంచిది. అశ్వనీ, స్వాతి అనూరాధ, హస్తా నక్షత్రములు నిమ్మ, దానిమ్మ, నారింజ, మక్క, కాకర, దొండ, తమలపాకు పంటలకు ఉత్తమము. పునర్వసు, పుష్యమి, అనూరాధ, స్వాతి నక్షత్రములతో కూడిన గురువారము మామిడి తోటకు ఉత్తమము. నారింజ, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, ఉల్లి, వెల్లుల్లి పంటలకు పౌర్ణమి, పాడ్యమి, దశమి, సప్తమి. హస్త, పుష్యమి, ఉత్తరాభాద్ర, శ్రవణము, బుధ, గురు, శని వారములు మంచివి. ప్రొద్దుతిరుగుడు చెట్ల పెంపకానికి కృత్తికా నక్షత్రము యోగ్యమైనది. ద్రాక్షపంటకు హస్త, అనూరాధ, పుష్యమి, అశ్వని, బుధ, గురు, శనివారములు మంచివి. అల్లము, కరివేపాకు, బెండ, కస్తూరి, అశ్వగంధి, గోరింటాకు, నేల గుమ్మడి, మునగ, రేగు పంటలకు మంచిది. విప్ప, తాటి, ఈతచెట్టు, సంపెంగ, కుక్కగొడుగులు, దాల్చినచెక్క, లవంగములు, గంజాయి (అనుమతింపబడినచో) మొదలైన వాటికి చవితి మంగళవారము, అష్టమి శనివారము, ఆదివారము, అమావాస్య పౌర్ణమి సోమవారము శ్రేష్ఠమైనవి.

గంజాయి నిషేధపు పంట. చట్ట నిబద్ధత అనుసరించి అనుమతించినచో అను పదప్రయోగము ఇందువల్లనే చెప్పబడినది. గంజాయి పంట విషముష్టి, నాగముష్టి, జిల్లేడు, తుమ్మ, గంధపు చెట్లు వందలాది ఫలపుష్ప ఔషధవృష్టి, ఆహార తామసిక, రాజసిక, సాత్విక, మనోహర, సుగంధ, మోహన, మన్మధ, వికార, మత్తు సంబంధిత సమస్త గుణములు కలిగిన వివిధ వృక్షఫల దాస్య జాతుల పంటలు వాటికి అనుకూల ప్రతికూల కాలములు. జ్యోతిష్యశాస్త్ర ముహూర్త సమయ బేధములననుసరించి వివరించబడి కొన్ని తెలియజేయబడినవి.

మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు ములుగు శివజ్యోతిగారు (ములుగు సిద్ధాంతిగారి అమ్మాయి) ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం చాలు. పూర్తి వివరాల కోసం mulugu.comలో కాని క్రింది ఉన్న నెంబర్లుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగలరు.

శక్తి తైలం

రాజులు అరణ్యాలలో వేటాడేటప్పుడు శారీరక, కండర, కీళ్ళనొప్పులు ఉపశమించడానికి, అలసట తగ్గటానికి శక్తితైలమును మర్దన చేసేవారు. ఈ విషయం సామాన్యులకు అందుబాటులో లేకుండా అప్పటి వైద్యులు జాగ్రత్త వహించారు. ఎందుకంటే ఈ తైలం అందరికీ అందుబాటులో ఉంటే ప్రతివారూ వేటకు బయలుదేరుతారని, అరణ్యాలు, జంతువులు అంతరిస్తాయని గోప్యంగా ఉంచారు. కీళ్ళనొప్పులకు, కండర బాధలకు శక్తితైలం దివ్యౌషధం. అదృష్టవశాత్తు ఈ తైలం ఇప్పుడు అందరికీ అందుబాటులోనే ఉంది. అరణ్యాలే అంతరిస్తున్నాయి. అదే దురదృష్టం.

కృషియే దైవము

గట్టికృషి గొప్పప్రయత్నము లేకుండా ఎవ్వరూ ఏదీ పొందలేరు. మానవుల కోర్కెలు తీర్చే దేవతలు సైతం క్షీరసముద్రాన్ని మధించిన తరువాతనే అమృతాన్ని పొందగలిగినట్లు కృషివలననే మానవులు మహదైశ్వరాలు పొందగలరు.

శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి – తిథులలో శ్రేష్ఠి

మార్గశిర మాసంలో షష్ఠి తిథితో కూడి వచ్చేదే సుబ్రహ్మణ్య షష్ఠి, ఈ రోజున శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి కష్టాలన్నీ తొలిగిపోయి స్వామి అనుగ్రహంతో సంతానము లేని వారికి సంతానము కలుగుతుందని ప్రతీతి.

చెడిపోయిన వాళ్ళు సన్యాసులుకారు

ఇష్టంలేని వ్యక్తుల్ని, ఉద్యోగం, చదువూ లేనివాళ్ళని సన్యాసి వెధవ, సన్యాసి మొహం ఇక నీ జీవితం బాగుపడదు. పెళ్ళి కూడా కాదు. ఇక సన్యాసుల్లో చేరు. ఇదే నిత్యం మన పరిశీలనలో సన్యాసికి ఇస్తున్న విలువ. ఈ భూమండలం మొత్తం పాలించే చక్రవర్తి సమానుడైన వాని జాతకంలో గ్రహస్థితికి సమానమైన ఉన్నత గ్రహస్థితి సన్యాసి జాతకంలో గ్రహస్థితికి సమానమైన ఉన్నత గ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది. రాజ సమానమైన ఉన్నత గ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది. రాజ సమానమైన ఉన్తగ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది. అంతేగాని చెడిపోయిన, దుర్యోగమైన గ్రహస్థితికి సన్యాసులు ప్రతిరూపం కాదు. మోక్ష సామ్రాజ్యాన్ని అధిరోహించగల గొప్ప గ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది.

– పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

mulugu.com

తెలుసుకోవలసిన ఆధ్యాత్మిక భాష్యాలు



F తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.
F కండబలముకన్నా బుద్ధిబలము గొప్పది.
F పండితులకు కీర్తికాంక్ష అధికంగా ఉంటుంది.
F సాధన లేకుండా సంగీతం-ప్రజ్ఞలేకుండా కీర్తి కలగవు.
F ఆత్మబుద్ధి సుఖమును-పరబుద్ధి చేటును కలిగిస్తాయి.
F ఎవరు ఎట్టి ప్రయత్నము చేయుదురో వారికి అట్టి ఫలితమే లభించును.
F పూర్వజన్మ సుకృతం కలవారికే లలిత కళలు అబ్బుతాయి.
F పాపపుణ్యములే సుఖ దుఃఖములకు మూలము.
F దాన ధర్మములు చేయువారికి-కీర్తి త్వరితగతిన లభిస్తుంది.
F మేరుపర్వతం కన్నా బాధ్యతలు బరువైనవి.
F పుస్తకపఠనానికన్నా అనుభవ జ్ఞానమే గొప్పది.
F వర్తమానంలో శ్రమించే వారికి భవిష్యత్తు సుఖవంతంగా ఉంటుంది.
F వినడానికి తేలిగ్గా, ఆచరించడానికి కష్టంగా ఉండేది ధర్మం.
F కొండకంటే నింద బరువైంది.
F స్త్రీలను గౌరవించు వారి ఇంట సంపదలు వృద్ధిచెందుతాయి.
F అన్ని సంపదలకన్నా ఆరోగ్యము ఎంతో ముఖ్యమైనది.
F ఎవ్వరి మనస్సు నొప్పించని వాడు ధన్యుడు.
F విద్య వల్లనే మానవుడు గౌరవింపబడుతున్నాడు.
F న్యాయముగా ఆర్జించిన ధనమే నిలకడగా నిలుస్తుంది.
F బ్రాహ్మణ క్షత్రియులు వడ్డీవ్యాపారం చేయరాదు.
F మృత్యువు కన్నా వ్యసనమునకే మానలువులు భయపడాలి.
F అర్ధరాత్రియందు స్నానము చేయకూడదు.
F భోజనము చేసిన తరువాత స్నానము చేయకూడదు.
F గోభూదానముల కన్నా విద్యాదానం గొప్పది.
F క్రమ పద్ధతిగా ప్రాణాయామం చేయడం వలన ఆయుర్వృద్ధి కలుగుతుంది.
F బ్రహ్మ జ్ఞానానికి కర్మఫలము అంటదు.
F చిత్తశుద్ధి లేక చేయు దానములు ఫలించవు.
F వృధాగా కాలము గడుపు వాడు వ్యర్థుడు
F కామముతో సమానమైన వ్యాధి మరొకటి లేదు.
F ఆశను జయించిన వాడు సర్వమునూ జయించినట్టే.
F ఆపదలలో ఆదుకొను వాడే నిజమైన మిత్రుడు.
F ఎన్ని కష్టములు వచ్చినా ఆత్మసాక్షికి విరుద్ధముగా పోరాదు.
F అందరిలోని మంచిని గుర్తించు
F అన్ని వ్రతములలోకి అహింస గొప్పది.
F అన్ని ధర్మములలోకి స్వధర్మాచరణమే ముఖ్యమైనది.
F కలహ మూలకారణము ఈర్ష్యయే అవుతున్నది.
F భగవత్ సృష్టిలో వ్యర్థమైనది ఏదీ లేదు.
F ప్రయత్నశీలికి మాత్రమే భగవత్ సహాయం లభిస్తుంది.
F దేశకాలాదులననుసరించి ధర్మ స్వరూపము మారుతూ ఉంటుంది.
F మౌనమనే ఆయుధంతో కలహాన్ని జయించవచ్చు.
F అప్పులేని వాడు నిజమైన పొదుపరి
F సద్గుణములు కలిగి ఉండటమే మహదైశ్వర్యము.
F నలుగురికి పంచి తాను తినవలసినది ప్రసాదం.
F సంతోషమును నలుగురితో పంచుకొనవలెను.
F రావిచెట్టుకు ఏడుసార్లు ప్రదక్షిణ చేయడం మంచిది.
F భగవంతుని స్మరించిన క్షణములే అమృత ఘడియలు.
F తల్లిదండ్రులను విడనాడిన వాడు గొప్ప పాపి.
F లోకమున ధర్మార్జితమైన కీర్తి మాత్రమే శాశ్వతమైనది.
F ధర్మము నీడలో మెలిగేవారికి ఓటమి ఉండదు.
F ప్రతిఫలాపేక్ష లేక సహాయ పడువాడే నిజమైన మిత్రుడు.
F ప్రపంచమున అన్నిటికన్నా చంచలమైనది మనస్సు.
F అన్నిటికన్నా నిత్యనూతనంగా ఉండేది ఆశ.
F ధర్మశీలుడు, సంతృప్తిపరుడు ఎన్నడూ ఎవరికి భయపడడు.
F కత్తి యుద్ధము కన్నా-వాగ్వివాదము వల్లనే కష్టనష్టములు ఎక్కువ.
F జ్ఞానికి ఎన్నడూ చింత ఉండదు.
F కార్యసాధకుడికి ఆరంభ శూరత్వము కూడదు.
F ధనసంపదనైనను వీడవచ్చు కాని ఆత్మ గౌరవమును వీడరాదు.
F ఎదుటి వారిని యాచించనంతవరకే కీర్తి స్థిరముగా ఉంటుంది.
F పరోపకార బుద్ధిలేని వాడు భూమికి భారము.
F అహంభావము అగ్నికన్నా ప్రమాదమైనది. వివేకమును సైతం దహించి వేస్తుంది.
F శ్రేయస్సు కోరువాడు కృతజ్ఞున్ని వెనువెంటనే వదిలి వేయాలి.

* * * *

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

సాలగ్రామములు - శక్తులు ఎటువంటివి ?

సాలగ్రామశిల దగ్గరలో రామాయణ, భారత, భాగవతము చదవటం వల్ల మీ పిల్లలతో పాటు వారి పిల్లలకి కూడా డబ్బుతోపాటు కీర్తి లభిస్తుంది. సాలగ్రామ శిలపై శిలాత్యకమైనటువంటి కుంకుమనుగాని, చందనముగాని రోజు పెట్టుకునేవారు ధన్యజీవులు మోక్షమునకు అర్హులు. సాలగ్రామశిల పూజ తర్వాత అదే ప్రదేశంలో భాగవతము చదివితే భక్తి, ముక్తి, శక్తులతో అనుకున్నది సాధించగలుగుతారు. సాలగ్రామ శిలపూజ ఫలితం బద్రినాథ్ దర్శించినంత పుణ్యఫలము.

గతజన్మపాపముల నుంచి విముక్తి... ఈ కలియుగమున భగవంతుడు ఆ శ్రీమహావిష్ణువు మనకిచ్చిన వరం సాలగ్రామము. గృహ సంబంధిత దేవతార్చనలో సాలగ్రామ పూజ చేయుటవల్ల అనేక ఇంటి దోషాలు పోతాయి. తెలిసో తెలియకో చేసిన తప్పులు పోతాయి.

పంచమహా పాతకములు అంటే ఏమిటి ?

1. బంగారం దొంగలించడం, 2. సురాపానం, 3. బ్రహ్మహత్య, 4. గురుపత్నితో సంగమం, 5. ఈ పాపాలు చేసిన వారితో మైత్రి అనేవి పంచమహాపాతకాలు. మరొక విధాననుసరించి 1. బ్రహ్మహత్య, 2.భ్రూణహత్య, 3. బాలహత్య, 4. గోహత్య, 5. స్త్రీ హత్య అనేవి పంచమహాపాతకాలుగా పరిగణింప బడుతున్నాయి.

ప్రసాదం అంటే ఏమిటి ? ప్రసాదాన్ని విక్రయించడం ధర్మమా ?

ప్రసాదం అంటే అనుగ్రహం అని అర్థం.దేవాలయాలలో దేవునికి నివేదించిన భోజ్యపదార్థాలను గూడా భక్తులకిచ్చేటప్పుడు ప్రసాదం అంటారు. సాధారణ పరిస్థితులలో అయితే ప్రసాదాలను విక్రయించడం తగదు. కాని అసాధారణ పరిస్థితులలో ధర్మాధర్మాలు కొంత మార్పుకులోను కాక తప్పదు. వేలు, లక్షల సంఖ్యలో భక్తులు గుడికివచ్చి ప్రసాదం కావాలని అడికూడా తమ బంధుమిత్రులకు పంచడానికి సైతం సరిపడేటట్లు ఎక్కువ పరిమాణంలో కావాలనీ కోరుకునేటప్పుడు, కోట్లు వెచ్చించి ఉచితంగా ప్రసాదం పంచడం సాధ్యం కానిపని. అట్టి పరిస్థితులలో భక్తుల కోరిక మేరకు చేసే ప్రసాద విక్రయం ధర్మమనే భావించాలి.

శ్రాద్ధం పెట్టే ప్రదేశాన్ని ఎలా ఎంచుకోవాలి ?

దక్షిణ దిక్కు పల్లంగా ఉండేలా చూసుకోవాలి. పరిశుభ్రమైన ప్రదేశంలో గోవు పేడతో అలకాలి. పరిసరాల్లో గడ్డి గాదా లేకుండా చూసుకోవాలి. శ్రాద్ధం ఇంట్లో పెడితే ఎనిమిది రెట్లు ఫలితం కనబడుతుంది. అలా కాకుండా పుణ్యక్షేత్రాల్లోనూ, తీర్థాల్లోనూ పెట్టాలనుకుంటే కురుక్షేత్రములోనూ, గయలోనూ, గంగాతీర పరిసర ప్రాంతాల్లోనూ, సరస్వతీతీర్థంలోనూ, ప్రభాస తీర్థమూ, పుష్కరక్షేత్రములు పెట్టవచ్చును. ఇది అధిక ఫలం.

దేవతా మూర్తులనుంచు క్రమము

హిందూమతమునందలి ఆది శంకరాచార్య ప్రవచించిన విధముగా ప్రతిరోజూ ఎల్లవారలూ పంచాయతన సిద్ధాన్త ప్రకారము దేవుని పూజించవలెను. 1. శ్రీమహావిష్ణువు, 2. పరమేశ్వరుడు, 3. సూర్యుడు, 4. మహాగణపతి, 5. మహాశక్తి అను ఐదుగురు దేవతలను పంచాయతనం అందురు. ఇష్టదైవమును బట్టి పంచదైవములను ఉంచవలసిన క్రమము ఏర్పర్చుకొనవలసిన ఉండును.

అర్ఘ్యము

సిద్ధగంధము, పూలు, అక్షింతలు, వీటిని నీటియందు కలిపి ఈ నీటిని శంఖమునందు పోసి పూజా సమయమున దైవమునకు అర్ఘ్యమునిచ్చిన ఎడల సప్తవేలా వలయుత వసుంధరను దానమిచ్చిన ఫలితము కలుగును.

స్నానము

తులసి ఆకులు కలిపిన నీటితో దైవమును స్నానము చేయించిన గొప్ప కీర్తి చేకూరును. అక్షింతలు, పూలు కలిపిన నీటిని శంఖములో పోసి స్నానము చేయించిన పాపములు నశించి పుణ్యము హెచ్చును. గంధము కలిపిన నీటితో మోక్షము, స్నాన సమయమునందు చేగంట మ్రోగించిన కైవల్యము సిద్ధించును. మహాతీర్థం పొడితో అభిషేకం గొప్పది.

దీపస్థానము

పూజామందిరమునకు ఈశాన్య భాగమున దీపమునుంచిన ఎడల శ్రేష్ఠత్వము, అగ్నేయమున, తేజోవృద్ధి, తూర్పు, ఆరోగ్య భాగ్యములు, ఉత్తరము, ధనధాన్య సంపద కలుగును. నాలుగు మూలాల యందు దీపము ఉంచిన యడల సకల సౌభాగ్యములు సర్వసంపదలు పెంపొందును. మూడు వత్తులతో దీపారాధన సకల శుభములకు ఐదు వత్తులతో భోగభాగ్యములు చేకూరును. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం వలన ఐశ్వర్యప్రాప్తి, ఆరోగ్యప్రాప్తి, వస్త్రప్రాప్తి, జ్ఞానప్రాప్తి, సర్వకార్య జయము, పదవీప్రాప్తి కలుగును.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శంభోమహాదేవ

శ్రీశుభకృత్‌నామ సంవత్సర శుభ ముహూర్తాలు 2022-23

చైత్రమాసం

02.04.22 శనివారం, పాడ్యమి — రేవతి, మేషం ఉ.7.48 వసంతనవరాత్రులు కలశ స్థాపన, ఉగాది పూజ, నూతన వ్యాపారం, దస్తం, సమస్త శుభాలు.

06.04.22 బుధవారం, పంచమి — రోహిణి మేషం ఉ.7.31 వసంత పంచమి, వివాహం ఉపనయనం, అక్షరస్వీకారం, గృహారంభం, దస్తం.

10.04.22 ఆదివారం, నవమి — పుష్యమి అభిజిత్‌లగ్నం, మ॥12.30 శ్రీరాములవారి కల్యాణం.

14.04.22 గురువారం, త్రయోదశి — ఉత్తర, ధనుర్లగ్నం, రా.12.01, వివాహం, గృహప్రవేశం, వాస్తుపూజ, ప్రయాణాలు.

16.04.22 శనివారం, పూర్ణిమ — చిత్త, ధనుర్లగ్నం, రా.11.53 వివాహం, గృహప్రవేశం, వాస్తుపూజ, ప్రయాణాలు.

21.04.22 గురువారం, బ॥ పంచమి — మూల, వృషభలగ్నం, ఉ॥7.58 వివాహం, విగ్రహ ప్రతిష్ఠ, దస్తం, అక్షరస్వీకారం, నామకరణం, కేశఖండన, బోరింగ్.

వైశాఖమాసం

04.05.22 బుధవారం కర్తరి ప్రారంభం

29.05.22 వాస్తు సంబంధమైనవి పనికిరావు.

07.05.22 శనివారం, సప్తమి, — పుష్యమి, ధనుర్లగ్నం, రా.10.30 వివాహం, గర్భాదానం, ప్రయాణాలు.

08.05.22 ఆదివారం, సప్తమి — పుష్యమి, మిథునలగ్నం ఉ॥9.45 అన్నప్రాసన, నూతన వ్యాపారం, కేశఖండన, బారసాల, ఉయ్యాల, అక్షరాభ్యాసం.

12.05.22 గురువారం, ఏకాదశి — ఉత్తరా, మిథునలగ్నం, ఉ.9.36 వివాహం, ఉపనయనం, విగ్రహ ప్రతిష్ఠ, వ్యాపారం, అక్షరాభ్యాసం, శుభాలు.

14.05.22 శనివారం, త్రయోదశి — చిత్త, మిథునలగ్నం ఉ.8.56 వివాహం, ఉపనయనం, విగ్రహ ప్రతిష్ఠ, వ్యాపారం, అక్షరాభ్యాసం, శుభాలు.

20.05.22 శుక్రవారం, బ॥ పంచమి — ఉత్తరాషాఢ, ధనుర్లగ్నం రా.9.38 వివాహం, గర్భాదానం, ప్రయాణాలు.

26.05.22 గురువారం, ఏకాదశి — రేవతి, ధనుర్లగ్నం రా.9.13 వివాహం, గర్భాదానం, ప్రయాణాలు.

జ్యేష్ఠమాసం

04.06.22 శనివారం, పంచమి — పుష్యమి, మిథునలగ్నం ఉ.7.58 గృహారంభం, నూతనవ్యాపారం, కేశఖండన, బారసాల, శుభాలు.

06.06.22 సోమవారం, సప్తమి మఖ — ధనుర్లగ్నం రా.8.35 గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

09.06.22 గురువారం, దశమి, హస్త — ధనుర్లగ్నం, రా.8.15 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

22.06.22 బుధవారం, దశమి, రేవతి — మకరలగ్నం, రా.9.10 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

23.06.22 గురువారం, దశమి, — అశ్విని, మకరలగ్నం, రా.8.54 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

ఆషాఢమాసం

01.07.22 శుక్రవారం, విదియ — పుష్యమి, ఉ.8.00 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

04.07.22 సోమవారం, పంచమి — మఖ ఉ.8.15 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయ విక్రయాలు.

09.07.22 శనివారం, దశమి — స్వాతి ఉ.7.55 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

13.07.22 బుధవారం, పూర్ణిమ — పూర్వాషాఢ ఉ.9.35 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు, గురుపూర్ణిమ.

15.07.22 శుక్రవారం, బ॥విదియ — శ్రవణం, ఉ.8.15 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

20.07.22 బుధవారం, సప్తమి — రేవతి, ఉ.7.31 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

24.07.22 ఆదివారం, ఏకాదశి — రోహిణి, ఉ.9.15 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

శ్రావణమాసం

30.07.22 శనివారం, విదియ — మఖ, మీనం, రా.9.40 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.

03.08.22 బుధవారం, షష్ఠి — హస్త, సింహం ఉ.8.10 వివాహం, శంఖుస్థాపన, క్రయ విక్రయాలు.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

04.08.22 గురువారం, సప్తమి — చిత్త, సింహలగ్నం, ఉ.8.06 వివాహం, శంఖుస్థాపన, క్రయవిక్రయాలు.
04.08.22 గురువారం, సప్తమి — స్వాతి, కుంభం రా. 8.26 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.
10.08.22 బుధవారం, చతుర్దశి — ఉత్తరాషాఢ, మీనం, రా.8.50 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.
11.08.22 గురువారం, పూర్ణిమ — శ్రవణం, మీనం, రా.8.46 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.
21.08.22 ఆదివారం, బ॥ దశమి — మృగశిర, మీనం, రా.8.38 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.

భాద్రపద మాసం

29.08.22 సోమవారం, విదియ — ఉత్తర ఉ.9.50 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు.
01.09.22 గురువారం, పంచమి — స్వాతి, ఉ.7.55 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు.
05.09.22 సోమవారం, దశమి — మూలా ఉ.10.40 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు.
08.09.22 గురువారం, త్రయోదశి — శ్రవణం ఉ.10.18 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు.
09.09.22 శుక్రవారం,చతుర్దశి — ధనిష్ఠ ఉ.10.15 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు.
10.09.22 శనివారం, పూర్ణిమ — శతభిషం ఉ.7.40 నుండి 8.10 వరకు శుక్రవారం, చతుర్దశి, ధనిష్ఠ.

తుదపరి మహాలయ పక్షాలు

16.09.22 శుక్రవారం నుండి 01.12.2022 గురువారం, శుక్రమౌఢ్యమి ఉన్నది.
లగ్నములు వివాహ శుభకార్యములు ఉండవు.
భాద్రపదం, ఆశ్వయుజం, కార్తీకం, మార్గశిర శుద్ధ అష్టమి వరకు శుక్రమౌఢ్యమి.

ఆశ్వియుజ మాసం

26.09.22 సోమవారం, పాడ్యమి — హస్త, ఉ.9.10 దేవినవరాత్రులు, కలశస్థాపన.
28.09.22 బుధవారం, తదియ — స్వాతి, ఉ.8.50 అన్నప్రాసన, బారసాల, నామకరణం, కేశఖండన, శుభకార్యాలు.
30.09.22 శుక్రవారం, పంచమి — అనూరాధ, ఉ.9.40 శుక్రవారం, చతుర్దశి, ధనిష్ఠ.
02.10.22 ఆదివారం, సప్తమి, — మూలా ఉ.8.42 శుక్రవారం, చతుర్దశి, ధనిష్ఠ.
03.10.22 సోమవారం, (అష్టమి దుర్గా) — పూర్వాషాఢ, ఉ.9.00 నుండి 10.30 దేవిపూజలు.
05.10.22 బుధవారం, విజయదశమి — శ్రవణా మ॥12.41 ని॥లకు విజయ ముహూర్తము, శమిపూజ, కలశ ఉద్వాసన.
06.10.22 గురువారం, దశమి — మఖ సా॥3.40 ని॥లకు శుభకార్యాలు
23.10.22 ఆదివారం, త్రయోదశి — ఉత్తర, ఉ.8.15 ని॥ శుభసమయం.

కార్తీకమాసం

26.10.22 బుధవారం, పాడ్యమి — స్వాతి, ఉ. 9.40 ని॥లకు అన్నప్రాసన, వ్యవసాయం, సమస్త కార్యాలు.
28.10.22 శుక్రవారం, తదియ — అనూరాధ ఉ.9.52 ని॥లకు అన్నప్రాసన, వ్యవసాయం, సమస్త కార్యాలు.
29.10.22 శనివారం, చవితి — జ్యేష్ఠ ఉ.7.40 ని॥లకు నాగులచవితి, పుట్టపూజ.
03.11.22 గురువారం, దశమి — శతభిషం, ఉ.9.50 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
10.11.22 గురువారం, బ॥ విదియ — రోహిణి ఉ.8.15 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
19.11.22 శనివారం, దశమి — ఉత్తరా ఉ.10.45 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
20.11.22 ఆదివారం, ఏకాదశి — హస్త, ఉ.11.05 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.

మార్గశిరమాసం

24.11.22 గురువారం, పాడ్యమి — అనూరాధ ఉ.8.20 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
26.11.22 శనివారం తదియ — మూలా ఉ.8.40 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
28.11.22 సోమవారం, పంచమి — ఉత్తరాషాఢ, ఉ.9.50 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
30.11.22 బుధవారం, సప్తమి — శతభిషం ఉ.8.35 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు.
01.12.22 గురువారం, అష్టమి — శతభిషం మూఢమి పూరి (శుక్రమౌఢ్యమి త్యాగం)
03.12.22 శనివారం ఏకాదశి — రేవతి, కన్యాలగ్నం రాత్రి 1.55 ని॥లకు గృహప్రవేశం.
07.12.22 బుధవారం పూర్ణిమ — రోహిణి, కన్యాలగ్నం, రాత్రి 1.40 ని॥లకు గృహప్రవేశం.
08.12.22 గురువారం పూర్ణిమ — రోహిణి, ధనుర్లగ్నం ఉ॥ 8.30 ని॥లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, అన్నప్రాసన.
08.12.22 గురువారం, బ॥ పాడ్యమి — మృగశిర, కన్యాలగ్నం, రా.1.28 ని॥లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, అన్నప్రాసన.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

11.12.22 ఆదివారం, తదియ — పునర్వసు మీనలగ్నం మ॥12.40 ని॥లకు గృహప్రవేశం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం.

15.12.22 గురువారం, సప్తమి, — పుబ్బ, ధనుర్లగ్నం ఉ॥ 8.16 ని॥లకు క్రయవిక్రయాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం.

17.12.22 శనివారం, దశమి — హస్త, కన్యాలగ్నం రా॥ 12.46 ని॥లకు గృహప్రవేశం, వివాహం.

18.12.22 ఆదివారం, ఏకాదశి — చిత్త, సింహలగ్నం రా॥ 11.26 ని॥లకు గృహప్రవేశం, గర్భాదానం, వివాహం.

పుష్యమాసం

25.12.22 ఆదివారం, విదియ — ఉత్తరాషాఢ, మీనలగ్నం ఉ॥ 11.47 ని॥లకు క్రయవిక్రయ, వ్యాపారాదులు.

29.12.22 గురువారం, సప్తమి — పూర్వాభాద్ర నక్షత్రం, మీనలగ్నం ఉ॥ 11.21 ని॥లకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులు.

01.01.23 ఆదివారం, దశమి — అశ్విని, కుంభలగ్నం ఉ॥10.05 ని॥లకు వ్యాపార క్రయ విక్రయాలు.

04.01.23 బుధవారం, త్రయోదశి — రోహిణి, కుంభలగ్నం ఉ॥ 10.16 ని॥లకు క్రయవిక్రయాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన.

14.01.23 శనివారం, సప్తమి, — హస్త, మీనలగ్నం ఉ॥ 10.46 ని॥లకు క్రయవిక్రయ, వ్యాపారాదుల, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, విద్యారంభం.

మాఘమాసం

25.01.23 బుధవారం, పంచమి — ఉత్తరాభాద్ర నక్షత్రం, కన్యాలగ్నం, రా॥ 10.35 ని॥లకు వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ధనుర్లగ్నం తె॥ 5.24 ని॥లకు గృహప్రవేశం.

26.01.23 గురువారం, పంచమి — ఉత్తరాభాద్ర, మీనలగ్నం ఉ॥ 9.32 ని॥లకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వ్యాపారం, క్రయవిక్రయాలు, ఉపనయనం, వివాహం, గృహారంభం, గృహప్రవేశం. మిథునలగ్నం సా॥ 4.18 ని॥లకు వ్యాపారం, క్రయవిక్రయాలు.

27.01.23 శుక్రవారం, సప్తమి — రేవతి, మిథునలగ్నం సా॥ 4.32 ని॥లకు వ్యాపారం, క్రయవిక్రయాలు, అక్షరాభ్యాసం, వివాహం, శంఖుస్థాపన, గృహారంభం, గృహప్రవేశం, ధనుర్లగ్నం తె॥ 5.18 ని॥లకు

28.01.23 శనివారం, సప్తమి — అశ్విని, మీనలగ్నం, ఉ॥ 8.50 ని॥లకు ఉపనయనం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వివాహం, శంఖుస్థాపన.

01.02.23 బుధవారం, ఏకాదశి — మృగశిర, మీనలగ్నం ఉ॥ 9.05 ని॥లకు గృహారంభం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, వివాహం, గృహప్రవేశం.

03.02.23 శుక్రవారం, త్రయోదశి — పునర్వసు, మీనలగ్నం ఉ॥9.26 ని॥లకు గృహప్రవేశం, గృహారంభం.

05.02.23 ఆదివారం, పౌర్ణమి — పుష్యమి, మీనలగ్నం ఉ॥ 9.26 ని॥లకు వ్యాపారాదులు, క్రయవిక్రయాదులు, ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, మంత్రోపదేశం.

10.02.23 శుక్రవారం, పంచమి — హస్త, మిథునలగ్నం సా॥ 3.22 ని॥లకు పెళ్ళిచూపులు, నిశ్చితార్థం, గృహప్రవేశం.

15.02.23 బుధవారం, దశమి — మూలా, కన్యాలగ్నం రా॥ 8.06 ని॥లకు గృహప్రవేశం, వివాహం, గర్భాదానం.

ఫాల్గుణమాసం

24.02.23 శుక్రవారం, పంచమి — అశ్విని, మీనలగ్నం ఉ॥ 7.26 ని॥కు వ్యాపారాదులు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, వివాహం, శంఖుస్థాపన, గృహప్రవేశం. కన్యాలగ్నం రా॥ 8.32 ని॥లకు గృహప్రవేశం, వివాహం, గర్భాదానం. ధనుర్లగ్నం తె॥ 3.22 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

01.03.23 బుధవారం, దశమి — మృగశిర, మీనలగ్నం ఉ॥ 7.46 ని॥లకు వివాహం, గృహప్రవేశం, గృహారంభం.

11.03.23 శనివారం, పంచమి — స్వాతి, ధనుర్లగ్నం రా॥ 2.25 ని॥లకు వివాహం, గృహప్రవేశం. మకరలగ్నం తె॥ 3.23 ని॥లకు గృహప్రవేశం, గృహారంభం, వివాహం.

* * * * *

వివాహాది శుభకార్యాలలో సుగంధసిద్ధగంధాక్షితలను ఉపయోగించండి.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ శుభకృత్ నామ సంవత్సర పండుగలు

ఏప్రిల్ - 2022

02 శ్రీ శుభకృత్‌నామ సం॥ర ఉగాది
05 బాబు జగ్జీవన్ రావు జయంతి
10 శ్రీరామనవమి
12 మత్రయ ఏకాదశి
13 ప్రణీత నది పుష్కరాలు ప్రారంభం
14 అంబేద్కర్ జయంతి అశ్వినికార్తె
16 ఒంటిమిట్ట కోదండరామస్వామివారి కళ్యాణం
17 ఈస్టర్ సండే
26 వరూధిని ఏకాదశి
28 వరాహ జయంతి
29 మాసశివరాత్రి

మే - 2022

01 కార్మిక దినోత్సవం
03 పరశురామ జయంతి, రంజాన్
04 డొల్లుకర్తరి ప్రారంభం
06 శంకరజయంతి
08 భానుసప్తమి
11 కృత్తిక కార్తె, నిజకర్తరి ప్రారంభం
12 మత్రయ ఏకాదశి కళ్యాణం
14 నృసింహ జయంతి
16 బుద్ధ పూర్ణిమ
19 సంకష్టహర చతుర్థి
22 భానుసప్తమి
25 హనుమజ్జయంతి,
25 అపర ఏకాదశి
25 రోహిణి కార్తె
26 మత్రయ ఏకాదశి
28 మాసశివరాత్రి

జూన్ - 2022

02 తెలంగాణ అవతరణ దినోత్సవం
08 మృగశిర కార్తె
09 దశహర వ్రతం
10 నిర్జల ఏకాదశి
మత్రయ ఏకాదశి
11 కూర్మ జయంతి
14 ఏరువాక పూర్ణిమ
22 ఆరుద్ర కార్తె
24 మత్రయ ఏకాదశి
27 మాసశివరాత్రి
28 వటసావిత్రి వ్రతం

జూలై - 2022

01 పూరీజగన్నాథ రథోత్సవం
04 స్కంద పంచమి
05 కుమార షష్ఠి
06 పునర్వసు కార్తె
10 తొలి ఏకాదశి, బక్రిద్
13 వ్యాసపౌర్ణమి (గురు)
17 సికింద్రాబాద్ మహాకాళి జాతర
17 దక్షిణాయన పుణ్యకాలం
20 పుష్యమి కార్తె
24 మత్రయ ఏకాదశి
26 మాసశివరాత్రి
29 శ్రావణమాసం ప్రారంభం

ఆగష్టు - 2022

01 నాగుల చవితి (నాగ చతుర్థి)
05 వరలక్ష్మీ వ్రతం
08 పుత్రద ఏకాదశి
09 మొహరం
10 వరాహ జయంతి
12 రాఖి పౌర్ణిమ
15 స్వాతంత్ర్య దినోత్సవం
17 మఖ కార్తె
19 శ్రీకృష్ణాష్టమి
22 అజ ఏకాదశి
25 మాసశివరాత్రి
27 పోలాల అమావాస్య
30 బలరామ జయంతి
31 వినాయక చవితి,
31 పుబ్బ కార్తె

సెప్టెంబరు - 2022

02 సూర్య జయంతి
06 పరివర్తన ఏకాదశి
09 అనంత పద్మనాభ వ్రతం
10 మహాలయపక్షాలు ప్రారంభం
12 ఉండ్రాళ్ళతద్దె
13 ఉత్తర కార్తె
17 శుక్రమౌఢ్యమి ప్రారంభం
21 మత్రయ ఏకాదశి
24 మాసశివరాత్రి
25 మహాలయ అమావాస్య
26 దేవీనవరాత్రులు ప్రారంభం
27 హస్త కార్తె

అక్టోబరు - 2022

02 భానుసప్తమి
మూలా (సరస్వతి), గాంధి జయంతి
03 దుర్గాష్టమి
04 మహార్నవమి, బతుకమ్మ పండగ
05 విజయదశమి
06 మత్రయ ఏకాదశి
08 మిలాద్-ఉన్-నబి
11 చిత్త కార్తె
12 అట్లతద్ది
13 సంకటహర చతుర్థి
16 మార్కండేయ జయంతి
21 రమా ఏకాదశి
22 శనిత్రయోదశి
23 మాసశివరాత్రి
24 దీపావళి
25 సూర్యగ్రహణం
26 కార్తీకం ప్రారంభం
27 భగినీహస్త భోజనం
28 నాగులచవితి

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నవంబరు - 2022

03 యజ్ఞవల్క్య జయంతి
04 మత్రత్రయ ఏకాదశి
05 చిల్కు ద్వాదశి
06 విశాఖ కార్తె
07 జ్వాలా తోరణం
07 కార్తీక పౌర్ణమి
08 చంద్రగ్రహణం, గురునానక్ జయంతి
20 మత్రత్రయ ఏకాదశి
20 అనురాధ కార్తె
22 మాసశివరాత్రి
22 కృష్ణాంగారక చతుర్దశి
29 సుబ్రహ్మణ్య షష్ఠి
30 కాలభైరవాష్టమి

డిసెంబరు - 2022

01 శుక్రమౌఢ్యమి త్యాగం
03 మత్రత్రయ ఏకాదశి, జ్యేష్ఠ కార్తె
04 గీతాజయంతి
05 హనుమత్ వ్రతం
07 దత్త జయంతి
09 పరశురామ జయంతి
11 సంకటహర చతుర్థి
16 ధనుర్మాస ప్రారంభం
16 మూల కార్తె, కాలభైరవాష్టమి
04 మత్రత్రయ ఏకాదశి
22 మాసశివరాత్రి
25 క్రిస్‌మస్
29 పూర్వాషాఢ కార్తె

జనవరి - 2023

01 ఆంగ్ల సంవత్సరాది
02 ముక్కోటి ఏకాదశి
14 భోగి,
15 మకర సంక్రాంతి
16 కనుమ
18 మత్రత్రయ ఏకాదశి
20 మాసశివరాత్రి
26 శ్రీ పంచమి, వసంతపంచమి
28 రథసప్తమి

ఫిబ్రవరి - 2023

01 భీష్మ ఏకాదశి
05 మాఘపూర్ణిమ
09 సంకటహర చతుర్థి
16 సర్వైకాదశి
18 మహాశివరాత్రి

మార్చి - 2023

04 శనిత్రయోదశి
07 హోళి
10 సంకటహర చతుర్థి
20 మాసశివరాత్రి
22 శ్రీ శోభకృత్‌నామ సంవత్సర ఉగాది



ప్రయాణమునకు ఆనందాది యోగములు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగః	రో।లు	యోగము
అశ్వి	మృగ	ఆశ్లేష	హస్త	అనూ	ఉ.షా	శత	ఆనందః	15	కార్యసిద్ధి
భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	కాలదండ	27	కార్యసిద్ధి
కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	ధూమ్రః	8	ధననష్టం
రోహి	పుష్య	ఉత్తర	విశా	పూ.షా	ధని	రేవతి	ధాత్రీ	4	కార్యసిద్ధి
మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి	సౌమ్యః	30	సర్వసౌఖ్యం
ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ధ్వాంక్ష	5	కార్యహాని
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	ధ్వజ	10	కార్యసిద్ధి
పుష్య	ఉత్తర	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	శ్రీవత్స	3	లాభం
ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్వి	మృగ	వజ్రః	2	కార్యహాని
మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	ముద్గర	1	కలహం
పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	ఛత్ర	3	స్త్రీ లాభం
ఉత్తర	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్రమ్	5	మిత్రలాభం
హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	మానస	2	కార్యలాభం
చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	పద్మః	1	ఐశ్వర్యప్రదం
స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	లంబః	3	కష్టం నష్టం
విశాఖ	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్తర	ఉత్పాత	4	ద్రవ్యనాశం
అనూ	ఉ.షా.	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	మృత్యుః	10	సర్పదర్శనం
జ్యేష్ఠ	అభి	పూ.భా.	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	కాల	5	అవమానం
మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	సిద్ధః	7	కార్యసిద్ధి
పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్తర	విశా	శుద్ధి	6	పనియగును
ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	అమృతమ్	2	కార్యసిద్ధి
అభి	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	ముసల	8	దుఃఖం
శ్రవ	ఉ.భా.	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	గదా	40	చెరుపు
ధని	రేవ	రోహి	పుష్య	ఉత్తర	విశా	పూ.షా	మాతంగః	2	అశ్వ లాభం
శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	రాక్షసః	9	మిత్రకలహం
పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	చరః	8	దుర్వార్తలు
ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	స్థిర	3	మిశ్రమలాభం
రేవ	రోహి	పుష్య	ఉత్తర	విశా	పూ.షా	ధని	వర్ధమానః	10	శివదర్శనం

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

అమంగళమైన చేష్టలు

- F బొట్టులేకుండా ఉండటం (అధికారం ఆచారం కలిగినవాళ్ళు)
- F కాటుక పెట్టుకోకపోవడం (అధికారం, ఆచారం కలిగినవాళ్ళు)
- F గడపలపై కూర్చోవటం.
- F జుట్టు ముడి వేసుకుని పత్తనాలు.
- F నాలుకతో తడిచేసి బొట్టు పెట్టుకోవడం.
- F ఎడమ చేతితో పిల్లలను కొట్టటము (కుడి చేత్తో కొడితే శుభమని అర్థం కాదు).
- F స్నానం చేసి విడిచిన బట్టలు కట్టుకోవటము (ఉతికిన బట్టలు ఉండి కూడా).
- F రాత్రిపూట ఇళ్ళు చిమ్మటం, అన్నం ఎత్తి పడవేయటము.
- F కూర్చున్న కుర్చీల క్రింద, పీటలక్రింద నీళ్ళు చిమ్మటం (పోయటం)
- F కాళ్ళు దాటుకుంటూ వెళ్ళటం (నడవటం).
- F రోళ్ళు, రోకలిబండ, పాత్రలు కడగకుండా ఉంచటం.
- F చీకట్లో భోజనం చేయటం, కాళ్ళు కడుక్కోకుండా భోజనం చేయటం.
- F భోజనం చేసి స్నానం చేయటం, సహపంక్తి భోజనాలలో మధ్యలో లేచిపోవటం.
- F భోజనం వడ్డించిన తర్వాత ఆలస్యంగా – భోజనానికి రావడం (అన్నం మనిషి కొరకు ఎదురు చూడకూడదు)
- F అన్నం తింటూ చేతులు నాక్కోవటం.
- F బుసలు కొడుతూ కాఫీ, టీ వంటివి త్రాగటం.
- F అదేపనిగా కాళ్ళు ఊపడం.
- F ఒళ్ళో కంచం పెట్టుకుని భోజనం చేయటం.
- F అన్నం చిన్నముద్దలుగా చేసి గాలిలో ఎగరవేస్తూ నోటితో లాఘవంగా పట్టుకొని తినడం.
- F మంగళ సూత్రములతో నారింజ, బత్తాయి వంటి పండ్లను కోయుట. (మంగళ సూత్ర లోహము నిత్య ఉపయోగార్థమైన వస్తువు కాదు. పవిత్రతకు మాంగల్యానికి చిహ్నము).
- F మంచము మీద కూర్చుని భోజనం చేయటము.
- F దీపారాధనకు ఒక్కటే వత్తి వెలిగించటము, దీపాన్ని నోటితో ఊది ఆర్పివేయటం.
- F అదేపనిగా ఉమ్మి వేయటం, పళ్ళు కుట్టుకోవడం, చెవులలో పుల్లలు పెట్టి కెలకటం, గోళ్ళు కొరకటం, కనుబొమ్మలు కత్తిరించుకొనుట (రంగస్థల కళాకారులు కానివారు).
- F రొమ్ము మీద వెంట్రుకలు కత్తిరించుకొనుట (రంగస్థల కళాకారులు కానివారు). మిట్టమధ్యాహ్నం స్నానం చేయుట.

పై లక్షణాలు రాహుగ్రహ ప్రభావము వల్ల సంప్రాప్తిస్తాయి. ఇవన్నీ అమంగళము, అశుభములు అయిన పద్ధతులు. జాతకరీత్యా రాహువు స్థిత బాగుగా లేనప్పుడు ఇలాంటివి చేయటం జరుగుతుంది. ఇలాంటి పనులు దరిద్రానికి హేతువని గుర్తించాలి. రోగం వచ్చినప్పుడు మంచం మీద కూర్చొని భోజనం చేయటం. వృత్తిరీత్యా రంగస్థల కళాకారుల కనుబొమ్మలు, రొమ్ముల మీద వెంట్రుకలు కత్తిరించుకోవటం, గుడ్డలు వేరువి లేక స్నానాంతరము విడిచిన వస్త్రములు తిరిగి ధరించటము, ఇలాంటివి గత్యంతరము లేనివి. ఆపద్ధర్మము. వీటితో ఏ సంబంధము లేకుండా చేసే పనులు మాత్రము లక్ష్మీప్రదమైనవి కావు.

గ్రహణాలు – గమనికలు సూచనలు

- F జన్మ నక్షత్రమందు గ్రహణము పట్టిన చూడరాదు. స్వరాశి యందు కాని, స్వనక్షత్రమందు గాని గ్రహణం పట్టిన యెడల 27 రోజుల లోపు గ్రహణ శాంతి చేయించవలెను.
- F చంద్ర, రవి దశలు జరుగుచున్న సమయంలో గ్రహణం సంభవించిన జాతకుడు తప్పక శాంతి చేయించవలెను. లేని యెడల యోగభంగము, అరిష్టము.
- F కర్కాటక లగ్నము వారు చంద్రగ్రహణం చూడరాదు.
- F సింహలగ్నం వారు సూర్యగ్రహణం చూడరాదు. ఆ రోజు ఉపవాసం చేయవలెను.
- F గ్రహణ సమయాన ఉపదేశమంత్రం, పున:శ్చరణ చేయనిచో తిరిగి ఉపదేశం పొందవలెను. మత విద్వేషాలు, అధికారంలోని వారికి సంకటము.
- F గ్రహణ సమయంలో ఆహారం తీసుకొనరాదు. ధూమపానం, మద్యపానం, శృంగారం నిషేధములు. గర్భిణీ స్త్రీలు వెలుతురు లేని చోట స్థిరంగా పరుండి విశ్రాంతి తీసుకొని గర్భస్థ శిశువులను రక్షించెదను గాక.
- F జ్యేష్ఠ కుమారుని జన్మ నక్షత్రము లేదా రాశియందు గ్రహణము పట్టిన తల్లిదండ్రులు చూడరాదు. ఇది ప్రబల అరిష్టము, అమంగళము.
- F గ్రహణానంతరం రాహు-కేతు దశలు నడుస్తున్న ముగ్గురు లేక నలుగురు ఒకే వాహనంలో ప్రయాణించరాదు.
- F గ్రహణం సంభవించిన నక్షత్రానికి – రవి లేక చంద్రునకు హోమ పూర్వకశాంతి సర్పసూక్త సహిత మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకము చేయించాలి.

కుజదోషం కొందరిపాలిట సమాధి. మరికొందరికి స్వయం ఉపాధి. అవమానంస పక్షపాత ధోరనిని కొన్నాళ్ళు సహించడం విజ్ఞుల లక్షణం. ఎల్లకాలం భరించడం అసమర్థత, దుష్టులను ప్రోత్సహించడం అవుతుంది.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కేతుగ్రహ లక్షణ జాతకులు
ప్రేమవివాహాది - విషయ ప్రస్తావన

వీరిది ప్రేమించే మనస్తత్వము. తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని సాధారణంగా అందరూ ఆశపడినట్లే వీరు కూడా అనుకుంటారు. కేతుగ్రహ లక్షణ జాతకుడు ప్రేమిస్తాడు. కాని ఆ అమ్మాయి ఇతడిని ప్రేమించదు. ఆ విషయం తెలిసినా వీరు మాత్రం అంగీకరించరు. ఆ అమ్మాయి నుండి ఎదురయ్యే ప్రతి ఛీత్కారం వీరికి ప్రేమ కలాపాలుగానే అనిపిస్తుంది. నిన్ను నేను పెళ్ళి చేసుకోను. నా దృష్టిలో నువ్వు మనిషివే గాదు అని తెగేసి చెప్పినా వీళ్ళు వినిపించుకోకుండా వెంటబడతారు. వేచి వుంటారు, ప్రాధేయపడతారు. తెలిసిన వారందరితో రికమెండేషన్ చేయిస్తారు, పెళ్ళికోసం . ఆ పెళ్ళి జరగదు. అమ్మాయి వేరే వివాహం చేసుకొని పిల్లాపాపలతో కాలక్షేపం చేస్తూ సంవత్సరాలు దశాబ్దాలు గడిచినా, ఆ అమ్మాయి (అమ్మ) మీద వీరికి ప్రేమ చావదు. వేరే పెళ్ళి చేసుకోదు. అనారోగ్యం, ఉద్యోగం, చదువు, ధనం సమూలంగా నాశనమై బూడిదైన సరే ఏదో మూల కూర్చోని ఆ అమ్మాయి గురించి ఆలోచిస్తూ జీవితం వెళ్ళదీస్తుంటారు. ఇది ప్రబలమైన షండయోగము. కేతుగ్రహ నియంత్రణా అధికారం జాతకంలో ఏ మేరకు ఉంటే ఆ మేరకు దుష్ఫలితాలు ఈ 'వన్‌సైడ్ లవ్' వల్ల కలుగుతాయి. జీవితంలో అనేక కష్టాలకు అంకూరార్పణ ఇక్కడే జరుగుతుంది.

సాధారణ లక్షణాలు

1. కేతుగ్రహ లక్షణ జాతకుడు ప్రేమించిన స్త్రీకి కొద్దికాలంలోనే (ఇతని ప్రేమకి విఘ్నం జరగాలి కనుక) వేరొకళ్ళతో వివాహం నిశ్చయమవుతుంది.
2. తాను ప్రేమించిన స్త్రీలలో ఏ ఒక్కరినీ వీరు వివాహం చేసుకోలేరు.
3. పెళ్ళి అనుకోకుండా జరిగి సంసార జీవితంలో పడతారు.
4. పెళ్ళికి, ఆటంకాలు, చావులు, తగాదాలు పెళ్ళిపీటల మీద ఆగిపోవడం, పరువు పోవడం.
5. అన్యోన్య దాంపత్యము, భార్య మాట వింటారు. భార్యదే పైచేయి.
6. భార్యపై వీరి కోపము, నిరాహారదీక్ష వరకే పరిమితం.
7. భార్యపట్ల అమిత గౌరవం, శ్రద్ధ, విధేయత వీరి లక్షణాలు.
8. వీరికి ఫోటోల పట్ల ఆసక్తి, అధికం, భార్యతో రకరకాల ఫోజులలో ఫోటోలు దిగి, వచ్చిన వాళ్ళందరికీ ఫోటో ఆల్బమ్స్ చూపిస్తుంటారు.
9. వివాహ దినాన్ని పరమపవిత్ర దినంగా భావించి ప్రచారం చేసుకుంటారు.
10. వంటలు చేయటంలో భార్యకు సహకరించుట, బయట జరిగిన విషయాలు అన్నియు భార్యకు తెలియజేయుట.
11. సతీసమేతంగా బయటకు రావడానికి సంకోచిస్తారు. ఓ విధమైన ఆత్మన్యూనతా భావం వీరికి వుంటుంది.
12. దేవుని ఫోటో మాదిరిగా, భార్య ఫోటో పర్సులో పెట్టుకొని ఆరాధించడం.
13. తాను ఆశించిన స్థాయిలో తన భార్య అందంగా లేదని, వీరి అంతరంగిక మదన సాధారణంగా కళత్రవియోగం, అనారోగ్యం బలవంతపు బ్రహ్మచర్యము, వీరికి సంప్రాప్తించును. శుక్ర బలమును సప్తమాధిపతి బలమును కేతువు బలముతో బేరీజు వేసి, శుక్ర కేతువుల స్థితి ననుసరించి శని ద్రుక్‌బలమును, పరిశీలించి ప్రేమ సాఫల్యము, కళత్ర వియోగాది ముఖ్య విషయముల నిర్ణయము చేయవలెను. ఇట్టి కేతుగ్రహ జాతకుల పరస్త్రీ వ్యామోహము, గోప్యముగా వుండును. అత్యంత సన్నిహితులకు సైతం తెలియకుండా జాగ్రత్తపడతారు.

మహా దేవుడు-వివిధ ద్రవ్యములతో అభిషేక ఫలములు

ఆవుపాలతో	సర్వసౌఖ్యములు
ఆవు పెరుగు	ఆరోగ్య, బల,యశస్సులు
ఆవు నెయ్యి	ఐశ్వర్యవృద్ధి
మెత్తని పంచదార	దు:ఖనాశనము
తేనె	తేజోవృద్ధి
చెరకు రసము	ధనవృద్ధి
కొబ్బరి నీళ్ళు	సర్వసంపద వృద్ధి
భస్మ జలము	మహాపాపహరము
సుగంధోదకము	పుత్రలాభము
పుష్పోదకము	భూలాభము
బిల్వజలము	భోగభాగ్యములు
దూర్వోదకము	నష్టద్రవ్యప్రాప్తి
నువ్వుల నూనె	అపమృత్యుహరము
రుద్రాక్షోదకము	మహదైశ్వర్యము
సువర్ణజలము	దరిద్రనాశనము
అన్నము	రాజ్యప్రాప్తి, ఆయుర్వృద్ధి, సుఖజీవనము.
ద్రాక్షపండ్లరసము	కార్యజయము
నేరేడు పండ్లరసము	వైరాగ్యము
కస్తూరి జలము	చక్రవర్తిత్వము
నవరత్న జలము	ధాన్యగృహ,గోప్రాప్తి
మామిడి పండ్ల రసము	దీర్ఘవ్యాధి నాశనము
పసుపునీళ్ళు	సౌభాగ్యమంగళప్రదము

విశిష్ట ద్రవ్యములతో మహాదేవుని మీద మనస్సుపెట్టి అభిషేకించిన యెడల పైన చెప్పిన ఫలితములు తప్పక కలుగును. కాన ఎవరికి వారు వారి శక్త్యానుసారముగా పై ద్రవ్యములతో శివాలయంలో శివలింగాన్ని అభిషేకించి పై ఫలితములు పొందెదరుగాక.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

అంగారక - అనుగ్రహం

అంగారక గ్రహ అనుగ్రహం మానవ జీవితం మీద తిరుగులేని ముద్ర వేస్తుంది. ప్రతి మనిషి జీవితంలో సొంత ఇల్లు కనీస అవసరంగా మారింది. ఆ ఇల్లు కట్టుకోవడానికి కావలిసింది భూమి. భూమికి కారకుడు కుజుడు. భ సంపదల వల్ల అఖండ ఐశ్వర్యం లభించడానికి కుజుడే కారకుడు. వివాదంలో ఉన్న భూమిని లక్షల్లో కొని తదుపరి కోట్లలో లాభం పొందడానికి కారకుడు కుజుడే. అనేక పట్టణాలలో భూములు కొనుగోలు చేసి ఇళ్ళు కట్టించి అమ్మే వ్యాపారంలో కోటానుకోట్లు గడించడానికి కుజగ్రహ అనుగ్రహమే కారణం. నామమాత్రపు అద్దెకు 99 సంవత్సరాలు లీజుకు తీసుకుని అఖండమైన ధన సంపాదన పొందడానికి కుజుడే కారకుడు. ప్రభుత్వపరంగా నామమాత్రపు ధరలకు లేక ఉచితంగా విలువైన స్థలాన్ని పొందడం కూడా కుజగ్రహ అనుగ్రహమే. భూమి కొనుగోలుకు నామమత్రపు అడ్వాన్సు ఇచ్చి మారు బేరానికి అధిక రేట్లలో అమ్ముకొని ధనం సంపాదించడం శ్రమలేని పని. దీనికి కుజుడే కారకుడు. తనవి కాని భూమును ఆక్రమించి దొంగ దస్తావేజులు సృష్టించి సామూహికంగా అమ్మకాలు చేసి లాభం పొందడానికి అంగారకుడే కారుకుడు. కుజగ్రహ జాతకులు బంగారాన్ని అయినా వదులుకుంటారు గాని గజం స్థలాన్ని మాత్రం వదులుకోరు. దీర్ఘకాలికంగా కోర్టులలో నలిగిన అఖండ భూమి సంపద తీర్పుల ద్వారా స్వంతం కావడం అంఘారక గ్రహ అనుగ్రహమే. లిటిగేషన్‌లో ఉన్న భూమిని ఇతరులను నమ్మించి అమ్మడం కూడా కుజగ్రహ జాతకులకే చెల్లుతుంది.

. ఈ గ్రహ అనుగ్రహం వల్ల రాత్రికి రాత్రి జీవన రేఖ మారిన వాళ్ళు కోకొల్లలు. సంతకం చేయడం కూడా రాని వీళ్ళ దగ్గర మేధావులు, విద్యావంతులు చేతులు కట్టుకొని, జీతం కోసం పనిచేస్తారు. వేలాది ఎకరాలు బినామీ పేర్లమీద స్వంతం చేసుకోవడం కుజగ్రహ జాతకుల లక్షణం. తాను అనుకున్న భూమిని సాధించడానికి సామదాన భేదదండోపాయాలను ఉపయోగిస్తారు. అవసరమాతే ప్రాణాలు తీయడానికి ఎంతమాత్రం వెనుకాడరు. ఒకసారి వీళ్ళ సంపాదన భూముల ద్వారా మొదలైతే ఆపడం ఎ్వరి తరం కాదు. స్వయం కృతాపరాధాలు, అత్యాశ వల్లనే వీరు దెబ్బతింటారు. వ్యాపారం నిజాయితీగా చేసే వాళ్ళ సంఖ్య తక్కువ. 'కుజగ్రహం గురువుతో కలిసి లేక గురుగ్రహ నియంత్రణలో ఉంటే నీతిగా - నిజాయితీగా స్థిరంగా భూమి వ్యాపారాలు చేస్తారు.' లేని పక్షంలో నాసిరకం కట్టడాలు కట్టడం, ఎక్కువ ధరకు అమ్మడం చేస్తారు. చెప్పేదానికి, కట్టేదానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. కంట్రాక్టు పనులలో కూడా నిజాయితీ ఉండదు. కూలిపోయే కట్టడాలు కట్టడంలో ప్రథమస్థానంలో ఉంటారు కుజగ్రహ జతాకులు. పనులు చూడడానికి, కాగితాల మీద పనులు బాగుంటాయి.

వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. అందువల్ల ఎంతమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టపోయినా వీళ్ళు పట్టించుకోరు. ఆంధ్రప్రదేశ్‌లో అంతగా పేరు లేని ఓ గ్రామంలో ఓ యువకుడు (సాంబశివరావు) జీవనం సాగక, వ్యవసాయంలో నష్టం వచ్చి పట్టణం చేరాడు. రోడ్డు పక్కన ఓ చిన్న కాకా హోటల్ నడుపుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. తిండి గడవడం కష్టంగా ఉంది. ప్రొద్దుటి నుంచీ సాయంత్రం వరకు హోటల్ చాకిరీ తర్వాత సరుకులు తెచ్చుకోవడం, రాత్రి పొద్దుబోయి పడుకొని తెల్లవారు జామున లేచి పిండి రుబ్బుకోవడం, ఉదయానికే అన్నీ సిద్ధం చేసుకులని వ్యాపారం ప్రారంభించడం ఇలా పడుతూ లేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సాంబశివుడు జాతకంలో కుజుడు ఉచ్ఛస్థితిలో గురుగ్రహ దృష్టి కలిగి ఉన్నాడు. సాంబశివరావుకి ఊళ్ళో పనికిరాని భూమి ఓ పదిహేను ఎకరాలు ఉంది. దానిని కవులుకు తీసుకునే నాధుడు కూడా లేక వదిలేసి పట్టణం వచ్చాడు. ఒకరోజు రాత్రికి రాత్రి ఆ పొలాలకు అదృష్టం పట్టింది. వాళ్ళ వూరు కార్పోరేషన్‌లో కలిసింది. అక్కడ స్థానిక పరిస్థితుల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు అందుకుంది.

ఎకరం 2 కోట్ల రూపాయలకు బ్రతిమిలాడి, పోటీపడి కొన్నారు. సాంబశివుడికి జీవనరేఖ మారింది. పెద్ద హోటల్ లీజుకు తీసుకున్నాడు. గ్రానేట్స్ వ్యాపారం, వస్త్ర వ్యాపారం, రైస్ మిల్లు ప్రారంభించాడు. ఆర్థికస్థితిని బట్టి ఇంతకన్నా ధనవంతుల కుటుంబ నుండి సంబంధం కుదిరింది. దాంతో మామగారి ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారానికీ అధిపతి అయ్యాడు. మానవ జీవితంలో అంగారక గ్రహ అనుగ్రహం వల్ల అదృష్టం స్పష్టమయ్యేలా ఫలితాలనిస్తుంది. ఇది వాస్తవ జీవితంలో జరుగుతున్న సంఘటనల్లో ఒకటి మాత్రమే. కుజగ్రహం అనుకూలత లేని జాతకులు వివాదస్పద భూమిని కొని, సంపాదించినది, దానిమీద పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతారు. విలువైన భూమి అన్యాక్రాంతం అవుతుంది. ఇల్లు అద్దెకిస్తారు. అద్దె రాదు. వాళ్ళు ఖాళీ చేయరు. కష్టపడి కొనుగోలు చేసిన భూమి చాలా కాలం తర్వాత వేరేవాళ్ళదని తెలుస్తుంది. కుజగ్రహం అనుకూలంగా లేని కారణం చేత అవసరం లేకుండా తమకు ఉన్న భూముల్ని, ఇళ్ళను అమ్ముతారు. దానికి కూడా సమయం, సందర్భం ఉండదు. అమ్మాలి అనే ఆలోచన దానిని అమలు చేయడం మూడు దమ్మిడీలకు ఇళ్ళను, పొలాల్ని, స్థలాల్ని అమ్మేస్తారు.

పొలం కవులు రావడం లేదని, స్థలం వల్ల ఉపయోగం లేదని, ఇల్లు పాతబడిపోయి అద్దె రావడం లేదని, రిపేరు చేయించడానికి డబ్బులేదని, ఎందుకివన్నీ అనవసరంగా ! అమ్మి బ్యాంకులో వేస్తే వడ్డీ వస్తుంది. ఇదీ వీళ్ళు చెప్పే సమాధానం, చూపించే సాకులు. బ్యాంకులో డబ్బులు వేయరు. వేసినా తీసి ఖర్చు పెడతారు. అంతే కొంతకాలం తర్వాత అత్యంత విలువైనవి పోగొట్టుకున్నామని తెలుసుకుంటారు. అదృష్ట దేవత మొహాన తలుపులు వేశామని బాధపడతారు. కుజగ్రహం అనుకూలంగా లేనప్పుడు జాతకుడు స్థిరాస్థులు అమ్మేవరకు నిద్రపోడు. వాళ్ళు పుట్టిన సమయాన్ని బట్టి ఇతర వివరాలకు అనుసరించి కుజగ్రహం అనుకూలమా ! ప్రతికూలమా ! అని జ్యోతిష్కుడు నిర్ణయించి తగిన సలహాలు చెప్పాలి. ఇదే జ్యోతిష్య శాస్త్రం వల్ల కలిగే ప్రయోజనం. సాంబశివుని జాతకం చూసి పొలం అమ్మవద్దని జ్యోతిష్యశాస్త్రపరంగా సలహా ఇవ్వడం జరిగింది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కిళ్ళీ కొట్టు - ఏడంతస్తుల మేడ

కరువు కాటకాలు అధికం కావడంతో వలస వచ్చాడు పోతయ్య. జీవనం కోసం కిళ్ళీ కొట్టు పెట్టాడు. అది కూడా చాలా చిన్నది. కిళ్ళీకొట్టు పోతయ్యగా ఆ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడే. కాలం గడుస్తుంది. పెళ్ళి చేసుకున్నాడు. కట్నంగా వచ్చిన 20 వేలతో వడ్డీ వ్యాపారం ప్రారంభించాడు. సంవత్సరం తిరక్కుండానే కిళ్ళీకొట్టు ఉన్నస్థలాన్ని (12గజాలు) కొనుక్కున్నాడు. బంధువర్గాన్ని కూడగట్టాడు. వడ్డీ వ్యాపారం ఉధృతం చేశారు. పది రూపాయల వడ్డీ ఆలస్యం చేస్తే అపరాధ రుసుముతో సహా వసూలు చేసేవాడు. డబ్బు చెల్లించలేని వాళ్ళ ఆస్తులు నామమాత్రపు ధరకు కొనుగోలు చేసేవాడు. ఎవరైనా ఎదురు తిరిగితే దౌర్జన్యం చేయడం, దేహశుద్ధి చేయడం, అతను కూడా తన్నులు తినడం పోలీస్ స్టేషన్లకు వెళ్ళడం షరామామూలుగా మారింది. వడ్డీ సామ్రాజ్యాన్ని బాగా విస్తరించి వడ్డీకి చక్రవడ్డీలు గుంజి, 7 అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్ కట్టాడు. చిన్నపిల్లల కాలి పట్టాల దగ్గర నుండి ఏమైనాసరే తాకట్టు పెట్టుకోవడం వడ్డీలతో జనం నడ్డి విరవడం సర్వసాధారణమైంది. దీనికి తోడు అధికారుల మద్దతుతో పేకట క్లబ్‌లో ఓడిపోయిన వాళ్ళు అప్పుకోసం పోతయ్యను ఆశ్రయించడం వాళ్ళ దగ్గర అయినకాడికి వడ్డీలు వసూలు చేయడం. మూడు పువ్వులు ఆరుకాయలుగా పోతయ్య జీవితం నడుస్తోంది. ఇళ్ళు స్వాధీనం చేసుకోవడం ఆస్తులు వ్రాయించుకోవడం, పోతయ్య దినచర్యలో ఓ భాగం. ఐదు సంవత్సరాల తర్వాత పట్టణంలో పోతయ్య ధనవంతుల్లో ఒకరు అయ్యారు. దౌర్జన్యం, రౌడీయిజంతో మంచి ప్రఖ్యాతి గాంచినాడు. పోతయ్యను పోతయ్య అని పిలిచే ధైర్యం ఎవరికీ లేదు. పోతయ్య గారు లేక పోతయ్య దొర అని పిలవడం అలవాటైపోయింది. మున్సిపల్ కాంట్రాక్టులు చేసి మరింత సంపాదించాడు. కాలం గడుస్తోంది. మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. సాంకేతిక కారణాల వల్ల ఓ ముఖ్యమైన పార్టీ పోతయ్య గారికి టిక్కెట్ ఇచ్చింది. మున్సిపల్ అభ్యర్థిగా పార్టీ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఒకళ్ళిద్దరు పోతయ్య దొరకు అడ్డు తగిలారు. తాము కూడా పోతయ్య సామాజిక వర్గానికి చెందిన వారమేనని మమ్మల్ని కాదని ఈ వలస పోతయ్యకు టిక్కెట్టు ఎలా ఇస్తారు ? ఎప్పుడైనా పార్టీ జండా కర్రపట్టుకున్నాడా ? పార్టీ కోసం ఎప్పుడైనా కష్టపడ్డాడా ? సంపాదించిన పాపిష్టిసొమ్ములో కాస్త ఎన్నికల చందా ఇచ్చాడు. ఇలా ఇచ్చిన వాళ్ళు ఎంతమందిలేరు ? అందరినీ కాదని వలస పోతయ్యకు టిక్కెట్టు ఎలా ఇస్తారు ? స్థానికులమైన మేము గాజులు తొడుక్కున్నామా ? పది సంవత్సరాలుగా పార్టీ జెండా కర్రబట్టుకొని ప్రజల్లో తిరిగి పార్టీని బ్రతికించడానికి కష్టపడ్డాము. పోతయ్య దొర ముందు అంత మాటలు (ఉన్నమాటలే) అంటే కుజగ్రహ జాతకుడైన పోతయ్య గారు ఊరుకుంటాడా ? ఎట్టి పరిస్థితుల్లోను ఊరుకోడు. పోతయ్య ఆగ్రహంతో రెచ్చిపోతాడు. పార్టీ జండా కర్ర ఇప్పుడు పట్టుకుంటానురా... 'టీ'కి డబ్బుల్లేని చచ్చు వెధవల్లారా ఏందిరా మీరు ఎలక్షన్లో గెలిచేది, నేను వలస వచ్చి ఈ ఊరినే బాగు చేశానా, అయినా ఊరు మీ సొంతమేంట్రా ? నన్ను వలస వచ్చానంటార్రా. అంటూ పార్టీ జండా కర్ర పట్టుకొని విమర్శించిన వాళ్ళిద్దరినీ గొడ్డును బాదినట్లు బాదాడు. వాళ్ళ హాహాకారాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. అడ్డం తీయడానికి వెళ్ళి వాళ్ళకు కూడా కర్రదెబ్బలు బాగానే తగిలాయి. పోలీసులు ఎటో చూస్తూ పట్టించుకోనట్లు నటించారు. పోతయ్య దొర చేతి మహత్యం ఏమిటోగాని, విమర్శించిన వాళ్ళిద్దరూ పోతయ్యగారి అభ్యర్థిత్వాన్ని సమర్థిస్తూ మరుసటి రోజున పత్రికా ప్రకటనలు విడుదల చేశారు.

నామినేషన్ ముహూర్తం -

ఇక నామినేషన్ల ముహూర్తం రానే వచ్చింది. పోతయ్య గారికి ముహూర్తం పెట్టవలసిన బాధ్యత నాపైన పడింది. పుట్టిన సమయం, తేదీ, సంవత్సరం అన్నీ వాళ్ళమ్మగారు రాయించి పెట్టారట. ఆ వివరాలిచ్చి మంచి ముహూర్తం చూడండి పంతులుగారూ... తిరుగులేకుండా ఉండాలా... మంచి మెజారిటీ రావాలా... అసలు ఎలక్షనంతా మీరుపెట్టే ముహూర్తం పైనే ఆధారపడి ఉంది. జాతకం వేసి పరిశీలించి ముహూర్తం వ్రాసి ఇచ్చాను. పోతయ్య గారు మీతో ఒక్క నిమిషం వ్యక్తిగతంగా మాట్లాడాలి అన్నాను. పోతయ్య కనుసైగ చేసేటప్పటికి అందరూ ఇంట్లో నుండి రోడ్డు మీదకు వెళ్ళారు. చెప్పండి పంతులుగారూ.... ఏమైనా ప్రమాదం ఉందా ? ఎలక్షన్లో ఓడిపోతానా ? అని ఆత్రుతగా మెల్లగా అడిగారు. అబ్బే అదేం లేదు పోతయ్య గారు. నా మాట పూర్తిగాక ముందే చెప్పండి పంతులుగారూ మొహమాటపడకండి. శాంతులు యజ్ఞాలు చేయాలంటే చేపిద్దాం. పోతయ్యగారు మీరు నా మాట పూర్తిగా వినండ. మీరు గెలుస్తారు. మెజారిటీ మాత్రం చాలా తక్కువగా వస్తుంది. తర్వాత చెప్పలేదని నా మీద నిందలు వేయవద్దు. సంతోషంగా వెళ్ళారు పోతయ్య దొర. తర్వాత నింపాదిగా జాతకం పరిశీలిస్తే తిరుగులేని కుజగ్రహ ప్రభావం వల్లనే ఇవన్నీ సాధించాడని అర్థమయ్యింది. 250 ఓట్ల మెజార్టీతో పట్టణ మున్సిపల్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వలస పోతయ్య. ఎలియాస్ పోతయ్య దొర. కుజగ్రహం అనుకూల ప్రభావం చేత ఊరుగాని ఊళ్ళో ప్రాంతంగాని ప్రాంతంలో జాతకులు రాణిస్తారు. 12 రాశులలో ఏ రాశిలో జన్మించినా కుజగ్రహ యోగ కారకుడైతే జాతకుడు తిరుగులేకుండా రాణిస్తాడు.

యజ్ఞ-భస్మం

యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ యాగాది క్రతువులు శుభఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. మహాపుణ్యక్షేత్రంలో 16 హోమ క్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించి శుభ ఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.

అష్టమూలికా గుగ్గిలం

పూజాకార్యక్రమంలోనూ, శుక్ర, శని, మంగళ వారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయుట ఉత్తమము. ఇది దుష్ట శక్తులకు ఉద్వాసన. అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా అంటారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపార సంస్థలలోనూ, వాస్తు దోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

గడపగౌరమ్మ

గడపగౌరమ్మ వాడేటప్పుడు ఇందులో సుమంగళీ పసుపు కలిపి ఉపయోగించాలి. ఈ రెండింటి కలయికే అపూర్వమైనది. గౌరీదేవి అనుగ్రహం వల్ల సంతాన పురోగతి కలుగుతుంది. మహాలక్ష్మీదేవి ఇంట్లో కాలుపెడుతుంది. శాశ్వతంగా మీ తరం ఉన్నన్నీనాళ్ళు మహాలక్ష్మీదేవి ఆశీస్సులు, అండదండలు మీకు లభిస్తాయి.

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్‌ని ఉపయోగించండి. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

సుమంగళి పసుపు

ఇది స్వచ్ఛమైన పసుపు. దీన్ని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు. నిత్యం వాడుకోవచ్చు. దూషికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. **ఆహార పదార్థాలలో ఉపయోగించరాదు.**

లక్ష్మీ కటాక్షం

లక్ష్మీకటాక్షం ఒక విశిష్టమైన దేవతా వృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీ ఆవాసన చేసి పవిత్రమైన సమిధలతో స్వాతి నక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమ భస్మంలో కొన్ని విశిష్టమైన ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికల భస్మాన్ని కలుపుతారు. లక్ష్మీకటాక్షం ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనిని వాడటం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది.

నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరం ధరించుట వల్ల శరీరములలోని అయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య, కంఠభాగమున ధరించవలెను. ఎదుటి వ్యక్తి దృష్టి మన మీద పడినప్పుడు దృష్టిదోషము తగిలిందంటారు. శాస్త్రీయంగా మన పెద్దలు చెప్పిన నరదృష్టికి స్పష్టమైన సమాధానములు లభిస్తాయి. కంటికి శక్తి ఉంది. అలాంటి కళ్ళు కలిగిన మానవుడు కోపం వచ్చినప్పుడు కళ్ళు ఎరుపెక్కుతాయి. సంతోషం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. దుఃఖం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. మానవుని మానసిక భావాలకు కళ్ళు ప్రత్యేక రూపాలు, నిదర్శనాలు. కొందరి కళ్ళు లేక కొందరి దృష్టి ఒకవ్యక్తి మీద పడినపుడు వాళ్ళ భావాలు అసూయపరమైనవా, అభిమానపూర్వకమైనవా అనే విషయం అలా ఉంచండి, కంటి దృష్టికి గల శక్తి చూపబడిన వ్యక్తి ముఖముపై ప్రభావము చూపుతుంది. కంటికి ఈ శక్తి ఉంది. కనుక ఇలాంటి దృష్టి నుండి నాగసింధూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది, ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భుజపత్రి, రత్నపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవు నెయ్యితో హోమం చేసి నాగసింధూరంలో మిశ్రమం చేస్తారు.

సుగంధ సిద్ధగంధాక్షితలు

సుగంధ సిద్ధగంధాక్షితలు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజల్లో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్టమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలకన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతా వృక్షాల బెరడుతో సుగంధద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారుచేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రభోదం.

మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహా తీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

రుద్రజడ

జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది.

లక్ష్మీ ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీ ప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయడం ఒక మంచి సాంప్రదాయం. ప్రస్తుతం అంతా గ్యాస్ సిలెండర్ యుగం, ధూపంతో పొగ వేయాలంటే బొగ్గులు కావాలి. వాటిని నిప్పులతో రాజేసి దాని మీద గుగ్గిలం వేయాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆచరణలో ఇది కష్టసాధ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు 'కప్పు సాంబ్రాణి'ని తయారు చేశారు. ఆవుపేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్తమైనది, పవిత్రమైనది. కప్పు సాంబ్రాణీతో గానీ, అష్టమూలికా గుగ్గిలంతోగానీ ధూపం వేయడం చాలా మంచిది.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానము – శ్రీకాళహస్తి



ఆస్థాన సిద్ధాంతి - శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు

- శ్రీకాళహస్తి – పరమశివుడు స్వయంభువుగా వాయులింగమై వెలసిన ప్రసిద్ధ శైవ క్షేత్రం. బ్రహ్మదేవుడు కైలాస పర్వం నుండి ఒక భాగాన్ని తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి దక్షిణ కైలాసం అని పేరు వచ్చింది. స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం. మూగజీవాలైన శ్రీ(సాలీడు), కాళ(సర్పము), హస్తి(ఏనుగు)లకు ముక్తిని ప్రసాదించిన క్షేత్రం.
- శ్రీ పార్వతీదేవి పరమశివుని ప్రార్థించి జ్ఞానాన్ని పొంది "శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక"గా పేరు పొంది భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న ముక్తి ధామం. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల వారు ఈ క్షేత్రానికి విచ్చేసి అమ్మవారి సన్నిధిలో అర్ధమేరు శ్రీచక్రాన్ని, ఆలయం లోపల స్ఫటిక లింగాన్ని స్వయంగా ప్రతిష్ఠ చేశారు.
- తిన్నడు అను కిరాతకుడు భక్తితో పరమ శివునికి తన కన్నును సమర్పించి, భక్త కన్నప్పగా కీర్తింపబడ్డాడు. భక్తునికి మొదటి ప్రాధాన్యత అన్న నానుడి ప్రకారం శ్రీకాళహస్తి క్షేత్రము నందు భక్త కన్నప్ప స్వామి ప్రథమ పూజను అందుకుంటున్నాడు.
- రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందినది. ఉదయం 6.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు రాహు-కేతు పూజలు జరుగును. పూర్తి వివరములు దేవస్థానము నందు పొందగలరు. ప్రతిరోజు నాలుగు సమయములందు రుద్రాభిషేకం జరుగును. సోమవారము (ఉదయం 5.00 గం॥, 6.00 గం॥, 10.00 గం॥లకు, సా॥ 4.00 గం॥లకు), మంగళ, బుధ, గురు, శుక్ర, శని, ఆది వారములలో (ఉ॥ 6.00 గం॥, 6.30 గం॥, 10.00 గం॥లకు, సాయంత్రం 4.00 గం॥లకు).
- శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము నందు భక్తులకు ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగును. రూ.1116/-లు, ఆ పైన వచ్చు విరాళములు శాశ్వత నిధికి డిపాజిట్ చేయబడును. విరాళములకు ఆదాయపు పన్ను మినహాయింపు కలదు. ANDHRA BANK, A/c. 051410100075977, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514
- సుదూర ప్రాంతముల నుండి వచ్చే భక్తులకు అన్ని వసతులతో కూడిన కాటేజీల నిర్మాణము దేవస్థానము చేపట్టినది. కాటేజి నిర్మాణ పథకమునకు భక్తుల నుండి విరాళములు స్వీకరించబడును. ANDHRA BANK, A/c. 051410011000001, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514
- ప్రతి సంవత్సరం అత్యంత వైభవముగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో "శ్రీకాళహస్తీశ్వర స్వామి – శ్రీ జ్ఞానప్రసూనాంబిక" అమ్మవార్ల రథోత్సవ వేడుక అంగరంగ వైభవముగా నిర్వహించబడును. అశేష భక్త జనులతో రథోత్సవము మరియు నారద పుష్కరిణి నందు తెప్పోత్సవము జరుగును.
- శ్రీకాళహస్తి క్షేత్రములో గల కైలాసగిరికి ప్రతి సంవత్సరము కనుమ పండుగ రోజున మరియు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములో భాగంగా శ్రీ స్వామి, అమ్మవార్ల గిరి ప్రదక్షిణ కార్యక్రమము అత్యంత వైభవముగా జరుగును. ఈ గిరిప్రదక్షిణలో (23 కి.మీ) భక్తులు విశేషముగా తరలివచ్చెదరు.
- దేవస్థాన గోశాల నందు వేయి (1000) గోవుల సంరక్షణ జరుగుచున్నది. దేవాలయ ప్రాంగణములో గల సప్త గోకులము నందు భక్తులు గోపూజ నిర్వహించుకొనవచ్చును. గోశాల సమీపమున భరద్వాజ తీర్థం కలదు. గోసంరక్షణ ట్రస్టునకు విరాళములు ANDHRA BANK, A/c. 051410100159729, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514 నకు పంపగలరు.
- శ్రీకాళహస్తి క్షేత్రమునకు 8 కి.మీ. దూరములో ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతములో, పర్వత శ్రేణులలో శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారు కొలువై ఉన్నారు. ఇచ్చట మార్కండేయ తీర్థం, శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం కలవు.
- శ్రీ కాళహస్తి దేవస్థానమునకు 18 ఉపాలయములు మరియు దత్తత ఆలయములు కలవు. దేవస్థాన నిర్వహణలో 250 వసతి గదులు (ఏ.సి&నాన్ ఏ.సి గదులు), మూడు డార్మిటరీలు, రెండు కళ్యాణ మండపములు కలవు. ఈ దేవాలయాలు శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ నుండి 3 కి.మీ. దూరములో కలదు. రైల్వేస్టేషన్ నుండి దేవస్థానమునకు ఉచిత బస్సు సౌకర్యము కలదు. తిరుపతి విమానాశ్రయం నుండి శ్రీకాళహస్తి క్షేత్రము 28 కి.మీ. దూరములో కలదు.

Temple Website : https:///tms.ap.gov.in

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro




శ్రీ గణపతి తాంబూల వ్రతము




ప్రతి మనిషి జీవితంలోనూ కొన్ని ఆశలు, ఆశయాలు ఉంటాయి. అవి నెరవేర్చుకోవడానికి శక్తి ఉన్నవాళ్ళు యజ్ఞయాగాది క్రతువులు చేస్తారు. అన్నదాన సత్రాలు కట్టిస్తారు. కానీ అందరూ ఇంత ఖర్చు పెట్టుకొని ఇలాంటి కార్యక్రమాలు చేసే అవకాశం ఉండకపోవచ్చు. ప్రతి ఒక్కరికి మేలు చేసేటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. ఇందులో ప్రధానమైనది శ్రీ గణపతి తాంబూల వ్రతం. దీనిని ప్రథమ తాంబూలం అనికూడా అంటారు. మీ ఇంట్లో మహా గణపతి స్వామికి అష్టమూలికా తైలంతో, గణపతికి అత్యంత ఇష్టమైన తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేసి, గణపతి ప్రార్థన చేసి, ఒక కొబ్బరికాయ కొట్టి, మూడు తమలపాకుల్లో రాజతాంబూలం పొడిని వేసి, నివేదనగా పెట్టాలి. తమలపాకులు లేని పక్షంలో పరిశుభ్రమైన చిన్న పళ్ళెంలో రాజతాంబూలం వేసి నివేదన పెట్టాలి. తర్వాత ఆ తాంబూలాన్ని మీరు ప్రసాదంగా స్వీకరించాలి. ఇందువల్ల గణపతి అనుగ్రహం లభిస్తుంది. మీ కోరికలు, మీ జీవితాశయం నెరవేరడానికి మహాగణపతి అనుగ్రహం కలుగుతుంది. ఈ వ్రతాన్ని స్త్రీలు, పురుషులు, ఊహ తెలిసిన పిల్లలు చేయవచ్చు. ఈ గణపతి తాంబూల పూజా వ్రతాన్ని 41 రోజులు కానీ, 21 రోజులు కానీ, 11 రోజులు కానీ చేయాలి. 41 రోజులు వ్రతం చేసిన వాళ్ళు 41 కొబ్బరికాయలు, 21 రోజులు వ్రతం చేసిన వాళ్ళు 21 కొబ్బరికాయలు, 11 రోజులు వ్రతం చేసిన వాళ్ళు 11 కొబ్బరికాయల చివరి రోజున కొట్టాలి. దీని వలన మంచి ఫలితాలు ఉంటాయి. ద్వాపరయుగంలో రాజసూయయాగం చేసిన తర్వాత ధర్మరాజు శ్రీ కృష్ణునికి ఇచ్చిన ప్రథమతాంబూలం ఇదే.

గణపతి పూజా విధానం

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం ।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభుజం ॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ॥

- బ్రహ్మ శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మహోపాధ్యాయ భాష్యాలు



- ఆదిత్య హృదయం పఠించండి – ఆయురారోగ్యములతో తులతూగండి.
- గత జన్మలోని సుకృత దుష్కృతములే నేటి జన్మలోని గ్రహఫలితములు.
- అనంత దూరంలో ఉన్న శని ఆయుర్దాయ కారకుడై ఉన్నాడు.
- పూర్వజన్మలోని పుణ్య పాపములే మేటిజన్మలోని సుఖదుఃఖములు.
- 2 మరియు 12 స్థానములలో సంచరించు శనియే ఏలిననాటి శని. (జన్మరాశిలో కూడా)
- కన్యలారా కాత్యాయనీ – వ్రతం ఆచరించండి అన్ని వివాహ విఘ్నాల నుండి విముక్తులు కండి.
- బ్రాహ్మణ అన్న సమారాధన – అపమృత్యుభయ నివారణ.
- సర్వపాప హరణం గోవిందనామ స్మరణం.
- శివ శివ అనుకో గణనాథ నీకు చింతలే ఉండవు గణనాథ.
- నిత్యం త్రిపుండ్రధారణ చేయండి – త్రినేత్రునికి ప్రీతి పాత్రులు కండి.
- మేజోళ్ళతో గుళ్ళోకి ప్రవేశించడం పాదరక్షలతో స్వామిని దర్శించడమే.
- శివునికి నందికి మధ్యన నడువకు – చేసిన పుణ్యాలు పోగొట్టుకోకు.
- శివాలయంలో ఇచ్చిన నిర్మాల్యం – నంది మీద ఉంచాలన్నది శాస్త్రం
- నిలబడి తీర్థం స్వీకరించకు – కూర్చొని తీసుకుంటేనే మేలు.
- చూసి నమ్మిన వారికంటే విని నమ్మిన వాడే ధన్యుడు.
- దైవభక్తి కలిగి ఉండుట మనసు చేసిన పుణ్యం.
- దేవునికి వందనం చేయుట శిరస్సు చేసిన పుణ్యం.
- దీపం నీడని తొక్కకు దారిద్ర్యాన్ని మూటకట్టుకోకు.
- స్మశానం నుండి వచ్చే పొగ శోకనీయకు – అలక్ష్మికి పిలిచి పీటవేయకు.
- మంచం నీడన శయనించకండి – మంచిది కాదని తెలుసుకోండి.
- అతినిద్ర పోగొట్టుకో – దరిద్రాన్ని వెళ్ళగొట్టుకో.
- తామరపువ్వులు తొక్కకు – లక్ష్మీదేవి కోపానికి గురికాకు.
- మంత్రాలకే కాదు మామూలు ధరకు కూడా చింతకాయలు అంత తేలిగ్గా రాలవు.
- చింతపండు – సామాన్యులకు అందనిపండు.
- జ్యోతిర్ లింగాలను దర్శించుకోండి. మనశ్శాంతి జ్ఞానప్రాప్తి ఫలితంగా పొందండి.
- కాణిపాకం గణపతిని దీక్షతో సేవించండి, కానిపనులు సహితం పూర్తి అవుతాయి తెలుసుకోండి.
- కారాదు దూలం క్రింది భాగము బీరువాలకు గల్లా పెట్టెలకు నిలయం.
- చిమ్మేటప్పుడు ధూళి వంటిపై పడనీయకండి విరిగిన మంచం మీద, రాత్రిపూట చెట్ల క్రింద పరుండకండి.
- ప్రవాహానికి ఎదురుగా స్త్రీలు స్నానం చేయరాదు – దిగంబరంగా స్నానం కూడదు.
- హోమం చేయునప్పుడు, అభిషేకం చేయునప్పుడు నాలుగు దిక్కుల నలుగురు ఋత్విక్కులు కూర్చుండిన దిక్‌దోషం ఉండదు.
- హోమం దక్షిణ దిక్కులో దోషం లేకుండా జాగ్రత్త వహించాలి.
- దేవాలయంలో పాదనమస్కారాలు నిషిద్ధం.
- కూష్మాండబలి అధికారం (గుమ్మడి కాయలు పగలగొట్టడం) స్త్రీలకు లేదు.
- కార్తీక మాసంలో వన సమారాధన అనంతపుణ్యాలకు ఆవాహన.
- వన సమారాధనలో జూదం సర్వారిష్టాలకు ఆహ్వానం.
- కార్తీకమాస వన సమారాధన మహాదేవుని ఆరాధన.
- పరమేశ్వరుని అనుగ్రహానికి పాత్రులు కండి కార్తీక సమారాధన కాదనకండి.
- నవగ్రహ ప్రదక్షిణ అనంతరం పాదప్రక్షాళన చేయండి. ఆ తరువాతే పరమేశ్వరుణ్ణి దర్శించండి.
- భుక్తి చూపించడం కష్టం, భుక్తి చెడగొట్టడం తేలిక, భుక్తిని చూపించు ముక్తిని పొందు.
- మంచి కార్యం చేయటం కష్టం చెడు కార్యం చేయటం తేలిక.
- మంచి కార్యం చేయి, దైవానుగ్రహం నీదేనోయి.
- శుభకార్యాలను చేయటానికి అనువైన పరిస్థితులు మనం వెతుక్కోవాలి. భ్రష్టకార్యాలు చేయటానికి పరిస్థితులే మనల్ని వెతుక్కుంటు వస్తాయి.
- ఇతరులకు జరిగే వంద ఉపకారాలకు ఓర్చుకో నీకు ఒక ఉపకారం జరుగుతుంది తెలుసుకో.
- వంద ఉపకారాల వల్ల వర్ధిల్లే వ్యక్తిత్వం క్షణకాల కోపంతో అది మటుమాయం, మరిచిపోవడం ఒక వరం, కఠినాత్ములకే అది సాధ్యం.
- మాఘమాసంలో శ్రీ వెంకటేశ్వరుని దర్శనం మరుపురాని శుభాలకు నిదర్శనం.
- మాసశివరాత్రి రోజున పార్వతీ కళ్యాణం – హరించును సర్వ వివాహదోషాలు తక్షణం.
- భగవంతుడే ప్రత్యర్థి అయినప్పుడు ఇతరులను నిందించటం వృధా.
- ప్రారంభంలో గణపతి పూజ – ఆసాంతం నీకు రక్ష.
- ఐహిక సుఖాలు – బంధాలు అడవి జింకల వంటివి. వీటిని వేటాడితే, స్వార్థం – సంసారం – అను రెండు ఘోరారణ్యాల మధ్య చిక్కునబడుట తథ్యము.
- జీవుడు గతించిన పిమ్మట – అగ్ని దహించును "దిగులు" జీవం గలిగిన మనిషినే హింసించును.
- దురాశ గలవాడు – ధనికుడైనా – దరిద్రుడే.
- ఏకాదశి నాడు భుజింపకు – మరొకరిని తినమని ప్రోత్సహించకు.
- కరివేపాకే అని తీసిపారేయకండి అది దొరకడం బహుకష్టం అని గ్రహించండి.
- కోడల్ని ముందుగా కుడికాలే పెట్టమంటారు. కారణం స్త్రీ ఎడమ పాదబొనవ్రేలిలో యోగాగ్ని ఉంటుంది.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

గౌరీ పంచాంగము

పగటి ముహూర్తములు ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గం. ప్రమాణం

	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1.	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
2.	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
3.	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
4.	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
5.	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
6.	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	శుభం	లాభం
7.	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
8.	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గం. ప్రమాణం

1.	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
2.	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3.	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	శుభం
4.	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
5.	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
6.	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
7.	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
8.	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

రాహుకాలము

ఆది	సా	4.30 ల	6.00
సోమ	ఉ	7.30 ల	9.00
మంగళ	మ	3.00 ల	4.30
బుధ	మ	12.00 ల	1.30
గురు	మ	1.30 ల	3.00
శుక్ర	ఉ	10.30 ల	12.00
శని	ఉ	9.00 ల	10.30

గుళికా కాలము

ఆది	మ	3.00 ల	4.30
సోమ	మ	1.30 ల	3.00
మంగళ	మ	12.00 ల	1.30
బుధ	ఉ	10.30 ల	12.00
గురు	ఉ	9.00 ల	10.30
శుక్ర	ఉ	7.30 ల	9.00
శని	ఉ	6.00 ల	7.30

యమగండము

ఆది	మ	12.00 ల	1.30	గురు	ఉ	6.00 ల	7.30
సోమ	ఉ	10.30 ల	12.00	శుక్ర	మ	3.00 ల	4.30
మంగళ	ఉ	9.00 ల	10.30	శని	మ	1.30 ల	3.00
బుధ	ఉ	7.30 ల	9.00				

జనన, మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

1. మగ శిశువు జన్మించిన – 11 రోజులు.
2. ఆడ శిశువు జన్మించిన – 11 రోజులు పురిటిమైల.
3. గర్భస్రావము 4, 5, 6 నెలలో అయితే – తండ్రికి.
4. 7, 8, 9 నెలలో గర్భస్రావం జరిగిన సంబంధితులందరికి శౌచ (మైల) దోషము వర్తించును.
5. పురిటి మైలను పురిటి పుణ్యం అంటారు.
6. ప్రేగులు మెడలో వేసుకొని శిశువు జన్మిస్తే శౌనకీయనాళావేష్ట శాంతి చేయాలి.
7. వర్ష్యము, యమగండము, అతిగండము,రాహుకాలములో శిశువు జన్మించిన(దోష సంపుటీకరణ)తో ప్రసూతి శాంతిచేయాలి.నామకరణంచేస్తే తప్పనిసరిగా చేయడం మంచిది.
8. మరణము సంభవించినపుడు మనం వెళ్ళి పరామర్శ చేసి, ఇంటికి వచ్చి (మరణము సంభవించినవారి ఇంటికి వెళ్ళినప్పుడు) స్నానం చేయాలి.
9. మృతదేహాన్ని చూసినా స్నానం చేయాలి. తాకితే తలస్నానం చేయాలి.
10. శవం వద్ద పూలు తొక్కినా, మీద పడినా తలస్నానం చేయాలి. స్త్రీలయితే గుగ్గిలం పొగతో కేశములను సంప్రోక్షణం చేయాలి.

ఆపదలో, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలి, పరామర్శించాలి.
ఆ సమయంలో తప్పుకొన్న వారికి ఏ స్నానం చేసినా మానసికమైల పోదు.

నక్షత్ర జనన ఫలితాలు

నక్షత్రం	1వ పాదము	2వ పాదము	3వ పాదము	4వ పాదము
అశ్విని భరణి	తండ్రికి దోషము దోషము లేదు	దోషములేదు దోషములేదు	దోషములేదు పురుష జననమైన తండ్రికి, శిశువునకు, స్త్రీ జననమైన తల్లికి, శిశువునకు దోషం	దోషము లేదు దోషము లేదు

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నక్షత్రం	1వ పాదము	2వ పాదము	3వ పాదము	4వ పాదము
కృత్తిక	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము
రోహిణి	మేనమామకు దోషము	తండ్రికి దోషము	తల్లికి దోషము	దోషము లేదు
మృగశిర	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
ఆరుద్ర	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
పునర్వసు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
పుష్యమి	మేనమామకు దోషము	తల్లిదండ్రులకు దోషము	దోషము లేదు	దోషము లేదు
ఆశ్లేష	దోషము లేదు	తండ్రికి దోషము	తల్లికి దోషము	తండ్రికి,శిశువునకు దోషము
మఖ	శిశువునకు, తండ్రికి దోషము	దోషము లేదు	మగ శిశువుజన్మించిన	దోషము లేదు తండ్రికి దోషము
పూర్వఫల్గుణీ	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము
ఉత్తరఫల్గుణీ	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము
హస్త	దోషము లేదు	దోషము లేదు	పుత్రుడు జన్మించిన తండ్రికి, పుత్రిక జన్మించిన తల్లికి దోషము	దోషము లేదు
చిత్త	తండ్రికి దోషము	తల్లికి దోషము	సోదరులకు దోషము	దోషము లేదు
స్వాతి	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
విశాఖ	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము
అనూరాధ	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
జ్యేష్ఠ	ప్రబల దోషము	ప్రబల దోషము	ప్రబల దోషము	ప్రబల దోషము
మూల	పుత్ర జననమైన తండ్రికి దోషము, పుత్రిక జన్మించిన పశువులకు హాని	పుత్ర జననమైన తల్లికి దోషము, పుత్రిక జన్మించిన సామాన్య దోషము	పుత్రుడు జననమైన ధన నష్టము, పుత్రిక జన్మించినమితృపక్షమునకు హాని కలుగును	పుత్ర జననమైన సామాన్య దోషము, పుత్రిక జన్మించిన మాతృపక్షమునకు హాని
పూర్వాషాఢ	స్వల్ప దోషము	స్వల్పదోషము	దోషము లేదు	స్వల్పదోషము
ఉత్తరాషాఢ	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
శ్రవణం	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
ధనిష్ఠ	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
శతభిషం	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
పూర్వాభాద్ర	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము	సామాన్యదోషము
ఉత్తరాభాద్ర	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు
రేవతి	దోషము లేదు	దోషము లేదు	దోషము లేదు	తండ్రికి దోషం

కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయడం ఒక మంచి సాంప్రదాయం. ప్రస్తుతం అంతా గ్యాస్ సిలెండర్ యుగం, ధూపంతో పొగ వేయాలంటే బొగ్గులు కావాలి. వాటిని నిప్పులతో రాజేసి దాని మీద గుగ్గిలం వేయాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆచరణలో ఇది కష్టసాధ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు 'కప్పు సాంబ్రాణి'ని తయారు చేశారు. ఆవుపేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్తమైనది, పవిత్రమైనది. కప్పు సాంబ్రాణీతో గానీ, అష్టమూలికా గుగ్గిలంతోగానీ ధూపం వేయడం చాలా మంచిది.

సమస్త వాస్తు దోష పరిహార తంత్రము



దోషము పారద్రోలి – సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ – వాస్తు దోషము ఉన్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక – గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ఠ ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వేరులతో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కర దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం – అటుకుల నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే. అనారోగ్య నివారణకు – విద్యాభివృద్ధికి– గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిస్సంశయముగా వాస్తుదోష పరిహారమై యజమాని సౌఖ్యము నొందగలడు.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నామ నక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము

పేరు-మొదటిఅక్షరం	నక్షత్రం-రాశులు	గణ	జంతువు	నాడి
చూ చే చో లా	అశ్విని 4పా మేషం	దేవ	గుర్రం	ఆది
లీ లూ లే లో	భరణి 4పా మేషం	మనుష్య	ఏనుగు	మధ్య
ఆ ఈ ఊ ఏ	కృత్తిక 1పా మేషం 2-3-4 పా వృషభం	రాక్షస	మేక	అంత్య
ఓ వా వీ వూ	రోహిణి 4పా వృషభం	మనుష్య	పాము	అంత్య
వే వో కా కీ	మృగశిర 1-2 పా వృషభం 3-4 పా మిథునం	దేవ	పాము	మధ్య
కూ ఖం జ్ఞ చ్ఛ	ఆరుద్ర 4పా మిథునం	మనుష్య	కుక్క	ఆది
కే కో హా హి	పునర్వసు 3పా మిథునం 4వ పా కర్కాటకం	దేవ	పిల్లి	ఆది
హూ హే హో డా	పుష్యమి 4పా కర్కాటకం	దేవ	మేక	మధ్య
డీ డూ డే డో	ఆశ్లేష 4పా కర్కాటకం	రాక్షస	పిల్లి	అంత్య
మా మీ మూ మే	మఘ 4పా సింహం	రాక్షస	ఎలుక	అంత్య
మూ టా టీ టూ	పుబ్బ 4పా సింహం	మనుష్య	ఎలుక	మధ్య
టే టో పా పి	ఉత్తర 1పా సింహం 2-3-4పా కన్య	మనుష్య	గోవు	ఆది
పూ ష ణ త	హస్త 4పా కన్య	దేవ	దున్న	ఆది
పే పో రా రి	చిత్త 1-2పా కన్య 3-4పా తుల	రాక్షస	పులి	మధ్య
రూ రె రో తా	స్వాతి 4పా తుల	దేవ	దున్న	అంత్య
తీ తూ తే తో	విశాఖ 3పా తుల 4పా వృశ్చికం	రాక్షస	పులి	అంత్య
నా నీ నూ నె	అనూరాధ 4పా వృశ్చికం	దేవ	లేడి	మధ్య
నో యా యీ యు	జ్యేష్ఠ 4పా వృశ్చికం	రాక్షస	లేడి	ఆది
యే యో భా భీ	మూల 4పా ధనుస్సు	రాక్షస	కుక్క	ఆది
భూ ధ ప ఢా	పూర్వాషాఢ 4పా ధనుస్సు	మనుష్య	కోతి	మధ్య
భే భో జా జి	ఉత్తరాషాఢ 1పా ధనుస్సు 2-3-4 పా మకరం	మనుష్య	ముంగిస	అంత్య
జూ జె జో జ	అభిజిత్ మకరం	-	-	-
ఖ ఖు ఖీ ఖో	శ్రవణం 4పా మకరం	దేవ	కోతి	అంత్య
గా గీ గూ గే	ధనిష్ఠ 1-2 పా మకర 3-4 పా కుంభం	రాక్షస	గుర్రం	ఆది
గో సా సీ సూ	శతభిషం 4పా కుంభం	రాక్షస	గుర్రం	ఆది
సే సో దా ది	పూ॥భాద్ర 1-2-3 పా కుంభం 4వ పా మీనం	మనుష్య	సింహ	ఆది
దూ ఞ ఝ ధా	ఉ॥భాద్ర-4పా మీనం	మనుష్య	సింహ	ఆది
దే దో చా చి	రేవతి 4పా మీనం	దేవ	ఏనుగు	అంత్య

శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం కర్తరీ నిర్ణయం

రవి భరణీ నక్షత్రము 3వ పాదము నందు ప్రవేశించు కాలమే డొల్లుకర్తరీ ప్రారంభము. దీనిని చిన్న కర్తరీ అని కూడా అందురు. రవి కృత్తికా నక్షత్రము నందు ప్రవేశించు కాలమే నిజకర్తరీ ప్రారంభము. రవి రోహిణీ నక్షత్రము 2వ పాదము నందు ప్రవేశించు కాలమే కర్తరీ త్యాగము. ఈ కర్తరీ దినములలో వాస్తు సంబంధమైన నూతన గృహారంభ, గృహాప్రవేశాదులు చేయరాదు. అందుకే కొందరు పెద్దలు దీనిని వాస్తు కర్తరీ అని కూడా అంటారు.

కర్తరీలో చేయదగిన కార్యములు

సూర్యుడు భరణి, కృత్తిక నక్షత్రము నందుండు కాలమున వివాహము, యజ్ఞము, మండపాదులు కట్టుట మున్నగునవి చేయవచ్చును.

కర్తరీలో చేయదగని కార్యములు

కర్తరీలో చెట్లు నరుకుట, నారతీయుట, విత్తనములు వేయుట, భూమిని తవ్వుట, కొత్త గ్రామములు కట్టుట, క్షౌరము చేసుకొనుట, తోటలు వేయుట, చెరువులు, బావులు తవ్వుట, కొత్తబండినెక్కుట ఇట్టి కార్యములు చేయరాదు.

04.05.2022 న శ్రీ శుభకృత్‌నామ సంవత్సం వైశాఖ శు॥ తదియ, బుధవారం రోజున "డొల్లుకర్తరీ" ప్రారంభము అవుతుంది.

11.05.2022 న శ్రీ శుభకృత్‌నామ సంవత్సర వైశాఖ శు॥ దశమి బుధవారం రోజున నిజకర్తరీ ప్రారంభమవుతుంది. శనివారం 28-05-2022 రోజున నిజకర్తరీ త్యాగము.

మౌఢ్యమి నిర్ణయం

ఏ గ్రహమైనా నిర్దిష్టమైన కోణంలో సూర్యునకు సమీపముగా వస్తే శక్తిహీనమవుతుంది. ఇది అన్ని గ్రహాలకు ఉంటుంది.కానీ జ్యోతిష్య శాస్త్రము మాత్రము శుభగ్రహాలైన గురువు, శుక్రునకు శక్తిహీనత మాత్రమే దోషముగా పరిగణిస్తుంది. చంద్రుని శక్తిహీనతే ప్రతి మాసంలోనూ

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వచ్చే అమావాస్య, గురుగ్రహ శక్తిహీనతను గురుమౌఢ్యమి గానూ, శుక్రగ్రహ శక్తిహీనతను శుక్ర మౌఢ్యమిగానూ పరిగణిస్తారు. దీనినే వ్యవహారిక భాషలో మూఢమి అంటారు. మౌఢ్యమి శుభ కార్యాలకు పనికిరాదు.

ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేదు. శుక్రమౌఢ్యమి (1) 17.09.2022 నుండి 02.12.2022 వరకు శుక్రమౌఢ్యమిగా నిర్ణయించబడినది.

మకర సంక్రమణం

14.01.2023 రాత్రి 9.06 ని॥లకు సూర్యుడు మకరరాశి ప్రవేశం.
15వ తేదీన ఉదయం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. మకర సంక్రాంతి పండుగ 15.01.2023.

ప్రణీతానది పుష్కరాలు

శ్రీ శుభకృత్‌నామ సంవత్సర 14-04-2022 ప్రణీత నది పుష్కరాలు ప్రారంభం.

సూర్యగ్రహణం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సర ఆశ్వీయుజ అమావాస్య మంగళవారం స్వాతి నక్షత్రంలో పాక్షిక సూర్యగ్రహణం 25.10.2022 రోజున, గ్రహణ స్పర్శకాలం సా॥ 5.05ని॥లు. గ్రహణ మధ్యకాలం సా॥ 5.49 ని॥లు. గ్రహణ మోక్షకాలం సా॥ 6.32 ని॥లు.

చంద్రగ్రహణం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సర ఆశ్వీయుజ కార్తీక శుద్ధపౌర్ణమి మంగళవారం 08.11.2022 భరణీ నక్షత్రంలో రాహుగ్రస్థ సంపూర్ణ చంద్రగ్రహణం. గ్రహణ స్పర్శకాలం మ॥ 2.49 ని॥లు. గ్రహణ మధ్యకాలం సా॥ 4.39 ని॥లు, మోక్షకాలం సా॥ 6.26 ని॥లు.

ఈ సంవత్సరం రెండు గ్రహణాలు మంగళవారం రోజున సంప్రాప్తిస్తున్నాయి కనుక యుద్ధ వాతావరణం, జననష్టం, ప్రకృతి బీభత్సాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనం, అగ్నిప్రమాదాలు ఇలాంటివి ఎక్కువగా సూచిస్తున్నాయి. జ్యోతిష్యశాస్త్ర నిబంధనలను అనుసరించి సంపూర్ణమైనటువంటి ఫలితాలు చెప్పే అవకాశం లేదు.

జ్ఞాన చూర్ణము

జ్ఞానము పెంపొందించుకోవడానికి అందరూ ఉపయోగించదగ్గది. ఇది ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది. ఇందులో సరస్వతీ ఆకు చూర్ణము సరస్వతీ హోమం చేసిన భస్మము, మారేడు పొడి కలిగి ఉంటుంది. తినడానికి అనువుగా ఉండడానికి ఇందులో పటికబెల్లం కలపడమైనది. ఈ జ్ఞాన చూర్ణము చక్కని జ్ఞాపకశక్తిని ఇస్తుంది. చదువుతున్న చదువు గుర్తుండడానికి ఇది తిరుగులేని చిట్కా.

వధూవరుల నక్షత్ర పొంతన

అశ్విని, మఖ, మూల నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	భరణి, పుబ్బ, పూర్వాషాఢ, రోహిణి, హస్త, శ్రవణం, ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి.
భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, మృగశిర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, మఖ, మూల, అశ్విని.
కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	రోహిణి, హస్త, శ్రవణం, ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, పుబ్బ, పూర్వాషాఢ, భరణి.
రోహిణి, హస్త, శ్రవణం నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	మృగశిర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, ఉత్తర, ఉత్తరాషాఢ, కృత్తిక.
మృగశిర, చిత్త, ధనిష్ఠ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, హస్త, శ్రవణం, రోహిణి.
ఆరుద్ర, స్వాతి, శతభిషం నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, హస్త, శ్రవణం, రోహిణి, చిత్త, ధనిష్ఠ, మృగశిర.
పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, మృగశిర, ధనిష్ఠ, స్వాతి, శతభిషం, ఆరుద్ర.
పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, హస్త, శ్రవణం, రోహిణి, స్వాతి, శతభిషం, ఆరుద్ర, విశాఖ, పూర్వాభాద్ర, పునర్వసు.
ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, ధనిష్ఠ, మృగశిర, విశాఖ, పూర్వాభాద్ర, పునర్వసు, అనూరాధ, పుష్యమి, ఉత్తరాభాద్ర.

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తారాబలము చూచుకొనే క్రమము

జన్మనక్షత్రము లగాయతు నిత్యనక్షత్రము వరకు లెక్కపెట్టి 9చే భాగించగా మిగిలిన శేషం. 1-జన్మతార, 2-సంపత్తార, 3-విపత్తార, 4-క్షేమతార, 5-ప్రత్యక్తార, 6-సాధనతార, 7-నైధనతార, 8-మిత్రతార, 9-పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2-4-6-8-9 తారలు మంచివి. 1-3-5-7 తారలు మంచివి కావు. కృష్ణపక్షంలో, స్త్రీలకు తారాబలము ముఖ్యము. 7వ తార మిక్కిలి దుష్టము.

పంచాంగములోని నక్షత్రము జన్మ లేక నామ నక్షత్రము	అశ్విని మఘ మూల	భరణి పూర్వఫల్గుణి పూ.షాఢ	కృత్తిక ఉత్తర ఉ.షాఢ	రోహిణి హస్త శ్రవణ	మృగ చిత్త ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతతార	పునర్వసు విశాఖ పూ.భాద్ర	పుష్యమి అనూరాధ ఉ.భాద్ర	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి
మఘ	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9
పుబ్బ	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	శుక్ర 5	బుధ 6	చంద్ర 7	కేతు 8
ఉత్తర	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	బుధ 6	శుక్ర 7
హస్త	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6
చిత్త	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5
స్వాతి	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
విశాఖ	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
అనూరాధ	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2
జ్యేష్ఠ	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1

తారాబలము : 1) జన్మతార, 2) సంపత్తార, 3) విపత్తార, 4) క్షేమతార, 5) ప్రత్యక్తార, 6) సాధనతార, 7) నైధనతార, 8) మిత్రతార, 9) పరమమిత్రతార. ఈ తొమ్మిదింటిలో 1-3-5-7 మంచివికావు. 2-4-6-8-9 తారలు మంచివి.

చంద్రబలము చూచుకొనే విధము : తన జన్మరాశి లగాయతు చంద్రుడున్న రాశి వరకు గణన చేయ 1-3-6-7-10-11 రాశులయందు చంద్రుడుండగా శుభము చేయును. మిగతా రాశులయందు మంచిది కాదు. విశేషమునగా శుక్ల పక్షమున 2-5-9 రాశులయందు, కృష్ణపక్షమున 4-8-12 రాశులయందు చంద్రుడుండగా తప్పి కుమారుని రక్షించునట్లు, చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షములో పురుషులకు చంద్రబలము ముఖ్యము.

త్రిశూల్

మీకు, మీ కుటుంబసభ్యులకు దగ్గరివరకు వచ్చిన సంబంధాలు, అవకాశాలు దూరంగా పోతున్నాయా ? నరఘోష, బంధుఘోష అధికంగా ఉందా ? ఉద్యోగంలో శాంతి లేదా ? పిల్లలు అలవాట్లు బాగాలేవా ? అనారోగ్యం ప్రతినెలా ఇంట్లో ఎవరో ఒకరికి, డబ్బునష్టం వంటి సమస్యలకు త్రిశూల్‌ని ఉపయోగించడం వలన ఆ సమస్యల నుండి బయటపడతారు. ఇది విజయప్రాప్తికి కారణమవుతుంది.

సిద్ధ గంధము

ఇది శుభప్రదమైన గంధము, పూజా కార్యక్రమాలలో ఉపయోగించదగినది. ధరించడానికి ఉత్తమమైనది. శ్రీగంధముతో పాటు మూడురకాల గంధములు ఇందులో కలుస్తాయి. ఇది సర్వదేవతా ప్రీతికరమైనది.సెంటు, రంగు వేసి తయారుచేసింది కాదు. ఎంతో విశిష్టమైనది. సిద్ధ గంధముతో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని అర్చించడం విశేష ఫలదాయకం.

యజ్ఞ-భస్మం

యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ యాగాది క్రతువులు శుభ ఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. మహాపుణ్య క్షేత్రంలో 16 హోమక్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించి శుభఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.

దైవికమ్

దుష్టశక్తులపాలిట తిరుగులేని ధూపం మీ పిల్లలకు సర్వదా రక్షాకవచం : గాలి, ధూళి, చిన్న బిడ్డ చేష్టలు, ఒళ్ళునొప్పులు, నరదృష్టి పిల్లలు నిద్రలో ఉలిక్కిపడి లేచుట, ఎదుగుదల లేకపోవుట మొదలగు లక్షణాలు మంచివి కావు. ఈ రకమైన లక్షణాలు దుష్టశక్తుల వల్ల, నరఘోష వల్ల, కంటి చూపువల్ల వస్తాయి. మంచి దృష్టిలేని వాళ్ళవల్ల, శుత్రు దుష్టి వల్ల రకరకాల ఇబ్బందులు వస్తాయి. వీటన్నింటి నుండే మీ పిల్లల రక్షణకు "దైవికమ్" వాడండి. దీని ధూపం (ఊదు) వల్ల మీ పిల్లలకు అన్నిరకాల దుష్టశక్తుల నుండి రక్షణ కలుగుతుంది.

స్వాతి హెర్బల్స్ రుద్రజడ

జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



కుజదోషం - స్థానాలు

ధనే వ్యయేచపాతళే । జామిత్రే చాష్టమే కుజే ।
కన్యాహరతి భర్తారం । భర్తాహరతి కన్యకాం ।

ఇది ప్రామాణికంగా ప్రచారంలో ఉంది. కుజుడు లగ్నమందుగాని ద్వితీయ, తృతీయ, పంచమ, సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశములో నున్ననూ కుజదోషము కలుగునని కొన్ని గ్రంథములు ప్రామాణికం. కుజుడు ఎక్కడో ఒకచోట ఉండాలి గదా, నవగ్రహమండలం నుండి అంగారకుని తప్పించడం ఎవరి వల్లా కాని పని. కుజుడు ఎక్కడ ఉన్నా దోషమేనని ప్రామాణికములుగానున్నవి. ఇక ఆరింట కుజునికి దోషం చెప్పలేదు. కాని, దృక్ దోషం చెప్పారు. ఇక కుజదోషం పోయేదెట్లా వివాహాలు జరిగేదెట్లా ? నష్టం కలిగించే ఇలాంటి శాస్త్రప్రవచనాలు ప్రజలకు అవసరమా ? కుజదోషము అను ఐదు అక్షరముల మాట క్షణంలో వైవాహిక జీవితాన్ని ఆదిలోనే అంతం చేస్తుంది. లక్షలాది మంది కన్నెపిల్లల కళ్యాణ యోగాన్ని చెడగొడుతుంది. కలకంఠ కన్నీరొలికిన సిరి ఇంట ఉండదంటారు. అవివాహితులైన కన్నెపిల్లల ఉసురు దావాగ్ని వలె ఈ శాస్త్రమును ఆవహించనున్నది. ఇది కఠోరమైన నిజము. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఈ శాస్త్రాన్ని నడిపించవలసిన బాధ్యత ఎందరిపైనో ఉన్నది.

పూర్వము బాల్య వివాహాలు జరిగే కాలంలో ప్రధానంగా కుజ దోషాన్ని చూసేవారు. వధువు చిన్నదిగాను, వరుడు వయస్సు పైబడిన వాడైన సందర్భములో వివాహ విషయాలలో ఈ సాంప్రదాయము ప్రధామైన అంశముగా ఉండేది. వధూవరుల జాతకాలలో కుజదోషం ఉన్న యెడల సరిపోవునని వారిలో ఒక్కరికే కుజ దోషం ఉన్న యెడల ఆ సంబంధం పనికిరాదని వర్జించేవారు. బాలారిష్ట దోషాలకు సంబంధించి ఈ కుజదోషాన్ని ప్రధాన ప్రస్తావనా అంశముగా పరిశీలించాలి. ఈ కుజదోషం అంతవరకే పరిమితము. కొన్ని లగ్నాలకు అసలు కుజదోషం లేదు. 13 సం॥రాలలోపు వయస్సు గలిగిన వధూవరులకు వివాహం చేయు సమయంలో మాత్రమే ఈ కుజదోషాన్ని వైవాహిక సంబంధమైన విషయాల్లో ఈ గ్రహదోషాన్ని పరిశీలించాలి. 13 సం॥లు వయస్సు దాటిన తర్వాత చేసే వివాహాలకు ఈ కుజదోషానికి సంబంధం లేదు. ఆడపిల్లలకు 7 సం॥రాలు లేదా 8 సం॥రాల వయస్సులో పెళ్ళి చేసే ముందు ఈ దోషాన్ని చూస్తారు. వరుడు కూడా దాదాపు అంతే వయస్సు కలిగినవాడై భార్యాభర్తల జాతకంలో కుజమహర్దశ వస్తే అప్పుడు ఈ కుజదోష ప్రభావం ఉంటుంది. కుజదోషాన్ని శల్య పరీక్ష చేసి చిన్న వధువును వృద్ధవరునికి ఇచ్చి పెండ్లి చేసిన సందర్భములో ఆ పెళ్ళిళ్ళు, కాపురాలు ఎంత వరకు సక్రమంగా సాగాయి. అమ్మాయి కాపురానికి రాకుండానే వరుడు కాటికి వెళ్ళిన సందర్భాలు అనేకం. ప్రకృతి విరుద్ధమైన పనులు చేసి ఆ లోపమును కుజదోషంగా వర్ణించి చేతులు దులుపుకోవడం సమంజసము కాదు. వృద్ధ వరుడి జాతకంలో కుజదోషం సంగతి ప్రక్కనుంచి, అసలు ఆయుర్దాయము వున్నదా లేదా అని పరిశీలించాలి గదా. జాతక చక్రంలో ముందు పరిశీలించవలసిన అంశం ఇదేనని మహర్షులు ముక్తకంఠంతో చెప్పినారు.

జాతకమందు ఆయుర్దాయమున్నదా ఇతర యోగా యోగముల విచారణ. ఆసలు ఆయుర్దాయములేని వరుడి జాతకంలో ఆ విషయాన్ని పరిశీలించక కుజ దోషాన్ని మాత్రం పరిశీలించి పెళ్ళికి సిద్ధం చేయడం పొరపాటు - శాస్త్రాన్ని ఎవ్వరు తప్పుబట్టనవసరం లేదు. దేశ కాలమాన పరిస్థితులను, రాజశాసనాల్ని చట్టనిబద్ధతను అనుసరించి, పద్ధతలు సవరించాలి. రాజాజ్ఞకు, ప్రభుత్వ ఆదేశాలకు బద్ధులై ఉండాలని శాస్త్రాలలో చెప్పడం జరిగింది. జాతకమందు తురంగ యోగం ఉన్నదని "గుర్రం మీద రోడ్డుపైన స్వారీ చేస్తుంటే జనం నవ్వుతారు. అది యోగం ఎట్లా అవుతుంది కాదు. ఆ విధమైన తురంగ యోగం గలిగిన జాతకానికి స్కూటర్లు, మోటారు సైకిళ్ళు వస్తాయని చెప్పాలి. గుర్రాలేసుకొని తిరగమని చెప్పకూడదు. బాల్య వివాహాలలో ప్రధాన అంశము అయిన ఈ కుజదోషం సంగతి శాస్త్రబద్ధంగా విశ్లేషించే ముందు ఒక విషయాన్ని పరిశీలిద్దాం. ఈ రోజుల్లో 13 ఏళ్ళ అమ్మాయికి 16 ఏళ్ళ వానితో పెళ్ళి జరిపించడానికి కుజ దోషం సరిపోయినా చట్టం ఒప్పుకోదు. దేశ కాలమాన పరిస్థితులు న్యాయనిబద్ధత ఇందుకు అంగీకరించదు. బాల్య వివాహాలు చేసిన వారిని, అందుకు ప్రోత్సహించిన వారిని కుజుడు సరిపోయాడని చెప్పిన సిద్ధాంతితో సహా చట్టం జైల్లో పెడుతుంది. చట్టాన్ని పాటించడం, గౌరవించడం తప్పనిసరి. ఇది దేశ నిబద్ధతను అనుసరించి బాల్యవివాహాలు చేయరాదు. గనుక ఆ వివాహాలకు సంబంధించినంతవరకు కుజదోషం ప్రస్తావన అవసరము. ఇక శాస్త్ర నిబద్ధతను అనుసరించి కుజదోషం కృత యుగంలో 16 ఏళ్ళు, త్రేతాయుగంలో 15 ఏళ్ళు, ద్వాపర యుగంలో 14 ఏళ్ళు, కలి యుగంలో 13 ఏళ్ళ వరకే పరిమితము. శిశువులకు హానీ చేసే సమస్త మాతృకలకు అధి దేవత అయిన కుజుడు ఆయా నిర్దేశిత సంవత్సరముల వరకే తన దోష సంబంధమైన ఫలితాలకు కారకుడు (అంగారకుడు) ఈ రోజుల్లో కొంతమంది సిద్ధాంతులు ప్రతి దోషాన్ని కుజుడికి ఆపాదించి పెళ్ళి కాని ఆడపిల్లల జీవితాలతో ఇష్టంవచ్చినట్లు చెలగాటం ఆడుతున్నారు. ఎన్నోసార్లు కుదిరిన మంచి సంబంధాలు కుజదోషాన్ని ఆపాదించి సిద్ధాంతులు చెడగొట్టిన సందర్భాలు అనేకం. ఈ కుజదోషం పాపమా అని ఆడపిల్లల తల్లిదండ్రులు, కొన్ని సందర్భాలలో మగపిల్లల తల్లిదండ్రులు విలపించి బాధపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది కుజ దోషం వల్ల వచ్చిన కష్టమా, జ్యోతిష్య సిద్ధాంతం వల్ల కలిగిన కష్టమా అని పరిపరి విధాలుగా లబోదిబోమని మొత్తుకుంటున్న పెళ్ళి కాని ఆడపిల్లలను వారి తల్లిదండ్రులను చూస్తున్నాము. అలాగని విధి బలీయమైన నిజం నిష్ఠూరమైనది. ధర్మం కఠినమైనది. ఎవరి తృప్తి కొరకో అబద్ధం చెప్పవలసిన అగత్యం శాస్త్రజ్ఞుడికి లేదు.

వాస్తవాన్ని చెబితే ఫరవాలేదు వచ్చిన చిక్కల్లా వాస్తవాన్ని వేరుపరిచి ప్రతిదానికీ కుజదోషాన్ని ఆపాదించి గజగజలాడించడం సభ్యత కాదు. ఇది శాస్త్ర సమ్మతము కాదు, కొన్ని లగ్నాలకు అసలు కుజదోషం లేదు. ఈ విషయాన్ని విస్మరించి అన్నీ లగ్నాలకు కుజదోషం ఉందని చెప్పడం అశాస్త్రీయం- జాతకాలు చెప్పేటప్పుడు శాస్త్ర సంబంధమైన నిబద్ధత. ప్రమాణికను అనుసరించాలి. తన పరిజ్ఞానాన్ని జోడించి ఫలితం తేల్చి చెప్పాలి. 80 ఏళ్ళ వృద్ధురాలు, 82 ఏళ్ళ వయస్సున్న తన భర్త చనిపోవడానికి కారణం కుజదోషమని భావించి ఏడుస్తుంటే అది కుజదోషమని నిర్ధారించాలా, భర్త జాతకంలో ఆయుఃప్రమాణం తరిగిపోయి కాలధర్మం చెందాడని చెప్పాలా. 45 ఏళ్ళు వచ్చేదాకా పెళ్ళి చేసుకోని ఓ పెద్దమనిషి సంబంధాలు చూస్తున్నాడు. ఆడపిల్లల జాతకమందు కుజదోషం ఉందేమోనని పరిశీలన

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కొరకు జ్యోతిష్యుల వెంటపడ్డారు. ఇది శాస్త్ర సమ్మతమా. 40 ఏళ్ళకి గాను ఓ అమ్మాయికి పెళ్ళి సంబంధం కుదిరితే వరుడి జాతకంలో కుజదోషం ఉందని ఆ అమ్మాయి తండ్రి ఆ సంబంధం వద్దు పొమ్మన్నాడు. ఆ వయస్సులో జరిగే వివాహాలకు కుజుడికి సంబంధం లేదు. అప్పటిదాకా పెళ్ళి కాకపోవడానికి ఇతర గ్రహ సంబంధమైన దోషాన్ని పరిశీలించక తన పరిజ్ఞానాన్ని పరిశీలనను శాస్త్ర విజ్ఞానాన్ని సంబంధం లేని కుజునికి అంటగట్టి సంబంధాలు చెడగొడుతున్నారు. ఇది జ్యోతిష్యశాస్త్ర ఉనికికే మాయని మచ్చగా ఈ కుజదోషం తయారైంది. పిల్లలు పుట్టకపోవడానికి, భార్య లేచి పోవడానికి, భర్త తాగడానికి కూడా కుజదోషమే కారణమంటున్నారు. కొంతమంది మరి కాస్త కుజదోషం పూసుకొని రెండో పెళ్ళికి, మూడో పెళ్ళికి కూడా కుజదోషాలు పరిశీలిస్తూ జ్యోతిష్య శాస్త్రాన్ని చెండాడుతున్నారు. ఈ విషయంలో ఆడపిల్లల తల్లిదండ్రులు కూడా కొందరు తక్కువగా ప్రవర్తించడం లేదు. పునర్వివాహాలకు కూడా కుజదోషం చూస్తూనే ఉన్నారు. అంతకు ముందు జరిగిన దుష్పలితాలకు కుజునికి ఏమైనా సంబంధం ఉందా అనే సంగతిని మాత్రం విస్మరించుచున్నారు. జాతకమందు కాల సర్పదోషము ఉండిన యెడల వివాహ సంబంధమైన చిక్కులు, సంతాన సంబంధమైన అరిష్టాలు, భర్తృ వియోగాదులు సంభవిస్తాయి. ఈ కాలసర్పదోషం 16 రకాలు కలవు. సవ్యకాల సర్పదోషము, అపసవ్యకాల సర్పదోషము, రాహు కేతువుల మధ్య గ్రహములు ఉండడమే కాల సర్పదోషము. ఈ దోషం వంశానుగతమైనది. వైవాహిక సంబంధమైన దోషములు స్త్రీ జాతకమందు ఉన్నప్పటికీ వాటిని ఖచ్చితంగా నిశ్చయ ఫలితాలుగా చెప్పరాదు. రజస్వలా సమయాన్ని బట్టి, అట్టి దుర్యోగమును పునఃపరిశీలించి నిర్ధారణ చేయాలి. రజస్వల సమయం మంచిదయిన దుర్యోగములు భంగమగును. ఇది వైవాహిక, సంతాన యోగములకు మాత్రమే పరిమితము కనుక. ప్రతి విషయానికి కుజ దోషాన్ని ఆపాదించడం వల్ల వాస్తవంలో ఫలితాలు సరితూగటంలేదు. కుజ దోషం గురించి అనేక అపోహలు ఉన్నవి లేనివి కల్పించుకొని, అన్వయించుకొని బాధపడటం జ్యోతిష్య శాస్త్ర సమ్మతం కాదు. 13వ సం॥ వరకు మాత్రమే ఈ కుజదోషం పరిమితం, ఇంద్రుని కోరికను మన్నించి కుమారుడు (స్కందుడు) సర్వదేవతా సైన్యాలకు అధిపతిగా అభిషిక్తుడయ్యాడు. దేవసేనానని అయిన స్కందుడు మహోజ్జ్వల కాంతివంతమైన సువర్ణ మణిమయ రత్న సింహాసనము అలంకరించి శిరస్సుపై ఉజ్జ్వలమైన శ్వేత వర్ణఛత్రము, మేరుపర్వత శిఖరముపై వెలుగొందు పూర్ణచంద్ర బింబమును పోలియున్నది. తత్ సమయమున సర్వదేవతల జయ ధ్వాజయనములతో, సిద్ధ, సాధ్య, గంధర్వులు, భక్తి పారవశ్యమున సేవించుచుండగా భక్తవశంకరుడైన మహాదేవుడు, పార్వతి సమేతముగా అచ్చటికి వేంచేసి పుత్ర ప్రేమ అతిశయించగా, కన్నులారా ప్రియపుత్రుడైన కుమారుని వైభవాన్ని చూసి, ఆనందపరవశుడై మహాదేవుడు, మహాసేనానిని (కుమారస్వామిని) కౌగిలించుకొని, సహస్ర శరశ్చంద్ర కాంతి వైభవోపేతమైన కుమారుని ముఖమును పలుమార్లు చూసి, ముద్దాడి విశ్వకర్మచే నిర్మించబడిన బంగారు కుసుమ మాలను కుమారస్వామి మెడలో అలంకరింపజేసెను. కుమారస్వామికి, స్కందుడని, కార్తికేయుడని నామములు కలవు, ఇంద్రుని సూచన మేరకు బ్రహ్మదేవుని ఆజ్ఞను అనుసరించి కుమారస్వామి, దేవసేన అను కన్యా రత్నమును వివాహము చేసుకొనినాడు. నిర్మల విధివిధుడైన అయిన బృహస్పతి మంత్రములను పఠించుచుండగా, మంగళ వాద్యములు కిన్నెరకింపురుషుల నాద స్వరములు మ్రోగుచుండగా అప్సరసలు నర్తనములు చేసిరి. కల్ప వృక్షము నుండి కుసుమ వర్షములు స్కందునిపై కురిసెను. మందస్మిత మందారనవింగుడై కుమారస్వామి దేవసేనపాణిని గ్రహించెను. కుమారస్వామి దేవసేన వివాహమైన దినము "షష్ఠి" దినములలో షష్ఠి ప్రసిద్ధి గాంచినది. దీనినే సుబ్రహ్మణ్య షష్ఠి అంటారు. మహానీయమైన దినముగా ప్రసిద్ధి కెక్కినది. దేవసేననమేత కుమారస్వామిని స్తోత్రములతో, దేవతాగణములు స్తుతించుచుండగా ఆ సమయమున సప్త మాతృకలు కుమారుని ముందు నిలిచి వరములు ప్రసాదించమని అర్థించెను. సప్త మాతృకలు కుమారుని కోరిన వరములు రెండు.

1. ఇంతకు ముందున్న మాతృకల కంటే మమ్ములను ఎక్కువగా చేయుము. ముల్లోకములకు మాతలుగా నొనర్చుము. జనులు మమ్ములను ఎక్కువ భక్తితో కొలుచునట్లుగా వరమిమ్ము. ఇందులకు కుమారస్వామి అంగీకరించక పూర్వమున్న వారి అధికృతమును తగ్గించుట న్యాయ సమ్మతముకాదని తెల్పి-రెండవ వరము కోరుకొనమని ప్రసాదించెను.

2. మేము ఈ లోకమునందరి పిల్లలకు పీడన కలిగించు అధికారమును నీ అనుగ్రహమున వెలుగొందునట్లు వరము ప్రసాదింపుము. ఇందులకు కుమారస్వామి మిక్కిలి వృద్ధ చెంది పిల్లలను పీడించడం న్యాయమా, మీకిదేమి కోరిక. అయినా వరమిచ్చితిని. పిల్లలను పీడించుట న్యాయము కాదు. మిమ్ములను సేవించిన, శరణు చొచ్చిన వారి పిల్లలను దయతో కాపాడుడు. వారికి శుభంబులు ప్రసాదింపుము. ఏ తల్లిగన్న బిడ్డలనూ మీరు ఎల్లకాలమూ బాధించజాలరు. 16 సం॥రాల వయస్సు వచ్చిన తదుపరి మీ ప్రభావం ఉండదు అని షరతు విధించి వరం ప్రసాదించాడు. యుగధర్మాన్ని బట్టి కలియుగంలో 13 ఏళ్ళ వరకే బాల బాలికలపై సప్త మాతృకలకు, బాలగ్రహము ప్రభావము ఉంటుంది. వీరికి రక్షకుడిగా, పాలకుడిగా, కుమారస్వామి బంగారువన్నె గల అంగారకుడను బాలుని తన అంశతో సృష్టించి సప్తమాతృకలకు అధిదేవతగా నియమించినాడు. ఆ అంగారకుడే కుజుడు, గర్భస్థ శిశువుల, వేదనకు, బాలబాలికల బాలరిష్ట దోషములకు, చిన్నతనంలో వచ్చే, వివిధ అరిష్టాలకు ఆధిపత్యం వహిస్తున్నారు. కుజునకు "స్కందాపస్మారక" గ్రహమని మరో పేరు గలదు. సప్త మాతృకలలో వీరు కూడా కూడియుండి, గర్భపీడనము, శిశువేదనము చేయుచున్నారు.

వినతి	–	పక్షి సంతతి
దితి	–	దైత్యమాత
సురభి	–	గోమాత
సురమయి	–	శునక మాత
కరంజ	–	వృక్షమాత
కద్రువ	–	సర్పమాత

వీరు ప్రజలవల్ల సమర్పించబడిన, బలి, మంత్ర, ఉపహార, దాన, తర్పణాలలో తృప్తి చెందిన, బాలురను అన్ని విధములుగ రక్షించెదను. ఏమైనను వీరి నియంత్రణా కాల పరిధి కలియుగంలో 13 సం॥రాలు మాత్రమే. స్కాందపురాణ ప్రమాణాన్ని గ్రహించి కుజదోషంపై అపోహలు గోరంతలు కొండంతలుగా భావించవద్దని మనవి.

- ములుగు సిద్ధాంతి

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్వేతార్క గణపతి – కుడివైపు, ఎడమవైపు

కుడివైపు తొండముతో వినాయకుడిని ఎక్కువగా దేవాలయాలలో ఉంచుతారు. కుడివైపు తొండము గల వినాయకుడిని ఆగమము ప్రకారము మాత్రమే పూజించాలి. ఈ పూజా విధానములో పొరపాట్లు జరగకూడదని దేవాలయాలలో అయిన విధివిధానముగా పూజాధికాలు జరుగుతాయని ఎక్కువగా దేవాలయాలకు మాత్రమే పరిమితమని పెద్దల సూచన. ఈ వినాయకుని సిద్ధి వినాయకుడు అని కూడా అంటారు. సమంత్రకముగా పూజిస్తే ఈ వినాయక స్వరూపము ఇచ్చే ఫలితాలు చాలా త్వరితగతిగా ఉంటాయి.

ఎడమవైపు తొండముతో వినాయకుడిని ఎక్కువగా గృహములలో పూజింపదగినదిగా చెప్తారు. ఈ స్వరూపము గల స్వామివారు చంద్రునికి సంబంధించిన స్వరూపముగా చెప్తారు. ఈ స్వరూపమును పూజించిన మనఃశాంతి, శక్తి, పోషణకు సంబంధించిన సమస్యలు తరుముకు పోతాయని పెద్దల విశ్వాసము. అష్టమూలికా తైలంతో, తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం చాలా మంచిది.

ఐశ్వర్యనాగిని

ధనాకర్షణకు, ధనప్రాప్తికి దీనిని ఉపయోగిస్తారు. ఇది చాలా పురాతనమైనది. స్థిరచరాస్తుల అభివృద్ధికి, ధనప్రాప్తికి ఇది అత్యంత విశిష్టమైనది. దీనిని నీళ్ళలో కలిపి వాడుకోవాలి. ఈ ఐశ్వర్యనాగిని దేవతా వృక్షముల నుండి, సర్వదేవతా వృక్షాల నుండి తయారుచేయబడినది. 3 చెంచాల పొడిని రాత్రిపూట లీటర్ నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసికీటోలోగాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలో పోయాలి. ప్రతిరోజూ ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు, పిల్లలు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజల దగ్గర ప్రతి గదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతి రుమాలులో ఈ పొడిని వేసి, పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. రెండు రోజులకొకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. ప్రతిర రోజూ స్నానం చేసేటప్పుడు బొక్కెనలో రెండు చెంచాలు ఐశ్వర్యనాగిని పొడిని వేసి స్నానం చేయాలి. ఇది చాలా ముఖ్యమైనది. (తలస్నానం చేయకూడదు). ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.

రుద్రజడ జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది.



నవనాయక ఫలితాలు - 2022 - 23

రాజు - శని : రాజ్యాధిపత్యం శనికి వచ్చిన కారణం చేత ప్రజాస్వామ్యం మంచిగా వర్ధిల్లుతుంది. పేదలకు ప్రభుత్వపరంగా కొద్దిపాటి ప్రయోజనాలు దక్కుతాయి. ప్రకృతి బీభత్సాలు అధికంగా ఉంటాయి. జలబీభత్సం ఎన్నడూలేని విధంగా ఇబ్బంది పెడుతుంది. అమెరికా ఖండానికి కూడా ఇదే పరిస్థితి గోచరిస్తుంది. ముఖ్యమైన నాయకుల నిర్యాణం వల్ల దేశంలో విషాద దినాలు చోటుచేసుకుంటాయి. ఉగ్రవాద చర్యల వల్ల ధననష్టం, ప్రాణనష్టం సంభవిస్తుంది. న్యాయంగా, ధర్మంగా నడుచుకునే వాళ్ళకి శని భగవానుని అనుగ్రహం లభిస్తుంది. చేసిన పాపాలకు ఎప్పుడో నరకంలో శిక్షలు అనుభవించడం జరుగుతుందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. దీనికి విరుద్ధంగా ఈ లోకంలో చేసిన పాపాలకు, ఈ జన్మలో చేసిన పాపాలకు ఇక్కడే శిక్ష పడుతుంది. కులమత విద్వేషాలు మరింతగా పెచ్చరిల్లిపోతాయి. దేశ ఆర్థికపరిస్థితి దివాళా తీస్తుంది. ప్రజా ఉద్యమాలు ఎక్కువవుతాయి. ప్రజలలో అభద్రతా భావం చోటుచేసుకుంటుంది. దేశపరిస్థితి పట్ల మేధావులు ఆందోళన చెందుతారు. ఏ దేశం ఎటు పయనిస్తుందో చెప్పలేని పరిస్థితి. గాలివానలో పడవ ప్రయాణం వంటిది. కొన్ని రాజ్యాంగ వ్యవస్థలలో అవినీతి, కులతత్వం, మతతత్వం చోటుచేసుకుంటాయి. వ్యవసాయానికి తగినటువంటి ఫలితం రావాలని, రైతులు కష్టానికి తగినటువంటి సొమ్ము రావాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించదగినటువంటి అంశం.

మంత్రి - గురువు : మంత్రిత్వం గురువుకి రావడం వల్ల మన దేశానికి మంచి ప్రతిష్ఠ లభిస్తుంది. దేశాన్ని గాడిలో పెట్టడానికి చేసే ప్రయత్నాలకు కొద్దిపాటి ప్రయోజనాలు దక్కుతాయి. విద్యాసంబంధమైన విషయాలలో నూతన విధానాలు చోటుచేసుకుంటాయి. విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులు అయోమయంగా ఉంటాయి. దేనిమీద స్పష్టత ఉండదు. విద్యారంగంలో కీచకుల పాత్ర తీవ్ర ఆక్షేపణీయంగా ఉంటుంది. సమాజానికి ఉద్ధరించడానికి జన్మించిన వారుగా గొప్ప స్థాయిలో ఉన్నటువంటి పెద్దలు పదిమందికి న్యాయన్యాయాలు చెప్పే పెద్దలు, పురాణ ఇతిహాసాలు బోధించి, హిందూధర్మాన్ని ఉద్ధరిస్తారని భావించిన వారు చేసే పనులు మనోవేదనకు కారణమవుతాయి. ఎన్ని చట్టాలు వచ్చినా స్త్రీలకు రక్షణ లేదని స్పష్టంగా తెలిసిపోతుంది. బంగారం విలువ బాగా పెరుగుతుంది. విద్యార్థినీవిద్యార్థులు విద్యారంగంలో గొప్పగా రాణించి ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తారు. పూర్వకాలంనాటి ఆచారాలు, అలవాట్లు, సంస్కృతి, జీవనం, ఆహారం, విద్యా, వైద్యం ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో, పెళ్ళిళ్ళకు సంబంధించిన విషయాల్లో చెప్పుకోదగినటువంటి మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. ఎన్నోరకాల మంచి ఆలోచనలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడానికి అవసరమైన ధనం లేకపోవటం ఇబ్బందికరంగా మారుతుంది. వైద్య, విద్యా వ్యాపారాలు పరమనికృష్టంగా తయారవుతాయి, దోచుకున్నవాళ్ళకి దోచుకున్నంత. అడిగేవాడూ లేడు, చెప్పేవాడూ లేడు. స్వాతంత్ర్య సమర కలలు అడియాశలు అవుతాయి. కళ్ళముందు అన్యాయాలు జరుగుతుంటే, బలవంతుడు బలహీనుడిని దోచుకుంటుంటే ప్రతిస్పందించాల్సిన అధికారులు బెల్లంకొట్టిన

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

రాయిలాగా ఉండిపోతారు. కళ్ళు ఉండి కూడా చూడలేనటువంటి వింత కబోధులు. ఉత్తరభారతదేశంలో భూకంపం.

సైన్యాధిపతి - బుధుడు : రక్షణ బడ్జెట్ అధికమవుతుంది. సైనికుల త్యాగాలు తప్పవు. వ్యూహాత్మకమైన విషయాలు మంచి ఫలితాలను ఇస్తాయి. సైన్యాధికారులు గొప్ప మేధస్సుతో భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడే ప్రయత్నంలో విజయం సాధిస్తారు. పరిస్థితులు ఎంతగా ఇబ్బంది పెట్టినా, యుద్ధానికి మనవాళ్ళు కాలుదువ్వరు. అదికూడా కుదరని పరిస్థితి వస్తే సముద్రంలోనూ, ఆకాశంలోనూ యుద్ధాలు జరుగుతాయి కానీ సైనికులతో హోరాహోరి పోరాటం చెప్పుకోదగిన స్థాయిలో ఉండదు. ఆకాశ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. వ్యూహాత్మకంగా గొప్ప ఆలోచనతో సైన్యాన్ని పరిరక్షించుకోగలుగుతారు. ఎందుకంటే ఈ సేనాధిపత్యం బుధుడికి వచ్చింది. ఈ బుధుడిని మెర్క్యూరి అని కూడా అంటారు. అద్భుతమైనటువంటి మేధస్సుకి బుధుడే కారకుడు. మేధావుల మీదనే దేశరక్షణ ఆధారపడి ఉంటుంది. మద్యం, డ్రగ్స్ మానవ జీవితంలో ఒకభాగం అవుతాయి. యువతను నిర్వీర్యం చేస్తాయి.

సస్యాధిపతి - శని : సస్యాధిపత్యం శనికి రావడం వల్ల వ్యవసాయానికి ప్రభుత్వపరంగా అండదండలు లభిస్తాయి. పురుగుమందుల వినియోగం అధికమవుతుంది. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు రైతులను ఇబ్బంది పెడతాయి. వ్యవసాయదారులకు శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు సేంద్రీయ వ్యవసాయం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. రైతుకూలీల పరిస్థితి బాగుంటుంది. కొన్ని సందర్భాలలో వ్యవసాయపరంగా చేసిన అప్పులు తీవ్రవిషాదానికి దారితీస్తాయి. రైతుకూలీల భత్యం (ధనం) ఎక్కువవుతుంది. రవాణా చార్జీలు బాగా పెరుగుతాయి. ఇందువల్ల వ్యవసాయ సంబంధమైనటువంటి ఖర్చులు అధికమవుతాయి. వరిపంటకు గడ్డుకాలం, పొగాకు పంట మరింతగా క్షీణిస్తుంది. పొగాకు పండించే రైతులకు కాలం అనుకూలంగా లేదు, పూర్తిగా గడ్డుస్థితి. పత్తి, మిర్చి పంటల వల్ల రైతులకు మేలు జరుగుతుంది.

ధాన్యాధిపతి - శుక్రుడు : ధాన్యాధిపత్యం శుక్రుడికి వచ్చిన కారణం చేత ధాన్యపు నిలువలు చాలా ఎక్కువగా ఉంటాయి. ధాన్యం మంచి ధర కలిగి ఉంటుంది. మినుములు, కందిపప్పు, పెసరపప్పు మొదలగునవి. నూనెల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండవు. ఔషధ సంబంధమైన వ్యవసాయ పంటలు లాభిస్తాయి. పసుపు, తోకమిరియాలు, విషాముష్టి గింజలు, రత్నపురుషాకు, అరటిపండ్లు, కొబ్బరికాయలు పూజా సంబంధమైన సమస్త ద్రవ్యాలు అధిక ధర కలిగి ఉంటాయి. గంజాయి మొక్కలు వృద్ధి చెందుతాయి. మత్తునిచ్చే ఇతరత్రా పంటలు, నల్ల బెల్లం, మామూలుగా ఉపయోగించే బెల్లం ఇవి అధిక ధర కలిగి ఉంటాయి. అదేవిధంగా శృంగార ఉత్ప్రేరక పంటలు, దానికి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు కనకవర్షం కురిపిస్తాయి. ఆయుర్వేదం ఎంత మంచిదో, ఎంత ఖరీదైనదో, దాని ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఏమిటో తెలిసివస్తుంది. హెర్బల్స్, ఆయుర్వేద మందులు, వీటిల్లో కూడా పూర్తిస్థాయిలో కల్తీలు చోటుచేసుకుంటాయి. జుట్టు ఊడిపోయేటువంటి షాంపూలు కూడా నడిబజారులో హెర్బల్స్ అని అమ్ముతారు, అధికారులు పట్టించుకోరు. బోడిగుండుకు, బట్టతలకు, నకిలీ హెర్బల్స్, కొన్నిరకాల తలకు రాసే నూనెలు కారణమవుతాయి. పత్తికి రెక్కలొస్తాయి. ఆవునెయ్యి విశేషమైన ధర కలిగి ఉంటుంది.

అర్ఘాధిపతి - బుధుడు : అర్ఘాధిపత్యం బుధుడికి రావడం వల్ల అకాలవర్షాలు, తుఫానులు, భూచలనం మొదలగునవి సంభవిస్తాయి. ఉపయోగపడే వానలు తక్కువ, నష్టం చేసే వానలు ఎక్కువ. తెలుగు రాష్ట్రాలు ఆర్థికపరిస్థితిని మెరుగుపరిచేందుకు విశేషమైన కృషి జరుగుతుంది. రుచికరమైన పదార్థాల వెనుక నూటికి 90% అనారోగ్యం దాగి వుంది. 98% హోటళ్ళు కల్తీ ఆహార విక్రేతలే. ప్రతి అంశంలోనూ అడుగడుగునా కల్తీలు, డూప్లికేట్లు చోటుచేసుకుంటాయి. అక్రమ వ్యాపారులు మహత్తరమైనటువంటి తెలివితేటలు చూపిస్తారు. వాళ్ళను పట్టుకోవడం ఎవరితరం కాదు. పట్టుకోగల సామర్థ్యం ఉన్నవారు దేనికో కట్టుబడిపోతారు. ఆన్‌లైన్ మోసగాళ్ళు, వాళ్ళుచేసే పనులు, వాళ్ళ తెలివితేటలు ప్రపంచాన్ని ఆశ్చర్యగొలిపేవిగా ఉంటాయి. ఒకవేళ వీళ్ళకు కూడా ఒలంపిక్స్‌లో చోటు ఇచ్చి ప్రతిభాపాటవాలకు తగినటువంటి మెడల్స్ ఇచ్చినట్లయితే అన్నిరకాల గోల్డ్‌మెడల్స్ వీళ్ళకే వస్తాయి. వీళ్ళదెబ్బకి ఐ.టి. రంగం కుదేలవుతుంది. క్రీడా, సాంస్కృతిక కార్యకలాపాలలో అవినీతి, ఆశ్రితపక్షపాతం ప్రధానాంశాలు అవుతాయి. అర్హులైనవారికి, ప్రతిభాపాటవాలు కలిగిన వారికి ఏ రకమైనటువంటి ప్రయోజనాలు కలగవు. పాలు, నెయ్యి, వెన్న, మిల్క్ ప్రొడక్ట్స్, షుగర్ ప్రొడక్ట్స్ అత్యధిక ధరలు కలిగి ఉంటాయి. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు ఒకపూట తిని బతుకుతున్న వాళ్ళమీద జి.ఎస్.టి. అనే తాటికాయ పడుతుంది. కరెంట్, నీళ్ళు, ఆస్తిపన్ను, మెయింటేనెన్స్, కేబుల్ కనెక్షన్స్, సినిమా టికెట్ల ధరలు, కూల్‌డ్రింక్‌ల ధరలు ఇవన్నీ మోయలేని భారంగా తయారవుతాయి. డబ్బులేనివాడు బ్రతకాల్సిన అవసరం లేదు, వెనువెంటనే చనిపోవచ్చు ఏమీ ఇబ్బంది లేదు, బాధలేదు అని 98% కార్పోరేట్ హాస్పిటల్స్ సందేశం ఇస్తాయి. కార్పోరేట్ హాస్పటల్స్ దోపిడిపర్వంలో నిజాయితీగా పనిచేసే హాస్పటల్స్‌కు కూడా చెడ్డపేరు వస్తుంది. కరోనా వెయ్యిమందిని చంపితే, హాస్పటల్ బిల్స్ రెండు వేలమందిని చంపాయి. 'వైద్యో నారాయణో హరి' అన్నారు, 'అప్పిచ్చువాడు వైద్యుడు అన్నారు' వాస్తవ పరిస్థితి ఏమిటంటే ఫీజు తర్వాత ఇస్తామని పేషంట్లు చెబితే, చెప్పుతీయువాడు వైద్యుడని తేలిపోయింది (90%).

మేఘాధిపతి - బుధుడు : నైరుతి ఋతుపవనాలు కాస్త అటుఇటుగా సరైన సమయానికే వస్తాయి. పిడుగుపాట్ల వల్ల మృతుల సంఖ్య ఎక్కువవుతుంది. ప్రతిష్ఠాత్మక కట్టడాలు పిడుగుపాట్ల వల్ల దెబ్బతింటాయి. కొన్ని ప్రాంతాలలో వర్షాభావ పరిస్థితులు కలిగి, వాన కురవక మేఘాలు సందేశరహితమవుతాయి. ప్రత్యామ్నాయ పంటల కోసం కొంతమంది రైతులు ఆలోచన చేస్తారు. ప్రభుత్వపరంగా రైతులకు సహాయసహకారాలు అందుతాయి. ప్రతివిషయంలోనూ మినహాయింపులు ఇవ్వబడతాయి. అయినప్పటికీ వాటివల్ల ప్రయోజనాలు చాలా స్వల్పంగా ఉంటాయి. సిమెంటు, ఇసుక, నీళ్ళు, పాలు, ఇనుము, ఇతర లోహాలు, రవాణా చార్జీలు, విమాన చార్జీలు, గృహనిర్మాణ సామాగ్రి ఇవన్నీ అధిక ధరలు కలిగి ఉంటాయి. స్వగృహనిర్మాణం అనే సామాన్యుడి కల చెదిరిపోతుంది. శుభకార్యాల ఖర్చులు, పెళ్లిఖర్చులు ఎక్కువవుతాయి. చాలామంది

Muluguastro.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 7731881113, 90141 26121 Muluguastro.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నిరాడంబరమైన వివాహానికే మొగ్గు చూపుతారు. అన్ని విషయాలలోనూ ధనమే ప్రధానపాత్ర వహిస్తుంది. చివరికి ఆత్మీయతలను, రక్త సంబంధాన్ని కూడా డబ్బులిచ్చి కొనుక్కోవలసి దౌర్భాగ్యపు పరిస్థితులు గోచరిస్తున్నాయి. కనివినీ ఎరుగనటువంటి రోజులు దాపురించాయనే భావన కలుగుతుంది. మానవీయ కోణాలు, ఆత్మీయత, అనురాగం, ప్రేమ, అనుబంధసంబంధాలు ఇవన్నీ కర్ణుని మరణా నంతరం సూర్యుని వలె అస్తమిస్తాయి.

రసాధిపతి - చంద్రుడు : వివాదాలు, తగాదాలు, హత్యలు, కిడ్నాప్‌లు, భూమిసంబంధమైన తగాదాలు ప్రజలలో విశృంఖలంగా చెలరేగుతాయి. పొలాల కోసం, స్థలాల కోసం తల్లిదండ్రులను, తోబుట్టువుల్ని చంపేవాళ్ళు కూడా ఉంటారని మరోసారి తెలుస్తుంది. దేశాలమధ్య సరిహద్దు వివాదాలు, సముద్రపు జలాల కొలతలలో తగాదాలు దేశానికి దేశానికి మధ్య ఆధిపత్యపోరు విశేషమైన మారణాయుధాల నిల్వలు, గ్రామాలలో హింసా వాతావరణం బలహీనులపై దౌర్జన్యాలు, బలహీనుల ఆస్తిపాస్తులు లాక్కోవడం, స్త్రీలమీద అత్యాచారాలు, దొంగసర్టిఫికెట్లు, దొంగనోట్లు ఇవన్నీ ఒకదానిని మించి ఒకటి ప్రజలను, దేశాలను వణికిస్తాయి. నియంతృత్వ నేతలకు గడ్డుకాలం. ప్రపంచంలోని సంపన్నమైనటువంటి దేశాలు కూడా ఆర్థికంగా గడ్డుస్థితిని అప్పుచేయాల్సిన పరిస్థితిని కలిగి ఉంటాయి. ఏదిఏమైనా ఒక మహత్తరమైన సంగ్రామానికి ఈ సంవత్సరం బీజం పడుతుంది. (తైవాన్ – చైనా)

